నాట్యవేదము

భారతప్రభుత్వ సంగీత నాటక
అకాడమి సంభావితము

స్వాయత్తాధికారము

శాలి :

“సంకోచ్య కించిదిహ కించిదథ ప్రసార్య
ప్రక్షిప్య కించిదివ కించిదథాప్యపాస్య
విద్వాన్ జనో భువను సంప్రతి శాస్త్రకృచ్ఛ్ర
సన్మాత్రకృపాంగనాసిద్ధః స హి జన్మ తస్య”

“నాదాయిరం స న [illegible] సుబోధః కిం [illegible]
[illegible]
[illegible]!
[illegible]”

వెల్‌కం ప్రెస్ (ప్రైవేటు) లిమిటెడ్
గుంటూరు

నాట్యోపహారః

ప్రజ్ఞావైభవధర్మతత్త్వగహనం నాట్యం కలాలాలితం
సంవాదేన సమార్థసారమహితం రస్యం సచేతోజనైః
స్పందశ్రీకథయా సుధార్పితపదం మాధుర్యధుర్యం మహః
స్వాతర్గూఢపరామృతం రసయతాం బ్రహ్మామృతం శ్రీకరం

కలావిజ్ఞాన సర్వస్వం సంవిదుల్లాస సుందరం
మహార్థప్రత్యయోపేతం నాట్యవేదముపాస్మహే

నాట్యాచార్య శ్రీబండా కనకలింగేశ్వరాయ

యస్య స్వాత్మస్వసౌందర్యం రంగస్తేజఃప్రకాశనం
యదాంగిక కలా న్యాసః లోకాభినయదర్శనం
యద్వాచిక విభాషాశోభా స్వాంతతాముద్రయాన్వితా
యదాహార్యవిజ్ఞానం నాట్యధర్మీయతి స్ఫుటం
సోఽయం సంగీత బండా శ్రీ వంశ ముక్తాఫలం ప్రభుః
లోకే నాట్యకళావేది హేతు ప్రసిద్ధ భాసురం
ఉస్తాదస్మిన్ మయా సూత్రం నాట్యవేదస్య వేదవిత్
నాట్యవేదోఽయమారాత్ శ్రీ వినేయ వినయాకృతిః
యదీయ [illegible] సౌభాగ్యమాం ప్రధానమాత్మగౌరవం
తదీయ హార్దభావ శ్రీ సంవిల్లాలిత్య భావితః
సోఽహం కావ్యకలాభిజ్ఞ సచేతో మోదదాయినం
నాట్యవేద ముపాయాంశి నాట్యాచార్య శ్రీయోజ్జ్వలం
బండా కనకలింగాఖ్య శ్రీశ్వరాయ స్వసంవిదే
భావోపహార సంపత్తి స్వాత్మశ్రీకం నివేదయే.

నాట్యవేదము

అనంతరభాగవిషయము

జ్యేష్ఠాభినయము - హావభావస్వరూపము - శోభావిలాసాదులు - నాట్యాయితము - ఆలాపాదికము - సామాన్యాభినయము - అశ్లిష్టపరస్థనిర్దేశము - స్త్రీలశీలములు - బాహ్యాభ్యంతర కామచర్య - దూతీకృత్యము - రాజోపచారము - కామినీకామతంత్రము - వేషచారవిధి - స్త్రీపురుషప్రకృతి - పరివారప్రకృతి - అభినయసంపత్తి - చిత్రాభినయము - లోకప్రశంస - పరభావప్రవేశము - శిష్యాచార్యవిశేషములు - ప్రయోగసిద్ధి - ప్రాశ్నికాదులు - సమృద్ధి

అభినయనిర్వచనము - ఆంగికభేదములు - శిరోభినయము - దృష్టిసృష్టి - పుటకర్మ - వినియోగము - నృత్తహస్తములు - సంయుతాసంయుతవిధానములు - ఉరఃకర్మాదులు - చారీవిధానములు - భౌమాకాశవిశేషములు - మండలవికల్పనము - పాత్రలగతివిధి - స్త్రీగతులు - ఆసనవిధి - కక్ష్యావిభాగము - ద్వీపాంతరవాసికక్ష్యానీతి - ఆంగికప్రాధాన్యము - దృష్టిప్రతిష్ఠ - ప్రవృత్తిలక్షణము - లోకధర్మినాట్యధర్మి

వాగభినయము - సంస్కృతపాఠ్యము - అక్షరవిభాగము - ఛందఃప్రాధాన్యము - వృత్తగతి - ఆర్యాప్రస్తరము - లక్షణాలంకారములు - దోషగుణములు - భాషాలక్షణము - కాకుప్రక్రియ - పాఠ్యధర్మములు - ఆతోద్యవిధి - జాతిస్వరవిధానము - వంశవిశేషములు - తాలవ్యంజనము - ధ్రువావిధానము - వికల్పప్రకారములు - ధ్రువాప్రపంచము - వాద్యప్రక్రియ - ప్రకృతిపరిశీలనము - భూమికాపాత్రవికల్పము - నాట్యావతారము - నాట్యసంచారము - నాట్యవేదమహాత్మ్యము

సచేతోహృదయ సంవాదము

౧ శ్రీ వేలూరి శివరామశాస్త్రి

నాట్యవేదరచనాకాలము - భరతుడు వ్యాఖ్యాతలు - అభినవ
గుప్తపాదులు - గ్రంథములు - మాహేశ్వరుడు - అభినవుని అభి
నవత్వము నాట్యశాస్త్రము - భరతనాట్య శాస్త్రసంగ్రహము -

నాట్యవేదరచనాకాలము: లక్షణము పుట్టుటకు మున్న లక్ష్యము ఉండవలయు ననుట నాట్యవేదమువంటి సమగ్రమగు లక్షణగ్రంథము ఉదయించుటకు మున్నె నాటకసమృద్ధి ఉండితీరవలయును.

నాట్యశాస్త్రమున అచటనచట యాస్కుని నిరుక్తము పోలిక లున్నవి. మఱియు నిది ఐంద్రవ్యాకరణపు పొలిమేరలలో సాన సాన పొడచూపును.

రామాయణము భారతము ఈ రెండును నటులను నాటకములను గూడ నెరుగును. పడమటి విమర్శకు లివి యెరుగవని వ్రాసిరి కాని బాలయుద్ధ - కాండలను శాంతిపర్వమును చూచునది. వాత్స్యాయనుడు ప్రేక్షణీయకమును కుశీలవులను జెప్పుటయ కాక వారికిని ప్రేక్షకులకును గల సౌహార్దమును తెలిపెను.

అశ్వఘోషుడు శారిపుత్త్రమున భరతు ననుగమించిన జాడ కలదు. కాళిదాసు భరతుని మునిగా పేర్కొని అతని కింద్రునితో సంబంధమును విక్రమోర్వశీయమున వర్ణించెను. మఱియు నితని యుభయత్రయియు నాట్యవేదమును మన్నించును.

మఱి పాణిని నాట్యసంబంధమున వేదముతో తావుగల శిలాలిని మఱియు కృశాశ్వునే చెప్పె గాని భరతుని చెప్పలేదు. భారతుల జెప్పలేదు. భారతీయుల నైన (భరతార్థమున) చెప్పలేదు.

భాసుడు పాణిని వరరుచి మొదలగు వారికి ముందు ఒక్క నాటకమేని మనకు కనబడదు. మనకు కాన వచ్చిన వన్నియు భాసున కిటీవలివి. కావున సరియగు సాధనసామగ్రి దొరకునంత వఱకును నాట్యవేదరచనాకాలమును భాసునకును కాళిదాసునకును నడుమ నున్న కాలమునుగా చెప్పవలసి యున్నది. కాని యీ హేతువాదముచే హృదయమును నమ్మింపగలుగు టెట్టులు? భాసునకును కాళిదాసునకును నడుమ సత్కామని పదుగురు కవులేని ఇప్పుడు మనకు కనబడరు. కనబడిన నాటకములీ మహాశాస్త్రలక్షణములకు పటుభూమిక యేని కాగలుగునా? కానఎవరు ఏ హేతువాద మవలంబించి నాట్యరచనాకాలమును క్రీ. పూ. ఐదవ శతి కంటెంచిరో వారు మరల ఆ హేతువాదమునె యవలంబించి అంతకు కడు వెనుకనె ఎన్నొ నాటకములు ఉండెననియు ఏ కారణముననో కాలగ్రస్తము లాయెననియు దానను శాస్త్రము ప్రాచీనతరమనియు నిర్ణయించుట లెస్స. దొరకిన వ్రాతప్రతులు ౮౦ టిలో ఏ రెండును పోలమియు, కొన్నిట పండలాదిశ్లోకములు హెచ్చుగను, కొన్నిట మిగుల లొచ్చుగను నుండుటయు

దీనికి దోహదము. ఇది కాక ఈ శాస్త్రమునందే కల "కారిక అనువంశ్య సూత్రాను బద్ధ" మొదలగు పలుపదములు పూర్వాచార్యాది ప్రసక్తములు. [illegible] తోగా చెప్పబడెను. మరియు భరతశిష్యులలో కోహలుడు [illegible] ప్రసిద్ధ కోహలుడు వినబడుచున్నాడు. వీని నన్నిటిబట్టి దృష్టి సారించి చూచిన [illegible] వానికి వెనుకకు మరలదా?

భరతుడు : క్రీ. శ. ఎనిమిదవశతాబ్ది కీవల నున్న [illegible] లో ముఖ్యముగా కాళిదాసాదులు మొదలుగా [illegible] భరతులను పేర్కొనినారు. [illegible] భరతుడు [illegible] గ్రంథము నాట్య వేదమునకు [illegible]. [illegible] భరతుడు [illegible] సంగ్రహము [illegible] గ్రంథము ౩౬ అధ్యాయములను గల నాట్యశాస్త్రమునకు [illegible]. [illegible] [illegible] దీనిని [illegible] నాట్య [illegible] మునియు [illegible]. [illegible] భరతుని మునిగా [illegible] భరతుని మునిగను సూత్రకారుని గను [illegible].

ఈ గ్రంథము వలన [illegible] భరతుని గురించి యేమియు [illegible]. [illegible] నాట్యశాస్త్రమున భరతశిష్యులు [illegible] అది నాలుక [illegible] ఇది రెండులున్నను [illegible] ౩౬ అధ్యాయములను [illegible] ఎనిమిదవ శతాబ్ది మొదలుకొని [illegible] మొదలుగా శాకుంతలవ్యాఖ్యాత రాఘవభట్టు వరకు గల [illegible].

ప్రథమాధ్యాయము భరతుని బ్రహ్మలోకమున [illegible] మిగిలిన నాలు గధ్యాయములను అంతగా శాస్త్రీయములు [illegible] ప్రక్షిప్తములని మ. మ. శ్రీ కాణే గారు. ఏ హేతువులచే [illegible] వేరొక మరికొన్ని అధ్యాయములను ప్రక్షిప్తములని అనవలసి యున్నది. ప్రక్షిప్తములు [illegible] కేవలని చే నవను గాని "[illegible] దేశమందే వ్యాపించు"నని [illegible] న్యాయమునకు తలపోటు. మరియు నాట్యశాస్త్రము [illegible] భరతశబ్ద మువయుక్తము. చూ. ౧౩-౬౬. యాజ్ఞవల్క్య స్మృతిగత మగు;

యథా హి భరతో వర్ణైర్వర్ణయత్యాత్మన స్తనుమ్
నానారూపాణి కుర్వాణ స్తథాత్మా కర్మజా స్తనూః (స్మృ. [illegible])

ఈ శ్లోకమున వాడబడిన భరతపదము నటార్థకము. ఈ స్మృతి నాట్యశాస్త్రము కంటె ప్రాచీనతరము. బహురూపమిశ్రుడు రాఘవభట్టు మొదలగు [illegible] వృద్ధభరత భరత సూత్రకృన్మూలభరతాదిపదములను భిన్నభిన్న భరతులందు [illegible]. కాన భరతుని వీరినుండి విడబరచి చూప దుశ్శకమని మ. మ. శ్రీ కాణే గారు. [illegible]

నిక్కమే. మరియు సదాశివ భరతము, బ్రహ్మభరతము వీని వ్రాతప్రతుల తాటి యాకులు కొన్ని దొరికినవున్నవి. ప్రకృతనాట్యశాస్త్రము ద్వాదశసహస్రికి సంగ్రహమని కొందఱయూహ:

ఇది యిటుండగా శ్రీ కాణేగారి వలెనే మొదటి ఐదధ్యాయములు "నంది భరత"మనికొందరూహించిరి. ఇంకను ఇట్టియూహలు ప్రాచీనవులవె కలవు; పై యూహకు విరుద్ధముగ "రూపకనిరూపణీయమ్ భరతః, రసాధికారికం నందికేశ్వరః" భరతుడు నాటకములను, రసమును నందికేశ్వరుడును నిరూపించెనని రాజశేఖరుడు. ఇట్టి యూహ లన్నియు భరతుడు అతిప్రాచీనమని ఘోషింపవా ?

వ్యాఖ్యాతలు : వ్యాఖ్యానము లేనిచో నాట్యశాస్త్రముండియు మనకు ప్రయోజనము లేదు. ఈ నాట్యశాస్త్ర మొక ప్రపంచము. ఈ గ్రంథము కాశ్మీరములందే పుట్టి అచటనే పూడిపోయి మరల నెటులెటులో క్రీ. శ. ఏడవశతిలో కవిత్వమును సాహిత్యమును కలకలలాడినపు డనేకవ్యాఖ్యలతో విస్తరించి ఆసేతుశీతాచలము వ్యాపించినటులు కనపడు చున్నది. దీనిమీద వ్యాఖ్యాతల యెడ —

వ్యాఖ్యాతారో భారతీయే లోల్లటో భట్టశంకుకః
భట్టాభినవగుప్తశ్చ శ్రీమత్కీర్తిధరోఽపరః

అను ఈ శ్లోకము కనబడుచున్నది. వీరే కాక దత్తిలాచార్యులు, రాహులుడు భట్టయంత్రుడు, నాన్యదేవుడు ౧౨ శతికి చెందినవాడును వార్తికకారుడును అగు హర్షుడు (కనోజాధిపతి) అనుమానముగా కోహలుడు, భట్టనాయకు డాదిగా పలువురు కనపడుచున్నారు. వీరిలో కొందరు నిండుగను, కొందరు పాతిక, సఱకగను, వ్యాఖ్య లొనరించియుండురని కొందరి అభిప్రాయము. వీరందరిలో శ్రీమదభినవగుప్తపాదాచార్యులవారి వ్యాఖ్య "అ భి న వ భా ర తి" నేటికిని అభినవము. ఇదియు సంపూర్ణము కాదు. కాని ఇపుడు ఉపలబ్ధమయినది సుబహుళము. ఇది మహాభాష్యమునకు దీటు.

ఈ వ్యాఖ్యాత లందరు నించుమించు ౯-౧౧ శతాబ్దుల నడిమివారు. దశరూపకము కావ్యానుశాసనము, సాహిత్యదర్పణము, నాట్యశాస్త్రము నందలి కొన్నిఘట్టములకు వ్యాఖ్యానప్రాయములు. నాట్యశాస్త్రము నందలి రససూత్రమె ధ్వనిప్రస్థానమునకు మార్గదర్శి. ఆనందవర్ధనుని వెలుగునె భట్టతౌతు డభినవున కిచ్చెను. అతడు సహృదయలోకమునకు "లోచన" మిచ్చెను.

అ భి న వ గు ప్త పా దు లు:- వేయినోళ్ళతో చెప్పదగిన నితని నొకనోటనే చెప్పవలసి వచ్చెను. అత్రిగుప్తుడు మూలపురుషుడుగా గల ఇతని తండ్రి నరసింహగుప్తుడు. తల్లి విమలకల. తమ్ముడు మనోరథగుప్తుడు. బృహద్విమర్శిని మొదలగు నితని గ్రంథములబట్టి ఇతడు క్రీ.శ. ౯౫౦-౧౦౧౫ సంవత్సరముల నడుమ నుండెనని నిర్ణయింప వచ్చును.

మేడమీద ఒక పాఠశాలలో నితని చదువు. ఇతడు సహపాఠుల నోరుకట్టించి వాడట. కాన ఒజ్జలితనికి "బాలవలభీభుజంగః" "ముంజూరు తేతపాము" చిన్న పాముతాచు అని బిరుదు నిచ్చిరట; ఈ విషయమునే మమ్మటుడు "అభినవగుప్తపాదః" అని చమత్కరించినటులు వామనుడు కావ్యప్రకాశటీకలో వ్రాసెను. అభినవుడు మాత్రము తన తంత్రాలోకమున "అభినవస్య కృతిస్త్వియం యస్యోదితా గురుభిరాఖ్యా" ఇది నా ఒజ్జలు పెట్టిన పేరు అని చెప్పుకొనెను. —"పిత్రా స శబ్దగహనే కృతసంప్రవేశః" అని ఇతడంటే చెప్పుకొనుటచే వ్యాకరణపాండిత్యమును జూచి "అభినవపతంజలి" అనునర్థమున ఈ నామకరణము జరిగియుండునని కొందరనిరి. ఈ బిరుద మితని అసలు పేరును మ్రింగివైచెను.

బాల్యముననే అభినవగుప్తునకు మాతృవియోగము కలిగెను. "మాతా వ్యయుజ్యత మమాం కిల బాల్య ఏవ" అను శ్లోకపాదమును నితడు అమితమగు విద్యాతృష్ణచే మ్రింగ యత్నించెను. కాని గురువు లితనికి నరసింహగుప్త – వ్యాకరణమున తంత్రమున నరసింహగుప్త – ధ్వన్యాలోకమున వామనాథుడు – ధ్వనియందు – ఇందురాజు – నాట్యమున భట్టతౌతుడు – బ్రహ్మవిద్యలో భూతిరాజు – ధ్వన్యాలోకమున భూతిరాజతనయుడు. క్రమ త్రికశాస్త్రముల లక్ష్మణగుప్త. ఇతడు మరి పదమున్నాలుగ చేసెను కాని వారిచదువులం గొల్లలో చెప్పలేదు. మరియు ఆశ్చర్యముగా నితడు వైష్ణవ సౌగత జైన మతశాస్త్రముల గూడ నొజ్జలొద్ద జదివి—

అహమప్యత ఏవ వాధితాః స్త్రుద్వ్యప్తిసహాహాలాంతో
నాస్తికాగ్నితవాగ్గ్వివిధపాఠ్యాయనాస పవిపపప.

అని తన తాత్పర్యమును వెల్లడించెను.

గ్రంథములు:- అభినవుడు తంత్రమునం దాగు గ్రంథములను అలంకారమున గొండెంటిని (కావ్యకౌతుకవ్యాఖ్య నొకటి లేదు) వేదాంతములు నెనిమిదింటిని చిన చిన్న స్తోత్రాదుల నెనిమిదింటిని, ఉరమరిక యిరువదినాలుగు గ్రంథించెను. అందు రెండు లోచనము అభినవభారతి యను తెలియుచున్నవి, మిగిలిన వాని సంగతి తెలియదు. అభినవుని యీ యలంకారగ్రంథములే కాక తంత్రాలోకము, పరమార్థసారము, ఈశ్వరప్రత్యభిజ్ఞావిమర్శిని, మాలినీవిజయవార్త్తికము, మొదలగు గొప్ప గ్రంథములు తప్పక చదువదగినవి. ఇతని ప్రతిపాదనవైచిత్రి చూచినచో మమ్మటుని యనుసరించి "అభినవ పతంజలి" అనునర్థమునందే గురువు లితనికి అభినవగుప్తపాద బిరుద మిచ్చి యుందురని అనుకొనవలెను.

మహేశ్వరుడు:- ఇతడిన్ని శాస్త్రములందాచార్యుడగుటయ గాదు. మరి యొక విశేష మున్నది. మాతృవియోగ మితని వెన్నాడుచునే యుండెను. దాన మిగుల విరక్తి చెందెను. తల్లి లేంగ తన మేడక పలుకని తెలుసుకొనెను. "మాతా పరం బంధురితి ప్రవాదః స్నేహోఽతిగాఢీకురుతే హి పాశాన్" ఇంటిని చుట్టములను వీడ్కొని

విడనాడెను. —"దారాసుతప్రభృతిబంధుకథామనాస్థః" క్రమమార్గమున త్రికమున సాధన చేసి తృప్తిపడక తుదకు శంభునాథునికడ కులమార్గమున పరమశివు నెరిగికొనెను. పోనుపోను మహామహిమమండితు డాయెను. తుట్టతుదకు పండ్రెండువందల మంది భక్తులతో భైరవగుహఁజొచ్చి మరల రాలేదు. ఈగుహ శ్రీనగరము గుల్మార్గ్ల నడుమ మాగమ్ అనుపల్లెకు గవ్యూతిదూరమున నున్నదని కాశ్మీరములో కథాకోవిదులగు గ్రామవృద్ధులు చెప్పుదురు. కాశ్మీరముల జూడబోయిన వారీ గుహ చూడక మానరు.

అభినవుని అభినవత్వము:- బిడ్డలు లేమి శ్రీవిమలానరసింహగుప్తులు స్వరము నారాధింపగా నభినవుడు కలిగెనట! "క్రొత్తయ్య" యని మనము పేరు పెట్టుకొనుచో ఏ యర్థ మొందవునో ఆ యర్థమే యీ అభినవనామధేయమునకును ముమ్మొదట నొదవి యుండ నోపును గాని యితడన్ని విధముల నభినవుడుగా కానిపించును. కాశ్మీరములందు ౭ శతాబ్ది మొ॥ ౧౧ శ. వరకు వివిధశాస్త్రములం దవిచ్ఛిన్నముగా మహోత్తరంగములు నిట్టపొడిచెను. అభినవునిసమయమున బహుశాస్త్రములం నానాగ్రంథములు కలవు. —"తస్య మే సర్వశిష్యస్య నోపదేశదరిద్రతా—" అందరకు శిష్యుడ నగుట నాకు ఉపదేశమున లేవడి లేదు." అని యితడు తన సకలశాస్త్రాభిజ్ఞతి చెప్పుకొనును.

ఖండనలో పలువురాచార్యులు ప్రతిపక్షుల తూలనాడుదురు. పరాత్రీశికావివరణము నందితడు —"పదవాక్యసంస్కారము లేనివారితోడి గోష్ఠి లజ్జాకరము"ని ప్రతిపక్షి నెత్తిపొడిచినను పదపడి అభినవభారతీరచనలో "సత్పురుషుల మతముల దూషింపను గాని శోధింతును" అని యనెను. అభినవునకు గురువు దైవము. ఏ గురువెరే విశేషముల జెప్పెనో ఆ యా విశేషముల ఆ యా గురువుల పేరుచెప్పి వ్రాయసము సాగించును. ఇది మూఢభక్తి కాదు. భట్టతోతుడును సోమానందనాథుడును ఇతనికి శాస్త్రవిద్యాదాతలు. [illegible] తనకు సమ్మతిలేనిచో చెప్పకవిడువడు. —"సరియగు పాఠమును ఎత్తి విరోధములనుడిపి లక్ష్యము ననుసరించి ముళ్లను విడదీసి పునరుక్తుల పరిహార్యత చూపి తేటతెల్లముగా వ్యాఖ్య వ్రాయుదు" నని చెప్పి అభినవు డటుచేసెను.

ఇతని అభినవతకొక చిన్న ఉదాహరణము — విశ్వకర్మ "నాట్యమండపము నిర్మింపవలె" నని మనవిచేయగా బ్రహ్మ దేవతలతో తగిన అటుకు గనికని "దేవతలారా! మీలో [illegible] మండపమును [illegible] లను మాగుడుకుల విరివ్యలను [illegible] నట్య [illegible] వేదికను ఉపకరణములతోడి నగర్మనాద్యముల [illegible] "గాక." అని నాట్యశాస్త్రమునందున్న [illegible] (General manager) సౌమ్యత వలయునని (నాట్యశాలాధిపతియగు నిర్వాహకుడను బ్రాహ్మణుని కడ నాట్యవేదమును చదువుకొంటి

నని భావప్రకాశకర్త శారదాతనయుడు) ౨. నాట్యశాలలో తగినంతగాలి యుండవల యుననీ, ౩. నగ సుత్రు మెరయునంత వెలుగుతో నేపథ్యగృహ మొప్పవలె ననియు, ౪. రంగవేదికాధ్యక్షుడు (Stage manager) కనబడకుండవలె ననియు, ౫. శబ్దము మంద్రముగను గంభీరముగను యుండునటుల మేఘములు లేనిచో యుండవలెనని అభినవగుప్తము చెప్పెను. విక్రమోర్వశీయమున కాళిదాసు, వస్త్రనిర్మాణమున గానుపాడవ గుప్తమై. కవులమ్మతత్త్వశాస్త్రమనసు బ్రహ్మభగతకథను యథార్థముగా గ్రహించి నాను, తానును సంప్రదాయమును గత్తించుకొనినను, అభినవుడు భరతుని సూత్రము ప్రత్యేకములనను, అచ్చగలేదు. నాటక నాట్యసూత్రములను హృదయంగమమును నా వర్ణము చెప్పెను. కొన్నికొన్ని విషయములు నవ్యులకును అసమగ్యముగ కనబడిగల నగుటచే సర్వాధారత వదినవను.

మనువు నాట్యమును నిషేధించినను అభినవుడు రాజ్యనర్తకుల స్వీకరించి నటులు పాత్రోచితధర్మమును విడువక నడవవలెననియు, నాటక కృత్యాకృత్యములతో మన కేమి పని యనియు, స్పష్టముగా నిది నాటక మాత్రమే యనియు ఈ దారిని వ్యాఖ్యానించెను. (నటులపతనము గురించి భరతుడు ౩౬. అధ్యాయమున చెప్పెను)

ప్రత్యభిజ్ఞానీయమును తెచు గుంతికగా కాలము మునుపే అభిజ్ఞానశాకుంతలమును నాటకమని కాళిదాసు నభినవుడనే కాళిదాసుచెప్ప ఇప్పుడే మాయా. కావున నే అభినవభారతి యందు —గమ్యాణి వీక్ష్య—ఇత్యాదిగను వివరించెను.

నాట్యశాస్త్రము:- దీనియందు నృత్తము నృత్యము నాట్యము అనగా కావ్యములు నాటకములు గానము, మొదలగు వానికి సంబంధించిన అశేషవిషయములు కలవు. విషయము తెలియక దానిని అనుసరించము. ఇందలి విషయమూలకు చదువునట్టి కానాలు చెప్పవలెను. భగవంతుని యీ దశము ప్రవేశించిన మార్కండేయుడే ఈ గ్రంథము ప్రవేశించిన చదువరి. ఇటీవల పరిశ్రమములుగా రచితములగు నలంకారగ్రంథము లన్నియు దీని విభూతియే. పేటితూ? ఏ గ్రంథమే భాష యందైనను ఏ ఖండము నందును లేదు.

దీని యాగంభము చూచిన పురాణ మనిపించును. కాని మందరికి కష్టమైన దాని తెల రసభావనాటసామాజికాదుల తత్త్వము గుప్తము చేయుచున్నది. మరియు ఇది బ్రహ్మముఖోద్భూతము. నాట్యమునకు దేవత్వకల్పనములో బ్రహ్మగా ప్రోక్తము గుప్తమై యున్నది. దీని కూడ భరతుడే రచించి యుండె వచ్చుననియు, వృద్ధ... దుల ననుసరించి వృద్ధభరతున కీ భరతుడు బ్రహ్మతోడి సంబంధము కల్పించె ననియు, నేలయూహింపరాదు? ఈ కథమాత్రము పెచ్చుకథ కాదే! కాని యీ యూహ అభినవాది విరుద్ధము. ఇచట వరరుచి "ఉభయాభిసారిక" యందలి నిట వేశ్యాసంవాదములోని కుసుమపురమునగల ఇంద్రుని కొలువును, అందు పురందర విజయమను నాటకపు పోటీని భావకులకు గుర్తొనరింతును. అది ఇటుండుగాక!

మనము ఈ నాట్యశాస్త్రమున ముందుముందులకు సాగుదుమేని ఒకానొక శాస్త్ర సముద్రతీరమున నిలుతుము. దాని మథింతుమేని నిస్సంశయముగా ఒకానొక వేదామృతము దొరకగలదు. వేదము చెప్పునది, తన్ను అన్నిటను, అన్నిటను తన్నును కనుగొను బ్రహ్మానందము లేక భూమ. నాట్యవేదము చెప్పునది స్వసంవిదానందము లేక ఆత్మానందము. మరియు శాంతరసపక్షమున తాత్కాలికమే యగు బ్రహ్మానందము. ఈ రెంటికిని గల పోలికలు సారయునది.

రసశాస్త్రము భరతోపజ్ఞము కాదు. భరతునకు మున్నె రసము నిరూపితము కాకపోదు. మరి దానిగురించి మతభేదములు నెన్నియో దొరకక పోవు; కాని మనకు తెలిసిన వారిలో భరతుడు రసప్రవక్త. ఇతడు రససూత్రము చెప్పి చక్కగా ఇటులు వ్యవస్థాంశాంగికముల వివరించెను. —

పలు సంభారువులతో సంస్కరించిన అన్నము, చక్కెర, పొంగలి, పులిహోర మొదలగు వానిని నములుచు చవులూరగొనుచు హర్షాదుల ననుభవించు నటులు, సుమనస్కులగు ప్రేక్షకులు నానాభావములను, అభినయములను కనుచు, వినుచు, (దాని మొలకువ గొన్న) రత్యాదుల చవిగొనుచు హర్షాదుల ననుభవింతురు.

ఇచట నములుట దేహవ్యాపార మనియు చవులు గొనుట మనోవ్యాపార మనియు అభినవుడు నిర్వచించెను. (స్థాయిభావములు అనురసముల చవిగొందురు)

మరియు మరియొక దృష్టికోణము నుండి చూచి భరతుడు ప్రవచించిన రసస్వరూపమును అభినవుడు —"నటుడు నాటక మర్మము చేసుకొని నటించును. అతని వ్యాపారమునకు సాధారణీభూతమగు కవిసంవేదనము మూలము. కవిసంవిత్తే రసమని పరమార్థము. సామాజికుడు కవిసంవిద్వశుడై రసమును చవిగొనును" అని చెప్పెను. (చూ. ౬,౨౮) ఈ రసవిషయ మంతయు శ్రీ మాధవ రామ శర్మ గారు ౧౫౯-౧౬౭ పుటలలో వివరణ మొనరించిరి గాన నట నాగయునది.

సాహిత్యశాస్త్రమున కంతకును రససూత్రమె హృదయము. ఈ సూత్రమును లోల్లటు, శంకుక, భట్టనాయకులు మూడురీతులుగా వ్యాకరించిరి. అభినవుడు మొదలుగా పలువురు వీరిని ఖండించిరి. వీని నన్నిటిని చక్కగా అవగతము చేసికొనుట మనసునకు పడను.

భరతు డెనిమిది రసములనే చెప్పెను. ౬-౧౬ చూ. అతనికు ముందున్న కవు లాధికారికముగా శాంతరసమును గాని వత్సలాదులను గాని నాటకములందు నిరూపింప సందర్భము లేమికి కారణము కానున్నను. సౌందరనందము, నాగానందము మొదలగు కావ్యములు భరతుని కిటీవలవి. మరియు భరతుడు ఎనిమిది రసములకును జాతి వ్యాఖ్యానముల నిచ్చి శాంతమునకు చెప్పలేదు. ఈ కారణములచే భరతు డెనిమిది రసములనే చెప్పెనని — ఒప్పెనని కాదు. పలువురి నిశ్చయము. భరతు డష్టరసములనే చెప్పెనను దానికి భారతము సరుగిడని చెప్పవలెను. అనందుడు మొదలుగా ఈ పలివా

రందరును భారతమున శాంత రస మొప్పిరి. కాని వీనికి విరుద్ధముగా కాళిదాసు వగరుచి అష్టరసములనే పేర్కొనిరి. కాగా భరతుడు నాట్యమున మాత్రమే ఒప్పలేదా? కాని భరతుడు శాంతము చెప్పకపోవుటచే ఎలుగెత్తి చెప్పుట అని అభినవుడనెను. ఇది యిటుండగా నిర్ణయ సాగరముద్రిత మగు నాట్యశాస్త్రమున పాఠ్యగుణగణనమున వర్ణరసముల విషయమున "తత్ర హాస్య శృంగారయోః స్వరితోదాత్తైః వీరరౌద్రాద్భుతేషూదాత్తకంపితైః, కరుణవాత్సల్యభయానకేష్వనుదాత్తస్వరితకంపితైర్వర్ణైః పాఠ్యముపపాదయేత్" ఈ వాక్యమున వాత్సల్యము చెప్పబడినది. వాత్సల్యరసమును భరతసమ్మతమని విశ్వనాథుడు "సా. ద." "మునీంద్ర సమ్మతముతో వత్సలరసః" అని వ్రాసెను. ఇచట మునీంద్రపదము భరతార్థకము. అని యుండెను.

అభినవుడు శాంతరసమును భరతముద్రయుచ్చి స్నేహలౌల్యశ్రద్ధాభక్తులను ఖండించి నవరసమును నిలిపెను. కాని కొన్నిటి రసములు పదునారనే యున్నవి. అభినవుడు శ్రద్ధారసమును భక్తిరసమును ఖండించినను రసరత్నహారమున శివరామపండితుడు శ్రద్ధను, భక్తిరసాయనమున మధుసూదనుడును, ఉజ్జ్వలనీలమణియందు రూపగోస్వామియు చేర్చిరి. రుద్రటుడు ప్రేయోరసమును ధనంజయుడు అక్షమృగయారసములను, భానుదత్తుడు మాయారసమును ఉదాహరించిరి. భోజదేవుడు ఉదాత్తరసము లేక ఊర్జస్విని ఉద్ధతరసమును నిరూపించెను. మధురరసమును పలువురు స్థాపించిరి. అనుయోగద్వారసూత్రము వ్రీడనకరసమును చెప్పెను. శ్రీచైతన్యదేవుని శిష్యుడు కవికర్ణపూరుడు ప్రేమరసమును ప్రతిపాదించెను.

భావము లన్నియు రసములుగావచ్చు ననువాక్ప్రవాహము లొల్లటునితో మొదలై రుద్రటునితో పెరిగి భోజదేవుచే—"రత్యాదులు అతిప్రకర్ష గలిగినచో రసము లయినప్పుడు హాస్యాదు లేమి యపరాధము చేసినవి?" (శృంగారప్రకాశ) అని అనిపించెను.

ఇంకొకటి. రసమాత్ర మానందమయమను ప్రాచీనుల యభిప్రాయముగూడ నాటివలివారి గ్రంథములలో రసకలికా, శృంగారదర్పణ, నాట్యదర్పణ ములయందు అంగీకరింప బడలేదు. మధుసూదనసరస్వతి భక్తిరసాయనమందు [illegible] సాంఖ్యము ననుసరించి వివిధరసానుభూతిలో భేదముగలదని అనెను.

భరత నాట్యశాస్త్ర సంగ్రహము:- సంస్కృతమునందలి నాట్యవేదమును శ్రీమాన్ [illegible] రామశర్మగారు సంగ్రహించి శ్రీమదభినవగుప్తపాదుల మహాభాష్యముతో తెలిగించిరి. వీరిదివరకు రసగంగాధరమును, ప్రతాపరుద్రీయమును, ధ్వన్యాలోకమును, కావ్యప్రకాశమును, అలంకారసూత్రమును, వక్రోక్తిజీవితమును, తెలుగున రచించినటు చేసి ప్రకృతనాట్యవేదమును గూడ తెలిగింపదగినవారని వేరచెప్పవలసిన పనిలేదు. తెలుగుసేతలో చేసినకష్టము చానిదేకాని, దీని తెలుగుసేత మాత్రము తెలిగించు వారికి మాత్రమే తెలియగలయది. శ్రీ మానపల్లి రామకృష్ణకవిగారు దీనికంతటికి తొలుచి అవ

ర్తించినను అచటనచట నింకను మసకగనేయున్నది. దీని నవగాహన మొనరించుకొనుటకు ముందువెనుకలు కూర్చుకొని సమన్వితి చేయగల దేగచూపు కావలెను. ఇంతియ కాదు; శ్రీ మదభినవగుప్తపాదుల ప్రత్యభిజ్ఞాదివాదములనేస్తము ఉండవలె. ఈసామగ్రి కంటె ఎక్కుడే గల శ్రీమాధవరామశర్మగారు దీనిని మనకొసగి ఆంధ్రసరస్వతీశరీరమును బలిష్ఠమొనరించిరి.

చదువరు లలంకారశాస్త్రవ్యాఖ్యాతల నుండి కవుల భావనాశక్తినే గాక విషయమును విశదముగా విపులీకరించుశక్తిని గూడ కోరుకొందురు. వీరిలో భావనాశక్తిని మించిన విపులీకరణశక్తియు, విపులీకరణశక్తిని మించిన భావనాశక్తియు కలవు. "అందరు వత్సరాజులు కారని" శ్రీహర్షుడనినట్లును "అందరును......కాళిదాసులుకారు" అని అభినవుడనినటులును, "అందరు అభినవులుకారు" అని శ్రీమాధవు లందురు. తాము అభినవులే అయిపోయినంతటిది వీరి భావన. ప్రాతిశాఖ్యము వందలి వీరి యీ వాక్యములు గమనింపగగినవి—"ఒకప్పుడొకపంక్తి భావము గోచరము కాక దినము దినములు గడచినవి. ఏకదా భావాలోచనముతో నున్నప్పుడు.......వచ్చి తెలియజెప్పినట్లు భావించితిని. తెలిసినట్లుండ వ్రాసెడి వాడను..........ఏమి వ్రాయుదునో అభినవుడే యెరుంగును............అక్కడక్కడ అభినవుల భాగవతీపంక్తులు లేకపోయిన అభినవపంక్తులు వ్రాయుటకుత్సుకపడిన నా యభినవభావభావితమయిన చిత్తరీతి యని నాకుగా నేనే వ్రాయుటయు నా కర్తవ్యముగ భావించితిని."

ఈపంక్తులలో కల్మషములేని వీరి తపస్య మనకు కనబడును. ఈ తపస్య ఇంకొకరు గుర్తింప గలయది కాదు. ప్రాతిశాఖ్యమునం దట్టిద నీవిషయమొ ఒకభావన వెంట మరి యొక భావనగా సముద్రతరంగములవలె నిట్టి పొడుచుచున్నది.

వీరి భాష వేరు. కుంతకాభినవాదుల నిత్యమననము వలన నాకీ భాష యలవడినదని వీరే వ్రాసికొనిరి. హేతువు కార్యము సరిగా నున్నవా యని తెలుసుకొనుట మనపని. మరియు చదువరు లా మబ్బులలో దూరి మిన్నులను మెరపులను చూడవలసియుందురు. - 'శ్రీహర్షా!' 'శ్రీకృష్ణరాయా!' తమరీ కొబ్బరికాయల కేల కృషి చేసితిరయ్యా! అని గొణిగికొనినను వానిలోని అమృతము గ్రోలని సహృదయు లుందురా? వీరిలో శ్రీహర్షుడు—పెట్టవలెననియె కొన్నిముళ్లు పట్టితినని 'గ్రంథగ్రంథి రిహక్వచిత్' చెప్పనే చెప్పెను. ఇటులే శ్రీమాధవులుకూడ—నా ప్రయుక్త భాషను నే నారాధించుట నేర్చుకొంటిని. ఇది నా తపస్య-అని చెప్పుచున్నారు. ఇక మన కేదిదిక్కు? వీరిది మాత్రము సారపేశము కాదు. మరి ప్రబంధమును కాదు. ఇదియొక శాస్త్రము. ఇది ఒక క్రొత్త సాహిత్య శైలి. మనము గుణలుబ్ధులమేని రచయిత మనస్సులో దూరుదము. దీని చదువను భావింపను మనమె అలవాటు పడినసరి!

వీరయేయే విషయములందు కౌశలము చూపిరో ఆ యా విషయములను మరియొక పోలికగా ప్రాతిశాఖ్యము 420 పుటలలో ఉదాహరించియున్నారు. భావుకులు వానిని పరిశీలింతురు గాక.

నాట్యగృహమునకు సంబంధించిన 'మత్త-' (పారిభాషికములని తలంపబడు) పదముల కర్థము నిర్ణయించుటలో అభినవుడే బహువిధములుగా భావించెను. నాట్య గృహప్రతిమలను లోగడ చూసి ఒకరు గీచి ముద్రింపించిరి గాని అవి సంతృప్తికరములు గా లేవు. రెండవసారి ముద్రించిన నేటి నాట్యశాస్త్రమున **Prof. D, Subba Rao. B. E. A. M, I. E. Dean, Faculty of Technology and Engineering M. S. University of Baroda** గారి వ్యాఖ్యయు ప్రతిమలును, అనగ అను బంధముగా పరిశిష్టమున చేర్చబడినవి. ఇందువల్ల మత్తవారణి మొదలగు క్లిష్టపదముల కర్థము విస్పష్టము. పదము క్రింద శ్రీ సుబ్బారావు గారు తమ వ్యాఖ్యావ్యాఖ్యయందు గ్రహించిన

"అభినవగుప్తవ్యాఖ్యానాధిపత్యం... మయూర...
అభినవస్య శాస్త్ర... ప్రమాణ... విద్య... త్రే"

అను శ్లోకము చదువ తగినది. ఆ ... పదము ... చేర్పబడి యున్నది. మరియు ఈ ముద్రణమున ... ప్రతిమలు కలవు. ... సంపాదకులు ... వీని గురించి ... ధనము ... గాని, ... సంక్షిప్తము.

వీరి శ్రమను నేను గుర్తించితిని. నేను ... గుణముల ... వాచంయముడను.

నాట్యవేదము రెండవ సంపుటమును గూడ కొలది నాళ్ళలో ముద్రింపగలరని ఆశింతము.

Sri, M. Anantasayanam Ayyangar

Speaker : LOKSABHA

"Natyaveda is an interesting subject, but to write a treatise on that is rather difficult. The art is highly technical. You have tried to make it as easy as possible. I hope and trust that it will be extensively used by all lovers of art. The art of dancing is spreading in the country and every girl is expected to learn both singing and dancing. The edition that you have brought out is for scholars as well as for students. I hope that it will be found useful and will adorn the library of every cultural and educational institution."

కేరల రాజ్యపాల

శ్రీ బూర్గుల రామకృష్ణరావు

నాట్యవేదమును కేవలవిహంగమదృష్టితో చూడగలిగితిని. నాట్యము ప్రయోగాత్మకమయిన కళ. అది శాస్త్రీయసంప్రదాయవిలసితమయినచో పురుషార్థహేతువు. కళాసంప్రదాయము లతితీవ్రతతో మారుచున్న ఈ కాలములో శాస్త్రీయగ్రంథముల యావశ్యకత ఎంతేని కలదు. ముఖ్యముగా దక్షిణభారతమున భరతనాట్యము వివిధ రీతుల నభివృద్ధినొందుచున్న ఈ తరుణములో మీ నాట్యవేదము వంటి గ్రంథములు తత్కళోపాసకులకు ఎంతేని యుపకరింపగలవు. ఇందు "రససమీక్ష నాటక మీమాంస" వంటి ప్రకరణములు నాట్యరసపుష్టికి దోహదమిచ్చునవి.

శాస్త్రపరిభాషాజటిలములయిన గ్రంథముల ననువదించుట వాటిసారమునుదీసి సులభగ్రాహ్యముగా సంగ్రహించుట మిగుల క్లిష్టమయినపని. తామివ్విధమగు కృషి యందు సిద్ధహస్తులు. ఇందుకై తమను హృదయపూర్వకముగా అభినందనలనందించుచు "కేంద్ర సంగీతనాటక అకాడమీ" వారు చూపించిన విజ్ఞతకూడా ప్రశంసనీయమని భావిస్తున్నాను.

తాము గావించిన పూర్వపరిచయస్మరణము మా ఉభయులను స్పందింప జేసినది. తమ నాట్యవేదము ఆంధ్రావళి ఆమోదమును పొందగలదని విశ్వసిస్తున్నాము.

Sri, Dr. V. Raghavan, M.A., Ph. D.

Professor of Sanskrit, Madras University.

Executive Member : Sangita Nataka Akadami, D E L H I.

"Pandit J. Madhavarama Sarma, Guntur, who has already brought out in Telugu some standard Alankara works in Sanskrit, has brought to bear on the present undertaking of his — a Telugu exposition of Bharata's Natya Sastra his close acquaintance with Alankara Sastra. In this exposition he has taken the leading topics of Bharata's Natya Sastra and explained them, incorporating some of the ideas in Abhinava Gupta's commentary on the text. Some topics which are germane to drama have been left out or touched only briefly; also the treatment is although couched in a scholarly, style, it would have been of greater use to the general Telugu reader and those interested in drama if the approach and treatment had been from a broader background and in a more popular style, and with correlation to surviving examples and illustrations. But considering the pawcity of authoritative and informative books in Telugu, the author should be congratulated on the undertaking and its accomplishment."

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : యమ్. యల్. ఏ.

శ్రీ శర్మగారు రచించిన నాట్యవేదము చదివితిని. ఇది గొప్పగ్రంథము. దీని గుణగణము వివరించుట గొప్పపండితులకైనను అసాధ్యము. భరతశాస్త్రము సామాన్యము కాదు! శాస్త్రములలో నిది యున్నతస్థానమును వహించిన శాస్త్రము. దాని గ్రహించుటయే కాక వ్యాఖ్యానము గూడ చేయుట మహాపండితులకే సాధ్యము. శ్రీ శర్మగారి ప్రతిభ విద్వత్తు భాష్యానము ఆంధ్రదేశమందే గాక సంస్కృత వాఙ్మయప్రపంచమున పేరున్నికగాంచినది. అట్టివారి భాగ్యమున కెంతయు తగునది.

కట్టినవన్ని నాట్యశాలలనియు, వేషముకట్టిన వారందరు నటులనియు కట్టుబొట్టులు లేక విచ్చలవిడి చెలరేగు నీకాలమున ఈ శాస్త్రము నెల్లరు తెలిసికొనుట యెంత అవసరమో చెప్పనలవికానంతలోనే యీ గ్రంథము వెలువడినది. స్త్రీపాత్రలు స్త్రీలే ధరింపవలెనన్నది నవీనసిద్ధాంతమనుకొను నీకాలమున నటీ సృష్టియే బ్రహ్మనిర్ణీత మని తెలిసికొనుట ముఖ్యవిషయము. శర్మగారి యీ శాస్త్రసేవ యెంతయు కొనియాడదగినది.

శ్రీ వేదాల తిరువేంగళాచార్యులు

మీ నాట్యవేదము చదివితిని. మూలగ్రంథములో ప్రాచీనలక్షణనిబద్ధమై యున్న విస్తృతముగను, కొన్నికొన్నిచోట్ల మనకు సందిగ్ధము గోచరించని దిశలోను ఉన్న విషయములన్నియు క్రమబద్ధముగ స్వీకరింపబడుట అత్యంతమాశ్చర్యకరమని నాలసంవత్సరముల నాడే నేను తలచియుంటిని. ఆపని మీవంటి అభిజ్ఞతముల వలన నెరవేరిన దనుట అన్నివిధములను సమంజసముగ నున్నది. అదియు మన తెనుగులో వచనరూపమున నుండుట మన తెనుగుజాతి కెంతయో యుపకారము. ఈ విషయములను ప్రకృతములో నాట్యాభిమానులందరును గ్రహించి యీ గ్రంథము తమ యుపయోగమునకు తీసికొనివచ్చుట ఆవశ్యకమై యున్నది.

భరతనాట్యశాస్త్రవ్యాఖ్యానములలో ప్రకృతము సమగ్రముగా దొరకుచున్నదియు ప్రామాణికమయినదియు అభినవగుప్త వ్యాఖ్యానమే. దానిని మీరు చక్కగా గ్రహించి దాని యభిప్రాయములను గూడ కూర్చుటవలన విశేషమును తెలియగోరువారు తమయాశయసిద్ధి కెంతయు సంతసింతురు. కొన్ని పదములు, పదార్థములు, కొన్నింటి నానాభావవికల్పములు ఇవి యన్నియు సావధానముగా తెనుగున వివరింపబడియున్నవి. చాల ఆవశ్యకము చాలమందికి దురవబోధము అవశ్యబోద్ధవ్యమునునైన దీని మీరు బాగా గ్రహించి చేరవేర్చుటను నేనెంతయో అభినందింతును. ఆధ్యేతలకీ నాట్యవేదపు మార్గము నిష్కంటకముగను సుగమముగను చేయబడినది.

నాట్యవేదప్రవర్తకులలో పితామహమహేశ్వరులే యుండి మాధవుడు లేని కొరతను మీరు తీర్చితిరని నేను మనసార సంతృప్తిపడుదును.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణః

నితగతు శివ శ్చగణయుగ
చలన జగత్పాలనపటురాయుస్తే
మా ధ వ రా మ ను శర్మన్!
జమ్ములమడకాన్వయశీతాంశో !

అనుశీన నాటకా సముదయంబుల నెన్నను, సర్వవేదశా
స్త్రముల యశేషభాగము ముదంబునఁ బొందను బుద్ధిబాహువి
క్రమమున దుర్గమార్గజల గాంగవ నాట్యసరస్వతీ సము
ద్రము దరియంగ నీదను విధాత్మన కైనను నేరఁబోలనే

మునిన్నాకి దక్షినవగుష్ఠం జెన్నగఁ జూ నీఁద మతమహోను పథమఁగ్గై
ని నన్నన్నవలయు నేంకి నన్నా! తెలుగులదిసళ్ దయాపగు డోనుళ్

శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి

అనుతీ గానసుధాస్వాది పరిమళాస్వాదానుసంధానవి
ధిమహైమ్మ, శాశ్వతచేతనాత్మకకళాగ్దీంపైన శ్రీనాట్యవే
దముతో మానవరామశర్మ గనగుస్త్రబ్రహ్మమై తెల్గులో
కముసంగొల్కొ నవీనసృష్టి మెలుగొల్పెన్ జేసి సంతుష్టిగన్

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు

శుభయుసంధ్యాతాండవోల్లాస శివపద బ్రహ్మచిత్తమున భావన మెలంగి
పదమనిష్ఠా వికస్వర దివ్యభరత సంవిన్మూర్తి కరుణ నావిర్భవించి
లక్షిపదగుప్త శైవాగ్య బహువిధవ్యాఖ్యాపరిష్కార మనఘుఁ డించి
సౌందర్యముగ్ధ ప్రసర్పదాశ్చర్య రసిక శేఖరుల నమస్కృతుల నంది

అనని దిరుగాడు నాట్యవేదాస్యగాస
దమోజముఖి సర్వదర్శన సౌభాగ్యతరుణ
మాధవానీతశృంగార మహిత యగుచు
చవులుగొని తెన్గుపాలముల సంచరించు

శ్రీ కరుణశ్రీ

భరత ప్రశంస

నీలాతాండవలోల ధూర్జటి కటాక్షింపోత్తమాలా చల
ద్భావేందు ముజ్జ్వల నాట్యశాస్త్ర రచనా పాండిత్య ప్రజ్ఞా స
ద్వాలంకారిక మార్గదర్శనః నవానందానందమందాకినీ
శ్రీ లంబ్రము, నవరాష్ట్రనుత్య భరతాచార్యున్ ప్రశంసించెదన్

నాట్యశాస్త్ర ప్రశంస

రససారాంశము, భావపూర్ణము కళా సామ్రాజ్య, ముద్దీప్తనా
శిక, మాండవ్యనిధాన, మార్గము, సలంకారాస్యము, దేవతా
వంశస్యాత్మకమయ్యె, ముజ్జ్వల సుస్పష్టంశదీప్యమాన నా,
పవమానమ్ము రయము భారతీయ మలయు ప్రాశస్త్యగు ధైర్యమ్ము

అభినవగుప్త ప్రశంస

శ్రీ కాశ్మీరము పొంగి పొంగి పులకించగా నీవు పాండిత్యమున్
సోకగా; దివ్యనుభూతులతోటలు నాస్యన్ సంగీత నియమంబు, ని
త్యాకాంక్షించ రసాత్మ, నీవు వలత నాట్యంబునన్ మహోన్నత వి
లోకం బంతయు లోచనాబు ప్రకాశించెనే గురుసమన్

అభినవభారతీ ప్రశంస

ధ్వన్యాలోకము కన్ను వెన్నెలమది సుస్పష్టమై పొంగి సుస్థి
ఘనవ్యం బుజ్జ్వలమైన దార్శనిక మార్గ న్యాయము మాన్యము బసా
మాన్యంబైన మహాసౌధకం సత్వవసంబు, నాట్యసమ
క న్యాలోకము చెలకొన్నది బాగుగా లోకహితమ్ము

మాధవ ప్రశంస

యన్మహోపన్యాస తన్మయత్వమ్ము పొంగిపొరలుచు ప్రేక్షకుల ధూరి
యద్వ్యక్తిగిరి దివ్యద్వ్యుమద్గంగమ్ము వన్నెలై వెలుగు సౌభాగ్యము
యత్కృతుల్ కళ్యాణసత్కృతుల్ గాను కళి నృత్య మధుర సాహిత్యల
యద్యశోలత సంసమద్యానముల, బూచె కొల్ల కొల్లగ మంచి ముత్యాలు

అతడు నవరసగంగాధరాద్య శేఖ
సాహిత్య సాంస్కృతా లోక చక్రవర్తి
"అభినవానందభరత" భావమూర్తి
రస పథ విహారి మాధవ రామ సూరి

స్వ సం వా ద ము

"సర్వత్ర భావపటలేన విజృమ్భమాణ
విచ్ఛేద శూన్యపరమార్థ చమత్కృతిర్యా
తాం పూర్ణవృత్త్యహమితి ప్రథనస్వభావాం
స్వాత్మస్థితిం స్వరసతః ప్రణమామి దేవీం"

శ్రీ భరతముని నాట్యశాస్త్రసంగ్రహమయిన ఈ నాట్యవేదమును ఆంధ్రములో నిరూపింపవలెనని నాకుగా నేనె చిరకాలముగా సంకల్పించితిని. విశిష్టసారస్వతేయులు కల యొక సమితిలో అచింతితప్రాయముగనె నేను నాట్యనాటకసమారంభోపన్యాస మొనరించుట, బహుచింతితార్థముగ పూర్వమె హృదయసంశ్లిష్టమయిన నాట్యవేదము వెలయింపజేయుటను నేనుగా పలుకుట సహృదయులకు సంతోషమె యాయినది. నా నిరంతరచింతా తంతుస్యూతి నాట్యార్థము గుర్తించి శ్రీబందా "ఓం" పలికెను. నేను 'శ్రీ'మన్నతిని. భారతప్రభుతా సంగీతనాటక అకాడమీ పురస్కృతిని నాట్యవేదము పొందుట "కలాక్షేత్ర" వ్యవసాయఫలము. కలాలాలిత లలితహృదయుల భాసనాట్యము సాహిత్యోహృదయసంవాదసుందరిత నాదు నిత్యచేతన. బహుగ్రంథముల ప్రమాదముద్ర పలయుట దేహాభిమానోక్తి కావున సహృదయబహుగ్రంథములు శ్రీగార్హస్థ నాట్యవేద ముపకారి కృతి యని భావించి అకాడమీసంభావనము సము చితి మనిరి. శ్రీసాంబమూర్తి గారు ననిరి. అభిజ్ఞు లూరీకరించిన బహుజ్ఞవచోభాగము లను నేను మోదల వహింపగలను. అకాడమి అధ్యక్షులు ఆదరమున నన్నింతచేసిరి. సత్యము సంభావించు కొని ద్వితీయభాగము నివేదింతును.

శ్రీమదభినవుడు స్వాత్మప్రత్యయముకల కృతిసుకృతి. సర్వతోదిక్కమయిన ఆతని విశేషమును అ భి న వ ద ర్శ న ము గా నిరూపింపవలెనని స్వాస్థ యున్నది. కాని యభినవుడు

పూర్ణత్వాత్కరణావహానశుచిః సత్తర్కమూలోన్మిష
త్త్రిజ్ఞానల్పలతాభి షేకవిను మైరభ్యర్చ్య హృద్దేవతాం
సీయూషాసవసాగరుంభగ మహాసాహిత్య సౌహిత్యభాక్
విశ్రామ్యామ్యహమీశ్వరాద్వయకథాకాంతాసఖః సాంప్రతం

అని యనగలవాడు. నేనిట్టి విషయముల నెట్లు కలనాడను కాగలను? అయినను "యుష్మాః కృపా". సదృష్టశాస్త్రశాస్త్రి యభినవుడు సర్వజ్ఞాపిలాసుడు. కాని అతని అలౌకిక విలాసమును శాస్త్రకారులను తేను.

"నానాశాస్త్రోద్యోగాః స్థితాః శివదృష్ట్యా మత్సరిణః సరే
సంగృహ్య పి కం ప్రయోగాంశ్చ శ్రోతారో యదనాగతాః"

అనినాను. అభినవబోధాదిత్యప్రసారము పొందిన సకలవిషయములును సకలములు. అభినవుని నేను అంతట వ్రాయలేకపోయితిని! అవికలముగా సకలముగా ననుట నా అస్వారసము. దుష్ప్రవేశము సుప్రవేశ మొనర్చుకొనియు నింత కాగా నింతింత వ్రాయజాలనైతినని నా హృదయము నాకు తెలియ జెప్పెను. శ్రీ జయరథు లనినట్లు;

"యుగాన్తస్థితి నిఖిలాగమేషు పదవిద్యో యోగశాస్త్రశ్రమీ
యో వాక్యార్థ సమన్వయే కృతరతిః శ్రీ ప్రత్యభిజ్ఞామృతే
యస్తర్కాన్తర విశ్రుతి ప్రుతతయా ద్వైతాద్వయజ్ఞానవాన్
సోऽస్మిన్ స్యాదధికారవాన్ కలకలప్రాయం పరేషాం వచః"

అభినవాత్మప్రత్యయము నస్మాదృశులు అందుకొనుటెట్లు వానినుండు. "ఒకచోట యిది యిట్లు ఎట్లు వ్రాసితి" వని శ్రీగురువు లనిరి. సుహృదయుల భావ సన్నిధి నా నిధి. అందుకు నాకు సన్నిధి. స్వసంవాద స్వస్పంద సుందరులు నన్ను నాత్మవేదమును మన్నించుటను "శ్లోకగోష్ఠి" భగవదభినవవేదము ప్రకృతము వలయుననీ కావలయు వారనిరి. నే నిట్లు సవ్రిమించితిని. స్వసంవాదమోదము కల నేను శ్రీమదభినవమూర్తిని వేడుచును.

"సంతోऽనుగృహ్ణన్తు! కృతిం మదీయాం
గృహ్ణన్తు పూర్ణాం విధిరేష తేషాం
తతోऽపి గృహ్ణన్తు విశిష్టం సా
సర్వానుగృహ్ణాతు చ శక్తిపాతాత్"

మాధవరామ శర్మ

నాట్యవేద ప్రాతిశాఖ్యము

ప్రాతిశాఖ్యము

ఈ నాట్యవేదమున కిది ప్రాతిశాఖ్యము. భరతముని నాట్యశాస్త్రము నాట్యవేదము. భరతసంహితము షట్సాహస్రి యని ప్రసిద్ధి యున్నది. ఈ నాట్యవేదములో కంఠపాఠయోగ్యము లయిన భరతుని శ్లోకము లున్నవి. కతిపయములు విశిష్టములని యనుసంహితము లయినవి. శిష్టముల తాత్పర్య మంతయు నవికలముగ నింపియున్నది. ఈ నాట్యవేద మీసంప్రఖ్య మగుటలో, భరతగ్రంథ వివృతికర్త అభినవభారతీబ్రహ్మ శ్రీమదభినవగుప్తపాదుడు సర్వహేతువు. అభినవుడే నాట్యవేదవ్యాసుడై నాట్యవేదమును వేదాయిత మొనరించినాడు. అభినవభారతి నాట్యభాష్యము. అవికలముగా సకలముగా అభినవభారతి యీ నాట్యవేదములో నాంధ్రభాషాభాషిత మయినది. ఇలదు ప్రధానరూపభేదములతో సంకేతితము లయిన యవాంతరవిషయము లనేకము లున్నవి. అసంకేతితము లయినను స్వసంకేతసిద్ధములుగా పరిశ్రుతము లున్నవి. కృతప్రవేశు లకృతకబుద్ధివిభవు లాసారితచిత్రప్రసారులు కాగలరు.

౧. నాట్యవేద సముదయము

నాట్య మనునది రసస్వభావము. నాట్యమే వేదము. బ్రహ్మగారు మొదట దీని ప్రవర్తింప జేసెను. నాట్యము వేదముల నుండి యావిష్కృత మయినది. పరమపురుషార్థము నాట్యవేదప్రయోజనము. తదభిలాషు లందరు రసవశు లగుదురు. ఈ నాట్యవేదము భరతభావదర్పణము. అభినవభారతీప్రాణము. నాట్య మనగ వినయ విషయము. ఒకప్పు డాత్రేయాదిమునులు భరతుని సన్నిధి జేరి "నాట్యవేద మెవరి కొఱకుద యించిన" దని యడిగిరి. నాట్యము శిష్టప్రామాణికము. భరతుడు దాక్షిణ్యదక్షుడు. నాట్యవేదకథ చెప్పినాడు. వీరుపదేశయోగ్యులని భరతుడు భావించి స్వవిషయవిశ్వకోశ మయిన లలితవిజ్ఞానసర్వస్వ ముపదేశించినాడు.

స్వాయంభువ మన్వంతరమున కేడవది యయిన యీ వైవస్వతమన్వంతరమున త్రేతాయుగములో జంబూద్వీపమున లోకము సుఖితదుఃఖితమై గ్రామ్యధర్మముల ప్రవర్తించినది. గ్రామ్యధర్మ మనునది శాస్త్రవాసనలు లేని జనుల దేశోచితధర్మము. అప్పు డింద్రాదులు బ్రహ్మసమీపమున కేగి బహుజనసాధారణ మయిన క్రీడనీయకమును నిర్మింపు మని కోరిరి. అది శ్రవ్యము దృశ్యము కావలె ననిరి. ప్రీతిపదముగ వ్యుత్పత్తిప్రదముగ నుండుట గోరిరి. శాస్త్రముకంటెను నాట్యమున సుఖముగ వినోదు లగుదురు. సార్వవర్ణిక నాట్యవేదము నిర్మింప వలెనని యింద్రుడు గోరెను. సర్వవర్ణముల వారు సరస సుకుమార నయమున కావ్యము స్వకర్తవ్య ముద్బోధించినప్పుడు సరసముగా సుకుమారముగా ననురక్తు లగుదురు. ఇట్టి యీ కాంక్షను బ్రహ్మ గుర్తించి "సర్వశ్రావ్య మయిదవ వేదము నిర్మింతును" ననెను. ఆ నవవేదము సర్వపురుషార్థసాధకము. కలాగమ్యముగ సర్వశాస్త్రార్థముల నిది నిరూపించును. నాల్గు వేదము లందును నాట్యనాట్యాంగము లున్నవి. ఋక్సామయజురథర్వములనుండి పాఠ్యగీతాభినయరసముల సర్వవిదుడు బ్రహ్మ సంగ్రహించినాడు. పాఠ్యము నాట్యశరీరము. గీత ముపరంజకము ప్రయోగ ప్రాణము. అనంతర మభినయము పిమ్మట రసము చెప్పుట సముచితము. పాఠ్యాదులు రసప్రపదనములు. నాట్యము ప్రీతిమయము. తద్విజ్ఞానమున వ్యుత్పత్తియు నున్నది. ఈ నాట్యవేదము శాసనప్రధాన మగు శాస్త్రము కన్న విలక్షణము. విజ్ఞానిక ప్రాణవేదము. ఇట్లు బ్రహ్మ నాట్యవేద మావిష్కరించి కుశలవిదగ్ధులచే దీని ప్రయోగింపు మనినాడు. దేవతలు సుఖార్థులు. ప్రయోగసమర్థులు కారు. వేదవిదులు ఋషులు సమర్థులు. బ్రహ్మ భరతుని జూచి "నీకు పుత్రశతమున్నది. ప్రయోగింపుము." అని యనగా భరతుడు దానంగ్రహించి నాట్యవేదము నేర్చి, ప్రయోగము గుర్తించి, ప్రయోగనిశ్చయము గలుగు నట్లు పుత్రుల కభ్యాసము చేసి ప్రయోగము నేర్పినాడు.

భరతపుత్రుల నామము లన్నియు సార్థకములు. ఎవరే విశేషమున సమర్థులో వా రందు నియుక్తు లయినారు. భరతుడు ప్రయోగ మునక్రమించి ప్రయుక్తప్రయోగము బ్రహ్మకు నివేదించినాడు. ఆ ప్రయోగమున భారతి సాత్త్వతి యారభటి మూడు వృత్తులె యున్నవి. కైశికీవృత్తి లేదు. కైశికిలో నృత్యాంగహారములు రసభావక్రియలు సుందర మృదుల సన్నివేశరమ్యతలు కలవు. స్త్రీ లున్న నే తత్ప్రయోగము శక్యము. "కైశికి ప్రయోగింపుము" అని బ్రహ్మ యని నాట్యాలంకారనగలు ప్రయోగనిపుణ లయిన యప్సరోవనితల సృజించి భరతుని కిచ్చినాడు. సకలప్రయోగమునకు కైశికి ప్రాణము. నాట్యములోని వాగంగసత్త్వముల చేష్టాసామాన్యము చతుర్విధము, ఇదియె వృత్తిచతుష్టయము, కైశికి లలితసుందరము. అది లేని రూపకము వైచిత్ర్యశూన్య మగును. వైచిత్ర్యము కలుగుటకు వికస్వరనిర్వాణచమత్కార మపేక్షితము. అది పవిత్రతానిదానము. పవిత్రత లేకున్న శిష్టాశత మున్నను విచిత్రత రాదు. వనిత లున్న నిజహృదయరసమున నిర్వ్యాజచమత్కార ముదయించును. కావున బ్రహ్మ

యప్సరఃకన్యాసృష్టి చేసెను. లీలావిలాసశోభాకాంతులు కల కాంతలై కమనీయత కూర్పగలరు. మునికన్య లెట్లు తగుదురని భరతు డప్సరఃకన్యకలకు శిక్షణ మిచ్చి కైశికి ప్రయోగించినాడు. స్వాతి మునిని వాద్యవిధానమున నారద గంధర్వుని గానయోగమున నియమించినాడు. వాదకులు గాయకులు నాట్యాచార్యాధీనులై యుండవలెను. భరత నాట్యము పూర్ణప్రాయ మయినది.

ఒకప్పుడు భరతుడు బ్రహ్మను చేరి "నాట్యము గ్రహించితిని" "ఏమి చేయుదును?" అని యడిగెను. "భాద్రపద శుద్ధ ద్వాదశినాడు మహేంద్రు డసురులపై విజయము పొందినాడు. అది ధ్వజమహ మహోత్సవము, అప్పుడే నాట్యప్రయోగ ముచితము" అని బ్రహ్మ సూచించెను. భరతు డప్పుడు మంగళ మాచరించి దేవతలు దైత్యులను జయించుటను నాట్యముగా ప్రయోగించినాడు. బ్రహ్మాదులు సంతసించి బహుమతు లిచ్చిరి. ప్రయోగ మొకవిధమున సఫల మయినది. దేవత లప్పుడు పురాకల్పములోని దేవాసురచరితకీర్తనము భావించిరి. వర్తమాన కాలచరిత్రానుకారమున రాగద్వేషాదు లుదయించును గాని ప్రీతివ్యుత్పత్తులు కలుగవు. దానవులు వర్తమాన ధర్మకర్మ సంబంధమున భ్రమ విప్రలబ్ధులై క్షోభపడి విఘ్నము లుత్పాదించిరి. అందరు లేచి పోయిరి. నటులకు వాక్చేష్టా స్మృతి స్తంభము కలిగినది. ఈ ప్రయోగవైషమ్యమును మహేంద్రుడు గుర్తించి తన ధ్వజము పట్టి విఘ్నము లసురులు జర్జరీకృతు లగునట్లు చేసినాడు. అతని యా యాయుధము "జర్జర" మయినది. భరతు డసుర కార్యము నాలోచించి రక్షావిధి నభిలషింప బ్రహ్మ విశ్వకర్మను రావించి "మహామతీ! నాట్యభవనము నిర్మింపుము" అనెను. భవనము సిద్ధ మయినది. వాస్తువిద్యావిదుడు నాట్యమండప నిర్మాణ స్థపతి కావలెను. బ్రహ్మ నాట్యమండపమును చూచి రక్షణవ్యవస్థ నేర్పరచినాడు. సామమున విఘ్నముల దూరీకరింప దలచినాడు. "లోకపితామహులగు మీరు దేవత లెట్లో దైత్యులట్లె కావలయును. మమ్ము మీరు ఖలీకరించిరి. దేవతల యిచ్ఛానుసారమున నాట్యము నిర్మించితిరేల?" అని విరూపాక్షు డైత్యు డనెను. అది భావించి బ్రహ్మ యిట్లనెను. మీకు కోపవిషాదములు వలదు. మీరు భ్రాంతి పడినారు. నాట్యవేదము శుభ మశుభము వికల్పించునె గాని సాక్షికముగా దేశకాలపాత్రల నుపలక్షింపదు. మీ యనుభావనము కాని దేవుల యనుభావనము కాని నాట్యమున నుండదు. "త్రైలోక్యభావానుకీర్తనం నాట్యం" అందరి యవస్థానుకరణమె నాట్యము. దేవాసురభావముల కిది యతీతము. నాట్యమున నియతిలోకానుకార మున్నది. ద్రష్ట సాక్షికదృష్టి కలవా డయినచో రసాస్వాదము కలుగనె కలుగదు. కవియు నియతి సర్వసంబంధ వర్జిత నిశ్చయము కలవా డయినచో నాతని కావ్యమునను కావ్యత్వమె కలుగదు. సహృదయులు విభావాది సాధారణ్యమున సంభావింతురు. హృదయసంవాదమున తన్మయీభావము పొందుదురు. వారి విమలహృదయదర్పణమున దేశకాలవిశేషము లుండవు. లోకబుద్ధులు కలుగవు. స్వాత్మ ద్వారమున విశ్వము వారు దర్శింతురు. సర్వమును వారలకు సంవిజ్ఞాతీయము. ఈ

యుపాయసంవేదనము లేక మీరు నాట్యానుభూతి నొందు లయినారు. నాట్యము మిమ్ము ఖలీకరించిన దని యుపహసించిన దని తలచితిరి. లోకము నందుండు ధర్మాదులు సంవేదనయోగ్యములు కావు. జగములో విషయము సుఖదుఃఖములు మొదలగునవి కవికల్పనాప్రభావమున సంవేదము స్థాయికరుణము మానందపూర్ణ మగును. గొంతని నాట్యగ్రహణ మేలని అని తలంచుడు! నిరాధారవృత్తము దర్శింప శక్యము కామోగదా! మీరిది మీకు ప్రత్యాదేశ మని భావింప దగదు. సుఖాదులు సంవిత్స్వభావములు. అవి యభినయోపేతములై ప్రతీతము లగును. అభినయములు రత్యాదుల యాభిముఖ్యము కలుగజేయును. సంవిద్దర్పణమున సంక్రాంతము లగును. మీకు విషాదము వలదు. ఇది హితోపదేశము. ఇది విశ్రాంతిజననము. ఇది లోకోపదేశము. ఇది వినోదకారణము. ఇది వినోదజననము.

౨. ప్రేక్షాగృహము

బ్రహ్మ సామము సఫల మయినది. వినూపాధ్యాయులు సంతుష్టు లయినారు. విఘ్న మాపాదింప దలచ లేదు. బ్రహ్మ నాట్యమండప యజనము చేయించెను. నాట్యమందిరపూజ శుభార్థప్రాపకము. ఈ పూజలు సౌందర్యసంపాదకములు "శోభా ప్రధానం హి నాట్యే సర్వం" రంగదైవతపూజనము యజ్ఞసమ్మితము. నాట్యమందిర లక్షణ పూజన విధానము దేవతలకు నుపకారి యగును. సంకల్పముకన్న నిర్మాణము జ్ఞానాపేక్షము. దివ్యుల కన్నియు మానస సృష్టిలో నుపపన్నములు కాగలవు. మానవుల కన్నియు యత్నసంపాద్యములు. ధీమంతుడు విశ్వకర్మ శాస్త్రానుసారమున త్రివిధసన్నివేశము కల్పించినాడు. వికృష్టము, చతురస్రము, త్ర్యస్ర మని ప్రేక్షాగృహము త్రివిధము. ప్రమాణమును బట్టి యొండొక జ్యేష్ఠ మధ్యమావర భేదములున్నవి. మధ్యమము ప్రశస్తము. ఈ మండపములు హస్త-దండ ప్రమాణముల పరిమితి యగును. మధ్యము మండపములో నాట్యాభివ్యక్తి బాగుగా నుండును. శబ్దము విస్వరము కాదు. ముఖరాగము దృష్టికి సువ్యక్త మగును. వాద్యము గేయము శ్రవ్యతర మగును.

మానవుడు దేవవిధానములతో విస్పర్థింప గూడదు. భూమి పరీక్ష యొనర్చి ముహూర్తము నిర్ణయించి సూత్రప్రసారము చేసి తగిన విభాగమున రంగశీర్షము రంగపీఠ మేర్పరుప వలెను. సర్వవాద్యములతో సర్వమంగళములతో స్థాపనము చేయ వలయును. కలావినోద విధానముల సంగీకరింపని వారిని దరిజేరనీ రాదు. రమ్య దారుశిల్పము కూర్పవలెను. శైలగుహాకారముగా నాట్యమండప ముండవలెను. నివాత మండపమునందె గీతవాద్యములు గంభీరము లగును. అచట శబ్దము భ్రమించి పరస్పర ప్రతిశ్రుతి కలదై సమారంభసంపూర్ణ మగును. నాట్యమండపమును భిత్తికర్మ చిత్రకర్మ లేర్పఱచి లతాబంధముల కూర్చి కలాసుందర మొనర్పవలెను. కలాసౌందర్యమున ధర్మతత్త్వము ధర్మకర్మకరణములందు కలాదమ్యత నిరూపించు నాట్యగృహము భారతీయ సంప్రదాయము నుద్బోధించు చున్నది. శుభ నాట్యగృహము సర్వలక్షణ సంపన్నము

కాగా గో బ్రాహ్మణ నివాసపవిత్ర మొనరించి, దేవనతి చేసి, జర్జరము పూజించి, యుదకుంభము రంగమధ్యమున స్థాపించి, ప్రదీప్తశిఖాప్రకాశము చూచుకొని నాట్యాచార్యుడు రంగపూజన మొనరింప వలెను. కలాత్మ కారంభము దైవసమారంభముతో నుండవలయుటను భరతు డనేక విధముల సూచించుచున్నాడు. ఈ సాంప్రదాయిక మయిన సమారంభము ననుసరించుటయె భారతీయసంస్కృతి మర్యాద.

3. అంగహారములు

భరతు డీ విధము సర్వ మొనరించి యనంతరకర్తవ్యమును బ్రహ్మ నడిగినాడు. "నీ వమృతమంథన మాయోజనము చేయుము" అని బ్రహ్మ యానెను. నాట్యవేద నిర్మాణావధిలో బ్రహ్మ యమృతమంథనము గ్రథించెను. అది సమవకార ప్రయోగము. సమ్యక్సాక్షాత్కారకల్పము. ఉత్సాహప్రభవ మయిన వీరరసాత్మకము. అందర కది రసనాత్మక చర్వణ మాపాదింప గలదు. భరతుడు ప్రయోగించినాడు. దేవదానవులు హర్షము పొందిరి. ప్రయోగ సమయమున నందరు కర్మభావదర్శనమున సుఖాతిశయము కలవా రగుదురు. ఏకరస వస్తువునం దేకానుసంధానము శక్యము కాగలదు. కొంత కాల మయినది. "మహాదేవున కీ నాట్యము ప్రదర్శింతము" అని బ్రహ్మ యనెను. నాట్యప్రయోగమును మొదట తెలిసిన వానికి చూపింపవలెను. నాట్యనిపుణుడే నాట్యప్రయోగము దర్శించుటలో నౌచిత్య మున్నది. అందరు మహాదేవ నివాసము కైలాసము చేరిరి. దర్శనావధానము కోరిరి. రూపక కవి పరీక్షకునకు ముందుగా వినిపింప వలెను. పరీక్షకశ్రవణమున కవి కార్యము కొంత సిద్ధ మగును. పరమేశ్వరుడే పరీక్షకుడు పరితోష్యుడు. రసచర్వణాత్మక మహాభోగ ప్రదుడు. పరమేశ్వరచరిత ప్రధాన మయిన "త్రిపుర దాహము" కూడ భరతుడు ప్రయోగించినాడు. పరీక్షక పరితోషమునకు ప్రయోక్తలు ప్రయోగము నిర్వహింప వలెను. మహాదేవుడు సుప్రీతు డయినాడు. ఇట్లనినాడు. "నీ నాట్యము బాగుగా నున్నది. సంధ్యాసమయములందు నేనును నృత్య మొనరించితిని. ఈ నృత్య మనాది. నీ విప్పుడు వైచిత్ర్యరహితముగ ప్రయోగించితివి. నా నృత్తముతో కూడుకొనినచో నీ ప్రయోగము చిత్రము కాగలదు. అప్పుడు భరత మను ప్రసిద్ధియు గల్గును. నీ దాన రంజన ముండును గాని యదియు చాలదు. నీ ప్రయోగవిధిలో నుద్ధతత్వ మున్నది. దేవి యాచరించిన కరణాంగహారములను కూర్చి సౌకుమార్య మాపాదింపుము." శివుడు తండు వనువానిని బిలిచి "భరతునకు తెలియ జెప్పు" మనినాడు. తండువు కరణములు రేచకములు కూడిన యంగహారముల జెప్పినాడు. హార ప్రయోగము హారము. అంగములచే నగు నది అంగహారము. అంగహారములు ముప్పది రెండన్న మాటయె కాని యవి యనంతములు. అవి కరణములచే నగును. కరణము లష్టోత్తరశత మున్నవి. ఇదియు సంఖ్యాన్యాసము మాత్రమె. అవయవములలో హస్తపాదముల సమాయోగ రూప మయిన విలాసవిక్షేపము లుండును. తత్సాధనము లగు క్రియలు కరణములు. కరణమె నృత్తకరణము. నృత్తకరణములు రెండున్న నృత్తమాతృక. ఇట్టివి రెండు మూడు కూడు

తోనినతో సంగహారము నిష్పన్న మగును. కరణములు వాక్యార్థాభినయమున నుప యోగించు నట్లు పరిశీలింప వలెను. మునికాళ్ళపై నిలబడి తనువూంజబడి చేసి మొన రింపుటకు వలయు నంత స్ఫూర్తిని మాత్రమే [illegible]. సాధారణముగా కరణముల నానుమలు సార్థకములుగ నగుచున్నవి. అంగహారముల ప్రయోగ మంతయు సామాన్య ముగ నదృష్టార్థము. అంగహారములను ప్రత్యేక దృష్టితో పరిశీలింపవలెనని భరతసంకేత మున్నది. స్వతంత్ర ప్రయోగ విశేషములు గుర్తింపవలసినవి చాల గలవు. బాగుగా నరయున గతిని గుర్తించినచో యీ విషయమున సమ్యగ్విజ్ఞానము కలుగును. స్వరూపపరిత్వవివరము కాని వానిని సమన్వయించు ప్రయోగింప శక్యము కాదు. వానిలను నిరూపించుటయు శక్యము కాదు. ఒక్కొక యంగహారమున నియతముగా నిన్నిరవు కరణము లుండు నన్న వ్యవస్థ లేదు. ఎన్నియైన నుండవచ్చును. దేని ప్రయోగమున రమ్యత కలుగునో సమీక్షింప వలెను. ప్రయోగ మసంగతము కాకుండునట్లు పరిశీలింప వలెను. సర్వకర ణాంగహారము లందును [illegible] సాధన మున్నది.

అంగహారముల ననుసరించు రేచకములు నాలుగు గలవు. రేచక మనగా [illegible] విరేచకము. అవయవముల చలన వలనముల విన్యాస విశేషములు రేచకము. నానావిధ్యములు కల యీ విధానము దేవతాపరత్వమును సంపాదింప గలదు. ఆ యా దేవతల ధ్వజప్రతికృతులుగా పిండీబంధముల నిష్పత్తి యగుచున్నది. ఈ పిండీ బంధావతరణ మొక రమణీయమైన వేశము. ఒకప్పుడు శంకరుడు రేచకములతో నంగ హారములతో నృత్త మొనరించుచున్నాడు. దేవి సాభిప్రాయముగ సాభిలాషముగ చూచినది. శంకరనృత్తము సుకుమారముగ లేదు. సుకుమార ప్రయోగ మైననో బాగుండును. దేవి సన్నద్ధయై సార్థముగా సుకుమారప్రయోగ [illegible]. అవియే యంగహారములు. అవియే రేచకములు. కాని సుకుమారములు. [illegible] మహాదేవుడు [illegible] యున్నాడు. దేవియు ప్రయోగ [illegible]. [illegible] ప్రయోగాంతమున ప్రయోగించుటకు పిండీబంధ నిష్పత్తి [illegible]. చతుర్విధములైన ప్రయోగ [illegible] ప్రయోగము భావించి వాద్యములు ప్రయోగించెను. మహాదేవుడు లయతాళవశముగా నృత్త మొన రించినాడు. [illegible] "[illegible] పిండీ బంధ [illegible]" అని భావించెను. పిండీబంధముల నిర్మాణించెను. ఈ నాట్య వేదములో షోడశ పిండీబంధముల సంకేతము లున్నవి. [illegible] లగును. ప్రధాన దేవతోద్దేశమున నున్న పిండీబంధము లివియే. [illegible] ప్రధా నుడు పరిలోకనీయుడు. అతడు నిర్విశేషరూపుడు. [illegible]. తదాకృతి పిండీబంధము తత్ప్రతీకోపాస్యము. సమూహాత్మకముగ [illegible] ప్రయో గమున సవిశేషవిన్యాస విలాసము నా బుద్ధి యందు ప్రవేశించును. [illegible] ధ్యానభావమున గోచరించు ఆకృతివిశేషమే పిండీబంధము. దీని యందు [illegible] ధ్యానములో మహామహోన్నతమైన [illegible] స్వరూపమై గోచరించును. దీని [illegible]

విశేషము లున్నవి. నాట్యాగమభ్రంశము లేకుండ రక్షణము సూచించుట కీషన్మాత్రముగ సూచితము లయినవి. కేవల కరణప్రయోగమున గూడ దేవతాపరితోషణ మున్నది.

౪. నృత్తము : నాట్యము

శివ దత్త నృత్తమును తండు వతికుశలముగ గుర్తించి గానభాండయోజనము చేసి నృత్తప్రయోగము నేర్పఱచినాడు. తండు సృష్టము తాండవ మయినది. మునుల కభినయములు తెలియవు. ఈ నృత్త మేమి? నాట్యము కన్న భిన్నమా? అభిన్నమా? నృత్తమున వేరుగా ప్రయోజన మున్నదా? దీని స్వభావ మేమి? లక్షణ మేమి? నాట్యనృత్తములకు భేద మేమి కలదు? నాట్యమున వలె నృత్తసంబంధి రాగకావ్యము లందును ప్రచ్ఛన్న రాగ పరమరహస్యముగా కామోపదేశ ముండనే యున్నది. ప్రచ్ఛన్నరాగము మన్మథదేవసర్వస్వము కదా! పురుషార్థప్రాప్తికై కవులు రాగకావ్యాదుల నభిధేయములుగా జేసిరి. నృత్తము లోకస్వభావ మపేక్షించునా? అలోకస్వభావ మపేక్షించునా? అది యయిన లోకధర్మి. ఇది యయిన నాట్యధర్మి యగును. నృత్తము సుందరమై యుపరంజక భాగానుప్రవేశము పొందునేని నాట్యగర్భమునను చేరును. పూర్వరంగ వైచిత్ర్యమునకు నృత్త మావశ్యక మేమి? అందు బ్రహ్మగీతి యున్నది. అది మహాగీతము. దానిలో సమ్యగభినయము కలదు. తదాభిముఖ్యమునకే నృత్త మగునేని నాట్యతుల్యమే యగును. నృత్త మని దీని పేరు చేయనేల? ఇట్టి యీ మహార్థసమాధి శక్తిపదగుప్త భావధార యావశ్యక మయినది. నృత్తము నాట్యము వలె సాక్షాత్కార యోగ్యము. స్వస్పందమున సంక్రమణము చూచుకొని యేకవాక్యతను కూర్చుకొని సాక్షాత్కరింప జేయు నర్తకి లోకగతిక కాదు. సాక్షాత్కారప్రతిభ యున్న నాట్యమే కదా! ఒకప్పు డొక్కొక నృత్తము పోషకపాలక పరితోషార్థ కథావచన నిష్ఠమై రంజింప జేయును. “ఇది చౌర్యకాముక కేళీలాలస మానస. ఇది యిట్టిది. ఇది ప్రౌఢదూతి.” అని హృదయానుప్రవేశమునకు తగిన విధమున ప్రేక్షకులు భావింప వచ్చును. ఆ నర్తకియు వారిని వారి ధనమును అనుగ్రహము నుద్దేశించి యాశించి యభిలషించి చేష్టిత మొనరించును. పలుకులు పలుకును. “ఇదిగో! ఈ నర్తకి నన్ను చూచినది. స్తుతించినది. కీర్తించినది.” అని యన్యు లనుకొనునట్లు నర్తకి యుండ వచ్చును. కాని నర్తకి భావము హృదయగ్రాహి యగునట్లు చేయగలదు. రంజన మీయగలదు. ఆవర్జన మొనరింప గలదు. ఈ యంశమున నింతటి లౌకికమాత్రస్వభావ మున్నను అప్రయోజ్యప్రయోగ శంక తగదు. నర్తకీప్రయోగ మంతయు లోకసదృశ చేష్టిత మన నక్కఱ లేదు. కేవలము నృత్తమును నర్తకి సాభినయముగా ప్రదర్శించును. కాన నాట్యము నృత్తమునకు సంస్కారకము. నృత్తము నాట్యరూపము. “నా యీ నృత్తసంవేదనమును సామాజికు డాస్వాదింప వలెను. ఇందలి యుపదేశ సందేశము లందుకొన వలెను. ప్రబోధోదయము పొంద వలెను. సంతుష్టిపడి బహూకరింప వలెను” అని నృత్తప్రయోగములో నట్టి యభిసంధియు నుండదు. అట్టి ప్రయోజన

సంపత్తి నాంతరీయకముగా గలిగిన గలుగ వచ్చును. నర్తకీప్రవృత్తి లౌకికముగ గోచరింప వచ్చును గాని యది యంతయు దేవతాపరితోషణ ఫలకము.

"యత్కించిల్లాస్య మేతేన దేవీ తుష్యతి నిశ్చశః
యత్కించిత్తాండవం తేన సోమః సానుచరః శివః"

లాస్యమున దేవి సంతసించును. తాండవమున సానుచర సోమశివుడు సంతసించును. ఇది యంతయు నలౌకికగానాపాంతరము గాంచును. ఇది నాట్యసముచితభావము. ఇంత కతిరిక్తముగ నేమేని పలికిన నది యంతయు మానవ జీవికాపగ్యనసితము, పురుషదౌరాత్మ్యము నగును. నృత్తనాట్యములకు ప్రయోజనభేదము లేదు. లక్షణభేదము లేదు. కాగా నృత్తమని యనుట వాచోయుక్తికే యనుట. నాట్య మభినయమాత్రకత్వ; సూత్రము.

నృత్తము నాట్యమున శోభాసంపాదకము. నృత్తము కావ్య కావ్యావయవము లగు చేష్టావస్థానాత్మకము. రంజనాత్మకము. శోభానాంతరీయకముగా నదేయిశ్చను త్యాగికము. స్వభావసిద్ధముగా నృత్తము సర్వాభీష్టము. వివాహ ప్రసవాపాహ ప్రమోదాభ్యుదయములలో నిది కనోపకరణము. ఒకప్పుడు శివుని సంధ్యా నృత్తసమయమున నారదుడు శివచిత్తుడై గాన మొనరింప శివుడు సంప్రీతుడై యభినయసంపత్తితో తాండవ సమాయోజన మాదేశించినాడు. ఇట్లు నృత్తాగంధముగా తాండవ మావిర్భవించినది. తాండవము రూపించు కావ్యము దేవస్తుతి నాశ్రయించును. నిర్వాణ పరిపూర్ణ శృంగారరసమున తాండవము నస్పృశ మగును. నృత్తము నస్పృశ్యతి. నృత్త మొనరించు నర్తకి రంగము ప్రవేశించి విశిష్టముగా నభినయము భావించి స్వసంతోష సంపాదన సమర్థమే కావచ్చును కాని సామాజిక సంతృప్తిని సంతుష్ట పరచుట ప్రయోజనము కాదు. రంగమున నర్తకి మొనరింప వలసిన నర్తకల సంఖ్యలో నియమము మున్నది. నృత్తమును గూర్చి సంగీతబంధము లున్నవి. ఈ పిండీబంధప్రయోగములు సంప్రదాయముగ కవిత్వప్రయోగములుగ వాడగట్టును. అనేకములలో నివి సంకీర్ణములు వ్యాకీర్ణములు నగునవి. అనవధాను లక్ష్యభావను లనదగును. సావధానులు సావధాను లగుట సమంజసము. వాద్యప్రాధాన్యమున నృత్త ముండునప్పుడు యథాసంభవముగా వైచిత్ర్యము ప్రదర్శింప వలెను. కాని వాద్యవైచిత్ర్యము కావ్యార్థమున నియమము కావలెను. కావ్యార్థ నియంత్రిత వాద్యవైచిత్ర్యమే శోభాసంపాదకము. గీతవాద్యములు వాద్యనాట్యముల కిగ్గల మొక్కుడు కాదు. ఈ నృత్త మునకు దేవ దేవ మహాదేవ స్తుతినిమిత్తము. తద్వితోపమా తద్రూపయోజనము. వాద్యసన్నిహితము మునుప శృంగారము సుకుమారము. జీవిదేవ శృంగారము సుకుమారము. ప్రయాణ్య ఇట్టి పట్టుల నృత్త మాయోజనము చేయుట యుక్తము. నృత్త ప్రయోగసమయము సవిశేషము యుక్తము. కావ్యము దంపతుల కామసంశ్రయాశ్రయముగా నుండును నవ నా శ్రయ నృత్తప్రయోగ మావశ్యకము. దంపతులు దూతివచన కార్యమున వసంతాది కుమార్యమున నృత్త మున్నది. కాంతుని సన్నిధిలో స్వాధీనభర్తృక నృత్త మందుండు

చును. వాసకసజ్జిక యభిసారికలు నృత్త మాచరింప వచ్చును. వసంత చంద్రోదయ శోభాభావనములో నృత్త మున్నది. ఇట్లౌచిత్యాపేక్ష మయిన నృత్తమె శోభా జనకము.

ఖండిత విప్రలబ్ధ కలహాంతరిత ప్రోషితభర్తృకల విషయమున నృత్తము తగదు. కాంతసమాగమ సముచితోపాయ పర్యాలోచన వ్యాపారమున నృత్త ముచితము కాదు. నృత్తవ్యతిరేకములను వ్యుదాహరణముల గుర్తింప వచ్చును. స్వకంఠవచన మనపేక్షితము.

నాయిక ప్రసన్నహృదయ స్వాంగశోభ నుపలక్షించి సర్వాంగములందు నృత్త మనుగతము చేసికొన వచ్చును. ప్రియు డసన్నిహితు డయినను నాయిక యాస్థాబంధాతిరేకము కలదేని నృత్త మనుచితము కాదు. దేవస్తుత్యాశ్రయ విషయసిద్ధిలో నుద్ధతము లయిన మాహేశ్వరాంగహారములు, స్త్రీపురుషాశ్రయ శృంగారసంబద్ధ గాన మున్నప్పుడు లలితములగు దేవీకృతాంగహారములు నృత్తసహితములు సముచితములు.

“మహేశ్వరస్య చరితం య ఇదం సంప్రయోజయేత్
సర్వపాపవిశుద్ధాత్మా శివలోకం స గచ్ఛతి”

శివప్రీతికై నృత్త మొనరించుట పాపవిశుద్ధి నిచ్చునని, శివలోక మందించు నని శివ భావము కూర్చునని నాట్యరహస్యము. నాట్యము చెప్పు మని మును లడుగ భరతుడు మహాఫలము నృత్తము నివేదించెను. నృత్తవివేకమున వారు నాట్యము గుర్తించిరి. గురు వుపదేశించిన విషయమును శిష్యుడు స్వహృదయసంవాదమున సామర్థ్యము కలిగి సంతుష్టు డగుట సముచిత మయిన శిష్యసంపత్తి.

౫. పూర్వరంగము

మునులు తత్త్వాభినివేశము కలవారై పూర్వరంగము తెలియ గోరిరి. మొదట నె ప్రయోగించు రంగప్రయోగము పూర్వరంగము. ఇది పారమార్థికము. ప్రయోగసంపత్తి కుపకరణము. ధూపవిలేపనాదికము వలె నిది దేవతాపరితోషణ ఫలకము. పూర్వ రంగాంగము లనేకములు కలవు. వాని యనుసరణ మావశ్యకము. ఎచటనో నిరూపింప వలసిన వాని నచటనె నిరూపించుట తంత్రభావాభిజ్ఞుల కామోద మీయవు. రంజకవర్గమున గీత మావశ్యకము. పురుషుడు సలక్షణముగా గాన మొనరింపవచ్చును గాని వనితావిరహిత మయిన యా ప్రయోగము సుఖావహము కాదని సూక్తి. గాయనీగాయన సమావేశము సుందరము. అంగప్రయోగమున దృష్టప్రయోజనము పరిచూచుకొని యనంతర మదృష్టార్థముల ననుసరించుట యుక్తము. రమణీమణుల కుప కరణము లయిన శయన విరచనాదికములలో నంగగంగ భోగసామగ్రిలో నుచితము లయిన రమణీరమణుల యభిప్రాయములు విచిత్రాకృతి నుండుట యీ యంగసంగ ములో నున్నది. ఇట్టి వీని సుకుమార గీతపాఠ్యాభినయ యోగమున నొనరింప వల యును. మహాదేవునకు మహాదేవితో పరిచయాత్మక మయిన చరిత మంతయు శృంగార

ప్రధానము. తచ్చరితవర్ణన పర కావ్యము స్తుతిప్రధాన మగును. తచ్చరిత మంగహారములుగా చారీరూపముగా ప్రవర్తిత మగుట పూర్వరంగాంగములం దున్నది. హరదేవుని త్రిపురమర్దన సమయగీతము రౌద్రమయము. తన్నిరూపక కావ్యమున నుద్ధతము లగు మండలము లంగహారము లుండును. సుకుమారజనవిషయముగ నుండు ప్రయోగమున నలౌకికము లధికముగా నుండవు. నాట్యము వైచిత్ర్యము కలదై యదృష్టప్రయోజనక మగునట్లు సమీక్షింప వలెను. అంగసంక్షిప్తి యిది చెప్పను.

ఒక నాటి గీతకారులలో స్పష్ట దేవస్తుతి దేని కార్య మభినందించునది కాగా నారదాదిగంధర్వుల గాన మది సుఖజనక మయినను దైత్యదానవులు మాత్సర్యమున క్షుభితులై "వాద్యములతో నున్న యీ నిర్గీతమును (శుష్కాక్షరము వీణావాద్యము) మేమె తీసికొని సంతుష్టి పొందుదుము. ఈ గీతమున మా స్తుతికీర్తనము లే కున్నను మా కిం దాభిమానిక మయిన పరితోష మున్నది. ఇది మా యధీనము. మా కిది సిద్ధ మయినది." అని యనిరి. సాధన మొనరించిరి. దేవతలకు కోపము కలిగినది. "నారదా! ఈ నిర్గీత ప్రయోగము ప్రణష్ట మగుగాక! మా కీర్తన ముండుటేమి? వీరు దీని తమ యధీనము కావించుకొని సంతుష్టి పడుటేమి?" అనిరి. "ఈ నిర్గీతము నశింపరాదు. దైత్య దానవ రాక్షసు లందరు తుష్టు లయినారు." అని నారదు డనెను. గంధర్వులు దీని బహిర్గీత మనిరి. నాట్యోపరంజనార్హ మయిన చిత్రవీణలో దీని ప్రయోగింప వచ్చును. నిర్గీతము గానోపరంజకము. నిర్గీతసంజ్ఞ చాల పురాణము. అర్థమును గోచరింపజేయు పదము లం దుండవు. దేవతల యసూయచే నిది బహిర్గీత మయినది. ఒక్కొక విధానమున నొక్కొక దేవతాపరితోష మున్నది. దేనిచే నే దేవుడు సంతసించునో ఎవరి మనసున కేది ప్రియమో యది సర్వము పూర్వరంగమున నిర్ణీత మయినది. ఇది యంతయు దేవతాపూజన మగునందున ప్రేక్షాపతి ప్రయోక్తృప్రభృతుల కందరకు విశిష్ట ఫలప్రదాయి యగును.

"సర్వ దైవత పూజార్హం సర్వ దైవత పూజనం
ధన్యం యశస్య మాయుష్యం పూర్వరంగ ప్రవర్తనం"

ఇది సర్వదైవతములకు పూజార్హము. ఇది సర్వదైవతపూజనము. యశ ఆయుర్ధన సాధకము. లోకాలోకాశ్రయము లయిన విద్యా శిల్ప గతి చేష్టితము లన్నియు నిందున్నవి.

పూర్వరంగవిధిలో నేరొక విశేష మున్నది. పుష్పాంజలిధారి గణ్యామంగళ సంస్కృతుడు సూత్రధారుడు జర్జర భృంగారముల ధరించిన యిద్దరి వెంట నిడుకొని ప్రవేశించును. ప్రదక్షిణ మొనరించును. విష్ణు బ్రహ్మేశవందన మాచరించును. "రాష్ట్రం ప్రవర్ధతాం" "ప్రేక్షాకర్తు ర్మహాన్ ధర్మో భవతు" "కావ్యకర్తు ర్యశ శ్చాస్తు" "ధర్మ శ్చాపి ప్రవర్ధతాం ప్రీయంతాం దేవతాః" అని పలుకును. అప్పుడు పారిపార్శ్వకులు "ఏవ మస్తు" అందురు. ప్రేక్షాపతియు అభీష్టదేవత నారాధింప

వలెను. అతడు దేవతావిషయమున నుదాసీనుడేని బ్రాహ్మణ స్తవ మాచరింపవలెను. ఇది యంతయు రంగసిద్ధి నిదానము. అనంతరము కావ్యవస్తునిరూపణము సూత్రధార కార్యము. పూర్వరంగమె వనితానృత్త వైచిత్ర్యసముపేతమై చిత్రపూర్వరంగ మగును. నృత్తగీత విధానములం దతిప్రసంగము తగదు. ఒక్క యంగహారప్రయోగ మయినను చిత్రత నాపాదింప గలదు. అతి ప్రసంగము ప్రయోక్తలకు ఖేదము. ప్రేక్షకులకు విసువు. అప్పుడు రసభావముల స్పష్టత యుండదు. శిష్టప్రయోగము రాగజనకము కాజాలదు. సహృదయులకు నాట్యధీ దూర మగును. రాగరక్తి రాదు. ప్రీతిప్రధాన మయిన నాట్యమె వ్యుత్పత్తి నీయగల దనుట మహర్షుల ఉక్తప్రాయము. నాట్యము లోకశాస్త్రముల రెండిటి ననుసరింపవలెను. కేవల శాస్త్రానుసరణము కాని, లోకానుసరణ కైవల్యము కాని తృప్తి నీయదు. దేవ రాజ రంగముల యాశీస్సుకల యాశ్రావణమును సూత్రధారుడు ప్రయోగించును. అందు కవి నామ గుణములు వస్త్వాల్లేఖ ముండును. నాందీప్రస్తావనా ప్రస్తావనముల కిదియె సమయము. సూత్రధారుడె ప్రయోక్త. సౌమనస్య మవిస్మయ మప్రుతదృష్టి రక్షావిధి సూత్రధార గుణములు. సూత్రధారుడె స్థాపకుడై కార్యాంతరము ప్రయోగాంతరమున నాచరించును. దేవద్విజ స్తోత్రోద్దేశముగా నాతడు శ్లోకము పఠింప సామాజికుల హృదయము సముచితాస్వాదనయోగ్య మగును. సహృదయులు హృదయమున నిర్మలినత యావిర్భవింప రసోస్వాదోచిత సంస్కారమున గ్రహణయోగ్యతాధానము పొందుదురు. రమ్యమధుర శ్లోక పఠనమున రంగప్రసన్నత సమీక్షింప సామాజికసహృదయులు సంక్షేపమున సంస్కారములు కలవా రగుదురు. యథాశాస్త్రముగా పూర్వరంగవిధివిధాత కశుభము లేదు. దీని నన్యథాప్రయోగింప రాదని నాట్యశాసనము. ఈ పూర్వరంగప్రకరణము నానావిధ నృత్తప్రయోగ వినియోగ సంస్థానము. పద పదమున క్షణక్షణమున నాచరింప వలసిన విధులు కల పూర్వరంగ స్వరూపవిచార మంతయు నృత్తసంస్కృతి నిదానము. సూత్రధారాది సంవిధానము గ్రథన సుశ్లిష్టతానూచకము. ఇందలి శృంగార వీర స్ఫోరకము లయిన యంగసంగము లన్నియు గౌరీశంకర గౌరవ గానపరములు. ఇది నాట్యపరమార్థము.

౬. రస భా ర తి

మునులు మరల భరతు నడిగిరి. "పూర్వరంగప్రసంగముగా రస మంటిరి. రస మన నేమి? రసత్వ మెట్లు సిద్ధము? ఆ ప్రసక్తిలో భావముల నేల సూచించినారు? అవి యెట్లుత్పన్నములు? వేని నవి భావింపజేయును? ఆథర్వణమున రసముల స్వీకరించితి మనుట విశదము కాలేదు. రసనాగ్రాహ్యము రస మని లోకప్రసిద్ధి కదా!" ముని భరతు డనెను. రసభావవికల్పన మిక వ్యాఖ్యానింతు ననెను. నాట్యాంతము తెలియ శక్యము కాదు. జ్ఞానశిల్పము లన్నియు ననంతములు. కాని లక్షణపరీక్షాద్వారమున సంగ్రహముగ దెలియ వచ్చును. లక్షణము సూత్రము. పరీక్ష భాష్యము. రసభావాభినయ ధర్మి వృత్తి ప్రవృత్తి స్వరాతోద్య గాన రంగముల యేకావళి. నాట్య సంగ్ర

హము. ఉపచార మందపముల రెండిటిని కొందరు కలిపి పదమూ డనిరి. ఈ సంగ్రహముసు విస్తరించి సకారికముగా సనిరుక్తముగా ప్రతిపాదింతు నని భరతు డనినాడు. రసాత్మ శ్రీ సాక్షాత్కారము కల శ్రీమదభినవుల ప్రతిభాసమున్మేష మీ రసభారతిలో నున్నది.

సహృదయ సామాజికులకు సాక్షాత్కారకల్ప మేకఘన మయిన మానసనిశ్చలత యావిర్భవించుటలో నాట్య ముపాయము. సహృదయ సంభావనములో జగజ్జితము సంవిద్రూప మగును. అది మహాభోక్తృభావమున పర్యవసించును. ఈ మహాభోక్తృభావమునందు రసాశ్రయము కాదగిన స్థాయి చిత్తవృత్తి యనుగతమై యున్నది. కావ్యార్థ మంతయు చిత్తవృత్తిస్వభావముగా భాసించును. ఈ చిత్తవృత్తిలో స్వ పర విశేష మేమియు నుండదు. ఇది యుక్త యలౌకిక మయిన చేతోరసము. ఇది యిట్లగుటలో నిది నిమిత్తము.

గుణాలంకార సుందర కావ్యమహిమ సహృదయ చిత్తమునకు విస్తార మిచ్చును. అది సంవిదాశ్రయము నగును. ఇట్టి స్పందసుందరతచే సౌభాగ్యము కలుగును. అస్వాదము స్వాత్మసంవిత్సమావేశము పొందును. సామాజికుని యీ యేకఘనచిత్తవృత్తి లౌకిక చిత్తవృత్తికన్నను, యోగిచిత్తవృత్తికన్నను, విలక్షణము. నిరంతరఘన మయిన యీ చిత్తవృత్తి సూక్ష్మము కాగా నిర్విఘ్న మయిన స్వసంవేదనవిశ్రాంతి కలుగును. ఈ స్వసంవిద్విశ్రాంతియే రసము. రసమే నాట్యము. రస మొక్కటే. అది మహారసము. మహాస్ఫోటములో పద వర్ణాది స్ఫోటములు కల్పితము లయినట్లు మహారసమున రసాంతరములు కల్పితములు. అసత్యములు. మహారస భాగ స్వరూపములు.

మహారసభాగకల్పము లయిన రసములు తొమ్మిది. శాంత మనంగీకరించు వా రెనిమిది యందురు. శృంగారాదిశాంతాంతము గా రసక్రమము చెప్పుట సహేతుకము. శాంతము మోక్షఫలకము. ఇందే స్వాత్మసమావేశమున రసచర్వణ మున్నది. తత్త్వజ్ఞాన జన్య మయిన నిర్వేదము శాంతరసస్థాయి. కావున నది వ్యభిచారిభావగణనమున నమంగళ ప్రాయ మయినను స్థాయి వ్యభిచారు లనదగు నుభయధర్మప్రతిపత్తివిఖ్యాపనమునకై నిర్వేదము మొదటగా నిర్దిష్ట మయినది.

“న హి రసాదృతే కశ్చిదర్థః ప్రవర్తతే”

రసము లేక యే యర్థమును లేదు. రసము వినా విభావాద్యర్థ మేదియు బుద్ధిలో వ్యాఖ్యేయముగా ప్రవర్తింపదు. రసము వినా ప్రయోజన మేదియు లేదు. సామాజిక హృదయము రసాదృతము కాగా నాతని బుద్ధిలో భావాద్యర్థ మేదియు ప్రవిభాగముగ నుండదు.

“విభావానుభావ వ్యభిచారి సంయోగా ద్రస నిష్పత్తిః” ఇది రసవిషయ లక్షణసూత్రము. రసదృష్టులు భట్టలోల్లటప్రభృతులు దీని ననేకవిధముల వ్యాఖ్యానించిరి. వారి భావసారము లిట్లున్నవి.

౧. లోల్లటుడు :- స్థాయిభావమునకు విభావాదులతో గలుగు సంయోగమున రసనిష్పత్తి యగును. స్థాయి యుపచిత మయిన రసము. కాకపోయినచో భావమె. అది రామాదులందె యుండును. తద్రూపానుసంధానబలమున నటునందు నుండును.

శ్రీశంకుకుడిది కాదనెను. స్థాయియె రసీభావము పొందునేని స్థాయిభావము లనె మొదట నిరూపింప వలెను. భరతు డట్లు నిరూపింప లేదు. ఉపచితస్థాయి రసము. అనుపచితము భావ మనుటయు నయుక్తము. మంద, మందతర, మందతమ భేదములు స్థాయిలో నుండును కావున రసమునను తీవ్ర తీవ్రతర తీవ్రతమ భేదముల నంగీకరింప వలసి వచ్చును. ఉపచయకాష్ఠ పొందిననె రస మన్నచో హాస్యము స్మిత హసితాది భేదమున నారు విధము లనుట కుదురనే కుదురదు. దశవిధ కామావస్థలలో నుత్తరోత్తరము ప్రకర్ష తారతమ్య మున్నది కావున లెక్క లేనన్ని శృంగార రతి భావాదులు ప్రసక్తములు కావలసి వచ్చును. స్థాయి యుపచయము పొంది రసమగు ననుటలో విపర్యయము కూడ కలదు. మొదట సముపచిత మయిన శోక ముపశాంత మగుట కలదు. రతి క్రోధోత్సాహము లపచయము పొందుట యున్నది. కాగా రసము భావపూర్వక మనుట కాక భావము రసపూర్వక మనవలసి యున్నది.”

“రసపూర్వకత్వం భావానాం
భావపూర్వకత్వం రసస్య”

అని నాట్యవేదమె యనును. రస మాస్వాదింప భావప్రతీతియు, భావము దర్శింప రసనిష్పత్తియు గోచరించుచున్నది. కాన రసమాత్ర మట్లు వ్యాఖ్యానింపరాదు.

౨. శ్రీ శంకుకుడు:- ఇట్లు వ్యాఖ్యానింపవలెను. విభావాదులు గమకములు. రసము గమ్యము. విభావాదులు కృత్రిమము లయిన నట్లనిపింపదు. వాని ప్రయోగదీక్షయె యట్టిది. రస మనుమీయమాన మయిన నితరానుమీయమానముల కన్న విలక్షణము. రసనీయము. స్థాయిగా సంభావిత మగు రత్యాదికము రామాదు లందె యుండును. నటునం దుండదు. కాని నటు డనుకరణమున ప్రదర్శింపగా భావుకు లాస్వాదింతురు. అనుకరణ మగుట వలననె రస మను నవనామ సంకేతము కలిగినది. కావ్య మవగమనశక్తిచే రస మవగమింప జేయగలదు. అనుకరణ మొనర్ప రతిస్థాయి శృంగారరస మగును. ఇదియే శ్రీముని మతము. చిత్రతురగము నందు వలె నటునందు విలక్షణ విజ్ఞాన ముదయించును. స్థాయ్యనుకరణమె రసమని శ్రీశంకుకవాద సారము.

భట్టతోతు డిది విమర్శక్షమము కాదనును. అంతస్తత్త్వశూన్య మనును. రస మనుకరణరూప మనుట యుక్తము కాదు. ముఖ్యమును చూచిన వా రితరము చూచి యిది యనుకరణ మన వచ్చును. రామాదిరతి గుర్తించిన వా రెవరు లేరు. ఇక అనుకరణ ప్రతిభాస మెట్లుని నటుడు రామానుకారి యనుట ప్రవాదమాత్రమె. నటు

నందు సాదృశ్యము గోచరింప వచ్చును. అంతమాత్రమున ననుకారము కలుగదు. నటుడు శిక్షావశమున సర్వము నేర్చి యుండును. వేషానుకరణ మాత్రమున చేష్టితానుకరణము రాదు. స్థాయ్యనుకరణము రస మని మునియేని యొక్కడేని యనలేదు. ఈ యనుకరణవాదము జలలిపి యగుచున్నది. రస మనుకార మని యనుటయు భరతగ్రంథవిరుద్ధము.

3. భట్టనాయకుడు :— ఇట్లనెను. రసము ప్రతీతము కాదు. ఉత్పన్నము కాదు. అభివ్యక్తమును కాదు. సీతాదు లితరులకు విభావములు కారు. వారి యందు స్వకాంతాబుద్ధి కలిగినను కలుగదు. తద్వ్యక్తుల విషయమై సాధారణీకరణము కలుగనే కలుగదు. కావ్యనాట్యము లందు భావకత్వ వ్యాపార మొకటి యున్నది. దాని ప్రక్రియ స్వస్పంద రమణీయము. నిబిడ నిజమోహ సంకటము నది విడిపడ జేయును. ఈ భావకత్వ వ్యాపారమున రసము భావ్యమాన మగును. భావ్యమానము భోగమున భుజ్యమాన మగును. భోగమను వ్యాపారము రసానుభూతి కనుగుణ మగునది ముఖ్యమై యున్నది. రజస్తమోగుణముల యణచివేసినది భోగ ముదయింపగా నా సమయమున ప్రకాశానందమయ సంవిద్విశ్రాంతి సాక్షాత్కరించును. ఇది యంతయు భోగభుక్తి ప్రభావము. భావకుడు భోగీకృతి రూపమున సిద్ధి కలిగి రససంవేదనము పొందును.

ఇదియు పరిశీలనార్హము. భోగమని భట్టనాయకు డనును. భోగ మని చెప్పినచో రస రసనము నెఱుగుటయే భోగమనునో? అదియు ప్రతిపత్తియే యగును. పేరు వేరు పెట్టుటేల? రసప్రతీతి భోగీకరణ మాత్రమె కాదు. రసము భావనాభావ్య మనుట బాగున్నది. ఈ భావనము చర్వణ మొకటియె యయిన నే మంగీకరింతును.

4. అభినవగుప్తపాదుడు :— రసమీమాంసలో నిది పరిశుద్ధతత్త్వము. ఇందపూర్వముగ జెప్పునది లేదు. ముని చెప్పినదే చెప్పెను. రస మసాధారణము. ప్రధానము. కావ్యార్థము. అశబ్దాభిధేయము. రసము నిష్పాదించు స్థాయివ్యభిచారులు భావములు. ఇవి రస మాస్వాద్యము చేయును. మొదట స్థాయి యనుగతమై సమాస్వాద్య రసమునకు భావక మగును. వాక్యార్థము ప్రతీతము కాగా మానససాక్షాత్కార రూప మగు నొక ప్రతీతి యుదయించును. అప్పుడు దేశకాలాదివిభాగము లుండవు. భీత మృగపోత వర్ణనపర మయిన "గ్రీవాభంగాభిరామం" అను శాకుంతల శ్లోకము భావించినప్పుడు భయము భాసించును కాని మానసప్రతీతి కలుగగనే నిర్విశేష మృగపోతమె గోచరించును. అప్పటి బుద్ధిలో హానోపాదానాది నియమము లుండవు. ఈ నియమములు రసవిఘ్నములు. నిర్విఘ్నప్రతీతినిగ్రాహ్యమై మనోరసనిర్భరమై రస మవభాసించును. ఇందు స్వపరవిభాగ ముండదు. దేశకాలప్రమాతాదు లుండవు. సహృదయులు స్వసంవాదము పొందుదురు. సంస్కారోద్బోధనమున రసపరిపాక మనుభవింతురు. ఇదియె నిర్విఘ్న సంవిదనుభవము. జననాంతరసౌహృదములు

భావస్థిరము లగుటను కాళిదాసు సూచించి ప్రతిభాన మను సాక్షాత్కార స్వభావ ముదయించుటను నిరూపించినాడు. అది యాస్వాదాత్మక మయిన ప్రతీతి. ఈ ప్రతీతిలో రతి భాసించును. అది యలౌకికము. మిథ్య కాదు. వీతవిఘ్నమయిన యీ ప్రతీతి రసము గోచరింప జేయును. విఘ్నవినిర్ముక్త మయిన యీ సంవిత్తియె చమత్కారము. రసన. సమాపత్తి. నిర్వేశము. ఆస్వాదనము.

౭. రసప్రతీతి విఘ్నములు

సంభావనారాహిత్యము, స్వపరదేశకాలభావనము, స్వకీయసుఖదుఃఖపరవశత, ప్రతీత్యుపాయవికలత్వము, అస్ఫుటత్వము, అప్రధానత, సంశయ మను నీ సప్తకము విఘ్నములు. ఈ విఘ్నాపసారణ మావశ్యకము. తదుపాయము లున్నవి.

౧. ప్రయోగారంభములోని పూర్వరంగభావన రంగపరికరదృష్టి, ప్రస్తావనా పరిశీలనము ఆహార్యముల వివేకముల వలన సామాజికులకు మానస కాలుష్య ముండదు. అప్పుడు సంవేదనాంతర ముదయింపదు. విఘ్నము కలుగదు.

౨. లాస్యాంగములు నాట్యధర్మిసంభావనము సాధారణ్యసంపాదనముల వలన స్వపరాదివిశేషావేశ ముండదు. అహృదయుడును హృదయ వైమల్యము పొంది సహృదయీకృతు డగును. ప్రతీత్యుపాయములు భావకుడు సంపాదింప వలెను. ప్రమితిసర్వస్వ మంతయు ప్రత్యక్షపరాయణ మయినందున ఆగమానుమానముల వలన గలుగు విఘ్నముల విఘాతమునకు నాట్యాభినయముల భావింపవలెను. అభినయము ప్రత్యక్షవ్యాపారకల్పము. ప్రత్యక్షత్వప్రసిద్ధిచే స్ఫుటత్వము కలుగును. కావ్యనాట్య సమర్పితములందు ప్రధానతాదృష్టి యావశ్యకము. అప్పుడన్నియు పురుషార్థనిష్ఠములు కాగలవు. సంవిదనుగృహీతము లయిన భావము లన్నియు సుఖప్రధానములు. ఏకఘనప్రకాశమున కివి యానందసారములు. శోకసంవిచ్చర్వణమున గూఢ హృదయవిశ్రాంతి యున్నది. ఇట్టి విశ్రాంతి కలిగినచో నవిశ్రాంతిస్వరూప మయిన దుఃఖము కలుగదు. దుఃఖమునకు చాంచల్యము ప్రాణము. చంచలత యున్న దుఃఖము దుఃఖము కాదు. విభావాదు లనియతములు సర్వసాధారణము లనెడు భావము కలిగినచో నుదయించు సంశయ ముండరాదు. అందునకె విభావాది సంయోగ ముపాత్త మయినది. అన్నిటి సమాహారప్రత్యయములో శంకాకలంకము గాదు. అన్నియు నేకనియతము లగును. అప్పు డేకసంవేదన సామ్రాజ్యము సాక్షాత్కరించును. ఏవంప్రాయోపాయావలంబనము విఘ్నముల రానీయదు.

౮. రసస్థితి

లౌకికచిత్తవృత్తి ననుమానించుటలో రసత్వము లేదు. రసాస్వాద మలౌకికచమత్కారాత్మకము. రసవిషయ రసనానిష్పత్తియె సూత్రము లోని నిష్పత్తి. విభావాది సంయోగమున రసన కలుగును. రసము రసనాగోచరము లోకోత్తరము. రసము రూపకముననె స్వరూపప్రతిష్ఠ పొందునని విశేషసాకల్య ముండుట హేతువని వామనుడనెను. రూపకప్రబంధము భాషావేష ప్రవృత్త్యుచిత్యాదుల

కల్పనమున రసనిదాన మగుచున్నది. తదుపజీవనమున ప్రవర్తించు ముక్తకమున గూడ ఈ భాగ్య మున్నది. సహృదయులు ముక్తకములలో పూర్వాపరగము పరికల్పించుకొని నీతబంధము కూర్పగా నసహృదయులును తదభ్యాసమున సహృదయు లగుదురు. అహృదయులకు నాట్యము నైర్మల్యాధాన మొనర్పగలదు. రస మనగా నేమి? ఆస్వాద్యమాన మగుటచే రసము రస మగునని యుక్తిగము. నానావ్యంజనసంస్కారము కల యన్నము భుజించువారు రసము నాస్వాదింతురు. భోక్త తదాస్వాదమున నేకాగ్రమానసు డగును. అన్యచిత్తమున భుజించువాని కాస్వాదము కలుగదు. సుమనసు లన్నము భుజించుచు హర్షాదుల నొందుదురు. రసముల నాస్వాదింతురు. అట్లే బుధులు భావాభినయసంబద్ధము లగు స్థాయిభావముల సాత్త్వికసమావేశమున నాస్వాదింతురు. బుధు లిట్టి సంవిచ్చర్వణమున భావాస్వాద మొనరింతురని నాట్యరహస్యము. ఇది నాట్యరసాస్వాద ప్రక్రియ. సముదాయరూప మగు నాట్యమున రసము సిద్ధించును. నాట్యమే రసము. రససముదాయమే రసము.

అభినవుల యుపాధ్యాయులు కావ్యమున గూడ రసము ఉన్నదని యనిరి. వారి కావ్యకౌతుకములో.

"ప్రయోగత్వమనాపన్నే కావ్యే నాస్వాదసంభవః"

ప్రయోగపదవి నందుకొనని కావ్యమున నాస్వాదము లేదని యని కావ్యమున ప్రత్యక్షకల్పముగా సంవేదన ముదయించునని రసోదయ మగునని పలికిరి. వర్ణనాచమత్కార వైశద్యమున నుద్యాన కాంతా చంద్ర చందనాదులు ప్రత్యక్షాయమాణము లగునని వారి భావము.

శ్రీమదభినవు లిట్లనిరి. కావ్యము గూడ దశరూపకాత్మకమే. అందలి భావానువృత్తి కావ్యాదులు రసవత్తర మొనరింప గలవు. సర్గబంధకావ్యములో శ్రోతకు సంస్కృతవచన లగుట శక్తిగహీనుని కావ్యవృత్తి యుండదు. సర్గబంధౌచిత్యమున నది యట్లు సంగతము. సంధిసంధ్యంగాదులను సర్గబంధానుగతముగ సంభావింపగా నాట్య ముల్లసించును. సహృదయులు కొందరు స్వభావమున నిర్మలహృదయదర్పణులు. చర్వణ వారి సంపద. అంతట వారలకు రసము సాక్షాత్కరించును. ఇట్టి కాజాలనివారు ప్రత్యక్షోచిత చర్వణా లాభమునకై నాట్యప్రక్రియ నభిలషింతురు. రసము నాట్యమునందే కాని లోకమున లేదు. కాని కావ్యమును నాట్యము. కావ్యమున రస మున్నది. ఆస్వాద మున్నది.

నటునందు రసము లేదు. అతడు కేవలము పాత్రము. పాత్రమునకు పాయసాస్వాద ముండదు. నటునకు రసభావయోగము లేదు. ఉన్నదని తలచుట భ్రమ. నటుడు పాత్రలీను డై సామాజికులకు తాదాత్మ్యభిమాన ముత్పాదించును. ఇట్లు నటోపయోగము భావించుట యుచితము.

౯. భావరసములు

రసముల వలన భావము లుదయించునా? భావములవలన రసము లుదయించునా? రసమున భావము, భావమున రసము నని యన్యోన్య జనకత సమ్మతమా? రసము భావహీనము కాదు. "న భావహీనోఽస్తి రసః" భావము రసవర్జితముగ నుండదు. "న భావో రసవర్జితః" రసభావముల సిద్ధి పరస్పరకృతము. భావమునకు భావత్వము రసాధీనము. రసమున రసత్వనిష్పత్తి భావాధారము. ఇందన్యోన్యాశ్రయ మున్న నది దోషము కాదు. ఏకక్రియలో నది దోషము. క్రియాభేదమున నది దోషము కాదు. ఇది భావ రస రహస్యము.

కావ్యము వృక్షము. నటవ్యాపారము పుష్పము. సామాజికరసాస్వాదము ఫలము. విశ్వము రసమయము. మూలము రసము. రసవివర్తమంతయు రసము.

నాట్యరసముల కుత్పత్తి వర్ణ దైవతము లున్నవి. ఇవి విశేష లక్షణాంశపూరకములు. వర్ణ దేవతా నిరూపణము రసాగమానువిద్ధత్వము సూచించును. శృంగార రౌద్ర వీర బీభత్సములు హాస్య కరుణాద్భుత భయానకముల కుత్పాదక రసములు. ఒక రసము యొక్క ఫలానంతరము ద్వితీయరస మవశ్యంభావి. రసవర్ణము పూజాధ్యానోపయోగి నటులకు ముఖరాగ యోజనోపయోగి. లోకచిత్తభావములకు యథాయోగము విభావముల నాహరించు కవినటులు వానికి రసత్వ మాపాదింతురు. రసరసనమునకు కవుల నవదృష్టి యొకటి సవ్యాపార మగును. విపశ్చిద్దృష్టి మరియొకటి యున్నది. ఈ దృష్టిద్వయమున రసమయవిశ్వ మనిశము నిర్వర్ణనము చేయుట యావశ్యకము. నటనోపజీవులగు నటులకు నవదృక్కు రాదు.

౧౦. శృంగారాదులు

శృంగార ముజ్జ్వలవేషాత్మకము. శృంగారాదినామములు శాస్త్రసూత్రాదుల ననుసరించి యున్నవి. వృద్ధవ్యవహారమున రూఢములై యున్నవి. కావ్యమందలి రతి స్థాయి ప్రారంభాది ఫలపర్యంత ముండును. ఆధారభేదమున రతిభేద ముండు ననుట రసతత్త్వానభిజ్ఞత. రతి యంతట నేకరూపము. శృంగారమున సంభోగమని విప్రలంభమని రెండధిష్ఠానము లున్నవి. ఈ దశాద్వయము నందును తదాస్థాబంధాత్మక మయిన రతి యనుగతముగనె యుండును. సంభోగమున విప్రలంభసంభావనా భీరుత్వ ముండును. విప్రలంభమున సంభోగ మనోరాజ్యానువేగ ముండును. ఉజ్జ్వలవేషము శేషున్న నుత్తమగతి కలుగు ననుట యక్షభాషితము. సంభోగశృంగారమున హృద్యతమ మయిన విషయసంభార మంతయు పూర్ణముగ నున్నప్పు డుత్తమునకు రతి కలుగును. కావుననె రత్నావల్యాదులలో సర్వము సంగృహీత మయినది. సంభోగమున నిర్వేద సదృశములు వ్యభిచారులు కాజాలవు. విప్రలంభములో దుఃఖమయము లయిన వ్యభిచారు లున్నవి. సంభోగములో రతిశ్రమ కృత నిద్రాదు లుండవచ్చును గాని వాని నిరూపణము చిత్రత నాపాదింపదు. విప్రలంభములో నవి చిత్రతాపాదకములు. రతి

భావనచే నిద్రయు నిద్రాభావనచే రతిభావనయు పరస్పరము జాతహోమములై వైచిత్రి నాపాదింప గలవు. విరహమున శృంగారము పుష్టమగును. విరహము వినా ప్రయోగమున గాని కావ్యమున గాని శృంగారము హృద్యము కానేరదు. కావుననే కవులు సంభోగశృంగారమున కలహావిప్రలంభము పోషకముగా ప్రపన్యమునకు గోత్రస్ఖలిత స్వప్నాదియితరముల నిబంధింతురు. కామము నాలుగు మని కామసూత్రము. విప్రలంభమున విభావము కాని స్థాయి కాని సంభోగసమయ విభావస్థాయుల కన్న భిన్నము కాదు. శృంగారము పురుషప్రమదా యుక్తమనుట యుక్తము. పురుషుడు భోక్త. భోక్తృత్వమున పురుషునకు ప్రాధాన్య మున్నది. ప్రమదకు భోగ్యత్వమే కలదు. ప్రాధాన్య ముండుట వలన పురుషుడు భోగ్యమున పరతంత్రుడు కాడు. అందువలన నాయికాంతర యోగ మున్నను పురుషునకు శృంగారహాని లేదు. ప్రమద భోగ్యపరతంత్ర. అన్యసంబంధసమ్మేళనములో శృంగారభంగ మున్నదని రసదర్శనము. ఇది శృంగారపద్ధతి.

హాస్యము హాసస్థాయిభావాత్మకము. శృంగారమున రతిస్థాయి యాస్వాద మొదవించిన పిమ్మట రతిరూపముననే యుండదు. హాస్యములోని హాస మాస్వాద ముదయింప జేసినను హాసస్వభావముగనే యుండును. ఆత్మస్థము పరస్థమని హాస్యము ద్వివిధము. ఉత్తమాదులు విభావముల గుర్తించినను గాంభీర్యమున నవ్వక పోవుట కలదు. అట్టి వారును పరుల హాస మవలోకించి హాసము కలవారగుట లోకప్రసిద్ధము. హాసమున సంక్రమణ స్వభావ మున్నది. సంక్రమణ శీలము నట నటి సంక్రమింపను. స్త్రీలలో నీచప్రకృతులలో హాస్య మధికము. హాస్యములో నాలు భేదము లున్నవి.

కరుణము శోకస్థాయిప్రభవము. క్రోధస్థాయిభావాత్మకము రౌద్రము. స్థాయిభావప్రభవత్వ మింతయు లేదు. ప్రతీతి నుత్పాదించియు క్రోధము క్రోధముగనే యుండును. కరుణములో ప్రతీత్యుత్పాదక మయిన శోకము శోకముగ నుండదు. రక్షోదానవులందే రౌద్ర ముండు ననుట గాదు. ఇతరులకును రౌద్రము కలదు. కవి నిరూపితుల కందరకు గలదు. నటు డనుకరించు వారల కందరకును గలదు. ఉద్ధత మానవులు బహుబాహువులతో నుండరు. సంగ్రామసంప్రహారములతో నుందురు. పరశురామాశ్వత్థామాదులు వీరప్రధాను లయినను కారణాంతరమహిమచే రౌద్రయోగ్యులు నగుదురు. తగిన కారణ మున్నచో గాఢసాధులును క్రోధమును విడనాడి హాసశోకాదులు కలవా రగుదురు. ఆస్వాద మనునది హృదయసంవాదరూపము గాన తామసప్రకృతు లయిన సామాజికులకే క్రోధమున హృదయసంవాదము కలుగును. అట్టి సామాజికు లోకవిధముగ దానవ సదృశులు.

వీర ముత్తమప్రకృతిక ముత్సాహాత్మకము. భయానకము భయస్థాయిభావాత్మకము. వీరము భీతాభయప్రదానసారము. కావున వీరానంతరము భయానకము క్రమప్రాప్తము. బీభత్సము జుగుప్సాస్థాయిభావాత్మకము. అద్భుతము విస్మయస్థాయిభావాత్మకము, రూపకాంతమున అద్భుతము ప్రయోగింప వలెనని నియమము కలదు.

వాక్యశృంగారము వేషశృంగారము క్రియాశృంగారమని శృంగారము మూడు విధములు. ఇట్లె రసము లందవాంతరభేదము లున్నవి. శుద్ధబీభత్సము సంసారనాట్య నాయకరాగములకు ప్రతిపక్షము గానుండి మోక్షసాధన మగును.

౧౧. శాంతరసము

శమస్థాయి భావాత్మకము. శాంతమున దుఃఖము లేదు. మత్సరము లేదు. రత్యాదు లన్నియు వికారములు. శాంత మొక్కటి ప్రకృతి. స్వస్వ నిమిత్తము ననుసరించి శాంతము వలన భావము కలుగును. నిమిత్తము తొలగిపోగా భావము సర్వము శాంతము నందే విలీన మగును. కొందరు శాంతము లే దందురు. శాంత మితరము లం దంతర్భవించు నందురు. శాంతము శమస్థాయిభావాత్మకము. శమ శాంతములు పర్యాయములు. శాంతము రస మన్నచో "భావములు నలుబది తొమ్మిది" అను సంఖ్యానము కుదురదు. అధ్యయనాదులు శాంతవిభావములు కాజాలవు. కామాద్యభావ మనుభావమును కాజాలదు. సర్వచేష్టల యుపరమ మన్నదు ప్రయోగ యోగ్యము కాదు. ధృత్యాదులును వ్యభిచారులు కాజాలవు. శాంత మను రస మెట్లు సంభవించును? శాంతము లేదు.

ఈవిషయమున నిది సిద్ధాంతము. శాంతము రసము. మోక్ష మను పరమపురుషార్థ మునకు దగిన చిత్తవృత్తి హృదయసంవాద భాజను లయిన సహృదయుల కాస్వాద్య మానమై రస మగును. వ్యభిచారి భావ ప్రస్తావ ప్రారంభమున ముని నిర్వేదమును అమంగలమయినను మాంగలికు డని నిరూపించుట చూడ "నిర్వేద మొకప్పుడు స్థాయి భావ మగు" నని తలచి నట్లయినది. తత్త్వజ్ఞానజన్య మయిన నిర్వేదము తదన్యస్థాయి భావముల కుపమర్దకము. నిర్వేదము పరమ స్థాయి శీలము. ఈ నిర్వేదము తత్త్వజ్ఞాన జన్యము. దారిద్ర్యాదుల వలన గలుగు నిర్వేద మిందు స్థాయి కాదు. తత్త్వజ్ఞానజన్య నిర్వేదము స్థాయి యనుట కన్న తత్త్వజ్ఞానమె స్థాయి యనుట యుక్తము. తత్త్వజ్ఞానము శమము. శమమె స్థాయి. వైరాగ్య నిర్వేదములకు భేద మున్నది. శమశాంతములు పర్యాయములు కావు. హాసహాస్యములు పర్యాయములు కావు. అవి లౌకికాలౌకిక ములు. సాధారణాసాధారణములు. శమశాంతములు నిట్టివి. రత్యాదిచిత్తవృత్తులు తగిన విభావముల విశేషసంశ్రయమున విచిత్రము లగును గావున వాని యం దొకటి శాంతస్థాయి కావచ్చునని కొందరు భావించుట మునిమత విరుద్ధము. అలౌకికవిభావాది సంసర్గ విశేషమున రత్యాదు లపవర్గవిషయము లయిన కావచ్చును కాని వాని యం దేదియు శాంతస్థాయి కాజాలదు. వాని స్థాయిత సుదృఢము కాదు. శిథిలము. రత్యాదు లన్నియు కలిసి స్థాయి యగు ననుటయు మనోజ్ఞము కాదు. చిత్తవృత్తు లెప్పుడును సమకాలమున గలుగవు. తత్సమయమున తదన్యోదయ ముండదు. అవి భాగమున రత్యాదు లుండు ననుట భావతత్త్వము కాదు. తత్త్వజ్ఞానమె స్థాయి. ఇది నిత్యస్థాయి. ఇది సిద్ధస్థాయి. సకలభావాంతరములకు తత్త్వజ్ఞానము భిత్తి. రత్యాదుల

నిది వ్యభిచారీకరించును. ఇది సిద్ధస్థాయి యగుటచే భరతుడు వేరుగా గణింప లేదు. పరిగణనము యుక్తమును గాదు. రసమునకు సంబంధించిన పర్యంతాస్వాదము సర్వము, శాంతస్వరూపముగనె యుండును. సర్వరసముల కిది ప్రకృతి. శ్రీమత్సిద్ధాంత శాస్త్రము;

"అష్టానా మిహ దేవానాం శృంగారాదీన్ ప్రదర్శయేత్
మధ్యే చ దేవదేవస్య శాంతం రూపం ప్రకల్పయేత్"

అష్టదేవుల శృంగారసములు, దేవదేవునకు శాంత మని వాక్కొనినది. రత్యుత్సాహాదు లుపరాగ సంపాదకములు. ఆత్మస్వరూపమునందు వానివలన నుపరంజనము కలుగును. ఉపరక్తాత్మరతి వాని యం దనుభూత మగును. రత్యాదు లుపరంజకములుగా లేక పోయిన నాత్మభావము వలె శాంత మవభాసించును. శాంతము ప్రయోగప్రబంధ మహిమచే లోకోత్తరానంద మిచ్చి సంవిన్మయ మగును. ఇది దీని తత్త్వాస్వాదప్రక్రియ.

నవరసములె పురుషార్థోపయోగులు. ఇవియు యుపదేశ్యములు. స్నేహము లౌల్యము భక్తి రస మనుట రసహృదయము కాదు.

౧౨. భావచక్రము

భావశబ్దమున చిత్తవృత్తి విశేషములె వివక్షితములు. వానికి యోగ్యతావశమున స్థాయిసంచారి విభావానురూపతే సంభవించును. బాహ్యము లయిన విభావము లనుభావములు భావవ్యవహార్యములు కావు. స్థాయి వ్యభిచారి సాత్త్వికములె భావములు. "భవతీతి భావః, భావయతీతి భావః" అని భావపద వ్యుత్పత్తి. భావ మని యనుట యేల? వేని నవి భావింప జేయును? వేని వ్యాపించును? ఏమి యొనరించును? ఇట్టివి భావవిషయమున గలుగు ప్రశ్నలు. వాగంగసత్త్వసముపేతము లయిన కావ్యార్థముల నివి భావింప జేయును కాన భావము లయినవి. ఇందు వాచికాదు లంతరంగములు. ఆహార్య మంతగా నిందు ముఖ్యము కాదు. వాచికాదులు మొదటి దశలో దేశకాలవిశేషగతములుగా నున్నను సాధారణీభావము పొంది సామాజికాత్మలను భావింపజేయ గలవు.

"కవేరంతర్గతం భావం భావయ న్భావ ఉచ్యతే" వర్ణనానిపుణు డయిన కవి యనాది ప్రాక్తన సంస్కార ప్రతిభావంతుడ మగు భావము కలవాడగును. అతని యీ భావమును సమాస్వాదయోగ్యముగ జేయునదియు భావము.

విభావ మనునది విజ్ఞానార్థము. వాగంగసత్త్వాభినయము దీనిచే విభావిత మగును. అనుభావము వాగంగసత్త్వాభినయముల ననుభావితముల జేయును. భావముల జెప్పవప్పుడు విభావానుభావముల జెప్పవలసి యున్నది. ఇవి లోకస్వభావమునకె సిద్ధము లగును. భావములు స్థాయి వ్యభిచారి సాత్త్వికము లని మూడు విధములు. సహృదయుల హృదయసంవాదము పొందిన రసోద్భవభావము శరీరధాతువు లం దంతట ప్రసరించును. నరులలో నరపాలకుడు వలె, శిష్యులలో గురువు వలె, స్థాయి సర్వభావము

లందు మహత్తర మని సంభావింప వలెను. స్థాయి భావాభినయము స్పష్టసంకేతిత మయినది. తద్విజ్ఞానము స్థాయిసంవేదనమున కత్యంత ముపకరించును.

వ్యభిచారిభావములు రసములందు వివిధరీతులతో సంచరించును. ప్రయోగమున సంవాదము కలుగు విధమున రసములను సహృదయులకు చర్వణాస్పదములను జేయును. దృష్టశ్రుతము లగు జగజ్జడపదార్థములు భావసంభావితము లయినప్పుడు స్వస్పంద సుందర మయిన యనుభూతి ప్రారంభములో చిత్తవృత్తులందు స్పంద ముదయించును. కించిద్విషయముగా నున్న చిత్తస్పందము వృత్త్యాత్మకమై గూఢముగా నున్న సంస్కారాత్మక మయిన స్మృతి నందుకొనును. స్మృత్యాత్మక సంభావనముతో ప్రకృత స్పంద ధార సంవాదము పొందగా భావ మను సంకేతము కలుగును. ఈ భావములు తమ యంతట తా ముండుట స్వరూపప్రతిష్ఠ కాదు. రసాభిముఖముగనె యవి వ్యాపారము సారించి స్వప్రతిష్ఠము లగును. ఇది వీని తంత్రము. వ్యభిచారిభావములు ముప్పది మూ డున్నవి. వీని నభినయమున సాభిమానముగ సావధానముగ గుర్తించుటకై భరతుడు లక్షణపరిష్కార మొనరించినాడు. వీనిని దేశ కాలావస్థానుసారమున స్త్రీపురుషులు తమ తమ ప్రయోగవశమున నుపపాదించి సామాజికహృదయసంవాదము సంపాదింప వలసి యున్నది.

సాత్వికములు. సత్వము సర్వభావములకు మూలము. సత్వశాలియె భావముల నభినయింప గలడు. అంతట సత్వసామ్రాజ్య మున్నది. కాని సాత్వికములందె సత్వ మున్నది. మనస్సమాధిలో సత్వము జనించును. రోమాంచాదులు సత్వస్వభావములు. ప్రాణాత్మక మయిన వస్తుతత్వమె సత్వము. ప్రాణవస్తువె సత్వము. పృథ్వీభాగ ప్రధాన ప్రాణసంక్రాంత చిత్తవృత్తి స్తంభము. జలభాగ ప్రాధాన్య మున్న బాష్పము, తేజస్సంబంధమున స్వేద వైవర్ణ్యములు, ఆకాశానుగ్రహమున ప్రళయము, వాయుస్వాతంత్ర్యములో రోమాంచ వేపథు స్వరభేదములు కలుగును. ఇది సాత్వికభావస్థితి యని భరతవిదుల వేదనము. నానావిభాభినయములకు సంబంధించి రసోద్దీపన సమర్థము లయిన సాత్వికములను ప్రయోక్తలు రసమున ప్రయోగింప వలెను. రసమాత్రమున సాత్వికము లేకున్నను ప్రాధాన్య మున్నందున తత్పురస్కృత మయిన విశేషమె సాత్వికములకు సర్వరసము లం దగ్రస్థాన మిచ్చినది.

కావ్య మనేకరసముల నానాభావముల నిబంధించును. బుధుల కావ్యరసయోజనము సుశ్లిష్టబంధము. రసములు పుష్పావకీర్ణము లగునట్లు సమీక్షించు బోధ బుధాధీనము. సర్వ మిది తెలియుట సహృదయస్వాత్మసిద్ధి. ఇది రసభారతి.

౧౩. నాటకమీమాంస

నాట్యసంగ్రహ నిగూఢితార్థముల పరస్పర సంబంధ మున్నది. దశరూప వికల్పన మిందు ప్రసంగసంప్రాప్తము. రూప మర్థమును ప్రత్యక్షీకరించును. అర్థవాచక కావ్యము రూపము. ఇందు పదిభేదములు. ఇతరములు సంగతములు కావు. అభినయ

చతుష్టయములోని వాచికాభినయ సంభావనమున ఈ దశరూపవికల్పనము కావ్యాగ్ర మునకే విస్తృతవర్ణన మని తేలును. పరస్పరసంబంధ సముచితమైన యోగము కల ప్రయోగములతో దీని వర్ణన మావశ్యకము. రూపవికల్పనము నాట్యశిల్పుని వైభవసూ చకము. నాటకాదిదశకము సంధ్యాదివ్యవస్థాసహితమైన దగుటచే ఇతిహాసాది విలక్షణ మని కొందరు తలచిరి. అది స్థూలప్రాయము. ఈ దశరూపకల్పనము రసా వేశము ప్రత్యక్షీకరించును. కేవల మిది కాలక్షేపము కాదు. ప్రయోగసాఫల్యత ప్రధాన మైయున్నది. సర్వశాస్త్రములవలె వృత్తులు మాతృకలు. విశ్వమంతయు వృత్తి వ్యాప్తము. వృత్తులు, కవిహృదయమున వ్యవస్థితములై కావ్య ముత్పాదింపగలవు. ప్రత్యక్షభావనాయోగ్యము లైన నాట్యవృత్తు లుండుట దశరూపసామాన్యలక్షణము. జాతిశ్రుతులగూడి స్వరములు గ్రామరూపము పొందినట్లు వృత్తిభేదమున కావ్య బంధము లుదయించును. షడ్జ మాధ్యమ గ్రామములు రెండును పూర్ణస్వరములు. నాటక ప్రకరణములు రెండును సర్వవృత్తిపరిపూర్ణములైన నిత్యప్రసిద్ధ కావ్యబంధములు. వృత్తిన్యూనములైన రూపకములు కొన్ని యున్నవి. రూపకము లీ పదియు గాక ఇంక కొన్నియేని సంభవింప వచ్చును. రెండును పూర్ణవృత్తికములు లైనను కొంత విభేద మున్నది.

నాటకము: దశరూపకములలో నాటకము ముఖ్యము. పది యంశములు నాటకత్వమును ప్రకాశింపజేయుచున్నవి. రాజర్షి వంశచరిత మిందు వర్ణింపవలెను. సర్వథా దేవచరిత మవర్ణనీయము కాదు. పతాకా ప్రకరీరూపమున గానిగా వచ్చును. దేవతాచరిత ముముఖ్యముగ వర్ణించుటయే యోగ్యము. మానుష చరితము గనే దేవచరితమును నిబంధించినచో హృదయసంవాదము లభింపదు. నాటకము సం దంతట గుణనిబంధనమే సముచితము. అప్రధాన చేష్టితములను వర్ణింపరాదు. ప్రతి నాయక గుణములను వర్ణింప వచ్చును గాని, వానినప్రాయప్రధానములుగా వర్ణింప వలెను. అంకప్రవేశకములతో నాటకరూపకమునిటు రూపొందింపవలెను. అవాంతరవస్తుసమాప్తి విశ్రాంతికై యంకము లావశ్యకములు. ఇట్టి నాటకము హృదయానుప్రవేశమున రంజన ముల్లాస మిచ్చి, హృదయశరీరములను వర్ధింపజేయును. ఉపాయవైచిత్ర్యము మొదలుగాగల బహుప్రకారములైన సుఖదుఃఖోత్పత్తులు మానవ చరితము నందున్నట్లు, దేవచరితము నం దుండవు. అందువలనే దేవచరితనిబంధనమున ప్రతీతివిఘాతము కలుగును; వైరస్య ముదయించును. కావుననే వర్తమానచరితము గూడ వర్ణనీయము కారాదు. నాటకార్థము వలె సర్వరూపకార్థము హృదయప్రవిష్టమై వినేయులను వినీతులను జేయగలదు. అందువలనే నాటకశబ్దము సర్వరూపక సామాన్యవచన మైనది. పాలకప్రభువు లవశ్యవ్యుత్పాద్యులు. వారి వ్యుత్పత్తిద్వారమున విశ్వ మంతయు వ్యుత్పన్న మగును.

అంకము: ముఖ్యకథావస్తువును సంపన్నము చేయ దలచి నపుడు, నానావస్థలం దవభాసించును. కథావస్తువు, అవస్థాపంచకమున సంచరించునది కాగా, నా యా-

యవస్థల పూర్ణత్వములో నంకనియమ మావశ్యకము. అయి దవస్థల కయి దంకము లుండవలెనని భాసించును. కాని, రూపకము పంచాంకాధికము కావచ్చును. అంక సంకేతము సాభిప్రాయముగా నున్నది. నాట్యాత్మ రూపకమున కిది నానాత్వ మిచ్చును. భావరసగూఢార్థ మంక మైనది. నాటకీయ బీజార్థమునకు సంబంధించిన దశావిశేషములు కొన్ని కలవు. వానికి సంహార మని పేరు. ఉత్పత్తి, ఉద్ఘాటనము, ఉద్భేదము, గర్భనిర్భేదనము, ఫలసమానయనము, అనునవి బీజదశావిశేషములు. ఇట్టి నాటకీయార్థప్రకాశము కల సన్నివేశరమ్యార్థములు, సంస్కృతనాటకములలో సుశ్లిష్టములై యున్నవి. ఇంక నంకములో "చూడ, అంకావతారము, అంకముఖము," అను విశేషములు సంభావనీయములు. అంకము లందు నాయకుల ప్రత్యక్ష చరిత సంభోగములు నిరూపితములు కావలెను. ఇవి యున్ననే ప్రేక్షకుల కుదయించు వైరస్యము నశించును. ప్రతినాయికగతము లైన అవస్థాచరితసంభోగము లుపాదేయములు కావు. అంక మనేకరసాంకిత మగును. రంజనాతిశయము కలదియు నగును. అంక ప్రయోగమున కాలపరిమితి యున్నది. ఏకదినవ్యాప్తి అంకపరిమితి. ఏకదిన మనుట పంచదశముహూర్తము లని గుర్తింపవలెను. ప్రేక్షకులకు ప్రయోక్తల కావశ్యకము లైన కార్యమున కవిరోధముననే యంక ముండవలెను. బీజార్థయుక్తియుక్తమైన కార్యగసానుకూల కార్య మొనరించి రంగప్రవిష్టులు నిష్క్రమింపవలెను. ఏ కార్యమైనను సర్వవిధముల స్వాత్మపూర్ణమే యగును. అందుననే సర్వము విభాగమున ప్రదర్శింపవలెను. అంకమున సర్వకార్యములు ప్రత్యక్షముగా ప్రదర్శనీయములు కావు. అట్టివి ప్రవేశకప్రదర్శనీయములు. అదృష్టార్థములను కూడ హృదయమున ప్రవేశపెట్టగలవి కావున ప్రవేశకములు ప్రవేశకము లైనవి. ప్రవేశకప్రవేశకము పరిజనకథానుబంధముతో నుండును. అంకార్థసాధనమునకు సంధానమునకు ప్రవేశక ముపకారి. నాటకమున ప్రకరణమున సంచాద్యముగా దశావరముగా నంకము లుండవలెను. తదతిరేక మాశంకితము కారాదు. నాటకమున వలె నితరరూపకములందు కార్యోపదేశము విస్తృతము కాదు. అందు పరిమితము. అందుననే ప్రవేశకోపయోగ మంతగా నుండదు. ప్రవేశములందుండు కార్యము బహ్వాశ్రయ మైనను సంక్షిప్తము చేయుటయే సముచితము. సంధానమున కుపయోగించు నంతగా వాని నచ్చట చెప్పవలెను. ప్రయోగబహుమానమును ప్రయోక్త పరిశీలింపవలెను. అందుననే దివసకార్యము లందు నుందర ముపదేశకమే ప్రత్యక్షప్రదర్శిత మగును. రంగ నిషిద్ధములు కొన్ని యున్నవి. మరణము ప్రయోజ్యము కారాదు. మరణానుభావములు వర్ణింప వచ్చును. మరణమును వర్ణింపనచ్చును గాని, ప్రత్యాసత్తి శూన్యముగ వర్ణింపరాదు. వ్యాధిజన్యమరణము, అగ్నిఘాతజన్యమరణము, రంగప్రయుక్తము కావచ్చును. మరణాఖ్యానము గాని, తద్వృత్తము గాని సర్వథా యనాఖ్యేయము. నాయకవధము చూపరాదు. వర్ణింపరాదు. ఇట్టివిషయము లన్నియు సమన్వయసూత్రములో సమీక్షింప దగియున్నవి.

నాటకముగాని ప్రకరణముగాని మహాజనపరివారముగా నుండరాదు. అనేకజను లుండరాదు. మహాజనులకు చిత్తసంక్షోభ మిచ్చు కార్యము లుండరాదు. ప్రయోగపక్షమున పురుషప్రకర్ష మావశ్యకమైనచో పరిమితము నుంచవచ్చును. అంత కష్టముగ నున్నచో నభినయ చతుష్టయ మవిభావనీయ మగును. దేవయాత్రలో జనులవలె నెవరును నుపలక్షితులు కారు. గోపుచ్ఛాగ్రకల్పముగా నాటకరూపము నిరూపింపవలెనని నియమ మున్నది. నాటకరూపము పై యుదాత్తభావములను పర్యంతమున ప్రతిపాదింపవలెను. నిర్వహణమున నంతట నద్భుత మావశ్యక మగుటలో నిదియే తంత్రము. ప్రబంధార్థమున లోకవాక్యత ప్రాణము. అదిలేనన్న ప్రబంధమే యుండదు.

ప్రకరణము: కావ్యనిర్మాత కవి, ఆత్మశక్తి ననుసరించి సాధ్యఫలమును తదుపాయమును తద్వస్త్వాదికమును వర్ణించునేని అది ప్రకరణ మగును. కవిప్రతిభా సముత్పన్నవస్తు వుండవలెనని భావము. కల్పితము గనుక నట్టి వస్తు వుత్పాద్యమైన దగును. ప్రకరణము నిర్మాణింప దలచిన అట్టివాని కనార్ష వస్తువును పరిగ్రహింపదగును. పురాణాదివ్యతిరిక్తము లైన బృహత్కథాదులు అనార్షములు. వానియందలి చరితముల స్వీకరింప వచ్చును. పూర్వకవి కావ్యములనుండి యేమి వారి వస్తు వాహరింపరాని వచ్చును. వారిదహరించిన వస్తు వాహార్యము. ఆహార్యమున్నచో ప్రకరణమగును. పూర్వప్రసిద్ధ కవి కావ్యాంతర గుణముల నిచ్చి ప్రకర్ష యగునట్లు చేసినందున ప్రకరణ మగుచున్నది. విప్ర, వణిక్సచివ, పురోహితామాత్య సార్థవాహ చరితము ప్రకరణమున ముఖ్యము. ఇందు నాయకు డుదాత్తుడు కాకూడదు. దివ్యచరిత మిందుండరాదు. రాజసంభోగము ప్రకరణమున నుంచరాదు. వారి భోగస్వర్గల కిం దవకాశము లేదు. విప్రవణిక్సచివాదుల భోగసంభోగములే ఇందు ముఖ్యములు. ప్రకరణము బాహ్యజనులతో నుండును. కంచుకి మొదలైన అంతఃపురజను లిందు నియుక్తులు కారాదు. దాస విట శ్రేష్ఠులిందుండ దగుదురు. వేశ్యాస్త్రీల యుపచారము లిందుండదగును. ప్రకరణము మంద కుల స్త్రీ చరితము కావలెను. కులస్త్రీ చేష్టితము మందముగనే యుండవలెను. కులస్త్రీయు మందకులయు కావలెను. ఇట్టి లక్షణాంశములను పరిశీలింపగా ప్రకరణము సప్తవిధముగ గోచరించును. ప్రకరణము వేశవనితా యుక్తమైనచో, కులస్త్రీసంగమ ముండరాదు. కులజాప్రయుక్త మగునేని, వేశయువతి యుండరాదు. కారణయుక్తి ననుసరించి, వేశవనితోపచారము కులవనితోపచారముండవలసి వచ్చినచో, భాషాచార మవికృతముగనే నిరూపింప వలసి యున్నది. కులవేశ్యావనితాసంబంధమున కలుగు భేదములను గూడ పరిగణించినచో, ప్రకరణమున నిరువదియొక్క భేదములు కలుగుట ప్రసిద్ధము.

నాటిక. నాటకము రాజప్రాయజనులకును, ప్రకరణము మధ్యప్రాయజనులకును పురుషార్థవ్యుత్పాదక మైనది. భేదకథనమున ప్రకరణములో చిత్రవ్యుత్పత్తి సూచిత మగును. రూపకముల లక్షణసాంకర్యము బహుభేద సంభవహేతువు. నాటక, ప్రకరణసంబంధము సూచించినచో సర్వరూపకదర్శనము కలుగును. ఈ రెండిటి బంధ

యోగమున మరొక భేద ముదయించును. నాటకయోగబాహుళ్య మున్నచో ప్రఖ్యాత మని, ఇతరసంబంధ మధికమగుచో నితరమని యనుట యుక్తము. అయిన నీ యుభయ యోగము నాటికా హేతువైనది. ఉత్పాద్యవస్తువు అంతఃపురసంగీత కన్యారాగము, స్త్రీప్రాయత, చతురంకత, కైశికీబంధరమ్యత నాటికాస్వభావము. నాటికయన్న స్త్రీత్వము సౌకుమార్యము సూచించును.

స మ వ కా ర ము. వీథి క్రమప్రాప్త మైనను, సమవకారనిరూపణము సాభిప్రాయము. ఉద్దేశక్రమము పరిగణనీయము కాదు. అది నాటికావిచ్ఛిన్నమే అయినది. సమవకారము త్రివర్గోపాయమె సూచించును. వీథ్యాదు లిట్టివి కావు. త్రివర్గ సాధకమై అనేకాంకము లున్నందున సమవకార సమీహ సముచిత మైనది. కపట విద్రవ శృంగారములు మూడు మూడుగా నిందుండును. ద్వాదశ నాయక బహుళ మగు సమవకారమున నంక మంక మన్వర్థముగా నుండ వలెను. త్రివిధ శృంగార మిందున్నది. కామ మున్నంతమాత్రమున కైశికి రాదు.

ఈహామృగాదులు రూపకరూపములో విచిత్రత నాపాదింప గలవై ప్రసిద్ధ ములుగా నున్నవి. డిమమునందు సంధులు రసము లసమగ్రములుగా నుండును. కావ్య యోనిర్నైపున కావ్యవస్తు విందు దీప్తగసముగా నుండును. డిమమును నానాశ్రయభావ సంపన్న మనవలయు ననుట సర్వభావయుక్తత వైచిత్ర్యము సూచిత మైనది. వ్యాయోగము డిమమునకే శేషభూతము. ఏకాంక మేకాహచరితవిషయ మైనందున, ఏకాంక తయు న్యాయప్రాప్తము. ఉత్సృష్టికాంకము కరుణప్రధానము. స్త్రీలపరిదేవన మిందు బహుళము. భారతియ యిందలి వృత్తి. దివ్యనాయకులు భారతవర్షావతీర్ణులై యుద్ధాదు లొనరించినట్లు ఇందు ప్రదర్శింపవలెను. దేవవిహితములైన యన్యవర్షము లుండగా భారతమే యిష్టమైన దేమి! అవి యన్నియుభోగభూములు. వారల కందు సంభోగమే సముచితము. ఈ వర్షమున వారలకు కర్మారంభమే. భారతమునవా రవత రింపగనే దుఃఖ ముదయించును. కాని యది పూర్ణము కాదు. అశ్లేర్శైన దేవత్వ ముండదు. భారతవర్షమున నే వారలకు శోకదుఃఖములు వర్ణితములు కావలెను. విశోకు లైన వారిసన్నిధానమున సశోకులకు శోకావసర ముండదు. గాఢదుఃఖాభిభూతు లేవంవిధ ప్రయోగదర్శనమున సుఖముగా వినేయులు కాగలరు.

ప్రహసనము హాస్యప్రాయము. రంజనప్రధానము. శుద్ధము, సంకీర్ణ మని ఇది రెండువిధములు. భగవత్తాపసవిప్రాదులు కుత్సితపురుషులై ఇందుందురు. కాపురుష సంప్రయోగము, వికలసంభాషణము, అసత్యాశ్లీలభాషలు ఇందుండును. ఒక దుష్టుని చరితమే ప్రహసితమైనచో శుద్ధము. వేశ్యాదియోగము అనుల్బణములైన యాకలాప దులు కూడుకొన్నచో సంకీర్ణము. భగవత్తాపసాదులు ప్రాకృతపురుషుల సంక్రాంతి దౌర్గాత్మ్యమున ప్రహసనీయు లగుదురు. సర్వభోగ్యవేశ్య, చేటవిటధూర్తాదులు సంకీర్ణ మున నుందురు. "శాక్యులకు స్త్రీసంపర్కమే ప్రహసనీయము. చౌర్యము ప్రహసనీ

యము కాదు" అనునట్టి యంశము ప్రహసనీయ మొనర్పవలెను. ప్రహసనీయ చరితావ లోకనమున లోక మొకవినముగ నుత్పాద్యమై సంస్కృతము కాగలదు. నగలనట్టి వంచకుల నుపసర్పింపదు. శుద్ధమే కాంగము. సంకీర్ణము వేశ్యాదిచరితసంఖ్యాబల మున్నందున ననేకాంక మని ప్రహసనప్రియులు పల్కిరి. కాని, ఘన యేకాంకము తోడనే యుండవలెను.

భాణము ఏకపాత్రప్రహసనీయము. ఇట్టి యదివి కావ్యార్థమును సామాజికహృదయ మున ప్రవేశపెట్టును. భాణప్రవిష్టుఁడు కాంత్మానుభూతము చెప్పి, పరగతము వర్ణించును. ఆకాశభాషితములతో ప్రయోగించును. ఇందలి లోకవ్యవహారము సకల సామాన్య పృథగ్జనగతము.

విమర్శనం: ఈ విషయము నిందు మీమాంసింపవలయును. అంకాది రూపకములు ఏకరసములుగ నున్నవి. నాటకాదులట్లే. నాటికాదులు నిట్లే. నాటకప్రకరణములలో సర్వరససంయోగ్యత యున్నది. అందు సర్వనాయక భేదము లందును వీరత్వ మనుగతమై యుండును. సమవకారమున శృంగారమున్నను వీరమే ప్రధానము. రౌద్రమేని ముఖ్యము. వీరరౌద్రశృంగారములు పురుషార్థత్రయమునకు ప్రాణభూతములు. శాంతి బీభత్సములు చివర పురుషార్థమునకు సంబంధించినవి. మోక్షమున సర్వజనుల కర్తవ్య ముండదు. అపశ్చిమజన్మునకే మోక్షాధికారమున్నది. పురుషార్థవిషయకములుగా నుండు రూపకము లన్నియును నిట్లు రసనిర్దేశముగ చేయున్నవి. అంక ప్రహసన భాణములు కరుణహాస్యనిష్కృష్టప్రధానములై రంజక రసముఖ్యవిషయము లగుచున్నవి. అందువలనే వీనిలో స్త్రీ, బాల, మూర్ఖాదు లధికారులు.

అంకములో భారతియే యుండునని భరతుడు చెప్పినాడు. కరుణమున చేష్ట ప్రధానము గాదు. ప్రలాపములు, పరిదేవితములు ప్రధానములు. పరిదేవితాత్మకమైన భారతీ వృత్తి, కరుణమున కుపకరణము మాత్రమే గదా. కాన, భారతియు నుండవలెనని యే భావము కావలెను. అందుచే కొందరు, ఫలసంవిత్తి అను వృత్తి యున్నదనిరి. అది యుండుండుననిరి. మూర్ఛామరణాదిభావములలో వాక్చేష్టలుండవు గదన, నిర్వృత్తికతయే కలుగుననిరి. ఇందు భట్టోద్భటుని భావ మొకటి భావనీయము. చేష్టాత్మకవృత్తి, వాగ్రూపకమైన వృత్తి, వాక్చేష్టాఫలమైన ఫలసంవిత్తి వృత్తి, యిట్లు వృత్తిత్రయ మభిమానించి, వాక్చేష్టావృత్తులను, పురుషార్థసంబంధమున వినిమిత వినయము లని, న్యాయాన్యాయవృత్తిసంకలనమున పదునారువిధములని భావించినాడు. ఫలవృత్తి రసభేదమున ననేకభేదములు కలదగునని నాడు. కొందరు ఫలవృత్తి నంగీకరింపరు. అది వృత్తియెట్లగు నందురు. సూక్ష్మమైన వాక్చేష్టావ్యాపార మందును కలదందురు. మూర్ఛామరణాదులలోగూడ, ప్రాణాత్మకమైన, కాయికవ్యాపార మున్నదనిరి. కాన ఇట్టి పట్ల సాత్త్వతీవృత్తి యనుట యుక్తమట. మూర్ఛామరణాదు లలో ఆత్మసంవిత్తి రూపమైన పంచమవృత్తి యున్నదని యుద్భటానుయాయు లనిరి. లొల్లటాదులు దీనిని పరాకరించిరి. ఔద్భటమతము, శాకలేయమతము కలవి

గర్భమతము. శకలీగర్భ భావగర్భములను లోల్లటాదులు ఖండించిరి.

అభినవు లిట్లందురు. ఈ యస్థానసంత్రాస మక్కర కాదు. వ్యాపారము లంతట వర్ణితము లగును. వ్యాపారములే వృత్తులు. "వృత్తయః కావ్యమాతృకాః" మదమూర్చాదులలో గూడ మనోవ్యాపార మున్నది. కరుణమున మనోదేహవ్యాపారము కలదు. అందు వాగ్వ్యాపారమే బహుళమైనదని, భరతులు భారతీవృత్తి నభిధానించిరి. వృత్త్యంతరముల నిషేధించిరి. కాయవాఙ్మానస వ్యాపారము లేక యేదియు సంభవింపదు. అనుల్బణచిత్తవృత్తి యున్న స్థలమున కైశికివృత్తి చెప్పవలెనని కోహలుని భావము. మూర్చాదులలో వ్యాపారమే లేకపోయినచో వృత్తియే యుండదు. నాట్యమంతయు వృత్తిబ్రహ్మముగా సమర్థనీయము కా నక్కర లేదు.

వీథిరూపకము సర్వరసమయము. ఇందు పదమూడంగము లున్నవి. వీథ్యంగము లన్నియు విచిత్రములు. వీథి యుక్తిప్రత్యుక్తిగర్భమై రమణీయ మైనది. ఇందలి నాయకు డధముడు కావచ్చును. అధముడు నాయకుడగుట కొందరంగీకరింపరు. ప్రహసనములో, భాణములో వా రేమందురో!

౧౪. దశరూప శరీరము

దశరూపశరీర మితివృత్తాత్మకము. దశరూపవిధానము స్వరూపరూపప్రకారాత్మకము. ముఖప్రతిముఖాదులు దశరూపసంధులు. సంధ్యంగస్వభావములు దశరూపవిధులు. ఇతివృత్తము నాట్యశరీరము. సంధు లితివృత్తవిభాగ మాపాదింపగలవు. కావ్యమును కావ్యముగా జెప్పుట కుదురదు. శరీరాత్మలను జెప్పినగాని కావ్య మభిధేయము కాదు. వస్తువు రూపకశరీరము. రస మాత్మ. రసములు శరీరావిర్భావకములు. శబ్దములు శరీరప్రతిపాదకములు. శబ్దము లితివృత్తములతో సమానయోగక్షేమములు కలవగును. వక్రోక్తిజ్ఞావిలాసు లిందు కారణపట్క మభిధానింతురు. వాక్కితివృత్తము నిరూపించును. ఇతివృత్తార్థ తాదాత్మ్యము పొందును. అర్థరూపతాధ్యాసము పొందును. అర్థైకజ్ఞాననివేశము పొందును. అర్థోపరంజకత్వము పొందును. అర్థము నిష్పాదించి స్వరూపవైభవము నిలబెట్టుకొనును. ఇది యంతయు వాగాత్మశబ్దవిలాసము. కావున నె;

"వాచి యత్నస్తు కర్తవ్యో నాట్యస్యైషా తనుఃస్మృతా"

ఇతివృత్తాత్మక మయిన నాట్యశరీరము ప్రకారవైచిత్ర్యమున శోభించును. పంచసంధులు విచిత్రతాసంపాదకములు. అయి దవశ్యముగా నుండవలెనని యాదేశము కాదు. కొన్ని తగ్గినను హాని లేదు. సంధ్యంగము లన్నియు వలదు కాని సంధు లన్నియు కావలెనని సంధప్రియసంభావ. కావ్యబంధగత మయిన యితివృత్త మున్నది యున్నట్లే యుండగా వివేచకబుధకవి అధికారికమని ప్రాసంగికమని ద్విధాపరికల్పనము చేసికొనవలయును. కథారాశిని కవి ద్విధాకరించును. ఇతివృత్తము ద్విశాఖమని భావము. ఆధికారిక మంతట ననుగత మగును. హృదయానుయాయి

యగును. ప్రాసంగికము నందీ ధర్మము లంతర్లీనములు. ముఖ్యప్రయోజనానుకూల సామర్థ్య మీ ధర్మనిష్పాదకము. ఆదికవి కావ్యములో నిదియంతయు సుసంగతము. అందు శ్రీలంక నుండి శ్రీసీతను మగుల దెచ్చుట ప్రధాన వివక్షితము. ప్రత్యర్థినిగ్రహణము, జగత్కంటకరావణోద్ధరణము, శరణాగతవిభీషణరక్షణము మొదలగునవి యందవాంతరఫలితములు. సీతాప్రత్యానయన వ్యాపృతశక్తి ప్రసారమే వీని నన్నిటి సంపాదింపగలదు. పృథగ్యత్న మపేక్షితము కాదు. ప్రాసంగికనిష్పత్తికి వ్యాపారాంతర మావశ్యక మని యిట్టి ప్రాసంగికములను గలసిన గొండగనుటను భగతిభాసభావితులు భట్టతౌతాదు లంగీకరింపరు. ప్రాసంగిక మాధికారికమున నుపకరణార్థ మగును. కావుననె ప్రాసంగికము ప్రశంసాస్పదము. ఫలప్రాప్తి కిది రూపము. కవి కావ్యమున నొక ఫలమును సముత్కర్షసమేత మగునట్లు వివక్షించును. అది ప్రధానఫలము. యుక్తసముచితనాయకవిధిలో ఫలనిరూపణ మావశ్యకము. నాయకుని వస్తుప్రయత్నము కవి యిచ్ఛను నియంత్రితము చేయును. కావ్యఫలము స్వాంగతములలో సముత్కర్ష కలదై కావ్యగౌరవ మధికము సేయగలదు. కవి ఫలసంధానయత్నము ముఖ్యవివక్షితమై ప్రధానఫల మగును. కాగా కవి వివక్షయే అంతట పరమావశ్యకము. కావ్యమున నిరూపింప వలసిన పురుషార్థవ్యాప్తికి తగిన యోగ్యనాయకుని గ్రహించి కవి ప్రవర్తించినచో స్వేచ్ఛగా ప్రవర్తించినట్లు కాదు. ఫలప్రాప్తినిర్వహణము ఆధికారికము నిట్లు సప్రయోజనము చేయగలదు. ఫలయోగము సాధించునప్పుడు వాస్తవసగతమైన వ్యాపారస్పందములో వివిధావస్థ లున్నవి. ప్రారంభ యత్న ప్రాప్తిసంభవ నియతఫలప్రాప్తి ఫలయోగము లను నివి అవస్థావిశేషములు. ఉద్దేశక్రమమున వీనిని నిరూపించుట పరమావశ్యకము. సంభోగసమారంభముతో నున్న ప్రారంభ మన్యావస్థలకు ప్రసర మిచ్చును. ప్రారంభావస్థ నాయకునకు అమాత్యునకు నాయికకు ప్రతినాయకునకు నుండవచ్చును. ఒకచో దైవమునకే నిరూపితము కావచ్చును. అభీష్టమైన సమగ్రశ్రీరూపఫలము కథావ్యాప్తిలో ప్రతిరూపముగ సంభవించినచో ఫలయోగము ప్రతిష్ఠిత మగును. నాయకు డనుసంధానించు క్రియల కిది సమనంతరఫలము. సచివామాత్యాదుల యవస్థలను నాయకునే పొందును. ఇట్టి భావమే రూపకములందు సముచ్ఛ్రితమై భాసించుచున్నది. పురుషకారమునే అభిమానించి దైవ మవజ్ఞ చేయువారి విశేషవృత్తములు వర్ణనాస్పదములు కావు. పురుషకారము దైవము సఫలముగా వర్ణిత మగుట యున్నది. దైవబహుమానవ్యక్తిప్రాప్తిసంపాదనమునకై పురుషకారమును నిబంధింప వలెను. పురుషకారము లేనప్పుడు సఫలదైవవర్ణన మభీష్టము. రూపకవస్తువు దైవాయత్తముగా నున్నపుడు పంచావస్థాసంబంధము అత్యంత మావశ్యకము. "సర్వస్యైవ పంచావస్థాః" అని భరతోక్తి. ఆధికారికవస్తు వారంభాదిఫలాంతము ప్రసరింపవలెను. ఇట్టి వస్తువే అధికృత మగును. కావున ఆధికారిక మైనది.

రూపకమున పంచసంధు లుండవలెను. అప్పుడది పూర్ణసంధి. హీనసంధి యగుట పక్షాంతరము. అట్టిది సకారణకముగ నుండవలెను. అవస్థాపంచకము తగ్గింపరాదు.

కొన్ని సంధులు తగ్గుట రూపకనియతధర్మము కాదు. కొన్ని వస్తువు లం దపేక్షితము లైన సర్వాంగము లుండవు. కావున హీనసంధిత్వము కలుగును. పూర్ణసంధిగ నుండుటయే భరతుని వ్యపదేశము. ఏ రూపకేతివృత్తము నందయిన నుపక్రమోప సంహారము లావశ్యకములు. డిమాదినాయకు లుద్ధతులు. వినిపాత మాశంకింపరు. ప్రహసనాది నాయకు లధర్మప్రాయులు. ఉపక్రమోపసంహారములందు వారి కథ విశ్రాంత మగును. అవమర్శాదులు వారల కక్కరలేదు. ఆ కథ లపూర్ణములు హీనసంధులు. ప్రాసంగికేతి వృత్తము పరార్థ మయినందున దాని యం దీ నియమము లేదు. ప్రాసంగికకథ యాధికారికమున కవిరుద్ధముగ నుండవలెను. ఈ పంచావస్థ లున్నట్లు బీజాదు లయి దున్నవి. బీజ బిందు పతాకా ప్రకరీ కార్యము లర్థప్రకృతులు. ఫలహేతువులు. వీనిని యథావిధి తెలిసి యోజింపవలెనని భరతవచనము.

రూపకాంశములలో కొన్ని జడములు. కొన్ని చేతనములు. జడాంశము ముఖ్యమై బీజ మగును. గూఢమై కార్య మగును. చేతనాంశము ముఖ్యమై బిందు వగును. ఉపకరణమై పతాకాప్రకరీరూపము పొందును. ఈ పంచోపాయములచే పూర్ణఫలము నిష్పాదిత మగును. వీనిలో బీజము మొదట స్వల్పము. పిమ్మట బహుధా ప్రసర్పించి ఫలపర్యంత ముండును. చక్రములోని యాకుల నడుమ నిది యుండవలె నుండును. బహుముఖ ప్రసిద్ధ మయిన బీజము బహుధా భాసించుట బాగుగా సమీక్షార్హము. ప్రబంధసమాప్తి పర్యంతము బీజ ముండును. అట్లే బిందువు నుండును. కార్య వశమున కావ్యకార్యము స్తంభించి పోవునపుడు అది విలీనకల్పము కాకుండుటకై బిందు నిబంధన మావశ్యకము. కావ్యానుసంధానము ప్రబంధబంధములో సకలోపాయ ప్రతి జాగరణహేతువు. ఇట్టి యనుసంధానము లేకపోయినచో జడాజడరూపమైన సర్వ విధోపాయధర్మ వర్గ మనుపాయకల్పమే యగును. బీజబిందువులు రెండు సమస్తేతివృత్త వ్యాపకములు. పతాక ప్రకరి పరార్థమై ప్రసరించును. చివరిదైన కార్యము చేతన వ్యక్తులచే నిష్పాదింప దగియున్నది. ఈ యర్థప్రకృతులలో ప్రయోజనగుణసంపదలను పరిశీలింప వలయును. పతాకావృత్తములు గర్భవిమర్శముల వరకు వ్యాపింప నక్కర లేదు. ఫలనిర్వహణము వరకు పతాకానాయకు డుండుట సముచితము కాదు.

పతాకాప్రసక్తిలో పతాకాస్థానకములు కొన్ని యున్నవి. నాల్గుపతాకాస్థానములు కలవు. హర్షాదులు తమ రూపకములలో వీనిని నిరూపించిరి. రూపకము చాసు వ్వతాకాపగమైనను సంధులతో సంబంధము లేదు. కావ్యబంధాశ్రయమైన విశేషము వీనివలన గోచరించును. కార్యసంపత్తి పతాకాస్థానకములతో నుండుట నాట్య సంపత్తి.

సంధిపంచకము రూపకసౌష్ఠవమును నిరూపించును. ముఖ ప్రతిముఖ గర్భ విమర్శ నిర్వహణములు సంధినామములు. నాటకీయార్థరాశి ప్రసక్తి ననుసరించి విచిత్రాస్వాదమున కెంతవరకు ప్రసరించునో అంతవరకు ముఖసంధి యగును. ముఖసంధినిరూప

తార్థమే ప్రతిముఖములో నుద్ఘాటనము పొందును. బీజోద్ఘాటనము ఫలానుగుణమైన దశావిశేషము గర్భసంధి ఫలజననాభిముఖత్వము సంపాదించును. విమర్శ మవమర్శ మొకటే. దీనిని విఘ్నమని కొందరు తలచుట సంగతము కాదు. ఈ విమర్శవిమర్శములో ననేకరీతు లున్నవి. సర్వార్థముల సమాహారమున్నచో నిర్వహణ మగును. అన్నిటి సమానయమముతో ప్రయోక్తలు సంధులను సావధానముగా కూర్చుట సముచితము. ఈ సంధుల కన్నిటికిని అంగకల్ప మున్నది. అర్థభాగరాశి సంధి కాగా అందలి స్వల్పఖండములు యుక్తియుక్తములై సంధ్యంగము లైనవి. సంధిసంధ్యంగ సంఘటనమున శాస్త్రప్రసిద్ధ మగు ప్రయోజన మాఱు విధముల కలదు. అంగిపోషణము కావ్యసమగ్రము కాదు. అనంగకార్యము ప్రయోగతత్త్వము కాదు. అంగిసంగతమే సన్మనోరంజన మిచ్చును. కవి సహ సామాజికులు అసంభవ మభినయింపరు. ప్రహసననాటకములలో కూడ అంగయోగము రంజనాతిశయము సాధింప గలదు. ముఖ్యమంగము లుపపత్తి యగు. బీజార్థసంపాదనమున నివి సమర్థప్రధానములు. కావ్యార్థములను సముచితముగ విభాగించుకొని కవులు నిరూపింపవలెను. వీనిని క్రమముగా నిబంధింప వలె నన్న నియమము లేదు. ఒక్కొక్క సంధిలో కొన్ని నియతములైనను నితరములలో నవి యుండరాదని కాదు. ఆ యా సంధులలో నవి యవశ్యంభావ్యములు. రసభావముల గుర్తించుకొనుచు కావ్యపరిశీలకులు వీనిని నిబంధింపుదురు. ఏసంధి యెంతవరకుచితమో కవి యనుసంధానించును. యోగ్యతను గుర్తించును. ఒక్కొక్క సద్యము ప్రస్తుతనాటకము ననపస్థానముల్లో ముక్తికవి దీనిని గుర్తింపలేడు. ప్రయోగప్రయోజన సమగ్రుడే వీని యోగ్యత తెలియగలడు. కవికౌశలము రసభావాపేక్షము. రసమే ప్రతిసంధానించి వ్యుత్పత్తి నిచ్చును. నాట్యవేద మిట్టి ప్రతివ్యుత్పత్తిప్రదము. పురుషుడు సాధనము స్వాప్నయానుప్రవేశము పొందునట్లు ననుచితి సుందరముగ సంక్రమణమున అంతఃప్రవేశము కలదు. వినేయుడు వినీతుడు కాగలడు. విశిష్ట రసభావాదుల పూర్ణభాసమున కివి యుపకారకములు. కవి రసావహితమనస్కుడైనచో నీ యంగములు యథాంతరనిరపేక్షముగ అహమహమికతో సముచితముగ సన్నివేశము ననువర్తింపగలవు. విభావాది పరికరముగా నున్న ఈ యంగచక్ర మంతయు రసాంగమే యగును. సంధ్యంగములు సంధిపరతంత్రములు కావలెను కాని రసపరతంత్రము లగుట యెట్లని యందురేని సేయుదు. సంధు లవస్థాపరతంత్రములు. ప్రారంభమున కుపయోగించు కథాఖండలకే ముఖసంధి యైనది. ఇతరములు నిట్టివే. కావ్యసర్వస్వము రసభావాపేక్షము గా యంగములకు సమ్మిశ్రణమును కలదు. అదియు రసభావాపేక్షము. ఇట్లనేకములైన సంధ్యంతరము లున్నవి. ఇవి సంధ్యంగస్వరూపములు కావు. సంధిసంధ్యంగ సంధ్యంతరము లన్నియు విభావాదిస్వరూపములు. విభావాద్యభివ్యక్తముగా జగములో జరిగెడు ప్రయోగమున నుండదు. ప్రయోగ ముజ్జ్వలము చేయు నీ సంధ్యంతరములు కవిమార్గము కనుసీయ మొనర్ప గలవు. ఇవి రసోపయోగులై యయినను వస్తుశరీరమున నులగ్నములై యుండును.

౧౫. లాస్యాంగములు: ఇవి లాస్యము లోని యంగములు. నాటకాదు లన్నిటి యందివి సంగతము లగును. భాణమున వలె వీనిలో నేకపాత్రప్రయోగమె యుండును. లాస్యాంగములం దంతట భేదము స్ఫుటగోచరము కాకపోయినను లాస్యమునందు భేద మున్నది. నాటకలాస్యము వేరు. ఏకహార్యలాస్యము వేరు. ఏకహార్యమున నాట్యరూపత యుండదు. లాస్యమునందు గేయపదాది భేదదశక మున్నది. నాట్యోపయోగితానుకూలముగనె లక్షణము ప్రసిద్ధముగా నున్నది. వైచిత్ర్య మేదేని లోకగోచరము కాకపోయినను లాస్యాంగములనుండి కవులు గుర్తింతురు. ప్రయోక్తలం పరిగ్రహింతురు. అంతట లోకదృష్టమె గ్రాహ్యమను భావగ్రహ ముండరాదు. భావసాగములు సుందరతాస్పదములు శాస్త్రపరిష్కృతములు కలాప్రచురములగు వైచిత్ర్యాంశముల నంతట గ్రహింప వచ్చును. ఇతరవ్యాపారముల వలె దేవతాపరితోషము కూడ నిరూపణార్హము. ఒకానొక గేయము జప్యసహస్రతుల్యము. గేయమిశ్ర మయిన జప్యము కోటిఫలసాధనము. కొన్ని గేయములు దేవీపరితోషార్థములె యగును గాని లాస్యార్థములు కావు. కొన్నిటిలో లాస్యాంగచ్ఛాయ యుండును. నాట్యమునం దుపయోగింపని వస్తువే యుండదు.

"స హి తాదృగ్వస్తుమాత్రమప్యస్తి యన్నాట్యే నోపయుజ్యతే"

కవిప్రయోగసమాయాత మయిన యావేశవిశేషమును జృంభింపజేయు గాన మావశ్యకము. ప్రయోగసంగత గేయపదము సామాజికరంజకము కాగలదు. స్థితపాఠ్య లాస్యాంగమున విచిత్రత యున్నది. ఆసీనము చింతాశోకసమన్వితమై రంజన మిచ్చును. ఇది కరుణాదులం దుపయోగి. ఆసీన మశబ్ద మాతోద్యరహితము. ప్రచ్ఛేదకలాస్యాంగమున వెన్నెల కావలయును. ప్రసాధనలీలావిశేషములు వెన్నెలలో సుందరములు. లోకమున సర్వదా సంపూర్ణచంద్రోదయ ముండదు. ప్రయోగము లందు సార్వకాలిక సంపూర్ణచంద్రోదయము లభించును. ఇది సంభావనాగర్భము రసోపయోగి. అది యున్నచోట దాని వర్ణించుట కవి సంకల్పము కాదు. అది సంభవించ నప్పుడు దాని వర్ణించుట సౌమనస్య మిచ్చును. అది సర్వము కవిసంభావనావిషయము. త్రిమూఢకాంగములో రసోపయోగి గుణాలంకారస్వీకార మున్నది. రసోపయోగ్యంశము లేక గుణగణ మేదియు నుండదు. కేవల మాంశికచ్ఛాయ యుపయోగి కాదు. విశేషకృత వైచిత్ర్యమున నాట్యమునందు సౌందర్య మున్నది. గుణశోభ నాట్యసౌందర్యాధాయకము. లాస్యాంగములలో నొకచో దేశభాషాశ్రయము కూడ రంజనాధిక్య మిచ్చును. దశరూపకమున భాషాకృతవైచిత్ర్యమును భరతు డిందు సూచించినాడు. సైంధవకమను లాస్యాంగము దేశభాషాశ్రయము. శృంగారరసమున ప్రాకృతభాష చక్కగా నుపయోగించుట కర్పూరమంజరిలో నున్నది. పాఠ్యరహితనాట్యము సైంధవక మని నాట్యవిదు లనిరి. రూపకపాత్రలు ప్రాకృతవచనములతో నున్నచో సంకేతము సంగతముగ నుండదు. రసోచితసంకేత మనుదాత్త మగును. అయిన నది వీణావాద్యాద్యుపకరణక్రియల గూడి రసవ్యక్తి నిదాన మగును. రసాంకేతరాంగముగ నుండియు రసోప

రూగులగు నంగములు గలవు. ఈ త్రయోత్తునక మను నొక లాస్యాంగ మున్నది. అది యనేకరససంశ్రయము. హేలాహావాదిచిత్రము. కావ్యమునను కావ్యభాగమున నుప రంజన మిచ్చు విధమున, వినేయులకు హృదయసంవాదమిచ్చు రీతిని ఈ వైచిత్ర్యాంశము లాస్యాంగముగా సిద్ధ మగుచున్నది. లాస్యాంగము లందిది యుక్తము. సర్వ మిందు రసపర్యవసాయి. ఇది యనేకరససంశ్రయ మున్నను అసాధారణాసంశ్రయము. హేలాహావాదిచేష్టాలంకారములుగా లోకమున గలుగు చిత్తవృత్తిపరితోషము దీనిలో నుపజీవిత మగును.

శ్రీరామాయణాంశ మొకటి యిచట విచార్యము. కులకలత్రము నుపేక్షింప రాదు. పరపరాభవమును సహింపరాదు. లోకకంటకము నుపేక్షింప వలసినది. ఇది శాస్త్రార్థపరిపాలనము. రాముడు రావణహృత సీతను మరల తీసికొనివచ్చుట యుచిత నిమిత్తకము కావచ్చును కాని రామునంతటివానికి ప్రతిగా కాదు. వాల్మీకియు చెప్పినను వేదమే చెప్పినను అభినవుడు ఖండనసహము. రసనిష్యందిగ కావ్యాలనికి అభినవస్వీకార్యము కాదు. ఇది యాతని సాహితీప్రభుత్వము.

ఈ చిత్రపద్య మను లాస్యాంగము. దీనిలో కోపప్రసాదములు సానునయపద ములు వైచిత్ర్య మాపాదించును. భిన్నములుగా నుండు వాచ్యభంగులకు రసావేశ మహిమాతిశయమున నేకార్థసమన్వయము పొందును. నానార్థము రసావేశమున నభి నీయమానసుందరమై యభినయార్థసమావేశము పొందును. ఇట్టివి లోకాదృష్టములే కాని యుపరంజకములు. లోకమున సంభవింపని నాట్యమున ప్రయోగార్హముల నిషేధింపరాదు. ఒకప్పుడు శ్రోతను కాకతాళీయవశమున సర్వసంవాద మొనగూర్ప వచ్చును. అన్నియు లోకమున నత్యంత మసంభావితములు కావు. లోకమున లేనంత మాత్రమున నాట్యమున ప్రత్యక్షకల్పము కాకపోదు. ఇట్లు కాదన్న నాట్యగౌరవము నశించును. లోకసంభవాసంభవము లిం దగిన చిత్రాంగములు. చిత్రపద మని భావిక మని కొందరు మరి రెండంగముల భావించిరి. మదనానలసంతప్త యగుకతె ప్రియునాకృతి చూచి మానసము వినోదపెట్టుట, స్వప్నప్రియుని చూచి వివిధభావముల నుండుట వీని రూపము. దశాంగలాస్యములో నీ యధికప్రసంగము తగదు.

అలౌకిక వైచిత్ర్యాంశము రసమున నుపయోగించు ననుట మునిసమ్మతము. నాట్యము రసాత్మక మనుట సమ్మతము.

"అలౌకికవైచిత్ర్యసారో హి రసః"

లక్షణగుణాలంకారప్రముఖసంరంభ మంతయు కవిసంభారము. కావ్యలక్షణాదు లన్యోన్యానుకూల్యమున సంగతసముల్లసితములయినచో రస మభివ్యక్త మగును. భావలోని సుప్రసిద్ధత యశ్లిష్టహృద్యఘటిత మయినచో నది యంతయు కావ్యమై రసభావానుభావక మగును. వస్తుజాతము కథార్పితరూపమై సముచిత సామగ్రీసంపత్పరిణామమున రసమున్మిషింప జేయును. నాట్యాంగ మంతయు రసపోష

మునకే. అందు కవి వేదనుని ప్రగల్భప్రతిభాసర్వస్వము సాక్షాత్కరించును. ప్రగల్భ ప్రతిభ సంభావనాప్రాణనము. కవివాణి లోకోత్తరసంభార సంయుక్తమై రసమయి యగును. ఇది భరత భట్టాభినవ భావము.

౧౮. అభినేయ కావ్యము.

కవుల సుఖగ్రహణమునకై దశరూపకలక్షణము రాశీకరించి నిరూపించుటయు సముచితము. అదియు నిండుచున్నది. రూపకములన్నియు మహోత్సవముతో మహాభోగముతో నుండవలెను. ప్రయోక్తలు ప్రయోగసమయమున లోకసిద్ధస్వభావమును విడిచి ప్రయోగము నిర్వహింతురు. సర్వరసభావకర్మప్రవృత్త్యవస్థానము పేతముగ నాటక నిర్మాణమున కవి యత్నించిన కవి యగును. చూచి చూచి గుర్తించి గుర్తించి తెలిసి తెలిసి నాటకము నిర్మింపవలెను. మానవు లబుద్ధు లగుదురు. యత్నశ్రుతబుద్ధు లగుదురు. సర్వవిశేషములు నష్టప్రాయము లయినచో లోకమె నష్టమగును. ఆ సమయమున కవి లోకభాషల బలాబలముల గుర్తించి నిర్మింపవలెననుట కవిపర మయిన యుపదేశము. కవి నిర్మింప నటులు ప్రయోగింతురు. సహృదయులాస్వాదింతురు. వైయాకరణ గ్రాహ్యశబ్దములతో కావ్యబంధము లుండరాదు. అట్లున్నచో కమండలువు ధరించిన ద్విజులతో వేశ్య లున్నట్లుండును. ఈ యుక్తసంవిధాన సమీక్ష కథావిస్తృతికి రస భావఘటనమున నుపయోగించు ననుట పునరుక్త మయిన నావశ్యకము.

౧౯. వృత్తి వివేకము.

వృత్తిభేదమున కావ్యభేదము కలుగును. కాయవాఙ్మానసముల చేష్టలె వైచిత్ర్య సహితములై వృత్తు లగును. ఇవి చిరకాలముగా ప్రవాహరూపమున నున్నవి. విశిష్ట వ్యాపారావేశమున నివి వృత్తు లయినవి. ఆవేశము లౌకిక మలౌకిక మని ద్వివిధము. లౌకికము రసాగమమున సమాస్వాద్యము కాదు. అలౌకికావేశము నావేశ మనరాదు. కవిసహృదయులకు పలె ననావేశ మయిన యావేశముగ నది యుండును. సముచితావసరమున హృదయసంవాద సరసమగునది సాధారణ్యస్థితిలో చమత్కారగోచర వ్యాపారవిశేషమై రసోపకరణ మగును. భగవద్వ్యాసుదేవు డావేశమయుడుగా భాసించుటయు కాని యాతడ నావేశుడు. వృత్తివిషయమున పూర్వసృష్టిగత వ్యాపార మున్నది. ప్రలయమహాజలనిలో ప్రపంచ మంతయు విలీన మయినది. బలమదమత్త మధుకైటభు లప్పుడు భూతభావనప్రభువుతో యుద్ధ మొనరించుచు పరుషవచనముల తూలనాడిరి. ఆ వాచాప్రవృత్తి భారతీవృత్తి తన్నిర్మాత విష్ణుదేవుడు. లౌకికా వేశపరు లయిన మధుకైటభులు వృత్తినిర్మాతలు కారు. వారవిద్యామయులు. విద్యావకాశవశమున హృదయకమలము వికసింపగా ఆనందసాగరము పరిమళరూపమున నుండును. అది రసోపయోగి. అందు వ్యాపారావేశము లేదు. అనావేశదర్శను డయిన భగవానుడె వృత్తిప్రవర్తయిత. ఈ వృత్తులకు సామాజికహృదయములందు విశ్రాంతి యున్నది.

శ్రీవిష్ణువాసుదేవుని నానాపదవిన్యాససమయమున వాగ్వ్యాపారరూప మయిన భారతీవృత్తి నిర్మిత మయినది. వల్గితములచే సాత్వతీవృత్తి కలిగినది. ఇందు మనోవ్యాపార మధికము. ఇం దప్రతిహత మయిన వైచిత్ర్య మున్నది. ఆ వాసుదేవుని లీలాసమంచితవిచిత్రాంగహారప్రయోగ శిఖాబంధసమయమున కైశికి వచ్చినది. దైత్యులతో నియుద్ధసమయమున విష్ణుదేవుని చిత్రవిచిత్రకరణప్రయోగమున చారీమండలగతి ప్రక్రమమున ఆరభటీవృత్తి యుదయించినది. క్రియాసర్వస్వ మంతయు వృత్తిచతుష్టయ వ్యాప్త మగును. వాఙ్మనఃకాయచేష్టల కతిరిక్తముగ నే కర్మయు నుండదు. క్రియాశూన్య మయిన యంశ ముండదు. విష్ణుదైత్యుల మల్లయుద్ధరీతికి బ్రహ్మ "న్యాయము" అని పేరు పెట్టినాడు. భగవద్విశ్వచరితములు నాట్యగర్భాధేయము లయినవి. అభినేయకావ్యముల కనభినేయ కావ్యములను వైలక్షణ్యము సంపాదించుట కివి పర్యాప్తములు. ఛందోమయ వాసుదేవస్వరూపము నుండి వృత్తిప్రకాశము కలిగినది.

వృత్తు లన్నియు నన్యోన్యసంయుతములు. వాక్ప్రధానము భారతీవృత్తి. ఇది వాగ్వినయములు. సాత్వతిలో సాత్వికగుణ మున్నది. సాత్వికము మానసవ్యాపారము. ప్రకాశస్వభావము. సాత్వతిలో నాల్గు భేదము లున్నవి. శృంగారప్రధానము లయిన తద్వ్యవహారములకు లయిన వ్యవహారములు కైశికిలో నధికముగా నుండును. ఇందును నాలుగంగములు కలవు. ఆరభటి యుద్ధోచితము. ఇదియు చతురంగము. ఈ నాలుగు వృత్తులు నాట్యసంశ్రయములై సముచితప్రయోగమున గమ్యములై యున్నవి. ఇది వృత్తికథ.

౧౮. ఆహార్యము.

వాగాద్యభినయముల కన్న నిది బహిరంగ మని కొందరనుట యుక్తము కాదు. సర్వాభినయముల కిది యనుగ్రాహకము.

"ప్రయోగః సర్వోఽయమాహార్యాభినయే స్థితః"

అవస్థాప్రకృతు లన్నియు వేషసాధితము లయినప్పుడే స్పష్టాభివ్యక్తిని పొందగలవు. ఆహార్యము సర్వాభినయప్రయోగ చిత్రభిత్తి. రంగపాత్రికవిష్ణులు వారు నప్పుడు ఆహార్యేతరాభినయము లందు మార్పు కలదు. ఆహార్యమున మార్పు లేదు. "అట్టి వాని కీయవస్థ కలిగిన" దని సామాజికులు భావింతురు. ఈ భావానుసరణ ప్రవణత్వమున కాహార్య ముపకారి కావున నిది యంతరంగము. నాట్యశుభగాము లాహార్యమున యత్న మొనరింప వలెను. నాట్యవైపథ్యము నాల్గు విధములు. ఖండవాంతరభేదము లును గలవు. పురుషాశ్రయ భూషణము లిరువది యొకటి కలవు. వీనిని జాతివయోవస్థా భేదమున ధరింప వలెను. అరువది రెండు వనితాలంకారము లున్నవి. అలక్తకగాంగాంతా బలాలంకారములను యథారసముగా యథాభావముగా యథావస్థముగా యథాస్వభావముగా ధరించుట సముచితము. విశ్వకర్మమతానుసారమున స్వకీయసంబుద్ధి విశేషానుసరణమున అగమ ప్రమాణ రూపముల నిర్ణయించుటయు సముచితము. దేవ నాగ ముని

షూనవాది వనితావేషములందు నియతవిధాన మున్నట్లు గణికల కొక వేషనియమము లేదు. స్నిగ్ధరసికస్నేహానుసారమున వారి యలంకార ముండును.

నాట్యప్రయోక్తలు పురుషులందలి యంగరచన వలె అంగనలకు కూర్ప నక్కఱ లేదు. వర్ణవర్తనాదివిశేషముల వలన పరభావసిద్ధి యున్నది. నటుడు స్వాత్మావష్టంభము విడనాడకనే వర్తనాది వేషపరివర్తనమున తత్తదుచిత స్వభావాలింగితముగ స్వాత్మను సామాజికులకు సాక్షాత్కరింప జేయును. ఆహార్యము నందు జీవాజీవధర్మభేదమును గలదు. నాట్యధర్మము నం దజీవవ్యవహార మట్లె యుండదు. అందు సజీవరూపాపాదనము సిద్ధ మగును. అజీవము లజీవములుగా నాట్యమున నాస్వాద్యములం కావు. అజీవము లందు జీవధర్మారోపము కలుగును. చిత్తధర్మ మాపాదిత మగును. జడము చేతనీకృత మగుట నాట్యతంత్రము. నానావిధము లయిన చిత్తభావావస్థల ననుసరించియె యాహార్య ముండుట సముజ్జ్వలము. సముచితము. సుందరమును. అంతట బుద్ధియోగము ముఖ్యము. నాట్యాయిత మయిన బుద్ధిస్పందము ననుసరించి సర్వరచన మొనర్పదగును. ఒకొకప్పుడొకొక్క విధముగా స్వస్పందసుందర మయిన బుద్ధ్యున్మేషము కలుగును. అందును సంస్కారసంయుత మయిన బలము నిదానము. నాట్యోపకరణముల నిశ్చయమున గూడ భావకు డూహాపోహముల ననుసరింప వలెను. ఆ యా ప్రకృతివిశేషము ననుసరించిన నాట్యోపకరణములును నాట్యయోగ్యకృతములై యుండుట యావశ్యకము. ఎవ రే శిల్ప ముత్పాదించిన యది వారి సృష్టి. తత్ప్రమాణము తల్లక్షణము తదధీనము. నాట్యధర్మి యంతయు విభావాత్మకము. భావనామాత్రసారము. లోకగత మంతయు భావగత మయినచో సమాస్వాద్యమగు స్వాత్మసంవేదనములో విభావమై భాసించును. కావున నాట్యధర్మి యగును. నాట్యధర్మి స్వభావముతో నుండదగు నాట్యోపకరణములు లోకస్వభావానుసారులుగా నుండవలెనన్న గ్రహము తగదు. విభావితము సర్వము నాట్యమున నుపకరణము కాగలదు. నాట్యోపకరణమున నాట్యప్రయోగము నిర్వహించు ఆచార్యుని బుద్ధియె ప్రమాణము. సర్వమాచార్యుడు స్వబుద్ధితో నూహించి పరిశీలించును. రాను రాను పోను పోను మానవు లల్పబలు లగుదురు. వారి స్వభావావస్థల నాలోచించి యుపకరణముల నిశ్చయింప వలెను. ప్రాతిభము కల ప్రయోక్త లాహార్యమును రమ్యముగ గూర్పగలరు. అభినయచతుష్టయము పరస్పరసంబంధ శోభాస్పదము. సర్వవిషయవివేకము అఖండార్థ మహార్థముల సమన్వయగతికి సహకరింపగలదు.

భరతాదిసంభావనము

నాట్యవిషయసంపద చిరంతనము. పాణినిసమకాలముననె నటశిక్ష నటదీక్ష యున్నట్లు గోచరించును. శిలాలి, కృశాశ్వులు నటసూత్రములు నిర్మించిరట. మహాభాష్యము కంసవధము బలిబంధనము సంకీర్తించినది. చిరకాలముననె నాట్యసంపత్తి సాహితీసామగ్రీ సంవేదనమును గర్భీకరించుకొనినది. రానురాను సాహితీసామగ్రియె

నాట్యసంపదను శక్తిప్రవిష్ట మొనరించుకొనినది. సాహిత్యశాస్త్రమున నాట్యశాస్త్ర రచయిత భరతముని ప్రథమగణనీయుడు. నాట్యశాస్త్రమాదిమ గ్రంథము కాకపో వచ్చును. కాని నాట్యశాస్త్ర మొక విశ్వకోశమయిన విజ్ఞాన సర్వస్వము. నాట్యో దయము రంగమండపము ఛందోలంకారములు వృత్తికరణములు రసభావములు అభినయసంగీతములు ప్రౌఢసుందరముగనే దీనిలో నున్నవి. ఇందుగలవి ఇతరములలో లేవు. అన్యత్ర లేనివి దీనిలో కలవు. భరతునకు పూర్వమె సాహిత్యతంత్ర ముదయించి యుండవచ్చును. కాని రసాదిపరిష్కారమున సర్వప్రథమ సమీక్షాచార్యుడు భరతుడు. భరతుని ఈ యుద్గ్రంథము లలితకళాచేతనము. ఇదియే లేకున్న అభినయ మేమున్నది? సంగీతకళ యేమున్నది? సాహిత్యకళ యేమున్నది? "యన్న భారతే తన్న భారతే" భరతప్రోక్తములో లేనిది భరతదేశమునందే లేదు. భారతదేశమున లేనిది భరతోక్త ములో లేనేలేదు. రూపకరూపనిరూపణాద్యాగము భరతునకే కలదని అవంతిసుందరీ నాథుడు రాజశేఖరుడు అనినాడు. పూర్వాంగోత్తరాంగసహితముగా నాట్య మిం దున్నది. సాహిత్యశాస్త్రీయ సంగీతశాస్త్రీయ ఛందశ్శాస్త్రీయ విషయపరిగణ వివరణ ములు సర్వప్రాచీనములు సర్వప్రథమములుగా దీనిలోననే గోచరించును. భరతుడు నాట్యాచార్యుడు సాహిత్యాచార్యుడు సంగీతాచార్యుడు నైనాడు. విలయము పొందిన సర్వాచార్యత్వము భరతుడు నిలయము. భరతు డెవరో ఎరికిని తెలియదు. భరతుడొక ముని. నాట్యప్రయోక్త లయిన నటులను భరతసంకేతము పెట్టిరి. భరతముని దని ప్రసిద్ధ మయిన నేటి నాట్యశాస్త్రము భరతుని సిద్ధాంతముల నిష్కర్షమాత్రముగ గ్రథింప జేయు సంగ్రహగ్రంథమే యగునా? మూలగ్రంథ మేదేని యుండెనా? భరతుని దేశ మేమో భరతుని కాలమెదియో? ఏమి చెప్పుదుము.

భరతనాట్యశాస్త్ర మిట నట నప్పటప్పట ప్రకటితమయినది. అభినవగుప్తుని అభి నవభారతితో మన శ్రీ మానవల్లికవి ప్రకటము చేసినాడు. ముప్పదియారధ్యాయముల గూడిన ఈ గ్రంథము అనుష్టుభ సంఖ్యానమున "షట్సహస్రీ" యని సర్వప్రసిద్ధి యున్నది. అచటనచట క్వాచిత్కముగ గద్య మున్నను ఇది పద్య మయినది. భరతుడు అనువంశ్యశ్లోకముల ననువదించినాడు. శిష్యపరంపరానుగతము లయిన వానిని సుఖసంగ్రహమునకై యథాస్థానమున ముని వినివేశింప జేసినాడు. అవి యేనాటివో! తనసిద్ధాంతపుష్టి కాతడు తనవి చేసుకొనినాడు. ఈ నాట్యశాస్త్రము నియతసమయ మున నొకని రచనయగునా! రచయిత లనేకులు నానాకాలములు ననుసరించి తీరించి పరిణామమున దీని వెలయించియుందురా! ఇది చిరకాల పరంపరా పరిపాకఫలమా! ఇట్లెన్నియేని బాహిరసమీక్షారేఖలు మనః ఫలకమున గజిబిజిగ నుండనే యున్నవి. సూత్ర భాష్య కారికా రూపముగా వాని వాని యుదాహరణ రూపముగా నిది యిట్లున్నది. ఇందలి కారికా లక్షణ పరీక్షలు నాట్యవిషయముల విపులముగా వివ రించినవి.

పరశివుడు షట్త్రింశత్తత్త్వమయజగమును స్వసంవిదమున చుంబించుచున్నాడు. అట్లే భరతవేద మిది షట్త్రింశకమై వెలసినది, అని యభినవుడనుట నాట్యవేదాంతము. నాట్యశాస్త్రము స్వనామ ధన్యము. విస్తృతముగా నాట్యవివేచన మిందున్నది. ప్రాక్తనసర్వకలాకంచుక మయిన ఈ విశ్వమయవిశ్వకోశము విశ్వోత్తీర్ణతత్త్వ మవగమింప జేయుచున్నది. ఇందలి ముప్పదియారధ్యాయములలో క్రమముగ విషయవివేచన మిట్లున్నది. నాట్యోత్పత్తి; నాట్యశాల, రంగదేవతాపూజ, నృత్తనాట్యకరణాంగహారములు, పూర్వరంగవిధానము, రససమీక్ష, భావవివరణము, అభినయ నయ సంపత్తి, హస్తాభినయము, శరీరాభినయము, చారీపద్ధతులు, మండలవిధానములు, రసగీతిప్రచారములు, ప్రవృత్తిధర్మవ్యంజనములు, ఛందోవిభాగము, నృత్తవివేకము, కావ్యలక్షణాలంకార దోషగుణవర్ణనము, భాషాభేదాభినయ ప్రయోగములు, కాకుస్వరవ్యంజనరీతులు, దశరూపక నిరూపణము, సంధిసంధ్యంగ సంబంధము, వృత్తివివేకము, ఆహార్యాభినయము, సామాన్యాభినయము, బాహ్యోపచారము, చిత్రాభినయము, సిద్ధివ్యంజనము, సంగీతశాస్త్రసంపద, ఆతోద్యము, వీణావాదనము, సుషిరవాద్యవర్ణనము, తాలప్రకరణము, ధ్రువాగీతి, వాద్యవివేచనము, ప్రకృతిపాత్రవిచారము, భూమికారచన, భువిలో నాట్యావతరణవివరణ. ఇట్టివిధమున నున్న విషయవివేకము నాట్యశాస్త్రమున నున్నది.

భరతుని మొదటిరచనము సూత్రమే యయినచో నీనాటి ఈ కారికారూపమున నెప్పుడు పరిణమించి యుండును ? ఈప్రశ్నకు సమాధానము చెప్పుటెట్లు ? కోహలుడు దీని విస్తరించునని చివరి భాగములో నున్నది. కోహలు డెవడో ! అనేకులు కోహలుని స్మరించిరి. కోహలుడు నాట్యగ్రంథ మేదేని రచించి యుండును. అది నేడెచట నున్నదో ! ఈ భరతుడే ఇంతటి వాడు. ఇంక నొక్క ఆదిభరతుడని తాతయొకడు వృద్ధభరతుడని సోపపదముగా భరత సంజ్ఞ కలవారిని కొందరిని కొందరెన్నుదురు. ఒకనాటి నాట్యశాస్త్రము ద్వాదశసహస్రి. అదియె నేడు షట్సహస్రి యయినదట! భరతుడు షట్సహస్రీకారు డనియె నాట్యహృదయు లనిరి.

భరతుని కాలనిర్ణయమున ననేకులు నానాకాలజ్ఞు లయినారు. తౌర్యత్రిక సూత్రధారుడు భరతుడని భవభూతి భారతి. మహాకవివిక్రమోర్వశీయము అంతట భరతుని ప్రమాణీకరించుకొన్నది. శాలివాహనునకు పూర్వమె ఇది సుప్రసిద్ధమై యుండ వలయును.

భరతునిగ్రంథముపై ఉద్భట, లోల్లట, శ్రీశంకుక, భట్టనాయక, రాహుల, భట్టయంత్ర, అభినవగుప్త, కీర్తిధర, మాతృగుప్తాచార్యులు వ్యాఖ్యల రచించిరట ! అవియన్నియు నేడు లేవు. హర్షవార్తిక మొకటుండెనట. అభినవ భారతీబ్రహ్మ శ్రీమదభినవగుప్తపాదాచార్యుడే భరతగ్రంథమునకు యేకైక వ్యాఖ్యాత. ఎవరేని టీకాకారు లున్నారన్న ప్రత్యయము వారివారి సిద్ధాంతముల పరిచయము అభినవ

భారతి వలననే కలిగిన కలుగవలయును. అభినవుని విద్వత్త భరతతంత్రరహస్యోద్ఘాటన-పటీయసియై ప్రాచీన దురూహ నాట్యశాస్త్రీయభావములను వ్యక్తీకరించు చున్నది.

*   *   *

క్షణమాత్రసర్వేక్షణా లీనముగ గూడ భరతభావసంభావన మొనరించు చున్నాను. భరతుడే సాహిత్యశాస్త్రప్రథమాచార్యుడు. అతని గ్రంథము సముపలబ్ధ సర్వగ్రంథప్రాథమ్యశోభ గలది. కావ్యమీమాంసలో అవంతిసుందరీనాథుడు రాజశేఖరుడు శాస్త్రసంగ్రహకథనావసరమున భరతుని సుస్మరించినాడు. కావ్యవిద్యాస్నాతకు లనేకులు కావ్యవిద్యాప్రవక్తలై కావ్యశిక్షావేత్తలు కలవారయినారు. రూపకనిరూపణీయము భరతాధీన మయినది. ఇట్టి రాజశేఖరసంభావనమును నవభావు లనాదర పాత్రము చేయుటకు యత్నించిరి. ఇది కల్పనామాత్రసార మనిరి. అనుకృతిశాస్త్ర గౌరవసంపాదనమునకై దేవఋషిసంబంధస్థాపనము సంస్కృతిముఖులకు స్వభావసిద్ధ మనిరి. ఇట్టిదియంతయు పాశ్చాత్యశిక్షాప్రభావితుల నిషేధకల్పనము. భారతీయ ఋషిసంబంధమున నిట్టి నిరాధారకల్పనము సాంప్రదాయికసంప్రదాయవిశ్వాస మయినది. అప్రమాణకల్పనాప్రసంగములను భారతీయశాస్త్రకారు లెన్నడు శిరసా వహింపలేదు. రాజశేఖరునట్టి ప్రాజ్ఞులలో భరతుడు ఎన్నడు. తంత్రగ్రంథమున్నది. ఇంక నున్నవి. అనవశిష్టముల యస్తిత్వ మనుభవ మునులలో సాధారణమేమి? ఇతిహాసిక వ్యక్తుల స్వరూపసంకేతము లక్షింపనంతమాత్రమున వారి యస్తిత్వ మసిద్ధ మెట్లగును? రాజశేఖరుడు భరత సువర్ణనాభ సహచరాదుల గ్రంథములు చూచియు వారి సుస్మరించెను. ఇట్లే యన్యుల గ్రంథముల జూచి యనేకోల్లేఖ మొనరించెను.

నేటి నాట్యశాస్త్ర మొకటి భరతుని కృతి కాదని యనేకుల కృతుల క్రోడీకార మనియు ననదలచిన వారని నారు. ఇది భిన్నభిన్నకాలకృతుల సంకలన మనియు నని నారు. గద్య మనుష్టుప్‌శ్లోకములు సూత్రభాష్యరచన యనుగతకారికాదికి ముఖ్యమూలంగానున్నవట. ఇదియు హైయమా హాలో పోయునట. ఇంతటితో నీ నవ్యభావము లస్థిరయగుట లేదు. నేటి యీ రూపము కల నాట్యశాస్త్రము ఇప్పటికి పదునెండువందల వత్సరముల నాడు సంగ్రహసంకలనములు పొంది యుండునని యు కొందఱు భావుకులు భావించుటయు కాక యీ భావమును బహిఃప్రపంచమున ప్రసారము చేయుటకు యత్నించిరి. అభినవగుప్తునకు పూర్వము రెండువందల సంవత్సరముల నాటికి యిట్టి దయినదని వారి యూహ. అభినవపూర్వతనము లనేకవ్యాఖ్యానము లున్నవి. అవి యన్నియు నసమకాలికములై కావలయును. భవభూతి నాట్యమొజులగుట. కాళిదాసు చాతుర్యమ యజ్ఞము చేసినాడు. ఇంకనిది పూర్వతనులకు పరిచితము. తత్పూర్వతనులకును సుపరిచితము. అభినవగుప్తుని తాతముత్తాతల నాటికిని యిట్లు సంక్షిప్తమయినదగు నాటికి పరివృఢమయిన సాహితీసామగ్రి యిందనుప్రవిష్టమయ్యెను. ఇట్లు కాలేదు. ఇట్టిది యంతయు దీని యనర్వాచీనతకే నిదానము. అప్రాచీనార్వాచీనభావు లెంతగా వని

సన్నిహితము చేసికొనదలచిన నిది యటగుట లేదు.

*   *   *

నాట్యవేదసంభావన మేవంవిధమున గూడ సాహిత్యకలోకప్రచలిత మయినది. భరతముని నాట్యవేదము స్వవిషయమున అద్వితీయగ్రంథము. విశ్వసాహిత్యములో నేతాదృశవిషయమున నింతగా సర్వపరిపూర్ణమయిన ప్రాచీనగ్రంథ మన్యము లేదు. యవనదేశీయు డయిన భట్టశ్రీ అరిస్టాటలుని నాట్యవిషయగ్రంథ మొకటి పాశ్చాత్య సాహితీప్రియంభావులకు మానసమ్మానభాజన మయినది. కాని యందు త్రాసద (త్రాజెడి) రూపకపరీక్షణము మాత్రము యున్నది. అదియు నల్పకాయరచన. ఏకాంగ రచన. సాహితీసృష్టి సమీక్షించు నొక పాశ్చాత్యసారస్వతేయుడు "అరిస్టాటలు డొక్క త్రాసదరూపకమునె సమీక్షించెను. నాట్యమునకు సంబంధించిన వాస్తవరూపమును సమీక్షింపలేదు." అని చింతపడినాడు. అయిన అరిస్టాటలుని యా పుస్తిక యూరపుసాహిత్యతాపసులకు కంఠహారమయినది. నాట్యవిశ్వకోశము నాట్యవేదము మన భారతవర్షకృతి యయినది. భారతీయుల కిన్నాళ్లుగా నున్న స్వాత్మవిస్మృతి నాట్యవేదవిశిష్టతను వెలయింప జేయుటకవకాశ మీయలేదు. నాట్యవేదమున లేని దెందును లేదు. నాట్యవేదమున రంగశాల యున్నది. అభినయమున్నది. రసమున్నది. ఛందోలంకారములున్నవి. వేషభూషలున్నవి. సంగీతమున్నది. సర్వమున్నది. ఇందేమి లేదు? సాహిత్యశాస్త్రగ్రంథములలో నాట్యవేదము ప్రథమగ్రంథము. కావుననె యిది నాట్యవేదము. ఈ పేరిందు సార్థకము. ఇందు కేవలము నాట్యసంబంధజ్ఞానవిజ్ఞానములే కాక ప్రాచీనకాలపు భారతదేశీయ సామాజికావస్థావ్యవస్థల రూపస్వరూపములును గోచరము లగుచున్నవి. కలామయసాంస్కృతిక రంగమున భారతీయుల సమున్నతి నాట్యవేదమున భాసించును. షట్త్రింశకము షట్సాహస్రిక మయిన భరతనాట్యవేదమున భరతభూచిత్రీకృతమధురజీవన మవభాసించుచున్నది. ఏతదర్వాచీనకాలమున వెలువడిన యలంకారశాస్త్రీయ గ్రంథములు నాట్యాభినయనిరూపకగ్రంథము లన్నియు దీని నీడలు క్రీనీడలు. ఈ విషయమున దీనితో స్పర్థపెట్టుకొనగలగ్రంథ మేదియు నితరదేశముల నవతరింప లేదు. నాట్యవేదము దేహళీదీపమై దీపక మయినది. ఏతత్తుల్యయోగిత కలదియు లేదు. పుట్టునని నాట్యవిదు లనలేదు. నవభారతనవభరతు లయిన నీ నవనవభరతవచనచింతన మొనరించిననె స్వాత్మసంతుష్టులు కాగలరు. యావననాట్యప్రక్రియాతోషము పొందని వారప్పటిలో నాట్యవేద మీక్షించినచో నేమనగలిగెడివారో మనమూహింపగలము. అభినవభారతీభావసంభారముతో భరతభారతి యందర కందలేదు. అందినచో నాంగ్లిసమాలోచకులు మోదభరితులై యింకను సమధికముగ సమీక్షింతు రను కొందము. కొందరు పాశ్చాత్యులు నాట్యశాస్త్రు లయినారు. ఆ తుష్టితో రససిద్ధాంత మంతగా ప్రస్తరించినారు. భరతుని ప్రశంసయు చేసినారు. కతిపయసమీక్షలును

పిలసినవి. కాని పర్యాప్తపరిశీలనము జరుగ లేదు. నాట్యవేదమునకు రావలసిన ప్రశస్తి రాలేదు. భారతీయులకు నిర్వ్యాజాత్మవిశ్వాసముదయించిన రావలసినది రాగలదు.

సహస్రాధికముగా సాహిత్యశాస్త్రగ్రంథము లున్నవి. అవి యన్నియు నాట్యవేదచ్ఛత్రచ్ఛాయలోనివి. కొన్ని [illegible] లో నున్నవి. అంతట భరతుని పదముపట్టిన తప్పదు. కాని భరతగ్రంథము బహుకాల ముద్వృత్తప్రభవ మయినది. కొందరు భరతుని [illegible]. కాని, [illegible] కాలేదు. ఈ వేదము లుప్తప్రాయ మయిన దనిరి. ఒక పాశ్చాత్యుడు [illegible] పరిష్కరించి ప్రకటించుచు పరిశిష్ట ముగా [illegible] ప్రకాశింప జేసినాడు. ఏ [illegible] సంపూర్ణ [illegible] కాని [illegible] లేదు. భారతీయ [illegible] భరతగ్రంథములు కొన్ని లభించినవి. [illegible] లభించినవి. [illegible] ప్రకటించినాడు. [illegible] ప్రకటించినాడు. [illegible] చేసినాడు. పాశ్చాత్యుల పరిష్కరణ [illegible] ప్రకాశనము [illegible] భారతీయ నాట్యవేదమును ప్రకాశింపజేసెను. ఈ సంస్కరణ [illegible] వ్యాపించినది. అప్పటికి నది [illegible] ముద్రిత [illegible]. భరత భావము [illegible] లేదు. నాట్యవివృతి యున్నదని, [illegible] “[illegible]” [illegible] శ్రీమదభినవగుప్తపాదాచార్యుని దని నాట్యవేత్తలు [illegible]. శ్రీమాన్ [illegible] తేలుగులు మానవల్లి రామకృష్ణకవి [illegible] నాట్యశాస్త్ర [illegible] ప్రకటించిరి. భరతభావప్రకాశనమున [illegible]. అయినను ముద్రిత పాఠము నభినవుడయిన [illegible] సంశోధింప వలసి వచ్చినది. అభినవవ్యాఖ్య [illegible] భారతీయ [illegible] చాలదు. [illegible] నమును చాలదు. స్పందము ప్రత్యభిజ్ఞ ఆగమము విమర్శిని [illegible] కావలెను. సర్వతంత్రస్వతంత్రులు శ్రీ [illegible] లభింపు [illegible] చిరి. అయిన నప్రత్యభిజ్ఞేయముగు స్వాత్మగుప్తము చేయుట శ్రీమదభినవగుప్తాభిప్రాయము. పరిష్కృతపాఠము సుప్రకటముగు [illegible] మిచ్చగింపదు. నాట్యవేదవివృతి పర్యాలోచనకు పర్యాప్తముగ [illegible] నాట్యవేద మాత్మవేద మెట్లగునని కతిపయభావనమున భావ ముదయించును. సాక్షిసభారతీయకు నాట్యవేద మాత్మవేద మగును.

* * *

ఏవం ప్రకాశమాన మగు నాట్యవేదయజ్ఞ మిప్పటిది కాదు. శ్రీమదభినవగుప్త

పాదసిద్ధాంతిత మయిన రసమీమాంసకై యభినవభారతి వ్యాసంగ మొనరించుట యావశ్యక మయినది. శ్రీరాయడుశాస్త్రి గురుచరణులు గ్రంథగ్రంథివిభేదనచణులు పర్యాలోచనమున ప్రబోధ మిచ్చిరి. ఎప్పుడో దీని వ్రాయ సంకల్పించితిని. అప్పు డిది యిట్లగునా? ఇప్పు డప్పటి కన్న నధిక మేమేని గ్రథించితినా? పరిపాక మున్నదా? నే నెట్లు చెప్పుదును. అప్పటినుండియు నాట్యవిషయముల రచనలలో వ్యాసములలో కలియుకొనుచునె యున్నాను. అవియసంగతములని యిప్పుడును నేను తలచుట లేదు. ఆనాటిది పాకము. ఈనాటిది పరిపాకము నగునా? ఎట్లని నేన నిర్ధారింతును? భరతగ్రంథ మెప్పుడో చదివితిని. కాని అప్పటికన్న నిప్పు డెన్నియో తెలిసికొనవలసి యున్నట్లు తోచును. నారచనలో నాకు తత్తద్విషయ పరిజ్ఞానమున్నదా? అభినవసత్కృ "పద" నర్థము చేసికొనగలిగితినా? విపులోపపాదనములో వివక్షితాంశమును విశదము చేయగలిగితినా? అని పదభావాశ్రయమున సందిహానుడ నగుటయు కలదు. సుగమముగా నున్న నాట్యవిషయమును నేను దురవగాహము చేసితి నని మాటపడుదు నని కొందరన వచ్చును. భరతమూలార్థ మభినవునకు దెలిసినట్లు ఇతరులకెట్లు తెలియగలదు? అభినవభారతిని చూడక భరతోక్తి తెలిసినదని యెట్లనగలము? నాట్యవివృతి భారతి చూచి దాని నుల్లేఖింపక యెట్లుండుదుము? అభినవుడు లేకున్న భరతుడేడి? దీని నన్నిటిని నేటిప్రయోగములలో సమన్వయించి చూతునా? నాకు శక్యము కాదు. ఏలిక శాస్త్రజ్ఞు లయిననో? ఎన్నిటియే ననుట సుకరము. ఉపదేశనపఠనములో శయనవసనములో నిది బుద్ధము కావచ్చును. సుబుద్ధము కాకపోవచ్చును. విశిష్టాభిజ్ఞుల సహాయమున సమగ్రసాహిత్యవిషయ లక్ష్య ప్రయుక్తులు కానరాలేము. పఠనపాఠనములు, అభ్యాసము నాభ్యాసము నావశ్యకము లనుట యభినవభాష్యభూష.

రసభాగనిర్ణయమును కావ్యహృదయ లక్షితాలంకారశాస్త్రిలు సావధానమున సమీక్షింతురు. ఇది యభినవవచనము. దీని పట్టి పట్టి కావ్యరహస్యము గుర్తింతురు. ఇది సాహిత్యలోకము లనుట స్వాభిసంధి. రసమీమాంసలో నింతటి విషయ మున్నదని యిది చెప్పక నిలుచుటెట్లు? ఈ విషయసద్భావవిస్తరణమునకే వేదమె తగును. నాట్యవేదమున రస ముపనిషత్తు. నాట్యవేదములో నెన్నియో విషయము లెన్నియో చర్చ లన్నియు తలప్పదములు. అన్నియు మన తల దాటినవి. ఇంతటి లోకవిషయము, ఇంతటి శాస్త్రవిషయము సర్వత్ర సులభమగుట యెట్లు? రసాదుల స్వరూపసంకేత సమీక్షలో నింతటి యుపపాదన మితరగ్రంథములందు కానరాదు. అన్నిటి కిది యాకరము. ఇది యంతయు రసరత్నాకరము. అభినవపంక్తిభావము దురూహము అయినను తంత్రాలోకవిశేషమున నూహింపవచ్చు ననుకొంటిని. ఇట్లొనర్చితిని. భావభాగము ప్రాణశక్తి కలిగి సదాగతిస్వీకారమున భుజంగరాడ్వశమున నొనరించు గుప్తపాదపంక్తి చలనములు వర్తనములు చూచి చూచి యిట్లు వ్రాసితిని. స్వస్పందసుందరమయిన యీ వాణీవిలాస మట్లె యాస్వాద్యము కావలెననియు తలచితిని. తద్రూపసంభావన మిట్టిభాష. రచనలోని భాషావక్రతానిదానము అభినవరచనాసౌష్ఠ

త్యాగము. ఒక్కొక్క పంక్తిభావమును మనసు పట్టించుటకు సాలోచనలోచనవిస్ఫార మావశ్యక మయినట్లు ఒకప్పుడొక పద ముపయోగించుటకును సాలోచనత యావశ్యకమ యయినది. ఒకప్పుడొక పంక్తిభావము గోచరము కాక దినము దినములు గడచినవి. ఏకాగ్రా భావాలోచనముతో నున్నప్పుడు ....వచ్చి తెలియజెప్పినట్లు భావించితిని. తెలిసినట్లుండ వ్రాయవలెను. [illegible] సార్వ్యగిక మెట్లు కాగలదని పంక్తిభావము [illegible] కాని స్వసంవిత్స్పందమంతట అభినవప్రసారము పొందగలదు. "అపుడు తోచదు. ఇపుడు తోచును" అని ఎచటనో తోచునట్లుండి వ్రాయుటలును గలవు. ఒకపంక్తి వ్రాసితిని. [illegible] వ్రాయుచోపల నా మనసునట్లు [illegible]. అభినవుడు [illegible]. నేను వ్రాయవలెను. అంతదు మించి నాదు మనసే [illegible]. [illegible] వ్రాయవలెను. ఏమి వ్రాయుదునో [illegible]. ఇట్లు [illegible] నా [illegible] వ్రాయవలెనని [illegible] భావపరిభావము సమస్తగములు సంభావింపగలను. [illegible]. అభినవభారతి [illegible]! హంత! అని [illegible] హస్తము సాగను. [illegible] హస్తము సాగును. [illegible] అభినవభారతి [illegible] కొంటిని. అనుపలక్ష్య [illegible] భావనమిచ్చు [illegible] కొంటిని. [illegible] సిద్ధభావము లున్నవి. [illegible] అభినవుల [illegible] పంక్తులు వ్రాయుట [illegible] నా [illegible] భావించితిని. [illegible] నివేదన మని నేను తలచ లేదు. [illegible] నా [illegible] ప్రవృత్తి యయినది. ఇది యభినవునిపై నా [illegible] రచనా సాహిత్యముగా పాలరాతిపై పాలధారగా సరించు [illegible]. సాగకే సాగదు. ఏల సాగునని నా హృదయము [illegible] అశాంతిలో వ్రాసితినే! నిగ్రహా మనిగ్రహము [illegible] నిగ్రహా మనిగ్రహము మనోధర్మములు. కాని నా మనమును ప్రగ్రహించుచున్నట్టి [illegible] కాదుకదా! ఈ ప్రసరము నిమిత్తసవ్యపేక్షము కాదా? [illegible] యము కాదు కాబోలును! దేవిపాదద్యుతి ప్రసార మంతట నిమిత్తము. [illegible] ప్రసారము ప్రసార [illegible] గావున [illegible] చూచుకొంటిని.

ఇదివరలో నభినవుని భారతి నంతటిని సమీక్షించితిని [illegible] చేసుకొని వ్యత్యయమున్న అభినవభావనము తెలిసిన మని యనుట [illegible]. "[illegible]

ఆలంకారికులందర భినవులు కారు. అభినవుని వలె నే యాలంకారికుడును గుప్తగూఢ ములను గాఢప్రగాఢముగా మనన మొనరించి నట్లు భాసింపదనుట నాట్యమహాభావ. అంతకంత కాదర మభినవ పదముల గలుగును. ఏఘట్టము భావించిన నాతడు సాటిలేని స్వరూపముతో సాక్షాత్కరించును. ఇతరములపై నంతగా గలుగని యాదర మభినవ భావనమున గలుగుట సహజము "తద్భావనముతో నొనరించిన రచన లెంత సుశ్లిష్టము లగునో" యనిపించును. ఈనాట్యవేదభావములె సాహిత్యలక్షణగ్రంథములందు ప్రసక్త్యనుకూలముగ నిరూపితము లయినవి. కొన్నిట నవి బహుధా ఉపపాదితములై యుండవచ్చును. కొన్నిట నన్యథితములై యుండవచ్చును. ఉపపాదనబహులత యుండును గలదు. దీని ననుసరించి యన్యథితముల సమీక్షించుకొనుటయు సముచితము కాగలదు.

ఒకొక్క యుపపాదనము విస్తృతమై విప్రకీర్ణమై దురవబోధమై కీకసము ప్రవేశించినట్లయినదా? లోల్లట శంకుక నాయకోద్భట కోహలాదుల భావములని యుల్లేఖించుట యున్నది. కొన్ని భావముల సముల్లేఖ మనామసంగ్రహముగ నున్న దేమి? వారి పేరులు తెలియవు. తెలిసియు నభినవు లుపేక్షించిరి. వారి పేరులు పలుక లేదు. తన కును సముల్లేఖ్యు లయిన వారుకూడ పేరులేని వారగుదురా? అనాదరమున వారిని పేరుపెట్టి పిలువలేదు. వారు గ్రంథగ్రథయితలయి యుందురా? సమకాలమున భావ ములను గాలిలో విడిచిరో? అట్టివారు ఖండనయోగ్య భావు లగుట అభిఖ్యలేనివారని ప్రఖ్యోపాఖ్యాచతుర లభినవు లట్లు చేసిరి. అభినవుడు ఖండించును. మండించును. ఆ రీతులు చిరకాలముగా లోకమున నశ్రుతదృష్టము లగుట నవములుగా నుండుటయు కాక అభినవములుగా గూడ నుండును. అభినవానుల్లిఖితులు "కేచిత్తులు కతిపయులు అన్యులు పరులు" అయినారు. కొందరకు నామ ముంచినాడు. వారుస్ఫోటాదులు. వీర పరామృష్టభావులు కారు. వారి పేరుపెట్టి వారి భావవాదము లవికలముగ నిరూ పించి తన వివాద మసంవాదము ప్రదర్శించుచు నర్మగర్భముగ హాసకుశలముగ పరీహాస పేశలముగ నిశ్చితపదప్రయోగ మొనరించినాడు. శ్రీశంకుకాదు లస్పట ప్రాప్త యశులు. వారి పేరులుపలుకుట యావశ్యకమై యుండును. అనుల్లిఖితుల పేరు దూర ముంచుటయే సముచితము. వానిని వారి చిత్తమున పట్టలేదు. వారి రెయిత్తిడి మన కీయ దలచలేదు. ఉత్పల భట్టతోతులు సంవాదసంవిత్ప్రకాశులు. అభినవుడు భట్ట తోతగురువులతో సజీవుడయినాడు.

కావ్యభాషాగమ్యపదబంధనమునకు యత్నించుటలో గూడ అభినవుడు మార్గ మిచ్చు మహర్షి. అయినను మొదట మొదట వానిసంకేతములను తెల్పిగాని యా పద ముల వాడినాడు. అధీతపూర్వగ్రంథు లుత్తరగ్రంథాధికారు లగుట యంతట నందరు గుర్తించినది కాని నాటి నవగ్రహము కాదు. కొన్ని పంక్తులు సుజ్ఞేయములు కాన ప్పుడు వాని వివరించుట సుకరము కాదు. అయావాద తత్త్వముల నట నట నిరూ పించి పని సంతచేయగా నింద పరస్పరవిరుద్ధములు దొర్లినవో? పొర్లినవో? నేను ప్రసమీక్షించు కొంటను పూర్వోత్తరవిదులు గుర్తింతురు. సూచింతురు. కొన్ని కొన్ని

పట్టులందు మున్ముందు నిరూపింతు మని, కొన్ని తావులందు పూర్వనిరూపిత మని రచనలో నుండుట పరస్పరాపేక్షము లని భావింపవలదు. అట్టియుక్తులో పూర్వాపరాపేక్ష మన్నట్లు ప్రముఖమున నవభాసించినను సందర్భాపేక్ష మగుటచే భావమచట సులభ్యమె కాగలదు. పూర్వపశ్చాద్విమర్శనభాగ భోగులకు మహాగ్రంథము నిత్యసిద్ధమే. అందువలన పూర్వపశ్చాద్వ్యవహారములు మొదలైనయుగతి సూచకముగా నిర్దిష్టమయిన దని, భాషకు భావ లక్ష్యమేయగునని కలదని యనుటయే నా మాట. కొన్నిటి యుపపాదనములో సందరపడ నేను సర్వమునకు గావలసిన కల్పించుకొంటిని. నాప్రయుక్త భాషను నేనారాధించుట నేర్చుకొంటిని. ఇది నా తపస్య. ఈ తపోవనము చేరిన కవి మయమును లిఖింపగలుగవచ్చును. కొందరు:- "మీరిట్టిభాష నేలవాడితిరి? ఇది క్లిష్టము క్లిష్టమయినది. ప్రజలకిట్టిది తెలియునా? తెలియవలెనని కదా! మీరిట్లు తెలుగు వ్రాయుడు. ఈ తెలుగు తెలియక లేదు కదా! జాతి కట్టు సుగ్రహముని" —నుడికొందరు: "మీగ్రంథములు చూచితిమి. పత్రికల విమర్శనలు చూచితిమి. చూచితిమనుటయేగాని అంతగా భావింపలేక పోయితిమి. మీభాషాభాషణలు వింటిమి. వింటిమనుట సాదరముగ వింటిమి. బాగుండునని వింటిమి కాని వింటిమా. మీమతము బాగున్నదనికాని భావించితిమి. కాని యట్టియుక్తమయిన అర్థము కాలేదు. ఇదియు నట్టిదే యగునా?" ఇంకను కొందరు:- "జనులకు నాటక భాషాముద్రలతో నేడు గ్రంథముల వలయుంచు వారి భాష మాత్రమె మిట్టి తేనె? పత్రికాపత్రికల భాష కీ బిగువుతో పాటు యున్నది కదా! తనభాష తనకు గాని నిర్మించుకొనిన విశిష్టమైన శిష్టభాష భావించి భంగిభణితిసుందరతల సంభావింపవచ్చును గదా!" —ఇట్టిచో నిట్టివానిలో స్వవస్థితుడనుగాని నా 'ఇదంత్వ'ము నెరప నెంచుదును. సాహితీ పదసంపత్ప్రయోగల మగుచున విషయ ప్రతిపాదనము వ్యవస్థితస్వభావములు గమనించిన. కావ్యభాషాసముజ్జ్వల మయిన సామగ్రి ననుసంధానించుటకు భారతీయపు లంబిస్సంబల్పభాషా గమ్యాపద్ధతి ప్రవర్తించిరి. ఈ దారాధనము కావ్యాప్తవృత్తికై వ్యాదేయములగు ప్రయత్నముగా యనుటకు తెనేను స్వీకరించితిని. నిత్యజీవన సాధారణ్యమున్నది భాషా సముచ్చయమునను ఈ సంవేదన మావశ్యకము. వర్ణనాధారము గా విశిష్టానుభూతిని సంపాదించి సంస్కృతిపరసందేశ ముపదేశించుటకు శాస్త్రానుకృతి ప్రతిష్ఠాపధకము కల కలామహత్వసూచనమునకు, బాధితమయిన ప్రయోగ పాటవమున కారక లింగికమయిన రసభావసంవేదనసామగ్ర్యమున కిది నిదాన మగునని యాత్మసంభావ్య సంవేదనమును నివేదించుటయు సహృదయుల కర్ణము హృదయుదర్ణము నగును. కావ్యము విశ్వభాండసంభృతమై సాహిత్యవైభవ గాన మారలించినది. పరంపరాసమాగత సంప్రదాయప్రకారములు విచ్ఛిన్నప్రాయములు విపర్యాసములు నగుటచే నాట్య మజ్ఞాతకల్ప మయినను కళాజీవితను యథాస్థానమున పునఃప్రతిష్ఠ చేయుచున్నను. పరంపరాప్రక్రియాప్రతిష్ఠాపనమునకు ముందుగా శాస్త్రీయముగ్గాలప్రవృత్తిసిద్ధి యావశ్యకము కాగా నీ యధ్యవసాయ మీ యావశ్యక సమాగంధమున కొరకు తోడగునని సచేతశ్చేతోరీతి. కలావైవిధ్యమునకు తాత్త్వికత్వమును సూచించుచు నాట్యము నివేదించినది. నివేదితనివేదన మూర్త నివేదనమని తలచితిని. నాట్యవేద మిట్లు సంభావించితిని. కంఠధారణయోగ్యములని తలచిన కతిపయశ్లోకముల నాట్యంకితపు వ్యత్యయను సంధానవిధానము నుల్లేఖించుకొని నాట్యసంవేదనము సంపాదించుటను సచేతస్సామాజికాపనులు హార్దముగ నభిమానింతురని నేను గుర్తింపగలుగుటయే నా కావ్యానంద మయినది.

ఇందు నే ననుసరించిన విధానము లిట్లు భావించి యనుసంధానింప వచ్చును. ఇప్పటి కిది నేను ప్రకటింప దలచిన నాట్యవేదమున ప్రథమభాగము. భరతనాట్య శాస్త్రములోని ౧, ౨, ౩, ౫, ౬, ౭, ౨౦, ౨౧, ౨౨, ౨౩ అధ్యాయముల యభిమర్శన మిందున్నది. చతుర్థాధ్యాయము సూచనాసార మాత్రముగనె నిరూపితము. భరతప్రోక్త శ్లోకము లన్నియు నిందు లేవు. కాని సర్వ శ్లోకతాత్పర్య మిందున్నది. అభినవభారతీభావ మంతయు నిందు విస్తృత మయినది. అధ్యయనాధ్యాపనారంభక మయిన యానుభవికసంస్కారమును పరిష్కరించుకొని కలియకూర్చితిని. ఇట్టిది యిట్లయినది. ఇందున్న వాని కనుక్రమణిక యున్నది. అభినవుడు నన్ను తన పదచింతనమునకె మలచుకొని నట్లున్నది. వాని భారతిలో నీ నామసంకేతితములను సమీక్షించుటయె సముచిత మనిపించును.

విషయసంగ్రహము

శ్రీః

నాట్యవేదము

భరతనాట్యశాస్త్రసంగ్రహము

నాట్యవేదసముదయము

౧. ప్రణమ్య శిరసా దేవౌ పితామహమహేశ్వరౌ
నాట్యవేదం ప్రవక్ష్యామి బ్రహ్మణా యదుదాహృతం.

బ్రహ్మేశవందనము

నాట్యప్రవర్తకపితామహుడు బ్రహ్మకు, మహాదేవుడు మహేశ్వరునకును శిరసా నమస్కరించి బ్రహ్మ యుదాహరించిన నాట్యవేదము నుల్లేఖింతును. భగవానుడు మహాదేవు డానందనిర్భరుడై సంధ్యలందు నృత్యము చేయును. నాట్యమున నృత్తమున ఆ దేవుని ప్రవృత్తియె నిదానము. ప్రజాపతి బ్రహ్మ యీ నాట్యమును ప్రవర్తింప జేసినాడు. గురుదేవులయిన పితామహ మహాదేవులు ముందుగా నమస్కార్యులు. వీరిద్దరె యిందు నమస్కార్య లనుట ఇందు విశేషము. నాట్యవేదము నాట్యశాస్త్రము రెండును పర్యాయపదములు. నాట్యమను వేదము నిరూపింతును. నాట్య మనునది రసస్వభావము. నాట్యము వేదము. అది యిందు కలదు. దీని ప్రథమమున బ్రహ్మయె ప్రవర్తింపజేసెను. వేదములనుండి నాట్య మావిష్కారము పొందినది. ఇది నాట్యవేదము. పరమపురుషార్థము నాట్యవేదప్రయోజనము. తదభిలాషు లందరిం దధికారులు.

భరతముని షట్సహస్రపరిమితముగా నాట్యశాస్త్రము రచించెను. ఈ నాట్యవేదము ఆ శాస్త్రసంగ్రహము. తద్భావదర్పణము. నాట్యవివృతి ప్రకాశము. అభినవభారతీ ప్రమాణము. నాట్య నయ వినయ విధేయము. భరతముని యొకప్పుడు జపము కావించి తన కుమారులతో కూడి యుండెను. భరతుడు నాట్యకోవిదుడని ఆత్రేయుడు మొదలగు మునులు గుర్తించిరి. చుట్టుచేరిరి. సనియమముగా భరతు నడిగిరి. నాట్యమన్నది యాత్రేయాదుల కిదివరలో తెలియదు.

[illegible] తెలియవలెచిరి. ఇది యుక్తము. [illegible] నాట్యమును [illegible] గుర్తించుట [illegible] వివరింప [illegible]

[illegible]

౨. [illegible]

[illegible]

[illegible] ఈ నాట్య [illegible] ఎవరు [illegible]

౩. [illegible] ?

[illegible] !

[illegible] ఈ నాట్యము [illegible] ప్రయోగించి [illegible] ప్రయోగింతురు కదా! [illegible] ఇవి యన్నియు కలదు కదా! [illegible] నాట్యము ప్రయోగించు [illegible]! అంగాంగిభావము [illegible] ప్రయోగి [illegible] తోడనె యుండును కదా? మీాదు దీని సంతను [illegible] నిరూపింప వలసి యున్నది.

ఆత్రేయాదుల ప్రశ్న లన్నిటి నయిదు విధములుగా గుర్తింప వచ్చును.

౧. ఎట్లావిర్భవించినది ?
౨. అధికారు లెవరు ?
౩. అంగాంగిభావ మేమి ?
౪. నిశ్చయ మిచ్చునది యేమి ?
౫. నాట్యప్రయోగనియమము లెవ్వి ?

ఈ ప్రశ్నపంచకమున నీ నాట్యవేదము కవికి ప్రయోక్తకు నుపదేశ మిచ్చునది యని విశదము. సహృదయున కిది యుపదేశక మనుట యుచిత విమర్శనము కాదు. సహృదయుడును దీని పఠించిన ఉపకారము పొందగలడు. పై ప్రశ్నల క్రమ మిందు ముఖ్యముకాదు. ఈ ప్రశ్న లన్నియు నుపేయపరములు. ఉపాయమాత్రము నూను లడిగిరి. ఇంకనుగనివి యుండవచ్చును. వాని గూడ కలుపు కొని తత్త్వయోగ్య మగు తత్త్వము నిరూపింపవలయు ననియె ప్రశ్నభావము.

భ ర త వా ణి

ఆత్రేయాదుల వచనముల నన్నిటిని భరతుడు సావధానముగా విని నాట్యవేదకథ నారంభించెను. మీరుపదేశయోగ్యు లని భావించి యథాతత్త్వ మంతయు నిరూపించెను. ప్రయోగవిషయమున ప్రశ్నింప ప్రయోగముచేత నవగతముకాని విషయమును విశదముగ చెప్పెను. సదాశివుని తత్త్వమును బ్రహ్మ గుర్తించెను. దానినె భరతుడు గ్రహించెను. ఆ విషయము నాత్రేయాదు లడిగిరి. ఒకక్రమ ముద్దేశించి వారు ప్రశ్నింప లేదు. విషయము తెలియని వా [illegible] యనుగుణము. ఉపదేశకు డన్నియు గుర్తించి యుపదేశించును. నాట్యవేద మిది ప్రశ్నపంచక నిరూపణపరము. ఇందు తత్త్వనిర్ణయ మున్నది. స్వాభిప్రాయమున నిది విశ్వకోశము. లలిత విజ్ఞానసర్వస్వము.

మ న్వ ం త ర క థ

బ్రహ్మ నిర్మించిన నాట్యవేదసంభవమును మీరు పవిత్రముగా సావధానముగా వినుడు! స్వాయంభువమన్వంతరము మొదటిది. ఇప్పటి దిది వైవస్వతమన్వంతరము. మన మీ మన్వంతరమున

[illegible] ఈ [illegible] మనబడి. మొదటి [illegible] గడచి [illegible] కాగా [illegible].

[illegible]

౧. [illegible]
[illegible]

౨. [illegible]
[illegible]

[illegible] సాధారణ మగును. [illegible] కదా! [illegible] తత్త్వవిదు [illegible] స్మరించినాడు.

త్రిదశీయాభిలాష

కృతయుగము సత్త్వప్రధాన మగుట లోకము స్వర్గ[illegible] యణమె యగును. పూర్ణసుఖము కలదగును. త్రేతలో నట్లు కాదు. అప్పుడు లోకము రాజసము. దుఃఖము విడువవలెనని సుఖము పొంద

వలయుననని తలచును. అందుచే సుఖితము దుఃఖిత మయిన లోకము నకు రాజనియంత్రణ మావశ్యక మగును. కాలము దేశ మేకాంత సుఖితముగ నున్నచో క్రీడనీయక మక్కఱ లేదు. ఏకాంతదుఃఖిత మయినను క్రీడాఫలము లభింపదు. సత్యయుగమున క్రీడనీయకాపేక్ష లేదు. నారక బాధలు పడువాని కిది కా బట్టదు. యుగహ్రాసములో గ్రామ్యధర్మము కలుగును. గ్రామ్యధర్మ మనునది శాస్త్రవాదములు వినని జనులు వ్యాపించిన దేశమున తగిన ధర్మము. అది స్వధర్మమును పాలింప నీయదు. అట్టి లోకమున క్రీడనీయక మావశ్యకము. అది దృశ్యము శ్రవ్య మనుట ప్రీతివ్యుత్పత్తిప్రద మనినట్లయినది. దృశ్యము =హృద్యము. శ్రవ్యము=వ్యుత్పత్తిప్రదము. ఈదృశము లోకమున గా వలయు నని దేవేంద్రాదుల కోరిక. దీన నింద్రాదుల కేమి స్వార్థము? లోకము తమ ధర్మమున నున్నచో నాకమునకును రాక చేయుదురు. దైవమానుషసర్గములు పరస్పరోపకారముతో నుండునవి కా గలవు. సుఖిత దుఃఖితు లయిన మానవులు స్వర్గమునకు రాగా పోగల జూచి దేవులును నుపజనీకృత హృదయులై క్రీడనీయక మభిల షింతురు. కాన నిది కావలె నని యింద్రుని కాంక్ష. శాస్త్రమానవు లును నాట్యమున సుఖముగ వినీతు లగుదురని భావము.

విశిష్టత

వేదవ్యవహార మందర కందరాను కదా! 'ఇది తమ కుపదిష్ట' మని యందరు నేకకంఠమున సంగీకరింపక పోవచ్చును. కావున సార్వ వర్ణిక మైనదగు నాట్యవేదము నిర్మింపు మని యింద్రుడు కోరెను. ఏ వర్ణమువారు కాని! సరసుకుమారహృదయమున కావ్యము సర్వ కర్తవ్య మును బోధించి నప్పుడు సరసముగా సుకుమారముగా ననురక్తులై త్వరగను లోని యథామార్గము వలె కర్తవ్య మకర్తవ్యము గుర్తింతురు. కావున నాట్యవేద మనునది సుకుమారమతులకును వ్యుత్పత్తిదాయి. శాస్త్రా ర్థ్యముల సంవాద మగుటను గాన కార్యాకార్యవివేకసిద్ధియు నుండును. ఇట్టి కాంక్షను బ్రహ్మ గుర్తించి నాడు. బ్రహ్మ సమస్తలోకవేదజ్ఞుడు. సర్వదర్శనముల యుగపదవభాసము కలవాడు. సర్వశ్రావ్య మయిదవ వేదము నిర్మింతు ననినాడు.

స్వరూపఫలము

౬. [illegible]
[illegible]

౭. [illegible]
[illegible]

ఈ [illegible] ఎట్టిదనఁ? ఈ యుగ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రత్యక్షుని [illegible] [illegible]. [illegible] మాసః. ఏవం ప్ర[illegible] కర్మఫలసంబంధస్వభావా [illegible] [illegible] పూర్వకో విశాసః" [illegible] ప్రత్య క్షములై యుండుండును. ఇది [illegible] నాల్గింటి నతిశయించును. [illegible] ప్రయో కార్యము. ఇట్లు సంకల్ప[illegible] [illegible] కారము చూచుకొని నాట్యవేద ముత్పాదింపఁ దలఁచెను. [illegible] ల్పించి వేదపాఠము స్మరించుచు [illegible] సంభవ [illegible] నాట్యవేదము నిర్మించెను. [illegible] నాట్యాం గము లున్నందున [illegible] స్మరించెను.

వే ద సం భూ తి

౮. జగ్రాహ పాఠ్యం ఋగ్వేదాత్సామభ్యో గీతమేవ చ
యజుర్వేదాదభినయాన్ రసానాథర్వణాదపి

౯. వేదోపవేదైస్సంబద్ధో నాట్యవేదో మహాత్మనా
ఏవం భగవతా సృష్టో బ్రహ్మణా సర్వవేదినా

సర్వవేది యగు బ్రహ్మ వేదము లుపవేదములు సంబంధించిన నాట్యవేద మిట్లు నిర్మించెను. పాఠ్యము, గీతము, అభినయము, రసము నాట్యాంగములు నాలుగు. ఋగ్వేదము నుండి పాఠ్యము, సామవేదము నుండి గీతము, యజుర్వేదము నుండి యభినయము, అథర్వవేదము నుండి రసము గ్రహించెను. బ్రహ్మ మహాత్ముడు. సర్వవిదుడు. అట్లు సృష్టికర్తుడు.

పాఠ్యము వ్యక్తవాక్కు. తలచిన యర్థము చెప్పుటకు సమర్థమగునది. స్వరాలంకారాది యోజనమున నది యుపస్కృతము కాగలదు. నాట్యమున పాఠ్యము ప్రధాన మని మొదట చెప్పుట. పాఠ్యము నాట్యశరీరము. ఇది వాచికము. వాచికమున యత్న మావశ్యకము. ఆంగికాహార్యసాత్త్వికములు వాక్యార్థమును సూచించును. వాచిక మభినయాంతర్గతమె యయినను ప్రధాన మగుట ప్రథమోపాత్తము. ఋఙ్మంత్రము వలె పాఠ్యము స్వరత్రయ సహితము. స్వర ప్రసంగమున సాంత్యసంతతము గీత ముపాత్త మయినది. గీత ముప సంబంధించును. "గీతం ప్రాణాః ప్రయోగస్య." రసచర్వణము గీతాయత్తము కదా! పిమ్మట అభినయగ్రహణ ముచితము. అథర్వణవేదమున నానాకర్మలలో నటునకు వలె ఋత్విజునకు లోహితోష్ణీషాది (ఎఱ్ఱపాగా) వేషభూషాది నేపథ్య మావశ్యకము. ఆ యా కర్మలలో విశిష్టప్రయత్నమున రసస్తంభ మొందుట సత్వము సంభవించును. దానికై రసము కన్న ముందుగా నభినయము చెప్పుట. ఈ విభావాది సామగ్రి యున్నను రసాస్వాద ముండుట రసకథనము సముచిత మయినది. కావున నిట్లు నాట్యము పరప్రీతిమయము. తద్విజ్ఞానమున వ్యుత్పత్తి యున్నది. కాన నాట్యమె వేద మనినట్లయినది. నాట్య

వేదము శాసనప్రాయ మగు శాస్త్రముకన్న విలక్షణము. నాట్యము నారూప విజ్ఞానికి ప్రాణ మీయ గలుగునది.

ఇప్పటికి నాట్యప్రయోజనము, నాట్యోత్పత్తి, నాట్యాంగములు యథాంగాంగిభావము విశదీకరింపబడెను. ఇటుపిమ్మట మూడు ప్రశ్నల కవి యుత్తరము.

సమాధాన సారము

౧. కవి, బ్రహ్మనిర్దిష్ట నాట్యవేదరీతి నగు రూపకము రచింప వలెను.

౨. విభవముఖ్యమైన విధేయానురాగములు గల రాజు నాట్యము ప్రయోగింప యుక్తమని స్వీకరింప వలెను.

౩. భరతముని సన్నిహితులు సంసిద్ధపాత్రలను కలవారు సర్వవిధముల ప్రయోక్త కావలెను.

౪. ప్రయోగ మెట్లుండునో దీనికి ప్రయోగాయత్తముల మహాత్మ్యమును యజ్ఞము వంటిది నాట్యప్రయోగ మగును.

౫. రాగద్వేషములు లేనివారు, సర్వజనసమ్మతమగుటకు గలవారు, తన్మయీభావమున యోగ్యత గలవారు, సాత్త్వికులు సహృదయులు నాట్యప్రయోగమును సాధనములుగా నుంచవలెను. ఇట్టి వారిలో సూచించ దగుచున్నది.

బ్రహ్మ నాట్యవేదము నిట్లు నిర్మించి దేవేంద్రునితో చెప్పెను. "నీ వితిహాసము సృజించితిని. దీని సురలతో ప్రయోగింపుము." సురలు సుఖాధికులు. స్వాము యోగదేశముల నట్లు ప్రవర్తింపుడు. పూర్ణపర్యవసానము దుర్లభము గా నవచ్చును. సురలగునంత మాత్రమున సమర్థు లగుదురా? నాట్య మనుసారింపగల వారిట్లుండు దురు, బ్రహ్మ యనెను.

సురల అసమర్థత

౧౦. కుశలా యే విదగ్ధాశ్చ ప్రగల్భాశ్చ జితశ్రమాః
తేష్వయం నాట్యసంజ్ఞో హి వేదః సంక్రామ్యతాం త్వయా.

గ్రహించినదాని ధారణము చేయువారు కుశలులు. ఊహాపోహసమర్థులు విదగ్ధులు. పరిషత్తులలో భీ పొందని వారు ప్రగల్భులు. యోగ్యులు తగినదేహము కలవారు డస్సిపోనివారు జితశ్రములు. ఇట్టి సురులందు నాట్యమను వేదము సంక్రమింప జేయుము! ముందుగా గురుముఖమున గ్రహింప వలెను. పిమ్మట విస్మృతి లేక ధరింప వలెను. అనంతర మూహాపోహ విచారణము చేయవలెను. అప్పుడు పరిషత్తులో ప్రకటింప నచ్చును. దీని కంతకు తగినట్లుగా వ్యాయామ మభ్యాసము మొదలగునది యుపయోగించు గుణానిక. ఈ చెప్పిన బ్రహ్మవచనముల నింద్రుడు విని ప్రాంజలియై నమస్కరించి యిట్లనెను. ఈ నాట్యవేదమును సురు లెట్లు గుర్తింతురు? గ్రహణమున, ధారణమున, జ్ఞానమున, ప్రయోగమున దేవతలకు శక్తి లేదు. నాట్యకర్మలో వీ రయోగ్యులు. ఎట్లనుసరింతురు?

౧౧. య ఇమే వేదగుహ్యజ్ఞా ఋషయః సంశితవ్రతాః
ఏతేఽస్య గ్రహణే శక్తాః ప్రయోగే ధారణే తథా

వేదమర్మ మెఱిగిన యీ ఋషులు సమర్థులు. అభ్యాస మొనరింప గలరు. గ్రహణ ధారణ ప్రయోగము లందు ఋషులె శక్తి కలవారు. వా రనుసరింతురు గావుత! అని యింద్రు డనెను. వేదవాదముల నుపనిషదర్థముల గుర్తించి ధారణ మొనర్ప గల మేధావులు రస భావములకు తగిన సత్వసంపత్తి కలవా రగుదురు. కాగా ధారణాది వశమున నటునకును పరమపురుషార్థలాభ మున్నదన్న ట్లాయినది.

పు త్ర శ త ము

దేవేంద్రు డిట్లన విని బ్రహ్మ భరతమునిని చూచెను. ఇట్లనెను. నీకు పుత్రశతము కలదు. నీవు నాట్యము ప్రయోగింపుము! స్వాయముగ బ్రహ్మయె యిట్లనుట భరతు నం దాదరాతిశయ మున్న దనుటకు నిదర్శనము. భరతుడు బ్రహ్మనుండి నాట్యవేదము తెలిసికొనినాడు. చక్కగా ప్రయోగము గుర్తించినాడు. ప్రయోగనిశ్చయము కలుగు వఱకు పుత్రులకు నాట్యవేద మధ్యాపనము చేసినాడు. ప్రయోగము నేర్పినాడు. ఇట్టి విషయమును భరతుడు సానందముగా నాత్రేయాది మునులకు చెప్పెను.

భరతపుత్రులు శతమున్నారు. వారినామములు క్రిందున్నవి.

౧ శాండిల్యుడు
వాత్స్యుడు
కోహలుడు
దత్తిలుడు
౫ జటిలుడు
అంబష్ఠకుడు
తండువు
అగ్నిశిఖుడు
సైంధవుడు
౧౦ పులోమకుడు
శాడ్వలి
విపులుడు
కపింజలుడు
బాదరుడు
౧౫ యముడు
ధూమ్రాయణుడు
జంబుధ్వజుడు
కాకజంఘుడు
స్వర్ణకుడు
౨౦ తాపసుడు
కేదారి
శాలికర్ణ
దీర్ఘగాత్ర
శాలిక
౨౫ కౌత్స
తాండాయని
పింగల
చిత్రక
బంధుల
౩౦ భల్లాక
ముష్టిక
సైంధవాయన
తైతిల
భార్గవ
౩౫ శుచి
బహుల
అబుధ
బుధసేన
పాండుకర్ణ
౪౦ సుకేరళ
ఋజుక
మండక
శంబర
వంజుల
౪౫ మాగధ
సరల
కర్త
ఉగ్ర
తుషార
౫౦ పార్షద
గౌతమ
బాదరాయణ
విశాల
శబల
౫౫ సునాభ
మేష
కాళియ
భ్రమర
పీఠముఖ
౬౦ ముని
నఖకుట్ట
అశ్మకుట్ట
షట్పద
ఉత్తమ
౬౫ పాదుక
ఉపాదుక
శ్రుతి
చాషస్వర
అగ్నికుండ
౭౦ ఆజ్యకుండ
వితండ్య
తాండ్య
కర్తరాక్ష
హిరణ్యాక్ష
౭౫ కుశల
దుస్సహ
లాజ
భయానక
బీభత్స
౮౦ విచక్షణ
పుండ్రాక్ష
పుండ్రనాస
అసిత
సిత
౮౫ విద్యుజ్జిహ్వ
మహాజిహ్వ
శాలంకాయన
శ్యామాయన
మాఠర
౯౦ లోహితాంగ
సంవర్తక
పంచశిఖ
త్రిశిఖ
శిఖ
౯౫ శంఖవర్ణముఖ
షండ

శంఖకర్ణ	౧౦౦ అంశుమాలి	శతజంఘ
శక్రనేమి	శఠుడు	రౌద్ర
గభస్తి	విద్యుత్	వీరుడు

వీ రందరు భరతపుత్రులు. ప్రసిద్ధు లగుట నటుల కాదర పాత్రులు. కావునని పేరులు చెప్పెను. ఇందు వే రొక భావ మున్నది. కొన్ని నామముల నిర్వచనము సార్థకముగా నుండి యా యా భూమికా విశేషమున కుపయోగించును. వీరు శత మున్నారు. చెప్పబోవు పంచాశద్భావముల నాయకప్రతినాయక విషయమున శతసిద్ధి యుం డును. అది యిది సంగతమనియు కొందరందురట. ఈ భావముల కేమిలె. ఇట్టి వన్నియు నసహృదయాభినివేశములు. ఈ శతపుత్రులలో నామభేదము కొన్నిట కన్పడు చున్నది. కొన్నిట సంఖ్య శతము దాటినది.

యథా యోగ ప్ర యో గ ము

౧౨. పితామహాజ్ఞయాస్మాభిర్లోకస్య చ గుణేప్సయా
ప్రయోజితం పుత్రశతం యథాభూమి విభాగశః

ఇట్లు బ్రహ్మ యాజ్ఞానుసారమున, లోకమున గుణలాభము కలుగ వలెనని పుత్రశతమును భరతుడు ప్రయోగపరులను చేసినాడు. వారివారి విశేషమునకు దగిన విభాగ మనుసరించి యట్లు ప్రయోజించి నాడు. సర్వరసములకు సర్వభావములకు తగినట్లుగా వారలను భరత ముని చక్క బఱచినాడు. వారందఱు నృత్యములో నభినయములో సంగీతములో సమర్థు లయినారు. అనంతరకాలమున వారి వారి పేరిట నానావిషయములందు నానాగ్రంథములు వెలువడినవి. ఆ సమయ మున నాట్యసంబంధి మహాసారస్వత మావిర్భవించి యుండును.

"యో యస్మిన్కర్మణి యథాయోగ్యస్తస్మిన్ స యోజితః"

ఏ శిష్యు డే కర్మలో నభినివేశము కలిగి యర్హత సంపాదించెనో భరతుడు బాగుగ గుర్తించి వాని నా కర్మలో నియమించెను. ఈ విధానము సముచితముగ నున్నది. ఒక డుత్తమ ప్రకృతి యగును. వాని విచేష్టిత మట్లనుకూలముగ నుండును. వాని నుత్తమభూమిక యందే కూర్పవలెను. ఒక్కొక డొక్కొక భూమికలో తన సామర్థ్యమును

[illegible] తన నృత్య[illegible] ప్రదర్శించెను. ఆ ప్రయోగమును [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

భారత్యాదివృత్తులు

౪౧. భారతీం సాత్త్వతీం చైవ వృత్తిమారభటీం తథా
సమాశ్రితః ప్రయోగస్తు ప్రయుక్తో వై మయా ద్విజాః.

ఇట్టిదగు భారతము వలన నడచెను. భారతీవృత్తి, సాత్త్వతీవృత్తి, ఆరభటీవృత్తి నాశ్రయించిన ప్రయోగమును [illegible] [illegible]. బ్రహ్మకు ప్రణమిల్లి ప్రయోగమును [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] "భారత్యాదివృత్తులతో [illegible] కైశికీవృత్తిని గూడ [illegible] [illegible]!" అనెను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. కైశికీప్రయోగము [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. కైశికికి [illegible] [illegible] సంపద [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] నృత్తముల వస్త్రములు [illegible] [illegible]. కైశికి [illegible] గలుగునది గదా! [illegible] [illegible] [illegible] [illegible] మును కైశికి ప్రయోగింపగా [illegible]. నృత్యాంగహారములు [illegible] నదే గదా! స్త్రీజనములు లేని [illegible] పురుషులు [illegible] [illegible] ప్రయోగింప జాలరు గదా! అప్పుడు బ్రహ్మ మనః ప్రభావమున అప్సరసల సృజించినాడు. "[illegible] [illegible]. [illegible] [illegible] [illegible] కైశికి ప్రయోగింప [illegible]. [illegible] కైశికి ప్రయోగింపుము!" అని బ్రహ్మ భరతుని [illegible]. [illegible] [illegible] [illegible] ప్రయోగనిపుణ లయిన అప్సరసలను భరతునకు [illegible]. కైశికీ విధ్యాన మొనరించు బ్రహ్మ కైశికీప్రయోగనిపుణుల [illegible].

కైశికీవృత్తి

౪౪. నృత్తాంగహారసంపన్నా రసభావక్రియాత్మికా
కైశికీ శ్లక్ష్ణనేపథ్యా శృంగారరస సంభవా

ఇది కైశికీ సామాన్యస్వరూపము. మృదంగహారము లుండుట, రసభావక్రియ లుండుట, సుకుమార వేషభూష లుండుట శృంగారసంభవ మగు కైశికీ స్వరూపము. దీని తత్వ మిట్లు తెలియ వలయును. సకలప్రయోగమునకు కైశికి ప్రాణము. భారతి సాత్వతి యారభటి వృత్తుల కుపయోగించు నుపకరణములు కాక ఉపకరణాంతర సంభరణ మావశ్యకము.

పురుషార్థముల సాధింపవలసి యున్నప్పుడు నాట్యములోని నానాంగసత్వముల చేష్టాసామాన్య మంతయు నాల్గువిధముల నుండును. ఏ కర్మ నారంభించినను వాఙ్మనఃకాయకర్మ లుండి తీరును. అందొకని కొక లాలిత్యక్రమ మొక వైచిత్ర్యక్రమ ముండును. ఉత్తమప్రకృతుల కంతట వ్యాపారము సౌష్ఠవముగనె యుండును. ఇదియె వృత్తిచతుష్టయ మగుచున్నది. వాగ్వ్యాపారము భారతీవృత్తి యగును. మనోవ్యాపారరూప మగు సాత్వికవ్యాపారము సాత్వతీవృత్తి యగును. అనలసులు సోత్సాహులగు వీరభటుల కాయవ్యాపార మారభటీవృత్తి యగును.

కైశికీవృత్తి నాల్గవది. ఇది యపూర్వరమణీయము. తలనున్న కేశము లే యర్థక్రియ నొసగవు. అవి దేహశోభ నాపాదించును. అట్టి సౌందర్యమున కుపయోగించు వ్యాపారము కైశికీవృత్తి. ఇట్టి యీ నిర్వచనార్థ మొక ముఖ్యక్రమము. లాలిత్య మెద్ది యెచ్చట నున్న నది సర్వము కైశికీవిజృంభితము. మగవారు కైశికి ప్రయోగింప జాలరు. అదిలేని రూపకము వైచిత్ర్యశూన్య మగును. కైశికి సౌందర్యప్రాణ యయినందున సుందర ద్రవ్య ప్రయోగ మావశ్యక మగును. భరతుని బుద్ధికౌశలము తెలియుటకు బ్రహ్మ మొదట "కైశికి ప్రయోగింపుము" అనెను. భరతుడు ప్రత్యుత్పన్న ప్రతిభానుడు. వెంటనె నీలకంఠనృత్యము స్మరించి యుపకరణము డిగినాడు. నాట్యాచార్యుడు కవి హృదయ గ్రహణ యోగ్యు డగుట గొప్ప గుణము. ఎన్నడు చూడని దాని యుపకరణ మూహించు టెట్లు? నృత్తాంగహారసంపన్న మన్నది రసభావక్రియాత్మక మన్నది కైశికీ సాధారణ లక్షణము. సర్వసామె నృత్తము. అవయవముల విలాసవిక్షే

[illegible] వర్తనము. ఊనక విలాసమును త్రిప్పుటచే కాని దోహా చేయ వలయునన్న కర్తవ్యాంశమును త్రిప్పుటకాదు. అంగములు [illegible] మంగహారము. [illegible] గానీ [illegible] [illegible] [illegible] ప్రయోగించవలెను! ఏల? [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible]

"అయం భావః!" [illegible] చిత్రము [illegible] చమత్కారము కావలెను. [illegible] పవిత్రత [illegible]. [illegible] పవిత్రత రానంతవఱకు [illegible] మున్ననూ [illegible] చిత్రము [illegible] కాదు. నిర్వ్యాజచమత్కార మనునది [illegible] [illegible] సింప వలెను. మునులకు నిర్వృతి చమత్కార [illegible] [illegible] చిత్తములు విషయవిముఖములు కదా! [illegible] [illegible] చమత్కార ముదయింప వచ్చును. కాని [illegible] [illegible] రాదు. వనిత లున్నచో మునులును వారి సంపర్కమున [illegible] భావము పొందగలరు. నిర్వ్యాజచమత్కార మనుభవింప గలరు.

అప్పుడు వైచిత్ర్య మాపాద్య మగును. కావుననే స్త్రీలు కావలయు ననుట. అందుననే బ్రహ్మ యప్సరః కన్యల సృజించెను. వా రిరువది నలుగురు. వారి పేర్లివిగో!

మంజుకేశి	సుకేశి	మిశ్రకేశి
సులోచన	సౌదామని	దేవదత్త
దేవసేన	మనోరమ	సుదతి
సుందరి	విదగ్ధ	విపుల
సుమాల	సంతతి	సునంద
సుముఖి	మాగధి	అర్జుని
సరళ	కేరళ	ధృతి
నంద	సపుష్కల	కలభ

వీర లందరు నాట్యాలంకారచతురలు. లీలావిలాసాదులు కల వారు. శోభాకాంతులు కూడిన వారు. ఇట్టి విశేషము లుండవు కావున మునికన్యక లిందు తగరు. వీరి నామములును సాభిప్రాయ ములు. తగిన యాహార్యాది సంపత్తి సూచకములు. ఉపకరణసంభా రము బాగుగా లభించిన దని భగవతు డానందించెను. అప్సరసలకును యథోచితముగ శిక్షణ మిచ్చి పరిగ్రహించి కైశికివృత్తిని కూడ ప్రయోగించెను.

స్వాతి నారద నియమనము

౧౫. స్వాతిర్భాండనియుక్తస్తు సహశిష్యైః స్వయంభువా
నారదాద్యాశ్చ గంధర్వా గానయోగే నియోజితాః

బ్రహ్మ శిష్యులతో గూడిన స్వాతి యను మునిని వాద్య యంత్రముల విధానమునకై నియమించినాడు. నారదుడు మొదలగు గంధర్వులను గానక్రియకై నియమించినాడు. గీతము వాద్యము నాట్యమున నుపరంజకములు. అవియు నిప్పుడు పూర్ణము లయినవి. స్వాతిఋషి యొకప్పుడు వర్షాసమయమున పడు వర్షధారల వైచిత్ర్యము భావించి వాద్యములు భావించెను. వర్షధారలు పద్మదళములందు విచిత్రవిలసితములు కలవి కాగా విచిత్రవర్ణవిధుల నాతడు యోజనము చేసినాడు. వాని వానికి తగినట్లు వృత్తుల నియమించుకొని యాతడు వాద్యములు నిర్మించెనని మున్ముందు విశదమగును. నారదగంధర్వాదు

గానప్రయోగమున నియుక్తు లయినా రనుట గాంధర్వ మిం దుపలక్షి
తా నని నట్లయినది. [illegible]
గ న యుండెనను [illegible] భావము.

ధ్వజ మహము

భరతుడు శిష్యులతో [illegible] నాట్యమును [illegible]
[illegible] ప్రయోగ [illegible]
[illegible] బ్రహ్మను [illegible] "నాట్యము ప్రయోగించుటకు [illegible]
[illegible]?" అని యడిగిన బ్రహ్మ యిట్లు పలికెను.

౧౧. మహానయం ప్రయోగస్య సమయః సముపస్థితః
అయం ధ్వజమహః శ్రీమాన్ మహేంద్రస్య ప్రవర్తతే

భరతా! నాట్య ప్రయోగమునకు సమయము వచ్చినది. ఇది శ్రీమం
తమైన మహేంద్రోత్సవ సమయము. ఇప్పుడీ నాట్యవేదము ప్రయోగింపుము!
ఈ మహోత్సవము "ధ్వజమహము, ధ్వజమహోత్సవము" అను పేర్లతో
నున్నది. ఇంద్రధ్వజము, ధ్వజస్తంభము — అనుపేర [illegible] మహోత్సవము
నాడు చేయుదురు. [illegible]
విజయము పొందెను. — నాట్యమునందు స్తోత్రము, గీతము, ఆశీర్వా
దము, అభినయము మొదలగు [illegible]
ఈ మేళనములో నాట్యమిది [illegible] — ప్రాగ్రూపము [illegible]. అట్లయి
నప్పుడే ప్రయోగపద్ధతి తెలుసును. అది [illegible]. భరతుడు
సంతుష్టు డయినాడు. పుత్రులతో స్వాతినారదులతో [illegible] బ్రహ్మను
చేరుట, తన నాట్యము ప్రశంసా యోగ్య మని భావించుట భరత
సంతుష్టి చిహ్నము. బ్రహ్మయు [illegible] భరతుని సనుగ్రహించెను. —
ధ్వజమహము మహేంద్రవిజయోత్సవము. అసురులు దానవులు నోడి
పోయిరి. దేవతలు ప్రహృష్టులై యుండిరి. అప్పుడు భరతుడు
నాట్యప్రయోగ ముపక్రమించెను.

౧౨. పూర్వం కృతా మయా నాందీ హ్యాశీర్వచనసంయుతా
అష్టాంగపదసంయుక్తా విచిత్రా వేదసమ్మితా.

ఆత్రేయాదులతో భరతు డిట్లనుచున్నాడు. మొదట నాందీ
మంగల మాచరించితిని. నాంది యాశీర్వచనసహితము. అష్టపదసహి

తము. విచిత్రము. వేదనిర్మితము. ఈ నాంది ప్రయోగము కేవల మాశీస్స్వభావము. నాందీస్వరూపము ముందు విశద మగును.

౧౮. తథాంతేఽనుకృతిర్బద్ధా యథా దైత్యాః సురైర్జితాః
సంఫేట విద్రవ కృతా ఛేద్య భేద్యాహవాత్మికా

నాందీపరిసమాప్తిలో దేవతలు దైత్యులను జయించుటను నాట్యముగా ప్రయోగించితిని. ఆ నాట్యమున సంఫేటము=రోష యుక్త వాక్య మున్నది. విద్రవము= శంకాభయత్రాసము లున్నవి. శస్త్రయుద్ధ మున్నది. మల్లయుద్ధ మున్నది. ఇట్టి ప్రయోగము కూర్పగా బ్రహ్మాది దేవత లందరు సంతుష్టు లయినారు. భరతపుత్రు లకు బహుమతు లిచ్చినారు. ఇంద్రుడు తన ధ్వజ మిచ్చెను. బ్రహ్మ విదూషకున కుపయోగించు వక్రదండ మిచ్చెను. వరుణుడు పారి పార్శ్వకున కుపకరించు భృంగార మిచ్చెను. సూర్యుడు ఛత్రమును, శివుడు సిద్ధిని, వాయువు వ్యజనమును, విష్ణువు సింహాసనమును, కుబే రుడు మకుటమును, ఇచ్చినారు. ఈ ప్రేక్షణీయకము శ్రావ్య మగునని సరస్వతి యనుగ్రహించినది.

ప్ర యో గ సా ఫ ల్య ము

౧౯. తస్మిన్ సదస్యభిప్రేతాన్ నానాజాతిగుణాశ్రయాన్
అంశాంశైర్భాషితాన్ భావాన్ రసాన్ రూపం క్రియా బలం
౨౦. దత్తవంతః ప్రహృష్టాస్తే మత్సుతేభ్యో దివౌకసః

మిగిలిన గంధర్వాదులు దేవతలు యక్ష రాక్షస పన్నగులు నాట్యతత్త్వ మెరిగినవారు తమ యంశాంశములతో కూడిన వాని నెన్నిటినో యిచ్చిరి. నానాజాతిగుణాశ్రయము లయిన భావరసరూప క్రియాబలముల హర్షించి యిచ్చిరి. వీరందరు ప్రయోగమున పరి తోషము పొంది బహూకృతు లిచ్చిరి. స్వచరితవర్ణన మీ ప్రయోగ మున కలదని వారు సంతుష్టు లగుట కాదు. ఆ ప్రయోగపరిషత్తులో వారి వారి కభీష్టసన్నివేశము లున్నవి. కొందరకు ముఖరాగములు, కొందర కభినయములు, కొందర కందలి సంభారములు, మరి కొందరకు భావరసాదికము లభీష్టము లయినవి. వారు సంతుష్టు లయిరి. ఇది యంతయు భరత ప్రయోగ సాఫల్యము.

ప్రభువగుటకో మహనీయుని ప్రభుచరితమును నొకనృపుడు నాట్యమున వర్ణింప వచ్చును. "దైత్యులు సురనిర్జితు లన్నది యుండదే ప్రయుక్త మయినట్లు కన్పడు చున్నది కదా! యని కొంద రనవచ్చును. అది యయుక్తము కాదు. దశరూపక లక్షణముక్త నట నిర్దిష్టము. ప్రసిద్ధ చరిత మని యుత్పాద్యచరిత మని రూపకములం దుండును గని ముమ్మొదట చెప్ప గలము. వస్తుభాగముల మందలి దానవాకార మున్నదని యుక్తము కాదు. వస్తువందు సూత్రాదులును వారలకు రాగద్వేషాదులు కలుగును. మనశ్శాంతియు కలుగును. తన్మయీ భావ మునయుండును. అది లేనందున ప్రీతి కలుగదు. ప్రీతి లేమి వ్యుత్పత్తియు గలుగదు. వస్తువాసనచరిత మందు ధర్మ నిర్ణయ ఫల సంబంధము ప్రత్యక్షముగా చూపిన యుక్త ప్రయోగప్రదర్శనము నిష్ఫలము. భవిష్యత్తులో యమునకో నిర్ణయమున్న ప్రమాణ మేమను ప్రతీకలు భావింప వచ్చును. ఇంతటి సూక్ష్మ వ్యుత్పత్తియు వస్తువాసనచరితమును గలుగును. ఇట్టి వైషమ్యము లేదు గాదు.

దేవత లందు వస్తువాసనచే తాము చరితార్థమునన వర్ణించినా రనుట కాదు. ఇప్పటి దేవతల నిష్పత్తిలో ప్రసిద్ధమైన వీయు మేదియు లేదు. మాన్యకల్పనము లోని మానస్యరూపము లోని దేవాసుర చరిత కీర్తనము నాగ భావించినా ననవచ్చును. అందుచేత నాడు ప్రయోగవస్తువు లయినారు. దానవు లట్లు కాలేదు. వారు చరిత్ర ప్రభవ విప్రలబ్ధు లయినారు. క్షోభము నొందినారు. ముందు విషయము విశదము కాగలదు.

దైత్యసంక్షోభము

ఏవం ప్రయోగే ప్రారబ్ధే దైత్యదానవనాశనే

౬౧. అభవన్ క్షుభితా స్సర్వే దైత్యా యే తత్ర సఙ్గతాః

దైత్యదానవ నాశరూప మయిన నాట్యప్రయోగ మట్లు సాగినది. అచటికి వచ్చిన దైత్యు లందఱు క్షోభము నొందిరి. విరూపాక్షుడు మొదలగు వారు విఘ్నములు కలుగ జేసిరి. [illegible] [illegible] పని చేయరు. "నేదమిచ్ఛామహే నాట్యం" నాట్యమేమో బాగుండు ననుకొంటిమి. ఇట్టి దయినది. నాట్య మీ విధముగా నుండుట యే

మంగీకరింపము. గుర్తింపుడు! అందరు కలసి లేచి రండు! అసురు లంద రల్లరి చేసిరి. అదృశ్యరూపులై విఘ్నము లాపాదించిరి. నర్తన మొనరించు వారల వాక్కును చేష్టను స్మృతిని స్తంభింప చేసిరి. ప్రస్తావనా ప్రయోగ మధ్యము నందే యీ విఘ్నము కలిగి నది. సపరివారముగా సూత్రధారు డట్లు విధ్వంసనము పొందుటను దేవేంద్రుడు గుర్తించి నాడు. చింతించినాడు. ''కస్మాత్ప్రయోగ వైషమ్యం?'' ఈ ప్రయోగ మిట్లు విషమ మయినదేమి? యని మాయ జొరబడని ధ్యాన మవలంబించి సర్వము గుర్తించి నాడు. నాట్యప్రయోగశాల యంతయు విఘ్నములతో కూడి యున్నట్లు తెలిసికొనినాడు. అంతట కలయ జూచినాడు. సూత్రధారుడు సంజ్ఞా రహితు డయ్యెనే! వాని పరివార మంతయు నట్లె నష్టమయినదె! వెంటనె యింద్రుడు లేచి తన ధ్వజము పట్టి రంగవిఘ్నములను అసురు లను జర్జరము లగునట్లు చేసినాడు. సర్వవిఘ్నములు సర్వదానవులతో జర్జరీకృతము లయినవి. దేవత లందరు సంతసము పంపిరి. ఇట్లనిరి.

జ ర్జ ర ప్ర యో గ ము

అహో! ప్రహరణం దివ్యం ఇదమాసాదితం త్వయా
౨౨. జర్జరీకృతసర్వాంగా యేనైతే దానవాః కృతాః
యస్మాదనేన తే విఘ్నాః సాసురా జర్జరీకృతాః
౨౩. తస్మాత్ జర్జర ఏవేతి నామతోఽయం భవిష్యతి.

ఓహో! ఇది దివ్యాయుధము. ఇంద్రా! నీవు దీని సంపాదించి తివి. దానవు లందరు జర్జరీకృత సర్వాంగు లయినారు. విఘ్నము లసురులు జర్జరీకృతు లయినారు. కావున నిక మీదట నీ యాయు ధము 'జర్జర' మను పేరున ప్రసిద్ధ మవుగావుత! ఇంక నెవరెవరు హింసచేయువారు హింసార్థమేగుదెంతురో వారంద రీ జర్జరము చూడగనె పలాయనము చేయుదురు. దేవత లందరిట్లు పలుకగా దేవేంద్రుడు ''ఏవమస్తు'' అట్లే యగుగావుత! అనినాడు.

రక్షాభూతశ్చ సర్వేషాం భవిష్యత్యేవ జర్జరః
౨౪. ప్రయోగే ప్రస్తుతే హ్యేవం స్ఫీతే శక్రమహే నృపః

మజల నెప్పుడేని యింద్రమఖ సమయమున నాట్యప్రయోగము

బాగుచేసి యుంచినను ఈ జర్జరము రక్షకము కాగలదు. ఇంద్రుడు వేసిన జర్జరమున విఘ్నములు బాగా కొట్టబడెను. కాని యింకను కొన్ని విఘ్నములు ఉండుటచే నట్లు నృత్య మనుకరించు వారలకు భయము ప్రవేశించి నది. విఘ్నములను యింకను ప్రాణముల కలుగ జేయుచున్నవని భరతుడు ఆలోచించెను. విఘ్నసంఘము లాగ్రహముతో నిల్చున్నవి. నా వలన గదా! యిది యంతయు గలిగెను! ఇట్లు తలచి నేను ఉపాయమునకై నాడే బ్రహ్మసమీపమునకు జేరితిని. ఇట్లనెను.

రక్షావిధి

ఉద్యతా భగవన్! విఘ్నాః నాట్యస్యాస్య వినాశనే
౭౫. అస్య రక్షావిధిం సమ్యగాజ్ఞాపయ! సురోత్తమ!

ఈ నాట్యమును నశింప జేయుటకు కొన్ని యీ విఘ్నములు ఉన్న వని తెల్పితిని. అప్పుడు బ్రహ్మదేవుడు సమయమునకు నని తెల్పెను. ఓరీ నాట్య నిర్మాణము నాకు నెలవియ్య! అప్పుడు బ్రహ్మ విశ్వకర్మను పిలిచి “మహామతీ! నీవు! లక్షణసంపన్నమగు నాట్యవేశ్మ” మనుచు లక్షణ యుక్తమైన నాట్యభవనము నిర్మింపుము! అనెను. విశ్వకర్మ యనతి కాలమున సర్వలక్షణసంపన్న మగు నాట్యమందిరము నిర్మించెను. బ్రహ్మకడకు వచ్చెను. సభలో నమస్కరించెను. “కృతం నాట్య గృహం దేవ!” “దేవా! నాట్యగృహము సిద్ధమయినది. మీరు దర్శింపగోరుదును” అనెను. అప్పుడు బ్రహ్మ వేగముగా నాట్య మంటపము చూచుట కింద్రాదులతో వెడలెను. వాస్తువిద్యా తత్త్వ విదుడు నాట్యమంటపము నిర్మించుటలో స్థపతి కావలెను.

నాట్యగృహము

దృష్ట్వా నాట్యగృహం బ్రహ్మా ప్రాహ సర్వాన్ సురాంస్తతః
౭౬. అంశభాగైర్భవద్భిస్తు రక్ష్యోఽయం నాట్యమండపః

బ్రహ్మ నాట్యగృహము చూచి దేవతలతో నిట్లనెను. “మీ రందరు మీ యంశభాగములతో నీ నాట్యమండపమును రక్షింపుడు!” అప్పుడు సౌమ్యప్రకృతి సోమప్రధానుడయిన చంద్రుడు మండప రక్షణమున నియుక్తు డయినాడు. దిక్కులందు లోకపాలురు నియుక్తు లయినారు. విదిక్కులలో వాయువులు నియుక్తు లగుట సముచితముగా

నున్నది. మూలలలో ఘుర్ఘదోష ముండును కదా! వాయువులు నియుక్తు లయినారనుట అచట గవాక్షము లుండుట సూచితము. నేపథ్యభూమిలో సూర్యుడు, ఆకాశమున వరుణుడు, వేదికారక్షణమున వహ్ని, వాద్యమున మేఘదేవతలు నియుక్తు లయినారు. ఏ యే స్థలమున నెవరెవరు రక్షణ మొనరించుట యుక్తమో యట్లే నియమము జరిగినది. నాలుగు స్తంభములందు నాలుగువర్ణముల యధిష్ఠాన దేవతలు నియమము కలవారయినారు. స్తంభాంతర (స్తంభముల మధ్య) ములం దాదిత్యులు రుద్రు లుపస్థితు లయినారు. ధారణములో భూతములు, మధ్యశాలలలో నప్సరసలు, సర్వభాగములలో యక్షిణీ దేవతలు, మహీపృష్ఠమున మహోదధియు నియుక్తు లయినారు. ద్వారశాల దగ్గర కృతాంతుడు, కాలుడు నున్నారు. కవాటము లందు మహానాగులు, మండిగమున యమదండము, ద్వారముపై శూలము నున్నది. నియతి, మృత్యు లిద్దరు ద్వారపాలురయినారు. రంగపీఠ పార్శ్వమున మహేంద్రుడే స్వయముగా రక్షకు డయినాడు. మత్త వారణిలో విద్యుద్దేవత యున్నది. భూత యక్ష పిశాచ గుహ్యకులు, నాట్యతత్త్వవిదులు మత్తవారణీ స్తంభముల పరిపాలమునకై నియుక్తు లయినారు. దైత్యవినాశ మొనరించు వజ్రము జర్జరమున నుండుకొనినది. జర్జరపర్వములందు దేవత లుండిరి. బ్రహ్మ, శంకరుడు, విష్ణువు, కుమారస్వామి, శేష వాసుకి తక్షక మహానాగులు జర్జరమున ప్రతిష్ఠితు లయినారు.

ఏవం విఘ్నవినాశాయ స్థాపితా జర్జరే సురాః
౨౬. రంగపీఠస్య మధ్యే తు స్వయం బ్రహ్మ ప్రతిష్ఠితః

విఘ్నముల వినాశ మొనర్చుటకై జర్జరమున నిట్లు దేవతలు స్థాపితు లయినారు. రంగపీఠమధ్యము నందు స్వయముగా బ్రహ్మ స్వాత్మప్రతిష్ఠ చేసికొనెను. రంగపీఠమున బ్రహ్మ యున్నందున నచ పుష్పముల ప్రస్తరింప వలెను. అది బ్రహ్మపూజ. పాతాలనివాసు లయిన యక్ష గుహ్యక పన్నగులు రంగపీఠమునకు దిగువగా క్రింది భాగమున రక్షణమునకు వినియోజింప బడిరి.

నాయకం రక్షతీంద్రస్తు నాయికాం తు సరస్వతీ
౨౭. విదూషకమథోంకారః శేషాస్తు ప్రకృతీర్హరః

నాయకు నింద్రుడు రక్షించును. నాయికను సరస్వతి రక్షించును. విదూషకు నోంకారము రక్షించును. మిగిలినవారల శంకర శివుడు రక్షించును.

యాన్యేతాని [illegible] ప్రయతానీహ [illegible]
౨౯. [illegible]

ఈ నాట్యమండప రక్షణమునకు నియమించిన [illegible] స్థానములం [illegible] గాన! [illegible] బ్రహ్మ యనను [illegible] నొక్కొక్క దేవత యుండుట కాక ఒక్కొక్క దేవత రెండు మూడు స్థానము లందుండుటయు నిరూపిత మయినది. అందువలన [illegible] దేవత [illegible] నుండుటను బ్రహ్మ నిర్దేశించినాడు.

సామప్రయోగము

ఈ సమయమునందు దేవత లందరు బ్రహ్మతో నిట్లు మనవిచేసిరి.

సామ్నా తావదిమే విఘ్నాః స్థాప్యంతాం వచనాత్త్వయా
౩౦. పూర్వం సామ ప్రయోక్తవ్యం ద్వితీయం దానమేవ చ
తయోరుపరి భేదస్తు తతో దండః ప్రయుజ్యతే

ఈ విఘ్నాదులను సందర్భానుసారముగా సామవచనములతో [illegible] కొనునట్లు చేయుడు. మొదట సామవచనము, పిమ్మట దానము, దానిపై భేదము, ఆపిమ్మట దండము ప్రయోగించుట యుక్తము గదా! బ్రహ్మ యీ మాట విని విఘ్నాదులను జూచి "కస్మాద్భవంతో నాట్యస్య వినాశాయ సముత్థితాః?" యని [illegible] నాట్యవినాశమునకు [illegible] మించినారనెను. బ్రహ్మవచనమును విని విరూపాక్షుడు దైత్యు [illegible] ననుసరించి సామపూర్వకముగా నిట్లనెను.

౩౧. యో౽యం భగవతా సృష్టో నాట్యవేదః సురేచ్ఛయా
ప్రత్యాదేశో౽యమస్మాకం సురార్థం భవతా కృతః
౩౨. తన్నైతదేవం కర్తవ్యం త్వయా లోకపితామహ
యథా దేవాస్తథా దైత్యాస్త్వత్తః సర్వే వినిర్గతాః

మీ రీ నాట్యవేదమును సురల యిచ్ఛానుసారము సృజించి నారు. కేవలము దేవతలకె మీరు నిర్మించుట మాకు ప్రత్యాదేశ

ముగా నున్నది. మమ్ము మీరు నిరాకరించినారు. అనాదరముగ జూచినారు. మాకది ఖలీకారముగ నున్నది. మీరిట్లు చేయగూడదు. మీరు లోకపితామహులు. దేవతలెట్లో దైత్యులట్లె మీనుండి యావిర్భవించిరి కదా! మీరు పాక్షికదృష్టి కలవారగుట యనుచిత ముగ నున్నది.

నా ట్య తా త్ప ర్య ము

విరూపాక్షుని వచనమును విని బ్రహ్మ యిది సుపరిహారమె యని భావించి యిట్లనినాడు.

> 33. అలం వో మన్యునా దైత్యా! విషాదం త్యజతానఘాః!
> భవతాం దేవతానాం తు శుభాశుభవికల్పకః
> 34. కర్మభావాన్వయాపేక్షీ నాట్యవేదో మయా కృతః

దైత్యులారా! మీకు కోపము వలదు. కోప మిక వ్యర్థము. చాలును. మానుడు! మీరు విషాదము విడువుడు! మీ యీ కోప మంతయు భ్రాంతిమాత్రకృతము. అంతయు మిథ్యాసర్పము భావించి భయపడిన విధమున నున్నది. "దైత్యు లశుభకారులు. వారి రంగము వేరు. వారి చేష్టితము వేరు. దేవత లట్లు చేయరాదు. తద్విపర్యయముగా నుండవలయును." అని నాట్యతాత్పర్యము కాదు. మీకు కోపమేల? "శుభకారులకు శుభఫలము కలదు. అశుభ కారుల కశుభ ఫల ముండును." అనియే మేము నాట్యమున ప్రద ర్శింప దలచినది. మా దృష్టిలో నాట్యమిట్లే సాక్షాత్కరించును. మాకు దేవతలని, దైత్యులని ప్రత్యేక భావభర మేమియు లేదు. కావున ధర్మాదులలో మీకును గల సదుపాయము శుభవిపాకముగ నె దగ్గిన మయినది. మీకు గాని దేవతలకు గాని యీ నాట్యవేదము శుభాశుభ వికల్పకము. శుభము ధర్మము సుఖఫలము. అశుభ మధర్మ మసుఖఫలము. నాట్యవేద మీ నిశ్చయమును సూచించును. మానుడు! నాట్యవేదము కర్మ- భావ- ఆశ్రయములను ఆపేక్షిక ముగా నిరూపించునదియె కదా! ధర్మము దానము స్నానము, అధ ర్మము, హింస, స్తేయము ఇత్యాదికము కర్మ. భావ మనునది యాశ యము. స్త్రీప్రసంగమున గలుగు స్వార్థత పరార్థతల లోని పట్టుదల

మొదలగునది భావము. ఆస్వాదము ననునది యనుభవము. ఈ చేత నూ చేత మని వ్యవస్థ. నాట్యవేదము సిద్ధిని సమాకాలముగా నుండు నని యె స్వీకరించుము. అంతియేకాని — ఈ దేశములలో నీ కాలములలో నీ కర్మచే నీ బుద్ధి నంపాదించు నా నీ ఫలము నొందుము. ఈ యనుభవ మనుభవించు నా నీ ఫలభాజనము ననునది — యుగాదవి [illegible] కాదు. ప్రత్యేకముగా [illegible] నాట్యవేద [illegible]. [illegible] నుండును. [illegible] నాట్యవేదమును [illegible]. [illegible]!

భా వా ను కీ ర్త న ము

నైకాంతతోऽత్ర భవతాం దేవానాం చానుభావనం
౫౫. త్రైలోక్యస్యాస్య సర్వస్య నాట్యం భావానుకీర్తనం

నా యీ [illegible] దేవతానుకరణము చేసితి నని యనుకొనకు కాబోలు! మీ మీ [illegible] దీని ననుకరణము చేయలేదు. దీనిలో కేవలము మీ వృత్తముల భావమను త్రైలోక్యానుకరణము సను కృత మయినదని తెలుప వలెను. నాట్యమున [illegible] కేవలము [illegible] భావనము నుండదు. ఏమంటా — ఈ సమస్త త్రైలోక్య భావముల యనుకీర్తనము నాట్యమున నుండును. అందుచే యావత్ప్రపంచానుకరణము నాట్యము. దేవాసుర భావముల కిది యతీతము. దేవాసురుల యొక్క భావన మిందు నియతముగా నుండదు. ఏలో [illegible] భావితము కాదు. లోకమునకు నాటక యనుభవము [illegible] నప్పుడు ఈ క్రింది యంశము లుండును.

౧. వారు వారుగనె యుందు రనెడి బుద్ధి
౨. వీరు వారికి సదృశముగ నున్నా రనుట
౩. వీరు వారె యనెడు భ్రమాత్మకబుద్ధి
౪. వారి ధర్మములు వీరి యందున్న వనెడు [illegible]
౫. వీరు వారి కభిన్నులనెడు అధ్యవసాయబుద్ధి
౬. వీరు వారుగా నున్నా రనెడు ఊహాబుద్ధి
౭. వీరు వారి ప్రతికృతిగా నున్నా రనెడు చిత్రబుద్ధి

౮. వీరు వారి ననుకరించు చున్నా రనెడు అనుకరణాత్మక మయిన గురుశిష్యవ్యాఖ్యా హేవాక బుద్ధి
౯. ఇంద్రజాలము వలె తత్కాలనిర్మాణ మనెడు విస్మయబుద్ధి
౧౦. హస్తలాఘువాదిమాయ వలె యుక్తివిరచిత మయిన 'వీరు వారి యాభాస' మనెడు ఆభాసబుద్ధి

నాట్యవిషయమున నివియేవియు నుండవు. ద్రష్టయగు సామాజికుడీ నిరూపించిన పక్షములలో దేని యందయిన నసాధారణ మగు నభినివేశము కలవాడే యగుచో రసాస్వాదము కలుగనే కలుగదు. ద్రష్ట యప్పుడుదాసీను డగును. ఆత్మీయత ననుభవింప లేడు. కవియు నియతముగా నొక పక్షమునకు సంబంధించిన వర్ణనలో నిశ్చయము కల వాడగునేని యాతని కావ్యమునకు కావ్యత్వమె కలుగదు. అప్పుడు కవి విభాస మంతయు ననుచిత మగును. లౌకికమిథునము చూచినప్పుడు లోకజనులకు రాగద్వేషాసూయాదులు కలుగునే కాని రసప్రతీతి కలుగదు. ఈ నాట్య మట్టిది కాదు. ఇది త్రైలోక్యభావానుకీర్తనము.

నా ట్య ని శ్చ య ము

ఇది నిశ్చితార్థము. నాట్యములో సీతారామాదుల చరితము నిబంధించి నా రనుకొందము. ఆ నిబంధించిన వారల కెన్నడేని రామాదులు ప్రత్యక్షముగ గోచరించిరా? లేదు. రామాయణము వంటి మహాకావ్యమున రామాదిచరితమును రచయితలు గోచరింప చేసికొందురు. మజిల భావభావనా బలమున నిబంధింతురు. అందు వర్తమానతా బుద్ధి యుండనే యుండదు. కావ్యము లందు నిట్టి సంపత్తియె యుండును. సహృదయుల హృదయములందు విభావాదులకు సాధారణ్య ముదయించును. విభావాదులె సాధారణీకృతములగుట కాదు. కథ యంతయు సాధారణీభావము పొందును. "ఇట్లొనరించిన వారల కిట్లగును" అనెడు చిత్తవృత్తి కలుగవచ్చును గాని యందు రంజనాతిశయ మేమియు లేదు. గుణాలంకార మనోహర మయిన కావ్యములో హృదయసంవాద వశమున చిత్తవృత్తి నిమగ్నాకారమగును. కావ్యము లోకోత్తర రసప్రాణకము కదా! కాని

[illegible] నివృత్తి యొందని [illegible].

సహృదయ సంవేదనము

[illegible] అతని [illegible] రస సహృదయ [illegible] అప్పటి యానందము సంవేదన [illegible]. ఇది సహృదయుని సంవేదనము. శుభము పొందు కోరిక, అశుభము విడువ గోరిక సంతత వర్తనిలో [illegible] శుభము నాచరించును. అశుభము విడుచును. ఇది నాట్యవిశేషము.

ఇట్టి యుపాయ సంవేదనము తో [illegible] యునకొనును. అప్పుడు నాట్యానుభూతి లేదు. అప్పుడు 'నాట్యము పరిహసించుట కే' యనిపించును. 'నాట్యమును [illegible] సించి' రని వారు భావించిరి. '[illegible]' అని మీ రుపహాస్యతా భీరువృత్తి నాట్య పరాఙ్ముఖు లయినారు. హృదయక్షోభము పొందినారు. మీరిక నాట్యపరమార్థము గుర్తించి

నారు కదా! "త్రైలోక్యస్యాస్య సర్వస్య నాట్యం భావానుకీర్తనం" "అలం వో మన్యునా!" "విషాదం త్యజత."

"నాట్యము త్రైలోక్యభావానుకీర్తనమె యయినచో నొక రూపకముననె యొక యంకముననె సర్వము గోచరింపవలయును గదా!" అని యందురేమో! వినుడు! నాట్యము నానాభావసంపన్నము. భావములు దేశ- కాల- ప్రవృత్తి- అవస్థాదులచే భిన్న స్వభావములు. కావుననె నాట్యము నానావస్థాత్మక మగును. ఉత్తమాధమమధ్యమ వ్యాపారాత్మక మగును. ఇట్టి నాట్యము భవిష్యత్కాలమున విశ్రాంతిజననము హితోపదేశజననము కాగలదు. ఇట్టి దిది పూర్వప్రయోజనముననె స్వప్రయోజనము.

నాట్యఫలము

క్వచిద్ధర్మః, క్వచిత్క్రీడా, క్వచిదర్థః, క్వచిచ్ఛమః
౩౬. క్వచిద్ధాస్యం, క్వచిద్యుద్ధం, క్వచిత్కామః, క్వచిద్వధః
ధర్మో ధర్మప్రవృత్తానాం, కామః కామోపసేవినాం
౩౭. నిగ్రహో దుర్వినీతానాం, వినీతానాం దమక్రియా
క్లీబానాం ధార్ష్ట్యజననం, ఉత్సాహః శూరమానినాం
౩౮. అబుధానాం విబోధశ్చ, వైదుష్యం విదుషామపి
ఈశ్వరాణాం విలాసశ్చ, స్థైర్యం దుఃఖార్దితస్య చ
౩౯. అర్థోపజీవినామర్థో, ధృతిరుద్విగ్నచేతసాం
నానాభావోపసంపన్నం, నానావస్థాంతరాత్మకం
౪౦. లోకవృత్తానుకరణం నాట్యమేతన్మయా కృతం
ఉత్తమాధమమధ్యానాం నరాణాం కర్మసంశ్రయం
౪౧. హితోపదేశజననం, ధృతి క్రీడా సుఖాది కృత్
దుఃఖార్తానాం, శ్రమార్తానాం, శోకార్తానాం, తపస్వినాం
౪౨. విశ్రాంతిజననం కాలే నాట్యమేతద్భవిష్యతి
ధర్మ్యం యశస్య మాయుష్యం హితం బుద్ధివివర్ధనం
౪౩. లోకోపదేశజననం నాట్యమేతద్భవిష్యతి

నాట్యమున నొకచో ధర్మము, ఒకచో క్రీడ, ఒకచో నర్థము, ఒకచో శమము, ఒకచో హాస్యము, ఒకచో యుద్ధము, ఒకచో

కామమును, పరలోకహిత [illegible] యుండును. ఇవి యన్నియు నానాప్రకార భావములు. ఇచట నున్న ధర్మ్యాదిశబ్దములు తగిన విధముగ స్థాయి-వ్యభిచార్యనుభావములను సూచించును. ధర్మ్య మన్న మాట ఉత్సాహమును సూచించును. క్రీడ యనుమాట హాస్యస్థాయిని [illegible], శమ మనుమాట నిర్వేదాదులను [illegible], హాస్య మనుమాట [illegible], యుద్ధ మనుమాట రౌద్రాదులను [illegible], కామ మనుమాట శృంగారాదులను [illegible], వధ యనుమాట క్రోధ భయము లాగునట్టి [illegible] సూచించును. [illegible] చెప్పినను వాని వానికి తగిన వ్యభిచారి యనుభావములు విభావములు స్వీకరింప వలెను. ఇవి యన్నియు [illegible] విశేషములు. [illegible] [illegible] [illegible] కలుగును.

[illegible] ధర్మప్రవృత్తులకు ధర్మ్య మగుచున్నది. కామ సేవకులకు కామము, [illegible] నిగ్రహము, [illegible] [illegible] [illegible] వారికి ధార్ష్ట్యము కలుగ జేయును, [illegible] [illegible], అపండితులకు విజ్ఞానము, విద్వాంసులకు [illegible], [illegible] విలాసము, దుఃఖపీడితులకు స్థైర్యము, [illegible] [illegible] అర్థము, ఉద్వేగమునొందిన వారలకు [illegible] [illegible]. ఈ నాట్యప్రదర్శన [illegible] లోకవృత్తానుకరణము [illegible] గావున లోకగతము లగు [illegible] యన్నియు నున్నవి. కాని [illegible] మున్నది. లోకము నందుండు ధర్మాదులు [illegible] కావు. అవి యాశ్రయములు కావు. నాట్యము ధర్మాది విషయమున ప్రసిద్ధులయిన రామాదులను శబ్దసారముగ స్వీకరించును. ఇట్టి యీ నాట్య మీ యా భావములు కల ప్రేక్షకులకు యథోచితముగా విశ్రాంతి కలుగ జేయును.

నానాభావములు కల నానావస్థాంతరములు కల నాట్యము లోకవృత్తానుకరణముగా నిరూపించితి నని బ్రహ్మ యనుచున్నాడు. ఉత్తములు అధములు మధ్యములుగా నున్న మానవుల కర్మల నాశ్రే

యించి నాట్య ముండును. నాట్యము ధృతి—క్రీడా—సుఖాదులు కలుగ జేయును. హిత ముపదేశించును. ప్రేక్షకులలో గొందరు వ్యాధ్యాదుల వలన గలిగిన దుఃఖముతో నుందురు. కొందరు మార్గ ఖేదము వలని శ్రమతో నుందురు. కొంద రిష్టవియోగ కృత శోక ముతో నుందురు. ఇట్లు దుఃఖాదులచే పీడితులగు వారల కందరకు నాట్యము విశ్రాంతిజననము కాగలదు. నిరంతరము కృచ్ఛ్రచాంద్రాయణాది వ్రతము లాచరించి దౌర్బల్యమున పరిఖిన్న హృదయు లగు తాపసులకు నిది విశ్రాంతిజనన మగును. వారి వారి దుఃఖప్రసంగములను నాట్యము నశింపజేయును. దుఃఖము పోగా వారలకు తగిన సుఖమున ధృత్యాదు లుదయించును. కేవల మిది యింతమాత్రమె కాదు. కాలాంతరమున గూడ పరిపాకమున సుఖముగా నుపదేశించును. దుఃఖితులకు దుఃఖశాంతి, సుఖసంపాదనము, కాలాంతర సుఖలాభము ప్రయోజనము. అదుఃఖితులు సుఖాతిశయము కల వారుందురు కదా! వారలకు లోకవృత్తమును ధర్మాద్యుపాయవర్గమును నాట్య ముపదేశించును. నాట్యము గురువు వలె నుపదేశింపదు. బుద్ధివృద్ధి కలుగ జేయును. యోగ్యప్రతిభ నందించును. దుష్టప్రతిభ కలుగదు. నాట్యము హితప్రతిభను కూర్చును.

నాట్యము ధర్మ్యము. ధర్మము నెన్నడు విడనాడదు. నాట్యము యశస్కరము. ఆయుష్కరము. ఆయుర్వృద్ధిహేతువు లయిన యాచారములకు ఆయు వని వ్యవహారము. అందిది సాధుకారి కావున దుఃఖితుల కదుఃఖితుల కిది యుపాదేయము. దుఃఖము శారీరము మానసము నగును. శారీరదుఃఖమును దైవకృతము స్వయంకృతము నగును. ఇట్టి వన్నియు నాట్యమున పరాస్తము లగును. నాట్య మన్నివిధముల లోకోపదేశజననము. నాట్య మిట్లె కాగలదు.

నాట్యమహార్థము

న తచ్ఛాస్త్రం, న తచ్ఛిల్పం, న సా విద్యా, న సా కలా
౧౧. న స యోగో, న తత్కర్మ నాట్యేఽస్మిన్ యన్న దృశ్యతే

నాట్యము సప్తద్వీపగత భావానుకీర్తనము. ఇందు హృదయగోచరము గాని దెందును లేదు. నాట్యమున శాస్త్ర మున్నది. శిల్ప

మున్నది. విద్య యున్నది. కళ యున్నది. యోగము నున్నది. కర్మ యున్నది. సర్వ మున్నది. [illegible] కల్పింప వలెను. [illegible] అనుకరణములను [illegible] కదా ! [illegible] విశ్రాంతిదినము.

[illegible]
[illegible]

[illegible] నాట్యము [illegible] కల్పిం [illegible] మగును. [illegible] వృత్తము [illegible] కదా ! [illegible] (భరత ప్రజ్ఞా నాదులు) వృత్తాంతములును [illegible] నాగునా. [illegible] కుటుంబులు బ్రహ్మర్షులును [illegible] యందరి వృత్తాంతములను [illegible] శత్రువుతో యుండు వర్తనము లుండుట లేదు. ప్రశస్తులు వర్తనము లగు చున్నారు. మీ రిది మీకు ప్రత్యాదేశమని భావింపరాదు.

యోఽయం స్వభావో లోకస్య సుఖదుఃఖసమన్వితః
[illegible] సోఽఙ్గాద్యభినయోపేతో నాట్యమిత్యభిధీయతే

సుఖదుఃఖాత్మకమగు నీ లోకస్వభావ మంతయు ఆంగి కాద్యభినయ సముపేతమై నాట్యమని పిలువబడుచున్నది. సుఖము, దుఃఖ మేది యయినను, ప్రత్యక్షముగ ననుభవించినను, నాట్యమున లోకవిలక్షణముగ నగోచరించును. సర్వసాధారణముగ భాసించును. స్వాత్మీయముగ భావ్యమానమగును. విచిత్ర సుఖరూపముగ నుండును. సుఖాదు లన్నియు సంవిత్స్వభావములు కదా ! ఈ సుఖాదు లన్నియు

అంగాద్యభినయోపేతములై ప్రతీతి గోచరము లగును. అంగాభినయము లనుట ఆంగికాభినయ మని భావము. ఆంగికాభినయములు కేవల మంగసంకేతరూపములు కావు. అదియొక చేష్టాభాష. అవి భావరూపములు. రత్యాదుల విలక్షణాస్వాద మనెడు ప్రతీతిలో నుపయోగించునవి. రత్యాదుల యాభిముఖ్యము కలుగ జేయునవి. అందు నన యభినయము లని వాని పేరు. వీనిచే నాట్యార్థము సముపస్థిత మగును. సంవిద్దర్పణమున సంక్రాంత మగును. ఏతాదృశార్థమె నాట్యము. నటనీయము, నర్తనీయము. నర్తనము. ఇది హృదయ ప్రతీతిని పొందదగినది. హేయోపాదేయ వ్యుత్పత్తి ఫల మనునది యనంతరభావి. ఈ యంశము మరల విస్తృతము కాగలదు. ఇట్టి నాట్యమున వైముఖ్యము వైమత్య మేమాత్రము యుక్తము కాదు.

౧౭. వేదవిద్యేతిహాసానా మాఖ్యాన పరికల్పనం
వినోదకరణం లోకే నాట్యమేతద్భవిష్యతి

౧౮. శ్రుతి స్మృతి సదాచార పరిశేషార్థ కల్పనం
వినోదజననం లోకే నాట్యమేతద్భవిష్యతి

వేదములు, విద్యలు, ఇతిహాసములు, ఆఖ్యానములు నాట్యమున పరికల్పితము లగును. నాట్య మట్లు నిర్మించి విశ్వమున వినోదము కూర్చునది కా గలదు. వేదములు, స్మృతులు, సదాచారములు, ఇంకను పరిశిష్టము లగు విశేషముల నన్నిటిని నాట్యము నిబంధించును. ఇట్టి యీ నాట్యము లోకమున వినోద మాధానింప గలదు.

మండప యజనము

ఇట్లు బ్రహ్మ సామముతో విఘ్నముల దూరీకరించి నాడు. విరూపాక్షాదు లిక విఘ్న మాపాదింప దలచ లేదు. విఘ్నములుత్పాదితము లయినవి. అయినను దివ్యనిదేశ మమోఘము కావున, నాట్యమండపము నందు నియుక్తము లయిన దేవతాంశము లచట సన్నిధానముతో నున్నందున యజన మొనరించుట యావశ్యక మని బ్రహ్మ భావించెను. ఆ సమయమున దేవతల నందరను పిలిచి బ్రహ్మ యిట్లనెను.

"క్రియతామస్య విధివద్యజనం నాట్యమండపే"

ఇప్పుడు యథావిధిగా నాట్యమండపమున యజన మొనరింపుడు. మంత్రములతో హోమములతో బలులిండు! బలి=విచిత్రవర్ణములు కల తండులాదుల రచనావిశేషము. హోమము లాచరింపుడు! భక్ష్య భోజ్య పానీయములతో పూజ లాచరింపుడు! ఇవి యన్నియు సౌందర్య సంపాదకములు. "శోభాప్రధానం హి నాట్యే సర్వం."

౪౯. మర్త్యలోకేఽప్యయం దేవః శుభాం పూజామవాప్స్యతి
అపూజయిత్వా రంగం తు నైవ ప్రేక్షా ప్రవర్తతే

మానవలోకమున గూడ నీ నాట్యవేదము శుభపూజ పొందగలదు. రంగము పూజింపక నాట్యప్రయోగము ప్రవర్తితము కారాదు. నాట్యమండపము భూలోకమున ప్రతిష్ఠితము కాగా స్వాంశములతో దేవత లవతరింతురు. పూజలు పొందుదురు. దేవతలు దేవపూజ చేయుటలో నిదియె ఫలము. శ్రేష్ఠు లాచరించు దాని నితరజను డాచరించును. దేవానుష్ఠితాచారమును లోక మనువర్తించును. లోకము సదాచార మనువర్తింపక పోవుట యుక్తము కాదు. రంగము పూజింపక ఎవరేని నాట్యప్రయోగ మాచరించిన వారి జ్ఞానము నిష్ఫల మగును. వారు పశుజన్మ పొందుదురు. లౌకికపారలౌకిక ప్రత్యవాయములు వారలకు గలుగును.

౫౦. యజ్ఞేన సమ్మితం హ్యేతద్రంగ దైవత పూజనం
తస్మాత్సర్వప్రయత్నేన కర్తవ్యం నాట్యయోక్తృభిః

ఈ రంగదైవత పూజన మనునది యజ్ఞసమ్మితము. కాన నాట్యప్రయోక్త లగువా రవశ్యముగా సర్వవిధముల రంగపూజన మొనర్ప వలెను. నర్తకుడు కాని అర్థపతి కాని రంగపూజ చేయకున్నను, ఇతరులచే చేయింప కున్నను అభ్యుదయము పొందజాలడు. యథావిధి రంగపూజనము కావించినచో ప్రత్యవాయము పోవుటయె కాక ఐహలౌకిక ధన మాన ప్రసిద్ధి లాభము కల్గును. పారలౌకిక ప్రయోజనమును గలుగును.

పూ జా ఫ ల ము

౫౧. యథావిధి యథాదృష్టం యస్తు పూజాం కరిష్యతి
స లప్స్యతే శుభానర్థాన్ స్వర్గలోకం చ యాస్యతి

యథావిధిగా శాస్త్రములందు గోచరించు విధానమున నాట్య మందిరపూజ సల్పు నాతడు శుభార్థముల పొందును. దేహాంతమున స్వర్గ మనుభవించును. – బ్రహ్మ యిట్లు పలికి, భరతమునితో – “నీవు సర్వదేవతలతో రంగపూజ యొనర్పు” మని చెప్పెను. నాట్యాచార్యుడు సర్వకర్త. ఆతనికె దేవయజనమున నధికార మున్నది. ఆతనికె ఫలలాభ మున్నది. అర్థపతి యగు ప్రవర్తయితకు (ప్రవర్తింపజేయువానికి) ప్రయోక్తృత్వము లభించును.

పరశివుడు మహానటుడు. నాట్యస్రష్ట. బ్రహ్మ నాట్యవేదప్రవర్తకు డయిన యాదిగురువు. నాట్యావిర్భావసమయము త్రేతాయుగము. నాట్యావసరము గుర్తించిన వా డింద్రుడు. భరతముని నాట్యాచార్యుడు. అప్సరసలు, భరతపుత్రులు నాట్యప్రయోగ మొనరించినవారు. విరూపాక్షాదులు విఘ్నవిధాతలు. జర్జరప్రయోక్త దేవేంద్రుడు. విశ్వకర్మ నాట్యవేశ్మ నిర్మాత. త్రైలోక్యభావానుకీర్తనము నాట్యము. నాట్యఫలము రససిద్ధి.

నా ట్య యో గ ము

“కవి బ్రహ్మ వలె, ప్రయోజయిత దేవేంద్రుని వలె, నాట్యాచార్యుడు భరతుని వలె, నటులు కోహలాదుల వలె, సుకుమారోపకరణ మప్సరసల వలె, వాద్యవిదుడు స్వాతి వలె, గీతజ్ఞుడు నారదుని వలె, నుండవలె” నని యాత్రేయాది మునులు గుర్తించిరి. “నాట్యమండపము సురక్షితముగా నుండవలెను. ప్రయోగకాల మింద్రోత్సవ సదృశము కావలెను. సామాజికులు ప్రశాంతరాగద్వేషులు కావలెను. నాట్యప్రయోగము దేవతా పూజన పూర్వకముగా నుండవలెను.” ఈ సంగ్రహార్థము మునుల కవగత మయినది. రంగపూజ యెట్టిదో? నాట్యశాలలోని క్రియల స్వరూప మేమో? దేవత లెట్లని మనస్సుతో సంపన్నము చేసికొనగలరు. భవిష్యత్కాలమున మానవులు నాట్యశాలలో నాచరింప వలసిన విధు లేవియో? అతీతములం దుపదేశ మట్లుండనీ!

నాట్యమండపము

౫౨. [illegible]

[illegible]

"నాట్యయోగమునకు నాట్యమండపము [illegible]. దానిలక్ష [illegible]

[illegible]

[illegible] ప్రశ్న [illegible]

[illegible]

౫౩. [illegible]

[illegible]

గృహ [illegible]

సంపన్న [illegible]

[illegible]

ములు [illegible]

[illegible]

[illegible]

[illegible]

విశ్వకర్మ నిర్మాణము

౫౪. ఇహ ప్రేక్షాగృహం దృష్ట్వా ధీమతా విశ్వకర్మణా

త్రివిధః సన్నివేశశ్చ శాస్త్రతః పరికల్పితః

విశ్వకర్మ ధీమంతుడు. [illegible] ప్రేక్షాగృహము భావించి నాడు. శాస్త్రానుసారముగ త్రివిధసన్నివేశము కల్పించినాడు. వికృష్ట మండపము, చతురస్రమండపము, త్ర్యస్రమండపము అని నాట్యమండ పము మూడు విధములు. ఇవి ప్రమాణానుసారముగ జ్యేష్ఠము, మధ్యమము, అవరము అని మూడువిధములు.

౧. నూటయెనిమిది హస్తముల ప్రమాణ మున్నదో జ్యేష్ఠ ప్రమాణక మయిన నాట్య మండపము.

౨. అరువది నాలుగు హ_స్తముల ప్రమాణ మున్నచో మధ్యమ నాట్యమండప మగును.

౩. ముప్పది రెండు హ_స్తముల ప్రమాణ మున్నచో అవర మగు నాట్యమండప మగును.

ఈ నాట్యమండప విధాన మిట్లున్నది కావున అనువాదముగా గు_ర్తింప వలెను. ఇవియె యుపయోగు లని కాదు. ఇంకను శాస్త్రము లం దష్టాదశభేదములు గోచరించును. అవి యీ నా డుపయో గించునో! అయిన సంప్రదాయావిచ్ఛేదమునకు గు_ర్తింతుము. ఒకప్పు డొక డుపయోగము పొందును. దేవతలకు జ్యేష్ఠమండపము, రాజు లకు మధ్యమము, ఇతరుల కితరమును విహితమును.

మ ధ్య మ ము ప్ర శ _స్త ము

౫౫. ప్రేక్షాగృహాణాం సర్వేషాం ప్రశస్తం మధ్యమం స్మృతం
తత్ర పాఠ్యం చ గేయం చ సుఖశ్రావ్యతరం భవేత్

ప్రేక్షాగృహము లన్నిటిలో మధ్యమము ప్రశ_స్తము. అందే పాఠ్యము గేయము సుఖముగా వినుటకు శక్య మగును. బాగుగా వినబడును. ప్రేక్షాగృహము లన్నియు వికృష్టములు చతురస్రములు త్ర్యస్రము లని మూడువిధములు. ప్రేక్షాగృహముల కన్నిటికి విశ్వ కర్మ ప్రమాణ లక్షణములను విశదము చేసినాడు. నాయక ప్రతి నాయకులు దేవాసురప్రాయులై. డిమ మనెడు రూపకములో నార భటీ ప్రయోగ ముండును గావున రంగపీఠము వి_స్తీర్ణముగా నుండుట యావశ్యకము. డిమములోని వ్య_క్తుల పరిక్రమణములు దీర్ఘకాల తాల ప్రమాణములతో నుండును.

నాట్యగృహ మాకారమును బట్టి వికృష్ట— చతురస్ర— త్ర్యస్ర ములుగా నుండును. ప్రమాణమును బట్టి జ్యేష్ఠమధ్యావరములుగా నుండును. ఒక్కొక్కటి మూడువిధము లగునని భావము. ప్రమాణ మునందు హ_స్తప్రమాణ మని దండప్రమాణ మని ప్రమాణములు రెండు విధములు గావున; ప్రమాణానుసారమున నాట్యగృహమును మఱల రెండువిధములుగా భావింప వచ్చును. కాగా మొ_త్తము పదు నెనిమిది నాట్యగృహము లూహింప దగియున్నవి.

౧. వికృష్టము	జ్యేష్ఠము	హస్తప్రమాణ	రూపము
౨. చతురస్రము	,,	,,	,,
౩. త్ర్యస్రము	,,	,,	,,
౪. వికృష్టము	,,	దండప్రమాణ	,,
౫. చతురస్రము	,,	,,	,,
౬. త్ర్యస్రము	,,	,,	,,
౭. వికృష్టము	మధ్యమము	హస్తప్రమాణ	,,
౮. చతురస్రము	,,	,,	,,
౯. త్ర్యస్రము	,,	,,	,,
౧౦. వికృష్టము	,,	దండప్రమాణ	,,
౧౧. చతురస్రము	,,	,,	,,
౧౨. త్ర్యస్రము	,,	,,	,,
౧౩. వికృష్టము	కనిష్ఠము	హస్తప్రమాణ	రూపము
౧౪. చతురస్రము	,,	,,	,,
౧౫. త్ర్యస్రము	,,	,,	,,
౧౬. వికృష్టము	,,	దండప్రమాణ	,,
౧౭. చతురస్రము	,,	,,	,,
౧౮. త్ర్యస్రము	,,	,,	,,

హస్తప్రమాణ మధ్యమము లగుచు వికృష్ట చతురస్ర త్ర్యస్రముల స్వరూపము స్పష్టముగా తెలియ వలయుచున్నది. అణు — రజ — వాల — లిక్షా — యూకా — యవ — అంగుల — హస్త — దండములు ప్రమాణము లందలి విభాగములు.

౮ అణువులు	౧ రజము
౮ రజములు	౧ వాలము
౮ వాలములు	౧ లిక్ష
౮ లిక్షలు	౧ యూక
౮ యూకలు	౧ యవము
౮ యవములు	౧ అంగులము

౨౪ అంగులములు ౧ హస్తము
౪ హస్తములు ౧ దండము.

ఈ ప్రమాణముల ననుసరించి నిర్ణయము తెలియ నగును.

౫౬. చతుష్షష్టిం కరాన్ కుర్యాత్ దీర్ఘత్వేన తు మండపం
ద్వాత్రింశతం చ విస్తారాన్మర్త్యానాం యోజయేదిహ

ఈ చెప్పిన ప్రమాణవిధి ననుసరించి నాట్యమండపాకారమును నిర్ణయించుకొనవలయును. మానవుల నాట్యమండపము పొడవు ౬౪ హస్తములు. వెడల్పు ౩౨ హస్తములు. జ్యేష్ఠమానము కల నాట్యమండపమున మానవులకు నాట్యప్రయోగ సౌకర్య ముండదు. మండపనిర్మాత లింత కతిరిక్తముగా నాట్యమండపము నిర్మింపరాదు. ప్రమాణాతిరిక్తముగా నిర్మించి నందున ప్రయాసమె కాని ప్రయోజనము లేదు.

నా ట్యా భి వ్య క్తి

౫౭. యస్మాదవ్యక్తభావం హి తత్ర నాట్యం ప్రవేదితి
మండపే విప్రకృష్టే తు పాఠ్యముచ్చరితస్వరం
అనభివ్యక్తవర్ణత్వాద్విస్వరత్వం ప్రవేదితి

నాట్యమండపమున నాట్యాభివ్యక్తిని ముఖ్యముగా పరిశీలింపవలెను. అధికప్రమాణమునందు నాట్య మవ్యక్త మగును. అత్యంత న్యూన ప్రమాణమునను సముచితముగా నుండదు. మధ్యమ మన్నిటి కనుకూలము. ఇతరము లేల? (ప్రకర్షః=ప్రకృష్టం. తదతిక్రాంతో విప్రకృష్టః) విప్రకృష్టమండపములో నుచ్చరిత మయిన పాఠ్యము వర్ణములు విశదముగా విన్పింప నందున విస్వరత్వము పొందును. నాట్యమున పాఠ్యమనునది శరీరము. దగ్గరగా నున్నవారికే పాఠ్యము విశేషముగా నుపతాపక మగుటయె విస్వరత. ఉచ్చరితము: "ఉచ్చం కృత్వా చరితః అతిక్లేశేన సంపాదితః స్వరః" ఎంత బిగ్గరగా నున్నను దూరాన నున్న సామాజికులకును విస్వరముగనె యుండును. అందలి వర్ణములు వ్యక్తములుగా నుండవు. అది యనాకర్ణనీయ మగును. పాఠ్య మనిస్సరణధర్మ మగును. అట్టులేని యీ ప్రదేశమున నితరశబ్దములు లేనందున పాఠ్యము విస్వరమె యగును. అల్పమండపమున

సుచ్ఛరిత మయిన నాట్య మనునాగరికరూప మయిన మనుస్సాళ్ళను తెలుగిదు గాపున స్వానుభావమున్నదని లేని దగును. ఆనునాగరిక మనునది స్వాభావమునకు దూరమగును. కేవలము నాట్యము విస్తార మగుట కాదు. కేవలము నాట్య మార్గమును నిర్ణయింపవలెను.

౨౧. విప్రకృష్టే తు ... పాఠ్యముచ్చరితస్వరః
న శ్రోష్యతి ... [illegible] ... శ్రేష్ఠం పరం
౨౨. ప్రేక్షాగృహాణాం సర్వేషాం తస్మాన్మధ్యమమిష్యతే
యస్మాత్పాఠ్యం చ గేయం చ తత్ర శ్రవ్యతరం భవేత్

విప్రకృష్టరంగమున [illegible] కాదు. ఆశ్చర్యమునకు మంటపము నిర్ణయమగును. నాట్యమండపము నందు ప్రేక్ష మయినచో నానావస్థలు సంబంధమును తెలుపు ముఖ్యగతి భావ మాత్రమంత మనోజ్ఞ మగును. ముఖ్యగతి మయిన భావ మనునది యనుభావ రూపము. నానావస్థలు ముఖ్యగతియు నయిన యనుభావములు. అట్టి భావము స్పష్టము [illegible] మనుష్యదృష్టికి గోచరమగును. మరియు ప్రతిక్షణ భావము [illegible] స్పష్టతరము [illegible]. ఇది యంతయు విప్రకృష్టమంటప మందలి స్థితి. చిన్న మండపమునందైనను గాఢ ముఖభావము "[illegible]" అని [illegible] దృష్టికి [illegible]. కావున ప్రేక్షాగృహము [illegible] మధ్యమ మంటపము నుండవలెను. మధ్యమ మంటపమునందు ప్రయోగ మగు నాట్యము శ్రవ్యతరముగా నుండును. తదనురూపప్రమాణము [illegible] మయిన గీతము నాట్య మును మధ్యమము నందే శ్రవ్యతరముగ నుండును.

ప్రయోగక్రమ మంతయు నిట్లున్నది. శాస్త్రప్రమాణ మనుస రించి యీ విధి నిరూపింప దగును. ఆదియు బాగుగా నుపకారి కాకున్న దండసమాశ్రయమును చూడ దగును. ఒకొక్కప్పుడు ప్రేక్షకులు దివ్యప్రకృతు లుందురు. వారి భావానుసారమున పరిశీలించు నప్పుడు కొన్ని విభేదము లుండవచ్చును. వీని నన్నిటిని పరిశీలింప ప్రేక్షా గృహము— విప్రకృష్టము, చతురస్రము, త్ర్యస్రము— అని మూడు విధము లగుటను ప్రయోక్తలు గుర్తింప వలసి యున్నది.

మానససృష్టి

౬౦. దేవానాం మానసీ సృష్టిః గృహేషూపవనేషు చ
యత్నభావాద్వినిష్పన్నాః సర్వే భావా హి మానుషాః
తస్మాద్దేవకృతైర్భావైః న విస్పర్ధేత మానుషః

గృహములు కాని యుపవనములు కాని దేవతలకు సర్వము మానససృష్టిగా నిష్పన్న మగును. వారి మనస్సు సత్వబహుళము. సృష్టివ్యాపారములం దా మనస్సు సర్వరూపవ్యాపి. పరిమిత విభాగములు కల గృహములు కాని వివిక్తములు వితతము లయిన యుద్యానములు కాని మనస్సత్వముననె వారు నిర్మింప గలరు. వారలకు మండపనిర్మాణ మేమి కథ? మానుషులు రాజసప్రకృతులు. వారి సత్వ మట్టిది. వా రన్నిటిని యత్నమున సాధింప వలసి యున్నది. దేవవిధానములతో మానవు డెన్నడు విస్పర్ధింప గూడదు.

మానవమండపము

మానవుల ప్రేక్షాగేహ లక్షణ మిట్లుండును. నాట్యప్రయోజకు డగు విచక్షణుడు ముందుగా భూ విభాగమును పరీక్షింప వలెను. హేయ మెట్టిదో? ఉపాదేయ మెట్టిదో పరిశీలింప వలెను. పిమ్మట వాస్తుప్రమాణము ననుసరించి ప్రారంభింప వలెను. స్వభావసిద్ధముగా గోతులతో దిబ్బలతో నున్న భూమి యుక్తముగా నుండదు. స్థిరముగా చలింపనిదిగా నుండ వలెను. చవుడు లేనిది కృష్ణగౌర మగు మన్ను కలది యగు భూమి నాట్యమండపమునకు తగి యుండును. ఇట్టి భూమిని ప్రథమమున శోధనము చేయవలెను. శోధన మనునది భూమిపై నుండు అశుచిపదార్థములను తొలగించుట కుండపెంకులు చిల్లపెంకులు లేకుండ చేయుట. పిమ్మట బాగుగా నాగలితో దున్ని ఎముకలు మేకులు కపాలములు తృణగుల్మములు బండరాళ్లు తీసివేయ వలెను. ఇది యంతయు బాహ్యాభ్యంతర భూమి శుద్ధి.

సూత్రగ్రహణము

పుష్యనక్షత్ర యోగమును సరిచూచుకొని పిష్టరంజనము కల శుక్లసూత్రమును పట్ట వలెను. చర్మకృత మయిన మానసూత్రము

(కోలాహలము) కలగును. గ్రంథులు లేకుండునట్లు సూత్రము చూచినట్టి తెగిపోకుండునట్లు శ్రద్ధ వహించవలెను.

> ౨౭. అర్ధచ్ఛిన్నే భవేత్ సూత్రే స్వామినో మరణం ధ్రువం
> త్రిభాగచ్ఛిన్నయా రజ్జ్వా రాష్ట్రకోపో విధీయతే
>
> ౨౮. ఛిన్నాయాం తు చతుర్భాగే ప్రయోక్తుర్నాశ ఉచ్యతే
> హస్తాత్ ప్రభ్రష్టయా వాపి కశ్చిత్త్వపచయో భవేత్

సూత్రము సావధానముగా పట్టవలెను. దానిని జారనీయరాదు. ప్రయత్నపూర్వకముగా సూత్రము పట్టవలెను. ఈ నియమమును కేవలము ప్రారంభమునందు మాత్రమే కాదు. సర్వకాలములయందు నిశ్చయముగా పాటింపవలెను. సూత్రమధ్యమున తెగినచో స్వామికి మరణము ప్రాప్తించునని చెప్పుదురు. మూడవ భాగమున తెగిన యెడల రాష్ట్రమునకు కలహము కలుగును. నాల్గవ భాగము తెగినచో ప్రయోక్తకు నాశము కల్గును. చేతి నుండి జారిన నష్టము కలుగును. కావున సూత్రగ్రహణము సావధానముగ నప్రమత్తముగ నుండవలెను. నాట్యగృహమును కొలతను సావధానముగా నిర్ణయించుట భద్రమిది. ముహూర్తము తిథి వార నక్షత్ర కరణములను సావధానముగా పరీక్షింపవలెను. బ్రాహ్మణులకు తర్పణ మొనరించి పుణ్యాహవాచనము చేసి శాంతిజలము నంతటను ప్రోక్షించి సూత్రమును ప్రసారము చేయవలెను.

రంగశీర్షము

> ౨౯. చతుష్షష్టికరాన్ కృత్వా ద్విధా భూమిం విభాజయేత్
> పృష్ఠతో యో భవేద్భాగో ద్విధాభూతస్య తస్య తు
> సమమర్ధవిభాగేన "రంగశీర్షం" ప్రకల్పయేత్

సూత్రప్రసారణమున నొనర్పవలసిన విధాన మిదియే! అరువది నాలుగు హస్తముల పరిమితమైన భూమిని రజ్జువుతో కొలుచుట మొదట కర్తవ్యము. పిమ్మట చతుష్షష్టి హస్త పరిమితమయిన భూమిని రెండుగా విభాగింప వలెను. అప్పుడు ముప్పదిరెండు హస్తముల పరిమితి కల భాగములు రెండు కలుగును. అందు పృష్ఠభాగమును రెండుగా విభాగించునది. సామాజికుల కభిముఖముగా యుండు

ప్రయోక్తృ పృష్ఠభాగమునకు 'పృష్ఠము' అని పేరు. అందు షోడశ హస్త పరిమితము లయిన రెండు భాగములలో పృష్ఠగత మయిన భాగమును మరల సగముగా విభజించునది. అప్పు డష్టహస్త పరిమిత మగు భాగము లభించును. ఈ భాగమును ప్రేక్షాగృహమున 'రంగశీర్షము' అని నిర్ణయించునది. రంగశీర్షమే రంగశిరస్సు. ప్రవేశించు పాత్రల కిది యంతఃస్థానము. నాట్యమండప సూత్రాగస్థుని వలె (స్త్రీకిల పడుండు నాడు) నుండును. ఇందు శిరోభాగము అష్ట హస్తము. దాని వెనుక షోడశ హస్త పరిమిత మయిన నేపథ్యగృహమును నిర్మించి కొనునది. నేపథ్యగృహము దైర్ఘ్యమున షోడశ హస్తము, విస్తారమున ద్వాత్రింశత్కరముగా నుండును. రంగపీఠ నిర్మాణములో భావభేదము లున్నవి. కాని రంగపీఠము కూడ వికృష్ట ముగా నుండవలయు ననియే భరతుని భావము. ప్రేక్షాగృహమునకు పృష్ఠభాగమున నేపథ్యగృహ ముండును. ఇది నటీనటుల వేష భూషా సజ్జీకరణమునకు సముచిత మయిన స్థానము. ఇందు జరుగు వేష భూషా వ్యవహారములు సామాజికులకు గోచరములు కావు. ఒకప్పుడు నేపథ్యము నందలి వార్తాలాపము గోచర మగుట కలదు.

మండపనివేశము

ఇట్లు యథావిధిగా విభాగములు నిర్ణయించిన పిమ్మట, శుభ నక్షత్రమున మండపనివేశము చేయ వలెను. సర్వవాద్యములతో సర్వమంగళములతో స్థాపనము చేయవలయును. అనిష్టముల పరిహరింప వలెను. కలావినోద విధానముల నంగీకరింపని వారిని దరి చేర నీయ రాదు. జైనసాధువులను సన్న్యాసులను వికలాంగులను నాస్తికపరివ్రాజకులను అటు రానీ రాదు. ఆ రాత్రి నానాభోజన పదార్థములతో బలి జరుప వలెను. తూర్పున శుక్లాన్నము, దక్షిణమున నీలాన్నము, పశ్చిమమున పీతాన్నము, ఉత్తరమున అరుణాన్నములతో పూజ నిర్వహింప వలయును. ఈ పూజావిధానము ఇటుకలు పేర్చుటకు పూర్వము జరుగును. స్నానవిధి యనంతరము ఇష్టకాస్థాపనమున నిది నియత మయిన విధానము.

బలివిధానము

౫౪. యాదృశం యస్య యద్వర్ణం తు దైవతం పరికల్పితం
తాదృశస్తత్ర దాతవ్యో బలిస్తుంభ్రమపురస్కృతః

ఏదిక్కు లోని దేవత ఏవిధముగా వర్ణింపబడునో గుర్తించి ఆ దేవతాస్వరూపము నెఱింగి పూజావిధానమును మంత్రపురస్కృతముగా నిర్వహింప వలెను. ఈ చెప్పిన సంతయు వ్యాపక మయిన విధి. సంగపూజావిధానము లోని మంత్రములనే యుచితము నుపయోగించుట యున్నది. స్థాపన సమయమున బ్రాహ్మణులకు ఘృతపాయసము నర్పింప వలెను. బ్రాహ్మణతర్పణ మనునది కేవలము మనుష్యక్రమమునందే కాదు. స్థాపనము సందర్భ విశేషము. రాజునకు మధుపర్క మీయ వలెను. కర్షకులకు కల్లుపన్న మిష్టముగ నర్పింప వలెను. మూలా నక్షత్రమున స్థాపనము, అనురాధ ముహూర్తమున స్థాపన మొనరించి యనంతరము భిత్తికర్మ ప్రారంభింప వలెను. భిత్తికర్మ – స్తంభస్థాపనము. క్రమముగా నాచరింప దగినవి. నాట్యాచార్యుడు త్రిరాత్ర ముపోష్యుడై యుండి నియమములు నిర్వహించి శుభ సూర్యోదయమున స్తంభములు స్థాపింప వలెను. స్థాపన మనునది యుచ్ఛ్రయణము పైకెత్తుట. మొదటిది బ్రాహ్మణస్తంభము. ఆగ్నేయకోణమున ప్రతిష్ఠిత మగును. రెండవది క్షత్రియ స్తంభము. మూడవది వైశ్య స్తంభము. నాల్గవది శూద్ర స్తంభము. కనక తామ్ర రజతాయసము లను నాలుగు స్తంభముల మూలము లందుంచ వలెను. స్వస్తిపుణ్యాహఘోషములతో జయశబ్దములతో పుష్పమాలా పురస్కృతముగా స్తంభస్థాపన మొనర్ప వలెను. గోదక్షిణ వస్త్రదానము లొసర్చి బ్రాహ్మణ తర్పణము చేయ వలెను. స్తంభస్థాపన సమయమున దోషములు లేకుండు నట్లు సమీక్షింప వలెను. అచల మకంప్య మచలితముగా నుండునట్లు స్తంభస్థాపనము చేయుట యుక్తము.

స్తంభస్థాపనము

౫౫. అప్రవృత్తిరభక్ష్యా చలనే పతనే మృతిర్భయం
కంపనే పరచక్రాత్తు భయం భవతి దారుణం
దోషైరేతైర్విహీనం తు స్తంభముత్థాపయేచ్ఛివం

చలనము వలనము కంపన మని స్తంభస్థాపనమున మూడు దోషములు. స్థాపన సమయమున స్తంభము చలించు నేని దేశమున వర్షము లుండవు. వలనము (తిరుగుడు) ఉన్నచో మరణభయ మున్నది. కంపన మున్న నితరుల వలని దారుణభయ ముప్పతిల్లును. ఈ దోషములు లేకుండు నట్లు స్తంభస్థాపనము చేయ వలయును. ఒక నియతస్థానములో నుండవలసిన స్తంభము స్థానాంతరమున నుండ కుండు నట్లు పరిశీలించుట, కూర్చిన స్థానమున శిథిలము కా కుండు నట్లు చూచుట, యావశ్యక మగు చున్నది. ఏ దోషము లేకుండు నట్లుగా స్తంభ సముత్థాపనము శుభముగా నొనర్ప వలసి యున్నది.

బ్రాహ్మణస్తంభ స్థాపనసమయమున బ్రాహ్మణునకు గోదాన మొనర్ప వలెను. ఇతర స్తంభస్థాపనమున కర్మకరుల కందరకు భోజన సమారాధనము చేయవలెను. నాట్యాచార్యుడు మంత్రపూతముగా నన్ని యొనర్చి, సర్వవిధ మంగళవాద్య సహితముగా యథాన్యా యము స్తంభప్రతిష్ఠ చేయవలెను. అట్లొనర్చి ప్రణవ నమస్కార మధ్యవర్తి యగునట్లుగా దీని పలుక వలయును.

ఉ.ర. "యథాచలో గిరిర్మేరుః హిమవాంశ్చ మహాబలః
జయావహో నరేంద్రస్య తథా త్వమచలో భవ !"

మహామేరువు వలె హిమవంతుని వలె నీ వచలముగా నుండి నరేంద్రునకు జయము కూర్పుము! "త్వమచలో భవ!" ఇట్లు పలికి స్తంభద్వారమును భిత్తిని (గోడ) నేపథ్యగృహమును యథావిధిగా సిద్ధము చేయవలెను. వాస్తువిద్యావిదులు నిర్దేశించు విధానముల సావధానముగ సమీక్షింప వలెను.

మత్తవారణి

ఉ౯. రంగపీఠస్య పార్శ్వే తు కర్తవ్యా మత్తవారణీ
చతుస్తంభసమాయుక్తా రంగపీఠప్రమాణతః

౭౦. అధ్యర్ధహస్తోత్సేధేన కర్తవ్యా మత్తవారణీ
ఉత్సేధేన తయోస్తుల్యం కర్తవ్యం రంగమండపం

రంగపీఠ పార్శ్వము నందు మత్తవారణిని కూర్పవలెను. పార్శ్వమునం దనుట రెండు పార్శ్వములందును మత్తవారణి

యుండవలెను భాగము. రంగపీఠ ప్రదేశమునకు మత్తవారణి నాలుగు స్తంభములతో నుండవలెను. మత్తవారణి పొడవు హస్తము ఎత్తుగా నుండవలెను. మత్తవారణి [illegible] [illegible] రంగపీఠముతో సమముగా నుండవలెను. మత్తవారణి [illegible] [illegible] [illegible] నుండవలెను. [illegible] [illegible] [illegible] చేయవలెను. [illegible] [illegible] సంబంధించి యున్న భూతాత్మ [illegible] [illegible] కదా! [illegible] కలవారు స్తంభములను [illegible] నుండవలెను. ఇట్లు [illegible] మత్తవారణి [illegible] నుండవలెను.

[illegible] [illegible] [illegible] మత్తవారణి [illegible] [illegible] [illegible] చేసెను. [illegible] [illegible] [illegible] నాలుగు స్తంభములతో మత్తవారణి [illegible] [illegible] [illegible] హస్త [illegible] [illegible] [illegible]. [illegible] రంగపీఠమున [illegible] [illegible] [illegible] (రంగము) మత్తవారణి [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] మత్తవారణి [illegible] భాగము [illegible] [illegible] [illegible].

రంగపీఠము

౭౧. రంగపీఠం తతః కార్యం విధిదృష్టేన కర్మణా
రంగశీర్షం తు కర్తవ్యం షడ్దారుక సమన్వితం

వాస్తువిద్యా శాస్త్రములందు చెప్పిన విధమున రంగపీఠము నిర్మింప వలెను. రంగపీఠము రంగశీర్షము ఒకదానితో సంబంధించి యుండును గాన రంగశీర్షము నాలుగు స్తంభములతో నిర్మింపవలెను. నేపథ్యగృహము నందలి భిత్తి నాశ్రయించుకొనిన స్తంభములు వీనిలో గణింప దగియున్నవి. ఇట్లు స్తంభ [illegible] విచిత్రా[illegible] సిద్ధ మగును.

౭౨. కార్యం ద్వారద్వయం చాత్ర నేపథ్యగృహకస్య తు
వివంవిధం ప్రకర్తవ్యం రంగశీర్షం ప్రయత్నతః

౭౩. కూర్మపృష్ఠం న కర్తవ్యం మత్స్యపృష్ఠం తథైవచ
శుద్ధాదర్శతలాకారం రంగశీర్షం ప్రశస్యతే

నేపథ్యగృహమున నొకటి దక్షిణముగ మరియొకటి యుత్తరముగ రెండు ద్వారము లుండవలెను. ఈ ద్వారద్వయము పాత్రల విశ్రాంతికి తగి యుండును. వచ్చువారు కనబడ కుండుట కుపయోగించును. రంగమునకు శోభ నిచ్చును. మంచి నల్లని మన్ను తెచ్చి పూరణము చేయవలయును. చక్కగా దున్ని లోష్ట తృణ శర్కరములు లేకుండ జేసి యంగవైకల్యము లేని బలముకల వారిచే మన్ను తొక్కింప వలయును. నాగలికి పూన్చు వృషభములును శుద్ధవర్ణములు కలవి కావలయును. ఇట్లు సావధానముగ రంగశీర్షము నిర్మాణింప వలెను. రంగశీర్షము కూర్మపృష్ఠముగా మత్స్యపృష్ఠముగా నుండ రాదు. చుట్టు పల్లముగా నుండి మధ్యలో గుండ్రముగా మందముగా నెత్తుగా నుండుట కూర్మపృష్ఠము. చుట్టు పల్లముగానుండి మధ్యలో దీర్ఘరూపముగా నుండుట మత్స్యపృష్ఠము. శుద్ధదర్పణ తలమువలె సమముగా నుండ వలెను. అట్టి రంగశీర్షమునే ప్రశంసింతురు. వజ్ర వైడూర్య స్ఫటిక ప్రవాల రత్నముల కూర్పవలెను. సువర్ణము యోజింప వలెను. ఇట్లింతగా రంగశీర్ష మేర్పరచి దారుకర్మ కూర్ప వలసి యున్నది. వాస్తుశాస్త్ర నియమానుసారముగా స్తంభముల మూలములందు రత్నాదుల నుంచుట భారతదేశమున ప్రసిద్ధముగా నున్నది. ఇట్లుంచుటకు రత్నాధివాస మని పేరు.

కాష్ఠ విధి

౪౧. ఊహ ప్రత్యూహ సంయుక్త నానా శిల్ప ప్రయోజితం
నానా సంజవనోపేతం బహు వ్యాలోపశోభితం

౪౨. భవేయుశ్చాత్ర విస్తీర్ణా వివిధాః సాలభంజికాః
నిర్వ్యూహ కుహరోపేతం నానాగ్రథిత వేదికం

౪౩. నానా విన్యాస సంయుక్తం యంత్రజాల గవాక్షకం
సపీఠ ధారిణి యుక్తం కపోతాలి సమాకులం

౪౪. నానా కుట్టిమ విన్యస్తైః స్తంభైశ్చాప్యుపశోభితం
ఏవం కాష్ఠవిధిం కృత్వా భిత్తికర్మ ప్రయోజయేత్

దారుకర్మ, కాష్ఠవిధి. ఇది నమూనాలోపరీక్షలతో గుర్తింప దగినది. ఈ దారుకర్మలో శిల్పము లుండును. నానావిధము లయిన సాలభంజికలు ఉండును. కాష్ఠ మధ్యభాగము లందు కాంతల

కూటాకారములు గల బొమ్మలు, సింహముఖములు నుండు యంత్రచిత్ర ములు, హస్తిచిత్రములు, సర్పచిత్రములు గూడిన సాలభంజికలను నిర్మాణింప వలయును. అనేక నిర్యూహ కుహరములు - నియమ యుక్తముగా కూర్చిన రంధ్రములు ఉండవలెను. ఇవి చతురశ్రచ్ఛిద్ర ములు, అష్టాశ్రచ్ఛిద్రములు, వర్తులచ్ఛిద్రములుగా నుండవలెను. స్తంభోపరి భాగమున ఉండు నాగదంతములు గలవయిన నాలుగంచుల వేదికలు కూర్పవలెను. నానా విన్యాసములు గల యంత్రజాల గవాక్షము ఉండవలెను. కపోతాలి యుండవలెను. (పావురాల గూళ్లు) స్తంభము లందు దంతములు నాగదంతములు విన్యాసములు సమ్య క్కుగా నుండవలెను. ఇవి యన్నియు శిల్పశాస్త్రానుసారముగ తగిన ట్లుండవలెను. ఈ విధముగా వెలయునట్లు అలంకరించ వలెను.

౮౦. స్తంభం వా నాగదంతం వా వాతాయనమథాపి వా
కోణం వా సప్రతిద్వారం ద్వారవిద్ధం న కారయేత్

స్తంభము గాని నాగదంతము గాని గవాక్షము కోణము గాని ద్వారమునకు అభిముఖముగా ద్వారవిద్ధ మగునట్లు నిర్మింపరాదు. నాగ దంత మనునది స్తంభముల పై సాలభంజికలను ధరించుటకు కేర్పాటైన గజముఖము.

శైలగుహాకారము

౮౧. కార్యః శైలగుహాకారో ద్విభూమిర్నాట్యమండపః
మందవాతాయనోపేతో నిర్వాతో ధీరశబ్దవాన్

నాట్యమండపము రెండువిభాగములుగా నుండవలెను. శైల గుహాకారముగా దాని నిర్మాణింపవలెను. చిన్నచిన్న గాలి వచ్చు కిటికీ లను కూర్పవలెను. వేగముగా గాలి వీచునట్లుండరాదు. ధీర శబ్దము కలది కావలెను. నాట్యమండపము ద్విభూమిగా నుండవలె ననుట సాభిప్రాయము. నేపథ్యము రంగశీర్షము సమతలముగా నుండుట కాక కొంత ఎత్తు పల్లములతో నుండవలెను. అట్లు రంగ పీఠము మత్తవారణి కూడ సమతలముగా నుండరాదు. నేపథ్యము పల్లముగా నుండుట, రంగశీర్షమంతకు కొంత ఎత్తుగా నుండుట, అంత

కన్న రంగపీఠము కొంత సమున్నత మగుట, అంతకన్నను మత్త వారణి సార్ధహస్త ముండుట సముచిత మని కొందరి యూహ. రంగ మున కవతరించుట యను భావమును బట్టి నేపథ్యమెత్తుగా నుండు టను మరికొండ రభిమానింతురు. కాగా నంతయు సమతలముగా నుండదని ద్విభూమిగా నుండునని గుర్తింప వచ్చును.

నివాతరీతి

౮౦. తస్మాన్నివాతః కర్తవ్యః కర్తృభిర్నాట్యమండపః
గంభీరస్వరతా యేన కుతపస్య భవిష్యతి

నాట్యమండపము నివాతముగా నుండవలెను. అప్పుడే గీతము వాద్యము గంభీరముగా నుండును. సుస్వరముతో నుండును. కుతపము గంభీరస్వరముగా నుండును. కుతప మనగా సంఘేటక- గాయన- వాదక సమూహము. (కుః నాట్యభూమిః తాం తపతి ఉజ్జ్వలయతి కుతపః) నాట్యభూమి నుజ్జ్వలముగా చేయునది కుతపము. గీత వాద్య విధానము లన్నియు గంభీరము లగుట నివాతప్రదేశముననె సంగత మగును. అచట శబ్దము భ్రమించి పరస్పర ప్రతిశ్రుతి కలదై సమా రంభ సంపూర్ణ మగును. ఇట్లు యథావిధి నాట్యమండప విధాన మయిన పిమ్మట భిత్తికర్మ చేయించి భిత్తిలేపన మొనరింప వలెను. వెలుపల నంతట సుధాకర్మ యొనరింప వలెను. సుధాకర్మ- సున్నము వేయించుట. గోడలన్నియు విలిప్తములై పరిమృష్టములై శోభా సంపన్నములయిన పిమ్మట చిత్రకర్మ నేర్పఱుప వలయును.

చిత్రకర్మ

౮౧. చిత్రకర్మణి చాలేఖ్యాః పురుషాః స్త్రీజనా స్తథా
లతాబంధాశ్చ కర్తవ్యాః చరితం చాత్మభోగజం

చిత్రకర్మలో స్త్రీపురుషుల యాలేఖ్యములు సుందరముగా చిత్రితములు కావలెను. లతాబంధములు కూర్పవలెను. లతాబంధ ములు నానావిధములుగా నున్నవి. స్త్రీపురుషుల సంబంధములోని కొన్నివిశేషములు అభినయ సన్నివేశములు లతాబంధములె. మాలతి మొదలగు లత లల్లిబిల్లిగ నల్లికొనుట లోని వేష్టన వైచిత్ర్య ప్రకా రములును లతాబంధములె. ఇంకను పిండీబంధము మొదలగు విశేష

[illegible]

చతురశ్ర నాట్యమండపము

[illegible]

[illegible]

[illegible] యోగ్యమైన భూమి [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
ముగు ఎనిమిది భాగములుగా [illegible]
ఫలకము వలె [illegible]
గతముగా నున్న కోష్ఠ [illegible] రంగపీఠము [illegible].
దాని పృష్ఠమున రంగపీఠము [illegible]
శీర్షమును సిద్ధము చేయవలెను. దాని [illegible]
ముండును. రంగపీఠము గు[illegible]
నాని వెలుపలగా సామాజికుల ఆసనములు [illegible]
సమీపమున నున్నచో దృష్టివిఘాతము కల్గును. సామాజిక ఆసనములు
సోపానాకృతిగా నుండవలెను. ఒక హస్తప్రమాణ ఎత్తుగా నుండునట్లు
ఇటుకలతో కొయ్యలతో ప్రేక్షకనివేశనము సిద్ధము చేయవలయును.
ఆసనముల విధానము లన్నియు రంగపీఠముఖములుగా నుండవలెను.

మధ్యలో మండప ధారణమునకు సమర్థము లయిన ఆరు స్తంభము లను కూర్పవలెను. ప్రేక్షామండపము— అధోభూమి, రంగపీఠము, రంగము— నని త్రిధాకల్పనమున నుండును గావున వాని కనుకూల ముగ స్తంభయోజనము చేయవలయును. వికృష్టమండపమున నింకను స్తంభము లావశ్యకము లగునని యూహింప వచ్చును. స్తంభము లందు ధారణపీఠము లుంచి వాని యందు సుశ్లిష్టములుగా నుండు నట్లు సాలభంజికా ప్రతిమలు నిర్మింపవలెను. సాలభంజిక కాష్ఠమయ మయిన కాంతాప్రతికృతి. ఈ ప్రతికృతులకు వృక్షవేష్టన ముండును. ఉపవనమందు వృక్ష మవలంబించి నిరీక్షించు కాంతాప్రతికృతి చిత్రి తము కావలె ననెడు భావము గుర్తింప వచ్చును. సాలభంజిక వేశ్యా చిత్ర మనియు నందురు.

నేపథ్య నిర్మాణము

౮౪. నేపథ్యగృహకం చైవ తతః కార్యం ప్రయత్నతః
ద్వారం చైకం భవేత్తత్ర రంగపీఠ ప్రవేశనం

౮౫. జనప్రవేశనం చైవ మాభిముఖ్యేన కారయేత్
రంగస్యాభిముఖం కార్యం ద్వితీయం ద్వారమేవ తు

నిరూపించిన విధమున నేపథ్యగృహమును సిద్ధముచేసి రంగపీఠ ప్రవేశనమునకై ద్వార మేర్పరుప వలెను. అభిముఖముగా జన ప్రవేశన ముండవలయును. రంగాభిముఖముగా రెండవ ద్వారము కూర్ప వలెను. నేపథ్యగృహమున రెండు ద్వారము లుండవలయునని యిచట గుర్తింప వలసి యున్నది. నేపథ్య కక్ష్యా విభాగము ననుస రించి రెండు ద్వారము లుండును. సామాన్యముగా పాత్రప్రవేశో పాయన మొకటి. స్త్రీ పరివార ప్రవేశమునకు రెండవది. సామాజిక జన ప్రవేశమునకు మూడవ ద్వారము రంగాభిముఖముగా నుండును. నేపథ్యమున రెండు ద్వారములు. భాండద్వార మొకటి, సామాజిక ప్రవేశమునకు మరియొకటి. మొత్తము నాల్గు ద్వారములు నాట్య గృహమునకు నియతములై యుండుటను గుర్తింప వలసి యున్నది. కావుననే "చతుర్ద్వారం నాట్యగృహం" అనిరి. నాట్యభవనమున నాలోక మనుకూలముగ నుండుటకై మరిరెండు ద్వారములు కల్పిం

[illegible] "[illegible]" [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] నూపాబలమున భావించి నిర్మింప వలెను.

[illegible]

ఇప్పటి కిది ప్రాసాదగృహాలక్షణము. [illegible] విస్తృతము, చతురస్రము, త్ర్యస్ర మని [illegible] మూడు విధములు. జ్యేష్ఠము మధ్యమము కనిష్ఠము అని యుండు మూడు ప్రమాణములు. హస్తమానమున నిర్ణయము మానవగేహములకు తగి

యుండును. వికృష్టగేహము నిర్మించునప్పుడు భూవిభాగము చూచి నాస్త్రప్రమాణము పట్టి, త్రాడుతో కొలతలు తీసి రంగగృహము విభాగించు కొనవలయును. మండపనివేశన స్థాపనములు సరిచూచు కొని స్తంభప్రతిష్ఠ చేయవలయును. ఇక నేపథ్యము, రంగశీర్షము, రంగపీఠము, మత్తవారణము ఏర్పరుప వలెను. అనంతరము దారు భిత్తి చిత్ర కర్మ లావశ్యకములు. సామాన్యముగా నీ నిరూపించిన వికృష్టమండపవిశేషములు చతురస్రగృహమునకును త్ర్యస్రగృహము నకును సంబంధించును. ఈ చెప్పినవె కాక నాట్యమంటపము లింక నెన్నియో భావింపవచ్చును. దేవతల కన్నిటను భావనామాత్ర మున సిద్ధి యున్నది. మానవుల కట్లుగాదు. వారన్నియు యత్నమున కూర్చుకొనవలయును. నాట్యమండపమున ప్రత్యంశము దేవసంబంధ మున నుండును. అందుచే నన్నిట సమంత్రకమయిన పూజామర్యా దల ననుసరింప వలసియున్నది. యథావిధి జరుగు పూజాసంప్రదాయ ములు దేశమానవాభ్యుదయములకు నిదానము లగును. నాట్యాచా ర్యుడు సావధానముగ వీని పాలింపవలయును. నాట్యగృహనిర్మాణ మున సంతట కలాసౌందర్యభావనము ముఖ్యముగ నున్నది. పాఠ్యము గీతము వాద్యము ముఖరాగము ఆంగికము సర్వమును సామాజికులకు బాగుగ గోచరించుట కనుకూలముగ నిర్మాణవైభవమును సమీ క్షింపవలెను. ఇట్టిది యంతయు కలాసౌందర్యమున ధర్మతత్త్వమును ప్రబోధించునదై ధర్మకర్మకరణములందు కలారమ్యత నిచ్చునదై భారతదేశీయసంప్రదాయము నుద్బోధించు చున్నది. దేవభావిత మయిన నాట్యగృహము కలాపీఠము.

గో ని వా స ము

౮౭. సర్వలక్షణసంపన్నే కృతే నాట్యగృహే శుభే
గావో వసేయుః సప్తాహం సహ జప్యపరై ర్ద్విజైః

మండపము సిద్ధ మయినది. ఇక పూజ చేయవలయును. పూజ మండపవిధానశేషము. శుభనాట్యగృహము సర్వలక్షణసంప న్నముగా సిద్ధము కాగా నా నాట్యగృహమున నేడు దినములు జప శీలు రయిన బ్రాహ్మణులతో గోవులు నివాసము చేయవలయును

గంధోత్కృష్టములు అయిన మంత్రితములు జపించుచు ప్రోక్షణములు చేయవలయును. ఇట్లు పవిత్రీకృత యయిన రంగశాల నాట్యశాలను నవరత్న ములు ధరించి మూడు దినములు ఉపవసించి యుండి దీక్షితుడై ప్రయ తుడై నియమస్థుడై శుచిర్భూత మంత్రోపాసనలు సంప్రోక్షితుడై నాటకము యొక్క రంగపీఠ దేవతల నర్చించ చేయవలయును.

మహాదేవునకు ముందుగా నమస్కరింప వలెను. మహాదేవుడు సర్వలోకేశ్వరుడు భవుడు శివుడు శివంకరుడు శంకరుడు. పిమ్మట బ్రహ్మ, బృహస్పతి, విష్ణువు, ఇంద్రుడు, కుమారస్వామి, సరస్వతి, లక్ష్మి, సిద్ధి, మేధ, ధృతి, మతి, చంద్రుడు, సూర్యుడు, వాయువు, లోకపాలకులు, అశ్వినులు, అగ్ని, రుద్రులు, కాలుడు, మృత్యువు, నియతి, కాలదండము, విష్ణుప్రహరణము, నాగరాజు, వాసుకి, వజ్రము, విద్యుత్తు, సముద్రములు, గంధర్వులు, అప్సరసలు, మునులు, నాట్య విఘ్నములు, మహాగ్రామణి గణపతి, యక్షులు గుహ్యకులు భూత పిశాచ మహోరగులు, అసురులు, ఇంక సకల దేవతలు మొదలైన వారిని పట్టి నమస్కరింప వలెను. నా నందనుడు వారి వారి స్థానములు చూపి పూజా హేతులయిన పిమ్మట నిట్లు పలుక వలెను.

దే వ ను తి

౭౭. భగవద్భిర్నిశాయాం నః కర్తవ్యః సంపరిగ్రహః
సాహాయ్యం చైవ దాతవ్యం అస్మిన్నాట్యే సహానుగైః

“పూజ్యులు మీరు రంగమున ఈ రాత్రి సమీపించి మనుగ్రహింపుడు. మీరు మీ పరివారములతో కూడి నా యీ నాట్యమునకు సాహాయ్యము చేయ వలెను.” ఈ రంగము నందు పూజించి కుతపమును ప్రయోగించునది. చతుర్విధాతోద్యములు నాదము కుతపము. పూజ్యుడై బ్రహ్మనుండి నాట్యప్రసిద్ధికై పూజింపబడ వలెను. ఇట్లు ప్రార్థింప వలెను.

౭౮. “త్వం మహేంద్రప్రహరణ! సర్వదానవసూదన!
నిర్మితస్త్వం సర్వదేవైః సర్వవిఘ్ననిబర్హణ!

౭౯. నృపస్య విజయం శంస! రిపూణాం చ పరాజయం
గో బ్రాహ్మణ శివం చైవ నాట్యస్య చ వివర్ధనం”

జర్జరమా! నీవు మహేంద్రుని యాయుధము. సర్వదానవుల నణచి వేతువు. సర్వవిఘ్నముల నిగ్రహింతువు. సర్వదేవతలు నిన్ను నిర్మించిరి. మా నాట్యప్రయోజయిత రాజునకు విజయము కూర్పుము! శత్రువులకు పరాజయ మాపాదింపుము! గోబ్రాహ్మణులకు శివము సంధానింపుము! నాట్యము వృద్ధి పొందింపుము!

ఇట్లు యథాన్యాయము నాట్యమండపమున నుపాసించునది. ఆ రాత్రి గడువగానే ప్రభాతమున పూజన ముపక్రమింప వలెను. ఆర్ద్ర, మఖ, పూర్వఫల్గుని, పూర్వాషాఢ, పూర్వభాద్రపద, ఆశ్లేష, మూల, నక్షత్రములందు రంగపూజనము చేయవలయును. శుచి, నియతుడు, దీక్షితుడు నాట్యాచార్యుడు రంగమును దీపములచే ప్రకాశింపచేసి దేవతాపూజనము చేయవలయును. భూతదేవతాక మయిన దినాంతములోని దారుణ ఘోర ముహూర్తమున జ్వలిత దర్భోల్ముక మున స్పృశ్యనము చేసి యథాన్యాయముగా దేవతా నివేశ మొనర్చునది. సూత్రనిర్మితములు గ్రంథియుక్తము లయిన కంకణములు ప్రతిసరములు. రక్తప్రతిసరములు, రక్తగంధములు, రక్తపుష్పములు, రక్తఫలము-అన్నియు నెట్టుగా నుండు పూజాసామగ్రి కూర్పవలయును. యవలు, తెల్లఆవాలు, పేలాలు, అక్షతలు, శాలితండులములు, నాగ పుష్పములు మొదలగు పూజాద్రవ్యములతో దేవతానివేశన మొనర్ప వలెను.

షోడశ హస్త పరిమితముగా మండలము నిర్మించి, నలుదిక్కుల ద్వారము లేర్పఱచి నియమానుసారమున దైవతముల నివేశనము కూర్పవలెను. కక్ష్యావిభాగము గుర్తింప వలెను.

౮౧. పద్మోపవిష్టం బ్రహ్మాణం తస్య మధ్యే నివేశయేత్
ఆదౌ నివేశ్యో భగవాన్ సార్ధం భూతగణైర్భవః

పద్మోపవిష్టుడయిన బ్రహ్మను మండపమధ్యమున నివేశింప చేయువలెను. మొదట భూతగణములతో గూడుకొనిన భవదేవుని భగవానుని నివేశము చేయవలయును. నారాయణుడు, మహేంద్రుడు, స్కందుడు, సూర్యుడు, అశ్వినులు, చంద్రుడు, సరస్వతి, లక్ష్మి, శ్రద్ధ, మేధ— పూర్వానుసారమున కూర్పవలెను. పూర్వదక్షిణముగా

[illegible] దేవతలతో [illegible] చేయవలెను. పితృదేవతలు [illegible] [illegible] యమునకు [illegible] – [illegible] [illegible] [illegible], [illegible], [illegible], [illegible] [illegible], [illegible], [illegible] [illegible] [illegible] [illegible] చేయవలయును.

౫౭. [illegible]

[illegible]

ఇ [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. ఆ [illegible] [illegible] [illegible] చేసి [illegible] [illegible] పూజ [illegible] వలయును.

దేవతలకు [illegible], గంధాక్షత [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible], [illegible], [illegible] [illegible] [illegible] పితృదేవతలను [illegible] లను మునులను తృప్తి [illegible] వలెను. [illegible] యమమిత్రుల సత్కారమునకు, పంచభక్ష్య [illegible], పశ్వాన్నములతో, మధ్య [illegible] [illegible] సత్కారము చేయవలెను. ఇక్కడ మంత్ర [illegible] పూజ చేయవలయును. [illegible] గణములను మహాన్నసమములతో [illegible] వలెను. [illegible] ప్రదానములతో దానవులను పూజింపవలెను. కూరలు [illegible] సర్పాదిని అపూపాదులతో సత్కరింప వలెను. మత్స్య [illegible] భక్ష్యములతో పరిశ్రాంతగణముల పూజించి పంచభూత [illegible] నారాధింప వలెను. నానా పుష్పఫలములతో మునుల నారాధింప వలెను. విచిత్ర భక్ష్యభోజనములతో నాయువులను, పితరులను, సాధ్యు

మాతృకలను, కుబేరుని పూజింప వలెను. ఇట్లు నానాభోజనములు కల పూజ నాచరింప వలెను.

మంత్రవిధానము ననుసరించియు పూజావిధుల నిర్వహింప వలెను.

శ్లో. ౩. దేవదేవ! మహాదేవ! సర్వ లోక పితామహ!
మంత్రపూతమిదం సర్వం ప్రతిగృహ్ణీష్వ మే బలిం

మహాదేవా! పితామహా! మంత్రపవిత్ర మయిన యీ పూజా బలి స్వీకరింపు డని యర్థింపవలెను. ఇట్లే యా యా స్థాననియతు లయిన వారి నందరి నర్థింప వలసి యున్నది. వారి వారి నామసంకేత పురస్సరముగ వారి నందరి నారాధింప వలయును. దేవతలు పితరులు పన్నగులు భూతసంఘములు మునులు సరిత్సాగరములు గరుడులు అందఱు నారాధింప దగినవారుగా నున్నారు.

శ్లో. ౪. నమోఽస్తు నాట్యమాతృభ్యో బ్రాహ్మ్యాద్యాభ్యో నమోనమః
సుముఖీభిః ప్రసన్నాభిః బలిస్సంప్రతిగృహ్యతాం!

బ్రాహ్మి మాహేశ్వరి మొదలగు నాట్యమాతృకలకు నమస్కారము. వారందరు సౌముఖ్యము కలవారై ప్రసన్నచిత్తలై సమర్పించిన పూజాబలిని స్వీకరింతురు గావుత! విష్ణుప్రహరణము రుద్రప్రహరణము బలిస్వీకరింత్రురు గావుత! మత్తవారణి నాశ్రయించిన వాస్తుదేవత లీ మంత్రపూత మనుగ్రహింతురు గావుత! దశదిశల నాశ్రయించి యున్న దేవగంధర్వులు, అంతరిక్ష భూమ ప్రాణు లందరీ బలి స్వీకరింపుడు! అని యర్థింప వలెను.

ఉ ద కుం భ ము

శ్లో. ౫. కుంభం సలిలసంపూర్ణం పుష్పమాలా పురస్కృతం
స్థాపయేద్రంగమధ్యే తు సువర్ణం చాత్ర దాపయేత్

ఉదక సంభరిత మయిన కుంభమును పుష్పమాలలచే నలంకరించి అందు సువర్ణ ముంచి రంగమధ్యమున స్థాపింప వలెను. సర్వ వాద్యములను నస్త్రశస్త్రములను నొసగి గంధ మాల్య ధూప భక్ష్య భోజ్యములతో పూజింప వలెను. సర్వదేవతల పూజించిన యనంతరము ప్రసన్నజర్జర మయిన జర్జరమును పూజింప వలెను. జర్జర శిర

నగును తెల్లని వస్త్రమును, రాక్షసులకు నీలమును, విష్ణువునకు పీతమును, స్కందునకు రక్తవస్త్రమును, మహాకాళునకు చిత్ర వస్త్రమును [illegible] సమర్పింప వలెను. సర్వ వాద్యములను వస్త్రములతో [illegible] వలెను. ఇట్లు పూజలు నిర్వర్తించి విఘ్నజర్జరము [illegible] జర్జరము ని ట్లభిమంత్రింప వలెను.

జర్జరాభిమంత్రణము

౯౬. [illegible] ప్రహరణ [illegible]
[illegible]

౯౭. [illegible]
[illegible]

౯౮. [illegible]
[illegible]

౯౯. [illegible] శ్రేష్ఠ [illegible]
జయం చాభ్యుదయం చైవ పార్థివస్య సమావహ।

"జర్జరమా! విఘ్నముల వినాశనమునకై బ్రహ్మాదిదేవులు నిన్ను నిర్మించినారు. నీ శిరస్సును [illegible]. సర్వదేవగణములతో బ్రహ్మ నీ శిరమును రక్షించు గావుత! శివుడు విష్ణువు కుమారుడు మన్నగులు నీ పర్వములను నిత్యము రక్షించు గావుత! నీవు శివరూపుడవు [illegible]! శ్రేష్ఠమైన [illegible] నీవు జన్మించితివి. శత్రువుల నశింపజేయుదువు. మా ప్రభువునకు జయము మభ్యుదయమును కూర్పుము!" ఇట్లు జర్జరము పూజించి, బలి నివేదించి, మంత్రాహుతి పురస్సరముగా నగ్నిలో హోమము నాచరింప వలెను. అప్పుడు ప్రదీప్తము లయిన వహ్నిజ్వాలలతో రాజునకు నర్తకీ సమూహమునకు దీప్త్యభివర్ధన మొనరింప వలెను. నర్తకీ నృపతుల ని ట్లభిద్యోతింప జేసి మంత్రపూతజలమున వారల నభ్యు క్షణము చేసి (ఉదకముచల్లి) యిట్లనవలెను.

౧౦౦. మహాకులే ప్రసూతాః స్థ! గుణైశ్చాప్యలంకృతాః
యద్వో జన్మగుణోపేతం తద్వో భవతు నిత్యశః

"మీరందరు మహాకులమున జన్మించినారు. గుణసమూహము లచే నలంకృతు లయినారు. మీ మీ జన్మగుణసహిత మగు విశేషము మీకు నిత్య మతిశయించు గావుత!" ఇట్లు పలికి నాట్యాచార్యుడు భూపతివిభూతికై నాట్యయోగ ప్రసిద్ధికై యాశీస్సుల పలుక వలెను.

౧౦౧. సరస్వతీ ధృతిర్మేధా హ్రీః శ్రీః లక్ష్మీః స్మృతిః మతిః
పాంతు! వో మాతరః సౌమ్యాః సిద్ధిదాశ్చ భవంతు వః

సరస్వతి, ధృతి, మేధ, హ్రీ, శ్రీ, లక్ష్మి, స్మృతి, మతి యనెడు మాతృకలు మిమ్ము నిత్యము రక్షింత్రు గావుత! అందరు మీకు సౌమ్యస్వభావమున సిద్ధిని ప్రసాదింతురు గావుత!

ప్రదీప్తశిఖ

పిమ్మట యథాన్యాయము హోమ మొనరించి హవిస్సును మంత్రపురస్కృత మొనరించునది. అనంతరము నాట్యాచార్యుడు ప్రయత్నపూర్వకముగా కుంభమును భిన్నము చేయవలయును. కుంభము భిన్నము కాక పోయినచో స్వామికి శత్రుభయము కలుగును. భిన్నమయినచో శత్రునాశము కలుగును. కుంభము భిన్నమయిన పిమ్మట నాట్యాచార్యుడు ప్రయత్నపూర్వకముగా ప్రదీప్త ప్రదీపికను స్వీకరించి రంగ మంతట ప్రకాశింప జేయవలయును. రంగమధ్యమునం దా ప్రదీప్తశిఖను క్ష్వేడితములచే, స్ఫోటితములచే, వల్గితములచే, ప్రధావితములచే సశబ్దముగా ప్రసరింప జేయవలయును. శంఖ దుందుభి ధ్వనులను, మృదంగ పణవ ధ్వనులను, నానా విధాతోద్య ధ్వనులను విస్తరింపజేయుచు రంగయుద్ధముల నొనరింప వలయును.

౧౦౨. తత్ర ఛ్ఛిన్నం చ భిన్నం చ దారితం చ సశోణితం
క్షతం ప్రదీప్తమాయుస్తం నిమిత్తం సిద్ధిలక్షణం

అప్పటి రంగవిధానమున ఛిన్నమగుట భిన్నమగుట రక్తము కూడుకొనిన గాయమగుట కాలుట యను నిమిత్తములు సిద్ధిలక్షణము లని గుర్తింపవలెను. చక్కగా రంగమున నిట్లు జరుగుట స్వామికి శుభమును సంపాదించును. బాలవృద్ధులతో నిండిన జనపదమునకును శుభమును కూర్చును. ఇట్లనుట రంగపూజా విధాన మావశ్యక మని నిశ్చిత మగును.

౧౦౩. యద్విష్టస్తు తథా రంగే యథాదృష్టవిధిస్థితః
నాట్యవిఘ్నంతథం కుర్యాత్ స్వయంస్థ చ తథాగుణం

రంగపూజ యథావిధి శాస్త్రోక్తముగా జరుపని యెడలను దేవతలచే నది దురదృష్టిగా నగుదు. అట్టి దురదృష్టిగా నైన రంగము నాట్య విఘ్నమును కలిగించును. హానిని కలిగించును. ఇట్టి రంగపూజా విధానమును విడిచి ఇష్ట యథేష్టముగా నాట్యప్రయోగము చేయుట యుక్తము కాదు. అట్లుచేసిన నాట్యాచార్యు డపచయము పొందును. హాని పొందును. శీఘ్రముగా తిర్యగ్యోనిలో జన్మించును.

౧౦౪. యజ్ఞేన సంమితం హ్యేతద్రంగదైవతపూజనం
అపూజయిత్వా రంగం తు నైవ ప్రేక్షాం ప్రయోజయేత్

౧౦౫. పూజితాః పూజయంత్యేతే మానితా మానయంతి చ
తస్మాత్సర్వప్రయత్నేన కర్తవ్యం రంగపూజనం

ఈ రంగదైవతపూజనము యజ్ఞముతో సమానమైనది. యజ్ఞము వలె పవిత్రము. రంగము పూజింపక నాట్యము ప్రయోగింప రాదు. దేవతలు పూజించిన వారిని పూజ సంభావింతురు. మనకు పూజ గలుగును. దేవతల గౌరవించిన మనకును గౌరవము కలుగును. కావున నన్నివిధముల రంగపూజన మొనర్ప వలయును. అపప్రయోగము ప్రదర్శించిన నది క్షణములో దహించును. అనర్థము తెచ్చి పెట్టును. ఆ విధముగా నగ్ని వాయువు సహాయమునఁ బ్రేరితమైనను దహింప లేదు. దుష్టప్రయోగ మొనర్చుట యుచితము కాదు.

నాట్యాచార్యుడు

౧౦౬. శాస్త్రజ్ఞేన వినీతేన శుచినా దీక్షితేన చ
నాట్యాచార్యేణ శాంతేన కర్తవ్యం రంగపూజనం

నాట్యవిద్యాచార్యుడు వినీతుడై శాస్త్రజ్ఞుడై శుచియై దీక్షితుడై శాంతుడై రంగపూజన మొనరింప వలయును. ఒకవేళ ఉద్విగ్న మానసుడై పూజావిధానము స్థానభ్రష్టము చేయునేని, మంత్రహీనముగ చేయునేని యాతడు ప్రాయశ్చిత్తము చేసికొన వలయును. రంగదైవత పూజావిధానమున నిరూపితవిధానమును నవనాట్య

గృహమున నాట్యప్రయోగావసరమున నాట్యప్రయోక్త లవశ్యముగా నాచరింప వలయును. నవనాట్య ప్రయోగమున పూజ నాచరింప వలెను. నవ నాట్యగృహమునను పూజ కావింపవలెను. ప్రేక్షారంభమున నంతట పూజ యవశ్యకర్తవ్యము. దివ్యనాట్యగృహమున భోజన- దాన- లాంగలోత్కర్షణాదు లేవియు సంభవింపవు. అట్లె సిద్ధమై యున్న నాట్యగృహమున నివి యుండవు. అయినను ప్రేక్షారంభమున నవశ్యముగా రంగదైవత పూజన మాచరింప వలయునని పరమతాత్పర్యముగా సంభావింప వలసి యున్నది.

నాట్యాచార్య నాయకు డుపవసించి దేవతాధివాస మేర్పరచుట సర్వము దేవతాస్తుతి యందు పర్యవసానము పొందును. సమంత్రకముగా దేవతల పూజా బలి సంప్రదాయము లనుసరించుట సర్వశుభము. జర్జరపూజన మాత్మరక్ష వంటిది. హోమాంతము మొదట నెలకొల్పిన కుంభమును భద్ర పఱచి దాని వినియోగమును పరిశీలింప వలయును. ఆ పరిశీలనమె కుంభభేదనము. అది సూచించు నిమిత్తము నాట్యప్రయోగ మెట్టిదో తెలుపును. హోమ మొనర్చి రంగప్రదీపన మొనరించుట నర్తక నర్తకీ నృపుల కుత్తేజనము సంపాదించు నది యగును. రంగపూజనము సర్వథా కర్తవ్యము. నాట్యగృహారంభమున వలె ప్రేక్షారంభమున గూడ దైవతపూజన మావశ్యకము. నవనాట్య సమారంభమునను పూజనము విహిత మగుచున్నది. ఇట్లావశ్యక మయిన రంగదైవత పూజావిధాన సంప్రదాయము నాకస్మికముగా విడువరాదు. అన్యథా కరణమును సముచితము కాదు. కలాత్మకారంభము దైవసమారంభముతో నుండవలయుటను భరతుడనేకవిధముల సూచించు చున్నాడు. ఈ సాంప్రదాయిక మయిన సమారంభము ననుసరించుటయె భారతీయ సంస్కృతి మర్యాద. దీని నుల్లంఘించుట ప్రమాదహేతువు. శాంతుడు వినీతుడు దక్షుడు దీక్షితు డయిన నాట్యాచార్యుడు భవిష్యల్లోకోపదేశముగా రంగదైవతపూజనము యథావిధి నాచరించుట పరమకర్తవ్య మనెడి సముచితాశయ మిచటిసారార్థము.

అమృతమంథనము

భరతుడు నీ విధముగా పూజన మొనరించి పితామహుని నిట్లడిగి నాడు. ''ప్రభో! ఆజ్ఞాపింపుము! నాట్యప్రయోగపూజ యాయినది. శీఘ్ర ముగా నే నేమి యొనర్పవలెనో సెలవిమ్ము!'' ''నీ వమృతమంథన మను సమవకారమును చేయుము!'' అని బ్రహ్మ యనినాడు. అమృత మంథనము 'సమవకార' మను నాటకభేదము. రంగమును పూజ యొనర్చిన పిమ్మట నాట్య మొనరింపరాదు. అందుచే ప్రయోగ మారంభింప వలెను. భరతుడు ఆలోచించిన ప్రయోగము ప్రయోగింప వలెనని బ్రహ్మ చెప్పెను. భరతుడు తన శిష్యులకు నమృతమంథన ప్రయోగకౌశల మేలాగునో వారలకు నని బ్రహ్మ నిర్దేశించెను. బ్రహ్మ కాలకర్త నిర్మాణములు సూచించుట కొరకు నాట్యవేద నిర్మాత యైన బ్రహ్మ యమృతమంథనమును గ్రహించెను. అమృతమంథనము సమవకారప్రయోగము. అది సమస్త నాటకీయ విశిష్టముగా నుండును. సమయోచితముగా నుండును. అది యమృతప్రాప్తికొరకైన మయిన వినోదసాధనము. సర్వదేవతలకు నది వినోదాత్మక మయిన సన్తోషము (ప్రీతి) కలుగజేయగలదు. ప్రీతిప్రమోదము త్రివర్గ సాధనవిషయ మయిన ఉత్సాహ మొసంగగలదు. అందుచే నది దృశ్యము శ్రవ్యము నగును. సమవకారమున ప్రఖ్యాతుడు నుదాత్తుడు నాయకు డగుట దేవాసురవీరముగా నుండుట యున్నది. ''సమవ కీర్ణా తేఽర్థా యస్మిన స సమవకారః.'' ప్రయోజనము సుఘటితమగును గావున సమవకార మనుట సార్థకము. భరతుడు బ్రహ్మ యాదేశ మనుసరించి యమృతమంథనము ప్రయోగించినాడు. ఆ సమవ కారము ప్రయుక్తము కాగా దేవదానవు లందరు హర్షము పొందిరి. ప్రయోగసమయమున నందరు కర్మభావ దర్శనమున సుఖానుభవము కలవా రగుదురు. ఏకదేశ మయిన వస్తువు సం ముద్వేగము గలవారు కూడ ఏకానుసంధాన మొనరింతురు. అంతట హర్ష ముదయించెను. అట్లు ప్రయోగ మవిఘ్నముగా గడచినది. కొంతకాల మాయినది.

అంబుజసంభవుడు బ్రహ్మ భరతుని పిలిచి యిట్లనినాడు:— ''నాట్యం సందర్శయామోఽద్య త్రినేత్రాయ మహాత్మనే'' మహా

తున్నాడు మహాదేవున కీ నాట్యము ప్రదర్శింతము. ఇది యంతయు నృత్త ప్రయోగ ప్రస్తావము తెల్పుట కితిహాసము. నృత్తప్రయోగము కైశికీ సర్వస్వము. సకలప్రయోగప్రాణము. దాని నిరూపింప వలెను. అదియు గాక నాట్యప్రయోగమును మొదట దాని తెలిసిన వానికి చూపింప వలె గదా! అట్టి నాట్యవిదుడె నాట్యప్రయోగము దర్శిం చుటలో నౌచిత్య మున్నది. అటు పిమ్మట పితామహుడు నాట్య ప్రయోక్తలను దేవతలను వెంట బెట్టుకొని మహాదేవుని నివాసము చేరెను. చక్కగా పూజించెను. ఇట్లనెను.

శి వ ద ర్శ న ము

౧౦౭. మయా సమవకారస్తు యోఽయం సృష్టః సురోత్తమ!
శ్రవణే దర్శనే చాస్యప్రసాదం కర్తు మర్హసి

"దేవోత్తమా! మహాదేవా! నేను సమవకారము నిర్మించితిని. దాని వినుటకు చూచుటకు మీ రనుగ్రహింప వలెను." ఇది విని శివుడు "పశ్యామః" చూచెద మని బ్రహ్మతో ననెను. అప్పుడు బ్రహ్మ "సజ్జో భవ! మహామతే!" బుద్ధిశాలీ! సిద్ధము కమ్ము! అని భరతు ననెను. రూపకము రచన చేసిన కవి పరీక్షకునకు ముందుగా విన్పింప వలెను. సామాజికులకు విన్పించుట యనునది యంతగా సమంజసము కాదు. పరీక్షకు లయిన పెద్దలు వినుట వలననె కవి కార్యము కొంత సిద్ధ మగును. పరమేశ్వరుడె పరీక్షకుడు పరితోష్యు డును. రసచర్వణాత్మక మయిన మహాభోగ మిచ్చువాడును.

అంతట నానా నగ సమాకుల మయిన హిమవత్పర్వత పృష్ఠ మున, లే మామిళ్ళు కల స్థానమున, రమ్య కందరములు నిర్ఝరములు కల ప్రదేశమున పూర్వరంగము నిర్వహించి అమృతమంథన మను సమవకారము, త్రిపురదాహ మను డిమము (రూపకభేదము) భరతుడు ప్రయోగించి నాడు. తాము మొదట తలచిన యమృతమంథనమె కాక పరమేశ్వరచరిత ప్రధాన మయిన త్రిపురదాహమును గూడ భరతుడు ప్రయోగించినాడు. పరీక్షక పరితోషమునకై ప్రయోక్తలు ప్రయోగమును నిర్వహించుటయు నిందు సూచిత మగుచున్నది. ఆ ప్రసన్నానంతరము కర్మభావానుకీర్తనమున భూతగణముల

నారందరు హర్షము పొందినారు. మహాదేవుడును సుప్రీతు డయి నాడు. పితామహు నుద్దేశించి యిట్లనినాడు.

శివ ప్రీతి – స్తుతి

౧౦౮. అహో! నాట్యమిదం సమ్యక్ త్వయా సృష్టం మహామతే!
యశస్యం చ శుభార్థం చ పుణ్యం బుద్ధివివర్ధనం

౧౦౯. మయాపీదం స్మృతం నృత్తం సంధ్యాకాలేషు నృత్యతా
నానా కరణ సంయుక్తైః అంగహారై ర్విభూషితం

౧౧౦. పూర్వరంగవిధావస్మిన్ త్వయా సమ్యక్ప్రయుజ్యతాం
మహాగీతేషు చైవార్థాన్ సమ్యగేవాభినేష్యసి

౧౧౧. యశ్చాయం పూర్వరంగస్తు త్వయా శుద్ధః ప్రయోజితః
ఏభిర్విమిశ్రితశ్చాయం చిత్రో నామ భవిష్యతి

మహామతీ! బ్రహ్మా! నీవు నిర్మించిన యీ నాట్యము బాగుగా నున్నది. అహో! చక్కగా సృజించితివి. ఇది యశ స్సిచ్చును. శుభము కూర్చును. పుణ్య మిచ్చును. బుద్ధి వృద్ధి చేయును. పూర్వము సంధ్యాకాలములందు నేనును నృత్య మొనర్చితిని. అది యిప్పుడు స్మృతికి వచ్చుచున్నది. నా ప్రయోగ మనుసరించి నీవు కొంత నియోజితము చేసితివి. సమ్యగుపదేశము లేక సందున నిది యంతగా సుశ్లిష్టము కాదు. ఈ నృత్య మనాది కదా! నాకు గుర్తు వచ్చుచున్నది. నా కిది చాల సమ్మోదపాత్రము. నానావిధకరణములతో నంగహారములతో నిది విభూషితము. కరణాదులు నృత్తకర్మములు చాల ప్రధానములు. పూర్వరంగవిధానములో నీవు నా నృత్యమును సమ్యక్ ప్రయోగింపుము! నీ విప్పుడు నాట్యప్రయోగమున పూర్వభాగమును శుద్ధముగా వైచిత్ర్య రహితముగా ప్రయోగించితివి. ఈ నృత్తములో నిది కూడుకొనినచో నీవు ప్రయోగించినది చిత్రము కాగలదు. అప్పుడు దీనికి భ ర త మను ప్రసిద్ధి కలుగును. ప్రస్తుతము ప్రదర్శింపబడె నని నృత్తరహితముగ అంగదశకము ప్రదర్శించితివి. దృష్టాదృష్టోభయ ప్రయోజనము దీనివలన రాదు. రంజకత్వ ముండును గాని యదియె చాలదు. కాన విచిత్రము, విమిశ్రము, దృష్టాదృష్టోభయ ప్రయోజనకము కాగలదు. నీ ప్రయోగమునకు సముచిత మగునట్లుగా కూర్చిన

పూర్వరంగ ప్రయోగవిధిలో నుద్ధతభావమె యున్నది. సుకుమార పూర్వరంగమున దేవి యాచరించిన కరణాంగహారములను కూర్చి యనుద్ధతత్వ మాపాదింపుము! వాక్యార్థాభినయమునందు మహా గీతములందు అంగహార పిండీబంధ విశేషముల ననుసరించిన చక్కగా నీ వభినయింప జేయగలవు. నేను చెప్పినది నీవు మిశ్రితము చేసినచో నిది చిత్రమను పేరు కలది యగును.

అంగహారములు

మహేశ్వరుడు పలికినది యంతయు విని తన ప్రయోగము పర మేశ్వర ప్రసాద పాత్ర మయినది కదా! యని బ్రహ్మ సంతస పడెను. "ప్రయోగ మంగహారాణా మాచక్ష్వ! సురసత్తమ!" దేవోత్తమా! అంగహారముల ప్రయోగమును భరతునకు విశదముగా సెలవిమ్మ! అనెను. అప్పుడు భువనేశ్వరుడు శివుడు 'తండు' వనువాని పిలిచి — "భరతున కంగహారములు ప్రయోగము తెలియ జెప్పుము!" —అని యాజ్ఞాపించెను. అప్పుడు మహాబుద్ధి తండువు నానాకరణములు రేచ కములతో కూడిన యంగహారములను నిరూపించెను. అంగహారములె ప్రధానములు. కరణము లంగహారముల నిష్పాదించును.

"ద్వాత్రింశదేతే సంప్రోక్తా అంగహారాస్తు నామతః"

అంగహారములు ముప్పది రెండున్నవి. నూటయెనిమిది కరణ ములు తెలిసికొని యితరముల నాయోజనము చేయగా నంగహారము లనేకములు సిద్ధము లగును. అయినను స్పష్టగోచరము లగువాని యందలి సమాదరమున నంగహారములు ముప్పదిరెండని యనవలసి వచ్చినది. ద్వాత్రింశన్నామ నిర్దేశము పరిగణనము కాదు. "అంగా నాం దేశాంతరే సముచితే ప్రాపణప్రకారః అంగహారః" పూర్వమున్న స్థానము కన్న సముచితమగు స్థానాంతరమున నంగముల ప్రాపణప్రకా రమున కంగహార మనిపేరు. "హరస్య చాయం హారః = ప్రయోగః, అంగనిర్వర్త్యో హారః = అంగహారః." హరుడు శివుడు. హరునకు సంబంధించిన ప్రయోగము హారము. అంగములచే నిర్వర్తింప బడు నది యంగహారము. ఇది మహేశ్వరచరిత మని ప్రసిద్ధి గదా!

అంగహారముల పేర్లు

౧	స్థిరహస్తము		గతిమండలము
	పర్యస్తకము		పరిచ్ఛిన్నము
	సూచీవిద్ధము		పరివృత్తరేచితము
	అపవిద్ధము	౨౦	వైశాఖరేచితము
౫	ఆక్షిప్తకము		పరావృత్తము
	ఉద్ఘట్టితము		అలాతకము
	విష్కంభము		పార్శ్వచ్ఛేదము
	అపరాజితము		విద్యుద్భ్రాంతము
	విష్కంభాపసృతము	౨౫	ఉద్వృత్తకము
౧౦	మత్తాక్రీడము		ఆలీఢము
	స్వస్తిక రేచితము		రేచితము
	పార్శ్వస్వస్తికము		ఆచ్ఛురితము
	వృశ్చికము		ఆక్షిప్త రేచితము
	భ్రమరము	౩౦	సంభ్రాంతము
౧౫	మత్తస్ఖలితము		అపసర్పము
	మదవిలసితము		అర్ధనికుట్టకము

కరణాశ్రయము

ఈ యంగహారములు ప్రయోగము కరణాశ్రయముగా నుండును. కరణములు గుర్తించిన నంగహారముల లక్షణము గుర్తింప శక్య మగును. కరణక్రమము లేనిచో వాని లక్షణము రాజాలదు. ప్రయోక్తలు హస్తపాదముల నంగహారము లందెట్లు ప్రచరింప జేయవలెనో? కరణము లందెట్లు హస్తపాదప్రధానము యోజనము చేయవలెనో? తెలియ వలసి యుండును.

"సర్వేషా మంగహారాణాం నిష్పత్తిః కరణై ర్మతః"

అంగహారము లన్నియు కరణములచే నిష్పన్నము లగుననియె నియమము. అంగహారప్రయోగ మొనరింప వలసి యున్నప్పుడు కరణములు సాధనములు. కరణమునుండి వేరొక కరణసంచారమున హస్తపాదాద్యవయవముల చేర్పులు కూర్పులు మార్పులు స్పష్టముగా దెలియ వలసి యున్నది.

నృత్తకరణము

౧౧౩. హస్తపాద సమాయోగో నృత్తస్య కరణం భవేత్
ద్వే నృత్తకరణే చైవ భవతో నృత్తమాతృకా

౧౧౪. ద్వాభ్యాం త్రిభిః చతుర్భిర్వాప్యంగహారస్తు మాతృభిః
త్రిభిః కలాపకం చైవ చతుర్భిర్మండకం భవేత్

౧౧౫. పంచైవ కరణాని స్యుః సంఘాతక ఇతి స్మృతః
షడ్భిర్వా సప్తభిర్వాపి అష్టభి ర్నవభి స్తథా
కరణైరిహ సంయుక్తా అంగహారాః ప్రకీర్తితాః

నృత్తమునకు సంబంధించిన హస్తపాద సమాయోగమునకు "కరణ" మని పేరు. కరణ మనునది యొకానొక విశిష్టక్రియ. అవయవములలో హస్తపాదముల సమాయోగ రూపమయిన నొక విశిష్ట మగు విలాసనిక్షేప ముండును గదా! సామాన్యముగా హస్తపాద క్రియలలో గొన్ని క్రియ లుపాదేయములు. కొన్ని హేయములు. వీనికన్న నతిరిక్తము లగు క్రియలు కొన్ని విలాసవిన్యాసములతో నుండును. అట్టి విలాసక్షేపములకు సాధనములగు క్రియలు కరణము లగునని తాత్పర్యము. హస్త పాద సమాయోగ మను పద మా క్రియాస్వరూపమును రూపించును. హస్త మను పదము పూర్వకాయ మున నుండు అంగోపాంగముల కుపలక్షణము. పాదమను పద మధశ్శరీరమున నుండు పార్శ్వ- కటి- ఊరు- జంఘా- చరణాదుల కుపలక్షణము. పూర్వాపర శరీరము లందున్న యా యా యవయవములు కూడుకొనుట విడిపోవుటలు మఱల మఱల కలుగునపుడు పూర్వస్థానము విడుచుట సముచిత మయిన స్థానాంతరము స్వీకరించుట పర్యంత మొకక్రియ పరిగణింతురు కదా! అట్టి క్రియకె కరణ మని పేరు. కర్మ యనునది యుత్తరసంయోగ పర్యంత ముండును. సౌందర్య మాపాదించు నీ క్రియ సవిలాసక్రియ యగును. కాగా కరణము నృత్తకరణ మనియె పిలువ దగియున్నను ఏకదేశము చెప్పినను సర్వము చెప్పినట్లే యగునని కరణ మనునామమున వ్యపదేశించు చున్నారు. భీమసేనుని భీమ ప్రయోగమున పలుకుచున్నారు కదా! అట్లె నృత్త కరణము కరణ మయినది.

నృత్తమాతృక

నృత్తకరణములు రెండున్నచో నృత్తమాతృక యని పేరు. నృత్తము యొక్క మాతృక నృత్తమాతృక. అంగహార స్వరూపమయిన నృత్తమునకిది యుత్పత్తి కారణము. నృత్తమాతృక కరణమాతృక కన్న భిన్నము. రెండు నృత్తమాతృకలు గాని మూడు గాని నాలుగు గాని కూడుకొనినచో సంగహారము నిష్పన్న మగును. రెండు కరణములు ప్రయోగించినంత మాత్రమున సుప్రయోగము రాదు. కరణద్వయము నుపయోగించుటతో గాక ఇంక "నితడు నృత్త మొనరించు" నను భావ ముదయించి నప్పుడే నృత్తమాతృక చెప్పుటచే సంగహార సామాన్య లక్షణము సూచించి నట్లగును. మూడు నృత్తమాతృక లున్న 'కలాపక' మని నాలు గున్న 'మండక' మని యయి దున్న 'సంఘాతక' మని యందు రందురు. ఆరు గాని యేడు గాని యెనిమిది గాని తొమ్మిది గాని కరణము లున్నచో సంగహారము లుత్పన్నము లగును. హస్తపాదాది వికల్పన రూప మయిన కరణము వివేచించుట యంతయు సంగహారములను సంబంధించుటచే నని తెలియవచ్చును. 'చారి' మొదలగునవి నాట్యజ్ఞానమున విదితము లగును. నృత్తహస్తములు నర్తన గోచరము లగును. అందుచేతనే వాని నిరూపించుట కన్న కరణములను నిరూపించుట సముచిత మగును.

కరణము లష్టోత్తరశతమున్నవి. వాని నామములు.

౧ తలపుష్పపుటము
వర్తితము
వలితోరువు
అపవిద్ధము
౫ సమనఖము
లీనము
స్వస్తికరేచితకము
మండలస్వస్తికము
నికుట్టకము
౧౦ అర్ధనికుట్టకము
కటిచ్ఛిన్నము
అర్ధరేచితము
వక్షస్స్వస్తికము
ఉన్మత్తము
౧౫ స్వస్తికము
పృష్ఠస్వస్తికము
దిక్స్వస్తికము
అలాతకము
కటీసమము
౨౦ ఆక్షిప్తరేచితము
విక్షిప్తాక్షిప్తకము
అర్ధస్వస్తికము
అంచితము
భుజంగత్రాసితము
౨౫ ఊర్ధ్వజానువు
నికుంచితము
మత్తల్లి
అర్ధమత్తల్లి
రేచితనికుట్టకము
౩౦ పాదాపవిద్ధకము
వలితము
ఘూర్ణితము
లలితము
దండపక్షము
౩౫ భుజంగత్రస్తరేచితము
నూపురము
వైశాఖరేచితము
భ్రమరకము
చతురము

౪౦ భుజంగాంచితము
దండరేచితము
వృశ్చికకుట్టితము
కటిభ్రాంతము
లతావృశ్చికము
౪౫ ఛిన్నము
వృశ్చికరేచితము
వృశ్చికము
వ్యంసితము
పార్శ్వనికుట్టకము
౫౦ లలాటతిలకము
క్రాంతకము
కుంచితము
చక్రమండలము
ఉరోమండలకము
౫౫ ఆక్షిప్తము
తలవిలాసితము
అర్గలము
విక్షిప్తము
ఆవర్తము
౬౦ డోలాపాదము
నివృత్తము
వినివృత్తము
పార్శ్వాక్రాంతము
నిశుంభితము
౬౫ విద్యుద్భ్రాంతము
అతిక్రాంతము
వివర్తితకము
గజక్రీడితకము
తలసంస్ఫోటితము
౭౦ గరుడప్లుతకము
గండసూచి
పరివృత్తము
పార్శ్వజాను
గృధ్రావలీనకము
౭౫ సంనతము
సూచి
అర్ధసూచి
సూచీవిద్ధము
అపక్రాంతము
౮౦ మయూరలలితము
సర్పితము
దండపాదము
హరిణప్లుతము
ప్రేంఖోలితము
౮౫ నితంబము
స్ఖలితము
కరిహస్తకము
ప్రసర్పితకము
సింహావిక్రీడితము
౯౦ సింహాకర్షితకము
ఉద్వృత్తము
ఉపసృతము
తలసంఘట్టితము
జనితము
౯౫ అవహిత్థము
నివేశము
ఏలకాక్రీడితము
ఊరూద్వృత్తము
మదస్ఖలితకము
౧౦౦ విష్ణుక్రాంతము
సంభ్రాంతము
విష్కంభము
ఉద్ఘట్టితము
వృషభక్రీడితము
౧౦౫ లోలితము
నాగాపసర్పితము
శకటాస్యము
౧౦౮ గంగావతరణము

ఈ కరణము లష్టాధిక శత మనుట యంగహారోపయోగమును భావించుటచే గలిగినది. కరణము లిన్నియే యనుట దీని తాత్పర్యము కాదు. కరణము లెన్నియో కలవు. వానిలో అష్టోత్తరశతము మాత్ర మిచట నిర్దిష్ట మయిన దని తాత్పర్యము. కొన్నిగతులలో నీ యష్టోత్తరశతమె యుపయోగించు నను రీతి లేదు. ఇంక నితరము లపేక్షితము లగుచున్నవి. ఈ యష్టోత్తరశత విభాగ మంగహారోద్దేశమున నిరూపిత మయిన దని గుర్తించుట యుచితము.

౧౧౬. నృత్తే యుద్ధే నియుద్ధే చ తథా గతిపరిక్రమే
గతిచారే ప్రవక్ష్యామి యుద్ధచారీవికల్పనం
యత్ర తత్రాపి సంయోజ్యా మాచార్యై ర్నాట్య శక్తితః

అభినయమం దనేకవిధ మగు నృత్తము ప్రయోగించుట కలదు. అప్పు డభినయమున కభినయమున కంతరాలములో స్ఫూరణ మునకై కరణప్రయోగ ముపకరించును. శస్త్రాదులచే నొనర్చు యుద్ధములో కరణము లుపయోగింతురు. బాహుయుద్ధమున నంగ ప్రయోగ సౌష్ఠవ మునకును కరణ ముపయోగించును. వేరుగా గత్యధ్యాయములో నిరూపితములగు గతులు చాలకలవు. ఆ గతులలో గొన్ని పరిక్రమణము లున్నవి. వానిలో నివి యుపయోగించును. ఈ చెప్పిన కరణము లా గతి పరిక్రమములలో గొన్నిట గోచరింపవు. అన్యవిధములగు కరణము లచట భాసించును. కొన్ని గతివిధానములు ముందు నిరూపితము లగును. వానిలో ముఖ్యగతుల విశేషము లుండును. ఈ చెప్పిన వానియందు సన్నివేశము ప్రస్తుతము నిరూపించిన కరణము లుపయోగింప గలవు. నాట్యాచార్యులు నాట్యశక్తి ననుసరించి వీనిలో కరణముల ప్రయోగింప వచ్చును.

సామాన్యరూపము

౧౧౮. ప్రాయేణ కరణే కార్యా వామో వక్షఃస్థితః కరః
చరణస్యానుగశ్చాపి దక్షిణస్తు భవేత్కరః

కరణము లందు సామాన్యముగా వామకరమును వక్షఃస్థలముపై నుంచవలెను. దక్షిణ హస్తమును చరణసంచారమున కనుకూలముగ నుంచవలెను. హస్త పాదప్రచారము ననుసరించి కటి పార్శ్వోరూరః పృష్ఠోదరము లెట్లెట్లు సంగతములు సుసంగతము లగునో తెలియ వచ్చును. అంగోపాంగముల సమాహారమున హస్త పాద ప్రచారము గుర్తించిన కరణములు గోచరము లగును. కరణములకు సంబంధించిన మహాసామాన్య రూప మిదిగో!

౧౧౯. యాని స్థానాని యాశ్చార్యో నృత్తహస్తాస్తథైవ చ
సా మాతృకేతి విజ్ఞేయా తద్యోగాత్కరణం భవేత్

కరణ ప్రయోగము నం దవస్థానము గతి యును రెండు ముఖ్యముగా నిర్వర్తింప దగినవి. అవస్థానము= స్థితి. అం దవస్థానమున "స్థానకము" కరణమున కుపయోగించును. గతిలో చారీవిధానము లుపయోగించును. దేహములోని పూర్వకాయమున గతిలో నృత్త

హస్తములు దృష్టులు నుపయోగించును. స్థితిలో పతాకాది హస్తము లుపయోగించును. తను- గతి- స్థితి- సంమేలనమున సాధన మగు కరణ మనంతరూప మగును. అయినను అంగహారముల కుపయోగించు నంతగ ప్రకృతము కరణములు పరిగణితము లయినవి. కరణములలో ప్రధానముగా నొక్కొకచోట వాక్యార్థాభినయముండును. వాక్యార్థాభినయము ప్రదర్శించు నప్పుడు కరణములకు ప్రాధాన్య ముండును. వేరొకచో పదార్థాభినయము ప్రదర్శింప వలసి యున్నప్పుడు ఏకవాక్యతా సంపాదనమున ముఖ్యవాక్యార్థాను ప్రవేశమునకు ప్రాధాన్యము నిరూపించుటకును ఆది మధ్యావసానము లందవసరానుకూలముగా కరణముల ప్రయోగింప వలెను. ఇట్టి యీ యంశము ఇం "దుపనిషత్తు". కరణముల ప్రయోగించు నప్పు డొక సావధానత యపేక్షితము. ఒక కరణములోని హస్త పాద విన్యాసములను విడిచి వేరొక కరణములోని హస్త పాద విన్యాసములను స్వీకరించు నపుడు వర్తన క్రమమునవిడుచుట కాని స్వీకరించుట కాని విడివడి పోకుండునట్లు పరిశీలింపవలయును. ఇట్టి యీ యంశములు నృత్తాచార్య గోపితములు. కరణములు వాక్యార్థాభినయమున నుపయోగించు నట్లు చూడవలెను. అంతియె కాని; మునికాళ్ళపై నిలబడి కుసుమాంజలి క్షేప మొనరించుటకు వలయు నంత నృత్తము మాత్ర నుచితము కాదు. పుష్పముల వెదజల్లుట కుపయోగించు నృత్తకరణము కూడ ముఖ్యవాక్యార్థమున కుపకరించు నట్లు సమీక్షించుట ముఖ్యకర్తవ్యము. హస్తౌచిత్యానుసారముగా పాదయోగ ముండ వలె ననియు నృత్తాచార్యులందురు. రోష వాక్యార్థాభినయమున వర్తితకరణ ముపయోగించును. ముగ్ధా విషయమున వలితోరుక ముపకారి. అసూయా కోపవాక్యార్థమున నపవిద్ధ కరణ ముద్దిష్టము. కొంద రిది మునివిషయము కా వచ్చు ననిరి. లీన మను కరణము ప్రియప్రార్థనా వాక్యార్థము నభినయించుట కుపకారి. మండలస్వస్తిక కరణము ఉత్కంఠావాక్యార్థమున సహకరించును. నికుట్టన మనునది వాటివాటికి కాత్మగౌరవము భావించు కొను వాని సంభావనా ముఖ్య మయిన వాక్యార్థ మభినయింప వలసి యున్నప్పుడు ప్రయోగింప వలెను. అర్ధనికుట్టకము కూడ స్వాత్మసంభావనా విషయమున

నుపకారి. విస్మయప్రధాన వాక్యార్థాభినయమున కటిచ్ఛిన్న కరణ ముపకరించును. అనుమందున చేష్టా ప్రధాన వాక్యార్థమున అర్ధరేచిత కము వక్షః స్వస్తిక మను కరణ మందు హస్త పాద స్వస్తిక విధానము సౌష్ఠవముతో నుండును గావున స్వస్తియోగ మునుండుటను బట్టి సౌష్ఠవ ప్రాధాన్య మూహింపవలెను. ఈస్వస్తిక కరణమునకు అతి సౌభాగ్య మూల వలన జనించిన గర్వము విషయముగా ప్రయోగ ముండును. కరణార్థ లక్షణాను స్వస్తికమును చక్కగా సమీక్షింప వలెను. సాధారణముగా కరణక్రియ వాక్యార్థాభినయ లక్షణ మని నృత్తాంగ హీన రూప మని పలెదను. గతి పరిక్రమాది స్వభావముగా నుండు దీనిగుర్తించు వారు కరణప్రయోజనము గాంచ గలరు. సర్వకరణ ముల కిదియె ప్రయోజనము. ద్వేషణము నిషేధము రాహిత్య రూప మయిన వాక్యార్థము నభినయించు నప్పుడు స్వస్తిక కరణము సహక రించును. పృష్ఠస్వస్తికము కూడ స్వస్తికము వలెనె ప్రయోగింప దగి నది. పృష్ఠమున హస్తములు స్వస్తి ముద్రనుండుట వలన ముఖ్యవిషయ పరిక్రమమున దీని ప్రయోగము గొంత రాణించును. దిక్స్వస్తిక కరణము గీతవాద్యములతో నుపయోగింపుము. గాని నృత్తమునను నప్పుడు గీతనర్తనము కలిగినట్లు తోచి ప్రయోగము కలుగును కదా! అప్పుడీ కరణ ముండును. అలాతస్వస్తి ... కరణ ముపకారి. సూత్రధారుడు బ్రహ్మను నభిమంత్రించు సమయ ములో కటీసమ మను కరణము ప్రయోగింప వలెను. అర్ధరేచిత మును త్యాగోపాదానములు ... సంబంధ వ్యవహారములు కల వాక్యార్థ మభినయింప వలసి యున్నప్పుడు ... రేచిత మును ... వలెను. విక్షిప్తాక్షిప్తక కరణము ప్రధానవాక్యార్థమున ప్రయోగింప దగినది. కరణము లం దంతట నభినయహస్తములు ప్రధానములు. అభినయ హస్తము లున్నను కరణములు సిద్ధము లగును. ఈ కరణ మును వాక్యార్థాభినయము నందె ప్రయోగింప వలెను. మరికొంద రిట్లును భావింతురు. "ఒకప్పుడు కొన్ని యంగములు (అప్రధాన ములు) మోద మిచ్చునవి కా గలవు. వాని మోదరక్షణ మావశ్య కము. కావున తత్తదనుకూలముగ నభినయముల యంతరాలము లందు ప్రయోగింప వచ్చును. అట్లే గతిపరిక్రమములో కాలాంతర

సంధానములో యుద్ధ నియుద్ధ చారీ స్థానకము లందు గతిసంచారము లందు ప్రయోగింప వచ్చును'' అని. కాని కేవలము వర్తనమె ప్రధానముగా నున్న కరణమును, నృత్తహస్తమె ముఖ్యముగా నున్న కరణమును ప్రధానముగా నృత్తమున ప్రయోగించుటలో నౌచిత్యముండదు. ఈ విషయము నంతట ననుసరింప వలెను.

అర్ధస్వస్తిక కరణములలో నభినయహస్తముండదు. పాదములె స్వస్తికాకృతి కల వగును. అంచితకరణమును స్వాతిశయకరణములో ప్రయోగింప వలెను. నిర్వాణముఖ్య మయిన వాక్యార్థమున ప్రయోగింప వలెను. భుజంగత్రాసిత కరణము గతి సంవర్తములో నుపయోగించును. నృత్త మిదంపూర్వమె కాదు. అనిదంసిద్ధము. అనాది సిద్ధము. దీని నామమె యీ భావము సూచించును. దీనిలో సశంకిత దృష్టి కలదు. సమీపములోని సర్పము వలని త్రాసావేశము కల వాని గతిపలనములో నిది యుండును. పాదవశమున హస్తములు వ్యావర్తితములు పరివర్తితము లగును. ఒక హస్తము దోలాహస్తము. మరి యొకటి ఖటకాస్యము. ఇది భుజంగత్రాసితము. దీని నామసాదృశ్యమున భుజంగత్రాసిత మను చారి (గతివిశేషము) ముందు నిరూపితమగును. ఇట్టి కరణ నామ తుల్యనామములు కల సర్వచారీ విధానము లందు నిది చెప్పు కొనవచ్చును. నికుంచిత కరణ మాకాశగమనమున నున్ముఖమై వితర్కము ప్రణిధానము ప్రధానముగా నున్న వాక్యార్థాభినయములో నుపకారి. ''ఇదిగో! నే నాకాశమున విలంబము లేక వేగమున సంచరింతును'' అను హనుమద్వాక్యము నభినయించు నప్పుడు నికుంచిత ముండ వలయును. మత్తల్లికరణము మదసమత్తు లయిన వారి విషయమున నుండును. ''మదనం మత్తం తనోతీతి మత్తల్లి.'' మత్తల్లి చారియు నున్నది. దమ మదన మత్తుల ఘూర్ణనముపసర్పణ మీ కరణము సూచించును. అర్ధమత్తల్లి తరుణమదవిషయమున ప్రయోగార్హము. సవిలాసనృత్తములో లలితకరణ ముపకారము. ఉద్ధత పరిభ్రమణములో భ్రమరకము కలదు. విదూషకుని విస్మయమును సూచించు నభినయాదులలో చతుర కరణ ముండును. దీనిలో సన్నివేశాధిక్య మున్నది. ప్రమోదనృత్తములో ఉద్ధతవిధా

సమములో దండరేచిత కరణ మున్నది. వృశ్చికకుట్టిత కరణము విస్మయ మాకాశగమనాదిప్రధాన మయిన నాట్యార్థ విషయమున ప్రయోగించుట కుపయోగించును. గతి పరిక్రమములో కటిభ్రాంత కరణ ముపకారి. లతావృశ్చికము గగనము నుండి భూమిపై పడుటలో నుపయుక్త మగును. ఛిన్న మను కరణము అంగప్రతిసారణములో తాలగతి చెనుపచేయుటలో నుపకరించును. ఆకాశయానకమున వృశ్చికరేచిత కరణము, ఆగామన మాకాశగతి యగునప్పటిలో వృశ్చికకరణ ముపయుక్త మగును. వృశ్చికపుచ్ఛముగా చరణము ప్రయోగించుటలో నిది కల్గును. వ్యంసిత మను కరణము విభ్రమాది పరిక్రమ విషయముగా నుండును. ప్రకాశనము సందరణము ముఖ్య మయిన నాట్యార్థమున పార్శ్వనికుట్టక మనే కరణ ముపకారి. విద్యాధర గతి విషయమున లలాటతిలక కరణము, ఉద్ధత పరిక్రమములో క్రాంతక కరణము, నిర్భర్త్సన సుప్రసాదనాభినయ విషయమున కుంచిత కరణము, ఉద్ధతపరిక్రమ సాహస గమనాది విషయమున చక్రమండలము విదూషకుని గతివిషయమున ఆక్షిప్త కరణము నుపయోగించుట యున్నది. తలవిలాసిత కరణమును సూత్రధారాది విషయమున నాట్యాచార్యులు యోజనము చేయుదురు. [illegible] గించు దేహ [illegible] పరిక్రమణములో సన్నత కరణ ముపయుక్త మగును. విక్షిప్త మను కరణ ముద్ధత గతి పరిక్రమ సూచనమున నుపకారి. ఉన్మత్త మను కరణము నాయకుడు నాయికను సమీపించుటలో నుండును. వివృత్తము ఉద్ధతగతి పరిక్రమమున నుపయోగింతురు. వినివృత్తము కూడ తాదృశము. పార్శ్వక్రాంత మను కరణము రౌద్రప్రధాన మయిన భీమసేనాదుల పరిక్రమములో నుపయోగి యగును. నిశుంభితము పాదముచే నేల దట్టించుట యుండును గావున మహేశ్వరాభినయ విషయము. విద్యుద్భ్రాంతి ముద్ధత గతి పరిక్రమాది విషయముగా నుండును. అతిక్రాంతము కూడ గతి పరిక్రమాదివిషయము. సాధారణముగా కరణముల నామములు సార్థకములు గనె యున్నవి. వాని పేరుల బట్టియే వాని వినియోగము గుర్తింప వచ్చును. గజక్రీడిత మను కరణము నాటకోచిత విషయమున ప్రయోగార్హము. గరుడప్లుతక మిట్టిదే. గండసూచీ కరణమును

గండస్థల మందలి ప్రధాన భూషణాభినయమున ప్రయోగింతురు. పార్శ్వజాను వనుకరణము యుద్ధనియుద్ధము లం దుపకారి. సూచీ విద్ధము చింతావిషయము. మయూర లలిత కరణము మయూర నృత్తానుకారి. సర్పిత కరణ మను నామమె పాదముచే గలిగిన మందోపసర్పణ విషయ మని సూచించును. సాటోప పరిక్రమములో దండపాద ముండ వలెను. ఖేచర సంచార విషయములో ప్రసర్పితక మనే కరణము కావలెను. సింహవిక్రీడితము రౌద్రగతివిషయము. సింహాద్యభినయ విషయముగా సింహాకర్షితక మున్నది. వినయముగా సమీపమున కుపసర్పించుటలో నుపసృతక కరణ మున్నది. అనుకంపా ప్రధాన మయిన వాక్యార్థ మభినయించు నప్పుడు తలసంఘట్టితము కావలెను. గోపన ప్రధాన మయిన వాక్యార్థమున నవహిత్థ ముప యుక్త మగును. ఇదియె చింతా దౌర్బల్య విషయ మనియు నందురు. ఏలకాక్రీడిత మను కరణమున పతనకాలమున శరీరము వంగును. వల నము పొందును. ఈ పేరుతో చారి కూడ కలదు. అధమప్రకృతి కల వారి గతి విషయమున నీ కరణము సంగత మగును. ప్రణయ కోపేర్ష్యా ప్రార్థనాది విషయముగా ఊరూద్వృత్త మను కరణము ప్రయోగిం తురు. మద్య మద విషయకముగా మదస్ఖలిత కరణ మున్నది. విష్ణు క్రాంత మను కరణము విష్ణువున కిట్టి క్రమణ మున్నదని సూచించును. తద్విషయమున దీని ప్రయోగింతురు. సంభ్రాంత కరణము సంభ్రమ పరిక్రమ విషయము. ఉద్ఘట్టిత కరణము ప్రమోదవిషయకముగా నుం డును. నాగాపసర్పితము పర్యాయశః పార్శ్వములలో కుటిలగతితో నుండును. ఇది తరుణమద విషయము. శకటాస్యము శకటానుకూల మయిన బాలక్రీడాది విషయమున ప్రయుక్త మగును. గంగాదేవి యవతరణము గంగావతరణములో గోచరించును. తన్నామమే తత్కరణ విషయము సూచించు చున్నది. ఇట్లు నూటయెనిమిది కర ణములలో గొన్నిటి కిచట యథాసంభవముగా విషయము సూచిత మయినది. వీని లక్షణములు విపులముగా వ్యాఖ్యేయములు. సంగ్ర హాత్మక నాట్యవేదమున నవి చేర లేదు.

౧౭౦. యాని స్థానాని యాశ్చార్యః వ్యాయామే గదితాని తు
పదప్రచారస్త్వేషాం తు కరణానామయం భవేత్

౧౨౧. యే చాపి నృత్తహస్తాస్తు గదితా నృత్తకర్మణి
తేషాం సమాసతో యోగః కరణేషు విభావ్యతే

౧౨౨. చార్యశ్చైవ తు యాః ప్రోక్తా నృత్తహస్తాస్తథైవ చ
సా మాతృకేతి విజ్ఞేయా తద్యోగాత్కరణాని తు

వ్యాయామమున నిరూపించిన స్థానములు చారీవిధానములు నవ్రపచారములు సర్వమును నీ కరణములకు సంబంధించును. నృత్త కర్మలో నిరూపితము లయిన నృత్తహస్తముల సంబంధము నీ కర ణము లందు విస్పష్టముగ నవభాసించును. సామాన్యముగా కర ణము లందు వామహస్తము వక్షమున నుండ వలెనని దక్షిణహస్తము చరణానుగతముగా నుండ వలెనని యిది వరలో నిరూపితము. చారీ విధానములు నృత్తహస్తములు మాతృక యని చెప్ప నగినవి. ఆ మాతృకా విశేషములే కరణములు అని గుర్తింప వలెను. కరణము లనంతము లగును. వానిలో గొన్నిమాత్రము యిం దుద్దిష్టము లయినవి. ఆ యుద్దిష్ట నిర్దిష్టము లన్నియు సంగహారానుసారిత్వము ననుసరించిన వని విశదము. ఆ యా కరణము లష్టోత్తరశతము. కర ణము లష్టోత్తరశత సముద్దిష్టము లయి యుండుట తదనుసారముగ అంగ హార వికల్పనము సంభావనీయము.

అంగహారము

స్థిరహస్తము నీ యంగహారము హరప్రియము. అన్నియు హర ప్రియములే. హస్తపాదాదుల సముచిత్య యుక్త మయిన వర్తనము వలన మున్నందున నంగహార మవిచ్ఛిన్నము శుభము నగును. నానా కరణముల సమాహార మిందున్నను ఏకబుద్ధి కలుగుట యంగహారము లం దావశ్యకము. వీని యనుసంధాన మునకు యోగముగా సమాధిగా నగును గావున నివి భగవానునకు ప్రీతి నాపాదింప గలవు. కరణ సమూహముల సమ్యగ్యోజనమున నంగహారము నిష్పన్న మగును. కరణము లం దుపయోగించు సర్వేంద్రియములు సర్వదిక్కు లలో ప్రయోగింప వలెనని నాట్యాచార్యులు సంభావింతురు. అంగహార ముల ప్రయోగ మంతయు సామాన్యముగ నదృష్టార్థము. యుద్ధము నియుద్ధము నివి యొకప్పుడు విషయముగా జేసికొన వచ్చును. అంగ

హారములను ప్రయోగించు నప్పుడు వెంటనె వాని ప్రయోగఫలము విశదము కాదు. "ఈ విక్షేప భావ మిది, ఈ వర్తన తాత్పర్య మిది." అని గోచరము కాదు. దాని ఫలము దూరముగా భావింప దగినదిగా నుండును. మొత్తమ్ముపై మహావాక్యార్థమున కవి శోభా సంపాదకము లగును. అందుకనె వాని ప్రయోజన మదృష్టరూప మనుట. వీని పూర్వాంగోత్తరాంగముల స్వరూపవివేకముతో ప్రయోజనము గుర్తింప వచ్చును. మొదటనె "స్థిరహస్తమున కేమి ప్రయోజనము? అది యిది." యనునట్లు చెప్పబూనుట వృథా నిర్దేశనాయాసము. సాధారణముగా నంగహారములలో సర్వసామాన్యము లయినవి ప్రసారణాసారణము లుండును. అంగహార ప్రయోగము లందు వానిని ప్రయోగించ వలెనని కొందరందురు. కాని యా యా యంగహారములకు సముచితము లయిన వాని నూహించి ప్రయోగింప వలెను. కొన్ని యంగహారములకు కొన్ని కరణము లవశ్యముగా నుండవలెనని నియమ మున్నది. ఆ నియతము లయిన కరణములను ముఖ్యముగా ప్రయోగింప వలెను. వాని నతిక్రమించుట తగదు. "శ్రుతహానౌ కో గుణః." అంగహారములను ప్రత్యేక దృష్టితో ప్రయోక్తలు పరిశీలింప వలెనని భరత సంకేత మున్నది. స్వయము ప్రయోగ కుశలు రగువారు గమనింప దగిన విశేషము లున్నవి. బాగుగా నవయవగతిని గుర్తించిననె యీ విషయమున సమ్యగ్విజ్ఞానము కలుగును. కాకున్న దీని తత్త్వము తెలియ శక్యము కాదట! సాధారణముగా నాట్యస్వరూప తత్త్వవిదులు కరణములలో మధ్యవర్తనము (నడుముకదలుట) కలదని శిరో భ్రూ నేత్రాది కర్మలు కలవని యంశాంతముగా నొకయోజనము చేయగలరు. ఇట్టివి వీని యం దున్నట్లు వారు నంగీకరింప గలరు. అట్టి కుశలురె వీని నుపదేశమున గుర్తింప నర్హులు. గుర్తించి ప్రయోగించుటకు శక్తు లగుదురు. స్వరూప తత్త్వవిదులు కానివారు ఎంత చెప్పినను ప్రయోగింప శక్తులు కారు. వారలకు నిరూపించుటయు శక్యక్రియ కాదు. ఒకవిధముగా మాత్రము దీని విషయము కొంత గుర్తింప వచ్చును. గీతము వాద్యము లయ యతి మొదలగు వాని వివేకమున వాక్యార్థను భావించి యోజన చేయ వచ్చును. యోజన మనుసరి

కూడ ఒకవిధమున లేదు. అనంతముగా నున్నది. సుశిక్షితు డయిన లక్షణకారుడు కూడ ప్రతిపదము లక్షణ మొనరింప శక్తుడు కాడు. కాని యట్టివా డొకటి చేయ వచ్చును. "ఈతడీ యంగహారముల నిట్లు ప్రయోగించినాడు. దీనిలో నీ కరణము లున్నవి. దీని తరువాత దీని ప్రయోగించినాడు. ఇట్లు దీని యనంతరము దీని ప్రయోగింప వలయును." అని స్మృతిశక్తితో నంతయు భావించి స్వాత్మ యోజనములో కొంత సంధానము సంభావింప గలడు. ఇది యుంచవలె ప్రక్రియావిశేషము. దీని యందు నాకు కొంత నియమము నుండును. దాని సావధానముగా గుర్తింప వచ్చును. ఒక్కొక యంగహారమున నియతముగా నిన్నియే కరణము లుండవలె నన్న వ్యవస్థ లేదు. వాని వాని రీత్యనుసారమున నాలుగు గాని దా నెనిమిది వర సంఖ్య నెన్ని యైనను యుండును. కొన్నిటిలో ప్రయోగించిన కరణములనే మరల మరల నావృత్తము చేసి ప్రయోగించుటయు నున్నది. అప్పు డొక వినోదమయిన చిత్రగుంఫనము కనపడు కొనును. మదవిలసిత మను యంగహారములో కరణసంస్థానము నాలుగు పర్యాయము లభ్యాసము (ఆవృత్తి) పొందును. అప్పు డిట్టి యొకేకరణముల ప్రయోగములు "మదవిలసితము" పూర్ణ మగుచున్నది. పరివృత్తరేచిత మను సంగహారమున "పరాఙ్ముఖమిదం రూపమేవమేవ భవేదిహ" యని యనుట సాభిప్రాయముగ నున్నది. పరాఙ్ముఖ మగు విధానము మరల మరల నట్లె యట్లె యుండవలయు నట! సాధారణముగా సంగహారము లన్నిటిలో నానాకరణములు లుండును గావున చివరి రెండుకరణములను విడిచి మిగిలిన కరణములను నలుదిశలందు ప్రయోగింప వలెను. ఆ యా కరణములం దా యా వర్తనముల నిర్వర్తింప వచ్చును. తుది రెండు కరణములను మాత్రము చివరికి సమ్ముఖమున ప్రయోగించి యా యంగహారమును సంపూర్ణము చేసి ముగింప వలెను. ఇది సాధారణముగా సంగహారముల విధివిధానము.

రేచితము

ఇరువది యేడవ కరణము. రేచితము హస్తరేచనములు దీనిలో నన్నియు సంగృహీతము లగును. కరణములలో హస్తరేచనము కలవి,

కొన్ని యున్నవి. వాని నిందు చక్కగా పట్టవలయును. సుశ్లిష్టాంగము లయిన యితర కరణములను చిత్రముగా రమ్యముగా యోజనము చేయవలయును. స్వయముగా తన పనిని తాను నిర్వహించు కొను నప్పుడు స్వబుద్ధి సమాలోచనమున స్వకార్యసిద్ధి నెట్లు సమీక్షించు కొనునో యట్లే యంగహారమును యోజనమున చిత్రముగా నిష్ప న్నముచేయవలసి యున్నది. నానాకరణముల నంగహారములందు ప్రయోగింప వలెనని నిరూపించిన స్థలములం దౌచిత్యము ననుసరించి యీ భావమును గుర్తించ వచ్చును. ఎన్నియోకరణములను ప్రయో గింప వలసిన దాని లక్షణము నిర్దేశించినను వేని ప్రయోగమున రమ్యత కలుగునో సమీక్షించుట యావశ్యకము. అట్టి సమీక్షానుసా రముగ నా యీ కతిపయ కరణములనే ప్రయోగించునది. కాని ప్రయోగమునందు వెలితి లే కుండునట్లు అసంగతము కాకుండునట్లు సరిచూచు కొన వలయును. ఇదియే యుక్తి సంధిసంధ్యంగములందు స్పష్టము కా గలదు. రేచితాంగహారము విచిత్రభేద సంకీర్ణ మని కీర్తించి నారు. ఒక శివభావన కవి

> ''పంచవింశతి విచిత్ర మాతృకా
> ప్రక్రమేణ వివిధం వ్యరీరిచత్
> రేచితాంగహారణం మహేశ్వరో
> యోగమార్గమివ సప్తభిః స్వరైః''

యనినాడు. వర్ణామ్నాయములో నొక కల్యాణాత్మక మయిన భావ మున్నది. అది యీ శ్లోకమున నున్నది. అ, ఇ, ఉ, ఋ, ౡ, ఏ, ఓ అను సప్తస్వరములు మిగిలిన సర్వవర్ణములకు మూల హేతువులు. ఆ యేడు వర్ణముల ననుసరించియే "క, చ, ట, త, ప" పంచ వర్గముల లోని యిరువది యయిదు వర్ణము లావిర్భావము పొందును. యకా రాదుల యుత్పత్తియు నిట్లే సంగత మగును. పంచవింశతి విచిత్ర మాతృకల క్రమమున వివిధ వర్ణముల విశ్వము వచ్చుచున్నది. రేచి తాంగహారము విచిత్ర భేద సంకీర్ణము కదా! యోగప్రక్రియాను సారమున నిది కలుగును. మహేశ్వరుడు రేచితాంగహారణము రచ నను చేసినాడట! ఇందలి శివాత్మక మయిన శివ భావభార మాత్మ

సంవాదమున గుర్తింప వలసి యున్నది. ఇట్లనుట సర్వకరణాంగ హారము లందు యోగసాధన మున్నదనుట.

ఈ నిర్దిష్టము లయిన యంగహారము లన్నియు కరణాశ్రితములు కదా! వీని పరిమాణము కొంత సంకేతసిద్ధముగా నున్నది. కరణముల ప్రయోగముల లోని యంశాంశముల కాలక్రమమును సరిగా నిర్వహించినచో తగిన వస్తున్న క్రమమున కరణముల సమ్యక్కరణము సంగతమగును. కరణ ప్రయోగము చక్కగా నుండును. కొన్ని యంగహారములలో నాలుగు కరణము లున్నవి. కొన్నిటిలో పండ్రెండున్నవి. మరి కొన్నిటిలో నిరువది నాలుగున్నవి. ఈ కరణము లొకటి రెండు హస్తములలో నున్నప్పుడు వాని కాల పరిమాణ మొకవిధముగా నుండును. లోకి నాట్య గతుల కాలమును గూడ సందర్భ గణింప వలసి యుండును. ఈ తాల కాలాదులను గూడ గలిపి కలుపుకొనగా త్ర్యశ్ర గతి సమానమున నుండునవి పదునారును, చతురశ్ర తాలవిషయములు సమానముగ సిద్ధము లగును. సమస్తమీ విధముగా సంగహారములు నున్నది గండు. ఇది కరణములలో కాల క్రమము కొంత తక్కువ యయినను అదే యంగహారము లో మన కరణ క్రియా యోగ్య శాస్త్ర విధానమున విధి యందు నాయుధము సమముగా సర్దుకొనును.

౧౭౩. ద్వాత్రింశదేతే సంప్రోక్తా హ్యంగహారా ద్విజోత్తమాః
చతురో రేచకాంశ్చాపి గదతో మే నిబోధత ।

భరతు డనుచున్నాడు. ద్విజోత్తములారా! అంగహారములు ముప్పది రెండు సంకీర్తితము లయినవి. వీని నుపకరించు రేచకము లున్నవి. వాని నిక నిరూపింప వలెను. వాని గుర్తింపుడు! పాద రేచక మొకటి. రెండవది కటిరేచకము. మూడవది కర రేచకము. నాల్గవది కంఠరేచకము. పాదముల రేచనమనగా పార్శ్వభాగముల రేచనము కాదు. రేచన మనునది యొక విధ కదలిక. అంగుష్ఠాగ్రము అంతః బహిః సన్నతముగా నమన మున్నమనము కలిగి గమనము కలదగుటయు నిందు పరిగ్రాహ్యము. కర రేచన మనుట హస్తముల చలనము. పర్యాయముగా ప్రసృత భ్రమణ ముద్దిష్టమగును. కంఠ

రేచకము. గ్రీవా రేచకము. మెడ కదలుట. కటిరేచకము = కటి చాలనము. నడుము కదలుట. ఇట్టి వివి "వైశాఖరేచిత" మను కరణమున సంగృహీతములు. కేవల మటు కరణములలో నంగహారములలో కలసి యుండుటయె కాక వీనికి దృష్టార్థత యున్న దనియు విశదము చేయుటకె యిచట వేరుగా చెప్పవలసి యున్నది. ఈ రేచకము లందు సుకుమారము లయిన గీతములు వాద్యములు ప్రధానముగా నుండు ప్రయోగముననె వీనిని ప్రయోగింప వలెను. ఈ కరణాంగహార రేచకములు పూర్వరంగములకు వైచిత్ర్యమును సంపాదించునవిగానె యుపయుక్తము లగునా? అను ప్రశ్నకు సమాధాన మిట ప్రస్తుతింపము.

౧౨౪. రేచితాఖ్యః పృథగ్భావే వలనే చాభిధీయతే
ఉత్సాహనా త్పృథగ్భావా చ్చలనా చ్చాపి రేచకః

౧౨౫. పార్శ్వే పార్శ్వే తు గమనం స్ఖలితైః చలితైః పదైః
వివిధైశ్చైవ పాదస్య పాదరేచక ఉచ్యతే

౧౨౬. త్రికస్యోద్వర్తనం చైవ కటిచలన మేవ చ
తథాపసర్పణం చైవ కటిరేచక ఉచ్యతే

౧౨౭. ఉద్వర్తనః పరిక్షేపో విక్షేపః పరివర్తనం
విసర్పణం చ హస్తస్య హస్తరేచక ఉచ్యతే

౧౨౮. ఉద్వాహనం సన్నమనం తథా పార్శ్వం చ సన్నతిః
భ్రమణం చాపి విజ్ఞేయో గ్రీవాయా రేచకో బుధైః

వేరుగా నుండుటలో (పృథగ్భావము) చుట్టుకొనుటలో (వలనము) రేచిత పదము నుపయోగింతురు. ఉత్సాహము కూడి యుండుటను, పృథక్ స్థితి కలదగుటను, చలన వలనములు కలిగి యుండుటను అవయవముల విన్యాస విక్షేపమును రేచక మనుట యుక్తముగనె యున్నది. పాదరేచకములో పాదముల వివిధములగు సంచలనము లుండును. స్ఖలిత చలిత పదములతో ప్రక్క ప్రక్కలకు గమనము చేయుట పాదరేచక మగును. వివిధములగు పదవిన్యాసములు చిత్ర విచిత్రములుగ నుండును. అందు కొన్ని విన్యాసములు స్ఖలితములు. పదముల తొట్రుపాటందు గోచరించును. కొన్ని విన్యాసములు చలితములు కదలికలు. ఇట్టి విన్యాసములతో పార్శ్వ పార్శ్వములకు

జరుగుట గమించుట పాదరేచకమని పరిభాషిత మయినది.

కటిరేచకము మరి యొకటి. ఇందు త్రిక ముద్వర్తిత మగును. త్రిక మన్నది పృష్ఠమున పిఱుదు భాగపార్శ్వము. పృష్ఠపీఠము తిరుగుళ్లు పడుట యుండుండును. కటి వలిత మగుట యుండును. కటి వలన మనునది నియత మయిన రీతిగా నడుము వంపు సొంపు. పిఱుదుల త్రిప్పులతో కటి సంచలనములతో జరుగుళ్లుండుట కటిరేచక మగును.

హస్తరేచకము మూడవది. హస్తాగ్రముగా చెప్పదగిన హస్తము రేచక హస్తపదమున గుర్తింప వచ్చును. హస్తమునకు సంబంధించిన యయిదు విక్షేపములు రేచకముఖ్యములు. మొదటిది యుద్వర్తనము. హస్తమును త్రిప్పుచుట చిల్లికల వేయుట లనునవి వసనములతో గూడిన వస్త్రములతో నుండవలెను. పరిక్షేపము రెండవది. హస్తము నటు నిటు విసరుట్లు, విసరుట దీని స్వరూపము. మూడవది విక్షేపము. వేగక్రియతో దూరము విదల్చుట. నాల్గవది పరివర్తనము. నానాస్థితికము లయిన హస్తవిన్యాసముల పరావృత్తి. అయిదవది విసర్పణము. విసర్పణము ప్రసర్పణ మొకటి. ఏకస్థానమున నుండుట గాక స్థానాంతరమునకు జరుగుట. ఇట్లు హస్తము నానావిన్యాసములు కలదగుట హస్తరేచకము.

గ్రీవారేచకము నాల్గవది. ఇదియె కంఠరేచకము. గ్రీవారేచనమున ఉద్వాహన మనునది యొకటి యున్నది. ఇది కంఠధారణ స్థితిని సూచించు క్రియ. మరియొకటి సన్నమనము; వంగి యుండుట. మెడవంపులో నిది యున్నది. మెడవంపు లనేకవిధములు. ముందు వెనుకలకు సన్నత మగుట; పార్శ్వములకు సన్నత మగుట. ఇంకను సవ్య మపసవ్యముగా మెడను త్రిప్పుట, ఇట్టివి గ్రీవాక్రియలు. ఈ క్రియ లుండుట గ్రీవారేచకము. ఈ విన్యాస విలాసముల ననుసరించి నాల్గు రేచకములను గుర్తింప వలెను.

పిం డీ బం ధ ము

ఇట్టి విధానములు దేవతా పరితోష మిచ్చును. నానా వైచిత్ర్యము లిందుండుటయె దేవతా తోష కారణము. నానా

విచిత్రతయు పిండీబంధముల నిర్మాణమున సిద్ధ మగును. ఆ యా దేవతల ధ్వజప్రతికృతులుగా పిండీబంధముల నిష్పత్తి యున్నది. ఈ పిండీబంధము లవతరించుటయు నొక రమణీయ సన్నివేశము. ఒకప్పుడు శంకరుడు రేచకములతో నంగహారములతో నృత్త మొనరించు చున్నాడు. అప్పుడు పార్వతీ దేవి సాభిప్రాయముగ చూచినది. దినాంతమునందు సంధ్యా కాల సమయమున ప్రమోద వికాసమయము లయిన యా పుణ్యాత్మక సమయములందు నిత్యము శంకరు డట్లు నిరతిశయముగ నృత్త్య మొనరించుటను పార్వతి భావించినది. శంకర నృత్త్య మది సుకుమారముగ లేదు. సుకుమారప్రయోగ మయినచో బాగుండునని పార్వతి భావనము. అప్పుడిక పార్వతి గజ్జె కట్టినది. అర్థసహితముగా సుకుమార ప్రయోగ మాచరించినది. ఆ యంగ హారములనె యా రేచకములనె పార్వతియు ప్రయోగించినది. శంకరు డెన్నిటి ప్రయోగించినాడో తానును వాని నన్నిటి ప్రయోగించినది. ఆ యంగహార ప్రయోజనమె యీ యంగహార ప్రయోజనమును. అంతయు నొకటియె. సర్వము సమానమె. కాని యాకార విశేష సంపత్తి యున్నది. శంకరుడు ప్రయోగ పరవశుడై యున్నాడు. పార్వతియు ప్రయోగ సమ్మోదితయై యున్నది. ఇద్దరు ప్రయోక్తలు, ఏకభావమున ప్రయోగించుట — పిండీబంధ — నిష్పత్తికి హేతు వయినది.

దక్షయజ్ఞ సమయమున ప్రహర్ష పరవశు లయిన ప్రమథులు పార్వతీ శంకరుల ప్రయోగము భావించి నానా వాద్యములు ప్రయోగించి నారు. నంది, భద్రముఖ, వీరభద్రాదులు నందిభద్ర దేవతా గణము. వారు మృదంగము, భేరి, పటహము, ఝంఝు, డిండిమము, గోము ఖము, పణవము, దర్దురము మొదలగు వాద్యములు కూర్చినారు. అప్పుడును మహేశ్వరుడు లయతాల వశముగా నానాంగహారము లతో నృత్య మొనరించినాడు. ఇక నది చూచి హృష్టపుష్టు లయిన నందిభద్రముఖాదులు "ఒక రిద్దరె కాక నలుగు రయిదుగురును పిండీ బంధ మేర్పఱుప వచ్చు" నని భావించి సలక్షణముగా పిండీబంధముల నిర్మాణించిరి.

ఈశ్వర పిండి — ఈశ్వరుడు
పట్టిస పిండి — నంది
సింహవాహన పిండి — చండిక
తార్క్ష్య పిండి — విష్ణువు
పద్మ పిండి — బ్రహ్మ
ఐరావత పిండి — ఇంద్రుడు
ఝష పిండి — మన్మథుడు
శిఖి పిండి — కుమారస్వామి
రూప పిండి — శ్రీదేవి
ధారా పిండి — గంగ
పాశ పిండి — యముడు
నదీ పిండి — వరుణుడు
యక్షి పిండి — కుబేరుడు
హల పిండి — బలదేవుడు
సర్ప పిండి — నాగులు
గాణేశ్వర పిండి — గణపతి

ఇట్టి యెన్నియో పిండీబంధ విశేషములు విస్తృతములు అగునవి. ఆయా దేవతల క్రమానుసారముగా ధ్వజ వాహనాయుధ రూపముల బోలించు పిండీబంధములు నిర్మించిరి. ఈ పిండీబంధనములు బహుప్రకారము లగును. ఆధారభేదము, అంగభేదము, ప్రయోగభేదము, వ్యక్తి భేదములచే నానాత్వము కలుగును.

భూమి, నాలుగు దిక్కులు, ఆకాశ ద్వయము మని యాధార స్థానము లేడున్నవి. రెండు హస్తములు, రెండు పాదములు, రెండు నేత్రములు, శిరము నని యంగభేదము లేడు. ఒక డగుట యనేకు లగుట యనునది ప్రయోక్తల ననుసరించిన భేదము. అందును సమ ప్రయోగము విషమప్రయోగ మని భేద మున్నది. ఈ ప్రయోగ ములను కరణములతో నిర్వహించుట, అంగహారములతో నిర్వ హించుట అనుభేదమున పారమేశ్వర పిండీబంధము లనేక రూపము లగుచున్నవి. ఆ యా దేవతల యా యా ప్రకృతులను తదంతర్భాగ

ములను సూచనము చేయుటకై కేవలము కరణముల ప్రయోగించుట గూడ హర్షదాయి కా గలదు. ప్రధానదేవతోద్దేశమున ప్రవృత్తము లయిన పిండీబంధములు మాత్రమే యిచట నిర్దిష్టము లయినవి. మహాదేవుడు పరశివుండే ప్రధాను డగుట, యాతండు ముఖ్యముగా పరితోషణీయు డగుట ఈశ్వరపిండి నిర్దేశము సముచితముగ నున్నది. శివు డీశ్వర శబ్దవాచ్యుడు. నిర్విశేషరూపుడు. తత్సూచకమె శివలింగాకృతి. తదాకృతి పిండీబంధము శివ పరితోషార్థము.

"పిండ్యా బధ్యతే = బుద్ధౌ ప్రవేశ్యతే ఆధారాంగాది సంఘాతః పిండీబంధఃఆకృతి విశేషః—"

సమూహాత్మక మయిన యొకానొక ప్రయోగ ప్రదర్శనమున ఆధారాంగ ప్రయోగ సాధకుల సవిశేష మయిన విన్యాస విలాసము మన బుద్ధియందు ప్రవేశించును. అట్లు సిద్ధమైన మన యాస్వాదానుభవమున గోచరించు ఆకృతివిశేషమును పిండీబంధ మందురు. కరణాంగహారము లన్నియు పిండీవిశిష్టములుగా గోచరించుట బట్టి యనియే పిండీబంధము లనియు పరిగణితము లగుచున్నవి. వీని యన్నిటి భావనా వ్యూహములో తుదకు మహామహేశ్వరుడె వ్యక్తస్వరూపుడై గోచరించుటను పిండీ బంధ వ్యవహారము కలుగును.

పరమేశ్వర పిండీబంధ మీశ్వరపిండి. మహేశ్వరుని యాయుధ విశేషమయిన త్రిశూలము యొక్క యాకృతి యిం దుండును. నంది బంధము పట్టసపిండి. ఆతడు పిండీబంధ లక్షణ విధాత. నంది పిండియు త్రిశూలాకృతి నుండును. దేవీపిండి సింహాకృతి కలది. ఐరావత పిండి గజాకృతి. రూపపిండి పద్మాకారమున నుండును. ధారాపిండిని మఱల మఱల ప్రయోగించి నపుడు నదీపిండి నామము కలుగును. కుబేరుని పిండి ముద్గరాకృతి నుండు నట! పిండీవిధానము లిన్నియే కా ద ని యంటిమి. "త్రిశూలాకృతి సంస్థానా రౌద్రీ స్యాదంధక ద్విషః" రౌద్రీపిండి త్రిశూలాకృతి నుండు ననుటచే నాయా చిహ్నలు కల యా యా దేవతల కర్మాది సూచక రూపమున నితర పిండీ విధానములు గూడ నుపలక్షించునది. దేవత నారాధించు నపుడు నృత్తమున దేవతా పరితోషణ మావశ్యక మగుచున్నది. ఆ నృత్తమధ్య

ముఖ్యముగా దేవత యొక్క యోగ్యమగు నాహార్య భావాదుల నను కరించు సంగ ప్రయోగ మొనరింపవలసియున్నది. కావుననే రత్నావళ్యాది రూపకములలో తెలుపుచున్నట్లు మను కరణమున దేవీ కర్మ భావము సూచిత మగుచున్నది. [illegible] నిమిత్తమే మను [illegible] కరణమున ప్రాపంచిక [illegible] మగు సంపత్తి యున్నది. గంగావతరణ (౮౧) మను కరణములో గంగావని యోగ్యాకార గతి సూచన మున్నది. [illegible] కరణములో [illegible] సూచిత మగుచున్నది. [illegible] యున్నది. [illegible] మను [illegible] లయిన [illegible] యున్నది. కావున – రేచితాంగ [illegible] దేవతలు [illegible] రేచి తను ప్రయోగింప [illegible] ప్రసిద్ధ మగుచున్నది. ఇట్టి వి[illegible] లేదు. అయినను "అగమ [illegible] ప్రాంశము [illegible] సూచింప వలసి వచ్చినది.

౧[illegible] ఏవం త్వంగహారాంశ్చ పిండీబంధాంస్తథైవ చ
సృష్ట్వా భగవతా దత్తాస్తండవే మునయే తథా

పరమేశ్వరుడు రేచకములను అంగహారములను పిండీబంధములను నిర్మించి తండు వను మునికి నప్పగించెను. ఇందు పిండీబంధ మని చెప్పుటచే [illegible] వానిలో [illegible] లలితము మొదలగు కరణములను సూచించినట్లు యగుచున్నది. అందు ననే కేవల కరణ ప్రయోగము [illegible] మున్న దని, దాని ప్రయోగ మదృష్టప్రయోజనక మని చెప్పినట్లు భావింప వలయును. అంగహారప్రయోగము లం దపరిహార్యముగా పిండీబంధ సంబంధ మున్నది. అంగహారములె పిండీబంధము లన్నమాట. కరణముల సమూహరూపముగా నిరూపించిన యంగహారములు పిండీబంధముల నిష్పత్తిలో నుపాయము లనుట భద్రముగా గుర్తింప వలెను. ఇంక నిట్టి వాని నభ్యూహించి ప్రయోగింప వచ్చు ననియు యీ వచన

మున ప్రయోగ ప్రత్యనుజ్ఞానము నిశ్చయించునది. శివుడు సంధ్యా కాలము లందు నృత్తము స్మరించెనని పూర్వము నిరూపితము. ఇచట నిర్మించుట యున్నదని పూర్వవిరోధము శంకింప నక్కఱ లేదు. పదములలోని వర్ణములు ప్రవాహరూపమున ననాదులు. అట్లె యిందలి స్థానకములు, చారీరీతులు, నృత్తహస్తములు, భ్రూ తారక కర్మలును ప్రవాహానాదులు. అయిన నవి ప్రతిప్రాణి యందలి స్థానకరణముల సంపత్తులచే నొక పౌర్వాపర్య మభివ్యక్తము చేసికొనును. ఇట్టి పౌర్వాపర్య నిబంధన ముండుటచే కృతకమె యగును. కల్పిత మయినను పూర్వపూర్వరచనల సజాతీయత్వ ప్రవాహమున నిత్యమె యన వచ్చును. ప్రకృత నృత్తము నిట్లె సంభావించిన పూర్వవిరోధ మేమియు నుండదు. తండువు కిచ్చినా డనుటలో నొక భావ మున్నది. తండువు ముని. ఊహాపోహాది కుశలుడు. శోభాప్రధానముగా వైచిత్ర్య మనుసంధింప గలడు. తన బుద్ధిచే నాలోచించిన రమ్యత లను గూర్చగలడు. లక్ష్య మిది నిరూపము కాక శోభాప్రాధాన్యమున సుందరమె యగును అని,

నృత్తనాట్యములు

౧౩౦ తేనాపి హి తతః సమ్యక్ గానభాండ సమన్వితః
నృత్తప్రయోగః సృష్టో యః స తాండవ ఇతి స్మృతః.

శివదత్త మయిన నృత్తమును తండు వతికుశలముగ గుర్తించి, గానములతో భాండములతో గూడుకొన జేసి నృత్త ప్రయోగము సృజించినాడు. అది తండుసృష్ట మగుట తాండవ మయినది. నృత్త ప్రయోగమును సమ్యక్ వైచిత్ర్యమున తండువు సృజించినాడు. అతి సమంచితము లయిన తాలముల సామ్యము సంగత మగునట్లు చేసినాడు. గీతము వాద్యము సమ్యగంచిత మగునట్లు చేసినాడు. సుసంగతములగు నట్లొనగించినాడు.

"మునుల కభినయములు తెలియవు. వారి కందభిజ్ఞానము లేదు. వైదుష్యము లేదు. గీత ప్రసాగములలో వారల కర్థభావన మెక్కడిది ?" అని కొందరాశంకింప వచ్చును. ఇది భావింపుడు ! నృత్తము నాట్యమునకన్న భిన్నమా ? అభిన్నమా ? నాట్యభిన్న మయినచో

నాటికి ప్రయోజనము కలదా? లేదా? నృత్తము నాట్యభిన్నము కాదు. అంగవిక్షేపము నృత్తము గీత వాద్యములు దానిలో దీనిలో సమానము. నాటకములోని సందర్భ [illegible] విషయము చేసికొనిన యభినయ మంత [illegible] నున్నది. [illegible] ప్రయోగము నృత్తమునకు [illegible]. [illegible] ప్రియుని తోడి [illegible] యాదార్థ భావిత [illegible] యున్నది. "[illegible]" నాని ప్రత్యక్షముగ నున్న [illegible] కదా! [illegible] యున్నది. [illegible] విశేష [illegible] ప్రతి [illegible] నున్నది. నృత్య [illegible] ఏమి? అని [illegible] యున్నది. నాట్యములో [illegible] కాదా. "[illegible] యున్నది. [illegible]! ఖండిత. [illegible]! [illegible] నృత్త [illegible] నున్నది." అని [illegible] గదా! [illegible]! [illegible] ఏమి? [illegible] సాత్త్విక మంగీకృతము. ఆంగికము స్ఫుటము. [illegible] నృత్త నాట్యములలో నేకవిధము. స్త్రీ పుం భావాశ్రయ మగుట శృంగార మంతట సరిగా నుండును కదా! [illegible] సమానముగా నున్నది కావున నృత్తము నాట్య భిన్నము కా [illegible] సమంజసముగా నున్నది. ఇక నీ యంశమును సూక్ష్మము చేయవలసి యున్నది.

నృత్త మేల?

౨౬౧ యదా ప్రాప్త్యర్థ మర్థానాం తజ్జ్ఞైరభినయః కృతః
తస్మాన్నృత్తం కృతం హ్యేతత్కం స్వభావ ముపేక్షతే.

౧౩౭ స గీతకార్థసంబద్ధం న చాప్యర్థస్య భావకం
కస్మాన్నృత్తం కృతం హ్యేతద్గీతేష్వాసారితేమ చ ?

నాట్యతత్త్వజ్ఞు లయిన ప్రయోక్తలు కావ్యార్థములను సాక్షా త్కారబుద్ధితో స్వీకరించుటకై యాంగికాద్యభినయము నిర్మిత మయినది కదా! ఈ నృత్తశబ్దమున చెప్పదగిన దిది యేల నిర్మిత మయినది? దీనిని నాట్య మని యనక నృత్త శబ్దమున వ్యపదేశింప నేల? పోనీ? నాట్యము కన్న నృత్తము వేరె యనుకొని యీ వ్యప దేశము చేసి రనుకొందము? ఇది యెట్టి స్వభావ మపేక్షించును? దీని స్వాత్మగత మయిన లక్షణ మేమి? దాని నెట్లంగీకరించిరి? దీని స్వరూపమున లౌకికత్వమున్నదా? లోకోత్తరత్వమున్నదా? లౌకి కత్వమె యున్న దన్న ఘటపటాదుల వలె నిది తుల్యాకృతి యగును. తదనుకార మేని యగును. ప్రతిబింబరూప మేని యగును. అంత కన్న నేమి యగును? అది యెట్లయిన దాని యందంతట నాట్య చ్ఛాయ యుండక తప్పదు. చిత్రపుత్రికలు పుస్తములు కథాపర్యం తము సర్వము సాక్షాత్కార సమాన మయిన సంవేదన సంపద యుండును గావున నాట్యభాగ నిష్యందములు కాక మానవు. నృత్త లక్షణము లోకోత్తర మన్నచో నది నాట్యమున కవాంతర భేద మాత్రమె యగును. అది యంతమాత్రమె యయినచో ప్రయోజన మేమియు నుండదు. నృత్తమునకు స్వరూప గత మయిన స్వభావ మున్న నది యవశ్య ముపలక్షణీయము. అదియె లేదు కదా!

రా గ కా వ్య ము లు

ప్రయోజన భేద మున్న దని నాట్య నృత్తములకు భేదము చెప్పుటయు సంగతము కాదు. రాగకావ్యము లందును చతుర్వర్గో పదేశ మున్నది. డోంబిక మొదలగు నుపరూపకములలో ప్రచ్ఛన్న రాగ పరమ రహస్యముగా కామోపదేశ ముండనే యున్నది. కొన్ని కొన్ని సామాన్యాభినయము లందు ప్రచ్ఛన్నరాగము మన్మథదేవ సారసర్వస్వ మని యనినారు. సింహ సూకర భల్లూక కాసరాది వర్ణనమున గూడ అప్రస్తుతప్రశంస అర్థాంతరన్యాసము దృష్టాంత ములచే పురుషార్థ ముపదేశింప బడుచున్నది. ఇట్లు ధర్మాది ప్రయో

బడ ప్రవృత్తికై కవులు నాగరకాంత్యములను అభినేయములుగా చేసిరి. కాగా నీ నృత్తము నాట్య మేల కాదు? నాట్యము నృత్తము కా నందేల? దా కుంచ దన్న భేదని స్వభావము చెప్ప వలెను. భిన్న స్వభావ మేమియు లేదు. స్వభావభేదమున ప్రయోజనభేదమున నృత్తము నాట్యభిన్నమని స్పష్ట మగు చున్నది.

“నేత్రాది వికారములనె నృత్తాంగములు భావించితిమి. అభినయము నుండు టచే నిద్ది నాగరకాంత్యులు నాట్య మనుకొందురు. నిజమునకు అట్టి వాని నుండదు. అవకాశము లేదే నృత్యత్వము కాదు! గీతములు నుండును ఆవర్తనము ప్రకాశించినను తాండవమును నర్తకాంగములు నిర్మితము స్వరితము లేదనియు మొదలగు వానిలో నభినయము లేదు. ఇట్టి నృత్తము నాట్యము కాదా!” అని భరతాదు లను చున్నారు. నృత్తమును నాట్యము నుండి విభాగించు టెందుకు ప్రయోజన మున్నది? నృత్తము నాట్యము లేక ముండదు. అభినయముల కుం మనవియోగ ముండును స్పష్టము. గీతవాద్యముల వలె నృత్త మును ఉపయోగించ వలెను. గీతము వాద్య ప్రత్యయము ది త్తన్నృత్తము సంభావనలను సూచించుచు ఉపయోగించును. నాట్యము గీత వాద్యములను పోషించు నట్లు నృత్తము ఉపయోగించును. దీనిలో నృత్త మే స్వభావము నశించుచున్నది? అట్లే నృత్తము గీతవాద్యములలో నుపయోగించు నపుడు? అందును లోక స్వభావ మనుకరించునా? లోకస్వభావ మనుకరించునా? లోక స్వభావము యొక్క లోకవృత్తి ననుగమించి నట్టిదగును. అట్లు నాట్యాంగముగ నటులు వాడిన నృత్తము, లోకస్వభావము యొక్క నాట్యధర్మ్యనుప్రవేశము కలుగును. సుందరమై యుప రంజక భావానుప్రవేశము పొందు నాట్యగర్భమున నృత్తము ప్రవే శము పొందును.

పూర్వరంగమున వైచిత్ర్యసిద్ధికై నృత్త మావశ్యక మని యందురు కొందరు. పూర్వరంగములో బ్రహ్మగీతి ప్రయోగింపబడు కదా! బ్రహ్మగీతియు నృత్తమును అంగాంగి భావము పొందు చుండునా? ఇది సమంజసము కాదు. “మహాగీతేషు వైవాదాన్

సమ్యగేవాభినేష్యసి'' అనినట్లు మహాగీతములలో సమ్యగభినయము ప్రసిద్ధము. మహాగీతార్థముల ప్రాప్తికై వాని నభిముఖము చేయుటకై విహితమగు నిదియు నభినయ ముండుటచే నాట్యతుల్యమె కదా! 'ఇది నాట్యము కాదు నృత్త' మని యేల యనవలయును? నృత్త మని వేరుగా ననిరి పో! గీతకార్థాభినయ మొనరింప వలసి యున్నప్పుడు ఆంగిక హస్త కార్యాద్యభినయ వ్యతిరిక్తమగు నే స్వభావ మిందున్నది? అది యేదియు గోచరింపదు కదా! వేరుగా తలచబడిన యీ నృత్తస్వభావము గీతకార్థ సంబద్ధము కాదు. అర్థ భావకమును గాదు. గీతము లాసారితములు కాగా దీని నృత్త మని నవనామమున నేల యనవలెను? గీతకార్థములు వస్త్వంగ ప్రభృతు లున్నవి. వానితో నృత్తము సంబద్ధము కాదు. వాని మధ్యలో నిది పరిగణితము కా లేదు. సుషిరాది వాద్యము లోకపిధమున నుపయోగించుట యున్నది. గీతకాదుల స్వరూపమునకో పదమునకో తాలమునకో సుషిరాదికము భావకము తదర్థ ప్రాపక మగును. ఈ నృత్త మా విధమున స్వరూప పద తాల భావకముగ గూడ గోచరింపదు కదా! నృత్త మని దీని వేరుచేయుటలోని భావ మేమి?

స్తుత మాపూరిత మయిన సుషిరము స్వరాత్మక భాగములో లగ్నస్వరమై స్థాన ప్రదాయిగా నుండి స్వరపరమార్థము నందించును. అవనద్ధ వాద్యము కూడ తాలాంశమున ప్రమాపకమై పదార్థాభినయమున నుపయోగించును. రేచకాంగహారముల నిబంధరూప మయిన నృత్తముచే నే యర్థ మభినీతము కాదు కదా! కాగా పృథఙ్నిబద్ధములగు నృత్త రాగ కావ్యములలో గూడ నాట్యరూపమే యవభాసించుచున్నందున నృత్త తాల గీతకాద్యుపయోగము దుర్ఘటమె యగుచున్నదె!

ప క్ష త్ర య ము

ఇంతటి యీ వ్యవసాయములో నిది నృత్తము నాట్యమె కాదా? ఇది యేటి నృత్తము? అను వాదసంక్షేమ మునకై మూడు పక్షములు సంక్షిప్తముగా నుపక్షిప్తము లయినవి. అవి యివి.

౧. నృత్తము నాట్యమె. కావ్యార్థ ప్రాప్తికై ప్రయోక్త

లోనరించు నభినయము లేదు. నృత్తము పురుషార్థములు నిరూపించును. కవులు రాగకావ్యము లట్లు నిరూపించిరి. గాత్రవిక్షేప రూపాభినయము నాట్యములో వలె నీని యందును గలదు. ఇక నృత్త మేమి?

౨. లౌకిక స్వభావానుకార రూపముగా లక్షిత మయిన నాట్య మున నృత్త మేమి యుపకారము? గీతవాద్యాదుల వలె నిది యుపకారి యగుట లేదు. నృత్తము లౌకికధర్మి యయినను నాట్యధర్మి యయినను నాట్యాభిన్నము. ఇక నృత్త మేమి?

౩. గీతవాద్యములు రసాభివ్యక్తి సంపాదించుటలో నిందు నాట్యాతిరిక్తాభినయ మేమున్నది? పూర్వరంగాంగము గా నిది యుప యోగించు ననంజక మన్న సరియగు గాని. నృత్తాల ప్రక్రియ లలో నుపయోగము నాట్యమునకు నుపకారి యగుట లేదు. ఇక నృత్త మిది యేమి?

నృత్తప్రశ్నము

౧౩౩ అత్రోచ్యతే న ఖల్వర్థం కంచిన్నృత్త మపేక్షతే
కింతు శోభాం జనయతీత్యత్ర నృత్తం ప్రవర్తితం
౧౩౪ ప్రాయేణ సర్వలోకస్య నృత్తమిష్టం స్వభావతః
మంగల్యమితి కృత్వా చ నృత్తమేతత్ప్రకీర్తితం
౧౩౫ వివాహ ప్రసవావాహ ప్రమోదాభ్యుదయాదిషు
వినోదకారణం చేతి నృత్త మేతత్ప్రవర్తితం
౧౩౬ అతశ్చైవ ప్రతిక్షేపాద్భూతసంఘైః ప్రవర్తితాః
యే గీతకాదౌ యుజ్యంతే సమ్యఙ్నృత్త విభాగకాః
౧౩౭ దేవేన చాపి సంప్రోక్తః తండుస్తాండవ పూర్వకం
గీతప్రయోగ మాశ్రిత్య నృత్తమేతత్ప్రవర్త్యతాం
౧౩౮ ప్రాయేణ తాండవవిధిః దేవస్తుత్యాశ్రయో భవేత్
సుకుమారప్రయోగశ్చ శృంగార రస సంభవః

ఇక నిది వక్తవ్యము. నృత్త మే యర్థము నపేక్షింపదు. కేవల మది శోభ సంపాదించును. అందులకే దాని ప్రవర్తింప జేసితిమి. సర్వలోకమునకు స్వభావసిద్ధముగ నృత్త మిష్టము. నృత్తము మంగ ల్యము. అందుకని యీ నృత్తము చెప్పితిమి. వివాహ ప్రసవ

ప్రమోదాభ్యుదయాదులలో నృత్తము వినోదకరముగా నుండు నని ప్రసరింప జేసితిమి. నృత్తము వినోదహేతు వగు ననియే గీతకాదులలో నృత్తవిభావకము లయిన కొన్ని శబ్దములు దేవతలచే ప్రతిక్షిప్తము లయినను వినోద ప్రీతి కల భూతసంఘములు ప్రవర్తింప జేసినవి. మహాదేవుడును తాండవ మొనరించి తండుమునితో నిట్లని నాడు. "గీతప్రయోగ మాశ్రయించి నృత్త మిది ప్రయోగింపుము!" అని. సాధారణముగా తాండవవిధి దేవస్తుత్యాశ్రయముగా నుండును. అది సుకుమార ప్రయోగము. శృంగార రస సంభవమును. మహేశ్వర దేవుడె సంతోష పూర్వకముగా నిట్లనినాడు కదా! ఇది పై పై భావముల తేటు.

గీత రంజనము

పూర్వ ముపక్షిప్త పూర్వపక్ష విక్షేపమున కిట్లు భావభారము నిండుండి పిండ వలసి యున్నది. ఇది యభినవగుప్త భావధార. నాట్యము నృత్త గీత మయము. అం దంగవిక్షేప మున్నది. రాగకావ్యాది నృత్తము కూడ తాదృశమె. లౌకిక నృత్తమున గూడ నిది యున్నది. నాట్యలక్షణమునవె యది గోపిత మగును. గాత్రవిక్షేపణ మున్నది కదా! పదపాఠ మున్నది కదా! పదజాత మభినీయమాన మగుచున్నది కదా! అర్థ మభినీత మగునని యేల అనుసంధాన మొనర్పను? అది మాత్రము నాట్యము వలె సాక్షాత్కార యోగ్య మగుట లేదా? అంగోపాంగముల పరిక్షేపము వాక్యమున జెప్పినట్లె కన్పడునె! పదార్థసంవాద మనుసంధించు కొనియె గాన మొనరింతురు. తన్మయీభావ స్పృహాబంధ ముండి తీరును. సాత్త్విక సంపత్తి స్ఫుటమె యగును. నృత్తకావ్యము లందును వర్ణభంగము కలిగిన నభినయ కథయె యుండదు. కేవలనృత్త భావ మొకచో నున్నను కావ్యార్థముల లోని యర్థతత్త్వముల సౌకుమార్యమునె యది సూచించును. నృత్తములో ధారాపరిక్రమ రూపముగా లయవిశేషము ప్రయోగించు నప్పుడు చేయు గాన మెవరి దందుము? నర్తించుటకే తెంచిన లోకనర్తకియె యిప్పు డీ విధమున లోకవచనమె పలుకు చున్న దనుకొన్న నది యెట్లు సంగతము? పాటలో స్వస్పందమున

[illegible] నాట్యమే కదా! [illegible] నృత్య [illegible]ంచి గాన [illegible]రించి [illegible] గీతము [illegible] నృత్తము [illegible] గీతనృత్తాదుల [illegible] ప్రయోగ[illegible] —"ఇది [illegible] ప్రయోగ[illegible] [illegible] గీతముల [illegible], సంగ [illegible] "[illegible]! [illegible] నిన్ను [illegible]" [illegible] [illegible] సంగ[illegible] [illegible]ంప [illegible] నృత్య [illegible]రిం చును. గీ[illegible] ప్రభువుల హృదయ ప్రదే శము [illegible] చేయును. [illegible] హారము లందున్న హస్త ప్రభూ[illegible] [illegible] రములను తుల్యరూపముగ [illegible] ప్రదర్శించును. గానించును.

నాట్యము నృత్తసంస్కారకము

ఇట్లు గీతమున ప్రధానముగా రంజన మాపాదించి దానికి తగిన యంగవ్యాపారము కూడ ప్రదర్శించును. మొదల నృత్తమున విస్తారణము చేయునదై నృత్తము ప్రధానము చేయును. గీతము సాంగము గావించును. అటుపై నృత్తాదరము తగ్గించి పాడునట్టి పాటకు తగిన

యాంగికములు చూపును. తదనుకూలముగ నంగవిక్షేపము చేయును. లయలగ్నము లయిన కరణాదు లాచరించును. ఈ యంశమున నింతటి లౌకికమాత్ర స్వభావ మున్నను అప్రయోజ్య ప్రయోజకభావ శంక తగదు. గీతనృత్తాదులను నర్తకి ప్రయోగించుట యంతయు లోక సదృశ చేష్టిత మన నక్కఱ లేదు. అన్నిటిని సాక్షాత్కారకల్పముగా నామె చూపదు. ఆమె యాహార్య మామె రూపము నంతగా ప్రచ్ఛా దింపదు గదా! కేవలము నృత్తమును సాభినయముగా నర్తకి ప్రద ర్శించును. కావున నాట్యము నృత్తమునకు సంస్కారక మన వచ్చును. కావుననె నాట్యములోని ప్రస్తావనయె ప్రాణముగా నృత్త ముండు ననియు ప్రసిద్ధి కలిగినది. నృత్తము నాట్యరూపము. ఇందు పాత్రో ద్దేశమున నున్న భాషానియమము కూడ సాక్షాత్కార సంపత్తి కుప యోగించును. నృత్తము నాట్యాయిత మనియె తలచుట కేవల మస్థానభ్రాంతి. లయతాలాదులకు తగినట్లు అర్థసూచనమునకు యుక్త మగునట్లు రసానుసారమున సముచితార్థ పూరణమునకై ధ్రువాగీతము కూడు కొనవచ్చును. సామాజికు లాస్వాదింప వలెనని, యింపలి యుపదేశ సందేశము లందుకొన వలెనని, దీనిచే వారలకు ప్రబోధ ముదయింప వలె నని, వారు సంతుష్టి పడి బహూకరింప వలె నని నృత్తప్రయోగములో నెట్టి యభిసంధియు నుండదు. అట్టి ప్రయోజన సంపత్తి నాంతరీయకముగా కలిగిన కలుగ వచ్చును. సర్వత్ర విష యోద్దేశమున నే నృత్తప్రయోగ ముండును. నర్తకీ ప్రవృత్తి లౌకిక ముగా గోచరింప వచ్చును. కాని "నర్తక్యాః ప్రవృత్తిః ప్రవర్తనా వా దేవతా పరితోషణఫలైవ." నర్తకి ప్రవర్తించుట ప్రవర్తింప జేయుట యంతయు దేవతా పరితోషణ మునకె యగును. "యత్కించిల్లాస్య మేతేన దేవీ తుష్యతి నిత్యశః." లాస్యమున దేవి నిత్యము సంతసించు ననినారు. "యత్కించి త్తాండవం తేన సోమః సానుచరః శివః." తాండవమున దేవీసహితు డయిన సపరివార శివుడు సంత సించు ననినారు. రస మం దంతర్లగ్నము లయిన విషయవిశేషముల యోజనము చేసి ప్రీతి సాధింప వచ్చును. ఇది యంతయు నలౌకిక రూపాంతరము పొందక తప్పదు. ఈ మధ్యలో వ్యుత్పత్త్యభిసంధాన మనునది సముచిత సంభావనము కాదు. వంటకములు తినువాడు

పాండిత్యము సంపాదించిన వారైయుండవలెను. వేదములో నాట్య ములో [illegible] నిధిగా చెప్పబడినది. ఇది నాట్య సముచితభావము. ఇంత నిర్దిష్టముగా [illegible] పలికిన [illegible] సర్వ సమస్తమునకు [illegible] ముగా [illegible]. నృత్త [illegible] [illegible] నృత్త [illegible] [illegible] నాట్య [illegible] ప్రయోజనము [illegible] నృత్తము [illegible] [illegible]. నృత్తము [illegible] [illegible]. నృత్త [illegible] [illegible] [illegible]. కాగా నృత్తమని [illegible] [illegible].

నృత్తము నాట్యశోభ

నాట్యములో నృత్తము [illegible] నున్నదో? [illegible] [illegible]. [illegible] నాట్యము [illegible] మున్నదని [illegible]. [illegible] [illegible]. [illegible] "[illegible] [illegible]. [illegible]. [illegible] [illegible] నున్నది. [illegible] [illegible] నున్నది. [illegible] నృత్త మును [illegible] గలదు. నృత్తము [illegible] నాట్య మున [illegible] ములుగా [illegible]. [illegible] ద్వారభూతము లగును. కాగా నాట్య మనునది [illegible] సాహిత్యముల చేర్పు కూర్పులకు సంప్రాప్తించినది. [illegible] నృత్త సజాతీయము. నృత్తసన్నిహితము, అంతరంగము లగు గీత ములందు వ్యాపిగా నుండునది" అని గుర్తించుట సర్వ సమ్మతింపదగిన భావము.

ప్రయోగసమయము

అందువలన నృత్తము నాట్యమునకు శోభ గలుగ జేయునని

ప్రవర్తిత మయినది. ప్రకృష్టముగా వర్ణిత మయినది. వర్ణనము విలాసము వలనము కల నృత్తము కావ్యావయవములకు కావ్యమునకును విలాస చేష్టావస్థాపనాత్మకముగా నుండును. నృత్తము రంజనాత్మక మగు శోభ నిచ్చునదియె కాక శోభానాంతరీయకముగా గానాది ప్రకర్ష వైలక్షణ్యమున సచేతశ్చమత్కార మాపాదించును. భోజనాదులు కూడ రంజకములె కా వచ్చును గాని నృత్తము తావన్మాత్రము కాదు. స్వభావసిద్ధముగా నిది సర్వాభీష్టము. వివాహ ప్రసవావాహాదులలో నిది సర్వలోక సంసిద్ధము. ప్రతిమానవు డొక్కొక విధమున నృత్తము చేయును. హాద్య మొనరించుచు నృత్తము చేయును. వివాహము = వధువు నింటికి దీసికొని వచ్చుట. సర్వ ముత్సవము తత్పూర్వకముగా నుండును. ప్రసవము= పుత్రజన్మ. ఆవాహము=భార్యను వెంట బెట్టుకొని శ్వశురభవనము ప్రవేశించుట. ప్రమోదము=పాలకప్రభువు లిచ్చు ద్రవ్యసత్కారాదులు. అభ్యుదయము=మనోరథప్రాప్తి, యభిలషిత సిద్ధి. ఇంక ననేకము లయిన యనభిలషిత శుభ ప్రాప్తి సమయము లందును నృత్తము వినోదకరణ మగును. ఇంతటి ప్రతిపాదనమున నృత్తము నాట్యాంగ మని గీతాదుల వలె నుపయోగి యని సారము తేలినది. ఈ నృత్తమును గీత ప్రయోగము నాశ్రయించి ప్రవర్తింప జేయవలయు నని మహాదేవు డాదరమున జెప్పినాడు. 'గీయతే ఇతి గీతం కావ్యం' గీతప్రయోగము కావ్యప్రయోగము. ప్రయోగ మనుటచే కేవల చ్ఛాయ నాశ్రయించుట కా దని యర్థానుప్రవేశరూప మగు సంబంధము నాశ్రయించి యని యర్థము భావింప వలెను. ఒకప్పుడు సంధ్యాసమయమున శివుడు నృత్త మొనరించు చుండగా నారదుడు శివచిత్తుడై త్రిపురోన్మాథమును గానము చేసినాడు. శివుడు సంప్రీతుడై తండువును బిలిచి 'అభినయసంపత్తితో తాండవమును సమాయోజింపుము' అనినాడు. ఇట్లు నృత్తారంభముగా తాండవ మావిర్భవించినది.

తాండవమును విధించు కావ్యము వర్ణనీయముగా దేవస్తుతి నాశ్రయించును. నిర్భర పరిపూర్ణ మగు శృంగారరసమున తాండవము మసృణ ప్రయోగము కల దగును. నాట్యమున కన్న నన్య

ములను గని యభినయక్రియలు కావు. కాని కావ్యములను [illegible] నిమ్మనసా [illegible]. [illegible] నృత్త [illegible] [illegible] [illegible] [illegible] లేదు. మసృణము [illegible] [illegible] [illegible] మసృణ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉన్నవి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] నృత్త [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

నృత్తము సప్తనృత్తము

ఈ క్రింది నృత్తము భరతశాస్త్రోక్తమైన సప్తనృత్త ప్రకారములు ప్రకారంబులు.

౧. ప్రకృతమునకు నృత్తము శుద్ధము. [illegible] దేవతాంగమునకు స్వరూపమును [illegible] నాయుచున్నది.

౨. దేవతాంగమునకు స్వరూపముగా నున్న నృత్తము [illegible] [illegible] నాయుచున్నది.

౩. వివర్తన నాట్యప్రయోగ సూత్రములు ననుసరించి [illegible] [illegible] చేయుచున్నది. [illegible] నాట్యభాగములు [illegible]. శాస్త్రప్రేంఖణము, ఉపాంగకంపనము, పాద్య నమనోన్నమనములు, చలనాసనము, స్ఫురితము, కంపిత(ప్రకంప), తారా పరిస్పందనము, కటిచ్ఛేదము, అంగవలనము అను రూప [illegible].

౪. మసృణ నృత్తము

౫. ఉద్ధత నృత్తము

౬. మసృణోద్ధతము

౭. ఉద్ధత మసృణము

సప్తనృత్యములు క్రమముగా సప్తనృత్తము లావిర్భవము పొందినవి. వీనిలో మొదటిది లౌకిక స్వతంత్ర నృత్తమున నుండును. దేవతా

తోషణమున నుండును. రెండవది పూర్వరంగవిధిలో కూడు కొన్నది. విశ్వము వ్యాపించినది. ఇంతగా నిది యిచట ప్రసక్తానుప్రసక్తముగ నృత్తస్వరూపము ప్రదర్శిత మయినది. ఇక దీని ప్రయోగము పరిశీలింప వలయును. తండుప్రయుక్త మయిన తాండవవిధి క్రియను వర్ధమానక మనుసరించి తెలియ వలయును. ఇదివరలో తాండవ విధి క్రియ కరణాంగహార విషయముగా నిరూపిత మయినది గాని గీత తాల సమ్మిశ్రముగా నిరూపితము కాలేదు. ఇక నట్టి విశేషమున తెలియ వలయును. గీత్యాధారముగా నొక వాక్యసమూహమును మొదట స్వీకరింప వలెను. అది యభినయించుటకు తగియున్నట్లు నిశ్చయింప వలెను. తదనుకూల మయిన గీతవిశేషము నెన్నుకొన వలెను. వలనా వస్తునాదులలో భ్రూతారాది నియమ మవలంబింప వలెను. గీతతాలాది సంబంధమున తాండవ విధాన మే రీతి కలదగునో యిక తెలియ దగి యున్నది.

౧౩౯. కలానాం వృద్ధిమాసాద్య హ్యక్షరాణాం చ వర్ధనాత్
వర్ధనా న్నర్తకీనాం చ వర్ధమానక ముచ్యతే.

కలావృద్ధి ననుసరించి యక్షరముల వర్ధన ముండును. నర్తకీ వర్ధనము నుండును. కలాక్షర నర్తకీ వృద్ధి యుండుటను వర్ధమానక మని వ్యవహారము కలిగినది. కల యనునది తాల ప్రాణము. కాల పరిమాణము లోని యొక నియత విభాగమునకు కల యని పేరు. నేటి గడియారముల లోని సెకండు కాలములో నాల్గవ వంతు కాలము "కల" యని తలచ వచ్చును. కలలకు లయద్వారమున సంఖ్యాద్వారమున వృద్ధి కలుగును. కలావృద్ధి ననుసరించి యక్షరవృద్ధి. కలానుసారమునను నర్తకీవృద్ధియు సిద్ధ మగును. మొదటి యాసారితములో నృత్తప్రయోక్త్రి నర్తకి యొక్కతెయె యుండును. రెండవ యాసారితమున నిద్దరు. ఇట్లు క్రమవృద్ధి యుండును. ఇట్లు వృద్ధియోగమున వర్ధమానక మగును. "యస్మా న్నృత్యాచ్చ వర్ణాచ్చ వాద్యాత్తాలాత్ లయాదిభిః వర్ధతేఽభినయా చ్చైవ ప్రయోగో వర్ధమానకః" —నృత్యమున వర్ణమున వాద్యమున తాలమున అభినయమున లయాదులచే ప్రయోగ మభివృద్ధి పొందిన నప్పుడు వర్ధమానక

మగునని యితరులును తెలియజెప్పిరి. ఇట్లు ప్రయోగమునందు నభివృద్ధి యున్నందున నీ వర్ధమానక మందు అంగహార ప్రయోగము పరిపూర్ణ మగు పిండీబంధ విధానము సమ్యక్ నిష్పన్న మగునని తాత్పర్యము.

కుతపము

యథావిధిగా కుతప విన్యాసము చేయవలయును. చతుర్విధాతోద్యమునకు కుతప మని పేరు. నాని నాని స్థలము లందా యా వాద్యముల నుంచి స్వర తాళ లయ కలాదులను చక్కగా కూర్చుకొని యున్నటిని భద్రముగా సిద్ధముగా నుంచుట కుతప విన్యాసము. ప్రయోక్తలు కుతప విన్యాసానంతరము ఆసారిత ప్రయోగ మొనరింప వలెను. ఆసారిత మనునది గీతము. ఇది నాల్గు విధములు. తాల- మాన- కలా- తాన- మార్గ- స్థాన కర్మలలో నంతట చక్కగ ప్రసారము సరిచూచుట నాసారిత మందురు. మొదట నంతర్యవనికలో శుష్కాక్షరముగ నీ పలుకునది. అనంతర మాతోద్యములతో లగించు నది. ప్రయోగ ప్రస్తావము ప్రథమ ఫలము. అంతట సంతసించుటతో విఘ్నశమనము ద్వితీయ మయిన ఫలము. అంగకలాప మిట్లు ప్రయుక్త మయినప్పుడు ప్రయోగవిధి కలుగును.

స్వరసంధానము

౧౪౦. తత్ర తూపోహనం కృత్వా తంత్రీగాన సమన్వితం
కార్యః ప్రవేశో నర్తక్యా భాండ వాద్య సమన్వితః

ఇకనిది ప్రయోగ క్రమము. తంత్రీగాన సమన్వితముగా ప్రథమమున ఉపోహన మొనరింప వలెను. పిమ్మట భాండవాద్యములతో నర్తకి ప్రవేశింప వలయును. "ఉపోహ్యంతే స్వరా యస్మిన్నంగే= ఉపోహనం" స్వరము లే యంగమున సన్నిహితము లై కూడు కొనునో యది యుపోహనము. ఉపోహనము గీతాంగము, గీతప్రవర్తక మయిన స్వరసంధాన మన్నమాట. భాండవాద్యముల నాశ్రయించిన గీతము వెలువడగానే స్తుత్యాదిరూప మయిన ప్రయోగ మారంభ మగును. అట్టి యారంభక విధానమే యుపోహనము. ఉపోహన మందు తంత్రీగాన ముండును. సుషిరాతోద్య ముండును. ఘనావనద్ధము లాతోద్యము లుండవు. ఉపోహనము సమాప్తము కాగానే నర్తకి

ప్రవేశించును. అందు పుష్కరవాద్య ముండును. వాద్య మను కూలముగ ప్రయోగింప వలెను. వాద్యానుసారముగా గతి గీతి నియత మగును. గతి నియత మగు ననుట కరణాంగహారములు ప్రయోగింప వలెననుటయె. ఇది ప్రథమ ప్రయోగము.

నర్తకి రంగ ప్రవేశము

౧౪౧. వైశాఖ స్థానకేనేహ సర్వ రేచక చారిణీ
పుష్పాంజలిధరా భూత్వా ప్రవిశేద్రంగమండలం
౧౪౨. పుష్పాంజలిం విసృజ్యాథ రంగపీఠం పరీత్య చ
ప్రణమ్య దేవతాభ్యశ్చ తతోఽభినయ మాచరేత్

యథావిధము నర్తకి రంగప్రవేశ మొనరింప వలసిన రీతి యిం దున్నది. నర్తకి వైశాఖస్థానకమున నున్నదై హస్త పాద కటి గ్రీవా రేచితముల నాచరించుచు పుష్పాంజలి ధరించి రంగమండపము ప్రవే శింప వలెను. ఆ పుష్పాంజలిని విడువ వలయును. పుష్పముల విడు చుట యనునది యంగభంగీ ప్రక్రమమున ప్రదర్శించుటగా నుండ వలెను. పిమ్మట రంగపీఠ మటు నిటు పరిక్రమింప వలెను. ఇందు సావ ధానముగా క్రమము పాటింప వలసి యున్నది. రంగదేవతలకు నమ స్కరించి పిమ్మట అభినయ మారంభింప వలెను. ఇది పరిపాటి. పుష్పాంజలి పట్టుట విడుచుట రంగ పరిక్రమణము దేవప్రణామ మన్నియు నొకసమయముననె యాచరించుట తగదు. ఇందలి క్రమా నుసరణములో నర్తకి భక్తి విశద మగును. ఆమెకు తదర్థభావన ముండును. విశిష్టముగా నభినయము భావించి యా నర్తకి స్వాత్మాభి ముఖ్య మాపాదించు కొనుట కవకాశ ముండును. పదార్థ వాక్యా ర్థాభినయములో నామె కూడ స్వసంవాదము సంపాదింప వలెను గాని సామాజికోద్దేశమున ప్రవర్తించుట సమంజసము కాదు.

భాండ వాద్యము

౧౪౩. యత్రాభినేయం గీతం స్యాత్ తత్ర వాద్యం న యోజయేత్
అంగహార ప్రయోగే తు భాండ వాద్యం విధీయతే
౧౪౪. సమం రక్తం విభక్తం చ స్ఫుటం శుద్ధ ప్రహారజం
నృత్తాంగగ్రాహి వాద్యజ్ఞైర్వాద్యం యోజ్యం తు తాండవే

౧౬౫. ప్రయుజ్య గీతవాద్యే తు నిష్క్రామేన్నర్తకీ తతః
అనేనైవ విధానేన ప్రవిశంత్యపరాః పృథక్.

గీత మభినయ మగు నప్పుడు వాద్యము యోజనము చేయ రాదు. అంగహార ప్రయోగమును శాంతవాద్య ముండవ వచ్చును. గానమునకు నొప్పిన వాద్య మభినయించు నప్పుడు గానము వ్యాఖ్యాభి ముఖ్యము సంపాదించును. గాన మభ్యాభిముఖ్యము సంపాదించవలసి యుండుటగా గానము ప్రధానముగా నుండవలయును గాని దాని నాచ్ఛాదనము చేయు వాద్యము స్వతంత్రముగా నతిశయించు నది కారాదు. అభినయశూన్య మగు శుద్ధాంగహారము ప్రయోగించు నప్పుడు మాత్రము నృత్తప్రాధాన్య ముండుటను గాన్పున తనను వాద్య ముండవ వచ్చును. అది దాని ప్రయోగసమయము.

తాండవ భాండ వాద్యము

తాండవ మందు నుపయోగించు భాండవాద్యమును సమముగా నుండ వలెను. కాల దేశ సమయోచిత మగునట్లు వాద్యము సరిపడినది కావలయును. గట్టిగ నినదించుట కావలెను. గద్గద మనునది స్వాభావికముగా స్థాన దేశ క్రమముగా నిల్చును. అప్పటి శబ్దము మార్దవ మగును. అట్టి వాద్యము మిశ్రితము స్ఫుటము కావలెను. విడి విడి గా వాద్యస్పష్టత కల్గి భాసింప వలెను. వాదనము లోని ప్రసాదములు విశదముగా నుండ వలెను. నృత్తములోని యంగహారము లను కరణములను గీతాంగములను సంగ్రహించు నదిగా నుండ వలెను. వాద్యస్వరూపము వ్యాఖ్యానించు నప్పుడీ యంశము మున్ముందు విశద మగును. అయినను ప్రకృతోపయోగము ననుస రించి యిట్లు నిరూపితము. గీతవాద్యములు సిద్ధ ప్రయుక్తములు కాగా నిక నర్తకి నిష్క్రమించ వలెను. ఇట్లు నొక నర్తకి మరొక నర్తకి రా వలెను. గీతవాద్యములు ప్రధానముగా నుండగా నర్తకి నృత్త మును ప్రయోగింప వలెను. స్వర రాగ నృత్త ప్రధానముగా నున్న యా సమయమున సముచితముగా గీత వాద్య ప్రయోగము నొనరు చుండగా నర్తకి వానిని తన్ననుసరించు వానిగా చేసికొని నిష్క్ర మింప వలెను. ఇతర నర్తకీ వనిత లందరు నిట్లనే యాడుదురు.

ఒకరొకరుగా రావలెను. క్రమముగా నిట్లు ప్రయోగము ప్రసరింప వలెను,

నర్తకీ ప్రవేశము

ఆ విధముగా రంగమున ప్రవేశించు వనిత లెందరుండ వలయునో సంఖ్యానియమ మున్నది. నాల్గాసారితములలో నల్గురు నల్గురుండ వచ్చు నట. ఇట్లు నర్తకీ వనితలు ప్రవేశించి పిండీబంధముల కూర్చుదురు. పర్యస్తక మను ప్రయోగ మాచరింపక పూర్వము పిండీబంధము కూర్చరాదు. పర్యస్తకానంతరమె పిండి యాచరింప వలయును. పూర్వము ప్రవేశించిన నర్తకి తరువాత ప్రవేశించు నర్తకీ సంబంధమున నుండదు. ఒకరు వెడలుట మరొకరు వచ్చుటలతో మహావాక్యానుసారమున నేకఘన మభిన్న మగు నంగవిక్షేపము భాసింప వలెను. ఇట్లు భాసింప జేయు ప్రయోగమును నృత్తాచార్య భాషలో "పర్యస్తక" మందురు. పిండీబంధోపయోగి నృత్తము రానంత వఱకు మొదట వచ్చిన నర్తకియె తా నొక్కతెయె యయినను ఆసారితము నభినయింప వలయును. ఇట్టి వన్నియు పారిభాషిక విశేషములు.

పిండీబంధము

౧౪౮. పిండీం బద్ధ్వా తతః సర్వాః నిష్క్రామేయుః స్త్రియస్తు తాః
పిండీబంధేషు వాద్యం తు కర్తవ్యమిహ వాదకైః

పిండీబంధములను నిబంధించి రంగప్రవిష్ట లందరు నిష్క్రమింప వలెను. పిండీబంధములలో వాదకులు వాద్యముల సమంజసముగా కూర్ప వలెను. పిండీబంధములలో నంగహారములు చిత్రముగా విచిత్రముగా నానాప్రకారములుగా నుండును గాన తత్తదనుకూలముగా వాద్యయోజనము చేయవలయును. ఆసారితముల నన్నిటిని ప్రయోగించుట యావశ్యకము. ఈ లోపుగనె పిండీబంధముల కూర్చుట యుక్తము. పిమ్మట ఆసారిత ప్రయోగము లందలి విశిష్ట విశేషములను చతురముగా నాయోజనము చేయుట రమ్యముగా నుండును. ఒక్కొక యాసారితము పూర్తికాగా తదనంతర కార్యములను పూర్వము వలెనె గుర్తించునది.

౧౪౭. పిండీనాం వివిధా యోనిః యంత్రకం భద్రాసనం తథా
శిక్షాయోగస్తథా చైవ ప్రయోక్తవ్యః ప్రయోక్తృభిః

పిండీబంధ ప్రకారములు సనాతనమైన వాహనాదికములందు ప్రయోగింప వలెనని చెప్పనగును. ఇక నీ ప్రయోగింపనది విశేషాంశములచే నేర్పడ్డ మగునట్టి పిండీబంధస్వరూపము. పిండరూపముగా నుండుటచే పిండీబంధ మని సంజ్ఞ. పిండీబంధములో నాల్గు రీతులు కలవు. పిండీబంధము, శృంఖలిక, లతాబంధము, భేద్యకము నని. నర్తకీయోజ్య మగు సామాన్య సంబంధము దీనిలో నుండును. ఒకదానిలో నన్యోన్యము సజాతీయములై యుండును. ఒక్కొక్క నాట్యమున కొంతి యున్న లయ విశేషములు వారి సౌకర్యము. మరొకదానిలో విజాతీయసంబంధము కలిసి యుండును. సాంగ సదసములచే గ్రహించిన రాగము సంగతి కలిసి యుండ సామాన్యముగా గ్రహింప వలెను. నర్తకీ ప్రాయముగ దీని ప్రయోగింప వలెను. అంతకన్న విచిత్రత సహించు నటులు కలరు. వారు వారి విచిత్రమైన సజాతీయ విజాతీయముల కలిసి కొందురు. నర్తకీ నైపుణ్యమును దీని ప్రయోగింప వలెను. వేరొక దానిలో నవాంతర భేదము భాసించును. సామాన్యముగా ఏక యోజనములలో నిలిచియుండును. సామాన్యముగా పిండీబంధములు విస్తృత ప్రకారము [illegible] విధానములు ననుసరించి యుండును.

పిండీనటన

పిండీనటనలకు విస్తృతవిధానము వివిధము. యంత్రకము, భద్రాసనము, శిక్షాయోగము అనువానిని ప్రయోక్తలు ప్రయోగింప వలెను. భూమి దేవా [illegible] ముఖములగు నాధారములు యాను సంధాన ముండుట యంత్రకము. ఇంక నానారీతుల సంధానము కలదు. భద్రాసన మనునది ప్రసిద్ధము. భూమ్యాద్యములందు దీనిచే నగ్రాహ్యము. శిక్షాయోగ మనునది శరీరాంగహార విశేషము లందు అంగ విశేష విక్షేపముల వైచిత్ర్యాభ్యాసము. ఇది చాల ముఖ్య మయినది. నర్తకీగా నందరు సర్వప్రకారముల దీని యోజింప వలెను.

ఇట్లు నాట్యములో నుండు గీతము, ఆంగికము, వాద్యము,

నర్తకీపిండీబంధాదులు నృత్తమున గూడ నుండుట నుపదేశించుటచే నాట్యము నృత్త మభిన్నమని సూచిత మగుచున్నది. ఈ పిండీబంధ ప్రకారములు సంప్రదాయమున లక్ష్యప్రదర్శనమున విచ్ఛిన్న ప్రాయములుగా నున్నట్లు పొడగట్టును. నానా విధానములలో నివి సంకీర్ణములు వ్యాకీర్ణములు నయినవి. పుల్లా పుడకలలో పడిపోయిన మహామధి వలె నయినవి. అనవధాను లశ్రద్ధధాను లుద్ధరించుట శక్యమగుట లేదు. సావధానత యున్న శక్యము కావచ్చును. ఇందాలస్యముండరాదు. ఇది భావింపుడు! ఒక నర్తకి ముందుగా రంగమునకు వచ్చి, మొదటి యాసారితమున నభినయించును. ఇక రెండవ యాసారితము ప్రయోగించును. ఆసమయమునందు మొదటి నర్తకి కేవల మంగహార మాచరించును. పిమ్మట తృతీయనర్తకి వచ్చును. మూడవ యాసారితమున కభినయించును. అప్పుడు మొదటి యిద్దరంగహారములు ప్రయోగింతురు. చతుర్థనర్తకి నాల్గవాసారితమున నభినయించు నప్పుడు మొదటి ముగ్గురు నంగహార ప్రయోగమున రంజింప జేయుదురు. అభినయములందును మొదటి వారు కూడి యుండుటను కొందరభిలషింతురు. శృంఖలికాది పిండీబంధములో నర్తకీ బాహు బంధముల వైచిత్ర్య రచనమును కొందరు నిరూపింతురు. ఈ చెప్పిన విధానములను గుర్తించు కొనుచు వర్ధమానమున ప్రయోగ మాచరించుట సముచితము.

గీ త క ము లు — ఛ ం ద క ము లు

ఇక గీతకములయు ఛందకములయు విధానములను గుర్తించి నృత్త వాద్యములలో వాని ప్రయోగము తెలియ వలయును. సర్వ గీతముల యంతమున ఛందకము ప్రయోగింప వలెనట! ఛందకములు నృత్త తాల రూపముగా నర్తకీ లయ చరణాది రూపముగా లోకమున ప్రసిద్ధములై యున్నవి.

౧౪౮. తత్రాపతరణం కార్యం నర్తక్యాః సర్వభాండికం
క్షేప ప్రతిక్షేపకృతం తంత్రీగాన సమన్వితం

మొదట సర్వవిధ వాద్యభాండముల గూడి నర్తకి యవతరింప వలయును. ఆ యవతరణమున క్షేప ప్రతిక్షేపములు తంత్రీ గానములు

[illegible] కొనవలయును. [illegible] ప్రయో-
గించి వస్తుకి ప్రవేశింప వలయును. [illegible]
[illegible] శీఘ్ర ప్రతిశీఘ్రము
[illegible]

[illegible]

[illegible]

[illegible] వస్తు-
వును పొందుట కలదు. [illegible] మొదట అభినయము [illegible] నృత్తము [illegible] వలెను. వస్త్వంగాదుల సమాప్తమందే నృత్త [illegible] మధ్యసమయము లందును [illegible] నృత్త ముండు నని దర్శనము. అభినయమునందు పునరుక్తి [illegible] సత్యము. ఇట్టి విధానములం దపునరుక్తి [illegible] ప్రాధాన్యమున నృత్త ముండునప్పుడు [illegible] సంభవముగా [illegible]

వైచిత్ర్యమును ప్రదర్శింప వలెను. వాద్య వైచిత్ర్యము కావ్యార్థమున కొంత నియతము కాక తప్పదు. కావ్యార్థ నియంత్రిత మయిన వాద్య వైచిత్ర్యమె శోభించును. ప్రకృతము "యథాసంభవ మయిన వాద్య వైచిత్ర్య" మనుట సంకోచ ప్రదర్శన మేమాత్ర మును కాదు. గీతాచార్యులు వాద్యాచార్య వైచిత్ర్యమున కర్గల ముగా నెన్నడుండరు.

పాణిత్రయ లయ యుతముగా వాద్యప్రయోగ ముండును. సమపాణి, ఉపరిపాణి, అర్ధపాణి యని పాణి ప్రయోగము త్రివిధము. లయానుసారమున వాద్య ముండుటను వాదకులనుమోదించి యనుస రింతురు. వాద్య వాదనమున మొదటి యావర్తములో కావ్యార్థాభి నయ వశమున నంగమున గలుగు లయరీతి ననుసరించి వాద్య మొనరప వలెను. వాద్య లయ విధి గీతలయవిధి యెన్నడు వ్యతి క్రమణము పొందరాదు. తత్వము, అనుగతము, ఓఘము అను విధా నములు వాద్య గతములు. నియతమయిన వీని ప్రయోగ విధానము గమ్యముగ నుండును. ఈ నృత్త మంతయు దేవదేవ మహాదేవుని స్తుతి నిమిత్తము. తత్పరితోషణమె దీని ప్రయోజనము. గీతకా సారితములలో ఛందకములలో నియమ విధానము లన్నియు నొక యదృష్ట సంపత్తి కగును. పాణికవిధానము పరిమిత శరీరమగుట స్వయముగా తాండవ భాజనము కానేరదు. అది పూర్వ రంగ ములో సుకుమారమగు లాస్య ప్రయోగమున కొంతగా సంగత మగును. ఆ లాస్య సత్తా వైదగ్ధ్యమున కీ పాణికవిధాన ముపకారిగా నుండును. పై చెప్పినవిధానమునె గీతములందాసారితములం దనుసరింప వలెను.

లాస్యము సుకుమారము. దేవస్తుత్యాశ్రయము. కామ సంభవ మయిన స్త్రీ పురుషుల సంలాపము శృంగార రీతికి హేతువు. అది సుకుమారము. లాస్యము సుకుమారము. అది కరుణ హాస్యాది మయమెన్నడు కాదు. స్త్రీ పురుషుల కొక కామముండును కదా! స్త్రీ పురుషుని కామించును. పురుషుడు స్త్రీని కామించును. ఇట్టి భావన కవి హృదయమున నుండును. అప్పుడు కవి పరస్పర హేతుక

ముగా స్త్రీ [illegible] నిబంధన [illegible]. శృంగార [illegible] [illegible] [illegible]. [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible].

వృత్తి ప్రయోగము

౧[illegible]. [illegible]
[illegible]
౧[illegible]. [illegible]
[illegible]

ప్రయో[illegible] [illegible] వృత్తి [illegible] ప్రయోగింప వలెనో [illegible]. [illegible] యించిన గానము [illegible]. [illegible] వృత్తి [illegible]. ఒక [illegible] ప్రయోగా[illegible] [illegible], గీతక్రియలను [illegible] సమాన[illegible], [illegible] వృత్తము ప్రయోగింప వలెను. [illegible] వృత్తము [illegible] ప్రయోగింప వలెను. [illegible] స్త్రీ పురుషుల [illegible] యించి యుండును. అప్పుడు [illegible] కము. అట్టి దంపతుల [illegible] ప్రహర్ష ప్రయోజనముగా నున్నప్పుడు వృత్తము ప్రయోగింపనగును. ఇది [illegible]. [illegible] తులు మాటీవచనము [illegible] నంశమున ప్రహర్ష [illegible] ననుసరించి వృత్తము ప్రయోగింపవలెను. [illegible] వృత్తయోజన మున్నది. ఈ విధానములు చూడగా [illegible]

వాసకసజ్జిక యభిసారికలకు సంబంధించిన నృత్తము భాసించును. అట్లే స్వాధీనభర్తృక విషయమున గూడ నృత్త మున్నది. కాంతుడు సన్నిహితుడై యున్నప్పుడు వసంతాది ఋతువుల యభిమర్శనమునను చంద్రోదయాది కాలముల యవమర్శనమునను నృత్తముండును. వసంత శోభావలోకనములో, చంద్రోదయ సమయ శోభా భావనములో నృత్త ముండును. అట్టి నృత్తము గీతకావ్యార్థముల సంబంధించియె యుండును. ఇ ట్లౌచిత్యాపేక్షమయిన నృత్తమె శోభా జనకము.

౧౫౩. ఖండితా విప్రలబ్ధా వా కలహాంతరితాపి వా
యస్మిన్సంగేతు యువతి ర్న నృత్తం తత్ర యోజయేత్

౧౫౪. సఖీప్రవృత్తే సంలాపే తథా సన్నిహితే ప్రియే
సహి నృత్తం ప్రయోక్తవ్యం యస్యావా ప్రోషితః ప్రియః

౧౫౫. దూత్యాశ్రయం యదాతుస్యా దృతుకాలాది దర్శనం
ఔత్సుక్య చింతాసంబంధం న నృత్తం తత్రయోజయేత్

ఖండిత, విప్రలబ్ధ, కలహాంతరిత, ప్రోషితభర్తృక లయిన నాయికల విషయమున నృత్తము తగదు. గీయమాన గీతము కావ్యార్థముతో స్పష్టముగా సంబంధించి యున్నప్పుడు ఖండిత యయిన నాయిక నృత్తము ప్రయోగింపరాదు. అట్లే విప్రలబ్ధ కలహాంతరిత నృత్తము ప్రయోగింప జనదు. ప్రియుడు సన్నిధానమున లేనప్పుడు సఖి యొక్కత సంలాప మారాభింప వచ్చును. ఆ నాయిక ప్రోషిత పతిక, అప్పుడు నృత్త ప్రయోగముచితము కాదు. నాయక విషయమై సంలాప మారంభించి తత్సమాగమమునకు సముచిత మయిన యుపాయ పర్యాలోచన వ్యాపారములో నృత్త ప్రయోగ ముచితము కాదు. విరహోత్కంఠితా విషయమున కూడ నిట్లే భావనము. ప్రియుడింటికి రాకున్న సమయమున వాసక సజ్జికయు నృత్త మొనరింపరాదు. కామావస్థలలో గూడ నాయకుడు మంచివాడు కాకున్న దుర్లభుడయిన భ్రష్టుడయిన నాయిక యాతని హృదయమున భావింపదు. అప్పుడేమి నృత్తము? ఋతుకాలాది దర్శనము దూత్యాశ్రయముగా నున్నప్పుడు ఔత్సుక్యము చింత సంబంధించి యుండును గావున నృత్త ప్రయోగ ముండదు. అట్టి సమయములందు యథాక్షర మభినయమె. అది ద్విసంఖ్యాతము త్రిసంఖ్యాతము కాదు. నృత్త న్యతి

[illegible] ప్రయోగ [illegible] వచ్చును. [illegible]
[illegible]

౧౫౬. [illegible] ప్రయోజయేత్
[illegible] ప్రయోజయేత్

౧౫౭. [illegible]
[illegible] ప్రయోజయేత్

౧౫౮. [illegible]
[illegible] ప్రయోజయేత్

[illegible] నృత్త [illegible] వచ్చును. [illegible] అంగముల [illegible] వచ్చును. [illegible] వచ్చును. [illegible] నృత్త [illegible] శ్రీ [illegible] నృత్త ప్రయోగ [illegible] నర్తకి [illegible]

౧౫౯. కృత్త్వైకం పదిన్యస్తం [illegible]
పునః పాదనిర్వృత్తిం [illegible] ప్రయోజయేత్

నర్తకి రంగమున ప్రవేశించిన దే మొదలుగా నభినయ మునారంభింపదు మొదలుగా గీతమును శుద్ధ విభాగముగా గానింపవలెను. దానిని మరల పరావర్తింప జేసి యభినయింప వలెను. భాండవాద్యముతో నభినయించుట విధి కదా! పాద నిర్వృత్తి ముగించిన కొనుచు నర్తకి ప్రవర్తింపును. అంగవస్తు నిర్వృత్తిలో వస్త్రాంతర

నివృత్తులలో భాండవాద్యము వైచిత్ర్య యుక్త మగును. తదనుసార మున నృత్తాంగహార యోజన మాచరించును.

ప్రయోగ ఫలము

౧౯౦. మహేశ్వరస్యచరితం యఇదం సంప్రయోజయేత్
సర్వపాప విశుద్ధాత్మా శివలోకం స గచ్ఛతి

ఇంతటి ప్రయోగమున కిది ఫలము. పూర్వరంగ గత ప్రధాన ఫలముననె యిది ఫలవ త్తయగుట కాదు. దీనికి పృథక్ఫలమున్నది. స్వతంత్రముగా దీని ప్రయోగింప వచ్చును. మహేశ్వరచరితమిది మహేశ్వర చేష్టితము. ఈచేష్టిత సంప్రయోగము సర్వపాప విశుద్ధి సంపాదకము. శివలోక ప్రాపకము. ప్రయోక్త యీ ఫలభాజను డగును. ఇట్టి ఫలసంపత్తి ప్రేక్షాప్రవర్తకు డయిన యర్థపతికిని గలదు. సామాజిక వర్గమునకును గలదు. పాపవిశుద్ధి యున్నగాని శివలోక గతాసంత ఫలము లభింపదు. నృత్తము సర్వ మిచ్చును.

ఇప్పటి కిది యంతయు తాండవ విధి సృష్టి. నాట్యాత్మక ప్రయోగము కన్న విలక్షణ స్వభావము. సాక్షాత్కార కల్ప మయిన నాట్య రూపత యిందుండక పోయినను సామాజికులకు వలె ప్రయోక్తలకు తన్మయీ భావ సంపత్తి యుండును. నాట్య సంస్కారాపేక్ష మయిన యభినయ సృష్టి యుండును. కాని చతుర్విధాభినయము లిందు యోగము పొందవు. రస భావములు ప్రధానములు కావు. గీత వాద్య నృత్తములకు యథేష్ట ప్రాధాన్య ముండును. నర్తకీ వృద్ధి యుండును. కావ్యము నందలి వస్తువు నిది యపేక్షించు నది యగును. నాట్య ప్రస్తావనా ప్రాణ మగుట నిది ప్రతిబింబాత్మకము. ఇందలి మద మూర్ఛాదులలో తత్త్వాపత్తి రాదు. ఇందుండు గీతకాదు లదృష్ట ప్రయోగము లగును. గీతాది ప్రాధాన్యముననె నృత్త ప్రయోగ ముండు ననుట బహూక్తమె కదా! అచ్ఛేద్యాత్మక మయిన కావ్యము గీత్యాధార మయినను పిండీబంధ ప్రకారములోని వైచిత్ర్యము తుదిలో నృత్త మాత్రముననె విశ్రాంత మగును. ఇట్లు నృత్తము నాట్య విలక్షణ మనుట యొక భావుక సమ్మతము. నాట్య నృత్తములు తుల్యాను కారము లయినను కొంత భేద మున్నదట.

[illegible]

[illegible]

[illegible] యున్న [illegible] గాని యుం[illegible] [illegible] బంధములు నృత్తమునకు [illegible]

నృత్త [illegible] మధుర మయిన సుందర ప్రశ్న. దీని [illegible] నృత్త ప్రయోగము లాస్య తాండవ రూప [illegible] [illegible] నృత్త

ప్రయోగము రమ్యమయినది. వర్తమాన రీతి నున్న నర్తకీ కర్మ, నర్తకీ వృద్ధి, గీత చ్ఛందకముల లక్షణ స్వభావములు, వస్త్వంగ నిబద్ధములగు గీతములు నృత్త ప్రాణములుగా ప్రతిష్ఠితములు.

నృత్తమున వాద్య భాండ ప్రయోగము గంభీరత నాపాదించి సంపూర్ణత నిచ్చునదై యున్నది. నృత్త యోజనములోని వాద్య విధి సుకుమార నృత్త విధానము సావధానముగా సంభావింప దగి యున్నది. నాయికా భేదమున భావ భేదమున నృత్త ప్రయోగ సంయమము నృత్త గౌరవమునకు నిదానము. రేచకములు కరణము లంగహారములకు రూప వైభవము నిచ్చి హరదేవు ప్రీతి కొలికగుట యిందలి సంప్రదాయము. ఇవి యన్నియు పూర్వ రంగాంగములుగా ప్రయుక్తములు కావలయు ననియె నియమముకాని దీని విషయమున ప్రత్యేక ప్రయోగాభ్యనుజ్ఞయు కలదు. నృత్తమునకు నాట్య ఫలము నను ఫల మున్నది. అయినను వేరొక ఫలము నున్నది. అది దేవతా తోషణము. అది శివ ప్రీతి. శివ ప్రీతికై నృత్త మొనరించుట పాప విశుద్ధి నిచ్చునని శివలోక మందించునని శివ భావము కూర్చునని నాట్య రహస్యము.

నృత్త ప్రయోగములో నర్తకి సామాజిక సంతోషము నభినందనము నె భావించునది కారాదు. ప్రయోగ వైకల్యము లేకుండు నట్లు స్వాత్మానుసంధాన మొనరించునది కావలెను. నాట్యమేమి? నృత్తమేమి? వీని సంబంధమేమి? ఇవి భిన్నములా? అభిన్నములా? వీని వివేకమెట్టిది? అనునవి సమాధి గహనము లయిన సులభ ప్రశ్నలు. వీని గ్రంథి విమోచనమున కభినవుడె కావలయును. ఆతని భారతి నాట్య భారతి. అది శివభావ భారతి. భరత భారతి కది నవ భారతి. అభినవ భారతి.

ఋ షు ల ప్ర శ్న

భరతుని వచనము నాట్య సంతాన కారణము. ఋషులు సావధానముగ వినిరి. హృష్ట మానసు లయిరి. నాట్యము చెప్పుమని మునులు భరతు నడిగిరి. దైవ వశమున మహాఫలము నృత్తమును భరతుడు నివేదించెను. నృత్త వివేకమున వారు నాట్యము గుర్తించిరి.

[illegible] వివరింపుము [illegible]

౧౧. [illegible] సంభవః
[illegible]

౧౨. [illegible]
[illegible] పునః

౧౩. పూర్వాంగం [illegible] నయుతం
[illegible] ప్రయుక్తం [illegible]

[illegible] [illegible] సవిస్తరముగా [illegible] ఉన్నది. [illegible] చూచున్నది. [illegible] "పూర్వాంగము" గురించి [illegible] చేయుచున్నది. పూర్వాంగము [illegible] సంయుక్తముగా [illegible] ప్రధాన విషయమును [illegible] మునుల వచనమును [illegible] భగవుడు పూర్వాంగ విధి ప్రశ్నించెను. "మీరు భాగ్యశాలులు. మహాభాగులు "పూర్వాంగం గదతో మే నిబోధత" [illegible] పూర్వాంగము చెప్పెదను. నేను చెప్పునది [illegible] బాగుగ భావించి మీరు [illegible] చెప్పునది [illegible] అటు నిటు నుండ వచ్చును. శ్రద్ధగా వినుడు! [illegible] గింపుడు!

పూర్వాంగము

౧౪. యస్మాత్ ప్రధాన ప్రయోగస్య పూర్వమేవ ప్రయుజ్యతే
తస్మాదిదం పూర్వాంగం విజ్ఞేయం ద్విజసత్తమాః ।

ఈ రంగ ప్రయోగము పూర్వమే ప్రయుక్త మగును గావున పూర్వరంగ మందురు. బహిర్యవని కాంగములు పూర్వరంగము. విశిష్ట గతి గతము లయిన గీతకములు ఉత్థాపనములు ధ్రువా రూపములు పూర్వరంగమని వ్యవహారము. "గీత తాల వాద్య నృత్త పాఠ్యం వ్యస్త సమస్తతయా ప్రయుజ్యమానం యన్నాట్యాంగ భూతం స పూర్వరంగః" గీతములు వాద్యములు నృత్తములు పాఠ్యములు వ్యస్తముగ గాని సమస్తముగ గాని నాట్యాంగముగా ప్రయోగించుట పూర్వరంగ మని తాత్పర్యము. "పూర్వః రంగే పూర్వరంగః" రంగమున పూర్వమె యుండునది పూర్వరంగ మయినది. రంగమంటపములో ప్రత్యాహారాది కాంగములు లేక గాయనాది సామగ్రి సంపన్నము కానందున నాట్య ప్రయోగము కుదరదు. పూర్వ రంగ పదమునకు 'రంగమునకు పూర్వభాగ' మని యర్థము చెప్పుటయసత్. యుక్తము కాదు. ఇది మండపైక దేశము కాదు. నాట్యైక దేశము కాదు. ఉత్త భావానుకీర్తన మొనరించు వ్యాఖ్యానానుకారమును గాదు. శిక్షాదికము వలె నిది పారమార్థికము. ప్రయోగ సంపత్తి కుపకరణము. ఇందు నృత్తము వైచిత్ర్య కారిగా ప్రవేశించును. "నాట్యరూపగతం నృత్తం" అనిన విధమున నృత్తమనుకార ధురారోహి యగు చున్నది. ఇంక నిది దేవతా పరితోషణ ఫలకము. ధూప విలేపనాదికము వలె దేవతల తోష పెట్టును.

అ ం గ ము లు

౧౬౫. అస్యాంగాని తు కార్యాణి యథావదనుపూర్వశః
తంత్రీ భాండ సమాయోగైః పాఠ్యయోగ కృతైస్తథా

పూర్వ రంగాంగము లనేకము లున్నవి. వాని ననుపూర్వముగా నాచరింప వలెను. పాఠ్యములతో కూడు కొనిన తంత్రీ వాద్యములతో భాండ వాద్యములతో సంగముల ఘటింప వలెను. ప్రత్యాహారము మొదలుగా ఆసారితాంతము లయిన తొమ్మిది యంత ర్యవనికాంగములు బహిర్యవని కాంగములు పదియున్నవి. గీతక ప్రయోగము మొదలుగా ప్రరోచనాంతము లయిన దశాంగములను యథాస్థానము ప్రయోగింప వలెను. అంగముల న్యూనాధిక భావమున పూర్వరంగ

[illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

౧ ప్ర[illegible]ము ౨ [illegible]ము
౩ [illegible]ము ౪ [illegible]ము
౫ [illegible] ౬ [illegible]ము
౭ [illegible]ము ౮ [illegible]ము
౯ [illegible]ము.

ఈ [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] ప్ర[illegible] [illegible] [illegible] [illegible] ప్రయోగింప వలెను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రయోగింతురు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రయోగింప వలెను. [illegible] [illegible] [illegible] చేయవలెను. [illegible] ప్రయోగింప [illegible] [illegible] [illegible] [illegible].

౧౦ [illegible]ము ౧౧ [illegible]ము
౧౨ [illegible] ౧౩ [illegible]
౧౪ [illegible] ౧౫ [illegible]ము
౧౬ [illegible] ౧౭ [illegible]
౧౮ [illegible]ము ౧౯ [illegible]

ఈ యంగములు [illegible] [illegible] [illegible] ప్రయోగింప వలెను. వీని స్వరూప [illegible] [illegible] [illegible] [illegible].

౧. ప్రత్యాలీఢము. కుడి [illegible] ప్రత్యాలీఢ మని పేరు. [illegible] [illegible] [illegible] ముఖ్యగా [illegible] పూర్వాభిముఖుడై యుండవలెను. [illegible] [illegible] [illegible] ముందుండును. [illegible] [illegible] [illegible]ముగా [illegible] [illegible] గాయుండును. అతని [illegible] [illegible] [illegible]ముగా గాయని స్త్రీ లుపవిష్టలగుదురు. [illegible] [illegible]. [illegible] ప్రత్యంగా వంశ తారిక లుండును. ఇది [illegible] [illegible] [illegible]

శేషము. ప్రత్యాహార మొక విచిత్ర విన్యాసము. శబ్దవిశేషము ననుసంధానించుచు నాట్య భూమికిచే నుజ్జ్వలత నాధానించు వర్గ మిందుండును. విప్రకీర్ణములుగా నుండు విశేషముల ధౌకనము చేయుట ప్రత్యాహార మగుచున్నది.

౨. అవతరణము. గాయకుల నివేశనమున కవతరణ మని పేరు. గాయకున కభిముఖముగా నాసీనలై రంగపీఠమున నుత్తరముగా గాయనీ గణముండుట కుతప విన్యాసములో మధ్యలో నుండును. గాయకుల నివేశన విన్యాసమునె యవతరణ మని గుర్తింప వలెను. రంజక వర్గమున గీత మవశ్య ముండవలయు ననుట నాట్యా చార్యులు నిర్దేశింతురు. పురుషుడు లక్షణోపేతముగా గీత విధానము ననుసరించి గాన మొనరించును గాని స్త్రీ విరహిత మయిన యా ప్రయోగము సుఖానహముగా నుండదని సూక్తి కలదు. కాని కేవ లము పురుషులె గాత లగుటయు నిట సూచిత మగును. గాయనీ గాయక సమూహోవేశము సుందరమని యందరు సంభావింతురు. ఈ యవ తరణ కోటిలో ఛందోక్షర సమముగా బహిర్గీత మనుసరించు, స్త్రీ శీల మూర్ఛాది కుతూహల జనన మయిన వాద్యము ప్రయోగింప వలెను. గాయక నివేశన మనునది స్థాన స్వర సన్నివేశనమె కాని యుపవేశనము కాదని కొందరు భావింతురు. ఇట్టి యంశ విశేషము లను పరిశీలించెదము గాత.

౩. ఆరంభము. పరిగీత క్రియారంభమున కారంభ మని పేరు. అసలీ గీతారంభము కాకున్ననే యారంభము నుండదు. అయిన నీ ప్రయోగ క్రమ మొకందుకని యవధరింప వలసి యున్నది. సామాన్యముగా నీ పూర్వరంగాంగము లన్నియు దృష్ట ప్రయోజన ములు. ''తథాహి'' మొదట రంజక వర్గ ధౌకన ముండును. పిమ్మట నుపరంజక మగు గీతమె ప్రధానమగుట గేయమె యుండును. గీత గేయమునకు శారీరము బింబము. శారీర స్వరములె యన్నిట మూల భూతములు కదా! ఆ శారీర స్వరాను సంధానమునకై యాలాప మను నారంభ మావశ్యకము. పరిగీత క్రియాలాప మాలాప మని చెప్పబడినది.

౪. ఉప్రావరణము. ఆతోద్యముల గంభీరమగు శ్రావణావిధి సముద్ధము. సన్నిహితాతోద్యములు [illegible] ప్రధానముగా యుండును గదా! ఘనస్వరంగ ఆతోద్య గంభీరంగ నుండవలెను [illegible] మానవలెను. [illegible] ఆతోద్యములు [illegible] స్వర సంధానము [illegible] స్వరస్థానముగ భావించును. [illegible]

౫. వృత్తిపాటి. వాద్యములు వృత్తి విభాగములకు వృత్తిపాటి విధాన మావశ్యకము [illegible]. వాద్య వృత్తులను పాటి యుండుట వృత్తిపాటి యని భావము. [illegible] స్వరములను [illegible] స్వరములుగా భావించినప్పుడు [illegible] స్వరముగా భావింతురు. [illegible] స్వర [illegible] సంధానమునకు [illegible] వృత్తి [illegible] వృత్తుల విభాగాను సంధాన యోగముగా నుండు [illegible] వృత్తిపాటి యగును. వృత్తము ప్రాగంభము. వృత్తముల [illegible] వృత్తిపాటి యగుచున్నది.

౬. పరిస్పర్శన. పరిస్పర్శనము పరిశీలనము. [illegible] తంత్రిని మీటుట మర్దల [illegible] యనవచ్చును. తంత్రులు [illegible] పరిస్పర్శ మావశ్యకము. వృత్తి విభాగములోని [illegible] ప్రయోగాను సంధానమునకు పరిస్పర్శ మావశ్యకము.

౭. సంఘట్టనము. [illegible] విభాగములకు సంఘట్టన విధి యావశ్యకము. [illegible] వాద్యములు [illegible] ముఖ్యములు. [illegible] వాద్యముల యనుసంధానమునకు [illegible] ధ్వనుల [illegible] ప్రహారములు చేయుట సంఘట్టన మనబడును. శరీరము నుండి దాను ఫులో ప్రవేశించి మార్గము [illegible] ధ్వని [illegible] గదా! సంఘట్టనము సమ్యక్ పరివర్తన మగును.

౮. మార్గాసారితము. “తంత్రీభాండ సమాయోగా న్మార్గాసారిత మిష్యతే” తంత్రీ వాద్యములకు భాండ వాద్యము లకు సమాయోగమున మార్గాసారితము కలుగును. ఒకదాని ధ్వని

నేరొక దానిలో సంక్రమించుటయె కాక అనుహార్యానుహార్త్య రూపమున నుండు నైణవ పౌష్కర శబ్దములకు పరస్పరము సమ్మేల నము సంపాదింపవలెను. ఆ సమ్మేలనమె మార్గాసారితము. మార్గ మున సమ్యక్ సారణము గమున నుండుట మార్గాసారిత మగును. నానా ప్రకృతి నానా లక్షణ గోచరమగు మార్గము నందు వికృతి రూపముగా నుండు పుష్కర వాద్యమున కాసమంతాత్ గమనము సారణ ముండుటను బట్టి యీ పేరు సంగత మగు చున్నది.

౯. ఆ సా రి త ము. కలాపాత విభాగములకై యాసారిత క్రియ ననుసరింతురు. రాగ వాద్యకాల క్రియల స్వరూప సంధానమున గేయవస్తుగత తాల స్వరూపము నుపక్షేపించుట యాసారితము. గీత నియమాను సారులయిన ఆవాపాది కలలకు శమ్యాది పాతముల కనుసంధాన మాసారితము. అంతర్యవనికాంగము లన్నియు దృష్ట ప్రయోజనములుగనె యున్నవి. ఈ దృష్ట ప్రయోజనము లేక వీని ప్రయోగమె యుపపన్నము కాదు. ఇది యంతయు దేవతా కీర్తన రూప మయిన గీతవిధి. దృష్టార్థ ప్రయోగముల ముందుగ నాచరిం చుట సముచితము. అనంతర మదృష్టార్థముల ననుసరించుట యుక్తము.

౧౦ ఉ త్థా ప న ము. ఇటుపై యుత్థాపన విధి క్రియా పరిజ్ఞానము సముచితము. ఇది ప్రయోగ ముత్థాపింప జేయును.

౧౬౬. యస్మా దుత్థాపయంత్యాదౌ ప్రయోగం నాందిపాఠకాః
పూర్వమేవతు రంగేஉస్మిన్ తస్మా దుత్థాపనం స్మృతం.

నాంది పాఠకు లందరు ప్రారంభమున ప్రయోగము నుత్థాప నము చేయుదురు. ఈ నాట్య రంగారంభముననె యిది ప్రయుక్త మగును. అందువలన నిది యుత్థాపన మగును. రంగమున ప్రయో గించిన ప్రత్యాహారాదికము సర్వము నిది యుత్థాపనము చేయును. వాని వాని కన్నిటికి ఫలస్వరూపము నిరూపించి తగిన పాత్ర్యమును సముచితాభినయమును స్ఫుటీకరించుట యీ యుత్థాపనము నందె యున్నది. పాత్ర్యమున కవకాశ మిచ్చి దేవతా నుకూల్య మాపాదించి ఫల విశేష ముద్బోధించును. అపసారిత విధానమునందె వైచిత్ర్య

[illegible]

[illegible] సంస్కృతమున [illegible]

[illegible]

రంగము [illegible]

[illegible] విఘ్నశాంతి [illegible]

[illegible] మయినది.

౧౯. నాంది. ఇది నిత్య పాఠ్యము. [illegible] పాత్రములు ప్రయోగ వశమున [illegible] వచ్చును. నాంది పాఠము నిత్య పాఠము. [illegible] "నాంద్యంతే సూత్రధారః" యనిరి. ఈ నాందియె [illegible] నిరూపణమున "ప్రరోచన" యన్న పేరు కలదగును. నాంది [illegible] భ్యుదయిని. నాంది మంగళ్య.

౧౬౮. ఆశీర్వచనసంయుక్తా నిత్యం యస్మాత్ప్రయుజ్యతే ।
దేవద్విజనృపాదీనాం తస్మాన్నాందీతి సంజ్ఞితా

దేవ– ద్విజ– నృపాదుల యాశీర్వచనముల కూడిన పాఠ్యము నిత్య ప్రయోజ్య మాన మంగళ్యము నాంది యగును. నాంది పాద ముల యంతరము లందు వర్ధమానము ప్రయోగింప వలెను. గీతకు విధి మొదటి యంగము తరువాత కూడ నుండును. అంగ మధ్యమున నుండును. పూర్వరంగము శుద్ధము చిత్రమని రెండు విధము లగును. శుద్ధమున గాని చిత్రమున గాని గీతక ప్రయోగానంతరము వర్ధమాన ప్రయోగ మభీష్టముగ భావింతురు.

౧౩, ౧౪, శుష్కావకృష్ట: ఇది ధ్రువాపదము. అర్థము లేని "ఝుంటుం ఝుంటుం" అను శుష్కాక్షరములతో నుండును. ధ్రువ యొక్కటియే శుష్కావకృష్టత్వ ధర్మ ద్వయ విషయముగా నుండి శుష్క ధ్రువ యవకృష్టధ్రువ యని వ్యవహారము పొందును. ఈ శుష్కావకృష్ట ధ్రువారీతి జర్జర శ్లోకమును ప్రదర్శించును. నాంది ప్రయోగించిన పిమ్మట నిట్టిదియే శుష్కాక్షరములచే ప్రయోగింప బడి యున్నది. ఇది శుష్కావకృష్ట ధ్రువ.

౧౫. రంగద్వారము.

౧౬౯. యస్మాదభినయస్త్వత్ర ప్రథమం హ్యవతార్యతే
రంగద్వార మతోజ్ఞేయం వాగంగాభినయాత్మకం.

రంగద్వార మను పూర్వ రంగాంగము వాగంగాభి నయాత్మ కముగా నుండును. ఇం దభినయము ప్రథమముగా నవతరించును గాన నిది రంగద్వారము. అభినయింపబడునది యభినయము రూపక విశేషము. ప్రదర్శింప బడఁబోవు రూపకమున కిది ద్వారముగ నుండును. ఈ రంగద్వారములో నా రూపకము సంక్షేపముగా నవత రించును. దాని కర్మక్రియలు అర్థ ప్రయోజనము లిందు కూడు కొనును. నిరూపితము లగును. తన్నిరూపణమునకు పాఠ్య ముపకరిం చును. పాఠ్య ద్వారమున రూపకార్థ మభినీయమాన మగును. ఈ రంగ ద్వారమున సామాన్యముగా నాట్య ముత్థాపిత మగుటయ కాదు. రూపక విశేషమున సముత్థాపిత మగునని వివేకము.

౧౫౭. చా రి. శృంగార ప్రధానమై యుండుటచే "చారి" యని సార్థక్యము మయినది. మహాదేవునకు మహాదేవితో సరిచయమైనట్లు నలయిక గలిగిన మంగళము శృంగార ప్రధానము. అట్టి యానందనీయమును నాట్యమునకు నిర్మించి నాట్యమును స్తుతి ప్రధాన మగును. ఆ గలిత మంగళము సంగీతకములుగా చారీ రూపముగా ప్రదర్శింపబడును. అభినవ గుప్తుడు: "శృంగారస్య ప్రధానత్వాచ్చారీ సంకీర్తితా".

౧౫౮. మ హా చా రి. మహాదేవుని ప్రీతియే ముఖ్యమై యుండు భావమగును. అట్టిది నీతము రౌద్రరసము ప్రధానమైనది. దానిని నాట్యమునకు స్తుతి రూపముగా నిర్మించి నాట్యమును తత్త్వ సూచితము లయిన యుద్ధాదిములతో మండలములతో సంగీతకములతో ప్రయోగింపబడును. అభి మహాచారి. "రౌద్ర ప్రధానత్వాచ్చ మహాచారీతి కీర్తితా".

౧౫౯. త్రి గ త ము. విదూషక సూత్రధార పారిపార్శ్వకులు ముగ్గురు సంభాషించుట త్రిగత మని సంజ్ఞ, రూపక నాటకములోని వీథ్యంగము నాంగముగా చేయుదురు.

౧౪౦. విదూషకః సూత్రధారః తథా వై పారిపార్శ్వకః
యత్ర కుర్వంతి సంజల్పం తచ్చాపి త్రిగతం మతం.

సూత్రధారుని శిష్యులు నుండు పారిపార్శ్వకులలో నొకడు విదూషకుని వేష భాషలను అనుకరించుచు వానిగుట యోగ్యత విదూషకుడు. వారి సంలాపములో భవిష్యన్నాటకాంశము గూడి యుండును. ఈ ముగ్గురిలో నది భద్రాయితమై యుండుట నిది "త్రిగత" మయినది. మాటలలో మాటగా వాని మాటలు రానున్న నాటకార్థము సూచించును.

౧౬౦. ప్ర రో చ న. కావ్యోపక్షేపము హేతువుగా కావ్యార్థ విషయమున సామాజికులకు సిద్ధప్రాయముగ నామంత్రణము సూచించుట ప్రరోచన యగును.

౧౪౧. ఉపక్షేపేణ కావ్యస్య హేతుయుక్తి సమాశ్రయా
సిద్ధేనామంత్రణా యాతు విజ్ఞేయా సా ప్రరోచనా

"ఇదిగో ! యీ ప్రయోగమున ప్రీతి కలుగును. వ్యుత్పత్తి కలుగును. దీని సంభావింపుడు. దర్శింపుడు." అని యెచ్చరిక చేయుట ప్రకృష్ట రుచి హేతు వగును. కేవల మట్టి వచనమున ప్రవృత్తి కలుగదు. వచన మది హేతు యుక్తమై యుండ వలెను. యుక్తి యుక్తమై యుండ వలెను. హేతు యుక్తి సమాశ్రయణ మనునది సంక్షేపముగా కథనము. ఇట్టి యీ కథనమున సామాజికులకు కావ్యార్థము నందాభిముఖ్య ముదయించును. అట్టి దిది ప్రరోచన యగు చున్నది.

ఈ పది యంగములు బహిర్యవనికాంగములు. దృష్ట ఫలములు. గీతక వర్థమానకముల ననుసరించి ధ్రువాగాన మున్నది. నాట్యము సర్వోప జీవ్యము. అవశ్యమది బుద్ధి ప్రవేశ్యము. సర్వ ప్రథమముగా నాట్యము బుద్ధి నివేశము పొందగా, ననంతరము సదాచార పాలనము నకై దేవతా వందన ముండును. పిమ్మట పరమాశీర్వాదన మభి ముఖీకరణార్థ ముపయోగించును. ఆ పిమ్మట నేవేని విఘ్నములు కలుగునేమో యను శంకచే శాంత్యుప కరణముగా నుత్తేజన మావశ్యకము. పిమ్మట పురాకల్ప ప్రక్రియా నుసరణమున ప్రయోక్తము ననుసంధానము చేయుట యుక్తము. పిమ్మట లోకమున నంతట శృంగార వీరములు రంజకములై పరమ పుమర్థతా ప్రకర్ష కలవిగా ప్రసిద్ధము లయినందున వాని యుక్తముగా గూర్చుట యావశ్యకము. ఇది యంతయు నాట్యమున సుశిక్షితులై విజ్ఞానులు కావలసిన సుకు మార జనులకు స్వాచ్ఛందత నీయ గలదు. సర్వ రంజక హాస్య ప్రాధాన్యమున కావ్య విశేష ముపస్థాపించి యందలి యభిధేయము ననుసంధానము చేయుట కవకాశ మిచ్చును. ఇట్లిది యంతయు సప్ర యోజనముగ గ్రథనము పొందినది. దీని నీ విధముగా యథా శాస్త్ర మాచరించిన నాది వాక్యము పరిగ్రహించి నట్లగును. లౌకిక కర్తవ్య విషయ మనుసంధానించి నట్లగును. కావుననె నాట్యారంభమున గీతకాదులు లౌకికాను సారులుగనె యున్నవి. ఈ ప్రయోగ మంతయు సుకుమార జన విషయ మయినందున నలౌకికములు లేవు. నాట్యము కేవలము రచనా ప్రధానము వైచిత్ర్యమున కూడి యుండ దగినది. అదృష్ట ప్రయోజనకము నగును.

నిర్గీత విధానము

ఒకప్పుడు చిత్ర పూర్వరంగము అయిన నృత్త పూర్వాంగముల నను సరించి యుపోహన ప్రత్యాహారాదులలో నాడు పాడిన గీతక పూర్వరంగ మయినది. అది దేవస్తుతి కల్పద్రు నాట్యముగా దేవ కార్యము ననుసంధించునది యయినది. నారదాది గంధర్వు లాగీతకము వినిపించు చున్నారు. అప్పటి సభలో దేవదానవు లున్నారు. గీయమానమగు నా గాన మప్పుడు శుభజనకము గ నున్నది. సమ్యక్ లయ తాళ సమన్వితమ్ము యున్నను నిర్గీత మది విని దైత్యులు క్షుభితు లయినారు. శుభ గానము వినియు దైత్య దానవులు మాత్సర్యమున క్షుభితులై గుణక ర్తృత్వ నిశ్చయ మూహించి యన్యోన్య మనస్సంవాదము కలిగి యుండిరి.

౧౫౨. నిర్గీతంతు పునస్తత్ర మిదం సృష్ట మహో వయం
సప్తరూపేణ సంతుష్టాః దేవాః కర్మాను కీర్తనాత్
వయం సృష్టమనిర్గీతం తుష్యామాశ్రుత్వ సర్వదా

వాద్యములతో నున్న యా నిర్గీతమును మేము తీసికొందుము. తమ తమ కర్మ కీర్తన మున్నదని దేవత లన్ని విధముల సంతుష్టు లయినారు కదా! మేము యీ నిర్గీతమును (శుష్క మనను నీరసవాద్యము) తీసికొని సంతుష్టి పొందుదుము. ఈ గీతమున మా స్తుతి కీర్తనము లేదు. అయిన నిందాభిమానిక మయిన పరిశోషణ మున్నదని దైత్య దానవులు భావించిరి. దైత్యులట్లు నిర్గీతము స్వీకరించి "ఇది మాయధీనము. మా కీసాధనము సిద్ధ మయినది" యని సంతోషముతో కద లొచ్చిరి. దానవులట్లు సంతుష్టులై పునఃపునః సాధన మొనరించుట దేవతల కన్నెఱ్ఱ యయినది. దేవతలు కోపించి నారద గంధర్వు నిట్లనిరి.

నిర్గీత ప్రయోగము

౧౫౩. ఏతే తుష్యంతి నిర్గీతే దానవాః సహ రాక్షసైః
ప్రణశ్యతు ప్రయోగోయం కథంవై మన్యతే భవాన్?

"రాక్షసులు దానవు లందరు నీ నిర్గీతమున సంతుష్టు లగు చున్నారు. ఈ ప్రయోగము ప్రణష్ట మవుగావుత! మే మిష్టపడము. మా కర్మ

కీర్తన ముండు టేమి ? వీరు దాని తమ యధీనము కావించు కొని సంతుష్టి పడు టేమి ? నారదా! నీవేమి భావించుచుంటివో?" ఇట్లు దేవతలు పలుక నారదుడీ రీతి పలికెను. — "ధాతు వాద్యాశ్రయ కృతమయిన యీ నిర్గీతము నశింప రాదు. ఇది యుపోహనముతో కూడినదై ధాతు వాద్య విభూషితమై చక్కగా నుండగలదు. ఈ నిర్గీతా వనస్థులయిన దైత్య దానవ రాక్షసు లెవ్వరును క్షోభము విఘాత మేమియు నాపాదింపరు. వారందరు తోషితు లయి నారు" నిర్గీతమున తంత్రీ విశేషాంగులి విశేష సంయోగ జన్యము లయిన స్వరధాతువులు కూడుకొని యున్నవి. అదృష్ట విశేషమున నిది రంజన మాపాదించును. విస్తార వ్యంజనాది సప్త భేద లక్షణము లన్నియు నిందున్నవి.

దైత్యులతో స్పర్ధపడి దేవత లీ నిర్గీత విషయమున తగవు లాడిరి. దేవులకు నిది బహుమాన పాత్ర మయినది. ఆ నిర్గీతము బహిర్గీత మని యిక లోకప్రసిద్ధ మయినది. నిర్గీత మనునది వాద్యము పేరు. నిరర్థక మయిన గీతము కల దయిన దన్న యర్థము కూడ దాననె వచ్చినది. గంధర్వు లందరు దీని బహిర్గీత మని యనిరి. దానవుల కంటె దేవతలనె గంధర్వు లధికముగ మానింతురు. బాహ్య గీత మందు గానము చేసిరి. దీని నంతను దానవులు గుర్తింప వలెననియు వారి సంకల్పము.

చిత్రవీణ

౧౭౪. ధాతుభి శ్చిత్రవీణాయాం గురు లఘ్వక్షరాన్వితం
వర్ణా లంకార సంయుక్తం ప్రయోక్తవ్యం బుధై రథ.

౧౭౫. నిర్గీతం గీయతే యస్మా దుపదం వర్ణ యోజనాత్
అసూయ యాచ దేవానాం బహిర్గీత మిదం స్మృతం.

ఈ నిర్గీతము నెల్లప్పుడు సప్త రూపకముననె ప్రయోగింప వలె నని లేదు. నాట్యోప రంజనార్థ మయిన చిత్రవీణలో దీని ప్రయోగింప వచ్చును. కరతల నిష్కోటితములతో ప్రయోగింప వచ్చును. భాండ వాద్యమున గురు లఘ్వక్ష రాన్వితము చేసి ప్రయోగించునది. అప్పుడిది భాండవాద్యోప రంజకము నగును. అట్లే ధ్రువాగానము

లాపించ వలెను. ఆరంభ ప్రయోగమును గంధర్వ లాపించవలెను.

పూర్వరంగ ప్రవర్తనము

౧౫౬. [illegible] ప్రయుం
[illegible]

[illegible] చేత పూజించ [illegible] పూర్వరంగమును [illegible] దేవతలు [illegible] నుండి దేవతలు [illegible] అగునా! [illegible] ఇది [illegible] దేవతలు [illegible] నది. దేవత పూజ [illegible] దేవతలు [illegible] పూర్వరంగమున [illegible] దేవతా పూజ [illegible] ప్రయోగ [illegible] విశిష్ట ఫలదాయి యగును.

౧౫౭. [illegible] పూర్వరంగ ప్రవర్తనం
౧౫౮. [illegible]
[illegible] శాస్త్రయే.

పూర్వరంగ ప్రవర్తనమును [illegible] సర్వ [illegible] పూజనమును [illegible] సర్వదేవతలు [illegible] ప్రశంస చేయుదురు. ఇది ధన [illegible] సర్వ [illegible] దైత్య దానవ దేవ సంస్తుతికి [illegible] పూర్వరంగము నిరూపితము లాయునవి. లోకాలోక జగమునకు సంబంధించిన విద్యా శిల్ప గతి చేష్టితము లన్నియు నాట్యశాస్త్రయ మయిన యీ పూర్వరంగమున నున్నవి. ఈ పూర్వరంగమునందు ధ్రువాగాన మువరంజక శ్రేష్ఠము. ఆ గానములో గాంధర్వము ప్రకృతిగా నున్నది.

గీతకవిధి

గీతకవిధిని వర్ధమానమును ప్రయోగించి గీత కాంతమున

కందలి స్థాయ్యాది వర్ణములను ప్రసన్నాద్యలంకారములను బాగుగా కూడి యుండునట్లు సంసద్ధము చేసి యోజనా కుశలు రగు బుద్ధులు నిర్గీతమును ప్రయోగింప వచ్చును. ఇట్టి నిర్గీతము గానోప రంజకము నగును. నిర్గీత మను సంజ్ఞ చాల పురాణము. అది యేల కలిగినది? ఇట్లు కలిగినది. "అపదం వర్ణ యోజనాత్" అర్థమును గోచరింప జేయు పదములు లేక ఝంటుం అను వర్ణముల యోజనమున నిది నిర్గీత మయినది. దేవతల యసూయచే బహిర్గీత మయినది. అసూయపడి బలమున బహుమాన మావిష్కరించుటచే తదీయ హృదయ గ్రహణమునకు నిర్గీతమును బహిర్గీతముగా వ్యాహరించిరి. ఇట్లు బహిర్గీతమనుట కేవలము నిర్నిబంధనము కాదు. ఇట్లు అన్వర్థతయు గలదు. గీయమాన పదముల కంటె, సార్థక పదముల కంటె వెలుపల (బహిః) గీతమగుట నిది బహిర్గీత మయినది. నిర్గీతము వినష్టము కాకుండు నట్లు గంధర్వులు చూచిరి. ఇట్లు సంజ్ఞా నియోజనమున నిమిత్తము విశదమ యినది.

దైత్యసంతోషము

సప్త రూప సమన్విత మయిన నిర్గీతమునం దుత్థాపనాదికము కారణము. ఆశ్రావణము కూడి యున్నచో నిత్యము దైత్యులు తుష్టులగుదురు. వక్త్రపాణి యాచరించిన దానవులకు తుష్టి కలుగును. పరిఘట్టనమున రక్షోగణములు, సంఘోటన క్రియలో గుహ్యకులు, మార్గాసారితము పొంది యక్షులు సుప్రీతు లగుదురు. గీతక ప్రయోగములందు దేవతలకు సంతుష్టి యున్నది. వర్ధమాన ప్రయోగమున సానందుడై సానుచరుడై రుద్రుడు సంతసించును, ఉత్థాపనమున బ్రహ్మ, పరివర్తనమున లోకపాలురు, నాంది ప్రయోగమున చంద్రుడు ప్రీతుడగును. నాగు లవకృష్టమున తుష్టులగుదురు. శుష్కావకృష్టమున పితృగణము ప్రీతమగును. రంగ ద్వారమున విష్ణు ప్రీతి కలుగును. జర్జర ప్రయోగమున విఘ్న వినాయకులు సంతసింతురు. చారీ ప్రయోగమున శ్రీ ఉమాదేవి సంతుష్టి పొందును. మహాచారీ ప్రయోగమున భూతగణము సంతసంపడును. ప్రత్యాహారమున పన్నగులతో యాతుధాను లానందింతురు. అవతరణమున నప్సరః కన్య

తృష్ణా"యని క్రమమ నిర్వహింప వలెను. ఇచట ఛందో నిబద్ధ స్వరూపము గుర్తింప వచ్చును.

౧౬౯. అహో ప్లుష్టం చతుష్టం చా [illegible] తథా
గుర్వక్షరాణి [illegible]

ఈ ఛందము [illegible] మనము వృత్తి జాతి లోనిది. ఇందు పాదములకు సమానాక్షరములుగను ఉండును. ఒకటి రెండు నాలుగు ఎనిమిది పదహారు సంఖ్య గల యక్షరములు గురువులుగా నుండ వలెను. ఇట్లు నాలుగు పాదము లుండును. చతురశ్ర గతిలో నిది గనుండును. ఇది సంగీత నియమ సూచకము. నాల్గున్న పాత్ర ములు మూడు అడుగులు మూడు యడుగులు నాలుగు పదిన్నరలు [illegible] లుండును. ఇది క్రమ [illegible]. [illegible] యోజనమున సమన్వయము చేయ వలెను. ఒక పదిన్నర [illegible] పదిన్నరయు వచ్చు నప్పటికి మధ్య లయ గతిలో సూత్రధార ప్రవేశ ముగింప వలెను.

౧౭౦. పుష్పాంజలి [illegible]
[illegible]
౧౭౧. [illegible]
[illegible]
౧౭౨. భృంగార [illegible]
మధ్యతు సూత్రధృత్తాభ్యాం వృతః పంచపదం వ్రజేత్

సూత్రధార ప్రవేశము

ఒక సూత్రధారుడు ఇద్దరు పారిపార్శ్వకులు ముత్తరు ముగ్గురు ప్రవేశింతురు. సూత్రధారుడు పుష్పాంజలి పట్టి వచ్చును. పారిపార్శ్వకులు భృంగారము జర్జరము పట్టి ప్రవేశింతురు. ఇట్లు మువ్వురు దర్శ మంగళ సంస్కార సహితులగుదురు. పరిశుద్ధ వస్త్రములు సుమనస్సులు అద్భుత దృష్టికల వారునై ప్రవేశింతురు. శౌష్ఠవాంగములు గలవారై వైష్ణవ స్థానకమున వత్తురు. దీక్షితులు శుచికల వారునై మువ్వురు రాగా వారి మధ్యలో సూత్రధారు డుండును. వారితో గూడి యైదు పదములు వేయును. పంచ పదగమనము చేసి బ్రహ్మ పూజన మాచరింప వలయును. పంచపద విక్షేపమున పుష్పాంజలి

విమోక్షము కర్తవ్యముగ సూచిత మగుచున్నది. ఈ మూవు రుప వాసముండి దీక్షితులు కావలెను. శౌచమునకు భృంగార మావశ్య కము. విఘ్నశాంతికై జర్జర మావశ్యకము. సూత్రధారుడే కాక పారి పార్శ్వకులును పంచపద విక్షేప మొనర్పవలెను.

సూత్రధారకార్యము

౧౮౩. రంగపీఠస్య మధ్యేతు స్వయం బ్రహ్మా ప్రతిష్ఠితః
తతః సలలితై ర్హస్తైః అభివంద్యః పితామహః

రంగపీఠ మధ్యమునందు స్వయముగా బ్రహ్మ ప్రతిష్ఠితుడై యున్నాడు. సలలిత హస్త విన్యాసములచే నా పితామహు నభివాద నము చేయవలెను. ఈ యభివాదన విధిలో నృత్తహస్తములు కరణ ములు యథోచితముగా ప్రయోగింప దగి యున్నవి. అనంతరము హస్తముచే భూతలమున మూడు వందనము లాచరింప వలెను. పాద ప్రవిభాగము ననుసరించి త దుపలక్షితము లయిన కలా ప్రవిభాగమును కాల పరిమాణాంతరము ననుసరించి వందనము విహిత మగుచున్నది. సూత్రధార ప్రవేశమున వందనాభినయము ననుసరించి యుండు మధ్య లయాశ్రిత మయిన రెండవ పరివర్తన మాచరింప వలయును. అనంతరము తృతీయ పరివర్తనములో మండల ప్రదక్షిణ మొనరించి భృంగారము నుండి యాచమన మాచరింప వలెను. అనంతరము జర్జరము గ్రహింప వలెను. మండల సంచారములో దక్ష పాదోద్ధా రము వామపాద విక్షేపము నియతముగా నాచరింప దగినవి కలవు. యథానియము మాచరించి ప్రదక్షిణము కావింప వలెను.

౧౮౪. భృంగారభృత మాహూయ శౌచంచాపి సమాచరేత్
యథా న్యాయంతు కర్తవ్యా తేన హ్యాచమన క్రియా
౧౮౫. ఆత్మ ప్రోక్షణ మేవాద్భిః కర్తవ్యంతు యథాక్రమం
ప్రయత్న కృత శౌచేన సూత్రధారేణ య త్నతః
౧౮౬. సన్నిపాతే సమంత్రాహ్యో జర్జరో విఘ్నజర్జరః

ప్రదక్షిణానంతరము భృంగార ధారకుని పిలిచి యందలి యుద కముతో శౌచమాచరింపవలెను. యథా విధిగా నాచమన క్రియ నిర్వర్తించి యథా క్రమముగా నా యుదకములచే నాత్మ ప్రోక్షణము

[illegible] వలెను. సూర్యోదయమునకు [illegible] స్నానము [illegible] బ్రహ్మయజ్ఞము [illegible] వలెను. [illegible] సూర్యోదయమున [illegible] వలెను.

[illegible] ప్రాణాయామమును [illegible] పరివర్తనము [illegible] వలెను. "[illegible]" అను [illegible] వలెను. [illegible] దక్షిణపాద [illegible] ప్రదక్షిణముగా [illegible] వలెను. [illegible] వలెను. [illegible] వచ్చిన [illegible] వలెను. "[illegible]" [illegible] వలెను.

౧౭౫. [illegible]
[illegible] యథావిధి.

బ్రహ్మయజ్ఞ విధానము [illegible] మంత్రములను [illegible] సంపూర్ణ మయిన [illegible] సూర్యోదయమునకు ముందే గమించి వచ్చిన [illegible] దిగ్దేవతల నభివాదన మొనర్ప వలయును. మొదట ఇంద్రాగ్ని దైవత మయిన ప్రాగ్దిశ నభివందింప వలెను. పిమ్మట యమ దైవత మయిన దక్షిణ దిశను పిమ్మట వరుణ దైవత మయిన పశ్చిమాశను అనంతరము ధనదాశ్రయ మయిన యుత్తర దిశను నమస్కరింప వలెను. దిశావందన మయిన పిమ్మట వామదేవ్య [illegible] నాచరించునది. దక్షపాదముం విక్షేప పరివర్తన మాచరింప వలెను. ఉత్తరాభి ముఖముగా నుపదీ పరివర్తనమున పూర్వాభిముఖుడై యాచరింప వలసిన దర్శప్రపదీ విధాన మొకటున్నది. అది యిది.

త్రిపదీరీతి

౧౮౮. ప్రాఙ్ముఖస్తు తతః కుర్యాత్ పురుష స్త్రీ నపుంసకైః
త్రిపదీం సూత్రభృ ద్రుద్ర బ్రహ్మో పేంద్రా భివందనం

౧౮౯. దక్షిణంతు పదం పుంసో వామం స్త్రీణాం ప్రకీర్తితం
పున ర్దక్షిణమేవస్యాత్ నాఘ్యుత్క్షిప్తం నపుంసకం

౧౯౦. వందేత పౌరుషేణేశం స్త్రీపదేన జనార్దనం
నపుంసక పదేనాపి తథైవాంబుజ సంభవం.

సూత్రధారుడు ప్రాఙ్ముఖుడుగా నుండి పుంలింగ స్త్రీలింగ నపుంసకలింగ పదముల విన్యాసము చేసి రుద్రునకు బ్రహ్మకు విష్ణువున కభివాదన మాచరింప వలెను. దక్షపదము పుం పదము. వామ పదము స్త్రీ సంబంధి. దక్షిణ మధికముగా నెత్తకున్న నపుంసకమని వ్యవహారము. పురుష పదమున శివవందన మాచరింప వలెను. స్త్రీ పదమున విష్ణు వందనము నపుంసక పదమున బ్రహ్మ వందనము విహిత మగుచున్నది. ఇట్లు వందనానంతరము పరివర్తన మాచరింపగానె చతుర్థ కారుడొకడు విధిపూర్వకముగా పుష్పముల తీసికొని ప్రవేశింప వలెను. ఆతడు యథావిధి జర్జరమునకు కుతపమునకు సూత్రధారునకు పూజన మాచరింప వలెను. చతుర్థ కార పూజ నాచరించి యాతడు నిష్క్రమింప వలెను.

సూత్రధారవాక్యము

౧౯౧. సూత్రధారః పఠేత్తత్ర మధ్యమం స్వరమాశ్రితః
నాందీం పదైర్ద్వాదశభిః అష్టభిర్వా ప్యలంకృతాం

౧౯౨. నమోస్తు సర్వదేవేభ్యో ద్విజాతిభ్యః శుభం తథా
జితం సోమేన వైరాజ్ఞా శివం గో బ్రాహ్మణాయచ

౧౯౩. బ్రహ్మోత్తరం తథైవాస్తు హతా బ్రహ్మద్విష స్తథా
ప్రశాస్త్విమాం మహారాజః పృథివీం చ స సాగరాం

౧౯౪. రాష్ట్రం ప్రవర్ధతాం చైవ రంగస్యాశాసమృద్ధ్యతు
ప్రేక్షాకర్తు ర్మహాన్ధర్మో భవతు బ్రహ్మభావితః

౧౯౫. కావ్యకర్తు ర్యశశ్చాస్తు ధర్మశ్చాపి ప్రవర్ధతాం
ఇజ్యయా చానయా నిత్యం ప్రీయంతాం దేవతా ఇతి.

ఇక సూత్రధారుడు మధ్యమ స్వరము నాశ్రయించి ద్వాదశ పదములతో గాని పదాష్టకముతో గాని యలంకృత మయిన నాందిని పఠింపవలెను. "సర్వ దేవతలకు నమస్కారము. ద్విజులకు శుభము కలుగు గాక! చంద్రుడు "జయతి" గాక బ్రాహ్మణులకు హిత మగుగాక! బ్రాహ్మణప్రియత్వము కలుగు గాక! బ్రహ్మద్వేషులు గతించిరి. మహారాజు ససాగర మహాభూమిని చక్క గా యేలుగాక! రాష్ట్రమునకు అభ్యుదయము కలుగు గాక! రంగమునందున్న నట కుశీలవ వర్గము వారి యోగ్యతలు ఫలించు గాక! ప్రేక్షకపతికి బ్రహ్మ భాషితమగు మహాధర్మము కలుగు గాక! కావ్య రచయితకు యశము విస్తరించు గాక! ధర్మ మభివృద్ధి మగుగాక! ఈ రంగ యాగమున దేవతలందరు నిత్యము సుప్రీతు లగుదురు గాక!" సూత్రధారు డిట్లు పలుకు చుండగా మధ్యమధ్యలో వాక్యాంతములందు పారిపార్శ్వకులు నమస్కరించుచు "ఏవమస్తు". అట్లే యగుగాక యని పలుక వలయును. యథా లక్షణముగా నిట్లు నాంది విధానింప వలెను. ఈ నాంది ప్రయోగా నంతరము సూత్రధారుడు జర్జర స్తుతి శ్లోకము పఠింప వలెను. గంభీర స్వర సంయుతముగా పఠింప వలెను. విష్ణుదేవు స్తుతి నాచరించి ప్రకృతోచిత దేవతా స్తోత్ర మాచరింప వలెను. ఏ దేవతోద్దేశమున ప్రకృత నాట్యము ప్రవర్తిత మగుచున్నదో యా దేవత స్తుతి యావశ్యకము. అట్లే ప్రేక్షక ప్రవర్తకు డయిన ప్రేక్షక పతి యభీష్టారాధ్య దేవత నారాధింప వలెను. ఆ ప్రేక్షకపతి యొక్క యభీష్ట దేవతా విషయమున నుదాసీనుడేని బ్రాహ్మణ స్తవ మాచరింప వలెను. జర్జర శ్లోకమును రంగద్వార శ్లోకమును పఠించి జర్జర నమన పూర్వకముగా చారీ విధానమును ప్రయోగింప వలెను. అప్పుడిక పారిపార్శ్వకులు ప్రాఙ్ముఖముగ నిలుచుండి వెనుక నడుగులు వేయుచు నిష్క్రమింప వలెను. కాగా చారీ మహాచారీ రీతులు సూత్రధారుడే ప్రయోగింప వలెనని విశద మగుచున్నది.

ధ్రువాపదము

ఈ ప్రదేశమునను మధ్య లయాన్విత మగు ఆక్షిప్త యను ధ్రువా ప్రయోగ ముచితము. నాలుగు సన్నిపాతములతో నది

యుండ వలెను. ఇదియు ఛందో విశేషముగా నిచట లక్షిత మగును. రాగతాలములు నిందు నియతములు.

౧౯౬. ఆద్య మంత్యం చతుర్థంచ పంచమంచ తథా గురు
యస్యాం హ్రస్వాని శేషాణి సాజ్ఞేయా త్వడ్డితా బుధైః

మొదటిది చివరిది నాల్గవది యయిదవది గురువుగా నుండుటయు శేషాక్షరము లన్నియు హ్రస్వములుగా నుండుటయు నడ్డితా ధ్రువా లక్షణము. పూర్వము మహేశ్వరుడు నానా భావ విచేష్టిత ములతో గూడుకొని యుమా దేవితో స్త్రీ చేష్టితమున క్రీడించి నాడు. దీని ప్రయోగమున "శృంగార రస సంయుక్తాం పఠేదా ర్యాం విచక్షణః" కుశలుడయిన సూత్రధారుడు శృంగార రససంయు క్తమగు నార్యా వృత్తము పఠింప వలెను. పార్వతీ ప్రియుడు పార్వ తితో సంచరించుచు ప్రణయ కోపమున నున్నరీతి నీశ్లోకమున చూపవలయును. అందుల కార్య యుచిత యని భావము. చారీ శ్లోకము పఠించి పరివర్తన మాచరించి పశ్చిమముగా నపసర్పింప వలయును. ఇప్పటి కిది శృంగార లలిత మయిన చారీ ప్రయో గము. ఇక మహాచారి

౧౯౭. పారిపార్శ్వక హస్తేతు స్యస్య జర్జర ముత్తమం
మహాచారీం తతశ్చైవ ప్రయుంజీత యథావిధి

జర్జరమును సూత్రధారుడు పారిపార్శ్వక హస్తమున నుంచి యథావిధిగా మహాచారీ ప్రయోగ మారంభింప వలెను. ఇందలి ధ్రువాపద మిట్లుండును.

"పాద తలాహతి పాతిత శైలం
క్షోభిత భూతసమగ్ర సముద్రం
తాండవ నృత్తమిదం ప్రలయాంతే
పాతు జగత్సుఖదాయి హరస్య"

"పాద తలాహతిచే పర్వతములు పడిపోయినవి. సర్వ సము ద్రములు భూతములు క్షోభించినవి. హరుడు ప్రలయాంతమున నొన రించిన యీ జగ త్సుఖద మగు తాండవ నృత్తము రక్షించు గావుత" — ఈ ధ్రువా గానానుకూలముగా ప్రయోక్త భాండోన్ముఖ

ముగా నుండి పాద విక్షేప మొనరింప వలెను. పశ్చిమాభిముఖముగా నుండి మహేశ్వరాది దేవతల స్వరూపమున న్యాసము చేసికొని యారంభించుట యనునది శుష్కావకృష్టము. ఆ పిమ్మట విక్షేపములు పరివర్తనములు ప్రదర్శించునది. ప్రతి దిగ్దేవతలను సలలిత పాదములతో సంచారీ గమనము మహాచారిగా నటింప వలెను. పిమ్మట నాంద్రీ ప్రయోగానుకూల శ్లోకము పాద సంపాతములతో పఠింప వలెను. సుమనస జర్జరమునుచే శ్లోకము మంచియు నాటకిగా నుండునట్లు పఠింప వలయును సమయ శుద్ధ శృంగారసత్వము సూచించి మగు చున్నది. ఈ శ్లోక పఠనానంతరము పారిపార్శ్వకులు త్రిపది వ్యాహ రింతురు. ఆ పిమ్మట;

విదూషకుడు

౧౬౮. విదూషక స్త్వేకపదాం సూత్రధార స్మితావహం
అసంబద్ధ కథాప్రాయం కుర్యాత్ కథనికాం తతః

విదూషకుడు సూత్రధారునకు హాసము కలుగునట్లు అసంబద్ధ కథల వాక్యము పలుక వలెను. "ఎవరున్నారు ? ఎవరేమి చేసిరి ?" అని యెత్తిపొడిచినట్లు పలుకగా తత్సమాధానమునకై కావ్య రూపము వెలువడును.

౧౬౯. పారిపార్శ్వక సంలాపో విదూషక వివాదితః
స్థాపితః సూత్రధారేణ త్రిగతం సంప్రయుజ్యతే

పారిపార్శ్వకుని సంభాషణము విదూషకుని వివాదము సూత్రధారుని స్థాపనము మూడును త్రిగత మగును. ఈ త్రిగత ప్రయోగము సుందరముగా నుండును. పిమ్మట సిద్ధనిమంత్రణముగా ప్రరోచన పలుక వలయును. "ఇది సిద్ధ రసమయిన కావ్యము. మీరు సహృదయులు. ఆస్వాదింపుడు." అని సూచించుట సిద్ధ నిమంత్రణము. "రంగసిద్ధౌ పునః కావ్యం కావ్యవస్తు నిరూపణం" రంగసిద్ధి యయిన పిమ్మట మరల కావ్యవస్తువు నిరూపించుట సహృదయుల కుత్సాహకరముగా నుండును. ఇవి యన్నియు నయిన పిమ్మట వారు మువ్వురును అనావిద్ధ గతములతో నిష్క్రమింప వలెను. ఇట్లు యథావిధి పూర్వరంగ విధాన మాచరింప వలెను.

ఈ విధముగా నిర్వహించిన పూర్వరంగమునకు శుద్ధ పూర్వరంగ మని పేరు. ఇది భారతీ నృత్త్యంగము. ఇక చిత్ర పూర్వరంగము నిరూపింప వలసి యున్నది.

పూర్వరంగ వివేకము

పూర్వరంగము నాల్గు విధములు, త్ర్యశ్రము చతురశ్రము శుద్ధము చిత్రము నని. వీనిలో చిత్రమె విశేషాన్వితము. ఉత్థాపనము పరివర్తనము కాగా చతుర్థ కారుడు పుష్పములచే నలంకరింపగా, ఉదాత్తగానము కల గంధర్వులు వచ్చి ప్రమాణానుసారముగా పరిగీత మొనర్పగా, మనోహరముగా దేవదుందుభులు మ్రోగగా కుసుమ మాలల నంతట ప్రసరింప జేసి నర్తకీ వనిత లంగహారములతో నర్తన మొనరింప వలెను. రేచకము లుపయోగింప వలెను.

౨౧౦. నాందీపదానాం మధ్యేతు ఏకైకస్మిన్ పృథక్ పృథక్
ప్రయోక్తవ్యో విధిః సమ్యక్ చిత్రభావ మభీప్సుభిః

నాందీ పదముల మధ్యలో వేరువేరుగా చిత్రభావ మభిలషించువారు న్యాసోపన్యాసముల కూడు కొనిన తాండవ విధానమును ప్రయోగింప వలెను. నాందీ పద విచిత్రతకై వనితలు ప్రవేశించి నృత్త ప్రయోగ మొనరించి నిష్క్రమింతురు. నల్గురు వనితలు వచ్చి గాన మొనరింప నది చిత్రముగా నుండును. అంగహారము లనేకములు ప్రయోగింప రాదు. ఒక యంగహార ప్రయోగము రమ్యముగా నుండును. యథాన్యాయ మిట్లొనరించి సప్రయత్నముగ దీని చిత్ర మొనరించి యనంతరము లక్షణాన్వితముగా నాటకము ప్రయోగింప వలెను. అప్పుడు దివ్యాకార లయిన నర్తకీ వనిత లందరు నిష్క్రమింపగా పూర్వరంగమున నంగజాతము ప్రయోగించునది. ఇట్లాచరింప శుద్ధ పూర్వరంగమె చిత్రపూర్వరంగ మగును.

౨౧౧. కార్యో నాతిప్రసంగోత్ర నృత్తగీత విధింప్రతి
గీతవాద్యేచ నృత్తేచ ప్రవృత్తేఽతిప్రసంగతః

౨౧౨. ఖేదో భవేత్ప్రయోక్తౄణాం ప్రేక్షకాణాం తథైవచ
ఖిన్నానాం రసభావేషు స్పష్టతా నోపజాయతే

౨౦౩. తతః శేషప్రయోగస్తు [illegible] భవతి
అకృతేన వినా బాహ్యాభిః [illegible] ప్రవృత్తం భవతి
లోకశాస్త్రానుమతయుత [illegible] నాట్యం ప్రవర్తతే.

స్ఫూర్తి గీత విధానముగను [illegible] ప్రసంగము [illegible]. [illegible] ప్రయోగము [illegible] చిత్రిత [illegible] గలదు. [illegible] చిత్ర [illegible] చిత్రిత [illegible] గలదు. గీతము వాద్యము స్ఫూర్తి మతి ప్రసంగము [illegible] ప్రయోక్తలు [illegible] గలదు. [illegible] ప్రయోగము [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] ప్రయోగము [illegible] [illegible] [illegible] [illegible] ప్రయోగ [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రయోగము [illegible] ప్రయోక్తలు [illegible] [illegible] నర్వరసములు [illegible] ప్రయోగ [illegible]. ఎట్టి ప్రీతి కల్గును? ప్రీతి ప్రధానముగను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] లేక కేవల శాస్త్ర [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] ఫల ముండదు. నాట్యము లోకశాస్త్రము లుభయము ననుసరించి ప్రవర్తిత మగుచున్నది. కేవల శాస్త్రానుసరణము మనసు పట్టదు. కేవల లోకానుసరణము తృప్తి నీయదు. ఉభయము ననుసరించినచో నాట్యము ప్రీతివ్యుత్పత్తు లిచ్చును. సర్వవిధముల పూర్వరంగము నిర్వహించి సూత్రధారుడు రంగమునుంచి నిష్క్రమింప వలెను. అతని యనుచరులును నిష్క్రమింపవలెను. ఇది పూర్వరంగ విధానము.

ఆ శ్రా వ ణ – స్థా ప కు డు

౨౦౪. దేవపార్థివ రంగాణాం పూర్వవత్ ప్రయుక్తానాం
కవేర్నామ గుణోపేతం వస్తూపక్షేప రూపకాం

౨౦౫. లఘువర్ణ పదోపేతాం వృత్తైః చిత్రై రలంకృతాం
అంతర్యవనికా సంస్థః కుర్యా దాశ్రావణాం తతః
౨౦౬. ఆశ్రావణావసానేచ నాందీం కృత్వా స సూత్రధృత్
పునః ప్రవిశ్య రంగంతు కుర్యా త్ప్రస్తావనాం తతః

దేవ రాజ రంగముల యాశీస్సులు కల యాశ్రావణమును సూత్రధారుడు ప్రయోగింప వలెను. అందు కవి నామ గుణము లుండును. అది వస్తూ ల్లేఖించును. లఘు వర్ణ పదములు కల దగును. విచిత్ర వృత్తాలంకృత మగును. ఇట్టి యాశ్రావణమును యవనికాభ్యంతరమున నుండి సూత్రధారుడు ప్రయోగింప వలెను. ఆశ్రావణావసానమున సూత్రధారుడు నాంది నాచరించి మఱల రంగము ప్రవేశించి ప్రస్తావన మాచరింప వలయును. యథావిధి నిట్లు ప్రయోగమున పూర్వరంగము ప్రయోగించి సూత్రధార గుణాకృతి యగు స్థాపకుడు ప్రవేశింప వలెను. సౌమనస్యము అవిస్మయము అద్భుతదృష్టి, గతివిధి యనునవి సూత్రధార గుణములు. ఆకృతి సముజ్జ్వలము. స్థాపక భూమికలో నుండు నాతడు నిట్లు సూత్రధార గుణాకృతి కావలెను. సూత్రధారుడె స్థాపకుడు. సూత్రధారుడు గా పూర్వరంగము ప్రయోగించి స్థాపకుడుగా మఱల ప్రవేశింప వలయు ననియె భావము. ఆతడీతడు వేరని భిన్న కర్తృకత్వ సంభావనము వలదు. సూత్రధార స్థాపకుడు సౌష్ఠవాంగ పురస్కృతముగ వైష్ణవ స్థానమున ప్రవేశించి సూత్రధారు డొనరించిన విధముననె రంగగమ నము చేయునది. స్థాపక ప్రవేశమున నర్థాను గుణమగు ధ్రువ ప్రయో గింప వలెను. అనంతరము దేవ బ్రాహ్మణ ప్రశంసా పరమగు చారీ ప్రయోగ మాచరింప వలెను. శృంగార రస ప్రధానముగ గాని వీర రస ప్రధానముగ గాని దేవ ద్విజ స్తోత్రో ద్దేశముగా శ్లోకమును పఠింప వలెను. ఇట్లొనరింపగా సామాజికుల హృదయము సముచితా స్వాదన యోగ్య మగును. వారి హృదయమున నిర్మలినత యావిర్భ వించును. రసాస్వాదోచిత సంస్కారమున వారి హృదయము గ్రహణ యోగ్యతాధానము పొందును.

కవి నామ కీర్తనము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

వస్తుస్థాపన మొదలగు విశేషములను సంగ్రహముగ సూత్రధారు డుపక్షేపము చేయుచుండవలెను. కావ్యవస్తువు దివ్యము, మానుషము, దివ్యమానుషముగా మూడువిధములు. దివ్యమును దివ్యాశ్రితముగ సూచింపవలెను. మానుషమును మానుషాశ్రితముగ సూచింపవలెను. దివ్యమానుష సంబంధమును దివ్యమానుష స్వరూపముగనె వస్తుస్థాపనము చేయునది.

కావ్యోపక్షేపము

[illegible] ముఖబీజానుసదృశం నానామార్గ సమాశ్రయం
నానావస్థ యుతస్తైః కావ్యోపక్షేపణం భవేత్

ప్రస్తావనలో సూచించు కావ్యోపక్షేపము ముఖసంధిలోని బీజార్థమునకు తగినట్లుండవలెను. నానా మార్గముల నాశ్రయించి నది కావలెను. నానా విధములగు ఉపక్షేపములతో కూడి యుండవలెను. నటీ విదూషక పారిపార్శ్వకులు చిత్ర విచిత్రముగ పలుకుచు స్వకార్యమును నిరూపించుకొను చుందురు. కాని యీ నిరూపణ వ్యాజమున నానా విధోపక్షేపములు తెలుపవలెను. నాదిలో రూప

కార్థ మిమిడి యుండును. అట్లు పాంశు చ్ఛన్నమయిన రూప కార్థ బీజము సామాజికుల హృదయభూమిలో కావ్యప్రస్తావ మొనర్ప గలదు. ఇదియె కావ్యోపక్షేపము. ఇట్లు కావ్యార్థ ప్రస్తావ మొనర్చి ప్రస్తావక స్థాపకులు నిష్క్రమింతురు.

ప్రస్తావన

ప్రస్తావన రెండు విధముల నుండును. పూర్వ రంగమున కంగ మగునది యొకటి అన్యమున కంగమగునది రెండవది. ఇందు పూర్వ రంగాంగ ప్రస్తావనలో కవి యుదాసీనుడుగా నుండును. అచట స్థాపకుడె స్వతంత్రుడు నిర్మాత. అన్యుడేని ధ్రువా గానాదులందు పద మనుసరించును. శాస్త్రాతిక్రమ మొనరింపక యథావిధి పూర్వరంగ మాచరింప వలెను. ఈ పూర్వరంగమును విధి విధానమున ప్రయోగించు నాతడు అశుభము పొందడు. స్వర్గలోకము పొందును. విధి విడిచి యథేష్టము ప్రయోగ మాచరించువా డపచయము పొందును. ఘోరమగు తిర్యగ్యోని పొందును. ఇట్లపప్రయోక్తకు దృష్ట ప్రత్యవాయ మదృష్ట ప్రత్యవాయము కలుగును. లోకము సామాన్యముగా దృష్ట ప్రత్యవాయ భీరువగును. అదృష్ట ప్రత్యవాయ మంతగా భావింపదు.

అపప్రయోగము

౨౧౦. స తథాగ్నిః ప్రదహతి ప్రభంజన సమీరితః
యథా హ్యపప్రయోగస్తు ప్రయుక్తో దహతి క్షణాత్.

అప ప్రయోగము క్షణములో సర్వము దహించును. అట్లు గాలి తోడు గలిగిన యగ్నియు దహింప జాలదు. దృష్టాదృష్ట ప్రత్యవాయము లున్నందున యథావిధి పూర్వరంగ ప్రయోగ మొనర్ప వలెన గాని యన్యథా ప్రయోగింప రాదని నాట్య శాసనము.

పూర్వరంగరీతి

౨౧౧. ఇత్యేషా పంతి పాంచాల దాక్షిణాత్యాంధ్ర మాగధైః
కర్తవ్యః పూర్వరంగస్తు ద్విప్రమాణ వినిర్మితః.

రూపక నాయకుని ప్రవృత్తి విశేషమును నియతిని గుర్తించి [illegible] యా ప్రవృత్తి సముచితము లయిన దేశభాషాచారా భినయా

దికములను సూత్రధారాది స్థాపకాంతము లందర ననువర్తింప వలసి యున్నది. పారిపార్శ్వికాది యోజనము చేసినచో నా యోజనము భిన్న విభిన్నముగా నున్నను అవంతీ— పాంచాలీ— దాక్షిణాత్య— ఓఢ్ర— మాగధ లందను దీని ప్రమాణముగా విధివిహిత మయిన యీ పూర్వరంగము నాచరింప వలెను.

పూర్వరంగ ప్రకరణమిది నానా విధ నృత్త ప్రయోగ వినియోగము సూచించు సంస్థానము. రంగమున పూర్వ మాచరింప వలసిన విన్యాసము లిందున్నవి. దీని క్రమము నిర్వహణము ప్రయోక్తల కౌశలము. పద పదమున యోగ యోగమున నాచరింప వలసిన విధము లున్నవి. ఇంతగా దీని స్వరూప విధానము నృత్త సంస్కృతి విధానము. పూర్వరంగాంగములు పది తొమ్మిది సర్వ ప్రక్రియలకు సంతోష సంపాదకములు. గీత వాదిత్ర నృత్తములు సమయోచితముగ సామరస్యమున పూర్వరంగమున పరినిష్ఠిత మగును. పూర్వరంగము చతురశ్రము త్ర్యశ్రము మిశ్రము చిత్రమని నాల్గువిధములై ప్రయోగ సర్వస్వము సూచించు చున్నది. సూత్రధార పారిపార్శ్వక విదూషకుల సంలాపమున కావ్యార్థ సూచన మున్నది గ్రంథనములోని సుశ్లిష్టతకు సూచకము. శృంగార రౌద్ర రస నిర్ధారకము లయిన చారీ మహాచారీ విధానములు గౌరీ శంకర తాండవ గాన పరములై నాట్య పరమార్థము నుపోద్బలించు చున్నవి. చిత్ర సన్నివేశములలో నర్తకీ ప్రవేశము సభ్య ప్రీతికరము సుందర సంధానము. స్థాపకుడు వచ్చి కావ్యార్థము స్థాపనము చేసి పూర్వ రంగము ముగించును.

రసభారతి

మహర్షులు మహాత్ములు పూర్వరంగ విధానము సమాదర ముతో వినిరి. మరల భరతు నడిగిరి. పూర్వరంగ ప్రసంగముగా రసమని యంటిరి. వచన మాత్రమున నేమియు తెలిసినట్లు కాదు. అంతయు నాట్య గతముగా నిర్ణీతము కావలయును. "భవిష్యతి యుగే ప్రాయో భవిష్యంత్యబుధా నరాః" భవిష్యత్కాలమున సామాన్య ముగా నరు లబుధు లయ్యెదరు. వారల కిది సుగోచర మగుటకై

నాట్య సంగతముగా మీరీ యంశముల విశద పఱుప వలెను. మేము కొన్ని ప్రశ్న లడుగుదుము. వాని సమాధానము మీరు సెలవిందు !

ఋ షు ల ప్ర శ్న

౨౧౨. యే రసా ఇతి పఠ్యంతే నాట్యే నాట్య విచక్షణైః
రసత్వం కేనవై తేషా మేత దాఖ్యాతు మర్హసి
౨౧౩. భావాశ్చైవ కథం, ప్రోక్తాః కింవా తే భావయంత్యపి
సంగ్రహం కారికాం చైవ నిరుక్తం చైవ తత్త్వతః

నాట్య విచక్షణులు నాట్యమున రసములని పఠింతురు. రసమన నేమి ? వానికి రసత్వ మెట్లు సిద్ధమయినది ? ఆయా ప్రసక్తిలో భావముల సూచించినారు గదా ! వాని నేల సూచించినారు ? వాని నెట్లు చెప్పినారు ? ఏల చెప్పినారు ? భావము లెట్లుత్పన్నము లగును ? అవి భావింపజేయునవె యగునేని వేనినవి భావింప జేయును ? ఈ విషయ ప్రఘట్టమున సంగ్రహ ముపదేశింపుడు. కారిక నిరూపింపుడు. నిరుక్తము ప్రతిపాదింపుడు. యథాతత్త్వ మీ సర్వస్వ మాదేశింపుడని మహర్షుల వచన సార సంగ్రహము.

దీని తత్త్వ మిది. మొదట నాల్గు వేదముల నుండి నాలు గంశములు స్వీకరించినట్లు స్పష్టమయినది. అందు పాఠ్యగీతములు సుప్రసిద్ధ స్వరూపములు. అభినయము కూడ — మహాగీతములం దర్థముల సమ్యక్కే అభినయము నిర్దేశించుట బట్టి అర్థప్రాప్తి కభినయము నిర్ణీత మయిన దనుట బట్టి — యొకవిధముగా వచన బలమున హృదయంగమ మయిన రూపము సూచితమయినట్లై. ఆథర్వణమున రసముల స్వీకరించితి మనుట విశదము కాలేదు. లోకమున మధురామ్ల లవణాదికము లయిన యారు రసములు ప్రసిద్ధములు. వానికి ప్రకృతిలో గాని వికృతిలో గాని సంబంధ మున్నట్లు తెలియము. శృంగార రస సంభవమని, రౌద్ర రస శ్లోకమని, రస శబ్దమున కూర్చి పలికిన పలుకు లున్నవి. శృంగారము మొదలగు నవి రసము లెట్లగును ? వానికి రసమను నామ మెట్లు సిద్ధ మయినది ? రసనేంద్రియముచే గ్రాహ్యమగు దాని విషయమున రసశబ్దము ప్రయోగించుట లోకమున ప్రసిద్ధముగా నున్నది. ఈ యర్థ మనాదర స్థానమని

నెట్లుండును? అవిభావితములుగా సిద్ధిని స్థిరీకరింపబడును? లేక భావ్యములు సంభావ్యములందు సంభావ్యములగుటనని యాగమనరాశికయు ప్రతీతి యగుచున్నది కదా! ఎవరును యుండిరి గీ! గన శిల్ప నట్లు ప్రాదుర్భవించెను?

భావ ప్రశ్న

భావమేమి? ప్రాగ్వ్యము భావశబ్దము నుపయోగించుట. అభినయ భావము లేల సూచితములు అయినవి? ఎందువలన భావము లగును? అట్టియైన నావశ్యక సంగీతనే యగుచున్న ట్లగును. దాని రూప మేమి? మరొకటి విస్మయముగ నున్నది. "భావ్యములగు" యని యనిన స్థలముల నన నుహా భావముల కొన్ని భావములు చెప్పబడును కదా! దాని నే విధముగ చెప్పగలరు? "ఋగ్వేదమే యాద్యము ఋగ్వేదాదే" యను వారల భావ నామమేమి విచారించుట కదా! కొన్నింటిని భావ శబ్దమును ప్రవర్తింప జేసితిమి. ఈ భావశబ్ద మెట్టిది? "భవతీతి భావః" "భావయతీతి భావః" అనుటలో భావవ్యుత్పత్తి యేది? భావము లుత్పాదించునవియో యగునా? అవి వ్యాపించునవి యగునా? దేని నుత్పాదించును? దేని వ్యాపించును? ఈ యుత్పాదన వ్యాపనము లందలి కర్మ యేమి? ఇట్టి విధములు ప్రశ్నలు కలుగు చున్నవి. వీనిని క్రోడీకరించిన యెడల ప్రశ్నలగును. ఈ పంచ ప్రశ్న మొదటి నుండి యుండనే యున్నది. ఇప్పుడు విస్తరించితిమి. మరల సంగ్రహముగా దీని సమాధానింతుము! అని యుని కొంత. ఈ ప్రశ్న పంచకము నీ విధముగా సంక్షేపింప వచ్చును. రస విషయమున నొక ప్రశ్న. భావ విషయమున నాలుగు ప్రశ్నలు. ముత్తమయినవి.

౧. రసములని వ్యవహారము పొందిన రసములకు రసత్వ మెట్లు సిద్ధమగు చున్నది?

౨. కొన్ని స్థలములందు భావములుగా సూచితము లయిన భావములవి ఎట్టివి?

౩. వానిని భావములని యనుటలో నుపపత్తి యేమి?

౪. "భవంతీతి, భావయంతీతి భావాః" ఇందే వ్యుత్పత్తి యుక్తము?

౫. "ఉత్పాదింప జేయును, వ్యాపించును" అనుటలో కర్మ మేది?

మునివచనముల భావించి భరతర్షి యిట్లనెను. రస భావ వికల్పనము వ్యాఖ్యానించెను. "మీరు తపోధనులు. మీ కిది నిఖిలము నిరూపింతును. సంగ్రహము, కారిక, నిరుక్తము సర్వము యథాక్రమము చెప్పెదను. నాట్య విషయ మెంతయో సంగ్రాహ్యము. అది సముచితముగా లక్షణీయము. నాట్యాంశములు నిర్వచనీయములు. ఈ విధముగా నుపలక్షితము లయిన సంగ్రహ కారికా నిరుక్త త్రయము వ్యాఖ్యానింతును. నాట్య విషయము మూడు సముదాయములుగా నున్నది. ఈ ప్రకార త్రయము నుండి విశదముగా విషయము వివేచింతును. "రసభావ వికల్పనం. రసభావా వికల్ప్యంతే నిశ్చీయంతేఽ నేనేతి" రసభావముల నిశ్చయించు వాక్యము నిరూపింతును. రసాది విషయము వివేచించిన నిక చెప్పవలసినది మిగులదు. మీరడిగినది సముచితముగ నున్నది.

నా ట్యా ర్థ స ం గ్ర హ ము

౨౧౪. న శక్య మస్య నాట్యస్య గంతు మంతం కథంచన
కస్మా ద్బహుత్వాత్ జ్ఞానానాం శిల్పానాం వా ప్యనంతతః.

౨౧౫. ఏకస్యాపి న వై శక్యమంతం జ్ఞానార్ణవస్య హి
గంతుం కిం పున రస్యేషాం జ్ఞానానా మర్థతత్వతః

౨౧౬. కింత్వల్పసూత్రగ్రంథార్థ మనుమానప్రసాధకం
నాట్యస్యాస్య ప్రవక్ష్యామి రసభావాది సంగ్రహం

ఎంత కష్టపడిన నీ నాట్యమంతము తెలియుట యేరికి శక్యము కాదు. నాట్య నిశ్చయ మేదో విధమున సంగ్రహముగ తెలియవలయునే గాని ప్రతిపద నిరూపణమున తెలియ లేము. ప్రతిపద నిరూపణమున తెలియ శక్యముకాని దానిని లక్షణ ద్వారముననె తెలియ నగును. స్వరూప ముద్దేశించుట. స్వరూప పరీక్ష యొనర్చుట యనునవి లక్షణాంగములు. విషయ పరిశుద్ధి ప్రదర్శన పరిశుద్ధి లక్షణ వ్యాపారమున విశద మగును. ఇది యొక గహన మార్గము. అయినను పరిజ్ఞానమున కిదియె గతి. ప్రతిపదము ప్రత్యంశము నిరూపణ మేమాత్రము శక్య క్రియ కాదు. వ్యాకరణాది శాస్త్రము లనేకము లున్నవి. చిత్ర ఘుస్త్రాది కర్మ నిరూపకము లయిన శిల్పముల కంతమె గోచ.

గింపదు. నాట్యాంగమే యొక్కటిని జ్ఞానాన్వయము. తన్నిశ్చయ-మేమాత్రము శక్యము కాదు. ఒక నాట్యాంగమునకే యెన్నియో యుపాంగము లున్నవి. వాని భావ తత్త్వ విస్తారము మశక్యము. ఒక్కొ-క్కటి [illegible] సముద్ర మీదుట. అన్నిటి [illegible] నశక్యము. కాని [illegible]. సంగ్ర హాదికము లీ దిగ్జ్ఞానమును సమకూర్చును. [illegible]! నాట్య విషయార్థ సంగ్రహము నిరూపింతును. సంక్షిప్తముగా గ్రహించి యుపదేశింతును. రసభావాదికము నాట్యమున ప్రాధాన్యము వహించు చున్నది. కాన రస భావాది సంగ్రహము నిరూపింతును. అది యెరుగుట ప్రయోజక మగును. చక్కగా పదార్థముల నభ్యసించుటకు శక్తి నిచ్చును. అభ్యాసము సిద్ధి నొసంగును. [illegible] యగును. అల్ప సూత్ర గ్రంథార్థముగా ప్రవచనము చేయుదును. సూత్రముగా భాష్య గ్రంథముగా నర్థము వివేచనము చేయుదును. లక్ష్యము పరిశీలించి యాలోచింపవలసి యున్నట్లు నిరూపించుట యల్ప సూత్ర రచన. అది సంక్షిప్తము. నాను సూత్రమున యది యుద్దిష్ట మగును. ఇట్లు నిరూపించినను తపోధనులు మీరు గుర్తుం-చుడు. సంగ్రహ మిట్టిదని [illegible].

నాట్యసంగ్రహము

౨౧౫. విస్తరేణోపదిష్టానా మర్థానాం సూత్రభాష్యయోః
నిబంధో యః సమాసేన సంగ్రహం తం విదు ర్బుధాః
౨౧౬. రసా భావా హ్యభినయా ధర్మీ వృత్తి ప్రవృత్తయః
సిద్ధిః స్వరా స్తథా తోద్యం గానం రంగశ్చ సంగ్రహః

సూత్ర మనునది లక్షణము. భాష్యము తద్వ్యాఖ్యానరూప మయిన పరీక్ష. ఇట్టి సూత్ర భాష్యము లందు విస్తరముగ నుపదిష్టము లయిన యర్థముల నిశ్చిత దృష్టితో సంగ్రహముగ నిబంధించుటను సంగ్రహమని బుధు లనినారు. నేను నట్లు చెప్పుదును. అందునని యల్ప సూత్రగ్రంథార్థ మంటిని. అల్పములగు సూత్రగ్రంథము లీయర్థమున నున్నవి. ఆయర్థ మిందున్నది. ఇట్లు ప్రాకృత సంవాద మున్నది. రసము, భావము, అభినయము, ధర్మి, వృత్తి, ప్రవృత్తి,

సిద్ధి, స్వరము, ఆతోద్యము, గానము, రంగము అనునివి సంగ్రహము.
రసము : నాట్యమున రసము లెనిమిది యనిరి.

శృంగారము	హాస్యము	కరుణము
రౌద్రము	వీరము	భయానకము
బీభత్సము	అద్భుతము—	

భావము : స్థాయిభావము లెనిమిది

రతి	హాసము	శోకము
క్రోధము	ఉత్సాహము	భయము
జుగుప్స	విస్మయము—	

సంచారిభావములు ముప్పది మూడు

నిర్వేదము	గ్లాని	శంక
అసూయ	మదము	శ్రమము
ఆలస్యము	దైన్యము	చింత
మోహము	స్మృతి	ధృతి
వ్రీడ	చపలత	హర్షము
ఆవేగము	జడత	గర్వము
విషాదము	ఔత్సుక్యము	నిద్ర
అపస్మారము	సుప్తము	విబోధము
అమర్షము	అవహిత్థ	ఉగ్రత
మతి	వ్యాధి	ఉన్మాదము
మరణము	త్రాసము	వితర్కము

సాత్త్వికభావము లెనిమిది విధములు.

స్తంభము	స్వేదము	రోమాంచము
స్వరభంగము	వేపథువు	వైవర్ణ్యము
అశ్రువు	ప్రలయము.	

అభినయములు నాలుగు రీతులు

ఆంగికము	వాచికము
ఆహార్యము	సాత్త్వికము

ధర్మి రెండు విధములు.

లోకధర్మి	నాట్యధర్మి

వృత్తులు నాలుగు విధములు

భారతి	సాత్వతి
కైశికి	ఆరభటి

ప్రవృత్తులు నాట్య ప్రవృత్తు లనునవి యారు కలవు

ఆవంతి	దాక్షిణాత్య
ఆంధ్రి	మాగధి
పాంచాలి	మధ్యమ

సిద్ధి రెండు విధములు

దైవీసిద్ధి	మానుషీసిద్ధి

స్వరములు శారీరములు వైణము లేడు విధములు.

నిషాదము	ఋషభము
గాంధారము	షడ్జము
మధ్యమము	ధైవతము
పంచమము—	

ఆతోద్యము నాలుగు విధములు.

తతము	అవనద్ధము
ఘనము	సుషిరము

గాన మయిదు విధములు.

ప్రవేశము	ఆక్షేపము
నిష్క్రామము	ప్రాసాదికము
అంతరము—	

రంగము మూడు విధములు.

చతురశ్రము	వికృష్టము
త్ర్యశ్రము—	

రసము, భావము, అభినయము, గీతము, ఆతోద్యము మను నయిదు పంచాంగము నాట్యమని కొందరి నిర్ణయము. పై శ్లోకమున రసాది రంగాంతము పదు నొకండంగము లున్నవి. ఉపచారము మండపము నను రెండు కలియగా పదమూడంగములు నాట్య సంగ్రహమని మరి కొందరి భావము.

కారికా నిరుక్తములు

౨౧౯. అల్పాభిధానేనా ర్థోయః సమాసే నోచ్యతే బుధైః
సూత్రతః సాతు విజ్ఞేయా కారికార్థ ప్రదర్శినీ

౨౨౦. నానా నామాశ్రయోత్పన్నం నిఘంటు నిగమాన్వితం
ధాత్వర్థహేతుసంయుక్తం నానా సిద్ధాంత సాధితం

౨౨౧. స్థాపితోర్థో భవేద్యత్ర సమాసే నార్థ సూచకః
ధాత్వర్థ వచనేనేహ నిరుక్తం తత్ప్రచక్షతే

కారికా నిరుక్తముల స్వరూప పరిచయము దీనిలో గలదు. లక్షణ రూప మయిన వాక్యము రెండు విధములు. సంక్షిప్తార్థ వివరణాత్మక మయిన వాచకముగా నుండు సూత్రరూప వాచకశ్లోక మొకవిధము. సంక్షిప్తార్థా త్మకముగా నుండునది రెండవ విధము. నానా రూప లక్ష్యములను సంక్షిప్తముగా సంగ్రహించు అల్ప శబ్దములు వాచకము లయిన సూత్రము. దాని నాశ్రయించి యొక యర్థము నిరూపిత మగును. ఆ యర్థము కారిక. అది జ్ఞప్తి సాధక మగును. నానా విధములగు లక్ష్యములను స్ఫురింప జేయును. ఇట్టి యర్థములను సూత్రముగ సూత్రించును గాన సూత్రము కూడ కారిక యగును. ఆ సూత్ర మనుసరించి పఠిత మగు శ్లోక రూపము కూడ కారికయె. సూత్రము సూచనాత్మకము. దాని వలన లక్షణాత్మక మయిన యర్థము లభించును. ఆ యర్థ మల్ప శబ్దములచే నిరూపిత మగును. లక్షణీయ మగు నా యర్థమె యసాధారణ ధర్మముగా ధర్మ్యంతర వ్యవచ్ఛేదము సూచించునదై కారిక యని వ్యవహారము పొందును. "క్రియతేఽ నేన జ్ఞప్తిరితి కారికా, లక్షణ మితి యావత్" దీనిచే జ్ఞప్తి యొనరింప బడును గాన నిది కారిక. లక్షణ మని నిశ్చితార్థము. ఆ యర్థము నంతటిని ప్రకాశింప జేయును గావున శ్లోకము కూడ నుపచారమున కారిక యని వ్యవహరింప బడును. దీనిసార మిది. తా నుద్దేశించి చెప్ప దలచిన దానికి ధర్మ్యంతర వ్యవచ్ఛేదము సూచించు లక్షణము చెప్పవలెను. ఆక్షేప రహిత మయిన సమాధానమున వివరణ రూపముగా సుఖగ్రాహ్య మగునట్లుగా శ్లోకమున లక్షణము ప్రతిపాదింప వలెను. దానిని కారిక యందురు. కాగా కారికా శబ్దార్థ మిట్లు నిశ్చిత మగుచున్నది.

౧. లక్షణ రూప మయిన యర్థము కారిక.

౨. లక్షణ రూప మయిన యర్థమునకు వాచకమగు సూత్రము కారిక.

3. ఆ సూత్రోద్దేశమున ననుపఠిత మగు శ్లోకము కారిక.

౪. లక్షణీయార్థ ప్రకర్షమును ధర్మ్యంతర వ్యవచ్ఛేదమును ప్రదర్శించు ధర్మము కారిక.

౫. జ్ఞప్తి సాధకము కారిక యని పిండి తార్థము.

నానా నామాశ్రయోత్పన్న మిత్యాదికము నిరుక్త లక్షణము. శ్లోకద్వయము నిరుక్త స్వరూపమును జెప్పును. అనేక వ్యక్తి భేద భిన్నమయిన యర్థము లక్షణీయము. దాని సూచించు నర్థము లక్షణాత్మక మని నిశ్చితము కదా! అందు కొన్ని యాక్షేపములు తత్ప్రతి సమాధానములు నుండును. తన్నిరూపణ పురస్సరముగా తత్త్వము స్థాపిత మయినచో నది తత్పరీక్షా రూపమయిన నిరుక్త మగును. లక్షణ మనునది కేవల పరిభాషా మాత్రము కాక విచారణాత్మకమని వివేచించి యాక్షేప సమాధానముల ద్వారమున చెప్పవలెను.

నానా నామాశ్రయో త్పన్నం = లక్షణ వాక్యమునందు అర్థ ప్రతిపాదకము లయిన సుబంత శబ్దము లుండును. అవి నానా ప్రకారము లయిన నామ శబ్దములు. ఆ నామ శబ్దముల ననుసరించి యాక్షేప ప్రతి సమాధానముల సముత్పాద ముండవలెను. నామ పదములం దాక్షేప ప్రతిసమాధానములు నిఘంటు నియమాన్విత ములై యుండును. నిఘంటు వభిధాన కోశము. అభిధాన (శబ్ద) కోశములందు కొన్ని రూఢిశబ్దములు కొన్ని యితరములు నుండును. ఆక్షేప ప్రతి సమాధానముల యుత్పాదము కొన్నిట రూఢిశబ్దములం దన్విత మగును. కొన్నిట ప్రకృతి ప్రత్యయ విభాగ నిగమనముతో నన్వితమగును. ఇదియె నిఘంటు నిగమాన్విత పదమున నిరూపిత మగును. ధాత్వర్థ హేతు సంయుక్తం = లక్షణ వాక్యము నందుండు తిఙంత పదముల విషయమై కల రీతి నిది చెప్పును. ధాత్వర్థము క్రియ హేతువు క్రియా నిమిత్త మగు కారకము. ఇట్టి ధాత్వర్థ హేతువుల సంయోజనము నిశ్చయ స్థాపనము నందలి విచారము. క్రియా

కారకముల స్థాపన విచారము కలది యని తాత్పర్యము. ఈ శ్లోకము నందలి మూడు విశేషణములు లక్షణ వాక్యములో మొదట యొనర్ప వలసిన శబ్ద పరీక్షను సూచించు చున్నవి. "ఈ శబ్ద మీ యర్థమున నేల ప్రవర్తించినది ? " యనునది యాక్షేపము. "ఇదిగో ! ఈ విధ మున ప్రవర్తించినది." యని చెప్పుట ప్రతి సమాధానము. ఇది యంతయు ప్రదర్శించిన వస్తుప్రాణితము.

నానా సిద్ధాంత సాధితం =ఇది యర్థ పరీక్షా దర్శకము. సర్వ తంత్ర ప్రతి తంత్రాదులు నానాప్రకారము లగు ప్రమాణమూలకము లయిన యర్థముల నిరూపించును. వానిని సిద్ధాంతము లందురు. అట్టి నానాసిద్ధాంతములచే సాధిత మగునది. విషయ స్థాపనమున నాక్షేపోత్తరముల సాధనము కలది యని భావము. ఇది యంతయు పరీక్ష. నానా తంత్రము లెన్నియో సిద్ధాంతముల జెప్పును. నామ, ధాతు, సమయ విశేషముల యాశ్రయమున నర్థ సిద్ధి యగును.

౧. "ఉలూఖలః, ఊర్ధ్వేఖమస్య" దీని కూర్ధ్వమున నాకాశమున్నది కావున నిది యులూఖలము. అనుచోట నామ శక్తి నిర్ణయ మిచ్చు నదిగా నున్నది.

౨. "రసః" "రస్యత ఇతి రసః" ఆస్వాదింప బడును గావున రసమని వ్యవహారము. ఇందు ధాతు శక్తి నిరూపకము.

3. "పిశాచః" పిశిత మశ్నాతి" మాంసము భక్షించు నది." ఇందు నామ ధాతువులు రెండును నిరూపకములు.

సమయ విశేషములు మూడు విధములు. లౌకికము వైదికము ప్రతిశాస్త్ర పార్షదము అని. ఇట్టి సాంకేతికము లయిన విశేషములను వేరువేరుగా గుర్తించునది. సంక్షేపముగా నర్థావధారణము నిరుక్త ప్రయోజనము. ధాత్వర్థవచనమున సంగ్రహముగా నర్థ సూచక మగు అర్థము స్థాపిత మగునేని దాని నిరుక్తమని యందురు.

ఈ నిరూపించిన విధమున సంగ్రహమును విస్తరించి స నిరుక్త ముగా స కారికముగా ప్రతిపాదింతు నని భరతు డనుచున్నాడు. సంగ్రహమె విస్తారితమై విభాగము పొందును. పరీక్షా పర్యంత మది విశదము కాదు. కేవలము వచన మాత్రమున సర్వము సంపన్నము

కాదు. అందుననె పరీక్షార్థమై నిరు_క్తము. అలక్షిత పరీక్షయు కుదు రదు కావున లక్షణార్థమై కారిక. ఇక నాట్య సంగ్రహము వివేచనము చేయవలయును.

ర స ప్ర కా శ ము – మ హా ర స ము

౨౨౨. శృంగార హాస్య కరుణా రౌద్ర వీర భయానకాః
బీభత్సా ద్భుత శాంతాశ్చ నవనాట్యే రసా స్మృతాః

నాట్య సంగ్రహము నందు రసము మొదటిది. ఆ రస విభాగ మిందున్నది. శృంగార హాస్య కరుణములు రౌద్ర వీర భయానక ములు బీభత్సా ద్భుత శాంతములు నని. నాట్యమున నవరసములు విఖ్యాతము లయినవి. నాట్య మనునది సర్వ విధములగు నాటకము లలో విశిష్ట విశేషమున ప్రకాశింప దగిన యర్థము. నటుని యందలి యభినయ ప్రభావముచే సహృదయ సామాజికులకు సాక్షాత్కార కల్పము ఏక ఘనమయిన మానస నిశ్చలత యావిర్భవించును. ఆ యేక మానసాధ్యవసేయ మీ నాట్యము. ఇట్లు ప్రకాశింప దగిన నాట్యార్థ మనంత విభావాత్మక మయినను స్థాయిస్వభావము. భావుక సహృదయుని సంభావనములో జగద్గతములయిన జడము లన్నియు సంవిద్రూపములై స్వాత్మ సంవిల్లగ్నము లగును. ఆ సంవిత్తు కూడ భో_క్తృ స్వభావమున పర్యవసానము పొందును. నానా విధమయిన భో_క్తృ వర్గ మంతయు మహాభో_క్తలో పర్యవసించును. ఆ మహా భో_క్తృ భావమునందే రసాశ్రయము కాదగిన స్థాయిరూపమగు చి_త్తవృ_త్తి స్వభావ మనుగతమై యున్నది. కావ్య విశేషమున ద్యోత నీయమగు మహార్థ మంతయు చి_త్తవృ_త్తి స్వభావముగా నిర్భాసిం చును. ఈ యేకఘన మగు చి_త్తవృ_త్తి స్వరూపము సవిశేషముగ గు_ర్తింప వలసి యున్నది. దీనిలో స్వకీయము పరకీయ మను భేద మాపాదించు విశేష మేమాత్ర ముండదు. ఏది స్వకీయము? ఏది పరకీయము? కొన్ని ప్రమాణములను బట్టి యిదిగో! యిది స్వకీయ మని నిశ్చయింతుము. మఱి కొన్ని మానము లనుసరించి యిది పరకీ యమని నిశ్చయింతుము. ఈ నిర్ణయము లిచ్చు మానము లనంత ములు. మేయములును మానాధీనము లగుట అనంతములుగనే యుండును. ఇట్టి చి_త్తవృ_త్త్యంతర శత సహస్రములు ఈ యేకఘన

చిత్తవృత్తిలో నేమియు తమ ప్రభావ మాపాదింప జాలవు. అవి యన్నియు దీని నుండి దిగజారి పోవును. ఇది యొక యలౌకిక మయిన చేతోరసము. ఇదియిట్లగుటలో నొక నిమిత్త మున్నది. నాట్య కావ్యములం దుపాత్తము లయిన గేయ పదములు లాస్యాంగములు సంపాదించు నట్టి సౌందర్యమున కావ్యములందలి గుణాలంకారములు శోభా సంస్కార పరిష్కారములు కలవై విలక్షణ సంపదచే లక్షణ రస్యత సంపాదించు కొనును. గుణాలంకారముల కుపజీవన మిచ్చు టలో నివి యిట్లు నిదానములు కాగా, గీత మాతోద్యము మొదలగు నవి కావ్యమును సమ్యక్సుందరముగా నొనర్చును. అట్లు సుందరీ భూత మయిన కావ్యమహిమ సహృదయ చిత్త విస్ఫారమునకు సహకరించును. అప్పుడు సహృదయుడు నాట్య ప్రయోగానుకార ములో మగ్నోన్మగ్న చేతస్కుడై విశిష్ట సంవిదాశ్రయు డగును. ఇంతటి స్పంద సుందరతచే నాతని చిత్తవృత్తి యేకఘన మగు చున్నది. కావుననే సాధారణ్య మొకటి సిద్ధ మగును. అప్పుడు సామాజికుడు స్వాత్మ సద్భావమున సంవి త్సమావేశము పొందును. ఇంతటి స్వాత్మ సంవి త్సమావేశము నాతడు పొందుట కీ యేకఘన చిత్తవృత్తియే నిదాన మగుచున్నది. ఈ చిత్తవృత్తి సర్వవిధ చిత్త వృత్తుల కన్న విలక్షణము. ప్రమాణ ప్రమేయముల ననుసరించి వస్తు విజ్ఞానము సంపాదించు చిత్తవృత్తి యొక డున్నది. అది లౌకిక చిత్త వృత్తి. ఈ చిత్తవృత్తి లౌకిక చిత్తవృత్తి కన్న విలక్షణము. ప్రమాణ ప్రమేయముల పదవి దూరముంచి తటస్థముగా నుండి పదా ర్థముల నవగతము చేసికొను నట్టి పరిమిత యోగిచిత్తవృత్తి యొకటి కలదు. ఈ యేక ఘనము దీని కన్నను విలక్షణము. సర్వ విధ చిత్త వృత్తి విలక్షణమగు నీ చిత్తవృత్తి తాదాత్మ్యము వలన సిద్ధమగును. పరిమితమగు స్వాత్మాశ్రయత్వ మనునది దీనిలో నిర్భాసింపదు. ఇతర చిత్తవృత్తు లేవియు దీని వెంట జనింపవు. నిరంతర ఘనమయిన యిట్టి చిత్తవృత్తి రూఢము కాగానే నిర్విఘ్నమగు స్వ సంవేదన విశ్రాంతి కలుగును. ఇట్టి స్వ సంవిద్విశ్రాంతినె రసనము రసము అని యందుము. రసమిది రసనమను వ్యాపారమునను సంగృహీత మగును. రస వ్యాపార గృహ్యమాణ మగుట రస శబ్దమున వ్యవహరింప

వచ్చును. రస వికల్పమింకను విస్తరింప నున్నాము. కావున రసమో నాట్యము. తత్ఫలము వ్యుత్పత్తి. రస మొక్కటి. అందు విభాగము లేదు. కాని భాగాభినివేశమున రసాంతరములు రూపితము లగు చున్నవి. అవి కావ్యార్థమును భాసింప జేయును. అట్లు రసములు తొమ్మిది. శాంత మపలపించు వారు రసము లెనిమిది యందురు. మహా రస మొక్కటి ముఖ్యము. దీని నుండి యితరములు రూపితములగుట యిట్లు సంగతముకావచ్చును. మహాస్ఫోటమొక్కటియె. పదవర్ణ స్ఫోటాదులన్నియు కల్పితములు. అసత్యములును. మహారసమొక్కటి. రసాంతరములు కల్పితములు. మహారసమునందు రసాంతరములు భాగాభినివేశమున సంభావితములగుచో భాగస్వరూపములనియు గుర్తింపవచ్చును.

రస క్రమము

రసములను శృంగార హాస్యాది క్రమమున నిరూపించుటలో నొక విశిష్టమగు రమ్య భావ మున్నది. కామము సకల జాతి సులభము. అత్యంత పరిచితము. నిఖిల జనులకు హృద్యము. కాన మొదట శృంగారము నిర్దిష్ట మయినది. హాస్యము తదనుగామి. అందుచే రెండవది యయినది. నిరపేక్ష భావమగుట కరుణము శృంగార విపరీతము కావున మూడవదిగా నిర్దిష్టము. పిమ్మట కరుణ నిమిత్త మయిన రౌద్ర ముచితము. అది యర్థ ప్రధానము. కామార్థములు ధర్మమూలము లగుట ధర్మ ప్రధాన మయిన వీర మనంతరము నిరూపిత మయినది. ఆ వీరముకూడ భీతాభయ ప్రదాన సార మయినందున దాని పిమ్మట భయానక ముపాత్త మయినది. భయానక విభావములు బీభత్స విభావములు దాదాపు సమానములుగా నుండును. ఇట్టి సాధారణ్య సంభావనమునను భయానకానంతరము బీభత్స మున్నది. వీరముచే నింతయయిన దని వీర ఫల మిది యని నిరూపించుటకే వీర పర్యంతమున నద్భుతమును జెప్పుట సంగత మగును. "నిత్యము పర్యంతమున నద్భుతము నిరూపింప వలె" నని నియమ మున్నది. కదా! వీని యనంతరము శాంతము సముచితము. ధర్మార్థ కామములు త్రివర్గము. త్రివర్గాత్మకము ప్రవృత్తి ధర్మము. తద్విపరీతము నివృత్తి ధర్మము. శాంతము నివృత్తి ధర్మాత్మకము

మోక్షఫలకము. ఈ శాంతమునందే స్వాత్మ సమావేశమున రస చర్వణ యున్నది. ఇట్లే నాట్య రసములు నవ సంఖ్య కలవె సుప్రసిద్ధములుగా నున్నవి.

స్థా యి క థ న ము

౨౨౩. రతి ర్హాసశ్చ శోకశ్చ క్రోధో త్సాహౌ భయం తథా
జుగుప్సా విస్మయ శమాః స్థాయిభావాః ప్రకీర్తితాః.

రసము విభావాది బలముననె కలుగును గావున రసానంతరము భావకథన ముచిత మగుచున్నది. లౌకికములగు రత్యాది చిత్తవృత్తులను తెలియక పోయినచో కవిగాని నటుడుగాని తద్విషయములగు విశిష్ట విభావాదుల నాహరింప లేడు. రత్యాదులను గుర్తించునేని కవి నటులు శక్తి కలవా రగుదురు. రతి, హాసము, శోకము, క్రోధోత్సాహములు, భయము, జుగుప్స, విస్మయము, శమము నని స్థాయి భావములు ప్రకీర్తితము లయినవి. శాంతమున నుత్సాహము స్థాయి యని కొందరనిరి. జుగుప్స స్థాయి యని కొందరనిరి. అన్నియు శాంత స్థాయులని కొందరు. తత్త్వజ్ఞాన జన్యమయిన నిర్వేదము శాంతస్థాయి. కావుననె వ్యభిచారిభావ గణనమున నమంగల రూప మయినను స్థాయి వ్యభిచారు లనె డుభయధర్మోప జీవిత్వ ఖ్యాపనము నకై నిర్వేదము మొదటగా నిర్దిష్ట మయినది. స్థాయి భావముల నిర్దేశించు నీ కారికలో సంఖ్య నిరూపితము కాలేదు. కావుననె యీ స్థాయిభావములు వ్యభిచారులు నగును. ఈ యంశమింకను విశదము కాగలదు. నిర్వేదాదులు పూర్వ నిరుక్తములు ముప్పది మూడు వ్యభిచారిభావములు. వాని కారికలివి.

వ్య భి చా రి భా వ ము

౨౨౪. నిర్వేద గ్లాని శంకాఖ్యా స్తథాసూయా మద శ్రమాః
ఆలస్యం చైవ దైన్యంచ చింతా మోహః స్మృతిః ధృతిః

౨౨౫. వ్రీడా చపలతా హర్ష ఆవేగో జడతా తథా
గర్వో విషాద ఔత్సుక్యం నిద్రా పస్మార ఏవ చ

౨౨౬. సుప్తం విబోధో ఽమర్షశ్చా ప్యవహిత్థ ముథోగ్రతా
మతి ర్వ్యాధి స్తథో న్మాద స్తథా మరణ మేవచ

౨౨౭. త్రాసశ్చైవ వితర్కశ్చ విజ్ఞేయా వ్యభిచారిణః

ఈ వ్యభిచారి భావ పరిగణనమున సంఖ్యా నిర్దేశ మున్నది. వ్యభిచారులివి మాత్రమె యని యుభయతో నియమున్నకై సంఖ్యోపాదాన మున్నది.

సాత్త్వికము

౨౨౮. స్తంభః స్వేదో౽థ రోమాంచః స్వరభంగో౽థ వేపథుః
వైవర్ణ్య మశ్రు ప్రలయ ఇత్యష్టౌ సాత్త్వికాః స్మృతాః

స్తంభాదు లెనిమిది సాత్త్విక భావములు వ్యభిచారివృత్తము నభినయ వృత్తము నుపజీవింప జేయునవి యగుట వేరుగా పరిగణితము లయినవి.

అభినయములు

౨౨౯. ఆంగికో వాచికశ్చైవ హ్యాహార్యః సాత్త్విక స్తథా
చత్వారో౽భినయా హ్యేతే విజ్ఞేయా నాట్య సంశ్రయాః

నాట్య సంశ్రయములయిన యభినయములు నాలుగు. ధనుః ప్రతిశీర్షిక మకుటాదుల వలన నాహార్యము ప్రత్యక్ష బుద్ధిలో నంతరంగముగా నుపయోగించును. ఈ నాలుగు లోకమున నొకప్పు డుండవచ్చును. ఉండక పోవచ్చును. నాట్యమున నుండి తీరును. నాట్యమున నభినయమె జీవితము. కావుననె రసభావానంతర మభినయము లుద్దిష్టము లయినవి. అభినయములు లౌకిక ధర్మము నను వర్తించును. లోకధర్మము మూలముగా తదుపయోగి సామయిక ధర్మము ననువర్తించును. కావున వీని యనంతరము ధర్మి నిర్దేశము సముచితము.

లోకధర్మి : నాట్యధర్మి

౨౩౦. "లోకధర్మీ నాట్యధర్మీ ధర్మీతి ద్వివిధః స్మృతః"
భారతీ సాత్త్వతీ చైవ కైశిక్యా రభటీ తథా
చతస్రో వృత్తయో హ్యేతా యాసు నాట్యం ప్రతిష్ఠితం

ధర్మి రెండు విధములు. లోకధర్మి నాట్యధర్మి యని. అభినయ మనునది యభినేతవ్యము విడిచి వేరుగా నుండదు. దశరూపక సంబంధ ద్వారమున వృత్తులు తదుపకార మొనర్చునవిగా లోకమున ప్రసిద్ధములు. వృత్తులు రెండని మూడని యయిదని భావింప రాదను

టకే "చత్రసో వృత్తయః" నాలుగు వృత్తులని స్పష్టముగ ననుట. ఈ వృత్తులందె నాట్యము ప్రతిష్ఠితమై యున్నది. ఈ భారత్యాది వృత్తులును దేశ వశమున నానా విధము లగును. అందుననె యనంత రము ప్రవృత్తులను జెప్ప వలసియున్నది.

ప్రవృత్తులు

౨౩౧. ఆవంతీ దాక్షిణాత్యాచ తథాచై వాంధ్ర మాగధీ
పాంచాల మధ్య మా చేతి విజ్ఞేయా స్తు ప్రవృత్తయః

ఆవంతి, దాక్షిణాత్య, ఆంధ్రి, మాగధి, పాంచాలి, మధ్యమ యిట్లు ప్రవృత్తులు తెలియ దగి యున్నవి. ఈ ప్రవృత్తులు నాట్య ప్రవృత్తులు. ఇవి యెన్నియేని కావచ్చును. ఓఢ్ర ప్రవృత్తి, వంగ ప్రవృత్తి, కర్ణాట ప్రవృత్తి యిట్లు దేశభేదమున ప్రవృత్తు లుండ వచ్చును. ఈ సర్వము సిద్ధి పర్యవసాయి కావున సిద్ధి చెప్ప వలయును. సిద్ధి దైవికీ సిద్ధి, మానుషీ సిద్ధి యని రెండు విధములు. శారీరములు వైణములు నయిన స్వరములు షడ్జాదు లేడు కలవు. స్వరములు పాఠ్య గాన సంగృహీతము లగును. అయినను పృథ గుపాత్తములు కావలసి యున్నవి. కేవల స్వరములును ప్రయోగోప రంజకములుగా నుండుట లక్ష్యమున గోచరించు చున్నది. అంత రాలాపమున నిది యంతయు ప్రసిద్ధము. ఇది లక్షణాన్వితము కావల యుట సమ్మతము. కేవలము లౌకికము బాధితము. సంగ్రాహ్యము కాదు. లక్షణాన్వితమె నాట్య పరిగ్రాహ్యము.

ఆతోద్యము

౨౩౨. తతంచై వావనద్ధం చ ఘనం సుషిర మేవచ
చతుర్విధంచ విజ్ఞేయ మాతోద్యం లక్షణాన్వితం

లక్షణాన్వితమగు నాతోద్యము నాల్గు విధములు. తతమ వనద్ధము ఘనము సుషిరము నని. ఈ చతుర్విధమె సర్వము కాదు. బహుల చర్మకారాది వాద్యము కూడ సంగృహీతము కావలెను. "ఆతుద్యతే= అభిహన్యతే ఇత్యాతోద్యం" చక్కగా ప్రయోగింపబడు ట నాతోద్య మను వ్యవహారము సంగతము. తత మను వాద్యము తంత్రీ గతము. అవనద్ధ వాద్యమునకు పౌష్కర మనిపేరు. పుష్కర

మావర్తక మను దేవతాధిష్ఠిత మగుట పౌష్కర మయినది. పుష్కరము= మేఘము, పుష్కర శబ్ద శ్రవణము ననుసరించి యిది సమాగత మయినది. ఇది పద్మ పత్రాకారమున చర్మపుట భాగముగా నుండును. "హన్యతే కలాసామ్యార్థ మితి ఘనః" కలా సామ్యము నకై ప్రయోగింప బడుట "ఘనము" అగును. ఘనము తాల రూపము. కాంస్య తాలాదికము ఘనము. ఇది తాలమె ముఖ్య ప్రమాణముగా నుండును. తాలము స్వరవర్ణ సంభవము.

ప ం చ వి ధ గా న ము

౨౩౩. ప్రవేశాక్షేప నిష్క్రామ ప్రాసాదిక మథాంతరం
గానం పంచవిధం జ్ఞేయం ధ్రువా యోగ సమన్వితం.

గాన మయిదు విధములు. ఇది ధ్రువా సంబంధమున నుండును. రంగమున పాత్ర ప్రవేశ సమయమున భావ ప్రకృత్యవస్థాది సూచకముగా గాన మొనరింతురు. అది ప్రావేశికీ ధ్రువాగానము. రసాంతరములను తెలియ జెప్పుటకై యాక్షేప గానముండును. అది యాక్షిప్తికి ధ్రువ. పాత్ర నిష్క్రమణ సమయమున నొనర్చునది నిష్క్రామ గానము. వేరొకటి ప్రాసాదికము. రంగము ప్రవేశించిన పాత్రయొక్క యంతర్గత మయిన చిత్తవృత్తిని సామాజికుల కందించుటకై విశదము చేయుటకై ప్రసాద గానము నియతము. ప్రవేశాదులు కేవలము గానోపచారములు. ప్రసాదమె గాన ప్రయోజన మగుట నిది ప్రాసాదిక మగును. వీని యందంతటను ధ్రువా గీత్యాధారముగా నియతమయిన పద సమూహము తగిన సంబంధమున నచట సమన్వితమై యుండును. తదర్థ ప్రాధాన్యమున నియత రూపముగా నుండును. రంగమండపము మూడు విధములని మొదటనె నిరూపితము. కక్ష్యావిభాగము ననుసరించి గతివిధానములకు సర్వాభినయములకు సర్వాను భావములకు గానముల కాతోద్యములకు పకరించునది మండపమె. రంగముననె కక్ష్యావిభాగము సంగృహీతమగును. ఇప్పటికిది యంతయు నల్పసూత్రార్థ మయిన నాట్య సంగ్రహము.

ర స స మీ క్ష

ఇంతవఱకు సంగ్రహ కథన మయినది. ఇక లక్షణ పరీక్షల

నిరూపింప వలయును. ఇటుపై సూత్ర గ్రంథ వికల్పన మావశ్యకము. సూత్రకము లక్షణము చెప్పెదము. దీనిచే కారికయు సంగృహీతమగును. గ్రంథ మనునది భాష్యము. అది వికల్పనములతో నాక్షేపములతో ప్రతి సమాధానములతో గూడి యుండును. పరీక్ష యనునది నిరుక్తశబ్ద వాచ్యమని పూర్వమె ప్రతిజ్ఞాతము. సూత్రవివరణస్వభావమగు కారిక సూత్రమును గూడ ప్రకాశింపజేయుచు బహుతరాక్షేప సమాధానములచే వ్యాకులపాటు పొందిన శిష్యపాఠక జనులకు స్థిత పక్షము నిరూపించి యుపకరించును. కావుననె సూత్రము భాష్యము పరీక్ష ప్రవచింతుమని ప్రతిజ్ఞాత మయినది. రసవిషయమె ముందుగా నిరూపింప వలయును. ఇక దానికై పరికర బంధము ఘటింతుము. ఈ చెప్పిన రసాదులలో రసములనె సూత్ర గ్రంథ పరీక్షా క్రమమున విభజించి వ్యాఖ్యానింతుము. సచేతస్కు లవధానము వహింపుడు.

రస వ్యాఖ్య

౨౩౪. "తత్ర రసానేవ తావ దాదా వభివ్యాఖ్యాస్యామః"

"నహి రసాదృతే కశ్చి దర్థః ప్రవర్తతే

"తత్ర విభావా నుభావ వ్యభిచారి సంయోగాత్ రస నిష్పత్తిః"

ఉద్దేశ క్రమమె పర్యనుయోజ్య మనుకొందురు. రసవిషయమున మరి యొకటి యున్నది. ఇచటి క్రమ మిది. ఇది క్రమ హేతువు. రసము వ్యాఖ్యానింతుము. రసము లేక ఏ యర్థమును లేదు. రసము వినా విభావాద్యర్థ మేదియు బుద్ధిలో వ్యాఖ్యేయముగా ప్రవర్తింపదు. రసము వినా ప్రయోజన మేదియు ప్రవర్తింపదు. ప్రీతి పురస్సరముగా వ్యుత్పత్తి మయమేదియు ప్రసరింపదు. సామాజిక లోకము రసాద్భుతము కాగా రసనాత్మక ప్రతీతి యుదయింపగా నేకఘన మగు విశ్రాంతి పొందును. అప్పుడితరమగు భావాది కార్థ మేదియు సామాజిక బుద్ధిలో ప్రవిభాగమున నుండదు. సర్వజడము ప్రధాన స్థాయి చిత్తవృత్తిలో మగ్నమగును. ఆ స్థాయి చిత్తవృత్తి చిత్తవృత్త్యంతరములచే నుపకృతమై ప్రధాన మగుచున్నది. అందు జడము మగ్నమై విభావానుభావాది వర్గముగ నవభాసించును. అప్పుడు వ్యాఖ్యాతృ నట సామాజికాభిప్రాయమున జూడ స్థాయి

వృత్తికే ప్రాధాన్య మవభాసించును. కాన రసమె పూర్వ ముద్దిష్ట మగుచున్నది. రసమునకె లక్షణాదిక మొకర్చ వలసి యున్నది. పూర్వము "రసములు" అని బహువచనము పల్కితిమి. ఇప్పుడు "రసము" అని యేకవచనమునె ప్రయోగించు చుంటిమి. ఇందలి యాశయ మిది. పరమార్థముగ రస మొక్కటి. అది సూత్రస్థానీయ ముగ రూపకమున నవభాసించును, ఆ రసమున భాగదృక్కుతో జూడ విభాగమున్నది. ఆ విభాగమును తదేక ముఖ ప్రేక్షిత నతి క్రమింపదు. పరమార్థ రసమునె యది ప్రతీక్షించును. ఈ యంశము నుద్దేశమునకె చెప్పితిని. ఇప్పుడును చెప్పుచున్నాము. ఇకగూడ చెప్పుదుము.

రససూత్రము — భట్టలోల్లటుడు

ఈ చెప్పినది రస క్రమహేతువు. రస విషయ లక్షణసూత్ర మిదిగో! "విభావా నుభావ వ్యభిచారి సంయోగాత్ రస నిష్పత్తిః" రసదృష్టులు భట్టలోల్లట ప్రభృతు లిట్లు వ్యాఖ్యా నించిరి. స్థాయిభావమునకు విభావాదులతో గలుగు సంయోగమున రస నిష్పత్తి యగును. అందు విభావము స్థాయి రూప చిత్తవృత్తి యుత్పత్తిలో కారణము. ఇచట ననుభావములన రసజన్యము లగు ననుభావములు వివక్షితములు కావు. రసకారణములు కాని యవి గణనార్హములు కావు గదా! వ్యభిచారులు చిత్తవృత్త్యాత్మకములు. ఇవి స్థాయి సహభావులు కాకపోయినను వాసనా (సంస్కారా) త్మకముగా నుండుటయె యిచట వివక్షితము. వక్ష్యమాణ దృష్టాంత మున గూడ వ్యంజనాదులలో నొకటి స్థాయివలె సంస్కార రూప ముగా నుండుటయు నితరము వ్యభిచారి వలె నుద్భూతముగా నుండు టయు సంగత మగును. కాన స్థాయియె విభావా నుభావాదులచే నుపచితమై రస మగునని భావము. స్థాయి యుపచితము కాక పోయినచో సహజముగా ననుకార్య రామాదు లందుండునని రామాది రూపతానుసంధాన బలమున ననుకర్త యగు నటునందుండు నని విశ్వయింప దగును. చిరంతన సాహిత్యకుల కీపక్షమె యభీష్టము. కావుననె దండి — "రతి శృంగారత్వము పొందును. కోపము రౌద్రా

-త్మతను పొందును." అని కావ్యాదర్శమున ననినాడు. స్థాయి పరిపుష్టమై రసమగు నని భావము.

శ్రీ శంకుకాక్షేపము

శ్రీ శంకుకుడు ఇది కాదనును. విభావాదులు లేకున్న స్థాయి యవగతము కాదు. అవగమ కరణము లేక యవగమ మెట్లు? ధూమము వినా ధరాధరాంతర్గత మయిన వహ్ని యవగతము కాదు గదా! అవగమకములు విభావాదు లుండవలెను. అపిచ; స్థాయి భావములె స్వయముగా విభావములచే నుత్పాదితమ్ములై, అనుభావములచే సూచితమ్ములై, వ్యభిచారులచే పోషము పొందినవై సంయోగమున రసీభావము పొందునేని స్థాయిభావములనె మొదట చెప్పవలెను. ఉద్దేశింపవలెను. వానికె మొదట లక్షణము చెప్పవలెను. అదియె యుక్తము. అట్లొనర్ప లేదేమి? మొదట రసములకె యుద్దేశ మున్నది. లక్షణ మున్నది. రసములకె విభావానుభావముల జెప్పి వానినె స్థాయి భావములకును విభావానుభావములనుగ నిరూపించెను గదా! రసముల ననుపదమె లక్షించుచు మునియె యనును. – "వీరమన్నది యుత్తమ ప్రకృతి ఉత్సాహాత్మకము. అది యసంమోహాధ్యవసాయ నయ వినయ బల పరాక్రమ శక్తి ప్రతాప ప్రభావాది విభావాదులచే నుత్పన్న మగును." అని యని మఱల స్థాయి భావానువాద సమయమున "ఉత్సాహ ముత్తమ ప్రకృతి- అది యవిషాద శక్తి శౌర్యాది విభావాదులచే నుత్పన్న మగును." అని ముని నిరూపించి నాడు. ఇట్లు రసభావము లభిన్నార్థము లని తేలినది. రసలక్షణమున విభావాదులు విస్తరముగ నిరూపితము లయినవి. భావానువాదమున లేశముగ ప్రదర్శితము లయినవి. పదార్థముల యుత్పత్తిలో కారణము చెప్పిన పిమ్మట పోషము పొందిన వానికె మఱల యుత్పత్తి కారణము చెప్పవలసిన యవసరము లేదు. అట్లు చెప్పుట వ్యర్థము. ఇంకను; స్థాయి యుపచితము కాదేని భావమగునని ఉపచితావస్థ మగునేని రస మగుననుటయు యుక్తముగ లేదు. అట్లే యన్నచో నొక్కొక స్థాయి భావమునకు మందతమమని, మందతరమని, మందమని, ఒక విధమున నున్నదని అట్ల నేక విశేషము లుండుట

బట్టి యనంత భేదములు కలుగ వలసి యుండును. అప్పుడు రసము నకును తీవ్ర తీవ్రతర తీవ్రతమాది భేదములచే ననంఖ్యాత్వము సిద్ధ మగును. ఉపచయ కాష్ఠ పొందినదనె రసమని యన్నప్పుడు హాస్య రస మారు విధము లనుట కుదురదనె కుదురదు. స్మితము, హసితము, విహసితము, ఉపహసితము, అపహసితము, అతిహసితము అను భేదముల హాస్యము షడ్విధమనిరి కదా! వేరొక యాపత్తి యున్నది. కామము నం దుత్తరోత్తరము ప్రకర్ష తారతమ్య మున్నదని పది యవస్థల పరిగణించిరి. అభిలాషము, అర్థచింతనము, అనుస్మృతి, గుణకీర్తనము, ఉద్వేగము, విలాపము, ఉన్మాదము, వ్యాధి, జడత, మరణ మనునవి యా దశవిధ కామావస్థలు. వీనిలో ప్రత్యవస్థ ముత్తరోత్తర ప్రకర్ష తారతమ్యము సంభవింప వచ్చును. అందువలన పది కామావస్థలలో లెక్క లేనన్ని శృంగార రస రతి భావాదులు ప్రసక్తములు కావలసి వచ్చును. మరి యొకటి పర్యాలోచనీయము. పరిపోషము పొందని ప్రాగవస్థలో భావ ముగా నున్న స్థాయి క్రమముగా నుపచయము పొంది రసీభ వించు ననుటలో గూడ విపర్యయ మున్నది. చూడుడు! ఇష్టజన వియోగము విభావముగా నుత్పన్న మయిన శోకము పెద్దదయినను క్రమముగా నుపశాంత మగును. కాని దార్ఢ్యము పొందదు. ఇక నది యుపచయము పొందుట యేమున్నది? క్రోధ ముత్సాహము రతి యనునవి నిజ నిజ కారణ బలమున సముద్భూతము లయినను కాల వశమున మారి పోవుటయు గలదు. క్రోధములో నమర్ష మట్టె యుండదు. ఉత్సాహమున స్థైర్య మలవడదు. రతిలో సేవనము స్థిరము కాదు. వీని యందన్నిట విపర్యయము గోచర మగుచున్నది. ఇట్లుపచయ ముండుటచే రసము భావపూర్వక మనరాదు. భావమె రసపూర్వక మనవలసి యుండును. "రసపూర్వకత్వం భావానాం, భావపూర్వకత్వం రసస్య" అని నాట్యవేదమె యనును! ప్రయోక్త విషయ విశేషము ననుసరించి ప్రయోగించు నపుడు రసముల నాస్వా దించు సహృదయుల కనుకార్యునందు భావ ప్రతీతి కలుగుట యున్నది కదా! రస మాస్వాదింపగా భావ ముదయించుట వలన ప్రథమ

పక్షమె యుత్థానము పొందుచున్నది. ఇదియు భావింపుడు! లోకమున భావము దర్శింపగా తత్స్వరూపముగా రసనిష్పత్తియు గోచరించు చున్నది. కాన రససూత్ర మట్లు వ్యాఖ్యానింపరాదు. అన్యథా వ్యాఖ్యానింప వలెను. ఇదిగో! ఇట్లు వ్యాఖానింతుము.

శ్రీ శంకుక రస తత్త్వము.

విభావములు హేతువులు. అనుభావములు కార్యములు. వ్యభిచారులు సహచారి రూపములు. ఇవి యన్నియు కృత్రిమములె. కాని యవి కృత్రిమములని యనిపించదు. వాని ప్రదర్శనమున నంతటి ప్రయోగ దీక్ష యున్నది. అవి విశిష్ట ప్రయత్నార్జితములు. గమ్యగమక భావ మనునది వీని సంయోగము. ఈ విభావాదులు గమ్యమును గోచరింప జేయుట కవగమింప జేయుటకు సమర్థములయిన గమకములు. వీనిచే రస మనుమీయమాన మగును. అట్లయినను వస్తు సౌందర్య బలమున నితరానుమీయ మానముల కన్న విలక్షణము. రసనీయ స్వరూపమున నుండును. స్థాయిగా సంభావిత మగు రత్యాది భావము నటుని యందేమాత్ర ముండదు. అయినను సామాజిక జనత యాస్వాదింప గలదు. ఇది ముఖ్యమగు రామాది నాయకులందుండు స్థాయి యనుకరణ రూపము. అనుకరణ రూపమగుట వలననె నామాంతరమున వ్యపదేశము పొందు చున్నది. అదియె రసము. విభావముల నన్నిటిని కావ్య బలమున ననుసంధాన మొనర్పవలసి యున్నది. అనుభావములను శిక్షాబలమున గుర్తింపవలెను. స్థాయి భావమన్ననో కావ్యబలమున గూడ ననుసంధేయము కాదు. కావ్యమున రతి యని శోకమని యుత్సాహమని శబ్దము లుండవచ్చును. అవి కేవల మభిధాన రూపములుగనె యుండి రతి శోకాదులభిధేయములుగ జేయ జాలునె గాని వాచికాభినయ రూపముగ నవగమింప జేయ జాలవు. వాక్కు మాత్రమె వాచికము కాదు. వాచికము వాక్కుచే నిర్వహింప బడును. అంగములచే నిర్వృత్త మగునది యాంగిక మగునట్లు వాక్కుచే నది నిర్వహింప బడును. శ్లోక వాక్యమున కేవలము స్వార్థము నిరూపిత మగును. అందలి సుఖాత్మ రతిస్థాయి యభినీత మగునె కాని యభిధేయ మానము

కాదు. అవగమనమును నది యవగమింప జేయుశక్తి. అది వాచకత్వశక్తికన్న వేరు. అందువలననె భరత సూత్రము నందు స్థాయిపదము భిన్న విభక్తికముగ గూడ నుపాత్తము కాలేదు. దానిని సూత్రమున జేర్చి చెప్పుట మునికి సమ్మతమె కాదు. అనుకరణమొనర్పు రతి శృంగార మగుననియె శ్రీముని మతము. లేకున్న నున్నట్లనుకరించుట వలన నర్థక్రియ యున్నది. ఇట్టిది లోక సిద్ధమె. మిథ్యా జ్ఞానమున నర్థక్రియ లోక దృష్టమె. మణి చూచి దీపప్రభ చూచియు మణియని తలచుట కలదు. మణి బుద్ధి కలిగి యన్వేషించుట కలదు. అభిధావన మిద్దరిలో నుండును. మిథ్యాజ్ఞాన మవిశేషముగనె యుండును. కాని యర్థ క్రియ బట్టి విశేష ముండును. ఇట్లె లోకమంతట గలదు.

ఇట్లే విషయమున గలుగు విలక్షణ ప్రతిపత్తిలో "నర్తకుడే సుఖి" యను ప్రతిపత్తి కలుగదు. ఈతడె రాముడనియు ప్రత్యయము కలుగదు. ఈతడు సుఖి కాడనియు ప్రత్యయ ముదయింపదు. ఈతడు రాముడగునా? కాడా? అనియు జ్ఞానము కలుగదు. ఈతడు రామసదృశుడను జ్ఞానము నుదయింపదు. లోకమున గలుగు సమ్యక్ జ్ఞానము, మిథ్యా జ్ఞానము, సంశయ జ్ఞానము, సాదృశ్య జ్ఞాన మిచట కలుగదు. ఈ నాలుగు ప్రతీతుల కన్న విలక్షణమగు ప్రతీతి కలుగును. అదియె చిత్ర తురగ న్యాయమున గలుగు ప్రతీతి. చిత్రమున తురగము గోచరింపగా "ఇది తురగము, ఇది తురగము కాదు. ఇది తురగ మగునా? కాదా? ఇది తురగ సదృశము", అను చతుర్విధ జ్ఞానములలో నేజ్ఞానమును గలుగదు. ఆ నాల్గింటి కన్న విలక్షణ జ్ఞాన ముదయించును. ఇట్లె నాట్యమున నటునందును విలక్షణ జ్ఞాన ముదయించును. "సుఖి యగు రాముడిదిగో! యితడు" అనునట్టి ప్రతీతి కలుగును. ఇట్టి విజ్ఞానమిచటి తంత్రము. ఇది యిచటి రస వివేకము.

భట్టతోత ప్రభావము

భట్టతోతుడిది యంతయు విమర్శ క్షమము కాదనును. ఇది యంతస్తత్వ శూన్యమని యనును. వినుడు! రస మనుకరణ రూపమా?

అది యెట్లు? రస మనుకరణ రూప మనుట సామాజిక ప్రతీతి ననుస
రించియేనా? నటా భిప్రాయమున రస మనుకరణ స్వభావ మందురా?
కాక వస్తువృత్తము వివేచన మొనరించు వ్యాఖ్యాతల బుద్ధుల నవ
లంబించి రస మనుకరణ మంటిరా? "వ్యాఖ్యాత లీవిధమున వివే
చింతు"రని కొంద రందురు లె! ఈ వికల్పముల నిక పర్యాలోచి
తము. భరతముని వచనాను సారమున సమీక్షింప మొదటి పక్ష
మసంగతముగ దోచును. ఏదియే నొక ప్రమాణ సముపలబ్ధ మను
కరణ మనవచ్చును. "ఇదిగో! ఇట్లు వాడు సుర ద్రాగునని సురా
పానాను కరణముగా పయః పాన మనునది ప్రత్యక్ష గోచరమై ప్రతి
భాసించు చున్నది. ఆ పయః పానము సురాపానమున కనుకరణ
మగును. నాట్యములో నట్టిదేమి లభించినది? అట్టి దేమేని యున్న
నది రత్యనుకరణ మనవచ్చును. అది యేదియు లేదు గదా! ఆ
రామాదుల శరీరము, తన్నిష్ఠమయిన ప్రతిశీర్షకాదికము, రోమాంచ
గద్గదికాదికము, భుజాక్షేప చలనాదికము, భ్రూక్షేప కటాక్షాదిక
మెంత యున్నను అది యేదియు చిత్తవృత్తి రూపమగు రతి కనుకార
ముగ నేమియు నేరికిని ప్రతిభాసించుట లేదు. ఈ ప్రతిశీర్షకాదులు
జడములు. చిత్తవృత్త్యనుకారము లెట్లగును? ఇవి యన్నియు
భిన్నేంద్రియ గ్రాహ్యములు. భిన్నాధికరణములు. వానికి వీనికి నేమి
సంబంధము? పరస్పర మివి విలక్షణములు. అసలు ముఖ్యమును
చూచి యున్న నితరము చూచినప్పు డిది యనుకరణ మని యన
వచ్చును. అప్పుడె యను కరణ ప్రతిభాస మున్నది. రామునందున్న
రతి గుర్తించిన వారెవరును లేరుగదా! ఇక అనుకరణ ప్రతిభాస
మెట్లు? "నటుడు రామానుకారి యనునదియు నుత్త ప్రవాదము.
అదియు నిక నిరస్తము.

అనుకరణవాదఖండనము

స్వపక్ష సాధనమున కిట్లందురు గాబోలు. "నటగత చిత్త
వృత్తినె సుప్రతిపన్నము చేసి కొన్నప్పుడు శృంగారము రత్యనుకార
మగును" అని. ఆ నటుని చిత్తవృత్తి యే రూపమున భాసించునో?
విచారింప వలయును గదా! అది రత్యనుకరణముగ గోచరించునా?

ప్రమదాది కారణములచే, కటాక్షాది కార్యములచే, ధృత్యాది సహ
చారులచే లౌకికము కార్యరూపమునగు చిత్తవృత్తి గోచరించి తదా
త్మకముగా నట చిత్తవృత్తి ప్రతిభాసించుటను భావించుకొని యిది
రత్యనుకార మనుకొందురు. కాని యది రత్యనుకారము కాదు.
ఆ చిత్తవృత్తి రత్యాకారముననె ప్రతిపన్న మగుచున్నది. కావున
రత్యనుకరణ మన్న వాచోయుక్తి దూర ముంచుడు. అది యిట
సంగతము కాదు.

ఆ విభావాదు లనుకార్యునందు పారమార్థికములు. అనుకర్త
యగు నటునిలో నట్లు కాదు. ఇదియె యిచటి విశేష మందురు
కాభోలు. అనుడు! అట్లె యనుడు! ఇది ప్రశ్నింతుము. ఆ విభా
వము లతత్కారణములు. ఆ యనుభావము లతత్కార్యములు. ఆ
వ్యభిచారు లతత్సహచర రూపములు. ఇట్లయి కూడ కావ్య శిక్షాది
బలోపకల్పితములై కృత్రిమములగును గదా! సామాజికులు వానిని
కృత్రిమములుగనె గుర్తింతురా? కృత్రిమములని భావింపరా? అవి
కృత్రిమములని వారు భావించినచో రతి యవగతి యెట్లు గలుగును?
కావుననె ముగ్ధబుద్ధి కది రత్యనుకరణము కావచ్చును. కార్యము
కారణాంతరమున కలిగి నప్పుడు సుశిక్షితుడగు వాడు దాని గుర్తించి
వస్త్వంతరము నూహించుట యుక్తము. అసుశిక్షితుడు ప్రసిద్ధ కార
ణమునే గుర్తించును. వృశ్చిక విశేషమును చూచి యొకడు వృశ్చి
కమును హేతువయిన గోమయము నూహించును. కేవలము వృశ్చి
కమునె మఱి యొకడు కారణముగ నూహించును. ఇట్లు కాకున్న
నది మిథ్యా జ్ఞాన మగును. ఈ యంశమున కిది ప్రకృత లగ్న మయిన
సారము. ప్రసిద్ధ మయిన రతి కారణము. దాని వలననే యనుభావ
ములు కలుగును. రత్యనుకరణ మన్నది కారణాంతరము. విశేష
విదుడగు వాడు వీని నిట్లు గుర్తించును. రత్యనుకరణ రూపముగ
వస్త్వంతరము నూహించుట విశేషవిదునకు సమంజసము కావచ్చును
ప్రకృతములో నిట్లు లేదు. కాగా రత్యనుకరణ మెట్లు ప్రతీతము డు
గలదు? విశేషముల గుర్తింప లేని వాడు అట్టి యనుభావముల జూసి
నప్పుడు రతినే యనుమానించును. అదియె కారణ మని తలచున

అది మిథ్యాజ్ఞానమె యగును. కారణజ్ఞానము మిథ్య యయిన చోట తదాభాస యనుమానము యుక్తము కాదు. బాష్పమును చూచి ధూమమని తలచినను యగ్ని యనుమితము కాదు. ధూమానుకారముగ గోచరించిన హేతువు సాధ్యము నూహింప జేయలేదు. నీహారమును జూచి ధూమానుకార మనుకొన వచ్చును. దాని వలన నగ్ని యనుకార మగు జపాపుష్పము ప్రతీత మగుట లోకమున కానము.

నటవిషయమున భావనము

"నటుడు కోపము లేకున్నను కోపము కలవాని వలె గోచరించును గదా! ఈ యనుకార మంగీకరించితిమి. ఇట్లైన సర్వము కాకూడదో!" —ఇది సత్యము. నటుడు కేవలము క్రుద్ధుడు కాడు. క్రుద్ధ సదృశుడు. భ్రుకుటీ బంధాదుల వలన సాదృశ్యము గోచరించుచున్నది. గవయ మృగమును చూచి ముఖాది సాదృశ్య ముండుటచే గోవు నూహించుచున్నాము. ఇంత మాత్రమున నొక యనుకారమేదియు రాదు. నటునందు సామాజికులకు సాదృశ్యమతి లేనేలేదు. నర్తకునందు సామాజికుల ప్రతిపత్తి కేవలము భావ శూన్యముగా నుండు ననుటయు సుశ్లిష్టము కాదు. అనుకార ప్రతిభాస ముండుననుట వ్యర్థమగు వాచోయుక్తి. "ఈతడు రాముడె" అని ప్రతిపత్తి కలుగు నంటిరి. ఆ బుద్ధి కేవల మప్పటిదె యగును. తదనంతర సమయములో "ఈతడు రాముడు కాడు" అని బాధక బుద్ధి యుదయించునేని దాని వలన నీ బుద్ధికి వైధుర్యము లేక పోయినచో నిది తత్త్వ జ్ఞానమె కావలయును. కాని యట్లనుట లేదు కదా! అదియు గాక, బాధక మున్నప్పు డది మిథ్యాజ్ఞాన మేల కాదు? వాస్తవముగ పరిశీలించినచో "ఈతడు రాముడు" అను బుద్ధి బాధక జ్ఞాన ముదయింప కున్నను మిథ్యా జ్ఞానమె యగును. వేరొక నర్తకుని చూచి నప్పుడును "ఈతడు రాముడు" అను జ్ఞానము కలుగుచున్నది. ఏ నర్తకుని చూచినను రామ ప్రతిపత్తి కలుగ వచ్చును. ఇక నీ "రామత్వము" సామాన్య ప్రత్యాసత్తి రూప మనవలెను. భావించిన స్థలములందెల్ల కూడి యుండునది కావలెను. అది యుక్తము కాదు. విభావములుకావ్యమున ననుసంధింప వచ్చునంటిరి.

అదియు మనసునకు పట్టినది కాదు. నటున కెవనికిని "ఈ సీత నాది" యని స్వాత్మీయముగా పరిజ్ఞానము కలుగదు. "సామాజికుల కావిధ ముగా భాసింప జేయుటయె నటుల యనుసంధాన" మందురేని, యా యనుసంధానము స్థాయి భావమునందే యుండుట యుక్తము. అదియె ముఖ్యము కదా! ఆ ముఖ్యస్థాయి నిట్లనుసంధాన మొనరించి నప్పుడు సామాజికు లది భావించి "ఈతనియం దీ స్థాయి యున్నది" అని గుర్తించు వారు కాగలరు కదా! ఇంతకు సర్వము పరిశీలింపగా సామాజిక ప్రతీతి ననుసరించి స్థాయి యనుకరణము రస మనుట సంగతమయిన వాదముగ గోచరింపదు.

"రాముని నేననుకరించు చున్నాను. ఆతని చిత్తవృత్తి నే ననుకరించు చున్నాను" అని నటున కేమాత్రము ప్రతిపత్తి యుండదు. అనుకరణ మనునది సదృశ కరణము. ప్రకృతి స్వభావము తెలియని వాడు సదృశ కరణ మేమాత్ర మొనరింప లేడు. పశ్చాత్కరణ మను కరణ మని యనవలదు. అట్లయిన లోకమునం దంతట ననుకర ణాత్మత యతిప్రసక్త మగును. "నియతముగా నెల్లప్పు డొకని నే యనుకరించుట లేదు. ఉత్తమ ప్రకృతి యగు వాని శోకమునె యనుక రింతుము." అని యందురు కాబోలు! ఎవర ట్లనుకరించునది? విచా రింపుడు! నట శోకము రామ శోకము ననుకరించునా? నటుని కేమియు శోకము లేదే! శోకమున శోకానుకార మెట్టిది? అశ్రు పాతాదులచే శోకము ననుకరింతురా? ఇది మాత్ర మెట్లు కుదురును? ఆ శోకము వలని యశ్రుపాతములు వేరు. ఈ యశ్రుపాతములు వేరు. అవి యివి యేమాత్రము సంబంధము కలవి కావు. రెండిటికి వైలక్షణ్య మున్నది. ఇచ్చట నింతమాత్ర మిది సంగతము కావ చ్చును. "ఉత్తమ ప్రకృతికి సంబంధించిన శోకానుభావముల నే ననుకరించు చున్నాను" అని భావించిన భావించును. ఇందు కూడ నిది విచార్యము.

శో కా ను కా ర మె ట్టి ది?

ఏ యుత్తమ ప్రకృతి శోకాను భావముల ననుకరించు చున్నాడు? ఎవరో యొకని శోకానుభావానుకార మనుట యుక్త

వచనము కాదు. ఆ "యెవరో యొకరును" ఏదేని విశిష్టత్వము లేక బుద్ధిలోని కెక్కనే యెక్కరు. ఈ సంభావనములో నటుడు తన యాత్మను కూడ నందనుప్రవేశము చేసిన వాడగుటచే ననుకార్యా నుకర్తృభావ మంతయు గలితమై పోవు చున్నది. మఱియు నిది భావనీయము. శిక్షా వశమున నటుడు సర్వము నేర్చి యుండును. విభావములను మాన్మథ వృత్తులను సాధారణీ భావమున హృదయ సంవాద బలమున ననుభావములను ప్రదర్శించు చుండును. కావ్యము లను సముచితము లయిన కాకు విన్యాసముల యుపస్కారములతో కలియ కలుపుకొని పఠించుచు చేష్టించును. నటు డొనరించునది యింతమాత్రమ. ఏతావన్మాత్ర ప్రతీతి యనుకారమని యెవ్వరనరు. వేషానుకరణ మొనరించినంత మాత్రమున రామ చేష్టితానుకార ముండు ననము. కేవలము కథా వస్తు వృత్త మనుసరించి నంత మాత్రమున రామానుకరణ మున్న దనము. ఏమియు తెలియని దానిని వస్తువృత్త విధమున నొకడనుకరించు ననుట యెన్నడును కుదురనిది. స్థాయ్యనుకరణము రసమని మునియేని యొకప్పుడేని యననే యనలేదు. ఈ యనుకరణ వాదమంతయు జలలిపి మాత్రమె యగుచున్నది.

అనుకరణ వాదుల పట్టుదలలు వేరు. హారితాలాదుల వర్ణక ములు కూర్చుకొని యే మేమియో చేయుదురు. రంగులు పొదిపి పొదిపి "ఇదిగో! యిది గోవు" అని యన వచ్చును. ఏది గోవు? వర్ణకములచే వ్యజ్యమానము గోవగునా? సిందూరాది వర్ణముల కూడికచే పారమార్థిక మగు గో నభివ్యజ్యమాన మగుట లేదు. చీక టిలో నున్న గోవు ప్రదీప ప్రభచే నభివ్యక్త మయినది. అట్లు వర్ణక ములచే సత్య గోవభివ్యక్తము కాదు. తత్సదృశ మేదేని సమూహా విశేషము వర్ణకములచే గోచరింప వచ్చును. అచట కూర్చిన సిందూ రాదులు గవావయవ సన్నివేశమునకు తగినట్లు సన్నివేశ విశేషము లతో కూడినవై గోసదృశ మన్న జ్ఞానమును కలుగ జేయునవి కావ చ్చును. అంతమాత్రమె వాని బలము. ఇట్లు ప్రకృత మేమియు కుదుగదు. ప్రకృతములోని విభావాది సమూహామును రతి సాదృశ్య విజ్ఞానముతో గుర్తించుట కవకాశము లేదు. భావానుకరణము

రసమనుట కుదురుట లేదు. ఎవరేని యిట్లన వచ్చును. "సుఖ దుఃఖ జనన శక్తి కల విషయ సామగ్రి యంతయు బాహ్యముగా నుండును. సాంఖ్యుల తత్వ మనుసరించి చూడగా "రసము సుఖ దుఃఖ స్వభావము" అని తేలును. ఇట్లు పరిశీలింపగా విభావము లా సామగ్రిలో దళ స్థానీయములు. అనుభావములు వ్యభిచారి భావములు సంస్కార ములుగ నుండును. స్థాయిభావములు మాత్ర మా సామగ్రీ జన్యములగు నాంతరము లయిన సుఖదుఃఖ స్వభావములు." ఇట్లు రసమాంతర మని కొందరన వచ్చును. ఇది యంతయు భరత గ్రంథ విరుద్ధము. "స్థాయి భావములను రస మొనరింతు" మనుట వీరి పక్షమున కుదురదు. ఇట్లు గ్రంథ విరోధ మున్నదని తెలిసియు నట్లందురు. ప్రామాణిక జనులు దూషణా విష్కరణ ముఖరత్వము లేక పరిరక్షితు లగుదురు గావుత! ఈ వాదము నేమందుము? ఇందలి ప్రతీతి వైషమ్య ప్రసంగముల నెట్లింతని చెప్పుదుము?

భ ట్ట నా య క వా ద ము

భట్టనాయకు డిట్లనెను. "రసము ప్రతీతముకాదు. ఉత్పన్నము కాదు. అభివ్యక్తమును కాదు. స్వగతముగా రసము ప్రతీతమగునందుమేని కరుణములో దుఃఖమె కలుగ వలసి యుండును. సీతాదు లెవరికిని విభావములు కాదు. సీతా విషయమున రతి ప్రతీతి యెట్లు కలుగును? సీతాదులందు స్వకాంతా బుద్ధి కలుగనే కలుగదు.. సీతాదులు ప్రయోగమున గోచరింతురు. స్వకాంతా స్మృతి సంవేదనములో నచట గోచరింపదు. దేవతల విషయమైన సాధారణీ కరణము కలుగదు. అట్టి యోగ్యత దేవతాదులందు రాదు. కొందరకు సముద్రోల్లంఘనాదు లున్నవి. అవి సర్వ సాధారణములు కావు. అసాధారణములగు నవి మనకెట్లు గోచరము లగును. రంగ ప్రయోగములో యథార్థముగా రామస్మృతి కలుగదు. అట్టి స్మృతిని సంపాదించునది యేదియు లేదు. కేవలము శబ్దమున ననుమానమున నట్టి ప్రతీతి యున్నదన్నచో లోక సరసత రాదు. నాయక యుగలము ప్రత్యక్షముగనె యవభాసించిన లజ్జా జుగుప్సా స్పృహాదులు కలుగును. ఎవ రెయ్యాది తగునను కొందురో యట్టి వృత్తి వారల

కుదయించును. భావించు వారల కిట్టి భావ వ్యగ్రత యున్నప్పుడు పరసత్వ కథ కలుగుట కవకాశము లేదు. పరగతముగా రసము ప్రతీత మగునందురేమో! అట్లే యయిన తాటస్థ్యమె కలుగును. అనుభూతి రాదు. స్మృతి రూపముగా రస ప్రతీతి యుండు ననుట యుక్తము కాదు. రస ముత్పన్న మగునని యనుటలో గూడ ఈ చెప్పిన దూషణ మున్నది. అభివ్యక్తమగు ననుటయు నట్లనె యున్నది. పూర్వ మున్నదియె యభివ్యక్తము కావలయును కదా! స్వగతముగా నది వ్యక్తమయినను, పరగతముగ నభివ్యక్త మయినను చెప్పిన దూషణము తప్పనె తప్పదు. కాన వేరు విధమున వ్యాఖ్యానింప వలసి యున్నది. ఇదిగో! వ్యాఖ్యానింతుము!

రససమాలోచనము

దోషములు లేక గుణాలంకారములు కలిగి సుఘటిత మయిన కావ్యమునను, చతుర్విధాభినయసంపత్తి కల నాట్యమునను భావకత్వ వ్యాపార మొకటి కలదు. దాని ప్రక్రియా సర్వస్వము స్వస్పంద రమణీయము. నిబిడమగు నిజమోహ సంకటము నుండి నివారించి విడివడ జేయును. విభావాదుల నన్నింటిని సాధారణీకరించును. కేవలము శబ్దమున నర్థ మర్పించు నభిధా వ్యాపారమున కన్న నిది వేరు. ఇది కావ్యములోని ద్వితీయాంశము. భావకత్వ వ్యాపారమని దీని పేరు. రస మీ వ్యాపారమున భావ్యమాన మగును. ఇట్లు భావ్య మాన మగు రసము భోగమున భుజ్యమాన మగుట యున్నది. భోగీకరణముగా జెప్పదగిన "భోగము" అన్న వ్యాపార మొకటి రసానుభూతి కనుకూల మగునది సుస్థమై యున్నది. అది యనుభవ రూపము కాదు. స్మృతి స్వరూపమును కాదు. వీని కన్న విలక్షణము. రజస్తమో గుణముల యనువేధము వలని వైచిత్ర్య బలమున ద్రుతి విస్తర వికాసాత్మకముగ భోగ ముదయించును. అప్పుడు సర్వ గుణోద్రేకము కలుగును. ఆ సమయమున ప్రకాశానందమయ మయిన నిజ సంవిద్విశ్రాంతి పరబ్రహ్మాస్వాదరూపమున సాక్షాత్కరించును. ఇది యంతయు భోగభుక్తి ప్రభావము. కావుననె పెద్దలనిరి. "అభిధ, భావన, భోగీకృతి" అను మూడు వ్యాపారములు

రస కావ్యమున నున్నవి. శబ్దార్థాలంకారము లన్నియు నభిధాభామము పొంది యుండును. ఈ శృంగారాది గణము భావనా భావ్యమానమై భాసించును. మానవుడు భోగీకృత రూపమున సిద్ధికలిగి రససంవేదనము పొందును. ఇది భట్టనాయకుని భావసారము.

పరిశీలనము

దీని పరిశీలింపక విడుచు టెట్లు? భట్టలోల్లట పక్ష మంగీకరింప మైతిమి. ఇదియు నంగీకృతము కాదు. దానిని కాదంటిమి. దీని నట్లె యనవలయును. అనినదె యనుట యేమి రమ్యత? భోగమని భట్టనాయకు డనుచున్నాడు. ప్రతీతి, యుత్పత్తి యిత్యాదుల కన్న నతిరిక్తమగు భోగమది యెట్టిదో తెలిసినది కాదు. రస రసనమునె నాయకుడు భోగమనెనా? అదియు ప్రతిపత్తియె యగును కదా! ఉపాయములందు వైలక్షణ్య మున్నదని వేరు పేరు పెట్ట వలెనా? మూలమొక్కటి. నామము భిన్నము. నామాంతర కథనమున గలుగునదేమి? నాయకుడు నిష్పాదన మొప్పడు. అభివ్యక్తి నంగీకరింపడు. నిష్పాదన మొప్పనిచో రస మాతనికి నిత్యము కావలెను. అభివ్యక్తి నంగీకరింప కున్న రస మసత్తు కావలెను. అంతియె కాని యాతనికి మూడవ గతి లేదు. అప్రతీత వస్తువును "అస్తి" వ్యవహారమున నెవరును కూర్పరు. రస ప్రతీతి భోగీకరణమని, యది ద్రుత్యాది స్వరూపమని నాయకు డనును కాబోలును. అట్లే యననిండు! కాని రస ప్రతీతి తావన్మాత్రము కాదు. దానిని ద్రుతి విస్తర వికాసములన్న త్రిత్వమున నియమించుట సంగతము కాదు. రసము లెన్ని యున్నవో యన్ని రసాత్మ ప్రతీతులును కలవు. అవి యన్నియు భోగీకరణ స్వభావములె కదా? అప్పుడు సత్త్వాది గుణముల కంగాంగి భావ వైచిత్ర్యము, ననంతముగా కల్పింప వలసి యుండును. ఈ మాటి వలననేమి లాభము?

శృంగారాదికము భావనాభావ్య మనినాఁడు. రసములు కావ్యమున భావ్యమానములు కాగల వనినాడు. బాగున్నది. ఈ భావన మెట్టిదగునో? మా సమ్మతముగా విభావాది సమ్మత మయిన "చర్వణ" యొకటి యున్నది. చర్వణాత్మక మయిన మా యాస్వాద

మును కావ్యవిదు లొప్పుదురు. ఆస్వాదరూపమగు ప్రత్యయములో గోచరత్వ మాపాదించుట రసజ్ఞులకు తెలియును. అట్లు గోచరతా పాదనమె భావన మైనచో నందరంగీకరింతురు. మేమంగీకరింతుము.

రసము కావ్యార్థము

రస మీమాంసలో నిన్ని వాదములు కాదంటిరి. పరిశుద్ధ తత్త్వమేదో చెప్పుడు! ఇదిగో! చెప్పుదుము! ఇప్పుడు మేము చెప్పుట యేమి? ముని చెప్పనే చెప్పెను. మేమపూర్వముగ జెప్పునది లేదు. మునియె యిట్లనెను. "కావ్యార్థాన్ భావయంతీతి భావాః" దీని యర్థమిది. పదార్థ వాక్యార్థములు రసములందే పర్యవసానము పొందగలవు. వానికి వేరుగా స్వరూప ప్రతిష్ఠ లేదు. అందుచే రసము లసాధారణ్యము కలవి ప్రాధాన్యము కలవి యగుటను కావ్యార్థము లగుచున్నవి. రస మెన్నడును స్వశబ్దాభిధేయముకాదు. కావుననె రసము కావ్యార్థము. "అర్థ్యంతే ప్రాధాన్యేన ఇత్యర్థాః" ప్రధానముగా నర్థింపబడు నవి యగుట యని యర్థము. కావ్యమున ప్రధానముగా రసములె యర్థింప బడును. కాన రసము కావ్యార్థ మయినది. ఆ రసములను నిష్పాదించు స్థాయి వ్యభిచారులు భావము లగును. స్థాయి వ్యభిచారి కలాపముననె యలౌకికార్థ మాస్వాద్య మగుచున్నది. మొదటగా స్థాయి యవగత మగును. ప్రథమావగతిలో భాసించిన స్థాయి యనంతర భూమికను పొంది సమాస్వాద్యమగు రసమునకు భావకము నిష్పాదకము నగును. అందుననే రసము కావ్యార్థ మయినది.

భయానకానుభూతి

కావ్యాత్మక శబ్దమున గూడ సహృదయున కత్యధికమగు ప్రతిపత్తి యుదయించును. కావ్యగత వాక్యముల వలన మొదట వాక్యార్థము భాసించును. ఆ వాక్యార్థ ప్రతిపత్తి యనంతరము మానస సాక్షాత్కార రూపమగు నొక ప్రతీతి వాక్యమునందు పాత్తము లయిన కాలాది విభాగముల నన్నిటిని త్రోసిపుచ్చును. "గ్రీవాభంగాభిరామం ముహురనుపతతి స్యందనే బద్ధదృష్టిః" శాకుంతలము లోని కాళిదాస పద్యమును భావించినపుడు దుష్యంతు

డనుగమింప భయపడి వనమున పరుగులెత్తు కురంగము యొక్క-భయము భాసించును గదా! కాని మానస ప్రతీతి కలుగగనె యేదో యొక మృగపోతకము భాసించును. అందే విశేష మేమాత్ర ముండదు. అది భీతమన్న భానమున్నను భయపెట్టిన వాడు భాసింపడు. పారమార్థికముగా భాసింపడు. కాని భయ మొక్క-టియె దేశ కాలా ద్యనాలింగితమై భాసించును. కావుననే "నేను భీతుడను. ఈతడు భయపడినాడు. శత్రువు భయపడినాడు. మిత్రుడు భయపడి నాడు, మధ్యస్థుడు భయపడినాడు" ఈ మొదలగు ప్రత్యయము లందేమియు భాసింపవు. దుఃఖ కృతముగా హానము గాని, సుఖకృత ముగా నుపాదానము గాని యప్పటి బుద్ధిలో నుండదు. హానో పాదాన నియమములు గోచరింపవు. ఇట్టి నియమములు గస ప్రతీతిలో విఘ్న ప్రాయములు. విఘ్నబహుళము లయిన యీ ప్రతీతుల కన్న విలక్షణముగా నొకానొక ప్రతీతి కలుగును. అది నిర్విఘ్న ప్రతీతి. అట్టిప్రతీతి నిర్గ్రాహ్యమును, సాక్షాత్తుగా హృదయములో ప్రవేశించు నదియు, కండ్లకు సాక్షాత్కరించి విపరివర్తమానము నగునదియు, మనోరసము నిండినదియునై భయానకరసము సాక్షాత్కరించు చున్నది. ఈ విధమయిన భయస్థాయిలో స్వాత్మ తిరస్కృతము కాదు. విశేషమును సముల్లిఖితము కాదు. అట్లె పరాత్మయు తిరస్కార పురస్కారము లేమాత్రము పొందదు. స్వ పరాది విభాగ మిందే మాత్ర ముండదు. ఈ సాధారణ్యము పరిమితము కాదు. ఇది విత తము. ఇందిట్టి సాక్షాత్కార విధానమునకు నటాదిసామగ్రి పరి పోషము సంపాదించును. కావ్య నాట్య సమర్పితములై వస్తుసత్త కలిగి యవభాసించు దేశకాల ప్రమాత్రాదులు నియమహేతువులతో కూడుకొనిన వయినను అన్యోన్య ప్రతిబంధ బలమున నత్యంత మపసర ణము పొందునవి యగును. ఇప్పటి యీ నటసామగ్రిలో దేశ కాల పాత్ర ప్రమాత్రాదు లేవియు గోచరింపవు. కేవలము సాధారణీ భావ మొక్క-టియే యత్యంతము పరిపోషము పొందును. అందువలన సామాజికుల కేకఘనమయిన ప్రతిపత్తి యుండునని చెప్పితిమి. కేవల మది యంతయు ననాది వాసనా చిత్రీకృత చేతస్కు-లగు సర్వ సహృద యులును స్వ సంవాదము పొంది సంస్కారోద్బోధమున రస పరిపోష

మనుభవింతురు. ఇదియె నిర్విఘ్న సంవిదనుభవము. చమత్కార ఘన మయిన రస సంవేదనము. ఇట్టి చమత్కార పరిమితి నేమాత్రము నియమింపలేము. అత్యద్భుత భోగాత్మకమయిన స్పందావేశ రూప ముగా చమత్కార మావిర్భవించును. అప్పటి యీ సాక్షాత్కార స్వభావము మానసాధ్యవసాయ మగును. సంకల్పమగును. ఏదేని యగును. కాని యట్టి సాక్షాత్కార ముదయించును.

సా క్షా త్కా ర ము

శాకుంతలములో కాళిదాసు రస సాక్షాత్కార స్వభావము నీ విధముగా సూచించినాడు.

"రమ్యాణి వీక్ష్య మధురాంశ్చ నిశమ్యశబ్దాన్
పర్యుత్సుకీ భవతి య త్సుఖితోపి జంతుః
తచ్చేతసా స్మరతి నూన మబోధ పూర్వం
భావస్థిరాణి జననాంతర సౌహృదాని"

సుఖిత ప్రాణియు రమ్యములను చూచి మధుర శబ్దములను విని, పర్యుత్సుకు డగుట యబోధ పూర్వమును చేతస్సుచే స్మరించు చున్నాడని యర్థము. జన్మాంతర సౌహృదము లన్నియు భావగత ములై యుండును గదా!" దీని భావింపుడు. ఈ పద్యములో స్మరతి యని యొక స్మృతి నిదర్శిత మయినది. అది తార్కిక ప్రసిద్ధ స్మృతి కాదు. పూర్వ మట్టిదేమాత్ర మనుభూతము కాదుకదా! ఈ స్మృతి "ప్రతిభాన" మన్న పేరు కలది. సాక్షాత్కార స్వభావము, ఆస్వా దాత్మకము నయిన ప్రతీతి యొక్కటియె నిత్యమందు గోచరించును. ఆ ప్రతీతి యందే రతి యవభాసించు చున్నది. ఇది యిట్టిది కావు నను యే విశేష మిందు కూడి యుండదు. ఇది రసనీయమై యను భూతిలో సాక్షాత్కరించును. ఈ రతి లౌకికము కాదు. మిథ్య కాదు. అనిర్వాచ్యము కాదు. లౌకిక తుల్యము కాదు. తదారోపాది రూపమును కాదు. దేశకాలాది నియంత్రణ మేమాత్రము లేనందున రతికి సంబంధించిన యొకానొక యుపచయావస్థ కావచ్చును. అను గామిగా నున్నదని యనుకారమనియు ననుడు. విజ్ఞాన వాద మవ లంబించి విషయ సామగ్రిని గూడ చెప్పుడు. ఎన్నివిధముల నెట్లన్నను

రసనాత్మక మయిన వీతవిఘ్న ప్రతీతి దీని గ్రహించుచున్నది. ఇట్లు నిర్వ్యాహ్య భావమె రసము. ఇందు విభావ ప్రభృతు లన్నియు విఘ్నాపసారకములు. లోకమున కూడ, సకల విఘ్న వినిర్ముక్త మయిన సంవిత్తియె చమత్కారమని, నిర్వేశమని, రసనయని, ఆస్వాదనమని, భోగమని, సమాపత్తియని, లయమని, విశ్రాంతియని, ఏవమాది శబ్దముల నిరూపిత మగుచున్నది.

వీత విఘ్న ప్రతీతి

రస ప్రతీతిలో విఘ్నము లేదున్నవి. విఘ్నము లన్నియు నశించినని రస సంవిత్తి కలుగును.

౧. సంభావన సరిగా లేకపోవుట, ఈ సంభావనా విరహము ప్రతిపత్తిలో యోగ్యత నాపాదింపదు.

౨. స్వగతమని, పరగతమని నియమమున దేశ కాల విశేషావేశము పొందుట

౩. స్వకీయము లయిన సుఖ దుఃఖాదులకు పరవశ మగుట

౪. ప్రతీతికి సముచితము లయిన యోగ్యోపాయముల వైకల్యము.

౫. సరిగా స్ఫుటత్వము లేకుండుట

౬. అప్రధానతా దృష్టి

౭. సంశయ యోగము.

ఈ విఘ్నముల వివరణము నిట్లు గుర్తింప వచ్చును.

౧. సంవేద్యమును సరిగా సంభావింప నేరని వాడు సంవేద్యతత్త్వము నందు స్వకీయ సంవేదమును స్వాత్మ సంవిత్తిని తగినట్లు నివేశింప చేయ జాలడు. కావున నాతనికి సంవిద్విశ్రాంతి దుర్లభము. విశ్రాంతికి సముచిత మయిన యోగ్యత యాతనిలో లేదన్నమాట. తెలియ దగిన దానిని తగిన విధమున తెలియ నందున ఆతని తెలివిడిలో సామర్థ్య ముదయింపదు. ఇది ప్రథమ విఘ్నము. ఈ విఘ్నము తొలగినచో లోక సామాన్య వస్తు విషయముగ నొక హృదయ సంవాదము కలుగును. అలోక సామాన్యము లయిన చేష్టితము లందు ప్రఖ్యాతులయిన రామాదుల నామధేయముల పరిగ్రహించు

టయు నీ విఘ్నములోని విశేషమె. అఖండిత మయిన ప్రసిద్ధిచే గాఢముగా రూఢముగా నొకానొక ప్రత్యయము కలుగును. ఆ ప్రత్యయ ప్రసరముచే రామాది నామముల విడనాడ లేరు. అందు వలననె నిస్సామాన్య మయిన యుత్కర్ష కలిగి యుపదేశమును వ్యుత్పత్తిని గలుగ జేయు నాటకాదులలో వస్తువు ప్రఖ్యాతముగా నుండవలెనని నియమముగా నిరూపించినారు. ప్రహసనాదు లందింతటి నియమము లేదు. అఖండిత ప్రసిద్ధికము లయిన చరితములను కూర్చి నప్పుడు సంవేద్య సంభావనము చక్కగా నుండును.

౨. ద్వితీయ విఘ్న విధానము నిట్లు గుర్తింప వచ్చును. సుఖ దుఃఖ సంవేదనములు స్వగతములై యున్నప్పుడు వాని సమాస్వాదములో నిరాటంకమయిన యేకాగ్రత కావలయును. అట్లు కాక సంవేదనాంతర మచట నుదయించినచో ద్వితీయ విఘ్నము కలుగును. సంవేదనాంతర సముద్గమములో ననేక విధానములున్నవి. ఒక్కొకటి యొక్కొకచో నుండవచ్చును.

1. తన యందున్న సుఖ దుఃఖ సంవేదనములు తొలగి పోవునేమో యన్న భీతి యున్నప్పుడు సంవేదనాంతరము కలుగ వచ్చును.

2. తనయందలి సంవేదనములను పరిరక్షింప వలయునన్న వ్యగ్రత భావుకునకుండగా త దుపాయాన్వేషణములో సంవేదనాంతర ముదయించును.

3. స్వసంవేదన సదృశములగు వానిని సంభావించి సంపాదించి యనుభవింప వలెనన్న కాంక్ష ప్రబలము కాగా నప్పటి వ్యాక్తిన్న బుద్ధిలో సంవేదనాంతరము కలుగును.

4. తనలోని సుఖదుఃఖముల స్వదాంఘాతముల కోర్వలేక వానిని విడిచిపెట్టు కొనవలయునన్న కాంక్ష యుదయింపగనె యితర సంవేదన ముదయించు చున్నది.

5. స్వసంవేదన రీతులను బాగుగ ప్రకటన మొనర్చి ప్రఖ్యాపితముల చేయవలయు ననెడి కాంక్ష భావకున కున్నప్పుడు సంవేదనాంతరము కలుగును.

6. స్వకీయ సుఖ దుఃఖాది భావములకు లొంగిన భావకుడు

స్వాయము లజ్జాపితుడై వానిని గోపనము చేయవలెనను కొనును. అట్టి సమయమున గూడ సంవేదనాంతరము కలుగును.

స ం వే ద నా ం త ర ము లు

ఈ చెప్పిన విధములనే కాక ప్రకారాంతరమున గూడ సన్య సంవేదనము లావిర్భవించును. వాని నన్నింటిని స్వాయముగ నిపుణముగ సంభావించుట విఘ్నాన్వేషణ సముచిత ప్రక్రియ. ఇన్నిన్ని విధముల స్వసంవేదనములో కలయిక నాపాదించు సంవేదనాంతర సంబంధము పరమ విఘ్నముగా నున్నది. ఈ చెప్పిన సంవేదనాంతర సముద్భూతిలో నిరూపితము లయిన కారణము లీ క్రిందివిధమున వేర్వేఱ నదగి యున్నవి.

౧. తదపగమ భీరుత్వము
౨. పరిరక్షా వ్యగ్రత
౩. సదృశార్జిజిష
౪. జిహాస
౫. ప్రఖ్యాపనేచ్ఛ
౬. గోపనేచ్ఛ.

సుఖ దుఃఖ సంవేదనములు పరగతము లన్న నియమము ననుసరించి సంవేదనమున సమాకర్షించు కొనినప్పుడును భావకునకు స్వాత్మలో నియమముగా నీ విఘ్న మవశ్యంభావియై యగుచున్నది. అట్లు కలుగుటలో కూడ సుఖదుఃఖ మోహ మాధ్యస్థ్యాది సంవిదంతరములు ప్రాదుర్భవించునన్న సంభావన ముండుటయె హేతువు. సుఖదుఃఖాదులను పరగతముగా భావించు వాడు సుఖమును సుఖముగను దుఃఖమును దుఃఖముగను భావింప నేరడు. ఒకని సుఖము వేరొకనికి సుఖ మాపాదింపక పోవచ్చును. అది దుఃఖమునే కలుగ జేయవచ్చును. అట్లే వేరొక్కని దుఃఖము మరి యొకనికి సుఖమగును. ఇట్లన్యాన్య భావము లుదయించును. ఇట్లుదయించునన్న ప్రత్యయ నిశ్చయము కూడుకొనును. కావుననె యీ విఘ్న మవశ్యంభావి యగుచున్నది.

ఈ విఘ్నాపసారణమున నతి ప్రసంగ మక్కరలేదు. చేయదగిన యుపాయ మున్నది. ప్రయోగారంభములో పూర్వరంగ ముపక్రమింతురు. పూర్వరంగ విధిలోని నానా విధములగు ప్రతీతులను భావించి మొదట సామాజికు డేకభావము కలవాడు కావలెను. రంగ పరికరములను రంగ విశేషములను విస్మరింపక నటీ నట విదూషకు లాసూత్రించు ప్రస్తావనము చక్కగా పరిశీలింప వలెను. ఇట్లు ఫలక్షితమైన ప్రస్తావనా పరిశీలనమున ప్రయోగ మొనరించు వారి యందున్న నట స్వభావమును తెలిసికొనవచ్చును. అట్టి శిక్షా కౌశలమున పూర్వరంగాంగములలో భావకుని మనసు లగ్నమై భావనాసక్తమగును. వారి వారి యాహార్యముల ననుసరించిన మకుట ప్రతిశీర్షకాదులును మానస కాలుష్యమును పోగొట్ట గలవు. ఈ రీతి ననుసరించి సంవేదనాంతరము కలుగు నప్పుడు కలుగ కుండు నట్లుగా ప్రచ్ఛాదన మొనరింపవచ్చును. ఈ ప్రచ్ఛాదన ప్రకారమె యీ విఘ్నమును బోగొట్టుటలో నుపాయము. ఈ యుపాయము నం దలౌకికమగు భాషాభేద మున్నది. లాస్యాంగముల విలాసమున్నది. రంగపీఠ రంగమంటప గతము లయిన కక్షా పరిగ్రహములతో నాట్యధర్మి సుశ్లిష్టమై యున్నది. ఈ నాట్యధర్మి సహితమయిన యభ్యుపాయము కూడుకొనగా ఈ సుఖ మీతనిదే. ఈ దుఃఖమాతనిదే. ఇది యిచ్చటిదే. ఇది యింతటిదే అను ప్రతీతికలుగదు. వాని స్వభావగత మయిన స్వరూపము నిహ్నవము పొందినది. రూపాంతరముకాని యారోపిత స్వరూపముకాని, ప్రతిభాన వికలము విశ్రాంతి వికలము నయినందున స్వరూప ప్రతిష్ఠితము కాదు. స్వ స్వభావమున విశ్రాంతి పొందదు. "ఇది తదీయ రూపము కాదు" అను నంతమాత్రముననే యది పర్యవసించును. ఈ సర్వార్థమును సాధారణీ భావసిద్ధిచే రసదర్పణమున కుపయోగించు నట్లుగా ముని పరికర బంధము సర్వ మాశ్రయించి నాడు. స్వగత పరగతత్వనియమమున దేశకాల విశేషావేశ మీ యభ్యుపాయము నాశ్రయింపదా? ఏమియు నుండదు.

నిజసుఖాది వివశీభావ రూపమయిన తృతీయ విఘ్నము నిట్లు భావింప వచ్చును. భావకుడగు వాడు స్వకీయ సుఖ దుఃఖాదులచే

వివశుడగునేని వస్త్వంతరమునందు స్వ సంవిత్తిని విశ్రమింప జేయ జాలడు. ఒకచో ప్రసృతమయిన సంవిత్తి వేరొకచో నెట్లు విశ్రమింప గలదు? స్వకీయ సుఖదుఃఖముల వలన వివశత్వము పొందుట యొక మహా ప్రత్యూహము. ఈ ప్రత్యూహ వ్యపోహనమున కీ చెప్పునట్టి యుపరంజన మాశ్రితము కావలయును. నాట్య రంగమున ప్రసరించు నట్టి యాతోద్యము గానము విచిత్రమండపము విదగ్ధ గణికా లాస్యము చక్కని యుపరంజనము సంపాదించును. ఈ యాతో ద్యాదు లన్నియు శబ్దాది విషయ మయములై సకల విధముల భోగ్యము లగుటను సహించునవియై యుండును. ఇవి ప్రతిపదార్థ నిష్ఠము లయినను సాధారణ్య మహిమచే నుపరంజన మాపాదించునవి కాగలవు. అందుననె యహృదయుడు కూడ హృదయ వైమల్యము కలుగుటచే సహృదయీకృతు డగుచున్నాడు.

ప్రతీత్యుపాయములు లేనప్పుడు ప్రతీతి కలుగనే కలుగదు. ప్రతీత్యుపాయ సంపాదనమునకు భావకుని సాధన మెంతయో కలదు.. ఈ యుపాయ విస్తరణ మవలంబించి నప్పుడు నిర్విఘ్నమయిన ప్రతీతి యుదయింప గలదు.

స్ఫుటత్వము లేకపోవుట యొక విఘ్న మంటిమి. అప్పట ప్రతీతిని కలుగ జేయు శబ్దలక్షణ చిహ్నము లున్నప్పుడు ప్రతీతి విశ్రా మము కుదరదు. ప్రతీతి విశ్రాంతి యనునది స్ఫుట ప్రతీతి రూపమగు ప్రత్యక్షమునకు సముచితము లయిన ప్రత్యయముల నాకాంక్షించు చుండును. ప్రమితి సర్వస్వ మంతయు ప్రత్యక్ష పరాయణముగ నుండునని పెద్దలనిరి. స్వ ప్రత్యక్ష సాక్షాత్కృత మయిన యంశమున నాగమ శతములు కాని యనుమాన సహస్రములు కాని యన్యథా భావ మాపాదింప జాలవు. ఆగమానుమానముల వలన గలిగిన విఘ్న ద్వయమును విఘాత పఱచుటకు నాట్యాభినయములు సమర్థ ములు. ఈ యభినయములందు లోక ధర్మావృత్తి ప్రవృత్తు లున్నవి. ఉన్న నవి యన్నియు నుపస్కృతములై సంవిత్తిచే నభిషించితము లగును. అభినయనము ప్రత్యక్ష వ్యాపారకల్పము. ప్రత్యక్షత్వ ప్రసిద్ధిచే స్ఫుటత్వము కలుగుచున్నది.

అప్రధానత వేరొక విధమయిన విఘ్నము. కావ్య నాట్య సమర్పితములందు ప్రధానభావము కలుగ వలయును. అప్రధానతా దృష్టి యున్నచో నట్టి వస్తువునందు సంవిద్విశ్రాంతి రాదు. అప్రధానమని యనుకొనగనె ప్రధానమును గుర్తించుటకు సంవిత్తి యనుధావన మొనర్చును. అది స్వాత్మ విశ్రాంతి పొందదు. ఈ యప్రధానత్వ మన్నది జడమయిన విభావానుభావ వర్గమున కలుగ వచ్చును. సంవిదాత్మకమయిన వ్యభిచారి నిచయ మందుదయింప వచ్చును. ప్రాప్తసుఖముకన్న నితర సుఖాపేక్ష నియతమగును గావున ప్రాప్త సంప్రాప్తము లందు ప్రధానత భాసింపదు. కావున వీనికన్న నతిరిక్తముగ స్థాయిభావమె చర్వణ పాత్రము. పురుషార్థ నిష్ఠము లయిన సంవిత్తులన్నియు నందు సులగ్నము లయినవి. కావున నది ప్రధానము. పరిశీలింపుడు! రతి స్థాయి కామ పురుషార్థమున సమాసక్తి నిచ్చును. తదనుషంగి ధర్మార్థములందును నిష్ఠ నాపాదించును. క్రోధస్థాయి యర్థ పురుషార్థనిష్ఠమై ప్రధానభావము కలుగ జేయును. ఉత్సాహస్థాయి ధర్మ కామములందు పర్యవసిత మగును. సమస్త ధర్మాదులందును పర్యవసించును. శమస్థాయి మోక్షోపాయము. ఇట్లె యితరములును పురుషార్థ నిష్ఠములు కాగలవు. కావునవె స్థాయి చర్వణాస్పదమై ప్రాధాన్యము పొందుచున్నది. ఈ రత్యాదులందు నొకొక్కకప్పు డన్యోన్యము గుణభావముండుట కలదు. అయినను తత్ప్రధాన మయిన రూపకమున నది ప్రధానము కాగలదు. రతి ప్రధానకమయిన శాకుంతలమునందు రతి ప్రధానతను స్పష్టముగనె గుర్తింతుము. అట్లె రూపకభేదముల ననుసరించి యాయా భావముల కన్నిటికి ప్రాధాన్య ముపలక్షితము కాగలదు. ఒకే రూపకమున గూడ నంగాంగి భావ సమన్వయము సమీక్షింపక దూర భాగాభినివేశమును దూరముంచి పరిశీలించినచో వేరు వేరు ప్రాధాన్యము నూహింప వచ్చును.

ఈ భావములన్నియు సుఖ ప్రధానములు. స్వ సంవిచ్చర్వణ రూపమగు నేకఘన ప్రకాశమునకివి యానంద సారములు. ఏకఘన శోక సంవిచ్చర్వణములో కూడ లోకమున హృదయ విశ్రాంతి

యున్నది. అంతరాయ శూన్యముగు విశ్రాంతిని స్త్రీలోక మచట గుర్తింప గలదు. దుఃఖ మనునది యవిశ్రాంతి స్వరూపము. ఎట్లని క్షణకాలమేని హృదయ విశ్రాంతి యున్నప్పుడు దుఃఖము లేదు. కావుననె కాపిల సాంఖ్యులు దుఃఖమునకు చాంచల్యమె ప్రాణమనిరి. దుఃఖము రజోవృత్తియని వారన్నను చాంచల్య ప్రాణక మయి నందున చంచలత కలుగగనె దుఃఖము దుఃఖము కాదు. సర్వ రస ముల కానంద రూపత్వము నిశ్చితము కాగలదు. కాని యొకటి యున్నది. ఉపరంజక విషయవశమున సుఖమయ సంవిత్తిలో కటు కిమ స్పర్శ కలుగ వచ్చును. అప్పుడట్టి స్పర్శవేధ వీరరసమునందు వలె కేవల మానంద సారముగ నుండక పోవచ్చును. అయిన నట్టి యితర స్పర్శ మయినను క్లేశ సహిష్ణుత్వము తోడనె యుండును. కాగా నా యా స్థలగతి ననుసరించి రత్యాదులకు ప్రాధాన్య మున్న దని నిశ్చయింప వలెను. హాసాదులకును సాతిశయ ప్రాధాన్య మున్నది. సకల లోక సులభములయిన విభావము లుండుటచే నుప రంజన మయత్న సులభముగ నచట భాసించును. అట్టి యప్పుడు హాసాదుల ప్రాధాన్యము కుంటుపడదు. కావుననె యనుత్తమ ప్రకృతు లలో హాసాదులు బహుళముగా గలుగు చున్నవి. పామర ప్రాయు లెల్ల వారును హసింతురు. శోకింతురు. భీతిల్లుదురు. పరనింద నాద రింతురు. స్వల్ప సుభాషితమున్నను సర్వత్ర విస్మయ పడుదురు. రత్యా దుల కంగములై యవి పుమర్థోపయోగులగును. వానికిట్టి స్థాయి త్వము పోదు. నిరపాయ స్థాయిత్వమున ప్రధానత కుదురు కొనును. ఈ భావ సంభావనముతో నప్రధానత్వము నిరసింప వచ్చును. స్థాయి నిరూపణ మొనర్చి స్థాయి భావములకు రసత్వ మాపాదింతుమని సామాన్య లక్షణ కథనానంతరము విశేష లక్షణ నిష్ఠముగ నిరూపణ మొనర్చిన మునియు దీని నాభాషించినాడు.

సంశయ యోగ మేడవది. అనుభావములు విభావములు వ్యభిచారి భావములు స్థాయి భావ విషయమున నియతముగ లేవు. ఒక్కొక స్థాయికి నివియె విభావాను భావ వ్యభిచారులని నియమము కానరాదు. బాష్పాను భావము ఆనందమున గలుగును. ఆర్తి వలన.

జనించును. రోగాదుల వలన పుట్టును. ఇట్లంతట గోచర మగు చున్నది. వ్యాఘ్రము క్రోధ విభావ మగును. భయాదులకును హేతువగును. శ్రమ చింతాది వ్యభిచారు లుత్సాహ భయాదులలో ననేక సహచరులుగా నుండుట కన్పడు చున్నది. వీనిలో నియమము లేదు. ఇవి యటు నిటు నున్నవి. బంధు వినాశము విభావముగా నున్న స్థలమున, పరిదేవన మశ్రుపాతము మొదలగు ననుభావములు, చింతా దైన్యాది వ్యభిచారులు నచట గోచరించును. ఇది శోకమె యగును. కాని విభావానుభావము లనియతముగ నుండుటను బట్టి సంశయ ముదయించును, ఈ సంశయోదయ రూపమయిన విఘ్నము సతవి ద్విశ్రాంతిని సంపాదింపదు. ఈ శంకాత్మక విఘ్న ప్రశమన మునకై విభావానుభావ వ్యభిచారి సంయోగ ముపాత్తమయినది. అన్నిటి సమాహార ప్రత్యయములో శంకా కళంకము రాదు. అవి యన్నియు నేకనియతములై ప్రతిభాసించును. అప్పుడేక సంవేదనము నకు సామ్రాజ్య మున్నది.

విభావాదిసంజ్ఞ

లోక వ్యవహారమునందు కార్యములని కారణములని సహ చరాత్మకములని సంకేతము గోచర మగుచున్నది. వీని నాధారము చేసికొని స్థాయ్యాత్మక మయిన పరచిత్తవృత్తి ననుమానింప వచ్చును. ఎవరేని యిట్టి కార్య కారణ సహకారులు కలవారుగ కన్పడిన వారి యందు స్థాయి యున్నదని యూహింప వచ్చును. ఇట్లభ్యూహించు టలో నభ్యాస పాటవము కల బాలకుడు కావ్య నాట్యము లందు వేరు విధమయిన భావభావనము చేయగలడు. లోకములో నుద్యానములు కారణములని, కటాక్షములు కార్యములని, ధృత్యాధులు సహకారు లని నిశ్చయించి నప్పుడు అవి యన్నియు లౌకికమగు కారణ కార్య సహకారిత్వ భూమిలో నున్నట్లు ప్రసిద్ధము. కావ్య నాట్యములలో నా యుద్యానాదులు లౌకిక భూమి నతిక్రమించు నవి యగును. విభావన మనుభావనములచే సముపరంజితము లగును. అవి తన్మాత్ర ప్రాణములుగా నుండును. కావుననె లౌకికము లయిన కార్య కారణ వ్యపదేశములు పోగా నలౌకిక విభావాది వ్యపదేశమును పొందగలవు.

కారణము లయిన యుద్యానములు విభావము లగును, కార్యము లయిన కటాక్షాదు లనుభావము లగును. సహకారులయిన ధృత్యాదులు వ్యభిచారులగును. ఇట్టి నవ వ్యపదేశ భాజనములై యయినను ప్రాచీనమగు కారణాది రూప సంస్కారోపజీవనము నవి ఖ్యాపనము చేయుచునే యుండును. విభావాది నానా నామధేయ వ్యపదేశము పొంది వానిలోనవి పర్యాయ భేదమున ప్రధానము లప్రధానములు నగుచుండును. ఇట్టి స్వరూపముతో సామాజిక మనస్సు లందు సమ్యగ్యోగము పొందును. చక్కని సంబంధము సంపాదించును. బాగుగా నైకాగ్ర్యము కూర్చును. ఇట్టి సంబంధము కలవై యవి యలౌకికము నిర్విఘ్నము నయిన సంవేదనాత్మక చర్వణమును సంపాదించుచున్నవి. ఈ చర్వణమునందే రసము గోచరమగును. ఇట్లు చర్వణాగోచరత్వమును పొందిన యర్థమునె "రసము" అందుము.

చర్వణము

ఇది చర్వ్యమాణతైకసారము. చర్వణ మున్నంతవరకిది సాక్షాత్కరించును. చర్వణము లేకున్ననిది గోచరింపదు. చర్వణాసారమగుటను బట్టియే రసము సిద్ధ స్వభావము కాదని తాత్కాలికమని యనవచ్చును. చర్వణా తిరిక్తమగు కాలము నిది యేమాత్రమవలంబింపదు. రసమిది స్థాయి విలక్షణము. శ్రీశంకుకాదు లనుకొనినట్లు స్థాయియె రసము కాదు. "విభావాదులచే స్థాయియె ప్రతీయమానమై రస్యమాన మగుటను బట్టి రసమగుచున్నదని" శంకుకాదు లనిరి. అట్లె యయిన లోకమున గూడ రస ముండవచ్చును. అసద్రూపముగూడ నాట్యమున మీకు రసనీయ మగుచున్నప్పుడు లోకమున సద్రూప మగునది రసనీయ మేల కాజాలదు? వారలకు స్థాయి ప్రతీతి యనుమితి రూపమని యనవలసిన యవసరమున్నది. అది రసము కాదు. కావుననె రససూత్రమున ముని స్థాయిగ్రహణ ముంచినాడు కాడు. అట్లు స్థాయి నుంచుట శల్య భూతమయ్యెడిది. స్థాయి రసమయిన దని యనుట కేవల ముపచార వచనము. అది యొక యౌచిత్యానుసారి వచనము. స్థాయి గతముగ కారణాది రూపమున ప్రసిద్ధము లగువవి ప్రకృతము చర్వణోపయోగులై విభావాదిత్వ

మవలంబించిన వగుటచే నేదో వచనమాత్రముగ స్థాయి రసీభూతము" అని యనుట. లౌకిక చిత్తవృత్తి ననుమానించుటలో రసత్వ మేమి యున్నది? రసాస్వాదమెప్పుడు నలౌకిక చమత్కారాత్మకమె కావల యును. ఆ యలౌకిక రసాస్వాదము స్మృతి కన్న అనుమానము కన్న లౌకిక స్వసంవేదనమున కన్నను విలక్షణము.

సంవేదనవిలక్షణత

ఈ వైలక్షణ్య మిట్లు భావించవచ్చును. లౌకికానుమాన మున సంస్కృతమయిన ప్రమదాదికము భావకునకు సంబంధించని యట్లు తటస్థముగా భాసింపదు. తన్మయీ భావసముచిత మయిన చర్వణా ప్రాణముగనే భాసించును. అనుమానము స్మృతి మొదలగు సోపానముల నిది యేమాత్ర మారోహింపదు. హృదయ సంవాదా త్మక మయిన సహృదయత్వ బలమున సంపూర్ణము కాబోవు రసా స్వాదాంకురముగనె చర్వణా ప్రాణముగ గోచరించును. ఈ చర్వణ యనునది యప్పటిదే కాని ప్రాచీనముకాదు. ప్రాచీనము కానందుననే యిందు స్మృతిలేదు. దీనిలో లౌకికము లయిన ప్రత్యక్షాది ప్రమాణ ముల వ్యాపార మేమియు లేదు. ఈ చర్వణ యలౌకిక విభావాది సంయోగ బలముననె సంప్రాప్తమగుచున్నది. ఈ చర్వణ ప్రత్యక్షాను మానాగమోపమానాది లౌకిక ప్రమాణముల వలన గలిగిన రత్యా దుల యవబోధము కన్న విలక్షణము. యోగుల ప్రత్యక్ష జన్యమగు పరసంవిత్తి జ్ఞానముకన్న విలక్షణము. ఏవిధమయినవిషయోప రాగము లేని పరిశుద్ధ పరయోగి యందున్న స్వానందైక ఘనానుమానము కన్నను విలక్షణము. ఈ చెప్పిన వానిలో విఘ్నోదయము లున్నవి. తాటస్థ్యము కారణముగా నస్ఫుటత్వ మున్నది. విషయావేశ వివ శత్వమున వివశత్వ మున్నది. కావున దానిలో సౌందర్యము లేదు. ఈ చర్వణలో స్వాత్మైకగతమె యను నియమము లేనందున విషయా వేశ వివశత్వము లేదు. స్వాత్మానుప్రవేశమున్నందున పరగతత్వ నియమమును లేనందున నిందు తాటస్థ్యమువలని యస్ఫుటత్వమును లేదు. విభావాదుల సాధారణ్యము వలన స్వకీయ రత్యాది సంస్కార ములు సంప్రబుద్ధము లగును గావున విఘ్నాంతరము లేవియు నిందు

సంక్రమింపవు. కావుననె విభావాదులు రసమునకు నిష్పత్తి హేతూవులు కావు. నిష్పత్తి హేతువులె యయినచో విభావాదుల బోధ తొలగి పోయినను రసముండ వలసివచ్చును. చర్వణా సమయముననె రసముండును గాని యితర సమయమున నుండదు. విభావాదులు జ్ఞప్తిహేతువులును గావు. అట్లేయయినచో నవి జ్ఞాపకరూపమున ప్రమాణముల మధ్యలో చేరవలసి వచ్చెడిది. ప్రమేయరూపముగా సిద్ధమగు రసమిచట లేనే లేదు. సిద్ధ ప్రాయముగా ప్రమేయభూత రసమున్నప్పుడె విభావాదులు జ్ఞాపకము లనవలెను. ఇచ్చట నట్లు రసము సిద్ధమై లేదు. "కారకములు కాక జ్ఞాపకములును కాక యీ విభావాదులిక యేమి ?" యందురు కాబోలు. చర్వణోపయోగి యీ విభావాది వ్యవహారమంతయు నలౌకికమని మా యుత్తర వచనము. ఇట్టి విధాన మెచ్చటను కన్పడకపోవచ్చును. ఇచ్చటనే యది కన్పడుచున్నది. ఇది మా కలౌకికత్వ సిద్ధిలో భూషణమెకాని దూషణము కాదు.

ఇంత చెప్పగా రస మప్రమేయ మందురు కాబోలు! మేము నిరూపించిన యీ రసము ప్రమేయాది స్వభావము కాదనియే యంటిమి. ఇది రస్యతైక ప్రాణమనియె పల్కితిమి. ఈ దృష్టితో సప్రమేయమందురో! యనుడు! రససూత్రమున నిష్పత్తియని యున్నది. నిజమె. నిష్పత్తి యది రసనిష్పత్తి కాదు. రస విషయ రసనా నిష్పత్తియె సూత్రములోని నిష్పత్తి. రసనా నిష్పత్తి ననుసరించి రసనానిష్పత్త్యేకాయత్త జీవిత మయిన రసమునకు నిష్పత్తి పలుకుదురేని పలుకవచ్చును. మేము చెప్పిన యీ రసన ప్రమాణ వ్యాపారము కాదు. కారక వ్యాపారమును కాదు. స్వసంవేదన సిద్ధ మయినందున నిది యప్రామాణికమును గాదు. ఈ రసన బోధ రూపమె. ఇది బోధ రూపమయినను లౌకిక బోధాంతరములకన్న విలక్షణము. ఉపాయము లేని విభావాదులన్నియు లౌకిక విలక్షణములె కదా! కావున నిది నిర్గలితార్థము. విభావాది సంయోగమున రసన నిష్పన్నమగుచున్నది. అట్టి రసనా గోచరము లోకోత్తరము నగు నర్థమె రసము. ఇది సూత్ర తాత్పర్యము.

రససంవిదున్మేషము

ఇక నిది సంక్షేపార్థము. మకుట ప్రతిశీర్షకాదులచే నట బుద్ధి యాచ్ఛాదితమగును. గాఢమగు ప్రాక్తన సంవిత్సంస్కారము వలన నటునందు కావ్యబల సమానీత మయినను రాముడన్న ధీవృత్తి విశ్రాంతి పొందదు. రంగమున కన్పడు నటుడు లోకవ్యక్తి కాడన్న దృష్టి కలిగినను "ఈతడు రాముడు" అన్న బుద్ధి మాత్రమె యచట సువిశ్రాంతము కాదు. కావుననె యుభయుల దేశకాలములు పరిత్యక్తములు, "రామ దేశము వేరు రామ కాలము వేరు. తన దేశము వేరు తన కాలము వేరు." అనునట్టి దృష్టి యేమాత్ర ముండదు. రతి ప్రతీతిని గలుగ జేయునట్టి రోమాంచాదులును స్పష్టముగా గోచరించినవై దేశకాల నియమము లేకుండగనె రతి ప్రతీతి నాపాదింప గలవు. ఆ రతిలో తత్సంస్కారము కలిగి యుండుటచే స్వాత్మ కూడ ప్రవేశించును. స్వాత్మానుప్రవేశ మున్నందున రతి తటస్థముగా భాసింపదు. ఏదేని కారణ యుతముగ గోచరించినచో నా కారణమేమో? తత్సంబంధ మేమో? యను సంభావనాన్వేషణ ముండవచ్చును. ఇప్పుడట్టిది లేదు. "నియతముగ నీ రతి పరునకు సంబంధించి నదియె" అను దృష్టియు గలుగదు. అట్లు కలిగిన దుఃఖ ద్వేషాదు లుదయించునని యంటిమి కదా! కావున సాధారణీభూతమై నిరంతర సంతాన సంతతి ప్రవృత్తమగు నొక సంపత్తికి మాత్రమె గోచరించు నదియై రతి యవభాసించును. ఆ రత్యాస్వాదమున శృంగారము సాక్షాత్కరించును. విభావాదులచే సాధారణీభావము కలుగుట సుప్రసిద్ధము. ఒక్కొకచో విభావ ప్రాధాన్యమున సాధారణీ భావముండును. విభావ కృతమయిన సాధారణ్య మున్నచోట సముదయము పొందిన సౌందర్యానుగతముగ ననుభావ వర్గము, విభావ వర్గ మవభాసించును. ఇట్లవభాస మున్నందుననె యస్ఫుటత్వాశంక రాదు. రత్యాశ్రయమయిన శృంగారము నిర్విఘ్నముగ ప్రతీత మగును. ఒక్కొకచోట ననుభావ ప్రాధాన్యమున సాధారణీభావము కలుగును. శుద్ధ సారస్వత ప్రభావమున సకల వాఙ్మయ మహార్ణవము పవిత్రము కాగా పూర్ణ భావ సంవేదనము

కల ప్రముఖులు తమ నిరూపణమున స్వాత్మ సమాపత్తికి స్థానము కల్పించినారు. అట్టి స్థలములందు వ్యభిచారులు భావములు గుణములై భాసించును. వ్యభిచారి ప్రాధాన్యమున గూడ సాధారణ్యము సంపన్న మగుట కలదు. ఇట్లే ద్వయ ప్రాధాన్యమున సమప్రాధాన్యమున రసాస్వాద సముత్కర్ష కలుగును.

ఇది యంతయు ప్రబంధముననే ప్రకాశించును. దశరూపకమున స్వరూప ప్రతిష్ఠ పొందును. సందర్భములందు దశరూపకము ప్రశంసించి విశేష సాకల్య ముండుటను చెప్పి వామనుడు మార్గము చూపినాడు. ప్రబంధము రస సమర్పణ మొనరించుచు భాషా వేష ప్రవృత్త్యౌచిత్యాదుల కల్పనమున రస నిదాన మగుచున్నది. తదుప జీవనమున ప్రవర్తించు ముక్తకమున గూడ నీ భాగ్యమున్నది. కావుననె ముక్తకములందు సహృదయులు పూర్వాపర ముచితముగ పరికల్పించు కొని బహుతర పీఠబంధమున నవతరణము కూర్చుచున్నారు. అ సహృదయులు కావ్యాభ్యాసమున ప్రాక్తన పుణ్యాబలమున సహృదయు లగుచున్నారు. సాక్షాత్కారమునకు సముచితముగ విభావా ద్యున్మీలన మొనర్చుకొని భావించు చున్నారు. వారలకు కావ్యార్థము సాక్షాత్కార ఘనమై స్ఫురించును. కావుననె వారలకు కావ్యమె ప్రీతిప్రదము వ్యుత్పత్తి ప్రదము నగుచున్నది. వారి హృదయము నాట్యాపేక్ష లేకున్నను నిర్మల మగును. అహృదయులకు నాట్యము నైర్మల్యాధానము చేయును. నైర్మల్యాధానమున ప్రతీతి ప్రసార మనుభవించు వారలకు గీత వాద్య గణికాదులు వ్యసనిత నాపాదింప జాలవు. నటుడును నిత్యోపకరణ స్వీకారమున ధ్యాతలకు ధ్యాన పదముగా గోచరించును. నటుడె వాసుదేవుడన్న ప్రతిప్రత్తి కలుగదు కాని, సంకల్ప మొక్కటి సదుపాయ ద్వారమున నతిస్ఫుటము కాగా "ఈత డొక్క దేవతా విశేషము" అని గోచరించును. అట్లె నట ప్రక్రియయు నుండును. వాగాది విధానములకు దేశ కాలాది సంబంధము లేని ఫల మిట్లుండునని వ్యుత్పత్తియు స్వీకృతమగును. చిత్తవృత్తి యిట్లు సుప్రసన్నమై నాట్య ప్రవణమైనప్పుడు బాధక ముదయింపదు. సమ్యక్ జ్ఞానమె యొకటి కలుగును. ఇట్టిది యిచ్చట నాట్యరస సంవిద్విశేష విధానము.

లోకదృష్టాంతము

ఈ రసతత్త్వార్థ మంతయు నలౌకికము. దృష్టాంతము లేక యిది హృదయంగమము కాదు. ఇందు దృష్టాంతమేమి? బహుపదార్థముల సంయోగమున రస ముత్పన్న మగుట లోకములో నెచట నున్నది? ఈ ప్రశ్నకిది యందుము. ఇట్లు ప్రతివచన ముట్టంకింతుము.

౨౩౫. యథాహి; నానావ్యంజనౌషధి ద్రవ్య సంయోగాత్
రస నిష్పత్తి ర్భవతి. యథాహి; గుడాదిభిః
ద్రవ్యైః వ్యంజనౌషధిభిశ్చ షాడబాదయో రసా
నిర్వర్తంతే, తథా నానా భావోపగతా
అపి స్థాయినో భావా రసత్వ మాప్నువంతీతి.

నానా విధములగు వ్యంజనౌషధి ద్రవ్యముల సంయోగమున రసము నిష్పన్న మగును. చూడుడు! గుడాది ద్రవ్యములతో వ్యంజనౌషధులతో షాడబాది రసములు సిద్ధము లగును. అట్లె నానా భావముల కూడుకొని స్థాయి భావములు రసత్వము పొందును. వ్యంజన మనునది యుపసేచన ద్రవ్యము. అది తిక్తముగా మధురముగా నుండును. గోధుమ పసుపు చింతపండు జీలకఱ్ఱ మొదలగునవి యోషధులు. గుడాదులు ద్రవ్యములు. వీని పాకక్రమమున సమ్యక్సంయోజన మొనర్పగా కుశల సంపాద్య మొక సంయోగము కలుగును. అప్పుడు విలక్షణమగు రస ముదయించును. అది పరస్పరము వేఱు వేరు గా నుండు లోక ప్రసిద్ధము లయిన మధుర తిక్తామ్ల లవణ కటు కషాయ ముల కన్న వేరుగా నుండును. మిశ్ర రసములకన్నను విలక్షణముగ నుండును. అట్టి రసమును షాడబ మందురు. అది ముఖ్యముగా బహుతరములగు రసన యోగ్యములయిన పదార్థముల నిర్మింతురు. అట్లె నానా విధములగు విభావాదులచే స్థాయిభావములు ప్రత్యక్షకల్పములై లోకస్థితికన్న స్థాయిగానుండు స్థాయిభావములు ర్ఘస్య మానతయె యేకజీవనముగా రసత్వము పొందునవి యగును. ఈ నిరూపణమున నిది చెప్పినట్లయినది. పాకప్రధానముగా లోకమున జలము రసాభివ్యంజకముగ నున్నది. కావున వ్యంజనము విభావ స్థానీయము. చించ హరిద్ర మొదలగునవి యనుభావ ప్రాయములు.

గుడాది ద్రవ్యములు వాని చుక్రాధికమును రస విలక్షణమయిన మధు రాది యోగమున వ్యభిచారి కల్పముగా నుండును. ఈ గుడాదికము స్వరూప లాభమున రసోపజీవన మిచ్చును. స్వరసము నితరమున సంక్రమింప జేయును. ఇట్లు వైచిత్ర్య మాధానించును. వాని మిశ్రణా సమయమున గలుగు రసవిశేషము స్థాయిభావ కల్పము. అది విభావ కల్పమయిన వ్యంజన జనితమని భావింప వలెను. ఇది లౌకిక మయిన రసము. కుశలురగువారు నిర్వర్తింతురు. రసవిదులగు రస ప్రియులకిది రసనీయ మగును. ఇచట అన్నమన్న పద మధ్యాహ రించు కొనుట యుక్తము కాదు. దార్ష్టాంతిక సూత్రములో స్థాయి గ్రహణము శల్యాకల్పమని విభావాది త్రయమె యుపాత్త మయినది. అట్లె దృష్టాంతమున గూడ త్రయోపాదానమె యుక్తము.

లక్షణ పద పరీక్ష

సూత్ర వ్యాఖ్యాన మయినది. ఇక లక్షణ పదము పరీక్షింప వలెను. దాని కిది యొక సమీక్ష.

౭౩౬. "రస ఇతి కః పదార్థః? ఉచ్యతే— ఆస్వాద్యత్వాత్
కథ మాస్వాద్యతే రసః? యథాహి;
నానావ్యంజన సంస్కృతమన్నం భుంజానా రసాన్
ఆస్వాదయంతి సుమనసః పురుషాః హర్షాదీంశ్చ
అధిగచ్ఛంతి— తథా,
నానా భావాభినయ వ్యంజితాన్ వాగంగ సత్త్వోపేతాన్
స్థాయిభావా నాస్వాదయంతి సుమనసః ప్రేక్షకాః
హర్షాదీంశ్చాధిగచ్ఛంతి తస్మా న్నాట్యరసాః—"

రసమనగానేమి? మధురాదులు రసములని లోకమున ప్రసిద్ధి యున్నది. పారదము రసమందురు. సారాంశము రసము. జల సంస్కా రము రసము. అభినివేశ మొక రసము. వండినది రసము. దేహధాతు నిర్యాసము రసము. రస పద మీయర్థములలో ప్రసిద్ధము. ఇతరములందు రస ప్రసిద్ధి లేదు. రసపదమును శృంగారాదులందు ప్రవర్తింప జేసితిరి కదా! దాని యర్థమేమి? ఆ రసపద ప్రవృత్తి నిమిత్తమేమి? అభి ధేయ నియమమునకు దాని నిర్వచనము చేయవలయును. ఆ పద ప్రయోక్తలు తమ భావము విశదము చేయవలసి యున్నది. ఇంత

వరకిది ప్రశ్నార్థము. "ఆస్వాద్యత్వాత్" అనునది యుత్తరము. ఆస్వాదింప బడుటను రసము రసమగునని యుత్తర వచనము. ఆస్వాద్యత్వాత్ అనునది హేత్వర్థమున పంచమి విభక్తి. ఇది యుత్తర మిచ్చినది. రసపదమిట ప్రవర్తింప జేయుటలో నాస్వాద్యమానతయె నిమిత్తము. ఇది కుదురునా? ఆస్వాదన మనునది రసనేంద్రియ జన్యమగు జ్ఞానమని ప్రసిద్ధము కదా! అవును. కాని యుపచరిత క్రియాశ్రయమున దీని సరిపెట్టు కొనవలయును. నానా వ్యంజన సంస్కృతమయిన యన్నము భుజించువారు రసముల నాస్వాదింతురు. ఆ శోభన మనస్కులగు పురుషులు హర్షాదుల గూడ పొందుదురు. అట్లె ప్రకృతమును నానాభినయములచే వ్యంజితములయిన వాగంగ సత్త్వ సముపేతములగు స్థాయిభావములను సచేతసులగు ప్రేక్షకు లాస్వాదింతురు. కావుననె యివి నాట్యరసములు. ఇందు ప్రదర్శించిన దృష్టాంత దార్ష్టాంతికములలో భోక్తృ సామ్యమున్నది. ఇదిగో భావింపుము! వ్యంజన సంస్కృతాన్న మాహరించు భోక్త తదాస్వాదనముననె యేకాగ్ర మనస్కుడై యాస్వాదయిత యగును. అన్య చిత్తుడై భుజించు నాతడు ఆస్వాదాభిమానము కలవాడు కానే కాజాలడు. భోక్త యాస్వాదైక చిత్తుడై యాస్వాదింపవలెను. అప్పుడాతని ఫలము ప్రహర్షము. ఆప్యాయము. జీవనపుష్టి. బల మారోగ్యము. ఇట్లాస్వాద ఫలముండుట భావనీయము. అట్లె యభినయ వ్యంజితమయిన స్థాయి శబ్దమున వ్యపదేశింపబడు రసమున నచింత్యమయిన యాస్వాద్యత యున్నది. సామాజికు డేకాగ్రుడుకాగా తన్మయీభావము పొందిన వాడు కాగా సమర్థమయిన యాస్వాదయితృత సిద్ధ మగుచున్నది. హర్ష ప్రధానములయిన ధర్మాది వ్యుత్పత్తులు వైదగ్ధ్యము మొదలగునవి యాస్వాద ఫలము లగుచున్నవి. ఇట్లు కర్మ కర్తృ ఫల సాదృశ్యమున్నది. కావుననె విభావాది జన్యమయిన ప్రతీతి విశేషము రసనాక్రియ యని వ్యపదేశము పొందినది. "సుమనసు లన్నము భుజించుచు హర్షాదుల పొందుదురు. రసముల నాస్వాదింతురు." అని చెప్పుటచే నన్యభోక్తృ విలక్షణముగా వారుందురని స్పష్టమయినది. అట్లె ప్రేక్షకులు స్థాయిభావముల నాస్వాదింతురనుట సాదృశ్యము ననుసరించిన కథనము. "సామాజికులు హర్షాదులు పొందుదురనుట శోకాదులును

సంగృహీతములె. కాని శోకకథనము యుక్తముకాదు. నాట్యము సామాజికులకు హార్దైకఫలమె కాని శోకాది ఫలముకాదు.” అనియు కొందరి భావము. ఈ చెప్పిన సమగ్రార్థమిట్లు శ్లోకీకృత మయినది.

నా ట్య ర స ము

౨౩౭. యథా బహుద్రవ్యయుతై ర్వ్యంజనై ర్బహుభిర్యుతం
అస్వాదయంతి భుంజానా భక్తం భక్తవిదో జనాః
౨౩౮. భావాభినయ సంబద్ధాన్ స్థాయిభావాం స్తథా బుధాః
ఆస్వాదయంతి మనసా తస్మా న్నాట్య రసాః స్మృతాః.

ఈ రెండు ననువంశ్యము లయిన శ్లోకములు. శిష్యాచార్య పరంపరలో నివి ప్రసిద్ధములు. సూత్రార్థమును సంక్షేపముగా ప్రక టించు వీనిని కారిక లనవచ్చును. మధురాది భేదమున వివిధములగు గుడాది ద్రవ్యముల గూడి దధి కాంజికాది సంబంధమున బహువిధము లగు వ్యంజనముల సంయుత మయిన యన్నమును అన్న రసజ్ఞులయిన జనులు భుజించుచు నాస్వాదింతురు. అట్లె బుధులు భావాభినయ సంబద్ధములయిన స్థాయిభావముల నాత్మ సమావేశమున నాస్వాదిం తురు. కావున నివి నాట్యరసములని ప్రఖ్యాతము లయినవి. ఇది సామాన్య రూపమయిన కారికార్థము. విభావ భేదము రసభేదమున హేతువు. అన్నాస్వాదమున గలుగు నాస్వాదములోగూడ బహు ద్రవ్య సమ్మేళన విశేషమున భేద భానముండును. రసనా వ్యాపార మునకన్న నాస్వాదనము భిన్నము. రసనా వ్యాపారము కేవలము భోజన క్రియ. మానస వ్యాపార మాస్వాదనము, తదధికము. ఆస్వా దనము రసనా వ్యాపార మొకటి కాదు. ఆస్వాదనము మానస మయిన యవికల వ్యాపారము. కేవలము లోకమున రసనా వ్యాపారా నంతరమున నాస్వాద మున్నది. అది యిచట ఔపచారికము. ఈ నాట్య ప్రక్రియలో విభావ వ్యభిచారి భావము లన్నియు శుద్ధ సత్వ రూపములు జ్ఞాన స్వభావములుగా నుండును. అభినయము లను భావ ములు. అనుభావ రూపములయిన యభినయములను వేరుగా నిర్దేశిం చుట వాని ప్రాధాన్య పురస్కృతము. భావాభినయములచే సంబద్ధము లనుటలోని భావమిట్లు పరిగ్రాహ్యము. భావ సంభావన మొనరించు

భావకులు హృదయ సంవాద క్రమమున తన్మయీ భావము పొంది ప్రమాతృ భూమినుందురు. అప్పు డచట ప్రతిష్ఠితము లయిన స్థాయి భావము లచింత్య స్వరూపములు. అవి యంతట సాధారణీ కృతము లగును. నిర్విఘ్న ప్రతిపత్తి వశమున నింద్రియాంతర విఘ్న సంభావన మేమాత్రము లేని శుద్ధ సత్వ స్వభావ మయిన మనసుచే నవి యాస్వాద్య మానము లగును. అట్టి మానసాస్వాదన సమయములో స్వ పర వివేక శూన్య మయిన స్వాద చమత్కార ముదయించును. ఆ చమత్కార పారవశ్యమున హృద్యతాతిశయము సంవిచ్చర్వణము కలుగును. ఈ సమయము నందలి యీ సంవేదనము లోక ప్రత్యయ ముకన్న యోగి ప్రత్యయముకన్న విసదృశము. లౌకిక ప్రత్యయములో నానా విధములగు విఘ్నముల బాహుల్య ముండును. ఇందు విఘ్న ముండదు. యోగి ప్రత్యయమున విషయాస్వాద మేమియు నుండదు. విషయా స్వాదశూన్యత్వమున యోగి ప్రత్యయము పరుషము. ఈ రెండిటికన్న నీ నాట్యరస సంవేదనము విలక్షణాకారము. ఇందు సుఖ దుఃఖాది విచిత్ర వాసనా సంస్కారము లేవికాని హృద్యతాతిశయమునె యాధానించునవి కాగలవు. వాని యనువేధ మట్టిదిగనె యుండును. బుధు లీదృశమగు సంవిచ్చర్వణమున భావాస్వాద మొనరింతురని నాట్య రహస్యము. లౌకికములయిన ప్రత్యక్షాదు లీసమయమున నెందుకు కొఱగావు. అవి కేవలము పూర్వోపయోగులు. ఇది యిచటి నాట్య రసాస్వాద ప్రక్రియ.

నాట్య రసమనుటలో భావమిది. సముదాయ రూపమగు నాట్యమున రసము లిట్లుండు నని. నాట్యమె రసమని. రససముదాయమె నాట్యము. రసములు నాట్యమునందె కాదు. కావ్యమున గూడ రసములున్నవి. రసము నాట్యాయ మాన మగును. కావ్యార్థ విషయమున ప్రత్యక్ష కల్పముగా సంవేదన ముదయింపగా రసోదయ మగునని యభినవుల యుపాధ్యాయులనిరి. వారు కావ్య కౌతుకము నందిట్లు నిరూపించిరి. "ప్రయోగత్వ మనాపన్నే కావ్యే నాస్వాద సంభవః" ప్రయోగమున రూపము పొందని కావ్యమున నాస్వాదము సంభవింపదు– అని. కాని కావ్యమున భావార్థము లన్నియు స్ఫుట

ముగా ప్రత్యక్షమ్మలై యవభాసింప గలవు. వర్ణనా చమత్కా రములచే వైశద్యములచే ప్రౌఢ పరీపాకములచే నుద్యానములు కాసి- కాంతలు కాని చంద్ర చందనాదులు గాని సమ్యక్ అర్పితము- లగును. వాని సంభావనాతిశయమున సామాజికులు వాని ప్రత్యక్షాను- భూతి నందికొందురు. ఇది కావ్యకౌతుకాభిసంధి. కావ్యమున గూడ రసచర్వణ మున్నదని కొందరి భావము. కావ్యమున గుణాలంకార ముల వలన గల్గు సౌందర్యాతిశయము రసమాస్వాదింప జేయు నందురు.

శ్రీ మ ద భి న వు లిట్లనుచున్నారు. "వయంతు బ్రూమః" కావ్యము దశరూపకాత్మకమె. అందు భాష, వృత్తి, కాకువు, నైపథ్యము మొదలగునవి సముచిత గుంభనము కల్గివె రసవత్తనాపా దింప గలవు. సర్గబంధాత్మక మయిన కావ్యములో స్త్రీలును సంస్కృ తోక్తులు కలవారుగ నుండుట శక్తిరహితుని కావ్యక్రియ యసి యన రాదు. సర్గ బంధౌచిత్యము ననుసరించి యిది స్వమాత్రమున హృద్య మని న్యాయ్యభావనము చేయవచ్చును. అప్పుడనౌచిత్య మేమాత్ర మవభాసింపదు. సందర్భ సముచితము లయిన దశరూపకముల సంధి సంధ్యాది సంఘటనమును సర్గబంధానుగతముగ సంధానించినపుడు దశరూపార్థమయిన నాట్య ముల్లసిల్లును. అది నాట్య తనువు. హృదయ సంవాదము నందలి తారతమ్యము ననుసరించి శ్రోతృ ప్రతి పత్తృ స్ఫురణ ముండును. ఆ స్ఫురణము స్ఫుటము కావచ్చును. అస్ఫుటము కావచ్చును. ఇట్టిది యతి విచిత్రముగ నుండును. సహృద యులు కొందరు స్వభావముననె నిర్మల ముకుర హృదయు లగుదురు. వారెన్నడును సంసారోచితము లయిన క్రోధ మోహాభిలాషాదులకు పరవశము లయిన మనసులు కలవారు కాజాలరు. వారల కట్టి దశ రూపకాకర్ణన సమయమున గూడ నాట్య లక్షణమయిన రస సంచ యము స్ఫుటముగనె యవభాసించును. సాధారణీకృతమయిన రస నాత్మకమయిన చర్వణ వారిసొత్తు. ఆ చర్వణమున రస సంచయమును వారు సాక్షాత్కరించు కొందురు. ఇట్లు కాజాలని వారు ప్రత్యక్షోచిత మయిన యట్టి చర్వణా లాభమునకై నటాది ప్రక్రియ నభిలషింతురు.

వారి వారి క్రోధ శోకాది సంకటమగు హృదయ గ్రంథి భంజనమునకై ముని గీతాది ప్రక్రియ నిర్మించినాడు. "సర్వానుగ్రాహకం శాస్త్రం" అని కదా ! న్యాయము. రసములు నాట్యముననె కాని లోకమున లేవన్నది నిశ్చితార్థము. కావ్యమును నాట్యమె. కావ్యమున రస మున్నది. ఆస్వాద మున్నది. కావుననె నటునందు రసము లేదు. "కుత్ర తత్ర్విః?" "విస్మృతిశీలో న బోధ్యతే" రస మెచ్చట నున్నది ? మరచి పోవువాని నెట్లు బోధింతుము ! రసము దేశ- కాల- ప్రమాతృ- భేదా నియంత్రితమని చెప్పనే చెప్పితిమి. ఇక రసాశ్రయ విషయమున నాశంక యేల ?

అయిననటునం దాస్వాదనోపాయమేది? యని యడుగుదు. అవును. నటున కాస్వాదనోపాయ మేమున్నది? ఆతడు కేవలము పాత్రము మాత్రము. పాయసాస్వాదము పాత్రమున కెట్లుండును ? పాత్రము పాయసాస్వాదన కుపాయమగును. నటునకు రసభావ యోగము లేదు. ఉన్నచో మరణాదులలో తత్త్వావేశ ముండు నన వలయును. లయాది భంగమును గలుగును. నటునందు రస భావ యోగ మున్నదని తలచుట భ్రమ. రసభావములు వాసనా వేశ వశ మున నటునందుండునని యనుసంధి బలమున నాతడు లయా ద్యను రణ మొనర్చునని కొందరందురు. నటుని యభినివేశ మట్లని పించును. ఆతడు పాత్రలీనుడయి సామాజికులకు తాదాత్మ్యాభిమాన ముత్పాదించును. ఇట్లు నటోపయోగము భావించుట సముచితము. ప్రతిశీర్షము మకుటము చిత్రపుస్తాదికము సర్వము నాట్యములోని యర్థ భాగాభిష్యందము. సర్గబంధాదికము శబ్దభాగాభిష్యందము. ఈ యంశము హృదయ సంవాది యర్థమును వితతము చేయుటలో స్పష్టము కాగలదు. కొందరిట్లు భావింతురు. అభినయాది సామాగ్రీ మయముగా బహిర్దృశ్యమానమగు నాట్యము నట ధర్మ కర్మ రూప మని యాశయ పడి నాట్యమువలన రసములు కలుగునని యందురు. నాట్యమె రసమని నిరుక్తమయిన యర్థమె సుశ్లిష్టము. ఇవి నాట్య రసములు స్మృతములని యనుట సంప్రదాయావిచ్ఛేదము సూచిం చును. + + + రసము రత్యాద్యనుకరణ రూపమని యనువారు

భావించునది యొకటి కలదు. శోకము సుఖహేతు వెట్లగునని వారు చోదనము చేయుదురు. నాట్యగతముల శోక విశేషము కలదని పరిహారమును పలుకుదురు. వారిచోద్యము హృదయ గ్రాహి కాదు. ప్రతీయమాన శోకము ప్రత్యేతయగు వాని స్వాత్మలో దుఃఖ మాధానించునని నియమమా? శత్రు దుఃఖమున ప్రహర్షమె కలుగును. అన్య దుఃఖమున మధ్యస్థతయె కలుగును. భావపర్యంత మవి వస్తుస్వభావ మాత్రముననె యుండుట శోక తంత్ర మయినందున పైమత మమతము. మా మతమిది. సంవేదనమె యానంద ఘనమాస్వాద్య మగును. సంవేదనము నందు దుఃఖాశంక లేశ మాత్రమేని లేదు. ఆ సంవేదన చిత్రతా కరణమున నెన్నియో సహకరించును. రతి శోకాది వాసనా వ్యాపార మంతయు సంవేదనము చిత్రీకరించును. అభినయాది వ్యాపారము సంవి దుద్బోధనమున రతిశోకా ద్యుల్లాసమున సమర్థము. ఇది రసతత్త్వము. దీని సంశోధనమె యిటుపై జరుగును. చోద్యముఖమున శోధనము సముచితమని ముని సంభావనము. చోద్యమిందు త్రివిధము.

రస సంశోధనము

౧. రసములనుండి భావములు నిష్పన్నము లగును.

౨. భావముల వలన రసములు నిష్పన్నము లగును.

౩. పరస్పర సంబంధమున రస భావములు నిష్పన్నము లగును.

వీనినె ప్రకారాంతరమున ప్రశ్న త్రయముగా భావింప దగును.

౧. రసముల వలన భావము లుదయించునా?

౨. ఇందు విపర్యయమె యభిమతమా?

౩. అన్యోన్య జనకతయె సమ్మతమా?

ఈ మూడు పక్షముల సమీక్షానంతరము తత్త దభిప్రాయ వైచిత్ర్యమున మూడు పక్షములు నెట్లో యంగీకృతము లగును.

౨౩౮. "అత్రాహ — కిం రసేభ్యో భావానా మభినిర్వృతిః?
ఉతాహో! భావేభ్యో రసానామితి?
ఉచ్యతే; కేషాంచిన్మతం, పరస్పర సంబంధా దేషామభినిష్పత్తి రితి
తన్న. కస్మాత్? దృశ్యతేహి; భావేభ్యో రసానా మభినిర్వృతిః
నతు రసేభ్యో భావానా మభినిర్వృతి రితి —"

ఇందు పక్షత్రయ మున్నది. ఆద్య ద్వయము కాదని మూడవ దని స్థాపించుట యిందు గోచరించును. దీని భావ మిది. నర్తకుడు రసచిత్తుడై ప్రయోగ మారంభించును. భావములు ప్రకటించును. అట్లు సామాజికులు గుర్తింతురు. కరుణము వలన శోకము కలుగుట యున్నది. కరుణ రసము శోక భావ ముత్పాదించినట్లే కదా! ఇక నా శోకమున విభావాద్యుపచిత స్వభావుడయిన వానిలో కరుణ ముప్పతిల్లు చున్నది. కాన రసమున భావమా? భావమున రసమా? యను సందేహము కలుగును. కావుననె కాలభేదమున పరస్పరము జన్మ యున్నదని తృతీయ పక్ష ముత్థిత మగును. ఈ పక్షత్రయోదయములో వేరొక నిదానము నూహ్యము కా గలదు. నటునందే యపూర్వ భావమున్నది. రామునందే యది యున్నది. ఆ భావమున నుపచయ మున్న రసము. కాకున్న భావము. ఈ విధానము యుక్తముగ లేదు. రస స్వరూప మీ విధమున నుండుట యంగీకృతము కాదు. ఈ చెప్పనదియు సంగతము కాదు. అనుకార్యులయిన రామాదులందు భావము గోచరించును. అనుకర్త రసము సంభావించును. ఇట్టిదిది లోకప్రకృతి. ఇది నాట్యాచార్యున కభీష్ట మయిన శిష్టరీతి. ఈ రీతి భావనమున రామునటులందున్న విధానమును సామాజికుడు సంభావించును. అని రసభావములు పరస్పరము జన్మకలవి యగుటయు సంగత మగునని శ్రీ శంకుకు డనెను. ఇది యుక్తము కాదు. సామాజికుడనుకార్యానుకర్తృ విభాగ మేమాత్రము భావింపడు. ఆతని ప్రత్యయమె వేరు. అది లోకాతిక్రాంతము. రస విషయమున ననుకరణ వాదము పూర్వమె దూషిత మయినది. కావున నిచటి పక్షత్రయమును మొదట మేము నిరూపించిన విధముననె పరిగ్రాహ్యము. రసముల వలన భావములు కలుగునా? భావముల వలననె రసములు కలుగునా? ఆహా! అన్యోన్య జనకత సమ్మతమా? ఈ మూడు పక్షములె యభ్యుపగతములు. విభావాదుల వలన రసనిష్పత్తి యని భరత సూత్రమున నున్నది. కావుననె ద్వితీయ పక్ష ముత్థానము పొందినది. లోకమున విభావానుభావము లనునవి యేవియు లేవు గదా! లోకమున నవి హేతు కార్యావస్థామాత్రముననె యుండును కదా! విభావాదుల వలన రసనిష్పత్తి నేల యంగీకరించిరి? హేతు

కార్యావస్థామాత్రములుగ నుండునవియె రసనోపయోగులై విభావాది రూపమున పరిగణితము లగునని రస ప్రసాదమున విభావాది భావము లుపపన్నములగుట యంగీకరించిన వేరొక యాపత్తి వాటిల్లును. విభావాది ప్రసాదమున రసమను ప్రాగ్వచనము భావించి రస ప్రసవముగా విభావాది రూపత్వ మంగీకరింప పరస్పరాశ్రయ దోషము కలుగును. ఇతరేత రాశ్రయములు పదార్థ సమర్పకములు సంతర్పకములు కాజాలవు. ఈ ప్రశ్నోత్తరము కూడ ప్రకృతము భావింపదగి యున్నది. ఇప్పటికిది పక్షత్రయ భావార్థము.

"తన్న" ఇత్యాది గ్రంథము పక్షత్రయ సమాధానాత్మకము. పై చెప్పిన పక్షార్థ ముచితము కాదు. ఏల? భావముల నుండి రసము లభినిర్వృత్తము లగుట లోక గోచర మగుచున్నదే కాని, రసములనుండి భావము లభినిర్వృత్తములగుట గోచరము కాదు. ప్రతీతి పథమున భాసించు ప్రమదాదులు రసాస్వాద మాపాదించుట యిదివరలో నిరూపితము. కావున రసముల వలన భావములు కలుగు ననరాదు. భావ శబ్దార్థమును పర్యాలోచనము చేసినచో నీ యర్థమె విశదము కాగలదు. ఈ విషయమున నీ శ్లోకము చిర ప్రసిద్ధముగా నున్నది.

భావరీతి

౨౪౦. నానాభినయ సంబద్ధా న్భావయంతి రసానిమాన్
యస్మాత్తస్మా దమీభావాః విజ్ఞేయా నాట్యయోక్తృభిః

సహృదయ హృదయంగతము లయిన యీ రసములను నానాభినయములతో సమ్యక్ సుబద్ధములగు వానిని సంపాదించి పెట్టును కావున భావము భావ మగును. నాట్య యోగులిట్లు తెలియ వలెను.

౨౪౧. నానాద్రవ్యైః బహువిధైః వ్యంజనం భావ్యతే యథా
ఏవం భావా భావయంతి రసా నభినయైస్సహ

కేవలము భావ శబ్దమె ప్రవృత్తి నిమిత్త మనుట కాదు. అంతమాత్రమె యయిన నేమియు చెప్పినట్లు కాదు. ఇట్లు ప్రకృతమున యోజనము చేసికొన వలయును. బహు విధములగు నానా ద్రవ్యములచే వ్యంజనము భావిత మగును. "వ్యజ్యతే ఇతి వ్యంజనం" అనుపానాదిక మిచట వ్యంజనము. రసమిచట వ్యంజన మనుట సమ్య

తము. అట్లే బహువిధాభినయములచే భావములు రసముల భావింప జేయును. కావున రసమెన్నడు భావహీనము కాదు. "న భావ హీనో౽స్తి రసః" రసము భావములనుండి కలుగు ననుపక్షమె సము చితముగ భావనీయము.

ఈ యంశమున చోద్యవాదులు స్వాశయోన్మీలనము చేయ వచ్చును. "న భావో రసవర్జితః" భావ మేదేని కాని రసవర్జితముగ నుండనే యుండదు. లోకమున హేతుకార్య వ్యవహారమె కాని విభా వాది వ్యవహార మేదియు లేదు. విభావ మనుభావమను భావము లందలి వ్యవహార భావము రస ముఖము. కావున "న భావో రస వర్జితః", చోద్యమిట్లు కలుగగా నికనిది యుత్తర మగును. "పరస్పర కృతా సిద్ధిః తయో రభినయో భవేత్." రస భావముల సిద్ధి పరస్పర కృతము. అభినయ మిట్టిదే యగును. భావమునకు భావత్వము రసా ధీన మగును. రసమున రసత్వ నిష్పత్తి భావాధార మగును. సహృ దయ సామాజికునకు అభినయమున సాక్షాత్కారము సంపన్నము కాగా హేతు కార్యాదులుగా లోక ప్రసిద్ధము లన్నియు నా సాక్షా త్కారమున నుపయోగించునవై విభావాను భావాది వ్యపదేశము పొందును. కాన పరస్పర కృతమగు సిద్ధి భద్ర భవనముగా సంభా వితము కాగలదు. పరస్పరాశ్రయమను దూషణ మీ రూపమున నున్నట్లు గోచరించినది కదా!

౨౪౨. న భావహీనో౽స్తి రసో, న భావో రసవర్జితః
పరస్పర కృతాసిద్ధి స్తయో రభినయో భవేత్

ఇతరేతర సిద్ధి విషయమున నీ దృష్టాంతము చూడుడు!

౨౪౩. వ్యంజనౌషధి సంయోగో యథాన్నం స్వాదుతాం నయేత్
ఏవం భావా రసాశ్చైవ భావయంతి పరస్పరం

వ్యంజనౌషధి సంయోగ మన్నము స్వాదువు చేయునట్లు భావములు రసములు పరస్పరము భావనా భూతములై సిద్ధి కల వగును. వ్యంజన మోషధిని స్వసంబంధమున స్వాదువు రసనీయము చేయును. ఓషధి వ్యంజనమును స్వసంబంధమున స్వాదు వాస్వాద్యము చేయును. దాని స్వాదుత దీని యధీనము. దీని స్వాదుత దాని యధీనము. అట్లే భావ రసము లన్యోన్య భావనము కల వగును. భావములు రసముల

భావింప జేయుట యనగా నిష్పాదింప జేయుట యని భావము. రసములు భావములను భావింప జేయుట యనగా వానిని భావములనుగా నొనర్చుట-భావాది శబ్దములచే వ్యపదేశింప దగిన వానిగా నొనర్చుట యని భావము. "ఏతదుక్తం భవతి" అన్యోన్యాశ్రయ మంతట దోషము కాదు. ఒకచో నొక క్రియలో నన్యోన్యాశ్రయము దోషము. క్రియా భేదమున నది దోషము కాదు. చూడుడు! వ్యంజనాదుల సంబంధ మన్నమున నాహ్లాది రసవత్త నాపాదించును. ఆశ్రయ మయిన యన్నము వ్యంజన సుఖయోగ్యత సంధానించును. కేవల మన్నము స్వాదువు కాదు. కేవలము పచ్చడి రుచిరము కాదు. అన్నము పచ్చడి కలిసి స్వాదుత కూర్చును. ఇదియే భావ రస రహస్యము, భావములచే రస్యమానతయు, రసములచే హేత్వాదులకు విభావాది వ్యపదేశ్యతయు సిద్ధ మగుచున్నది. పటోద్దేశమున తంతువులు పటకారణ మనదగి యున్నవి. తంతూద్దేశమున పటము కార్య మగును. వీని యందు పరస్పర సిద్ధి యున్నది. అయిన నది దోషము కాదు. అట్లె ప్రకృతము.

౩౮౮. యథా భీజాద్భవేత్ వృక్షః వృక్షా త్పుష్పం ఫలం యథా
తథా మూలం రసాః సర్వే తేభ్యో భావా వ్యవస్థితాః

బీజమున వృక్షము కలుగును. వృక్షమున పుష్పము ఫలము కలుగును. అట్లె రసము సర్వ మూలము. వాని వలన భావములు వ్యవస్థితము లగుచున్నవను సామాన్యార్థము కల యీ శ్లోకార్థము భావించుట కిది హృది ధార్యము. ఈ చెప్పిన పక్షవాదములలో "భావముల వలన రసముల నిష్పత్తి" యను వాద భావము సమ్మత మయినచో ముని "నహి రసాదృతే కశ్చిదప్యర్థః ప్రవర్తతే" రసము లేక ఏ యర్థమును లేదు." అని యేల యనెను? భావములనె మొదటగా నుద్దేశింప లేదేమి? అని యాశంక కలుగ వచ్చును. అప్పుడీ శ్లోకార్థము సమాధి నిచ్చును. బీజము వృక్షమూలముగా నుండును. అట్లె రసములు మూలములు. ఇట్లని ప్రీతి పూర్వక మయిన వ్యుత్పత్తి యందర కుండును. కావ్య పురస్సరమయిన నట వ్యాపార మంతయు కవిగత సాధారణీ భూత సంవిన్మూలముగా నుండును. కవి యందలి యా సంవిత్ పరమార్థతః రసము. సామాజికుడు భావనా వైశద్య

మున సంవిత్ప్రతీతి వశీకృతు డగును. సంవిద్వశమయిన యాతని యనంతర కాలమున గలుగు నావాపోద్ధార బుద్ధిలో విభావాదులు గోచరించును. కావ్యమున నాట్యమున సామాజిక హృదయమున నిదియే రీతినీతి. కాగా కవిగత మగు రసము మూలముగా గణింప దగిన బీజ స్థానీయము. కవి సామాజిక తుల్యుడే. అందుననె శ్రీమ దానంద వర్ధనుడు "శృంగారీచే త్కవిః కావ్యే జాతం రసమయం జగత్" అనినాడు. కావ్యము వృక్ష స్థానీయము. అభినయాది నట వ్యాపార మంతయు పుష్పాది స్థానీయము. సామాజిక రసాస్వాదము ఫల స్థానీయము. కావున విశ్వము రసమయ మయినది. మూలము రసము విశ్వమంతయు రసమయము. ఇక రసేతర మేది? "నహి రసాదృతే కశ్చిదప్యర్థః ప్రవర్తతే" యనినది యిందులకే. మూలము రసము. రస వివర్త మంతయు రసము. రసము మూలమై యింతటి సృష్టి సర్వస్వ మిచ్చినది. అంతయు రసమయ మయినది. ఇచటి యీ విజ్ఞాన వాదములో సత్కార్య వాదము నేకత్వ దర్శన మంతయు గుర్తించి పెకలింప వచ్చును. కాని ప్రకృత ముపయోగింపని ప్రస్తుతలవ సందర్శనము మిథ్యా ప్రయాసము, ఈ ప్రయాస సంశ్రయము మాకు పూర్వశిక్షితము కాదు. అది యట్లుండు గావుత. ఇట కొందరిట్లందురు. భావము బీజము. దాన రసవృక్షము. అది యభినయ కుసుమసుందరము. దాని వలన గలుగు భావ ఫలమును భావుకులు భుజింతురు. అని. ఇది యంతయు ప్రకృత విరుద్ధ వ్యాఖ్య. ఇట్లైయయిన భావమె యుపక్రమ పర్యవసానములం దుండవలెను. అట్లు లేదు. ముని పలుక లేదు. పూర్వము చెప్పినట్లుగా మూడు పక్షము లభిప్రాయ వైచిత్ర్యమున నభ్యుపగతము లయినట్లు భాసించును.

౧. భావముల వలన రసములు గలుగు ననుట విభావాది సంయోగమున రసనిష్పత్తి యని భరతుడనుటచే సామాజిక హృదయం గతము లయిన రసములు విభావాది సంపత్తి సౌభాగ్యమున రసనీయములై రసము లగుచుండుటయను మొదటి పక్షము సంగతము కావచ్చును.

౨. రసముల వలన భావములు గలుగు ననుట. లోకమున

హేతువులుగా కార్యములుగా నుండునవి యలౌకిక కావ్య శరీర గర్భ ప్రవేశమున భావ్యమాన స్వభావములై విభావానుభావాది వ్యపదేశము పొందు చున్నవి. రస మన్నది యున్నందునని విభావనాదిక ముపపన్నము. కాన రస పూర్వకము భావమనుటయు సంగత మగును.

3. పరస్పర సిద్ధి యనుట. వ్యంజన మన్నము నన్నము వ్యంజనము నాస్వాద్యము చేయునట్లు రసభావ సిద్ధి యున్నది. రసముండుటచే భావములకు భావ్యమానత కలిగినది. విభావాదుల వలననె రసములకు రస్యమానత కలిగినది. రసము భావాధీనము. భావము రసాధీనము. ఇట్లీ రసభావములు పరస్పర సిద్ధికములు. అయిన నిత రేతరాశ్రయ మిచట దోషము కాదు. ఇతరేతరాశ్రయ మేక క్రియలో దోష మగును. ఇచటివి విభిన్న క్రియలు. ఇట్లు పరస్పర సిద్ధి సుసంగతము కాగలదు.

ఉత్పత్తి వర్ణ దైవతములు

ఇట్లిప్పటి కుద్దిష్ట విభక్త రసములకు పరీక్షా పరిశుద్ధ మయిన సామాన్య లక్షణము నిరూపిత మయినది. విశేష లక్షణ మిక చెప్ప వలయును. రసముల కుత్పత్తి, వర్ణ, దైవత, నిదర్శనము లున్నవి. వాని నిక వ్యాఖ్యానింప వలెను. సామాన్య లక్షణము చెప్పిన పిమ్మట విశేష లక్షణ కథన మావశ్యకము. ఉత్పత్తి వర్ణ దైవతాదులు విశేష లక్షణాంశ పూరకములు. ఇం దుత్పత్తి యనునది యుత్పాదకముల కుత్పాద్యములకు విశేష లక్షణముగా నుండి వేరు బాటు సూచించును. ఉత్పాదకములలో నుత్పాదకత్వ మనునది యుత్పాద కాంతరములకన్న విలక్షణముగా నుండుట. ఉత్పాద్యము లందలి యుత్పాద్యతయు నుత్పాదకముల వలన గలిగిన విశేషము సూచించును. ** శ్వేతాది వర్ణములు వర్ణములు. వర్ణ దేవతల నిరూపణ మాగమానువిద్ధత్వము సూచించును. ఉత్పత్త్యాదులు నిశ్చయ దర్శనములో నుపాయములుగా నుండును. విభావాదుల యోగమున నిందు వైలక్షణ్య ముదయించుట నిదర్శిత మయినది.

సూచకరసములు

ఆ రసముల యుత్పత్తిలో హేతువులగు సూచకములు నాలుగు రసము లున్నవి. శృంగారము రౌద్రము వీరము బీభత్సము నని. రసములకు సంబంధించిన యుత్పాద్యోత్పాదక ప్రకార మెంత యున్న నది యీ చతుష్టయముననె సంభవించునని నిశ్చిత మగు చున్నది.

> ౨౪౫. శృంగారాద్ధి భవేద్ధాస్యో రౌద్రాత్తు కరుణోరసః
> వీరాచ్చైవాద్భుతోత్పత్తి ర్బీభత్సాచ్చ భయానకః
>
> ౨౪౬. శృంగారానుకృతిర్యాతు సహాస్య ఇతి సంజ్ఞితః
> రౌద్రస్యాపితు యత్కర్మ సజ్ఞేయః కరుణోరసః
>
> ౨౪౭. వీరస్యాపిచ యత్కర్మ సోఽద్భుతః పరికీర్తితః
> బీభత్స దర్శనం యచ్చ భవే త్సతు భయానకః

శృంగారమున హాస్యము కలుగును. రౌద్రమున కరుణ ముదయించును. వీరమున నద్భుత ముత్పన్న మగును. బీభత్సమున భయానకము జనించును. శృంగారానుకరణమునకు హాస్యమని సంజ్ఞ. రౌద్రకర్మ కరుణము. వీరకర్మ యద్భుతము. బీభత్స దర్శనము భయానక మయినది. ఇందు వివృతి నిట్లు గ్రహింప వలెను. శృంగారము రెండు విధముల హేతు వగును. తదాభాస రూపముగ తదనుకార రూపముగ నది హేతు వగును. శృంగారాభాసమున శృంగారము హేతువగుట కలదు కదా! విభావాభాసమున ననుభావాభాసమున వ్యభిచార్యాభాసమున రత్యాభ్యాసము ప్రతీతము కాగా చర్వణాభాస సారముగా శృంగారాభాసము నిష్పన్న మగుచున్నది. శృంగారాభాసము నందుండు రతి కామనాభిలాష మాత్రముగ నుండును కావున నది వ్యభిచారి భావమాత్రమె కాని స్థాయిభావము కాదు. అది స్థాయికల్పముగ భాసించును. తద్వశమున విభావాదు లాభాసరూపము పొందు చున్నవి. రతి యిట్టిపట్టుల స్థాయ్యాభాస మాత్రమె. సీతను కామించు రావణుని హృదయము "సీత నన్నుపేక్షించు చున్నది" అను భావమును స్పృశింపదు. "నేనామెకు శత్రువును. నన్నీమె యుపేక్షించినది" అనెడు భావము నాతని హృద

యను స్పృశించిన రావణాభిమానమె విలీన మగును. "సీత నాయందనురక్త" అను నిశ్చయ భావమాతని కుండుటయు ప్రకృతముననుపయోగము కూర్పదు. కామజ మోహ ప్రాకములో నిది యపేక్షితము కాదు. ఇది యంతయు రంగము చూచి రజతమని భావించుట వంటిది. "శుక్తౌ రూప్యాభాసవత్" రావణు డొకప్పు డిట్లు భావింప వచ్చును. "సీత యను నామ మాకర్షకము. మోహ మంత్రము. విన్నంతనె మనసు సీత లేక క్షణమేని సహింపదు. కామాతురుడనయిన నాకు సీతా ప్రాప్తి సుఖ మెప్పుడు కలుగునో తెలియదు కదా!" ఈ రావణ వాక్యమున నింతలో రత్యాభాసమె నిశ్చయింప వలెను. హాసము స్ఫురించు నన నక్కఱ లేదు. సీత విభావ మనుట రావణుని వయసునకు ప్రకృతికిని విరుద్ధము. చింతా దైన్య మోహాది వ్యభిచారి గణము అశ్రుజాత పరిదేవితా ద్యనుభావ జాతము ననుచితమై యాభాస రూపము పొందు చున్నది. ఇట్లాభాస రూపమై హాస్యమునకు విభావము కావచ్చును. ఇట్లాభాస ప్రకారము శృంగారమున నుండుట సూచిత మయినది. ఇట్లె కరుణాది రసముల యాభాసము లందన్నిట హాస్య ముండుట గుర్తింప వలెను. హాస్య విభావముగా నుండునది యనౌచిత్య ప్రవృత్తి కృతముగా నుండును. అనౌచిత్య మేకమాత్ర రస నియతము కాదు. అన్ని రసముల విభావానుభావాదులలో ననౌచిత్య ముండును. వ్యభిచారి భావములందు ననౌచిత్య వార్త నిట్లే సంభావింప వలెను. కావుననె సంవిత్సతత్త్వ నిపుణులగు చిరంతనులు రసభావ తదాభాస వ్యవహార మంతట ప్రదర్శించిరి. మోక్ష హేతువగునది యయినను ఆభాస రూపమయినచో శాంతాభాస గణనము చేయవలెను. బంధువు కానివాని మరణమున శోకమును నిరూపించిన కరుణము హాస్య రూపమగును. ఇదే విధమున రసము లందంతట నూహ చేసి యాభాస స్వభావము గుర్తింప వలెనని ముని భావము.

ఒకరసము యొక్క ఫలానంతరము ద్వితీయ రస మవశ్యంభావి యగుచున్నది. రౌద్రము చూడుడు. రౌద్రమునకు వధ బంధాదికము ఫలము. వధ బంధాదికము విభావముగా కరుణ మవశ్యము సంభ

వించును. నియమముగా భయానకము కలుగును. శృంగారానంత
రము నియమముగా కరుణము వ్యాపించుట తాపస వత్సరాజాది
నాటకములందు విశదముగ నున్నది. ఇట్టి పట్టులందలి శోకము
బాంధవ్య కృతమని భావించుట సముచితము కాదు. బాంధవ్యము
వలన శోకము కలుగునున్న నియమము లేదు. శృంగార ప్రాణము
లయిన పదముల ప్రయోగించి కవులు కరుణ ప్రలాపములలో నంతట
శృంగారమె జీవితముగా నుండుట స్పష్టము చేసినారు. కుమార
సంభవములోని రతిప్రలాపములలో శృంగారమె కరుణ జీవితమని
స్పష్టము. ఏవం. వీరమున భయానక ముత్పన్న మగును. రసము
రసాంతరమును ఫలముగ జేసి ప్రవర్తించుట కలదు. ఈ వీరమె
యుదాహరణము. మహాపురుషుల యుత్సాహము జగద్విస్మయ ఫలము
ననుసంధించు కొనును. రౌద్ర మట్లుకాదు. అది పర వినాశనమునె
ఫలముగ చేసికొని ప్రవర్తించును. కాని కరుణమును ఫలము చేసికొను
ననరాదు. విదూషక హాసము సర్వ సామాన్యముగ నాయికా హాస
మును ఫలముగ భావించునది యగును. రసము రసాంతరము నాక్షే
పించు (వ్యక్తముచేయు) ననుటలో శృంగార ముదాహరణము.
శృంగారానుకృతి హాస్యమని ప్రకీర్తితము. హాస్య మేవం విభావక
మన్నమాట. పరస్పర ఫలముగా రసాంతరాక్షేప ముండుననుటలో
రౌద్ర ముదాహరణము. రౌద్రమున వధ బంధాదికము ఫలాత్మక
మయిన కర్మ. ఆ కర్మ వలన కరుణ మున్నది. ఈ రౌద్ర కరుణ
ముల మధ్యలో నత్యంతము వ్యవహితమయిన పరంపర పరాకృతము.
వీరఫల మద్భుతమని యనుటచే సమనంతర ఫలముగ రసాంతరాక్షేప
ముండుటలో నుదాహరణము చెప్పినట్లయినది. వీరమునకు సమ్యక్
నికట ఫల మద్భుతము. శృంగారమును వీరమున కనంతర ఫలమగును.
సహాభావమున రసాంతరాక్షేపముండుటలో బీభత్స ముదాహర
ణము. బీభత్సమునకు సంబంధించిన విభావాది దర్శనమున భయానక
మావిర్భవించును. బీభత్స దర్శనము భయానక విభావ మగును. ఈ
యుత్పత్తి హేతువులగునవి యన్నియు యథానుకూలముగ పురుషార్థ
చతుష్కమున వ్యాపించునవి కాగలవు. త దనుకూల మయిన
సౌందర్యాతిశయ ముత్పాదింప గలవు. ఉపరంజకములు కాగలవు.

ఇట్లనుగాములుగా నుండునట్లు రూపకములందు నిబంధించుట సముచితము. రసము లివియె యని పూర్వమంటిమి. రసముల కిట్లు వర్ణ దైవతములు భావింపవలెను.

రసము	వర్ణము	దైవతము
శృంగారము	శ్యామ	విష్ణు
హాస్యము	సిత	ప్రమథ
కరుణము	కపోత	యమ
రౌద్రము	రక్త	రుద్ర
వీరము	గౌర	మహేంద్ర
భయానకము	కృష్ణ	కాలదేవ
బీభత్సము	నీల	మహాకాల
అద్భుతము	పీత	బ్రహ్మ

ఇట్లు రసముల కుత్పత్తి వర్ణ దైవతములు నిరూపితములు. చిత్త భావాస్పదము లయిన రసములకు వర్ణ దైవతములు నిరూపించుట సాభిప్రాయము. వర్ణాభిధానము పూజాదులలో ధ్యానములో నుపయోగించును. వేషధారణ మొనరించు నటులకు ముఖరాగ యోజనమున నుపయోగించు ననియు నందురు. శాంతమద్భుతము స్వచ్ఛము పీతముగా నుండునని శాంతవాదుల పాఠము. తత్తద్రససిద్ధిలో నాయా దేవతల పూజించుట సముచిత సంప్రదాయమని సూచించుట దేవతా నిరూపణ భావము. విష్ణువు కామ దేవుడు. ప్రమథులు భగవన్మహాదేవుని గణముల వారు. క్రీడా పరాయణులు. రుద్రుడు త్రైలోక్య సంహారకర్త. మహాకాలనాథుడు బీభత్స దైవతము. అతడు తద్విభావమగు కంకాలము ధరించును. శ్మశానము సేవించును. మహేంద్రుడు త్రైలోక్య రాజు. దేవేంద్రుడు. బ్రహ్మ యచింత్యాద్భుత స్రష్ట. ఈ వర్ణ దైవతాత్మక విధాన మంతయు నాగమ సిద్ధముగా నున్నది.

లక్షణ నిదర్శనములు

విభావానుభావ వ్యభిచారి సంయుక్తము లయిన రసముల కిక లక్షణ నిదర్శనముల వ్యాఖ్యానింతుము. రసములకు స్థాయిభావముల

గూడ నాభాషింతుము ఇంతవఱకు సర్వరస సాధారణముగ సామాన్య లక్షణ స్వరూపముల నుల్లేఖించితిమి. రసతత్త్వ వివేచనమున కంత మాత్రము చాలదు విశేష లక్షణము నిరూపింప వలెను. విశేషలక్షణము సజాతీయముల నుండి భేదము సూచించును. విజాతీయ వ్యవచ్ఛేదము లేక సజాతీయత కుదురదు. సామాన్య లక్షణము నిరూపించిన యనంతరము విశేష లక్షణము చెప్పవలయును. విశేష రూపములయిన లక్షణములు నిదర్శనములు ప్రత్యేకముగా నిరూపించుట యావశ్యకము. సామాన్య లక్షణమునకు విశేషలక్షణములు నిదర్శనములుగా నుండును. వానియందు సామాన్య లక్షణము నిర్దిష్ట మగును. యోజిత మగును. స్థాయిభావములను వివేచనముతో నిరూపింతు మనుట లోకోత్తర రీతిచే వానియం దాదరము సూచిత మగును.

లోకమున చిత్తవృత్త్యాత్మకము లయిన భావము లున్నవి. అవి యొకప్పుడు స్థాయిభావము లగును. అవి బహు ప్రకారములగు వ్యవసాయముల నిరూపించును. నానా నిబంధనముల నిర్దేశించును. కర్తవ్య ప్రబంధము ప్రబోధించును. అట్టివవి విశ్రాంత్యేకాయతనములై రూప ప్రతిష్ఠములై యుండుట నుపదేశ విధమున నన్వేషింతు మని భావము. యథాయోగము విభావముల నాహరించు కవి నటులు వానికి రసత్వమాపాదింతురు. రస రసనమునకు కవుల నవ దృష్టి యొకటి సవ్యాపారమగును. పరినిష్ఠితార్థముల విషయీకరించు కొని యున్మేషము పొందు విపశ్చి ద్దృష్టి మరియొక టున్నది. ఈ దృష్టి ద్వయమున విశ్వ మనిశము నిర్వర్ణన మొనరింప వలయును. నటనోపజీవులగు నటులకు నవదృక్కు రాదు. వారి దది రసముల రసింపదు. రసోపయోగి విభావాద్యౌచిత్య మిప్పు డుపదేశించి స్థాయిభావముల రసీకరింతుమని లక్షణ ఫలము ప్రదర్శిత మయిన ట్లగును.

న వ ర స ము లు

౧. శృంగారము.

౨౪౮. సుఖప్రాయేష్ట సంపన్న ఋతుమాల్యాది సేవకః
పురుష ప్రమదా యుక్తః శృంగార ఇతి సంజ్ఞితః

౨౪౯. ఋతుమాల్యాలంకారైః ప్రియజన గాంధర్వ కావ్య సేవాభిః
ఉపవనగమన విహారైః శృంగారరసః సముద్భవతి

౨౫౦. నయన వదన ప్రసాధైః స్మిత మధుర వచో ధృతి ప్రమోదైశ్చ
మధురైశ్చాంగవిహారైః తస్యాభినయః ప్రయోక్తవ్యః

ఫలీభూతమయిన కామ మశేష హృదయ సంవాది. కామ ప్రధానము శృంగారము. లోకములో శుచిగా మేధ్యముగా నుజ్జ్వలముగా దర్శనీయముగా నుండునది శృంగారముగా నున్నదని శృంగార పదమున నుపమిత మగుట కలదు. సముజ్జ్వల వేషమువాని జూచి యాతడు "శృంగారి" "శృంగారవాన్" అందురు. వేష ముజ్జ్వలముగ లేనప్పుడు శృంగారపద ప్రయోగమున్న నది యుపచరితము. ముఖ్యముగా రత్యాస్వాద మున్నప్పుడె శృంగార శబ్దము ప్రవర్తించును. గోత్ర మనునది పితృ సంతానమును, కులమన్నది మాతృసంతానము చెప్పును. లోకమున గోత్ర కులాచార ప్రవాహములై నామకరణమను నియమమున నారీ నరుల కాప్తోపదేశ సిద్ధము లయిన నామములు శృంగార భావమునె సూచించు చున్నవి. పురుష సంతానమునకు పితృసంతానానుసారముగా "విష్ణుశర్మ" మొదలగు నామములను, స్త్రీలకు మాతృవంశాను సారమున "కనకప్రభ" "చంద్రప్రభ" మొదలగు నామములను సంకేతముగా నేర్పఱచెదరు. అట్లె రసములకు భావములకు నాట్యాశ్రితము లయిన పదార్థములకును సంప్రదాయాచారోత్పన్నము లాప్తోపదేశ సిద్ధములగు నామముల యేర్పాటున్నది. "శృంగారరసము" అనునది హృద్యోజ్జ్వల వేషాత్మకము. ఆచారసిద్ధమయిన నామము. ఆ శృంగారము స్త్రీ పురుష హేతుక ముత్తమ యువ ప్రకృతిక మగును.

ఉ జ్జ్వ ల త

ఉజ్జ్వల వేషాత్మకమందే శృంగార పద ప్రయోగ మున్నది. ఇం దతిప్రసంగము లేదు. కేవల మాప్తోపదేశమె యిందు నియామకము కాదు. రతి సమాస్వాద్యమగుచో శృంగార మనుట సముచితము. రత్యాస్వాద మొనరించువారు రతి బహుమాన పరుని చూచి "వీడు శృంగారి" యందురు. కేవలము తద్వ్యసనమున నుండు

వాడు రసనాస్వాద దశాకాలమున శృంగారి యనిపించు కొనినను వానియందా శృంగారిత చిర ముండదు. శాస్త్రనిషిద్ధము, సంప్రదాయానుసారి. యజుగుప్సితము, సంస్ఫుటము, మనోహరము, సమాస్వాదోపయోగి యగునదియె శృంగార శబ్ద వాచ్య మగును. సముజ్జ్వల లోకమున శృంగార పద ముపమానముగ ప్రయుక్త మగుటలో నిది నిదానము. "ఉపమీయతే తదుపయోగితయా తథా మీయతే లక్ష్యతే ఇతి యావత్" ప్రకృతమున కుపయోగించు విధమున నది లక్షిత మగును. శృంగార పద వాచ్యమగు ముఖ్యార్థము లేనప్పుడు శృంగార పద ప్రయోగ ముపచరితమని యననే యంటిమి.

రసాదులకు సంబంధించిన నామము లన్నియు నా శాస్త్ర మర్యాదల గుర్తించిన పెద్దల వ్యవహారమున నిరూఢము లయినవి. ప్రాక్తనులయిన బ్రహ్మద్యాప్తులు వీని నిర్మించిరి. ఆ నామము లాచార వ్యవహారమున లోకమున సిద్ధము లయినవి. హృద్య సముజ్జ్వల వేషాత్మకత యిందు హేతువు. లోక వ్యవహారములందున్న శబ్దము లా యా శాస్త్ర సమయ సంకేతముల ననుసరించునవి యయినను వృద్ధ వ్యవహార పరంపరగా లోకమున ప్రసిద్ధములై యుపచార వశమున నితరములందును ప్రయుక్తము లగుట ప్రసిద్ధముగనె యున్నది. చూడుడు! "వీడు సాంఖ్య పురుషుడు. ఇంటిలో సేపనియు చేయడు. నా కాతడు పూర్వరంగ మొనరించినాడు. నాకు మేలయినది." ఈ వ్యవహారమున సాంఖ్యపురుష పూర్వరంగ పదము లిట్లు సిద్ధము లయినవి.

ఉత్తమ యువ ప్రకృతి

శృంగారము స్త్రీ పురుష హేతుక ముత్తమ యువ ప్రకృతికో మనుటలోని భావమిట్లు పరిగ్రాహ్యము. పరస్పరా భిలాష కల స్త్రీ పురుషుల సంభోగాత్మక మయిన లౌకిక రతిని ముందు భావింపవలెను. అందీమె యితని వనిత యని భాసించును. ఆ వనిత యభిలాషమాత్ర సార కామావస్థానవర్తిని. ఇది లౌకిక రతి విశేషము. కావ్యమందలి స్థాయిరూపము దీనికన్న విలక్షణము. ఈ స్థాయి ప్రారంభాది ఫల పర్యంతము వ్యాపించును. పరిపూర్ణ సుఖైక

ఫలముగా భాసించును. ఇది కావ్యరతి. కవి లౌకిక రతి వాసనా నువిద్ధు డయినను నాట్యానుకూలముగా విభావాదుల నాహరించును. రత్యాస్వాదమునకు తగిన విధమున ననుభావముల సంధానించును. ఆస్వాదయిత యగు సహృదయుడును పూర్వ కిఞ్చ్యల్లో కొంతగా దీని యుపయోగము కలవాడగును. ఇక విది నిరుక్తము. రతి క్రీడా సాధ్య మంతయు పరమార్థముగా కామినీ కాముకులదె. వారియందే సుఖము ధారా విశ్రాంత మగును. కవికృతమయిన ఋతు మాల్యాది విషయ సౌందర్యము సంకల్ప సంవేదనాత్మకమై యద్వితీయాన్యోన్య నిమజ్జన సారముగా మీలన స్వరూపమగు పరమభోగ మిచ్చును. అంతటా సంవిన్మాత్రమె ప్రధానము. తదన్యమగు జడమంతయు భోగ్యము. ఆధార భేదమున రతి భేద ముండును గావున రసమొకటియె యెట్లగు నని శంకించుట కేవలము రసతత్వానభిజ్ఞత. రతి యనునది యంతట నేకరూపము. రతిలో నెచ్చటను సంవిదైక వియోగము రానే రాదు. కావుననె శృంగార ముత్తమ యువ ప్రకృతి యనుట. యువకు డుత్త ముడు. యువతి యుత్తమ. ఇట్టి యువ ప్రకృతులె శృంగారాలంబ నము. ఉత్తమ యువ శబ్దమున వారి సంవేదనము వివక్షితము. ఉత్త భౌతిక ధర్మము వివక్షితము కాదు. సంవేదనమె యుత్తమ యువత్వ మనునది యిందలి విశేషము. యువత్వ మవస్థా సూచకముగా వ్యవ హారములో నున్నది. ఆ యువల సమాస్వాద యోగ్యమగు సంవిత్తు శృంగార రసీభావము పొందును. అనుత్తమత్వమున సంవి ద్దార్ఢ్యము సిద్ధింపదు. అయువత్వమున రతి సంపుష్టి కలుగదు. పరస్పరము జీవిత సర్వస్వాభిమాన రూపముగా నా సంవిత్తు వారి చిత్తవృత్తి వ్యాపించి స్మృతి సంక్రామ మిచ్చును. వారి వేషాదికము విభావానుభావా త్మక మగును. రతి స్థాయిని వ్యాపించి వ్యభిచారు లుజ్జ్వలము లగును.

శృం గా ర వి భా గ ము

ఉజ్జ్వలోత్కృష్ట మయిన శృంగారాత్మను విభాగమున వ్యాఖ్యా నించుట సముచితము. ఈ శృంగారమునకు సంభోగము విప్రలంభ మని రెండధిష్ఠానము లున్నవి. వీనియం దవస్థ శృంగార రూపమున భాసిం

-చును. శృంగారమునకివి రెండు భేదము లన్నమాట. ఈ దశాద్వయ మందును తదాస్థా బంధాత్మక మయిన రతి యనుగతముగనె యుండును. ఆ రతియొక్క యాస్వాద్యమాన రూపమె శృంగారము. స్నేహారతి యభోగమున విరహామునందు హ్రాసము పొందునని, యిష్ట వస్తువునందలి యుపచిత రసములై ప్రేమ రాశులగునని మేఘకవి పలికి నాడు. కావుననె సంభోగమున విప్రలంభ సంభావనా భీరుత్వ ముండును. విప్రలంభమున గూడ సంభోగ మనోరాజ్యానువేధ ముండును. ఈ చెప్పినది శృంగార శరీరము. అభిలాషేర్ష్యా ప్రవా సాది దశలు వీనియందె యంతర్భవించును. ఆస్థా బంధాత్మక రతి యున్నప్పుడు అప్పటి భోగమున సంభోగ శృంగారమను వ్యపదేశము కలుగును. కావుననె సాతిశయ చమత్కారము కలుగును. ఉజ్జ్వల వేషము లేకున్న నుత్తమ రతి కలుగు ననుట యశుభాషితము. అను జ్జ్వల వేషమున శృంగార మెట్లు ? అంతట నొకటి యనుట వచనాతి భారము.

సంభోగ శృంగారము

సంభోగ విప్రలంభములలో సంభోగము ఋతువు మాల్యము, అనులేపనము, అలంకారము, ఇష్టజనము, విషయము, వరభవనము, ఉపభోగము, వన గమనము, అనుభవనము, శ్రవణము, దర్శనము, క్రీడ, లీల మొదలగు విభావములచే నుత్పన్న మగును. శృంగారము నందు స్త్రీ పురుషు లిద్దరు పరస్పరము విభావము లగుదురు. ఋతువు మొదలగునవి వారి యుత్తమత్వమున నుపయోగించును. ఉత్తముల కనవసరమున రతి యుదయింపదు. ఋతువనుట వసంతాది ఋతు వులు పరిగ్రాహ్యములు. కామోద్దీపకమగు సమాలంబన మనులేపనము. విదూషకుడు మొదలగు వారిష్టజనముగ నిందుపయోగింతురు. జలావ గాహనాదికమగు లీల యిందు క్రీడ. కేవల మీ చెప్పినవె కాక స్త్రీ పురుషులకు హృద్యము లగునవి శృంగార విభావములె యగును. హృద్యతమ మయిన యీ విషయ సంభార మంతయు పూర్ణముగ నున్నప్పు డుత్తమునకు రతి కలుగును. కావుననె రత్నావల్యాదు లందు హార్మ్య వర్ణనము ఉద్యాన గమనము కామదేవ పూజ వసం-

తము సర్వము సంగృహీత మయినది. సముచిత మయిన యీ సర్వస్వ మంతయు విభావము. ఆలంబన విభావ ముద్దీపన విభావ మనుట కాల్పనికము కావుననె ముని యే విభాగమును చెప్పలేదు. సర్వము విభావ మనుట యుక్తముగ నున్నది. ఒకే రూపకమున నుద్యానర్తు మాల్యాదు లన్నియు నుండుట నొకే రస మవభాసించును. ఐశ్వర్య పూర్ణుడగు నాసి కాత్మీయ సమృద్ధి సంభార సంస్కార వశమున విభావ వర్గము పూర్ణముగనె యుండును, ముక్తకాదులలో వేరుగా నున్నను రస సంవిత్ ఆవిర్భవించును. ఒక్కొకచో ననుత్తముల కపరిపూర్ణోద్దీపనమున గూడ ముఖ్య సౌభాగ్యము సుసంగతము కావున చమత్కార ముదయించును. సౌభాగ్యములేకున్న చమత్కారము లేదు. కవి వీనిని నిబంధించును. నటు డభినయమున సాక్షాత్కార కల్పముగ జేయును. అప్పుడు సామాజికునకు వీతవిఘ్న భోగాత్మకముగా రస ముదయించును. అవ్యవధానమున రసోదయమె యనుభవ కల్పము. గమన క్రియవలె పర్యంతమున రసనాక్రియ నిష్పన్న మగుననుట కాదు. ప్రథమావసరముననె రసనా క్రియ కలుగును. ఇది విభావ సాక్షాత్కారాత్మకము. ప్రథమ కక్ష్యలోనే రసనా గోచర మనదగిన విభావ సాక్షాత్కారము నయన చాతుర్యా ద్యనురాగ ప్రక్రియలచే రసనాభిముఖముగ భాసించును. కాన నాయభినయము లనుభావములై యాభిముఖ్య నయనమ నుభావనమై రసాస్వాదమున సమర్థాచరణ ముద్దీపనమై సహృదయుల కవభాసించును.

శృంగారాభినయము

నయనచాతురీ — భ్రూక్షేప — కటాక్ష సంచార లలిత మధురాంగహార వాక్యాద్యనుభావములచే తదభినయమును ప్రయోగింప వలెనని భరతులు సూచింతురు. ఈ నయన చాతుర్యాదికముచే కాంతా దృష్టిని గుర్తింప వలెను. భ్రూక్షేపమున నొక తారాకర్షలక్షిత మగును. ఇచటి యోజన మిట్లుండును. నయనముల చాతుర్యము, భ్రూక్షేపము కల కటాక్షము, సంచరణమున లలిత మంథర మధుర మనోహరముగ నుండవలయును. అంగముల కర్షణాకర్షణములు ధారణములును స్వకార్య క్రియా కాలమున లలిత సుకుమారములుగ

మధురతములుగ భాసింపవలెను. శ్రవణ సుఖకరము లయిన వాక్యములు నుండవలెను. ఇట్లిందాంగిక వాచికాభినయము లక్షిత మగుచున్నది. ఇంతియె కాక ముఖరాగ పులకాది సాత్త్వికమును పరిగ్రాహ్యము. ఈ నయన చాతుర్యాదిక మనుభావకముగ నుండుటచే తాటస్థ్యము లేదని గుర్తింప వచ్చును. ఈ యభినయము లాభిముఖ్యమిప్పించునవి యగుట స్వాత్మైక విశ్రాంతి లేదనియు గ్రహింప వచ్చును.

వ్యభిచారి వ్యవస్థ

ఆలస్య ముగ్రతాజుగుప్సా వర్జముగా నితరము లన్నియు నిందు వ్యభిచారి భావము లగును. విభావ సమయమునసే రసనీయమై యనుభావావసరమున నవస్థావేశాస్పదమై యుండు రసమునకు వ్యభిచారి భావములు స్వ స్వరూపమును రసనీయముగ చిత్రించు కొనుచు సాతిశయ పరిపోషణము సంపాదింప గలవు: నిర్వేదాదులు సంభోగ శృంగారమున వ్యభిచారులు కాజాలవు. విప్రలంభ కృత శృంగారమును నిర్వేద -గ్లాని -శంకా - అసూయా -శ్రమ -చింతా- ఔత్సుక్య- నిద్రా -సుప్త- స్వప్న -విబోధ- వ్యాధి - ఉన్మాద - అపస్మార- జాడ్య -మరణా ద్యనుభావములచేనభినయింప వలెను. విప్రలంభమునందు దుఃఖమయము లయిన వ్యభిచారు లున్నవి. కాన సంభోగ శృంగారమున నాలస్యాదివ్యతిరిక్తములగు సుఖమయము లయిన ధృత్యాదులు వ్యభిచారులుగా నుండుట సముచితమని సూచిత మగుచున్నది. ఇందు పరస్పరాం శోపజీవనము జీవితము. కావుననె ముని విప్రలంభము ననుద్భిన్నముగనె నిర్దేశించి నాడు. అందువలననె భగవదనుగ్రహ పవిత్ర వాక్కుకల కాళిదాసు సంభోగవిప్రలంభాత్మక వ్యామిశ్ర రసనా సంపత్తికై రమ్య రచనము సారించినాడు. స్వాప్నాంతర్భూతముగ స్వప్నము నిరూపించి స్వకర్మ పూర్వావస్థా వర్ణమున మొనరించినాడు. - - సంభోగదశలో విభావము సన్నిధిలో నుండగా నిద్రాదులుండవు గావున విబోధము వ్యభిచారిభావముగ నుండును. సంభోగమున నొకప్పుడు రతిశ్రమకృత నిద్రాదు లుండ వచ్చును. కాని వాని నిరూపణము రతిలో చిత్రత నాపాదింపదు.

విప్రలంభమునందు నిద్రాదులు చిత్రతాపాదకములగును. రతిభావనచే నిద్రయు నిద్రాభావనచే రతి భావనయు పరస్పరము జాతపోషణములై వైచిత్రి నాపాదింప గలవు. ఉన్మాదాపస్మార వ్యాధుల యంత్యత కుత్సితదశను కావ్యమునగాని ప్రయోగమున గాని నిరూపింపదగదు. వానిని నిరూపించినచో నా దశలో స్వజీవిత నింద యుదయించును. దేహోప భోగ సారమయిన రత్యాత్మకాస్థాబంధమును విచ్ఛిన్న మగును. ఒకప్పుడు మరణమును చెప్పవలసి వచ్చినచో నచిరకాలమున సమాగమము వర్ణింప వలెను. అప్పుడు శోకమున కవస్థితి కలుగదు. "అజరాజు నదీసంగమ తీర్థమున దేహత్యాగమున నప్పుడె యమరత్వము పొంది, మరల నందన వనమున పూర్వావస్థాధిక చతుర యయిన కాంతతో కూడును.—" అని రఘువంశమున నిరూపించు సుకవి కాళిదాసు వాక్యభేదమున గూడ మరణమును జెప్పలేదు. విభావానుభావ సంధానము చూపినాడు. పూర్వార్థమునె సుతరాం ద్యోతింప చేసినాడు. ఈ చెప్పిన వ్యభిచారి భావములును స్వానుభావములచే ననుభావితములై విప్రలంభము ననుభవింప జేయును. కావుననె విప్రలంభమున నిర్వేదాదు లననుభావములని యనుట. కేవలము విప్రలంభానుభావము చెప్పుటయు విప్రలంభమున విడంబనము. ఇచట నన్నిటికి విరహము ఫలము. విరహమునశృంగారమునకు సుష్ఠుపోషణ ముండును. విరహము వినా శృంగారము ప్రయోగమున గాని కావ్యమునగాని హృద్యము కానేరదు. సంభోగ శృంగారమున గూడ ఏకఘన శర్కరాస్వాద స్థానీయతను పరిహరించుటకై కలహ విప్రలంభము హేతువుగా కవులు వైమనస్యమునో గోత్రస్ఖలిత స్పర్ధనో యితరమునో నిబంధింతురు. కామము వామమని వాత్స్యాయనాదు లనిరి. ఈ వ్యభిచారి భావములు విద్యుదున్మేష నిమేష విధమున ప్రకటములై తిరోధానము పొంది వైచిత్ర్య మాపాదింప గలవు. వ్యభిచారులు స్థిరములు కావు. స్థాయిభావమును స్థిరము కాదు. అయినను సంస్కార రూపముగా నుండునని, ధారావాహి సజాతీయ రూపముగా నుండునని స్థాయిభావము స్థిరమని యంటిమి. వ్యభిచారిభావములు క్షణకాలమేని యుండవు. స్వకీయ సంస్కారమును స్థాయి సంస్కారముననె ప్రోషింప జేయును. అట్టి

పెద్దలు సంభావించిరి. కావున వ్యభిచారులందు వేరువేరుగా కొందరు దాహరణమాచూపుట తంత్ర న్యాయానుపాతి కాదు. వ్యభిచారి క్షణ మేని యుండనందున వెంటవెంటనే విచ్ఛిద్య విచ్ఛిద్య వితర్కాంతర ముదయించును. "చలం హి గుణవృత్తం" అని పెద్దలనిరి. ప్రయోగ వైచిత్ర్యమనుసరించి యన్య వైచిత్ర్య సంధాన ముండవచ్చును. వ్యభిచారి నొకటి నిరూపింప మధ్యలో నంతమున నెన్నియేనికలు గును. ఈ విషయ మిక మానెదము గాక.

స్వ రూ ప ప రి శో ధ న ము

వాక్యైక వాక్యమున నవస్థాద్వయ స్ఫూతముగా నిరూపిత మయిన శృంగార స్వరూపము నిక పరిశోధింప వలసి యున్నది. ఒక డిట్లనును. "ఈ శృంగారము రతి ప్రభవమేని కరుణాశ్రయ భావము లేల కలుగు చున్నవి?" అని. ఇందిది యందుము. అననే యంటిమి, "శృంగారము సంభోగ విప్రలంభ కృతము" అని. వైశిక శాస్త్ర కారులు శృంగారము దశావస్థ మనిరి. వేశము = వేశ్యావర్గము. త త్సంభోగాత్మకము త త్ప్రయోజన మయిన శాస్త్రము కామసూ త్రము. కామసూత్రము రచించిన మాన్యు లభిలషితాది మరణాంతా వస్థాదశకమున శృంగారము నిరూపించినారు. కాన చింతాదులు కూడ రతివ్యభిచారు లగునని వారంగీకరించినట్లు విశదమె. రతి రూపము పరస్పరాస్థా బంధాత్మకముగా నుండగా తదంగము లయిన దశావస్థలు విప్రలంభాంగము లగును. రూపక కర్త లట్లే నిరూపిం చిరి. వ్యభిచారుల కన్న భేదము కానరానందున కరుణము విప్రలంభ మున కన్న నెట్లు భిన్నమని శంకింతురు.

కరుణముశాప – క్లేశ – వినిపతితేష్టజన – విభవనాశ – వధ – బంధముల గలుగు నిరపేక్ష స్వభావము. విప్రలంభ కృతమగు శృంగా రము ఔత్సుక్యచింతా సముత్థమయిన సాపేక్ష భావము. కాన కరు ణము వేరు. విప్రలంభము వేరు. శృంగార మిట్లు సర్వ భావ సంయుక్త మగుచున్నది.

అధమ ప్రకృతి యగు వానికి స్థాయి సంయుక్తముగా నుండ నందున విప్రలంభ ముండదు. స్థాయ్యభావమున విభావ సామగ్రీ

వైకల్యము హేతువు. అట్టి వానియందు కరుణమె లబ్ధ ప్రతిష్ఠ మగును. ఉత్తమ ప్రకృతి యగు వానికి గూడ కరుణమున రతి విపరీతమగు శోకమె స్థాయి. కరుణము నిరపేక్ష భావము. రతిలో వలె బంధుజనాది విషయమున నిం దాలంబనాపేక్ష యుండదు. శాపక్లేశమున వినిపతితుడయిన యిష్టజనుని విభవ నాశము కాని వధబంధములు కాని కరుణ సముత్థాన కారణములు. ఉత్తమ ప్రకృతి యగు వానికి ప్రతీకార మొనర్ప శక్యము కాని శాప విధానమున శోకము కలుగును. కాకున్న నుత్సాహ క్రోధాదులె విభావములు కావలసి వచ్చును. కవికులచక్రవర్తి పురూరవునందు శోకశంక లేకుండుటకై యూర్వశీ శాపప్రాప్తి నూపలక్షితము కాకుండునట్లు నిబంధించినాడు. ఇది విభావ స్థాయి విభేదముగా గుర్తింప వలెను. రతి సంబంధము లేని నిర్వేదాదులు నిరపేక్ష శోకముననె కలుగును. కావుననె కరుణము నిరపేక్ష భావమనుట. ఇది యంతయు ప్రసంగమున కరుణ స్వరూపాభిధానము. దీని నిట్లు ప్రకృతమున నాయోజనము చేయ వచ్చును. విప్రలంభ మౌత్సుక్య చింతా సముత్థము. చింతా శబ్ద మిచట నిఖిల నిర్వేదా ద్యుపలక్షకము. ఔత్సుక్య ప్రధానము లయిన చింతాదుల వలన విప్రలంభమునకు విజృంభ మున్నది. కాన సాపేక్ష రతిభావ మున్నచోట ఔత్సుక్య ప్రధానము లయిన చింతాది భావము లుదయించు . చుండును. విప్రలంభమున విభావము కాని స్థాయి కాని సంభోగ సమయ విభావ స్థాయులకన్న భిన్నము కాదు. అది యేకఘన స్వభావమె. ఔత్సుక్య మనునది విషయానుక్ష్యము. విషయము నశించినచో నది సంభవింపదు. ఇన్ని విధముల నీ శృంగారమును పరీక్షింప నది యేకవిధమని నిశ్చిత మగును. ఈ విశిష్ట వివరణ ప్రతిపాదితార్థమునే పై కారికలు నిరూపించు చున్నవి. వాని యర్థ మిట్లు సంగ్రాహ్యము.

శృంగార మనునది సుఖప్రాయేష్ట సంపత్తి కలది. ఋతు మాల్యాది సేవనము కలది. పురుష వనితా యుక్తము నగును. ఋతు మాల్యాలంకారములచే ప్రియజన గాంధర్వ కావ్య సేవనములచే నుపవన గమన విహారములచే శృంగార ముద్భవించును. ఆ శృంగారా

భినయమును నయన వదన ప్రసాదములతో స్మిత మధుర వచో ధృతి ప్రమోదములతో మధురాంగహారములతో ప్రయోగింప వలెను ఇది శృంగార వివేకము.

శృంగార పద్ధతి

శృంగారము పురుష ప్రమదా యుక్త మనుట సాభిప్రాయము. పురుషుడు భోక్త. సంవేదనాత్మకుడు. భోక్తయె స్థాయిసంవిద్రూపుడు. వ్యభిచారిభావములు భోగ స్వభావములు. కాన రతియె పురుషుడు. "శ్రద్ధాదయోఽయం పురుషః" అని పల్కిరి కదా! ప్రమదయు నిట్లె. కాని భోక్తృత్వమున పురుషునకు ప్రాధాన్య మున్నది. ప్రమదకు భోగ్యత్వమె కలదు. ప్రాధాన్య ముండుట వలన పురుషుడు భోగ్యమున పరతంత్రుడు కాడు. అందుననే నాయికాంతర యోగమున్నను పురుషునకు శృంగార హానిలేదు. భోగ్యము పరతంత్రమయినందున నన్య సమ్మేళనములో శృంగార భంగము కలుగునని రసదర్శనము. విషయ సంభార పూర్ణత్వమున గలుగు రతియె సముచితము. నాయికలకు సర్వ సంపన్నత్వమును సావధానముగ కవులు నిరూపించిరి. కాకున్న నుత్తమత్వము కలుగదు. తమ తమ జాతి కులానురూప సంపద లేకపోయినచో రతి పురుషార్థ రూపమున నుపదేశింప దగినదిగా నుండదు. అట్టి రతి ప్రతీతి వైరస్య ముత్పాదించును. కొందరు రసము విషయ సామగ్రీ సంపూర్ణమని భ్రాంతి పొందుదురు. కావ్యార్థీభూత మయిన రసముకన్న భావకుడగు కావ్యార్థ విదునకు భావాంతర ముదయించునని సుఖజనక మగుట కావ్యార్థమె రస మని యనభిజ్ఞు లనుమాటల కర్థము లేదు. విషయ సామగ్రియె రసమని యెన్నడనలేదు. శృంగార విషయమై సూత్రితార్థము పరీక్షించి ప్రతిష్ఠిత మొనర్చితిమి. తదర్థము సుఖ గ్రాహ్యమగుటకు సూత్రార్థము వివరించితిమి. కేవలము సూత్రము పరీక్షయె కాక తద్గ్రాహక కారిక నిరూపించితిమి. త దుత్పత్తి త దభినయము త దనుభూతి త ద్భేద వివేకము త దభిన్న స్వభావము శృంగారమున నింతవఱకు కొన్ని విశద మొనర్చితిమి. ఇది శృంగార పద్ధతి.

౨. హాస్యము.

హాస్యమను రసము హాస స్థాయిభావాత్మకము. ఇచటి యాత్మ శబ్దార్థ మిట్లుండును. శృంగారమందలి రతి యాస్వాదనమను ప్రతీతి కలుగజేసి యా రతి రూపముననె యుండదు. అచటి విభావాదుల సాధారణ్యమట్టిది. హాసములోని యాస్వాదము వికృత వేషాదుల లోకవృత్తమున సామాజికులకు హాసహేతు వగును. విభావ సాధారణ్య ద్వారమున హాసైక స్వభావముగనె యుండును. హాసాత్మక రసనా స్వభావముగనె యుండును. హాసమె యచట చర్వణీయ మగును. రతి శోకము లిట్లుండవు. అవి హాస జాతీయములు కావు. రతి శోకములు విలక్షణ సంవి దాస్వాదము కలవై ధారా రూప సుఖ దుఃఖ రూపమున నుండును. నిస్సాధారణాత్మీయత్వ నియమ బలమున నుత్పన్నము లగుట యున్నందునని ముని వానికి స్థాయిభావ ప్రభవ విశేషము చెప్పినాడు. ఇతరము లందు విభావమున సాధారణ్య సంభావన మున్నందున "తదాత్మక" మని యనవలసి వచ్చినది. హాస్యము వికృత పరవేషాలంకార – ధార్ష్ట్య – లౌల్య – కుహకాసత్ప్రలాప – వ్యంగదర్శన – దోషోదాహరణాది విభావములచే నుత్పన్న మగును. ఇందలి వేషము కేశాది రచన. హార కేయూర కటకాదిక మలంకారము. ఈ రెండును వికృతములుగా నుండవలెను. దేశ కాల వయోఽవస్థా విపరీతములుగ నవి యున్న హాస్యమునకు విభావ మగును. కాన రసము లన్నియు హాస్యమున నంతర్భూతము లగుట సూచితము. విదూషకు డేదేని వికృత వేష విధానమున హాస్యాభాసము రూపించు వాడగును. పరవేషాలంకారము లనుట పరునకు సంబంధించిన వేషా లంకారములని భావము. ఇతరుల వేషాలంకారము ననుకరించి ప్రదర్శించిన హాసము పుట్టింప గలవు. ధార్ష్ట్యము= నిర్లజ్జత. లౌల్యము= విషయములం దనియత ప్రవృత్తి. కుహకము= బాలుర నవ్వించుటకై కక్ష గ్రీవాదుల స్పృశించుట. వ్యంగము= అంగవిలోపము. చట్టిముక్కు మొదలగునది. దోషము = ఆ స్వభావములు లేకపోయిన నున్నట్లుగా భయాదుల నకార్య కరణాదుల వికృత వేషాదుల వర్ణించుట. ఇట్టివన్నియు హాస్యమున విభావములు.

ఓష్ఠ నాసా కపోల స్పందనములచే, దృష్టి వ్యాకోచాకుంచనములచే, స్వేదాస్యరాగ పార్శ్వ గ్రహణాదులచే హాస్యాభినయము ప్రయోగింప వలెను. స్పందనాకుంచనాదు లిందనుభావములు. అవహిత్థ - ఆలస్య - తంద్ర - నిద్ర - స్వప్న - ప్రబోధాసూయాదు లిందు వ్యభిచారి భావములు. ఈ చెప్పిన విభావానుభావ వ్యభిచారులను ప్రకృతి త్రయ భేదమున యథా యోగముగ యోజనము చేయవలెను.

ఆత్మస్థము, పరస్థము. అని హాస్యము రెండు విధములు. తానే హసించిన యాత్మస్థమని, యితరుని హసింప జేసిన పరస్థమని భావము. "ఆత్మగతము లయిన వికృత వేషాది విభావములచే విదూషకుడు తానే హాసము కలవాడగును. అది యాతని కాత్మస్థము. ఆతడు వానిచే పట్టపు దేవిని నవ్వించును. అది యామెకు పరస్థము." అని కొందరనుట యసంగతము. ఇట్లే యయిన విభావములకే యాత్మస్థత్వ విభాగము చెప్పినట్లగును. హాసమునకు చెప్పినట్లు కాదు. కించ, స్వామిశోక మనుజీవులకు శోక మాపాదించుట యున్నది కావున సర్వరసములందును పరస్థత యుండు ననవలసి వచ్చును. రాజులందు స్వయంభూ రూపమున వ్యక్తమయిన క్రోధము గంభీరుడయిన ప్రభువునకు పరిజనులకు పరస్థము కావలసి వచ్చును. కావున నీ చెప్పునది యిచటి తత్త్వము. ఒకడు నవ్వునప్పుడు వానిని చూచి వేరొకడు తాను విభావములను గాంచక పోయినను నవ్వుట లోకమున గోచరమగుచున్నది. ఒక్కొక్కచోట విభావాదుల గుర్తించినను గాంభీర్యమున నవ్వక పోవుట యున్నది. అట్లు నవ్వని వారు కూడ పరకీయ హాస మవలోకించి యా క్షణమున హాస విశేషము కలవారగుట లోక స్వభావముగనే యున్నది. అమ్ల దాడిమాది. రసాస్వాదము సంక్రమణ స్వభావ మగుట సర్వ ప్రసిద్ధము. ఒకరు దాడిమా స్వాదము చేయునప్పుడు వేరొకరికి దంతోదక వికారము కలుగును. ఇదియె సంక్రమణ స్వభావ తత్త్వము. హాసమును సంక్రమణ స్వభావము. సంక్రమణ శీలునందు సంక్రమించును. ఆత్మస్థ పరస్థ విశేషము నిట్లె గుర్తించుట నిశ్చయించుట సముచితము.

హాస విషయమున నానువంశ్యము లయిన యార్య లివిగో!

౨౫౧. "విపరీతాలంకారైః వికృతాచారాభిధాన వేషైశ్చ
వికృతై రంగవికారైః హసతీతి రసః స్మృతో హస్యః

౨౫౨. వికృతాచారై ర్వాక్యై రంగవికారైశ్చ వికృత వేషైశ్చ
హాసయతి జనం యస్మా త్తస్మాత్ జ్ఞేయో రసో హాస్యః"

విపరీతాలంకారముచే వికృతాచారములచే వికృత శబ్దములచే వికృత వేషములచే వికృతాంగ వికారములచే లోకము హాసించును గావున హాస్యము రసమయినది. వికృతాచారములు వికృతవాక్యములు అంగ వికారములు వికృత వేషములు హాస ముత్పాదింప జేయును. గావున హాస్యము రసమగునని తెలియ వలెను.

౨౫౩. స్త్రీ నీచ ప్రకృతావేవ భూయిష్ఠం దృశ్యతే రసః
షడ్భేదాశ్చాస్య విజ్ఞేయాస్తాంశ్చ వక్ష్యామ్యహం పునః

౨౫౪. స్మిత మథ హసితం విహసిత ముపహసితం చాపహసితమతిహసితం
ద్వౌ ద్వౌ భేదౌ స్యాతా ముత్తమ మధ్య మాధమ ప్రకృతౌ

ఈ హాస్యరసము స్త్రీలలో నధికముగా గోచరించు చున్నది. నీచ ప్రకృతు లందధికముగ భాసించుచున్నది. హాస్యమున కారు భేదము లున్నవి. వాని చెప్పెదము స్మితము, హసితము, విహసితము, ఉపహసితము, అపహసితము, అతిహసితము. అని వాని పేర్లు. ఉత్తమ ప్రకృతి, మధ్యమ ప్రకృతి, అధమ ప్రకృతులలో ని యారును రెండు రెండు భేదములుగా గోచరించును. అందు స్మిత హసితములు జ్యేష్ఠులకు గలుగును. విహసితోపహసితములు మధ్యములకు గలుగును. అపహసితాతిహసితము లధములకు గలుగును. జ్యేష్ఠాదులందు రెండు రెండుండు ననుట యథాక్రమముగ విభావ తారతమ్యము ననుసరించిన విధానము తెల్పునని కొందరు భావించిరి. అదియుక్తము కాదు. అట్లే యయిన సింక ననేక భేదములు కలుగ వలసి యుండును. కాన సంక్రమణాభిప్రాయముననె వీని భావించుట సముచితము. స్మిత ముత్తమ ప్రకృతిలో నుండును. అది యుత్తమ ప్రకృతిలో సంక్రమించిన హసిత మగును. ఇట్లె విహసితము సంక్రమింప నుపహసిత మగును. అపహసితము సంక్రమింప నతిహసిత మగును. ఇట్లె భావ కథన ముచితము. కావుననె హాసము

త్రవస్థమని మున్ముందనుట సంగత మగును. హాస మారు విధము లగుట వేఱువిధమున నుపపన్నము చేసికొన వచ్చును. స్మితములోని యాపత్తి తగ్గినచో హసిత మగును. హసిత మధిక మయిన విహసిత మగును. విహసితము పరస్పర సమీపగతము కాగా నుపహసిత మగును: ఉపహసితము పెదబట్టి నపహసిత మగును. అపహసితము మితిమీరి యతిహసిత మగును. ఇట్లువీనిలో నుపసర్గ భేదమున నర్థభేద మూహ్యము.

౨౫౫. ఈషద్వికసితై ర్గండైః కటాక్షైః సౌష్ఠవాన్వితైః
అలక్షిత ద్విజం ధీర ముత్తమానాం స్మితం భవేత్

౨౫౬. ఉత్ఫుల్లానన నేత్రంతు గండై ర్వికసితై రథ
కించి ల్లక్షిత దంతంచ హసితం తద్విధీయతే

ఉత్తములకు సంబంధించిన స్మితహసితముల స్వరూప మిందున్నది. గండస్థలములు కొంతగా వికసించి యుండుట కటాక్షములు సౌష్ఠవము కలిగియుండుట, పండ్లు కనపడకుండ నుండుట ధీరముగా నుండుటలతో నుత్తముల స్మిత ముండును. హసితమునందు ముఖనేత్రములు విప్పారి యుత్ఫుల్లములుగా నుండును. గండములు వికసితమ్ములై యుండును. దంతములు కొంతగా నుపలక్షితము లగును. ఇది హసిత విధానము.

౨౫౭. ఆకుంచితాక్షి గండం యత్ సస్వనం మధురం తథా
కాలాగతం సాస్యరాగం తద్వై విహసితం భవేత్.

౨౫౮. ఉత్ఫుల్ల నాసికం యత్తు జిహ్మ దృష్టి నిరీక్షితం
నికుంచితాంసక శిర స్తచ్చో పహసితం భవేత్.

ఇందు మధ్యములకు సంబంధించిన విహసితో పహసితము లున్నవి. విహసితము నందు నేత్రములు కపోలములు నాకుంచితమ్ములై యుండును. మధురమగు స్వరము కూడియుండును. తత్కాల సమాగతమయిన ముఖరాగ ముండును. ఇట్టి దానిని విహసిత మందురు. ఉపహసితము నందు ముక్కువిప్పారును. కన్నుల చూపు కుంచితమై ముడుచు కొనినట్లు వంకరగా నుండును. భుజములు శిరము వంచు కొని పోవును. ఇది యుపహసిత విధానము.

౨౫౯. అస్థాన హసితం యత్తు సాస్రు నేత్రం తదైవచ
ఉత్కంపితాంసక శిర స్తచ్చా పహసితం భవేత్.

౨౬౦. సంరబ్ధ సాస్రు నేత్రంచ విక్రుష్ట స్వర ముద్ధతం
కరోపగూఢ పార్శ్వంచ తచ్చా తిహసితం భవేత్.

ఇందధమములకు సంబంధించిన యపహసితా తిహసితముల స్వరూప మున్నది. అపహసితము నందలి హాస మస్థాన ప్రవృత్తమగును. కాలముకాని కాలమున ననగా నేడువవలసిన సమయమున హసిత ముండును. కండ్లనిండ నీరుండును. భుజములు శిర ముత్కంపముతో నుండును. ఇది యపహసిత స్వరూపము. అతిహసితమునందు నేత్రము లశ్రువుల కూడి యుండును. సంరంభముతో నుండును. శ్రవణకటువు నుద్ధతమయిన స్వరముండును. నవ్వు మానవుడు చేతులతో పార్శ్వములపట్టుకొనవలసి వచ్చును. ఇట్టి దతిహసితము. రూపకములందు కార్యోత్పన్నము లయిన హాస్య స్థానములను పరిశీలించి యుత్తమ మధ్య మాధమములకు తగినట్లుగా నీ హాస రీతులను వినియోగింప వలెను.

౨౬౧. ఇత్యేషన్వనముత్థ స్తథా వరసముత్థశ్చ విజ్ఞేయః
ద్వివిధః త్రిప్రకృతి గతః త్ర్యవ్యస్థభావో రసో హాస్యః

హాస్య రస మిట్లు స్వ సముత్థముపరసముత్థము నని తెలియ వలయును. అసంక్రాంతము లయిన స్మిత విహసితా పహసితములు పర సముత్థములు. సంక్రాంతము లయిన హసితో పహసితా తిహసితములు స్వ సముత్థములు. హసితాది రూపమున సంక్రమణ ముండుటబట్టి యుత్తమ ప్రకృతిలో స్మితాది రూపముగా నుండునని గ్రహించునది. రతి క్రోధ శోకాదులకు సంక్రమణ ముండదని పూర్వమె చెప్పితిమి. వాని యందలి విభావ మొక్క సమయముననె త చ్చిత్తవృత్తి మయ పురుషునందు విభావత్వము పొందును. అంతియె కాని యా విభావము లాతని చిత్తవృత్తి ననుసరించి సంక్రమింపవు. స్వపర సముత్థముగా ద్వివిధ మయిన హాస్య ముత్తమ మధ్యమాధమ ప్రకృతి ననుసరించిన దగుట త్రి ప్రకృతిక మగును. స్మితాది భేదమున త్ర్యవస్థ భావము నగును. ఇది హాస్య రసము.

3. క రు ణ ర స ము.

అవసర సంప్రాప్త మయిన కరుణ రసము నిక వ్యాఖ్యానింతుము. కరుణమను రసము శోకస్థాయిభావ ప్రభవము. అది శాప క్లేశ వినిపతి తేష్టజన విప్రయోగ విభవనాశ వధ బంధ విద్ర వోప ఘాత వ్యసన సంయోగాది విభావములచే గలుగును. అశ్రుపాత పరిదేవన ముఖశోషణ వైవర్ణ్య స్రస్తగాత్రతా నిశ్వాస స్మృతిలోపాద్యనుభావములచే త దభినయమును ప్రయోగింప వలయును. నిర్వేద గ్లాని చిం తౌత్సుక్య వేగ భ్రమ మోహ శ్రమ భయ విషాద దైన్య వ్యాధి జడ తోన్మాదా పస్మార త్రాసా లస్య మరణ స్తంభ వేపథు వైవర్ణ్యాశ్రు స్వర భేదాదులు హాస్యమున వ్యభిచారులుగా నుండును.

ఇందును స్థాయిభావ ప్రభవ మనుటను శృంగారము నందువలె గ్రహింప వలెను. శాపము నిందు గ్రహించుటచే ప్రతీకార మొనరింప శక్యము కానివానిని గ్రహింప వచ్చునని సూచితము. శాపక్లేశమున పతితు డయిన యిష్టజనుని విప్రయోగాదులిందు పరిగ్రాహ్యములు. విద్రవ మనునది దేశమునుండి యుచ్చాటనము. అది విప్రయోగమున గూడ నుండును. ఉపఘాత మగ్న్యాదులవలన మరణము. అగ్న్యాది కృతము విద్రవమని చోరాది కృత ముపఘాతమని యనుట యుక్తము కాదు. విభవ నాశాదులు స్వాత్మ గతములై యున్న నుత్తమ ప్రకృతి యగువానికి శోక మాపాదింప నేరవు. మధ్యమాధమ ప్రకృతులకు శోక మాపాదింప గలవు. ఆత్మోపాలంభము దైవోపాలంభ ముపాలంభముగా పరిగ్రాహ్యము. అనుభావములందలి నిశ్వాస పదమున త దనంతరము గలుగు నూర్ధ్వ శ్వాసన రూపమయిన యుచ్ఛ్వాసము కూడ స ముపలక్షిత మగును. స్మృతిలోప పదమున స్తంభ ప్రలయములు లక్షితము లగును. ఇందలి వైవర్ణ మశ్రువు స్వర భేదమనునవి బహి రుద్భిన్న స్వభావములయిన చిత్తవృత్తి స్వరూపములె. వక్త లిట్లందురు. "ఈతని కంఠ మశ్రు పూర్ణము. కంటిలో నీరు గానరాదు." అని. ఈ యశ్రు ప్రభృతులు వ్యభిచారిత్వా భినేయ త్వోపజీవనమునకై మధ్యలో నిర్దిష్టత్వము లయినవి. ఇష్టజనుల విభవ నాశాదికమును విసిగాని

కనిగాని కవులు కరుణ విభావముగా గూర్పవలెనని యిచటి తాత్ప ర్యము. ఈ చెప్పిన యర్థ నిరూపకములుగా నీ యార్య లున్నవి.

> ౭౬౨. "ఇష్టవధ దర్శనాద్వా విప్రియ వచనస్య సంశ్రవా ద్వాపి
> ఏభి ర్భావ విశేషైః కరుణ రసో నామ సంభవతి
>
> ౭౬౩. స స్వన రుదితైః మోహాగమైశ్చ పరిదేవితై ర్విలపితైశ్చ
> అభినేయః కరుణరసో దేహాయాసాభిఘాతైశ్చ"

ఇష్టజనుని వధ దర్శనమున, అప్రియ వచనము వినినందున నిట్టి భావముల కరుణ రసము సంభవించును. సస్వన రుదితములతో మోహము పొందుటలతో ఏడ్పులతో పెడబొబ్బలతో దేహాయాస మొదవించు నభిఘాతములతో నీ కరుణ రసము నభినయింప వలెను. ఇవి యన్నియు బహువచనములతో నిర్దిష్టము లగుటలో నిది తాత్ప ర్యము. ప్రకృతి దేశ కాల దశా హేత్వాది భేదమున నివి యనేక ప్రకారము లగును. వాని నన్నిటి నిచట జ్ఞాపనము చేయుట బహు వచన భావము. మోహ వ్యభిచారి భావమున నితర వ్యభిచారి భావములను గూడ గుర్తింప వచ్చును. పాతన వేష్టనాదికము దేహా యాసము. ఉరస్తాడనాదిక మభిఘాతము. ఈ యనుభావములు యథా సంభవముగా ప్రకృతి భేదము ననుసరించి విభాగింప వలయును.

౪. రౌద్రరసము.

రౌద్రరసము క్రోధ స్థాయిభావాత్మకము. రక్షోదానవోద్ధత మనుష్య ప్రకృతి సంగ్రామ హేతుకము. రౌద్రము క్రోధా ధర్షణా ధిక్షేపా వమానా నృతవచనో పఘాత వాక్పారుష్యా భిద్రోహ మాత్స ర్యాది విభావములచే నుత్పన్న మగును. తాడన పాటన పీడన చ్ఛేదన ప్రహరణాహరణ శస్త్ర సంపాత సంప్రహార రుధిరాకర్షణాది కర్మ లిందుండును. రక్తనయన భ్రుకుటీ కరణా వష్టంభ దంతోష్ఠ పీడన గండస్ఫురణ హస్తాగ్ర నిష్పేషా ద్యనుభావములచే రౌద్రాభి నయమును ప్రయోగింప వలెను.

స్థాయిభావ ప్రభవ మనుట యిందు లేదు. హాస్యములో వలె స్థాయి భావాత్మకత యున్నది. ఇందలి చర్వణ కూడ క్రోధ మయ ముగనె యుండును. అందువలననె క్రోధాత్మకము. ఉద్రిక్తముగా

చంపవలెనని తలచు వా రుద్ధతులు. తద్వేషధారులు నటు లుద్ధతులు. ఉద్ధతుల ప్రకృతి కలవా రుద్ధత ప్రకృతులు. ప్రకృతి యనునది చర్వణోదయ హేతువగు స్వభావము. యుద్ధ హేతుకోద్ధత మానవులయిన భీమసేనాదులందు రుధిర పానాదిక ముండును. రక్షోదానవులు స్వభావ రౌద్రులని కొందరనుట యుక్తము కాదు. భీముడు యుద్ధ నిమిత్తముగా రుధిర పాన మొనర్పలేదు. వేరు నిమిత్తముననె యట్లు చేసినాడు. ఉద్ధత స్వభావు డగుట వలననె యాతడు క్రోధ పరవశుడై యనుచితము కూడ ప్రతిజ్ఞ చేసినాడు. ఆ ప్రతిజ్ఞా నిర్వహణమునకె వేణీకవి నాటకమున భీమునకురాక్షసాధిష్ఠానము నిరూపించినాడు. కావున భీముని వంటి వారందరు స్వభావ క్రోధనులు. వారి ననుకరించు నటులట్టి ప్రకృతి కలవారుగనె నటింతురు. రక్షోదానవోద్ధత మనుష్యులు స్వభావ క్రోధనులు. వారు నుద్దీపన మపేక్షింతురా? అవును. వారు నుద్దీపన మపేక్షింతురు. క్రోధాది విభావములు పర కర్తృకములు. ఆధర్షణము, దారాదులను ఖలీకరించుట. అధిక్షేపము దేశమును జాతిని అభిజనమును విద్యను కర్మలను నిందించుట. అనృత వచన మసత్య కథనము. ఉపఘాతము గ్రహభృత్యాదు లొనరించు నుపమర్దనము. వాక్పారుష్యము చంపుదునని భయపెట్టుట. అభిద్రోహము చంపవలెనన్న తలంపు. మాత్సర్యము గుణములం దసూయ. రాజ్యాపహరణాదికములును రౌద్రమున విభావము లగును. కవి వీనిని విభావముగా వర్ణింప వీనిచే రౌద్ర ముత్పన్న మగును. తాడనాదులు రౌద్ర కర్మలు. రక్త నయనాదులు రౌద్రాను భావములు. వీని వివేకమునకె వేరుగా జెప్పుట. వీనియందను భావ రూపత్వము సమానమె యయినను విశేషమును తెలియ జెప్పుటకై వేరుగా నిరూపించుట యావశ్యక మగుచున్నది. విశేష మిట్లున్నది. తాడన పాటనాది కర్మలను వచన మాత్రముననె వర్ణింప వలెను. రంగమున ప్రత్యక్షముగ వానిని ప్రదర్శింప రాదు. యుద్ధము, రాజ్యభ్రంశము, మరణము, నగరోపరోధము ప్రత్యక్షముగ రంగమున ప్రదర్శింప రాదని నిషేధ మున్నది. రక్త నయనాదులను రంగమున ప్రత్యక్షముగ ప్రదర్శింప వచ్చును. రక్షోదానవోద్ధతాదుల ననుకరించి యభినయించునప్పు డుద్దీపనములు లేకున్నను

తచ్చేష్టిత మనుకరించు నప్పుడు నర్మగోష్ఠ్యాదికము కూడ తాడనాది-ప్రధానముగనె యుండును. వారి యారంభము సర్వమట్లె యుండు-నని మునియు నను. ఉద్దీపనములు సంభవించి నప్పుడు రక్త నయ నాదికము తాడనాది గ్రస్తమె యగును. తాడన మనునది చప్పట్లు చఱచుట. పాటనము బ్రద్దలు చేయుట. పీడనము మర్దనము. రక్షః-ప్రభృతులు ఛర్మ విధానమున గూడ ప్రహరింతురు. అప్పుడు రక్తము-చిమ్ముటయె కాని యధిక ముండదు.

ఈ రౌద్రమునం "దసమ్మోహ ముత్సాహ మావేగ మమర్ష చపలత యుగ్రత గర్వములు వ్యభిచారి భావములు. వికృతేక్షణము స్వేదము వేపథువు రోమాంచము గద్గదాదులు నిందు సంభవిం చును."

ఉత్సాహ మీ రౌద్రమున వ్యభిచారిగ నుండును. క్రోధమె-యిందు ప్రధానముగ రసనీయము కదా! స్వేదాదులిందు బాహ్యా-ములు, అభ్యంతర సాత్త్వికము లేక పోయినను విషస్పర్శ జ్వరాదుల వలన నవి కలుగును. క్రోధమున విపాటుల వలన నవి కలుగుటచే వనై కాంతికము లనియతము లనవలెను. అంతరముగా ననుద్రిక్తముగా-నుండియు నుద్రిక్తములై బాహ్యములగు స్వేదాదులచే వ్యక్తములై వ్యభిచారి రూపముగా నిచట నిరూపితము లయినవి.

రక్షోరీతి

రక్షోదానవాదులందే రౌద్ర ముండునన్న భావమున నిచట-చోదకుని చోద్యమొకటి యున్నది. "రక్షో దానవులకె రౌద్ర రస-మంటిరి, ఇతరుల కది లేదా !" యని ఇందిది యుత్తరము ఉన్నది. ఇతరులకును రౌద్రరస మున్నది. కవి నిరూపించిన వారల కందర కున్నది. నటు డనుకరించు వారల కందరకున్నది. కాని యధికార మిందు స్వీకరింతుము. రక్షోదానవాదులు స్వభావసిద్ధముగనె రౌద్రులు. అట్లని నిత్యము పరిజనమున క్రుద్ధు లగుదు రనుకొనగూడదు. వారు స్వభావ రౌద్రము కల వారగుటయె కాదు. అంగ రౌద్రమున గూడ నుందురు. వారు బహుబాహులు. బహు ముఖులు. ప్రోద్ధూత వికీర్ణ పింగల శిరోజులు. రక్త నేత్రముల గిట్టిన త్రిప్పు-

-చురు. భయంకర మయిన నల్లని రూపము కలవారు. లోక ప్రసిద్ధా
కారము కన్న వారలకు విపరీత వికృతాకార ముండును. వారు తప
మాచరింతురు. కాని యది ఘోరముగ నుండును. పర వినాశ మభిల
షించి వారు తప మొనరింతురు. వారు కంటికి కన్పడక పోయినను
వారిలో క్రోధాభిసంధి యున్నదనిపించును. వారు రాగులయినను
క్రోధకాలమున వలె రక్తనేత్రముల త్రిప్పుచునే యుందురు. కేవలము
వారి శరీరమె యిట్లుండుట కాదు. వారి చేష్టిత మేది యయినను
రౌద్రాస్వాద జనకముగనె యుండును. వారి స్వభావ చేష్టితము
రౌద్రముగనె యుండును. వాగంగాదికము సర్వము రౌద్రముగ
నుండును. వారిచిత్తమున వికార ముదయింపక పోయినను వారి
విధానము తాడనాది ప్రధానముగనె యుండును. వారి మానస
చేష్టిత మప్రత్యక్షము కావున నిందు సూచింపలేదు. వారు శృంగా
రము సేవించినను ప్రసభముగ బలాత్కరించి సేవింతురు. వారు
ప్రమదల కూడినను క్రూరాకారముననె యుందురు. వారి ప్రేమ
సల్లాపమును "ఆః! సీతే! పతి గర్వ విభ్రమ హారద్రాబ్యాద్ర్యుభ్యు!"
పరుషముగ క్రూరముగ నుండును. వారు బతిమలాడుకొనుట కూడ
విరసముగనె యుండును. ఇది యంతయు రక్షోదానవుల రీతి.

ఉ ద్ధ త రీ తి

ఉద్ధత మనుష్యులు బహు బాహు ముఖములతో నుండరు.
అయినను వారిలో రౌద్రాది వికారము సంగ్రామ సంప్రహారములతో
నుండును. అట్లె వా రనుకరింతురు. తామస ప్రకృతులై త త్సదృశ
ముగ నాచరింతురు. కేవలము రక్షో దానవుల కార్యము లుండక
పోయినను సంగ్రామ సంప్రహారములు తాడన పాటనాదులు నుండును.
బహు బహుత్వాదులు లేకపోయిన నుద్ధతులు క్రోధోచితము
లయిన వాగంగ చేష్టితములచే రౌద్ర ప్రకృతు లగుదురు. పరశు
రామాశ్వత్థామాదులు వీర ప్రధానులు. అయినను కారణ మహి
మచే వారల యందలి క్రోధము రౌద్రాస్వాద యోగ్య మయినది.
రాక్షసాదులు కూడ తగిన కారణోదయమున క్రోధము పోగొట్టుకొని
హాస శోకాదులు కలవా రగుదురు. రక్షో దానవాదులకు కేవలము

రౌద్రరసమె యుండు ననునక్కఱలేదు. హాస్య కరుణాది యోగము కూడ కలదు. రక్షోదానవాదుల దర్శించి నప్పుడు సామాజికుల యాస్వాదము క్రోధాత్మకముగ నుండును. ఆస్వాద మనునది హృదయ సంవాద రూపము కావున తామస ప్రకృతులయిన సామాజికులకే క్రోధమున హృదయ సంవాదము కలుగును. అట్టి సామాజికు లొకవిధముగ దానవ సదృశులు. తన్మయీ భావము పొంది క్రోధ మాస్వాదింతురు. అందరిట్లాస్వాదము పొందరు.

౭౬౪. "యుద్ధ ప్రహార ఘాతన వికృత చ్ఛేదన విదారణైశ్చైవ
సంగ్రామ సంభ్రమాద్యై రేభిః సంజాయతే రౌద్రః
౭౬౫. నానా ప్రహరణ మోక్షైః శిరః కబంధ భుజకర్తనైశ్చైవ
ఏభిశ్చార్థవిశేషై రస్యాభినయః ప్రయోక్తవ్యః
౭౬౬. ఇతి రౌద్రరసో దృష్టో రౌద్ర వాగంగ చేష్టితః
శస్త్ర ప్రహార భూయిష్ఠ ఉగ్ర కర్మ క్రియాత్మకః"

యుద్ధము ప్రహారములు ఘాతనములు వికృత చ్ఛేదన విదారణములు సంగ్రామ సంభ్రమాదులచే రౌద్రముజనించును. నానావిధప్రహరణముల చే శిరః కబంధ భుజములను ఖండించుటలచే, నిట్టి యర్థ విశేషములచే రౌద్రాభినయమును ప్రయోగింపవలెను. రౌద్ర రస మిట్లుండును. రౌద్ర వాగంగ చేష్టితముగ, శస్త్ర ప్రహార బహుళముగ, నుగ్ర కర్మ క్రియాత్మకముగ రౌద్రము కనబడుచున్నది. ఇందలి యనుభావములు మరణ ప్రాధాన్యమును గూడ సూచించును. ఇంతటి క్రోధాతిశయము వీరములో నుండదు. రౌద్రమునం దుగ్రతా ప్రధానము లయిన శిరఃకర్తనాదులు వాని క్రియాభినీతి ప్రధానముగా నుండునని భరతుడు భావించు చున్నాడు.

౫. వీర రసము

వీరమను రస ముత్తమ ప్రకృతికము. ఉత్సాహాత్మకము. అది యసమ్మోహము, అధ్యవసాయము, నయ బల పరాక్రమ శక్తి ప్రతాప ప్రభావాది విభావములచే నుత్పన్న మగును. స్థైర్య, ధైర్య, శౌర్య, త్యాగ, వైశారద్యా ద్యనుభావములచే వీరాభినయము ప్రయోగింప వలెను. ధృతి, మతి, గర్వ, మావేగ, ముగ్రత,

యమర్ష, స్మృతి, రోమాంచము' ప్రతిబోధము మొదలగునవి వీర మున వ్యభిచారి భావములు.

వీర మిప్పుడు క్రమ ప్రాప్తము. పూర్వము చెప్పిన రౌద్రమున సంగ్రామ సంప్రహార యోగ మున్నది. యుద్ధవీరమున గూడ నది యున్నది. కానివీరమున జిఘాంస యుండదు. ఇది యానంతర్య హేతువు. ఉత్తమ ప్రకృతి యనుట యుత్తముల స్వభావమని చెప్పుట. ఉత్సాహ ముత్తమ స్వభావముకాన వీరరస ముత్తముల రసము. కావ్యమున నాట్యమున ప్రయోగము పొందు వీరరసమునకు ఉత్తమ ప్రకృతి హేతువగును. ఉత్తమ వర్ణ్యుల కంతట ఉత్సాహ మాస్వాద్య మగును. కావుననే ధీరోదాత్తాదులగు నలుగురు నాయకులందు వీరత్వ మనుగతముగా నుండుట ప్రసిద్ధము. ప్రతిమానవు డుత్సాహము కలవాడే యగును. కాని యవిషయమున నుత్సాహ ముప దేశ్య చరితము కాదు. చరిత ముపదేశార్హ మయినప్పుడు వారి యుత్సాహ ముచితావసరముననె యుండును. అసమ్మోహమున నున్నప్పుడే యవసరౌచిత్యము గుర్తింప గలరు. కావుననే యసమ్మోహాది సంపత్తి విభావముగా నుపదిష్ట మయినది. అసమ్మోహమున నిశ్చయ ముండవలెను. అప్పుడే వస్తుతత్త్వాధ్యవసాయము కలుగును. ఇది చక్కని మంత్రశక్తి. రావణాదుల కసద్వస్తువు లందభినివేశ ముండుట యసమ్మోహాధ్యవసాయము కాదు. నయము సంధి విగ్రహాది గుణములను సమ్యక్ ప్రయోగమున కూర్చుట. వినయ మింద్రియ జయము. బలము హస్త్యశ్వ రథ పాదాతము. పరాక్ర మము పరకీయ మండలాదుల నాక్రమించుటకై దండయాత్ర. యుద్ధాదికమున సామర్థ్యముండుట శక్తి. ప్రతాపము శత్రు విషయ మున సంతాపము కలుగ జేయగలడన్న ప్రసిద్ధి. ప్రభావ మనునది, యభిజన ధన మంత్రి సంపత్తి. ఇంక యశః ప్రభృతులను గూడ విభావములుగా పరిగణింప వచ్చును. ఈ చెప్పినవి సంపూర్ణ స్వభా వము లయినపుడు విభావము లగును. ఉత్తమున కొకప్పుడొక్కటి యధికముగా నుండునని వేరువేరుగా నుదాహరించుట యుక్తము కాదు. రామాదుల చరితమంతయు నిందుదాహరణము. సచివా

యత్త సిద్ధులగు వత్సరాజాదులు నాయకులుగా నున్నప్పుడు యథా యోగము ఈ విశేషములు సచివగతములై కూడ విభావము లగుచున్నవి. ఇవి ప్రతినాయక గతములై యున్నను ఉత్సాహ వ్యంజకము లగును. నాయక ప్రతినాయక గతముగా కూర్చునపుడు కవి యథాయోగము వ్యస్త సమస్త భేదకల్పనము చేసికొనుట జాలును. అనుభావములలో స్థైర్యమనునది అచలనము. గాంభీర్య కృతమగు సంవరణము ధైర్యము. శౌర్యము యుద్ధాదిక్రియ. వైశారద్య మనునది సామాద్యుపాయ చతుష్కములో యథావిషయముగ ఒకటి, రెండు, మూడు, నాలుగుగా నియమించుట. వివిధ ధర్మకామాదుల నర్థింప వలయునని తలచి విషాదములేక విస్మయములేక వ్యామోహములేక క్రియాధ్యవసాయము కలవాడై యుండుట యుత్సాహమగును. ఆపదలోగూడ యసంతోషము పొందక మిథ్యాజ్ఞానము విడనాడి తత్త్వ నిశ్చయమున పట్టుదలతో నుండుట యుత్సాహమునకు హేతువగును. రౌద్రమునం దిట్లుకాదు. అది తమఃప్రధానమైనందున యనుచిత బంధాదులుకూడ అందు కలుగ వచ్చును.

౨౬౭. ఉత్సాహాధ్యవసాయాత్ అవిషాదిత్వాత్ అవిస్మయా మోహాత్
వివిధా దర్థవిశేషాత్ వీరరసో నామ సంభవతి–

౨౬౮. స్థితి ధైర్య వీర్య గర్వైః ఉత్సాహ పరాక్రమ ప్రభావైశ్చ
వాక్యైశ్చ ఆక్షేపకృతైః వీరరసః సమ్యగభినేయః–

ఉత్సాహము, అధ్యవసాయము, విషాదము లేకుండుట విస్మయ వ్యామోహములు లేకపోవుట. ఇట్టి వివిధ విశేషమున వీరరసము సంభవించును. స్థైర్య, ధైర్య, వీర్య, గర్వములచే, ఉత్సాహ, పరాక్రమ, ప్రభావములచేతను, తిరస్కార వాక్యముల చేతను వీరరసమభినయింప వలెను. ఇందు ఉత్సాహ సమపేక్షితము. బలములేని విషణ్ణప్రాయుడగు వానిని ఉత్తేజన మొనర్చుట ఉత్సాహము. “మీ రిట్లుండుడు! మీరు యుద్ధ మొనర్పు” డని సేనాబలమును వ్యాపారింప జేయుటలో భృత్యులకు కర్తవ్యము సూచించి తన పలుకుబడిని చెల్లించుట ఇందు అపేక్షితము. వస్త్వంతరములను.

సూచించుటకు తత్ప్రధానముగ గంభీర దురవగాహార్థము లయిన వాక్యముల ఆవశ్యకతయు ఇందున్నది.

౬. భయానక రసము

భయానక మనెడు రసము భయస్థాయిభావాత్మకము. వికృత రవము, సత్త్వదర్శనము, శివోలూకత్రాసము, ఉద్వేగము, శూన్యాగారము, అరణ్యాగమనము, స్వజనవధ, బంధనముల దర్శనము, శ్రవణము, కథనము మొదలగు విభావములచే ఉత్పన్న మగును. ప్రవేపిత కర చరణ నయన, చపల పులక ముఖవైవర్ణ్య స్వరభేదా ద్యను భావములచే భయానకాభినయము ప్రయోగింప వలెను. స్తంభ, స్వేద, గద్గద, రోమాంచ, వేపథు, స్వరభేద, వైవర్ణ్య, శంకా, మోహ, దైన్య, ఆవేగ, చాపల, జడతా, త్రాస, అపస్మార, మరణాదులు భయానకమున వ్యభిచారులుగా నుండును.

వీరము, భీతాభయ ప్రదాన సారము. వీరానంతరము భయానకము క్రమ ప్రాప్తమైనది. వికృత రవ మట్టహాసము. పిశాచముల దర్శనమును సత్త్వ దర్శన మందురు. త్రాసోద్వేగము లితరులందుండునవి. శూన్య భవనము చేరుట, అరణ్యము చేరుట, భయ ముత్పాదించును. స్వజనుల వధ బంధములను ప్రత్యక్షముగ చూచుట ప్రమాణమున వినుట. ఒకప్పు డతిక్రాంత విశేషములను అనుసంధాన మొనర్చి స్మరించి తెలియుట, విభావ మగుచున్నది. కంపమాన కరచరణములు భయవ్యంజకము లగును. భయానకములోని పులకము రోమకూపముల ఉన్నతి. స్త్రీ, నీచ, బాలాదులలో భయము గన్పడును. ఉత్తమ, మధ్యమ ప్రకృతులలో భయముండదు. అయిన అట్టివారు కూడ గురువుల వలన, రాజుల వలన, భయము పొందుదురు. అప్పుడు వారిలో స్వరభేదము, భావ విపర్యయము కలుగును. "అమాత్యులు ప్రభువు లగుదురు. స్వేచ్ఛాచారినైనను నిత్యము భయపడుచునే ఉన్నా"నని యౌగంధరాయణుడే అనినాడు. ఇందు అనుభావములు సుశ్లిష్టములై ఉండవలెను. వానిని చూచి సహజముగ ఈతడు భయపడినాడని గురు రాజాదులుకూడ తలచ వలెను. అస్వాభావికము లైనచో కృతకములుగ నుండి బాగుగా సంగతములు

కావు. బహుతర కాలానువర్తనమున గాని ఆస్వాద్యములు కావు. అపుడు రసత్వము దూరాపేతమగును. స్వాభావికమై అకృతకముగనే ఇవి ఉన్నచో చర్వణములో కాలలవ మేని అపేక్షితము కాదు. వెన్వెంటనే సమాస్వాదము కలుగును. అవయవములు దిగజారి పోవుట, ముఖమున శోషము కలుగుట, అతివేగమున హృదయము స్పందించుట, ఇందుండు విశేషములు.

౨౮౯. వికృతరవ సత్త్వదర్శన సంగ్రామారణ్య శూన్యగృహగమనాత్
గురు నృపయో రపరాధాత్ కృతకశ్చ భయానకో జ్ఞేయః

౨౭౦. గాత్రముఖ దృష్టి భేదై రూరుస్తంభాభి వీక్షణోద్వేగైః
సన్నముఖశోష హృదయస్పందన రోమోద్గమైశ్చ భయమ్

౨౭౧. ఏతత్ స్వభావజం స్యాత్సత్వసముత్థం తథైవ కర్తవ్యమ్
పునరేభిరేవభావైః కృతకం మృదు చేష్టితైః కార్యమ్

౨౭౨. కర చరణ వేపథు స్తంభ గాత్ర సంకోచ హృదయ కంపేన
శుష్కోష్ఠ తాలు కంఠై ర్భయానకో నిత్య మభినేయః.

వికృతధ్వనులు, పిశాచదర్శనము, సంగ్రామ, అరణ్య, శూన్యగృహ గమనము, రాజ గురువులకు అపరాధమొనర్చుట, వీని వలన భయానకము కలుగును. గాత్ర, ముఖ, దృష్టి భేదములచే, ఊరు స్తంభ ములచే, అభివీక్షణ, ఉద్వేగములచే, ముఖశోష, హృదయ స్పందన, రోమోద్గమములచే భయము నభినయింప వచ్చును. సత్వ సముత్పన్న మగునది స్వభావ జన్యమగు భయము. కృతక భయమును మృదు చేష్టితములచే నొనర్పవలెను. కర చరణ కంపములు, స్తంభ గాత్ర సంకోచ హృదయ కంపములు, శుష్కోష్ఠ తాలు కంఠములు, మొద లగు వానిచే భయానకమును ప్రయోగమున నభినయింప వలెను. ఇందు స్వభావ జన్యమగు భయము రజ స్తమః ప్రకృతులు కలిగిన నీచులకు కలుగును. సత్వ గుణ ప్రధానులగు వారలకు సత్వజన్య మగు భయముండును. అది ప్రయత్న కృతము. మృదు చేష్టిత ములచే నొనర్చునది కృతకము. రాజాదులు కూడ గురువులను దర్శించినపుడు కృతకముగా భయము ప్రదర్శింతురు. మృదువుగా గాత్ర కంపనాదులను ప్రదర్శింతురు. "ఇట్టి కృతకత్వము కేవలము

భయానకమునందే ఉన్నదేమి? అన్నిటి యందును కృతకత్వము రావచ్చునుగదా? ధనార్థిని వేశ్య కృతక రతిని ప్రదర్శించును. ఇట్లే ఇతరములును" అని యొకప్పుడు శంకాతంకము కలుగును. భయము ప్రదర్శింపగా గురువు వినయము కలవాడని గుర్తించును. కృతక శృంగారమున నేమియు పురుషార్థము లేదు. పురుషార్థ విశేషము లభించు విధముననే ప్రవర్తింపవలసి ఉన్నది. ప్రభువగువాడు పరాను గ్రహమునకై కృతకమగు క్రోధ విస్మయాదులను ప్రదర్శింపడు. అట్లాత డొనరించినచో అవి స్థాయిభావములు కావు. కేవలము వ్యభి చారి భావములు మాత్రమగును. కృతకమయిన నకృతకమయినను కర చరణ కంపాదులచే భయానకము నభినయింప వలెనని సూచ నము.

౭. బీభత్స రసము

బీభత్సమను రసము జుగుప్సాస్థాయి భావాత్మకము. బీభ త్సము అహృద్యము, అప్రశస్తము, అప్రియము, అచోక్ష్యము, అనిష్ట శ్రవణదర్శనములు, ఉద్వేజనము, పరికీర్తనము మొదలగు విభావ ములచే నుత్పన్నమగును. సర్వాంగ సంహార ముఖ వికూణ నోల్లేఖన, నిష్ఠీవనోద్వేజనా ద్యనుభావములచేత నభినయము ప్రయోగింప వలెను. అపస్మారము, ఉద్వేగము, ఆవేగము, మోహము, వ్యాధి, మరణము, బీభత్సమున వ్యభిచారి భావములు. ఈ విషయమున పరంపరా ప్రాప్తములగు ఈ ఆర్యలున్నవి.

> ౨౮౩. అనభిమత దర్శనేనచ గంధ రస స్పర్శ శబ్దదోషైశ్చ
> ఉద్వేజనైశ్చ బహుభి ర్బీభత్సరసః సముద్భవతి.
>
> ౨౮౪. ముఖ నేత్ర వికూణనయా నాసా ప్రచ్ఛాదనావనమితాస్యైః
> అవ్యక్త పాద పతనై ర్బీభత్సః సమ్య గభినేయః.

అనిష్టము చూచినందున గంధ రస స్పర్శ శబ్ద దోషములచే నానా విధోద్వేజనములచే బీభత్స రస ముద్భవించును. ముఖనేత్రములను ముడుచుకొనుట, ముక్కు మూసికొనుట, ముఖము వంచుకొనుట, పదముల తడబాటు మొదలగు వానిచే బీభత్సము నభినయింప వలెను. భయానకానంతరము బీభత్సము క్రమప్రాప్త మయినది.

బ్రాహ్మణులకు లశున మిష్టము కానట్లు స్వభావ సిద్ధముగా కొందరి హృదయములకు కొన్ని యిష్టములు కావు. ఆ యా వస్తువు లప్రియము లగుటలో ధాత్వాది దోషములు హేతువు. శ్లేష్మ బాధితునకుక్షీర మిష్టము కాదు. మలబాధితునకు భోజనేచ్ఛయే పోవును. నిష్ఠీవనము కళ్ళె వెళ్ళ గ్రక్కి ఉమియుట. ఉద్వేజనము గాఢముగా విదలించుకొనుట. దుర్గంధ ప్రవేశమున నాసాప్రచ్ఛాదన ముండును. అవ్యక్త పాద పతనము లనేక విధముల కలుగును. కాలికేదేని రాయి, మేకు, తగిలిన అడుగు దూరము పడును. అస్థి కంకాల వ్యాకులమయిన శ్మశానమున సంచరించునప్పుడు అస్ఫుటముగ నడుగులు వేయుట ఉండును. ఒకప్పు డంగలు చాచి నడచుట, ఒకప్పుడు కొద్దికొద్దిగా అడుగులు వేయుట ఉండును. ఇట్టి వన్నియును భీభత్సా భినయమున కుపయోగించున వగును.

౮ అ ద్భు త ర స ము

అద్భుతమను రసము విస్మయ స్థాయి భావాత్మకము. అద్భుతము. దివ్యజన దర్శనము, ఈప్సితార్థ మనోరథ ప్రాప్తి, ఉపవన దేవకులాది గమనము, సభా, విమాన మాయేంద్రజాల సంభావనము, మొదలగు విభావములచే ఉత్పన్న మగును. దాని అభినయమును, నయన విస్తారము, అనిమేష ప్రేక్షణము, రోమాంచము, అశ్రు స్వేద హర్షములు, సాధువాద దాన ప్రబంధము, హాహాకారము, బాహువదన చేలాంగుళి విభ్రమణము మొదలగు అనుభావములచే ప్రయోగింప బడును. స్తంభాశ్రు స్వేద గద్గద రోమాంచ వేగ సంభ్రమ ప్రహర్ష చపల తోన్మాద ధృతి జడతా ప్రలయాదులు వ్యభిచారి భావములు.

రూపకాంతమునం దంతట నద్భుతరసము ప్రయోగింపవలెనని నియమమున్నది. ప్రస్తుత మద్భుతము క్రమప్రాప్త మైనది. దివ్యప్రాణులు గంధర్వాదులు. ఈప్సితమనునది ప్రాప్తి శక్యమగు పదార్థము. తదితరమగునది మనోరథమని వ్యవస్థ. దేవకుల గమనమున సరస నివేశనాదులు గోచరము లగును. అవి అద్భుత విభావములగును. విమానాదులు దివ్యరథములు. మాయ యనునది రూప-

పరివర్తన క్రియ. ఇంద్రజాలము మంత్ర ద్రవ్య వస్తు యుక్త్యాదులచే సంభవించని వస్తువుల ప్రదర్శించుట. సాధు సాధువని పలుకుట సాధు వాదము. ధనాది దానము నిరంతరము హాహాశబ్ద ప్రయోగము తగిన యనుభావములు. ఈ విషయమున ఈ కారిక లున్నవి.

౨౭౫. యత్త్వతిశయార్థ యుక్తం వాక్యం శిల్పంచ కర్మరూపంవా
తత్సర్వ మద్భుతరసే విభావ రూపంహి విజ్ఞేయం.

౨౭౬. స్పర్శ గ్రహోల్లుకసనై ర్హాహాకారైశ్చ సాధువాదైశ్చ
వేపథు గద్గద వచనైః స్వేదాద్యై రభినయ స్తస్య.

అతిశయార్థ యుక్తమయిన వాక్యముకాని, శిల్పముకాని, కర్మ రూపముగాని అది సర్వ మద్భుతరసమున విభావ రూపమని తెలియ వలయును. లోక వచనమునకన్న అతిశయముగా నుండు వాక్యము శిల్ప కర్మాదులు సర్వమిందు విభావమగును. స్పర్శగ్రహము, ఉల్లు కసనము, హాహాకారము, సాధువాదము, వేపథు గద్గద వచనములు, స్వేదాదులు నద్భుతాభినయమున కుపయోగించును. స్పర్శగ్రహ శబ్దమున స్పర్శము వలని స్పర్శరూపమగు నభినయమును గుర్తింప వలెను. ఉల్లుకసనము –ఆహ్లాదముతో శరీరము నూర్ధ్వ ప్రవేశమునకు విదలించుట. హాస్యాదులందువలె స్థాయిభావాత్మక వాదమును సాభి ప్రాయముగా గుర్తింపవలెను.

అ వా ం త ర భే ద ము లు

౨౭౭. శృంగారం త్రివిధం విద్యా ద్వా జ్నేపథ్య క్రియాత్మకమ్
అంగ నేపథ్య వాక్యైశ్చ హాస్య రౌద్రౌ త్రి ధా స్మృతౌ

౨౭౮. ధర్మోపఘాతజశ్చైవ తథార్థాపచయో ద్భవః
తథా శోకకృతశ్చైవ కరుణ స్త్రివిధః స్మృతః

౨౭౯. దానవీరం ధర్మవీరం యుద్ధవీరం తథైవచ
రనం వీరమపి ప్రాహ బ్రహ్మా త్రివిధమేవహి

౨౮౦. వ్యాజాచ్చైవాపరాధాచ్చ విత్రాసితక మేవచ
పున ర్భయానకంచైవ విద్యాత్ త్రివిధ మేవహి

౨౮౧. బీభత్సః క్షోభణః శుద్ధ ఉద్వేగీస్యా ద్ద్వితీయకః
విష్టాక్రిమిభి రుద్వేగి క్షోభణో రుధిరాదిజః

౨౮౨. దివ్యశ్చా సందజశ్చైవ ద్విధా ఖ్యాతద్భుతో రసః
దివ్య దర్శనతో దివ్యో హర్షానందజః స్మృతః

ఆయా రసములం దవాంతర భేదము లిందు ప్రదర్శితము లగును. విభావములు ప్రధానములు. ప్రధాన విభావానుగుణముగ ననుభావములుండును. వాని నింతవరకు నిరూపించుట అయినది. అనుభావములెట్లానుకూల్యము పొందవలెనో కొంత దిఙ్మాత్రసూచన మావశ్యకము. నాజ్నేపథ్య క్రియాత్మకముగా శృంగారము మూడు విధములు. వాక్య శృంగారము. రాగోద్బోధకములగు వచన రచనలచే ప్రసరించును. నేపథ్య శృంగారము వేష భూషాదుల ఆకర్షణము నుండును. క్రియాత్మక మంగాంగ సంబంధము కలది. హాస్య రౌద్ర రసములు అంగ నేపథ్య వాక్యములచే మూడు విధములు. వాక్య రౌద్రమును స్వభావ రౌద్రమని వ్యవహరింతురు. వాక్యమంతయు స్వభావానుసారిగా ఉండును గదా! కరుణము మూడు విధములు. ధర్మనాశనమున కలుగునది; అర్థహాని వలన కలుగునది; శోక కృతముగా కలుగునది అని. వీనిలో మొదటిది ఉత్తములకును కలుగును. అట్టిది శోభన హేతువని ప్రసిద్ధి. ధర్మ శబ్దమున అగ్నిష్టోమాది క్రియలను గుర్తించునది. నియమానుసారమున యాగయజనము ప్రతినాయక గతముగా నున్నచో విభావము కాగలదు. దానవీరము, ధర్మవీరము, యుద్ధవీరమని వీర రసముగూడ త్రివిధ మగుటను బ్రహ్మ యె చెప్పినాడు. భయానకము గూడ త్రివిధ మగును. వ్యాజ భయానకము అపరాద్ధ భయానకము; విత్రాసితక భయానకము అని వాని పేర్లు. వ్యాజమున కలుగునది కృతకము. వ్యాజభయానకము లో అనుభావ మార్దవము భాసించును. అపరాద్ధ భయానకము అపరాధ మొనరించు చోరాదులకు సంబంధించినది. స్వభావ సిద్ధముగా భయపడు స్త్రీ బాలాదులు తృణము కదలినను భయపడుదురు. అది విత్రాసితక భయానకము. విశేషముగా భయపడువారు విత్రాసితులు. బాలాదు లట్టివారు. భయానకము అట్టివాని ప్రకృతి ననుసరించి యుండుటచే విత్రాసితక భయానకము గురువు మొదలగు వారలకు అపరాధ మొనరించినందున ఉత్తములగువారు కూడ పరమార్థముగా భయావేగములు పొందుదురని కొందరనుట యుక్తముగ లేదు.

భయమనునది వినాశ శంకాత్మకము. ఉత్తములందు సంభవింపదు. భయము స్త్రీ నీచ ప్రకృతికమని లోకప్రసిద్ధి యున్నది. భీభత్సము శుద్ధము. ఉద్వేగి అని రెండు విధములు. క్షోభ మాపాదించునట్టిది. రుధిరాది జన్యమగునది శుద్ధ భీభత్సము. విష్ఠా క్రిమి కీటకములచే నుద్వేగి భీభత్సము కలుగును. దీని నిట్లు స్పష్టముగా గుర్తించునది. రుధిరాంత్రాది దర్శనమున గలుగు భీభత్సము క్షోభకారి యగుట వలన శుద్ధము. ఇష్టాదులవలన కలుగునది ఉద్వేగి. అది హృదయ మును చలింప చేయును. అశుద్ధ విభావక మగునది యశుద్ధము. అభినవోపాధ్యాయుల భట్టతోతు లిట్లనిరి. శుద్ధభీభత్స మిట్లుండును. సంసార నాట్య నాయక రాగములకు ప్రతిపక్షముగా నుండి, మోక్ష సాధనమై విభావ విశేషమున గలుగు భీభత్సము శుద్ధము. శోకమున తన శరీరము చూచియు జుగుప్స పడుటను కవులు వర్ణించుచునే యున్నారు. కావున భీభత్సముకూడ నిట్టి విశేషముతోకూడి త్రివిధ మగును. ముని భరతుడు రెండు విధములుగా భీభత్సమును చెప్పుట నిట్టిది దుర్లభము కాదని ప్రచురము సూచించుటయే. అద్భుతరసము దివ్యము. ఆనందజన్యమని ద్వివిధము. దివ్యదర్శనమున దివ్యము కలుగును. హర్షమున నానందజన్య ముదయించును. దివ్యాద్భుతము నందు సభా విమానాదులనుభావములుగా నుండును. మనోరథా వాప్తిచే కలుగు నానందమున రెండవ యద్భుత ముదయించును. ఇట్లీ విధముగ రసవిషయమున విభావాదులు నిరూపితములైనవి. ఈ నిరూపితములనే గాక నిరూపించని విభావాదులను గూడ నూహించి గుర్తింప వచ్చును.

౯. శాంతరసము

శాంతరసము శమ స్థాయిభావాత్మకము. మోక్షప్రవర్తకము. అది తత్త్వజ్ఞానము, వైరాగ్యము, ఆశయశుద్ధి మొదలగు విభావాదు లచే కలుగును. శాంతాభినయమును యమ నియమములు, అధ్యాత్మ ధ్యాన ధారణములు, ఉపాసనము, సర్వభూతదయ, సన్న్యాసస్వీకా రము మొదలగు ననుభావములచే ప్రయోగింప వలెను. నిర్వేద,

స్మృతి, ధృతి, సర్వాశ్రమ, శౌచ, స్తంభ, రోమాంచాదులు శాంత రసమున వ్యభిచారిభావములు.

౨౮౩. మోక్షాధ్యాత్మ సముత్థ స్తత్త్వజ్ఞాన అర్థహేతు సంయుక్తః
నైశ్శ్రేయసోపదిష్టః శాంతరసో నామ సంభవతి

౨౮౪. బుద్ధీంద్రియ, కర్మేంద్రియ, సంరోధా దాధ్యాత్మ సంస్థితోపేతః
సర్వప్రాణి సుఖహితః శాంతరసోనామ విజ్ఞేయః

౨౮౫. న యత్ర దుఃఖం, న సుఖం, న ద్వేషో నాపి మత్సరః
సమస్సర్వేషు భూతేషు స శాంతః ప్రథితో రసః

౨౮౬. భావా వికారా రత్యాద్యాః శాంతస్తు ప్రకృతిర్మతః
వికారః ప్రకృతే ర్జాతః పున స్తత్రైవ లీయతే

౨౮౭. స్వం స్వం నిమిత్త మాసాద్య శాంతాద్భావః ప్రవర్తతే
పున ర్నిమిత్తాపాయేచ శాంతయేవోపలీయతే

మోక్షాధ్యాత్మజన్యము, తత్త్వజ్ఞాన ఫలకమయిన హేతువులు కలది, నిశ్శ్రేయసోపదేశము కూడినది శాంతరసము కలదు. బుద్ధీంద్రియము లను కర్మేంద్రియముల నిగ్రహించి ఆధ్యాత్మికమగు సంస్థానముతో కూడుకొని సర్వప్రాణి సుఖహితముగా శాంతరసము సర్వప్రసిద్ధ మైనది. అందు దుఃఖము లేదు. సుఖము లేదు. ద్వేషము లేదు. మత్సరము లేదు. సర్వభూతములందది సమము. అట్టిది శాంతరస మని ప్రథిత మగుచున్నది. రత్యాది భావము లన్నియు వికారములు. శాంత మొక్కటియే ప్రకృతి. వికారము ప్రకృతివలన కలుగును. మరల ప్రకృతియందే విలీనమగును. స్వ స్వ నిమిత్తము ననుసరించి శాంతమువలన భావము ప్రవర్తిత మగుచున్నది. నిమిత్తము తొలగి పోగా భావము సర్వము శాంతమునందే విలీన మగుచున్నది.

శాంతాక్షేపము

నాట్యరసము లెనిమిది అని కొందరనిరి. నవరసములని కొందరు పఠింతురు. నవరసమత మనుసరించి శాంత స్వరూపమిక వ్యాఖ్యానింతము. కొందరు శాంతము లేదందురు. శాంతము ఇత రములం దంతర్భవించు నందురు. వాని వాని జెప్పి శాంతరస సిద్ధాంతము నిరూపించుట సముచితము. శాంతప్రియు లిట్లందురు.

శాంతము శమ స్థాయిభావాత్మకము. తపస్స్వాధ్యాయయోగి సంపర్కాది విభావములచే అది ఉదయించును. దానిని క్రోధాద్యభావ రూపము లైన అనుభావములచే అభినయింప వలెను. ధృతి మతి ప్రభృతు లిందు వ్యభిచారులని ఈ వాదమును కొందరు సహింపలేకున్నారు. శమ శాంతములు పర్యాయములు. భావములు నలుబది తొమ్మిది యన్న పరిగణన మున్నది. శాంతమును రసముగా నంగీకరించిన నలుబది తొమ్మిది యన్న సంఖ్యను త్యజింప వలసి యుండును. ముప్పది మూడు వ్యభిచారులు, సాత్త్వికము లెనిమిది. స్థాయి భావము లెనిమిది. మొత్తమీ నలుబది తొమ్మిది పరిగణితములు. మరియు నిది సంభావనీయము. ఋతు మాల్యాది విభావములు సమ నంతరముననే కలుగు శృంగారాదులలో ననుశ్రుతము లగుననిరి. తపము, అధ్యయనము మొదలగునవి శాంతమున విభావములు కాజా లవు. తత్త్వజ్ఞానమునకది అనంతర హేతువులు. కామాదులు లేకుం డుట కూడ అనుభావము లనజాలను. సర్వ చేష్టలయు పరమ మెన్న డును ప్రయోగ యోగ్యము కాదు. సుప్త మోహాదులు వంటిది గూడ నిశ్వాసోచ్ఛ్వాసములచేత భూశయనాదులచే నింకనిట్టి చేష్ట లచే ననుభావములు కావలసి యున్నవి. ధృత్యాదులు వ్యభి చారు లంటిమి. అవిమాత్ర మెట్లు శాంతమున వ్యభిచారులు కాగ లుగును? ప్రాప్త విషయముల ననుభవించుట దాని వలన కలిగిన స్థిర చిత్తత, ధృతి స్వరూపము, లభించిన దానితో సంతుష్టి పడుట అనునట్టి ధృతి వ్యభిచారి యగునా? కేవల మకించిత్కరత్వమున తత్త్వ జ్ఞానోపాయము వ్యుత్పాదితము కాజాలదు. పరదుఃఖ దుఃఖిత మనస్కులు కొందరున్నారు. వారేమియు నొనరింప జాలరు. వార లందు తత్త్వ జ్ఞానోపాయ మేది? కొందరు సమ్యగ్దర్శనమున సమా వస్థను పొందియుందురు. అట్టి నిశ్చలభావముతో వారు సంసార మున సంచరించుచునే యుందురు. ఇక శాంతమన్న రసమెట్లు సంభ వించును? శాంతరసము లేనే లేదు.

శాంతము రసమె.

ఈ విషయమున నీ యంశమును సిద్ధాంతము చేయదలచితిని.

ధర్మార్థ కామములు మూడును పురుషార్థములు గదా! మోక్షమును పురుషార్థము. ఈ మోక్ష పురుషార్థము నానా శాస్త్రములందు నిరూపిత మైనది. స్మృతేతిహాసాదులలో ప్రతిపాదిత మైనది. ఉపాయ ప్రదర్శన పురస్సరముగ వ్యుత్పాదిత మైనది. అంతట సముచిత ప్రాధాన్యము కలిగి యున్నది. ఇది యంతయు సుప్రసిద్ధము. శాంతము రస మేల కాదు? కామాదుల విషయమై సముచితములగు చిత్తవృత్తులు రతి మొదలగు శబ్దవాచ్యములై యున్నవి. అవి కవి నట వ్యాపారమున సమాస్వాద యోగ్యతను పొందుచున్నవి. అట్టి హృదయ సంవాదము పొందిన సామాజికులందు శృంగారాది రసములై యాస్వాద్యములైనవి. అదే విధముగ మోక్షమనెడు పరమ పురుషార్థమునకు దగిన చిత్తవృత్తియు హృదయ సంవాద భాజనులైన సహృదయులకాస్వాద్యమానమై రసత్వము పొందును. ఇందు రస్యతాసిద్ధి లేదనుటలో యుక్తి గోచరింపదు. అట్టి పరమ పురుషార్థోచితమైన చిత్తవృత్తియె యిందు స్థాయిభావము. దీని స్థాయిభావ విషయమున నీ విషయమును సమీక్షింపవలెను. ఈ స్థాయిభావ మిట్టిది. ఈ నిర్వేదమన్నది ఏమి? నిర్వేదము తత్త్వజ్ఞాన జన్యమని కొందరందురు. దారిద్ర్యాదుల వలన కలుగు నిర్వేద మొకటి ఉన్నది. దానికన్న నిది వేరు కావలయును. తత్త్వజ్ఞానము దారిద్ర్య విలక్షణ మైనందున, తత్త్వజ్ఞాన ప్రభవ నిర్వేదమును విలక్షణమే యనవలయును. కావుననే స్థాయి భావములను చెప్పి సంచారి భావములను నిరూపింప దలచి తన్మధ్యమున ముని నిర్వేదము పఠించినాడు. అమంగళ ప్రాయమైన నిర్వేదము మాంగళికమని ఇచట నిరూపించినాడేమి? ఇందది భావమై యుండ వచ్చును. నిర్వేద మమంగళ ప్రాయమె యగు గావుత! అయినను వ్యభిచారులలో ప్రథమముగా పరిగణించుట సాభిప్రాయము. ఈ నిర్వేద మొకప్పుడు స్థాయిభావమగును. అట్టి స్థాయితా కథనమునకై యిట్లు ప్రాధాన్యమిచ్చి నిరూపించుట యని తదభిప్రాయము. తత్త్వజ్ఞాన జన్యమైన నిర్వేదము తదన్య స్థాయిభావముల కుపమర్దకము. రత్యాదిభావము లన్నియు భావ [illegible] సహింపగలవు. ఈ నిర్వేదము నందది లేదు. నిర్వేదము [illegible]స్థాయి [illegible]. ఇది స్థాయ్యంతరముల నన్నిటి నణచి [illegible]. దారిద్ర్యాదుల వలన

కలిగిన నిర్వేదము శోక ప్రవాహ ప్రసరణ రూపమగు చిత్తవృత్తి విశేషమునకు వ్యభిచారి యగును. కాన తత్త్వజ్ఞాన జన్యమైన నిర్వేదమే శాంతస్థాయి.

శ మ ము స్థా యి

నిర్వేదము స్థాయి యనినప్పుడు వేరొక పర్యనుయోగమున కనకాశము కలుగు చున్నది. తత్త్వజ్ఞానజన్య నిర్వేదము స్థాయి అని చెప్పుట సమ్మతమైనచో తత్త్వజ్ఞానమే విభావమని అనవలయును కదా ! అట్లనలేదేమి ? వైరాగ్య భీజము విభావ మనెను. అందు విభావత్వ మెట్లున్నది ? తత్త్వ జ్ఞానమునకు వైరాగ్య భీజాదులు ఉపాయములందురు కాబోలు ! అట్లైన నేమి యనినట్లైనది ? నిర్వేద కారణము తత్త్వజ్ఞానము. తత్త్వజ్ఞాన కారణము వైరాగ్యబీజ మని నట్లైనది. కాగా వైరాగ్యాదులందలి విభావతావ్యవహారము కారణ కారణముగా నున్నదనవలెను. అట్లనుట అత్యంతమతిప్రసంగము. నిర్వేదము వైరాగ్యరూపము "ఎచ్చట నేదియు నుపాదేయము కాదు." అనెడు జ్ఞానమును కలుగ జేయునది. ఇట్టి నిర్వేదము తత్త్వ జ్ఞానమునకే యుపాయ మగుచున్నది. విరక్తుడగువాడు తత్త్వజ్ఞానోదయమున కనుకూలముగా ప్రయత్నపడును. తత్త్వజ్ఞానమున మోక్షము కలుగును. అంతియేకాని తత్త్వము తెలిసి నిర్వేదము పొందుట కాదు. "నిర్వేదమున మోక్షము కలుగు" ననుట యుక్తము కాదు. వైరాగ్యమున ప్రకృతి లయము కలుగునని కదా ! పూజ్యులు పలికిరి. తత్త్వ జ్ఞాని యగు వానికి దృఢతర వైరాగ్య మంతట నుండ వచ్చును. అట్టి వైరాగ్యమె జ్ఞానమునకు పరాకాష్ఠ. కాన తత్త్వజ్ఞానమె స్థాయి కావలెను. వైరాగ్యము తత్త్వజ్ఞాన మాలా పరంపరచే పరిపోషము పొందును. కావున నిర్వేదము స్థాయికాదు. తత్త్వజ్ఞానమె స్థాయి కావలసి యున్నది. తత్త్వజ్ఞానము శమము. శమమె స్థాయి యనుట సముచితముగ నుండును.

"పాముగుగల గోవని కోడెదూడనే వ్యర్థముగ పితికినాడు" "యువతియని లావణ్యము లేని షండు నాలింగనము చేసికొనినాడు" "వైడూర్య మనుకొని కంచుముక్కనే యాశించినాడు." గుణములు

లేని కృపణు నిన్ను ప్రణమించు మూఢుడేమి గొనరప్పలేదు? దీనిలో చిరకాలము భ్రమపడి వంచితుడై స్వీకార్య మేదియు లేదని తెలిసి. సమ్యక్ జ్ఞానము పొందిన వాని స్థితి యున్నది. ఇది నిర్వేద మగునా? తత్త్వజ్ఞాన మగునా? సంశయ మక్కరలేదు. ఇది ఖేదరూపమైన నిర్వేదము. ఇది తత్త్వజ్ఞానములోని భావము కాగలదు. అక్షపాద పాదులు విషయ గంధము మిథ్యాజ్ఞాన మూలమనిరి. మిథ్యాజ్ఞానము తత్త్వజ్ఞానమున నశించు ననిరి. ఆ తత్త్వజ్ఞానము వైరాగ్యమునకు కారణమని వారు తలచినట్లే కదా! "దుఃఖ జన్మ ప్రవృత్తిదోష మిథ్యాజ్ఞానానాం, ఉత్తరోత్తరాపాయే తదనంతరాపాయాత్ అపవర్గః."

ఇట్లు వారనినంత మాత్రమున నేమైనది? వైరాగ్యమె నిర్వేదము కాలేదా? అట్లని ఎవరనిరి? వైరాగ్య నిర్వేదములకు భేదమున్నది. రాగాదుల ప్రధ్వంసము వైరాగ్యము. శోక ప్రవాహ ప్రసర రూపమగు చిత్తవృత్తి విశేషము నిర్వేదము. పోనిండు, వైరాగ్యమె నిర్వేదమని తలచుడు! ఈ వైరాగ్య నిర్వేదము స్వకారణ వశమున మధ్య కలుగునదేకాని మొదటినుండి యుండదు. సాధ్యమోక్షమున వైరాగ్యము సూత్ర స్థానీయము కాలేదు. అదియుగాక ఇది తత్త్వజ్ఞాన జన్యమగుట శమమునే చెప్పినట్లైనది. శమమునకే నిర్వేద నామము పెట్టినట్లైనది. మే మనిన శమమె స్థాయి యనెడు భావము పోషించి నట్లైనది. శమ, శాంతములు పర్యాయము లనుకొందురు కాబోలు! అట్లు తలచ నక్కరలేదు. హాస హాస్యములు పర్యాయములు కావు. అవి సిద్ధ సాధ్యములు లౌకికాలౌకికములు. సాధరణా సాధారణములు. శమ శాంతములు కూడ నిట్టివె. ఇంతటి వైలక్షణ్య ముండగా శమ శాంతములు పర్యాయము లనరాదు. సముచిత చిత్తవృత్తి హృదయ సంవాదమున సహృదయులలో రసీకరించుట యన్నది శమమున నున్నది. శమ చిత్తవృత్తియె పరపురుషార్థో పచితమై శాంత రసత్వము పొందు ననవలెను.

రత్యాదులం దొకటి స్థాయి

కొందరీ విధముగ భావింతురు. రత్యాది చిత్తవృత్తి విశే

షము తెలిసిమిది యున్నవి. అవియె తగిన విభావముల గూడి రసీభ వించును. ఇంకను విభావ విశేష సంశ్రయము కల్గునై విచిత్రముగా భాసించును. అట్లు చిత్ర విచిత్రములగు వాని యందొకటి శాంతము నందు స్థాయి కావచ్చును. వివిక్త సేవనము, శ్రుతము, స్వాత్మ విషయమైన రతిని పోషించును. అట్టి స్వాత్మరతియె మోక్ష సాధన మనియు, అట్టి రతియె స్థాయిగా నుండుననియు శాస్త్రకారు లనిరి. ఆత్మ రతియగు మానవుడు ఆత్మతృప్తుడై ఆత్మ సంతుష్టుడే యగు నేని అతడాచరింప వలసినది లేదు. అని గీతాగురు వనినాడు. సర్వ విషయమును వైకృతముగ చూచినపుడు విశ్వ విశ్వమును శోచ్య ముగ పరిశీలించినపుడు, సాంసారిక వృత్తాంత మంతయు నపకారియని గుర్తించి నపుడు, అసమ్మోహ ప్రధానమగు సాతిశయ వినయ ముద యించును. అట్టి వినయము నాశ్రయించిన మానవుడు సర్వలోక స్పృహణీయమైనను ప్రమదాది బాహ్య విషయ సర్వస్వము నంత నేవగించు కొనును. సాతిశయమగు వినయ ప్రకర్షమున విస్మయ పడును. అట్టి వానికి మోక్ష సిద్ధి యున్నది. కావున వీనిలో నన్య తమ మేదేని స్థాయి కాదగును అని.

ము ని మ త వి రు ద్ధ ము

కాని ఇది ముని మతము కాదు, భరతుడు దీని సమ్మతింపడు. ముని భరతుడు విశిష్ట విభాగములను పరిగణించు చున్నాడు. అట్టి వాని నితరములను పరిగ్రహించు చున్నాడు. దీని నంతను పరిశీ లింపగా నిది నిశ్చితమగును. అలౌకిక హేతు సామగ్రిచే రత్యాదు లపవర్గ విషయము లగుట నంగీకరింప వచ్చును గాని వానిలో నొకటి స్థాయి యగుట కిష్టపడడు. రత్యాద్యనేకములలో నే యొకటియు స్థాయి కాలేదు. వాని స్వరూప తత్త్వము పరిశీలింపగా స్థాయిత్వము సుదృఢ మనలేము. శిథిల ప్రాయముగా గోచరించును. ఉపాయ భేదమున నేదేనియు స్థాయి కావచ్చు ననుటయు భావ శైథిల్యమునే సూచించును. రత్యాదులలో నేదేని యొకటి శాంత స్థాయి యనుట సంగతముగా లేదు.

అ న్ని యు క ల సి స్థా యి

రత్యాదులన్నియు పానక రసము వలె విభాగము లేనివై సంకీర్ణము లగును. పానకమునందు గుడ మరీచ్యాదు లెన్ని కలసినను సమాస్వాద సమయములో వేరు వేరుగా గోచరింపవు. అన్నియు వ్యామిశ్రములై ఏక విధమున భాసించును. అట్లే రత్యాదులును. కాన శాంతమునందు విభాగ హితములైన రత్యాదులన్ని స్థాయి భావములు కావచ్చునని కొందరందురు గాని నిదియు మనోజ్ఞము కాదు. చిత్తవృత్తు లెప్పుడును సమకాలమున కలుగవు. తత్సమయములో త దన్యోదయము విరోధము. అవిభాగమున రత్యాదు లుండుననుట భావ తత్త్వము కాదు. ఇంతగా వాద గోష్ఠిలో స్థాయి కాదగినది కన్పడుట లేదు. అయినచో నిక శాంత స్థాయి ఏది అనిపించును. ఇట మీదట నాయంశమునే వివరింతుము.

సి ద్ధ స్థా యి త

తత్త్వజ్ఞానమె మోక్షసాధనము. కావున మోక్షమున తత్త్వజ్ఞానమె స్థాయి యగుట సముచితము. తత్త్వజ్ఞాన మనునది ఆత్మజ్ఞానమె. ఆత్మ యొక్క జ్ఞానము ఆత్మజ్ఞానము. ఇట్లన్నను జ్ఞానమాత్మేతరమన నక్కర లేదు. ఆత్మగ్రాహ్య మాత్మజ్ఞానము. ఇది ఇంద్రియ జన్య జ్ఞానాదులకన్న పరము. ఈ యంశ మాకరములందు వితతముగా నున్నది. జ్ఞానానందాది విశుద్ధ ధర్మయుక్తమగు యాత్మయే పరికల్పిత విషయోపభోగము లేనిది, శాంతమున స్థాయి యగును. ఇది నిత్యస్థాయి. ఇది సిద్ధస్థాయి భావము. ఇది స్థాయియని వేరుగా వచింప నక్కర లేదు. రత్యాది చిత్తవృత్తులు త త్త త్కారణాంతర సముదయమున నుత్పన్నము లగును. కారణాంతరముల ప్రళయమున నిరుద్ధము లగును. ఉత్పద్య మానములు నిరుధ్య మానములు అగునవి స్థాయి రూపాత్మ భిత్తి నాశ్రయించినవై అపేక్షాకృతముగా స్థాయి భావములని అనుచున్నాము. వానియందు సహజముగ స్థాయిత్వము లేదు. తత్త్వజ్ఞాన మనునది సకల భావాంతరములకును భిత్తిస్థానము. సర్వ స్థాయిలకన్నను స్థాయితమము. రత్యాది చిత్తవృత్తుల నన్నిటిని వ్యభిచారి భావములనుగా నొనర్చును.

కావుననే నిసర్గ సిద్ధముగ సిద్ధస్థాయి భావమని గుర్తింప వలెను. ఇదియే కారణముగ ముని దీనిని వేరుగా గణింప లేదు. వేరుగా పరిగణనము కూడ యుక్తము కాదు. ఖండము, ముండ మున్నచో వాని మధ్యలో గోత్వ మిది మూడవది యని ఎవరును పరిగణింపరు. కాబట్టి నలుబది తొమ్మిది భావములను భరతుడు పరిగణించుట యుక్తమే అగును. తత్త్వజ్ఞానమునకు పృథగ్గణన మెట్లందురు కాబోలు ? పృథగాస్వాదమున్నందున సర్వము సంగతమగునని యందుము. రత్యాదిభావములకు తత్త్వ జ్ఞానమునకును భేద మున్నది. రత్యాదులు ఇతర సంపృక్తములు కొంతగా లౌకిక ప్రతీతికవి గోచరము లగును. చిత్తవృత్త్యంతరముల సంబంధమున కలుషము లగును. ఆత్మజ్ఞాన మిట్లుకాదు. సమాధీతర సమయమున ననుసంధీయమాన మగును గాని వికల్ప రహితముగనే ఉండును. ఇం దేమాత్రము లౌకిక ప్రతీతి లేదు. లోకమున నిది కొంతగా భాసించు గావుత ! అయినను ఇతర స్థాయిభావముల పరిగణించునట్లు దీని పరిగణింప నక్కరలేదు. శాంతేతరములైన రసములందు ఈ సిద్ధస్థాయి యుప యోగము లేదు. ఇది ఎన్నడును వ్యభిచారి భావముల వలె లక్షణీ యము కాదు. వ్యభిచారిత్వము సంభవింపదు. సామాన్యముగా వ్యభి చారులు వైచిత్ర్య మాపాదించునవియగును. ఇది అట్లు కాదు. శమైక స్వభావక మగునిది దమము అనికూడ వ్యపదేశింప తగును. శమమని నిర్వేదమని దీనినన్నచో భావమని యనరాదు. ఈ నిర్వేదములోక నిర్వేదముకన్న విలక్షణము. దారిద్ర్యాదుల వలన లోక నిర్వేదము కలుగును. తత్త్వజ్ఞానము, శమస్థితి, సర్వమిది యాత్మ స్వరూపము. రత్యాదులనునవి యాత్మ యందలి కాలుష్యోపరాగ విశేషములు. ఇది రత్యాదుల ననుగమించినను అవ్యవధానమున సమాధి బలమున విశుద్ధ రూపముతోడనే యుండును. సమాధినుండి వ్యుత్థిత చిత్తుడైనను ప్రశాంతముగనే ఉండును. తత్త్వజ్ఞాన స్వరూపమైన స్థాయిభావము నకు సర్వవిధ లౌకికాలౌకిక చిత్తవృత్తి కలాపము వ్యభిచారి యగును. యమ నియమాదులు తత్త్వజ్ఞానా నుభావములుగా నున్నవి. అంగో పాంగా భినయములును తత్త్వజ్ఞానమున నున్నవి. వానినే స్వభావా భినయములని నిరూపింప దలచితిమి. అట్టి వన్నియు తత్త్వజ్ఞాన

విషయములే యగును. అభినయముల స్వభావమే అట్టిది. ఈశ్వరానుగ్రహాదులు కూడ విభావ రూపమున తత్త్వ జ్ఞానమునకుపష్టంభము సంపాదింప వచ్చును. నాశోన్ముఖము లైన రత్యాదు లిందు ఆస్వాద్యములు కావు. విప్రలంభమున నౌత్సుక్యము, రౌద్రమున నుగ్రత, కరుణ, వీర, భయానకాద్భుతములలో నిర్వేద ధృతి త్రాస హర్షములు, వ్యభిచారి భావములు ప్రధానముగా నవభాసించునట్లు రాగప్రతిపక్షమైన జుగుప్సలో రాగాత్మకములు ముఖ్యముగా భాసింపవు. దయ యను పేరుగల పరోపకార ప్రయత్న రూపమైన నుత్సాహమిం దంతరంగముగ నుండును. స్వాత్మ సంతృప్తుడు, పరార్థ ఘటనోద్యుక్తుడు కావచ్చును. ఇట్లుత్సాహ మంతరంగముగ నున్నదని, కొందరు దయావీరమని, ధర్మవీరమని, తత్త్వ జ్ఞానమును వ్యపదేశించిరి.

ఉత్సాహ మెల్లప్పు డహంకార ప్రాణము. శాంతమున నహంకార శైథిల్యముండును. విరుద్ధముగా నుండునది రతిలో నిర్వేదము వలె వ్యభిచారిగా నుండవచ్చును. పరోపకార కరణమున నుత్సాహమె ప్రకర్షముతో నుండును. ఏ యవస్థయు నుత్సాహ శూన్యముగ నుండదు. ఇచ్ఛా ప్రయత్నములు లేక నేదియు నుండదు. స్వాత్మోద్దేశమున నుండు తత్త్వజ్ఞానికి కర్తవ్యాంతర మేమియు మిగులదు. శాంత హృదయులు కొందరు పరోపకారమునకై శరీర సర్వస్వ మర్పింతురు. అది శాంత విరోధి కాదు. అకృత కృత్యులకు 'ఆత్మానం గోపాయేత్' అని శరీర రక్షణ ముపదిష్ట మగుచున్నది. సన్న్యాసులకు శరీర రక్షాది తాత్పర్యమె ఉండదు. చతుర్వర్గ సాధకత్వమే దేహ రక్షణమున నిదానము. కృతకృత్యుడగు తత్త్వజ్ఞాని, వీతరాగి సన్న్యాసి, జలాగ్ని శ్వభ్రములలో దుముక వచ్చుననియే ఉన్నది. అట్టి వాడెట్లైని శరీరము త్యజింప వచ్చును. అట్టి శరీరము పరార్థమె త్యజింప బడునేని సర్వము సంపన్న మైనట్లే. దేహాత్మ మానవులకు దేహమె సర్వస్వము. ధర్మాదులు నిర్దేశింపక పరార్థమై త్యాగమట్టి వారలకు సంభవింపదు. యుద్ధమందును పర పరాజయమునకై ప్రవర్తించుటయె కాని శరీర త్యాగమునకై యుద్యమింపరు. శుభతర

మగు దేహాంతరము సంపాదింప వలెననియే కొందరు భృగుపతన మొనరింతురు. స్వార్థ ముద్దేశింపక కేవలము పరార్థ సంపత్తికై ప్రయత్నించుట, దేహత్యాగ పర్యంత ముపదేశ మిచ్చుట, ఆత్మ జ్ఞానము లేని వారలకు కుదరనే కుదరదు. తత్త్వ జ్ఞానులగు వారు ఏ ఆశ్రమ మందున్నను ముక్తి భాజను లగుదురని స్మార్త వచన మున్నది. తత్త్వజ్ఞాన నిష్ఠుడు గృహస్థుడును ముక్తు డగునట! బోధి సత్త్వులు కొందరున్నారు. పరార్థమై ప్రయత్నించుటయె వారి ధర్మము. పరోపకారమె ఫలమని భావింతురు. ఇట్టి అభిసంధి వార లకు దృఢ మున్నది. అందుననే వారలకు తదుచిత దేహమే కలు గును. పరోపకారమున త్రివర్గ సంపత్తియే ప్రధానమని భావించు వారు అల్లే యుందురు. అర్థ కామోత్తర మైన సర్వ చరితము సకల లోక హృదయ సంవాదమున సుందర ప్రయోజనముగ నాటకమున నుండవలెనని లక్షణకారు లనిరి. తత్త్వజ్ఞానమునకు తగిన బీజ సంస్కా రములచే భావితులగు వారు ఇందు హృదయ సంవాదము పొంద గలరు. కాన శాంత మున్నదని అంగీకరింప వలెను. చిరంతనుల పుస్తకములందు శమ స్థాయి భావాత్మకమైన శాంత మనెడు రస మును భరతుడు లక్షణ పురస్సరముగ నిరూపించుట గోచర మగు చున్నది. ఇదియు నిచట ముఖ్యముగ పరిగ్రాహ్యము. సర్వరసములు సమాస్వాదమున శాంత ప్రాయముగనే ఉన్నవి. విషయ వ్యావృత్తి వలన కలుగునదియే కాదు. రసమునకు సంబంధించిన పర్యంతా స్వాదము సర్వము శాంత స్వరూపముగనే ఉండుట రస విదుల కతి గోచరము; శాంతముఖ్యత సర్వలాభముతో నున్నది. ఇతరములు సంస్కారాంతర ములతో నుండును. ఇది యట్లుకాదు. సర్వ రస ములకిది ప్రకృతి. సామాన్యముగా నుండు దానిని వేరుగా పరిగణిం చక పోవుట లోకమునగూడ విశ్రుతము. శాంతస్థాయి సామాన్యా త్మక మగుట వేరుగా పరిగణితము కాలేదు. వివేచకులగు వారు సామాన్యమును విశేషములతో కలియ గలపరు. సామాజికాస్వాదము వివేచకత్వము నవలంబించి యుండును. శాంతమును వారి ప్రతీతిలో విషయమై యుండును. కాన శృంగారాదులకన్న నిది పృథగ్భా తము.

శ్రీ సిద్ధాంత శాస్త్రము

ఇతిహాసములలో, పురాణములలో, శబ్దకోశములలో రసములు తొమ్మిది అనియే ప్రతీతి యున్నది. శ్రీ మత్సిద్ధాంత శాస్త్రము లందును శాంతమును నిరూపించినారు. 'అష్టానా మిహదేహానాం శృంగారాదీన్ ప్రదర్శయేత్, మధ్యేచ దేవదేవస్య శాంతం రూపం ప్రకల్పయేత్.' ఎనిమిది మంది దేవులకు శృంగారాదు లెనిమిది రసములను నిరూపింప వలెను. అష్టదేవుల మధ్యలో దేవ దేవునకు శాంతరూపము కల్పింప వలెను, అని సిద్ధాంత శాస్త్రము చెప్పినది. శాంతమునందు వైరాగ్య సంసార భీరుత్వాదులు విభావములు. వైరాగ్యాదులు నిరూపింప శాంతము సుజ్ఞాత మగును. మోక్ష శాస్త్ర చింతాదు లనుభావములు. నిర్వేద, మతి, ధృతి, స్మృత్యాదులు వ్యభిచారి భావములు. భక్తి శ్రద్ధ లనునవి ఈశ్వర ప్రణిధాన విషయముగనే ఉండును. వానిని వేరు రసములని అన నక్కరలేదు. ఈ నిరూపణ సముచితముగ ఈ సంగ్రహ కారికను భావింప వచ్చును.

౨౦౮. మోక్షాధ్యాత్మ నిమిత్తః తత్త్వజ్ఞానార్థ హేతు సంయుక్తః
నిశ్శ్రేయసధర్మయుతః శాంతరసోనామ విజ్ఞేయః

ఈ కారికలో మూడు విశేషము లున్నవి. మూడింటిలో విభావ స్థాయ్యనుభావ యోగము నిదర్శిత మైనది. తమతమ నిమిత్త మను సరించి శాంతము వలన భావము కలుగునని, నిమిత్తము తొలగిపోగా, శాంతము నందే భావము లయించునని భరతుడనుట భావగర్భముగా నున్నది. శాంతము సర్వప్రకృతి యని చెప్పినట్లైనది.

శాంతాస్వాద మీ విధముగా నుండును. ఉత్సాహ రత్యాదు లన్నియు నుపరాగము సంపాదించును. ఆత్మ స్వరూపమునందు వాని వలన నొక యుపరంజనము కలుగు చున్నది. ఉపరక్తమైన ఆత్మ స్వరూపమె వానియం దనుభూత మగును. దారమున దూరదూర ముగా రత్నములను కూర్చినపుడు రత్నాంతరాళమందు సితతరముగా సూత్రము నిర్భాసించును. రత్యాదు లుపరంజకముగా నున్నప్పుడు వానియం దాత్మ స్వరూప మిట్లే సిత సూత్రమువలె గోచరించును. రత్యాదు లేవియు నుపరంజకములుగా లేకపోయినను ఆత్మ భావము

వలె శాంతము భాసించును. ఇట్లు భాసమానమగు నిది సకల దుఃఖ-జాల హీనమై పరోన్ముఖత్వ మిచ్చునదై పరమానంద లాభమున సంవిదేకరూపమై విభాత మగును. ప్రయోగ ప్రబంధముల మహిమచే సాధారణ రూపమున నిర్భాసించి అంతర్ముఖా వస్థాభేద మున లోకో త్తరానంద మిచ్చి సంవిన్మయమగు హృదయ సంవాద మగును. ఇది దీని తత్త్వాస్వాద ప్రక్రియ.

ఇట్లే రసములు తొమ్మిదియే. ఇవియే పుమర్థో పయోగులు. రంజనాధిక్య ముండుటను బట్టి ఇవియే ఉపదేశింప దగినవి. వీని కతిరిక్తముగా రసాంతరములు సంభవింపవు. ఆర్ద్రతా స్థాయికముగా స్నేహము రసమని కొంద రందురు. గంధ స్థాయికముగా లౌల్య రసమని కొంద రందురు. ఇట్లే భక్తియు రసమను వారునున్నారు. ఇట్లనుట రసహృదయము కాదు. ఇవన్నియు రత్యుత్సాహాదులందే పర్యవసించును. లక్షణ లక్షితముగ నవ రసాఖ్యాన మింతవరకు జరిగినది. ఇటుపై భావలక్షణ మపేక్షితము. రసలక్షణ మున్నగాని భావాది లక్షణము పూర్ణము గాదు. రస లక్షణమును భావ విభా వాదులు నిరూపించిన గాని పూర్ణము కానేరదు. సర్వము రసము కేంద్రీకరించు కొనినవి యగుట వాక్యైక వాక్యమున నిఖిలము రస లక్షణమే యగును.

భా వ చ క్ర ము

ఇప్పు డిక భావముల వ్యాఖ్యానింతుము. ఈ మాట యిది వరలో ననినదే. మఱల చెప్పుటేల? "పూర్వపు క్రమము ననుసరించి విభావాదులను జెప్పవలయును. కాని ప్రధానము లగుట స్థాయివ్యభి చారుల రూపింప వలెను. అందుననె మఱల నిట్లనుట". అని కొంద అనుకొందురు. ఇది యట్లుకాదు. "వయం తు బ్రూమః" మేమిట్లం దుము. భావశబ్దమున చిత్తవృత్తివిశేషములె వివక్షితములు. ఆ భావ ములకు యోగ్యతావశమున యథాయోగముగా స్థాయి సంచారి విభావానురూపత సంభవించును. బాహ్యములయిన ఋతుమాల్యాది విభావములు, బాష్పాదు లయిన యనుభావములు భావశబ్దమున వ్యపదేశింప దగవు. స్థాయి వ్యభిచారి సాత్వికములె భావములు.

విభావానుభావములకు ప్రాసంగికముగా లక్షణము చెప్పెదము— ''విభావానుభావములు కూడ సంవిత్స్వభావమున నిమజ్జనోన్మజ్జనము పొందుట యున్నదని సంవిదాత్మకములె యని భావించిన, విశ్వ మంతయు భావమయమె యగును. అప్పు డభినయధర్మి మొదలగు వానిని వేరుగాచెప్పుట కుదురదు. కాన స్థాయి వ్యభిచారి సాత్త్వికములె భావములనుట యుక్తిసంగతము. భావములు చిత్తవృత్త్యాత్మకములు. భావపదమున రెండు వ్యుత్పత్తులు సంభావితములు కావచ్చును. ''భవతీతి భావః'' అని యొకటి. ''భావయతీతిభావః'' అని రెండు. రతిభావ మని యనినప్పుడు రతిప్రాదుర్భావములో ప్రకర్షగతి భాసించును. మొదటి భవనము పిమ్మట నుండదు. అప్పటిదా యనంతర ముండదు. వీనిలో తరతమభావముండును. ఇట్టి చిత్త వృత్త్యాత్మకము లయిన భావములు పరిమితకాలభావులై గోచరించును. ఇది మొదటిరీతి ననుసరింప లభించెడి తాత్పర్యము. భావింపజేయు నను రెండవవ్యుత్పత్తి చూడ నిది లభించును. ''భావయంతి, ఆస్వాదనం కుర్వంతి, హృదయం వ్యాప్నువంతి'' ''భావింప జేయును. ఆస్వాదన మాపాదించును. హృదయము వ్యాపించును''. అని. భావ పదమున నిట్లనుద్భిన్నార్థము లున్నవి. అనుద్భిన్నోద్భేదమున భావ భావమును విశదము చేయుట యుక్తము.

౨౮౫. ''భావా ఇతి కస్మాత్ ? కిం భవంతీతి భావాః ?
కిం వా భావయంతీతి భావాః ? —''

భావము అని యనుట యేల ? ఉద్భవనమునవె యవి భావములా ? భావింప చేయుచున్నవి కావున భావము లగుచున్నవా ? అయినచో నవి వేనిని భావింప జేయును ? వేనివ్యాపించును ? ఏమియాచరించును ? ఇట్లు భావవిషయమున ప్రశ్న కలుగును. ఇందిది సమాధానము. వాగంగసత్త్వోపేతము లయిన కావ్యార్థములను భావింప జేయునవి కావున భావము లని యనదగును. కావ్యము కవనీయము. అందు పదార్థవాక్యార్థములు రసములందే పర్యవసానము పొందును. కావ్యమున ప్రధానము లగుట యసాధారణము లగుట రసములు కావ్యార్థము లగుచున్నవి. ప్రధానముగా నర్థింపబడునవి యగుట రసము లర్థములు. అర్థశబ్ద మిం దభిధేయవాచి కాదు. రసాదులు స్వశబ్దాభిధేయ

ము లు కావని ధ్వనికారాదులు నిరూపించిరి. తద్వివరణమయిన సహృదయాలోక లోచనమందు నిది వివృతమయినది. కావ్యార్థములగు రసముల నివి భావింపజేయును. ఆస్వాద్యమగు లౌకికార్థ మంతయు స్థాయివ్యభిచారికలాపముననె నివృత్తమగును. మొదట స్థాయి యవభాసించును. అనంతరము సర్వసాధారణభావమున నాస్వాద ముదయించును. మొదట గోచరించియు నుత్తరభూమి నందికొని యాస్వాదమునకు భావకము నిష్పాదకము నగును. వాగంగసత్వములు సంబంధించియున్న కావ్యార్థములను భావములు భావింపచేయును. ఆహార్య మంతగా ముఖ్యము కానందున నిందు జేరలేదు. వాచికాదులె యంతరంగములు, కావ్యము వలన గూడ రసాస్వాదము కలుగును కదా! కావ్యమున నాహార్యమునకు పూర్ణత లేదు. అందుననె యిందది యుపాత్తము కాలేదు. చిత్తవృత్తులలౌకికములు. వాచికాద్యభినయ ప్రక్రియారూఢములై లౌకికదశలో నాస్వాద్యము కాని స్వాత్మస్వరూపము నిప్పు డావిష్కరింప జేయును.

భావపదము భూ ధాతు నిష్పన్నము. భావితము వాసితము కృతము మూడు సమానార్థములు. లోకమున గూడ నిది ప్రసిద్ధము. ''ఈ గంధమున రసమున నిది సర్వము భావితము''. అని. ఇది యంతయు వ్యాప్త్యర్థము. కస్తూరికాగంధము వ్యాపించినది. గుణమునకు సంక్రాంతి లేనందున కస్తూరిగంధము వేరొక గంధమును కలుగ జేయదు. ఆ గంధసదృశ మయిన గంధాంతరము నచట కలుగదు. గంధాదులు యావద్ద్రవ్యభావులు. కేవలము కస్తూరికాద్రవ్యమె రూప దేశ చైతన్యాక్రమణ స్వభావము కలదై వస్త్రాదికమున గూడ నట్టి ప్రతిపత్తి కలుగజేయును. అట్లె ప్రకృతమున గూడ భావింపవలెను. మొదటి దశలో వాచికాద్యభినయములు దేశ కాల విశేషగతములు గనె భాసించును. కాని సాధారణీభావము పొందినపై మృగమదామోద విధానమున సామాజికులను వ్యాపించును. అప్పుడు సామాజికాత్మలను స్వచిత్తవృత్తి వ్యాపన ద్వారమున భావింపజేయును. కాన నివి భావములు. ఈ విషయమున వ్యుత్ప

త్త్యంతరమును దర్శించు ప్రాక్తన వ్యుత్పత్తిగ్రాహకము లయిన శ్లోకములు గలవు.

> ౨౯౦. "విభావైరాహృతో యోఽర్థో హ్యనుభావైస్తు గమ్యతే
> వాగంగసత్త్వాభినయైః స భావ ఇతి సంజ్ఞితః
> ౨౯౧. వాగంగముఖరాగేణ సత్త్వేనాభినయేన చ
> కవేరంతర్గతం భావం భావయన్భావ ఉచ్యతే
> ౨౯౨. నానాభినయసంబద్ధాన్భావయంతి రసానిమాన్
> యస్మాత్తస్మాదమీ భావా విజ్ఞేయా నాట్యయోక్తృభిః"

విభావ మనునది విషయము. వానిచే నిష్పాదిత మగు నర్థము వాగంగసత్త్వాభినయరూపము లయిన యనుభావములచే గమ్యమాన మగును. దానికే భావమని సంజ్ఞ. వాగంగసత్త్వాభినయము లను భావములు. స్వాభినయసంహితము లయిన వ్యభిచారిభావములను గూడ నిచట కొందరు సంభావించుచు వ్యభిచారిభావములచే భావము మిశ్రీకృత మగు ననుచున్నారు. వ్యభిచారులకును వ్యభిచారు లుండును. నిర్వేదమున చింత వ్యభిచారి. శ్రమమునకు నిర్వేదము వ్యభిచారి అని వారి భావము. ఇట్లనుట యుక్తము కాదు. స్థాయి భావమునకు వ్యభిచారిత కలుగ వచ్చును. కాని వ్యభిచారిభావము లకు స్థాయిత రాదు. వ్యభిచారులకును స్థాయిభావత్వముకలుగునేని మూలవ్యభిచారి యాస్వాదమున రసాంతరమును కలుగ వలసి యుండును. వ్యభిచారిభావమునకు వ్యభిచారిభావముండు ననుట కన్న ముఖ్యమయిన స్థాయిభావమునకె యన్నియు వ్యభిచారు లనుట యుక్తముగా నుండును. విభావనిర్ణీత మనుభావములచే గమ్య మగు నని భావనిర్వచనము చేయుట లోకానుసారిగా నున్నది. కవి నట శిక్షోపయోగిగా నున్నది. ఇదివరలో పలికిన రెండువ్యుత్పత్తులు సామాజికాభిప్రాయము ననుసరించినవి. ఇదియె శ్లోకద్వయమున వ్యక్త మగును. వాగంగముఖరాగమున సత్త్వమున నభినయమున కవి యంతర్గత మగు భావమును భావింప జేయునది భావమగును. నానాభినయసంబద్ధము లగు రసముల సామాజికులను భావింప జేయు నవి యగుటచే భావవ్యవహారము కలుగునని నాట్యప్రయోక్తలు గుర్తింప వలెను. వర్ణనానిపుణు డగు కవి యనాది ప్రాక్తన

సంస్కార ప్రతిభానమయ మగు భావము కలవాడై యుండును. అది లౌకికవిషయజన్యము కాదు. దేశకాలాదిభేద మందుండదు. అది సర్వసాధారణీభావమున సమాస్వాదయోగ్యము. అట్టిదానిని సమాస్వాదయోగ్యముగ జేయునదియె భావము. భావము చిత్తవృత్తిలక్షణమని చెప్పితిమి. వాగంగముఖరాగ మనుచోట ముఖరాగము వైవర్ణ్యరూప మయిన సాత్త్వికము. సత్త్వము చిత్తైకాగ్రత. తజ్జనితము సాత్త్వికము. వైవర్ణ్యాత్మక మయిన ముఖరాగము సాత్త్వికాంతర్గత మయినను ప్రాధాన్యమున పునరుక్త మయినది. శుభాభినయ మంగోపాంగయుక్తముగా నున్నను ముఖరాగము లేకపోయినచో శోభాన్వితముగా నుండ దందురు. అందునను ముఖరాగము సూచిత మయినది. ఈ భావములు సామాజికుల విశిష్టచిత్తవృత్తులను రసన యోగ్యముల నొనరింప గలవు. అట్లు వారి మానసములు భావితము లగును. భావములు వారికి తగిన యుద్బోధ మీయగలవు. సామాజికు లెల్లప్పుడు సర్వభావములను బుద్ధివిషయములనుగా జేసికొన జాలరు. ఈ భావము లాస్వాద్యము లనువారి బుద్ధివిషయములను జేయగలవు. నానాభినయసహితములగు రసములను భావింపజేయు ననుట, అభినయములుకూడ బుద్ధిగోచరము లగునని భావము. భావములు స్వగతయోగ్యరూపమున రసములను రసనయోగ్యములుగ నొనరించుటయె యధివాసనాత్మక మయిన భావన. నిర్వేదోపరక్త మగు రతి యాత్మన్యుపరక్త మగునట్లు అలౌకికాస్వాదవిషయము లగు స్థాయిభావములను భావము లధివాసింప జేయగలవు.

ఇది రసప్రకరణ మగుట చిత్తవృత్త్యుద్భవహేతు వయిన విషయము విభావార్థ మని విజ్ఞాత మయినది. అయినను విభావ మనుటలో ప్రవృత్తినిమిత్తము తెలియవలసి యున్నది. విభావమని యనుటేల? ఋతుమాల్యాదులు విభావశబ్దమున వ్యపదిష్టము లగుటలో హేతు వేమి? ఇదిగో చెప్పెదము. విభావ మనునది విజ్ఞానార్థము. విభావము, కారణము, నిమిత్తము, హేతువు అనునివి పర్యాయములు. వాగంగసత్త్వాభినయము దీనిచే విభావిత మగును గావున నిది విభావ మగుచున్నది. "విభావ్యతే ఇతి విభావః", విభావితము విజ్ఞాతము

అనునవి సమానార్థకములు. స్థాయిభావములకు వ్యభిచారిభావముల కును వాగాద్యభినయము లున్నవి. వాగాద్యభినయసహితము లయిన స్థాయివ్యభిచారిభావములు వీనిచే విశిష్టస్వరూపమున విజ్ఞాతము లగును. అందుచే నివి విభావము లగుచున్నవి. అభినయము లనేక కారణముల వలన గలుగుట ప్రసిద్ధముగ నున్నది. చూడుము. హాసము హర్షాదుల వలన గలుగును. ఘర్మము, ధూమము, రోగము మొదలగు వానివలన బాష్ప ముదయించును. ఆ బాష్పము వలన ఘర్మాదులలో నేది గోచరమగును? ఘర్మమె గోచరించునా? ధూమమె గోచరించునా? ఇట్టి సందేహమున విభావము సహకారి. విభావము ఝుడితి నిశ్చయము గోచరింప జేయును.

౨౮౩. బహవోఽర్థా విభావ్యంతే వాగంగాభినయాశ్రయాః
అనేన యస్మాత్తేనాయంవిభావ ఇతి సంజ్ఞితః

వాగంగాభినయముల కాశ్రయము లయిన నానావిధ రసభావార్థములు బాగుగా దీనిచే విభావితము లగును గావున నిది "విభావ" సంజ్ఞ కల దయినదని పరంపరాగత మయిన శ్లోకమును గలదు.

అనుభావము

అనుభావ మనునది యేమి? చేష్టాదుల ననుభావము లని యేల యనవలెను? ఇందిది యుత్తరము. వాచికాంగికసాత్త్వికాభినయము దీనిచే ననుభావిత మగును. చిత్తవృత్తిస్వరూపము లయిన భావములను సూచించునవై వెలువడు వాచికాద్యభినయములు స్పష్టగోచరము లగుట కివి యుపకరించును.

౨౮౪. వాగంగాభినయేనేహ యతస్త్వర్థోఽనుభావ్యతే
శాఖాంగోపాంగ సంయుక్తస్త్వనుభావస్తతః స్మృతః

అంగోపాంగముల కూడిన యర్థము వాగంగాభినయమున ననుభావిత మగును గావున అనుభావ మని వ్యవహారము కలిగినది. కాగా భావము లిట్లు విభావానుభావసంయుక్తము లని తేలినది. భావము వ్యాఖ్యాత మయినది. విభావానుభావములను జెప్పగా భావస్వరూపము విశద మగును. భావము సిద్ధస్వరూప మగును. భావముల జెప్పునపుడు విభావానుభావములను జెప్పవలయును. విభావానుభావ

సంయుక్తము లయిన భావముల లక్షణనిదర్శనముల జెప్పట సముచితము. అందు విభావానుభావములు లోకప్రసిద్ధములు. లోకస్వభావానుగతములు. కాన వానికి లక్షణము చెప్ప నక్కరలేదు.

౨౯౫. లోకస్వభావసంసిద్ధా లోకయాత్రానుగామినః
అనుభావా విభావాశ్చ జ్ఞేయాస్త్వభినయే బుధైః

అనుభావములు విభావములును లోకస్వభావముననె సిద్ధము లగుచున్నవి. లోకయాత్ర ననుసరించి యున్నవి. అభినయములం దీ విధాన మిట్లు ప్రసిద్ధమై యున్నదని బుధులు గుర్తింతురు. ఎనిమిది స్థాయిభావములు. ముప్పదిమూడు వ్యభిచారి భావములు. ఎనిమిది సాత్త్వికభావములు. ఇట్లు భావములు త్రిభేదములు. ఇవి కావ్యరసాభివ్యక్తి హేతువులు. ఇవి యన్నియు నలుబది తొమ్మిది భావము లున్నవని తెలియ వలెను. వీని వలని సామాన్యగుణయోగమున రసములు నిష్పన్నము లగును.

౨౯౬. యోఽర్థో హృదయసంవాదీ తస్య భావో రసోద్భవః
శరీరం వ్యాప్యతే తేన శుష్కం కాష్ఠమివాగ్నినా

సహృదయుల హృదయసంవాదము పొందిన రసోద్భవభావము సర్వము శరీర మంతట ప్రసరించును. శుష్క మయిన కాష్ఠము నగ్ని వ్యాపించిన విధమున భావము శరీరధాతువు లం దంతట ప్రసరించును.

విభావానుభావములు కావ్యార్థము నాశ్రయించి యుండును. వానిచే నీ నలుబదితొమ్మిది భావము లభినిష్పన్నము లగును. ఆ భావములచే నయిన సామాన్యగుణయోగమున రసములు నిష్పన్నము లగును. కాగా స్థాయిభావములె రసత్వము పొందుట యెట్లు కుదురును? ఇదిగో! చెప్పెదము. ఈ లోకదృష్టాంతము భావింపుము! సామాన్యముగా మానవులంద రేకవిధముగా నుందురు. సమాన లక్షణములతో నుందురు. పాణిపాదోదర శరీరములు తుల్యముగా నుండును. అంగప్రత్యంగములు సమముగా నుండును. ఇట్లు పురుషు లంతట సమానలక్షణములతో నున్నను కులము, శీలము, విద్య, కర్మ, శిల్పములందు విచక్షణు లగుట వలన కొందరు మాత్రమె రాజత్వము పొందుదురు. ఇతరు లల్పబుద్ధులు మరికొందరు వారలకె యనుచరు

లగుదురు. ఇట్లే ప్రకృతమున గూడ పరిశీలింప వచ్చును. విభావాను భావవ్యభిచారిభావములు స్థాయిభావముల నాశ్రయించి యున్నవి. స్థాయిభావము లనేకముల కాశ్రయములుగా నున్నందున ప్రధానములై స్వామిరూపమున నుండును. తదితరభావములు స్థాయిభావముల కంగములై యుండును. స్థాయీతరభావము లితరస్థానము లందుండు పురుషుల వలె నప్రధానములు కదా! ఇట్లు స్థాయీతరభావములు గుణరూపమున (అప్రధాన) స్థాయిభావముల నాశ్రయించి యుండును. వ్యభిచారిభావములు పరిజనములుగా నుండును. ఇట్లు స్థాయిభావములు సర్వప్రధానభావమున నుండుటచే స్థాయిభావములు రసత్వము పొందుట సూచిత మయినది. ఇందేమి దృష్టాంత మందురో? నరేంద్రుడు బహుజనపరివారములతో గూడి యున్నను ఆ నరేంద్రుడే నరేంద్రఖ్యాతి వహించును. ఎంత గొప్పవా డయినను వేరొక పురుషు డా ప్రఖ్యాతి వహింపజాలడు. అదేవిధముగ విభావానుభావ వ్యభిచారి పరివృత మయిన స్థాయిభావమె రసనామము పొందునది యగును. ఈ విషయము నిట్లు శ్లోకించిరి.

౨౯౩. యథా నరాణాం నృపతిః శిష్యాణాం చ యథా గురుః
ఏవం హి సర్వభావానాం భావః స్థాయీ మహానిహ

సమానలక్షణలక్షితు లయినను నరులందరు నరేంద్రులు కాజాలరు. విశిష్టగుణయుక్తు డొకడు మాత్రము నృపతి యగును. ఆతడు సర్వాధికుడు. శిష్యజను లనేకు లుందురు. వారిలో నొకడు విచక్షణుడు గురు వగును. ఆతడు సర్వాధికుడు. ఇట్లే సర్వభావములలో స్థాయిభావము సర్వాధికముగ నుండును. ఇంతవఱకు రససంజ్ఞ కల వాని లక్షణనిదర్శనములు నిరూపితము లయినవి. ఇక భావసామాన్యలక్షణము చెప్పెదము.

స్థాయిభావములు

రతి: స్థాయిభావములందు రతి యనునది ప్రమోదాత్మకము. ఋతువు, మాల్యము, అనులేపనము, ఆభరణము, భోజనము, వరభవనము, వీని యనుభవనము, అప్రతికూలత మొదలగు విభావము

౪౨౧. రాజోపచారయుక్తా ప్రసాదన క్రోధ దంభ సంయుక్తా
నాయక దేవీ దూతీ సపరిజనా నాటికా జ్ఞేయా

ప్రకరణనాటకములచే నయిన భేదమున నాటిక కలుగుననిదూరాన్వయమున గుర్తించునది. నాటికలో నంతయు నాటకలక్షణముండదు. అంతయు ప్రకరణలక్షణ ముండదు. ఉభయలక్షణసంబంధ సాంకర్య ముండును. ఇట్లు లక్షణాన్యత్వమున నాటిక యని వేరుగా పరిగణింపవలసి యున్నది. నాటికలో వస్తు వనదగిన చరితముత్పాద్యముగా నుండును. నృపతి యగు నాయకు నిది యవలంబించియుండును. అంతఃపుర సంగీతక కన్య నుద్దేశించి నాటికను నిర్మింపవలెను. అంతఃపురకన్యను గాని సంగీతశాలాకన్యను గాని పొందదగినట్లుగా నిశ్చయించి నాటిక నిర్మింప వలెను. నాటిక స్త్రీప్రాయము. స్త్రీలు బహులముగా నుందురు. ఇందు నాల్గంకము లుండును. ఏదేనియొక యవస్థావిశేషమునకు సరసముగా నవస్థాసమావాప మొనరించుట సమంజసముగా నుండు నని భావము. నాటిక లలితాభినయాత్మక మగుటచే కైశికీబంధము రమ్యముగా నుండవలెను. నాల్గువిధములయిన కైశిక్యంగములు నాటికలో పూర్ణముగా సువిహితములు కావలెను. నానావిధములయిన నృత్తములు గీతములు పాఠ్యములు నాటికలో శోభాసంధాయకము లగును. రతిపురస్సర మయిన సంభోగ మిందు ముఖ్యము. రాజ్యప్రాప్త్యాదిరూప మయిన యాత్మయిందు ప్రధానఫలముగా నుండును. అందువనె రాజగతోపచారములతో వ్యవహారములతో నిది యుండదగును. అన్యనాయిక నుద్దేశించిన వ్యవహార మిందుండును గావున తత్పూర్వనాయికాగతములయిన క్రోధ ప్రసాద వంచనము లిం దవశ్య ముండును. అన్యకన్యను రాజు వలచినాడని పూర్వనాయిక కోపించుట; యామె కోపించిన దని రాజు బ్రతిమలాడికొని ప్రసన్నను జేయుట, పిమ్మట నామెను వంచనము చేయుట సర్వ మిందవశ్యంభావి. ఈ వైరీత్యనుసారమున క్రోధ ప్రసాద వంచనముల క్రమ ముచితము. కాని మూలములో ప్రసాదన క్రోధ దంభము లని క్రోధమునకు పశ్చాత్పాత ముండుట యార్యాను రోధమున యని గుర్తించునది. ఏ నాయికకు క్రోధము కలుగునో యా నాయిక నింతదనుక చెప్పలేదు. చివరి పాద మీ యంశమునె

నివేదించును. నాయకుని దేవ్యాది నాయిక లిందుందురు. అభిలషిత నాయికాంతరవిషయమున దూతిక లుందురు. పరిజను లుందురు. నాటిక సపరిజన మనుట పరిజనసమృద్ధి సూచిత మగును. ఈ యంశము లున్నచో నాటిక యగునని ప్రయోక్తలు గుర్తింతురు.

ఇందు నిరూపించని సంధిసంధ్యంగములు మొదలగునవి యన్నియు పూర్వనిరూపిత విధమున గుర్తించునది. దేవి కన్యయు ఖ్యాత యని యఖ్యాత యని రెండువిధముల నుందురు. కన్య యంతఃపురకన్య యని, సంగీతకన్య యని ద్వివిధ. నాయకుడు నృపతి యనునంతమాత్రము నాటకోపజీవితము. ప్రఖ్యాతత్వ మపేక్షితము కాదు. ప్రఖ్యాతుడు కావచ్చును. కాకపోవచ్చును. ఇట్టి భేదద్వయ మున గూడ భేదము సంభవించును. ప్రకరణాంశసంబంధమున నుత్పాద్యవస్తు వుండునని నాటకలక్షణాంశసంయోగమున నాయకుడు నృపతిగా నుండునని కొందరు కొందరాయోజనము చేసినారు. ఈ నాటికాపద మభినేయరూపకమాత్ర పరము. సౌకుమార్యప్రదర్శనము నకై స్త్రీత్వనిర్దేశ మున్నది. కాన ప్రకరణికయు నుండవచ్చును. సార్థవాహాదులు నాయకు లగుదురు. ప్రకరణిక కైశికీప్రధానముగా నుండును. అనియు కొందరనిరి. ఇట్లిచట నాటికను లక్షిత మొనర్చి నను ప్రకరణనాటకలక్షణములె యిట్లు నిర్దిష్టము లయిన వని గ్రహింప దగును. సంక్షిప్తముగా నీ లక్షణ మేవంవిధమున నిరూపిత మయి నది. లక్షణయోగమున నిక స మ వ కా ర ము ను నిరూపింప వలసి యున్నది.

స మ వ కా ర ము

ఇప్పుడు సమవకారమును నిరూపించుటేమి? ఉద్దేశక్రమ మిట్లులేదు కదా! నాటకప్రకరణముల యనంతరము వీథి యున్నది. అనంతరము సమవకార మున్నది. ఈ మధ్యలో నాటిక నిరూపిత మయినది. ఉద్దేశక్రమత్యాగమున నేమిఫలము? ఉద్దేశ మిచట పరిగణనీయము కాదేమి? ఉద్దేశక్రమము నాటికానిరూపణమున విచ్ఛిన్న మయినది కదా! నాటకప్రకరణములు ప్రధానములని సంభావించితిరి. వానిలో వ్యుత్పాద్య మధిక మని యంటిరి. వాని

ప్రాథమ్య ముచిత మగుగాపుత. ఉద్దేశక్రమభంగమున వీథి నిరూపింపక సమవకారము నిరూపించు టేల? అనియా శంక.

ఇందిది సమాధి. ఉద్దేశక్రమ మిచట పరిగణనీయము కాదు. కావుననె నాటికచే విచ్ఛిన్న మయినది. నాటకప్రకరణములందు వృత్తావ్యభూయస్త్వ మున్నది. సమవకారమునందు నది యున్నది. సమవకారమును వానివలె త్రివర్గోపాయము ప్రదర్శించును. తత్తద్దేవతాభక్తులు తచ్చరితపురస్సరులై యుందురు. ఆ యా యుపాయము లాదరింతురు. ఇది యిందలి రీతిసీతి. ఈ యభిప్రాయముననె దివ్యు డిందు నాయకుడుగా నుండుట నిషిద్ధ మగుచున్నది. దివ్యనాయకుల భూయస్తరచరితమును కాని, కాని దానిని గాని వితతముగా ననుకరణమున ప్రదర్శించుట యున్నది. ఆ వితతవృత్తమధ్యమున సమాపతితము లయిన నిర్వేదాదు లున్నచో ప్రయోగము రంజకముగా నుండును. లేకున్న ప్రయోగ మరంజక మగును. నాటకగత మయిన యంకైకదేశము వలె నిదియు రంజకము కాదు. నాటకాదులలో భూయస్తర మయిన చరిత మనేకాంగములు కల రంజకవర్గము లేకున్న రంజకము కానందున నాటకమున దివ్యనాయకనిషేధము నిరూపితము కాలేదు. అచట పతాకాప్రకరీనాయకులుగా దివ్యులుండుట యంగీకృత మయినది. అందు రాజప్రభృతులు బహుతర ఫలానుబంధము కల మహాఫలము సంప్రయాససాధ్య మని వృత్తావ్యదితులు కాగలరు. ఈ సమవకారమున త్రివర్గోపాయమాత్రముననె వృత్తావ్యదితు లగుదు రనుట యిందలి విశేషము. అన్యరూపకము లేకాంకము లయినందున త్రివర్గోపాయములు కలవి కాజాలవు. రూపకములలో డిమమున నాలుగంకము లున్నవి. అయిన నది పశ్చాన్నిర్దిష్ట మయినది. ఇందలి యుపపత్తిని తల్లక్షణమున నిరూపింతుము. కాగా త్రివర్గోపాయ వృత్తావ్యదక మయినందున ననేకాంకము లున్నందున నిట్టి నాటకప్రకరణముల యనంతర మిట్టి సమవకారమును లక్షణలక్షిత మొనరించుట యుక్తమె యగును. "అలం బహునా"

౪.౨౨. దేవాసుర బీజ కృతః ప్రఖ్యా తోదాత్తనాయకశ్చైవ
త్ర్యంకస్తథా త్రికపటః త్రివిద్రవః స్యా త్త్రిశృంగారః
ద్వాదశ నాయక బహులో హ్యష్టాదశ నాటికా ప్రమాణశ్చ

సమవకారములో దేవాసురుల ఫలసంపాదనోపాయాత్మక మయిన బీజరచన ముండును. నాయకులు ప్రఖ్యాతు లుదాత్తులుగా నుందురు. దేవాసురులును కొందర ప్రఖ్యాతులు బృహత్కథాదు లందున్నారు. కొందర ప్రఖ్యాతులను స్వయ మభ్యూహించి నిరూపింతురు. తన్నిరాసమువకై ప్రఖ్యాతపద మున్నది. సామాన్యముగా దేవు లుద్ధతులుగా నుందురు. అయినను తమ తమ విధానమున గాంభీర్యప్రధానులుగా నుండవలయు ననుటకై యుదాత్తులుగా నుండుట సూచిత మయినది. భగవత్త్రిపురరిపు ప్రభృతు లిట్లు గాంభీర్యప్రధానులు. బ్రహ్మాదులు ప్రశాంతులు. నరసింహాదు లుద్ధతులు. మూడంకములం దిది పర్యాప్తము కాగలదు. మూడు కపటములు మూడు విద్రవములు మూడు శృంగారములు దీనిలో నుండును. కపట విద్రవ శృంగారము లర్థత్రయము. ప్రత్యేక మివి మూడు మూడు విధము లగును. ప్రత్యంకము నందును విద్రవాదులు మూడు నుండవలెను. "తథా హి;" ఉపాయాంశమున కపటము వ్యాపత్తిసంభావనాంశమున విద్రవము, ఫలాంశమున శృంగారము ప్రథమాంకమున నున్నట్లు ద్వితీయ తృతీయాంకములందు నుండవలెను. సమవకారము పండ్రెండు నాయకులతో బహులముగా నుండవలెను. ప్రత్యంకమునను పండ్రెండుగురు నాయకు లుందురని కొందరి భావము. ప్రత్యంకమునను నాయకప్రతినాయకులు తత్సహాయులు నలుగురె యుందురు. సముదాయ దృష్టితో ద్వాదశనాయకు లనుట సంగత మని కొందరి యాశయము. ఈ సమవకారప్రయోగ మష్టాదశ నాడికా ప్రమాణముగా నుండును.

ఇక నిందలి యంకవిధిని నాడికా పరిమాణవిధిని నిరూపింపవలసి యున్నది.

౧. ప్రథమాంకము ద్వాదశనాడీ విహితము. సప్రహసనము సవిద్రవము సకపటము సవీథీకమై కార్యక్రియా సముపేతము కావలెను. సప్రహసన వచనము ప్రథమాంకమున కామశృంగారము ప్రయోగింపవలె ననుటను బోధించును. కామశృంగారమునందె హాస్యము సంగత మగును. కార్యక్రియా సముపేత మనుటయు కామ

శృంగారాత్మకతనె సూచించును. పంౘెండు గడియలలో సంపాదింపదగిన కపట విద్రవ ప్రహసనాత్మకము లయిన యుపాయములచే కామశృంగారమునె ప్రథమాంకమున నిబంధింపవలెనని తాత్పర్యము.

౨. రెండవయంకము నాల్గునాడికల సమాశ్రయమున నుండ దగును. ఇందలి కపటాద్యుపాయములు ఘటికాచతుష్టయగాములై యుండవలెను.

3. మూడవ యంకము నాడికాద్వయ పరిమితము. వస్తుసమాపన మిందుండును. ఈ యంకమున వస్తువు సర్వము సమాప్తము కావలెను. ఏ యంకమున నయినను వస్తువు రెండునాడికల యంతరమున సంపాద్యములగు నుపాయములచే పరిసమాపిత మగును. అయినను మూడవయంకమున వస్తుసమాప్తిగ్రహణ మీ భావమును సూచించును. బీజాంశమునం దంకత్రయార్థము నుపక్షేపింపవలెను. తదనంతర మంకద్వయమున నన్యోన్యవిశిష్టముగా నవాంతరవాక్యార్థ సమాప్తి విధింప వలెను. మూడవ యంకమున నవాంతరవాక్యార్థము సుశ్లిష్ట మగును. ఈ తృతీయ మా రెండిటితో నిట్లు ప్రతిసంబద్ధ మగును. ఏది యేని కాని మహావాక్యార్థనిర్వాహమున హేతువై సంబంధము కలిగియె యుండును. ఇట్లనుసంధాన సహిత మయిన వాక్యార్థసమాప్తి త్రివర్గసిద్ధి కనుకూల మగు నుపాయ వ్యుత్పత్త్యను గృహీతమై శోభించును. నిరనుసంధాన మయినను విశిష్టపరిసమాప్తి ప్రతిపాదనమున త్రివర్గసిద్ధ్యుపాయమున వ్యుత్పత్త్యనుగృహీత మగుట నిజహృదయసంవాద బలముననె యని హృదయమున ధార్యము.

కాలమునకు సంబంధించిన ముహూర్తార్థము నాడిక యగును. ఇట్టి నాడికాప్రమాణమును యథోక్తవిధానమున నంకములం దాయోజనము చేయవలయును. కాలవిభాగమున క్రియాభిసంపన్న మయిన నాడికాసంజ్ఞ ననుసరించి శాస్త్రోక్తవిధానమున యథాక్రమముగా పరిసమాప్తి నిరూపింపవలెను.

సమవకారమునం దర్థము సంకీర్ణ మవకీర్ణముగ నుండును. ఈ యంశ మిట్లుపపాదించుట యుక్తము.

౪౨౩. అంకోంకస్త్వన్యార్థః కర్తవ్యః కావ్యబంధ మాసాద్య
అర్థం హి సమవకారే హ్యప్రతిసంబంధ మిచ్ఛంతి

కావ్యబంధము ననుసరించి సమవకారమున నంక మంక మన్యార్థముతో నుండునట్లు నిబంధింప వలెను. సమవకారరూపకము నందలి యర్థ మప్రతిసంబంధముతో నుండుట నభిమానింతురు. అంక త్రయమునకు మొత్తము విశిష్టముగా సంబంధ ముండును గాని యంక మంకము పరస్పర మట్లుండదు. అంక మన్యార్థముగా నున్నను కావ్య బంధసమాశ్రయణ మానావశ్యకము. సర్వవస్తువు కావ్యబంధోప శ్లిష్టమై యుండును గదా! కాక పోయినచో సమవకారమున నేకకార్య ముండుననుట యెట్టిఘటితి?. సమవకార మను శబ్దమున వాచ్య మయిన యర్థము అప్రతిసంబద్ధముగనె యుండును. అత్యంత మది సంబద్ధము కాదు. వస్తువు కించిత్సంబద్ధమై యుండును. సమవకార శబ్దము నందలి "సం" శబ్దబలము "అవ" శబ్దబల మీ భావమునె బోధించును. అప్రతిసంబంధ మనుచోట "ప్రతి" శబ్ద మతిశయమును చెప్పును గాని యది నిషిద్ధము.

విద్రవము

ఇందు విద్రవత్రయ ముండుట సూచిత మయినది. ఆ త్రయ మిక వక్తవ్యము. "యస్మో విద్రవంతి జనాః స విద్రవః" విద్రవమున జనులు బెదరి పోదురు. అనర్థాత్మక మయిన వస్తువు విద్రవము. ఇది మూడు విధములు.

౧. అచేతన కృత విద్రవము
౨. అన్య కృత విద్రవము
౩. ఉభయ కృత విద్రవము.

జలవాయ్వాదికృత మయిన విద్రవ మచేతనకృతము. గజేంద్ర సంభ్రమకృతము చేతన (అన్య) కృతము. యుద్ధసంభవము నగరోప రోధజము నుభయకృతము. నగరోపరోధమున యుద్ధాగ్నిదానాదు లవశ్యసంపాద్యము లగును.

కపటము

కపటము వంచన. తదాశ్రయణము తదంగీకరణ మిం దుండును. వంచనము మూడు విధములు.

౧. ఒకప్పు డొకడు స్వబుద్ధితో కపటు డగును. అది వస్తుగత క్రమ విహితము. వస్తు విచట ఫలము. తత్ప్రాప్తిలో వస్తుగత= ఫలసాధకుడు కర్త. ఆతని యుపాయ చింతనాదికము క్రమము. తద్వి హిత మయిన కపటము వస్తుగతక్రమవిహితము. అనపరాద్ధు డయిన నొకడు వంచకునిచే వంచితు డయినచో నిట్టి వాడగును. తన యీప్సితసాధనమునకై యొకడు తన యుపాయచింతనానుకూల ముగా ననపరాద్ధు నొకని వంచన మొనరించుట యని తాత్పర్యము.

౨. పరప్రయుక్త కపటము రెండవది. వంచనీయుడును సాప రాధు డయినచో పరప్రయుక్త వ్యవహారము కలుగును. సాపరాధున కపరాధ మొనర్చుటలో వంచకునకు వంచనేచ్ఛ లేకపోయినచో నీ భేదము సంభవింపదు. వంచనేచ్ఛ లేకపోయినచో వంచనకు సంప త్తియె యుక్తము కాదు.

3. దైవవశకృత కపటము మూడవది. వంచక వంచనీ యుల కిద్దర కేమియు నభిసంధి దోషము లేనప్పుడు, తుల్యఫలాభిసంధా నము కల యిరువురిలో కాకతాలీయమున నొక డుపచయము కలవా డగుటయు వేరొకడపచయము కలవాడగుటయు సంభవించునేని యీ వంచనము దైవకృతవంచనము. ఆ యిద్దరిలో నెవనికిని సుఖముండదు. ఇతరునకు దుఃఖ ముదయించును. కపట మిట్లు సుఖదుఃఖోత్పత్తి కృతముగా నుండునని తెలియ వచ్చును.

శృంగారము

శృంగారము మూడు విధములు. ధర్మశృంగార మర్థశృంగా రము కామశృంగారము నని. "శృంగారః కర్తవ్యో ధర్మే చార్థే చ కామే చ" ఇందు "ధర్మే, అర్థే కామే" అను సప్తమీవిభక్తి కార్యత్వమును కారణత్వమును చెప్పును. ధర్మము హేతువుగా నున్న నాయికాలాభమునను ధర్మము సాధ్యముగా నున్న నాయికాలాభము

వను ధర్మశ్శృంగార మగును. ఇట్లే యర్థకామము లందును గుర్తింప దగును.

> ४३४. యస్మిన్ ధర్మప్రాపక మాత్మహితం భవతి సాధనం బహుధా
> వ్రత నియమ తపో యుక్తో జ్ఞేయోఽసౌ ధర్మశృంగారః
> ४३५. అర్థస్యేచ్ఛా యోగాత్ బహుధా చైవార్థతోఽర్థశృంగారః
> స్త్రీ సంప్రయోగవిషయే ష్వర్థార్థా వా రతి ర్యత్ర
> ४३६. కన్యావిలోభన కృతం ప్రాప్తౌ స్త్రీ పుంసయోస్తు రమ్యం వా
> నిభృతం సావేగం వా యస్య భవే త్కామశృంగారః

౧. ధర్మశృంగారము. శృంగారము నిర్దేశించిన స్థలమున తద్విషయముగా నుండు ప్రమదకు వ్యపదేశ మున్నది. వేరు వేరుగా నుండు కార్యముల సంబంధసంధానమునకై శృంగారమును మూడు విధములుగా నిర్దేశింపవలసి యున్నది. అందు ధర్మశృంగారము ధర్మ ప్రాపకము. వ్రతనియమ తపో యుక్తము. ఇందలి సాధన మనేకవిధ మాత్మహితముగా నుండును. వ్రతాదుల యోగమున ధర్మము ప్రాప్యముగా నుండును. అప్పుడు ధర్మప్రార్థనాత్మక మయిన యజ్ఞాదిక నాత్మహిత మాధానించును. అది పత్నీసంబంధకృతముగనె సిద్ధించును. ధర్మపత్ని యున్ననె యజ్ఞధర్మాదు లం దధికార మున్నది. యజ్ఞాదిసాధన మనేక విధముల నున్నది. అది రాజ్య భూ గో సువర్ణాదిభేదమున ననేకవిధములు.

౨. అర్థశృంగారము. ద్రవ్య మందలి యిచ్ఛాసంబంధ మున ద్రవ్యనిమిత్తక మయిన విశేషముసను అర్థశృంగార మనేకవిధ ముల నున్నది. స్త్రీసంప్రయోగ విషయములందు రతియు నర్థార్థమై యుండును. స్త్రీలకు గాని పురుషులకు గాని రతి బహుమానము గోచరించును గాని అదియంతయు ద్రవ్యసిద్ధి కగు సాధనమాత్రము గనె యుండును. అర్థహేతుకముగా రతి యుండును. ఆ రతియు నర్థ ఫలకముగా నుండును. దేవవ్యక్తులందు ద్రవ్యచింతనము లేదు. వారిలో నర్థార్థిత్వ ముండదు. గంధర్వ యక్షాదులలో నర్థార్థిత సంభవించునని కొంద రభ్యూహించిరి. ప్రతివ్యక్తికిని యర్థనీయ ముండును. అర్థనీయ మర్థించియే కార్యప్రసరము పొందుదురు. అట్టి

యర్థము దేవతలో గూడ సంభవింపకపోదు. అని మరికొందరి భావము. ఉపాధ్యాయు లిట్లనిరి. ఒక్కొకచో నాయికానాయకుల యనుప్రాప్తి యన్యగత మయిన నర్థార్థితా రూపమున నె యుండును. భగవానుడు భవదేవుడు గిరిరాజపుత్రికపై యనురాగము కలవాడయి నాడు. ఇంద్రాదులు తారకు డాక్రమించిన నిజరాజ్యము నున్మోచింప జేయుటకై యత్నించినారు. ఈ నాయికానాయకుల సంగమనము రాజ్యసమున్మోచనమునకే యయినట్లు కుమారసంభవ నిబంధన మున్నది. అర్థార్థిత్వ మీ రూపమున గూడ నుండును.

౩. కామ శృంగారము. నాయకునకు కన్యయందలి విలోభనము, కన్యకు నాయకవిషయమున విలోభనము ఈ యుభయ కృతముగా కామశృంగార మున్నది. పరస్పరానురాగ కృత మని భావము. స్త్రీపురుషు లుద్యానస్థానాదికమును చేరినపుడు నిభృత ముగా నుండును. ప్రచ్ఛాదనపూర్వక మయినచో "ఇదిగో నేనే" యనునట్లు ప్రకటీకృతమగు శృంగారము గోచరించును. అట్టిది కామ ప్రయుక్తము. ఇది రమ్యము సావేగము నగును. ఈ కామశృంగా రము లోని స్త్రీ పరస్త్రీ యగుట వివక్షితము. శక్రునకహల్యాప్రసక్తి ఇట్టిది.

ఇట్టి శృంగార మీ రూపమున సంబంధింపగా కావ్యమున కైశికీ హీనత కలుగునేమో! కైశికీవృత్తిలో నర్మాదులు నాలు గంగము లావశ్యకములు. తదుపరంజకముగా గీతనృత్యవాద్యాదు లపేక్షిత ములు. అవియేవియు నీసమవకారమున నుండవు. కాగా ఇందలి వృత్తి కైశికీహీనయె యగును. ఏవంశృగార యోగమున నేమి యర్థ మున్నది?

ఉపాధ్యాయు లీ విధముగా ప్రవచించిరి. కామ మున్నంత మాత్రమున కైశికి సంభవింపదు. రౌద్రప్రకృతికులకు కామముండును. కైశికియుండదు. విలాసప్రధానమగు రూపమున్నప్పుడె కైశికి యన వలెను. కేవలచరితము కైశికీస్వరూపమునకు చాలదు. తద్రూపాను ప్రవేశ మున్ననె తద్వ్యవహార ముండును. ఇట్టి వ్యవహార మంతట ప్రాధాన్యకృతమె కాక తప్పదు. అందుచే నిట్టి విషయము లందు

భారత్యాది వృత్త్యంతరాభిధానమె యుక్తముగా నుండును. అరూప కైశికీ వ్యవహార మసంగతము.

ఉష్ణిక్ గాయత్రి మొదలగు బంధకుటిలము లయిన వృత్తములను సమవకారమున కవులు ప్రయోగింపవలెను. బంధకుటిలములనుట సమవృత్త సంబంధ మపేక్షితము కాదని విషమార్ధసమవృత్తములపేక్షితములని ప్రతిబోధించినట్లగును. విషమార్ధసమముల ప్రయోగింప రాదని భట్టోద్భటుడుపఠించెను. స్రగ్ధరాది వృత్తములనే ప్రయోగింప వలయును గాని ఆరేడక్షరములు గల యల్పాక్షర వృత్తముల ప్రయోగింప వలదనియు నాతడు వ్యాఖ్యానించెను. ఇప్పటికిట్లు సమవకారసామగ్రి నిరూపిత మయినది. సమవకారమును నాట్యవిదులు నానారససంశ్రయ మొనరించుట సముచితము. శ్రద్ధాలువు లయిన దేవతాభక్తులు తద్దేవ యాత్రాదులలో నా యా దేవ మహోత్సవములలో నీ సమవకార ప్రయోగమున ననుగృహీతులు కాగలరు. నిరనుసంధానహృదయు లయిన స్త్రీ బాల మూర్ఖులును విద్రవాదులు ప్రయోగింపగా నాహృతహృదయు లగుదురు. ఇది యంతయు సమవకార ప్రయోగసిద్ధి.

రూ ప క రూ ప ము

౪. ఈ హా మృ గ ము. లక్షణ మిక ప్రసంగ ప్రాప్తము. ఈ రూపకము దివ్యు లయిన పురుషుల నాశ్రయించి యుండును. వారిందు నాయకులుగా నుందురు. దివ్యస్త్రీ నిమిత్తముగా యుద్ధమిందు సంప్రాప్తమగును. దివ్యానుప్రవేశ మున్నందున సమవకారమునందు వలె నసంబంధార్థత ప్రసక్తము కాకుండుటకై ఈహామృగము సువిహితవస్తు నిబద్ధ మగును. సంశ్లిష్ట మగు వస్తువుతో సంగత మగును. ఇది విప్రత్యయ మొదవించును. విశ్వాసహేతువు లన్నియు నిందు విగతము లగును. మధ్యమధ్యలో దివ్యవ్యక్తులకును రంగ ప్రవేశ ముండును. ఇది యుద్ధత పురుషప్రాయమై యుండుటలో విదియె భావము. స్త్రీనిమిత్తక మయిన రోషమున కిందు స్థాన మున్నది. ఈ కావ్యబంధ మంతయు నిట్లె సంగతము కావలయును. ఈ భావసూచన మీ కారికలో నున్నది.

౪.౨౭. దివ్యపురుషాశ్రయకృతో దివ్యస్త్రీ కారణోపగత యుద్ధః
సువిహిత వస్తు నిబద్ధో విప్రత్యయ కారకశ్చైవ

౪.౨౮. ఉద్ధత పురుష ప్రాయః స్త్రీరోషగ్రథిత కావ్యబంధశ్చ
స్త్రీ భేదనాపహరణావమర్దన ప్రాప్త వస్తు శృంగారః

ఇందు సంక్షోభ మావేగము సర్వము స్త్రీ నిమిత్తముగా నుండును. భేదనము అపహారణ మవమర్దనము యథాయోగముగా స్త్రీవిషయములన్యవిషయములునై శృంగారము సూచించును. భేదనాదులచే వనితాత్మక మయిన వస్త్వధిష్ఠానము సంప్రాప్త మగును. ఇందవమర్దన మనునది దండనము. సంక్షోభము విద్రవము సంఫేటము స్త్రీకర్షణమున నుపయోగించునవై తుదకు శృంగార పర్యవసానము పొందును. సుసమాహిత కావ్యబంధముగా నీహామృగ ముండుట సముచితము. కావ్యబంధములో వీథ్యంగముల నాయోజింపవలెననియు సూచిత మగును. ఇం దంకపరిమాణము నాయకసంఖ్య వృత్తి రస విభాగ మంతయు వ్యాయోగమునుండి యతిదేశమున ప్రాప్తించును. అందున్నట్లె యిందుండ వలెను. కాగా నిందంక మొకటియే నుండును. నాయకులు పన్నెండుగురు నుందురు. వ్యాయోగమున నిట్లెయుండును. సమవకారాతిదేశమున వ్యాయోగమున గూడ నిట్టిలాభసిద్ధియె యభ్యూహ్యము. సమవకారాతిదేశమున సర్వసంపత్తియు సుసమాహితము కాగలదు. కాని యొక్క విశేష మిందు వేరుగా గలదు. కేవల మమరవనితాయోగభోగములె ఇందు వర్ణితములు కావలయును. దీనిలో యుద్ధ మవమర్దన ముండును గాని ఇందవి ప్రత్యక్షప్రయోజ్యములు కాకూడదు.

౪.౨౯. యత్ర తు వధేప్సితానాం వధో హ్యుదగ్రో భవేద్ధి పురుషాణాం
కించిద్వ్యాజం కృత్వా తేషాం యుద్ధం శమయితవ్యం.

ఇందుద్ధత పురుషు లొకప్పుడు వధేప్సతో ప్రవర్తింతురు. వధ్యవధ మొనరింప జూతురు. ఉదగ్రవధ మొనరింప దలతురు. కాని యా సమయమున నేదేని వ్యాజ మేర్పరచి వారి యుద్ధమును శమింప జేయవలయును. వధ్యులకు పలాయనాదులు ప్రతిపాదించినచో వధ శాంత మగును. ఇట్లే కూర్పు యుక్తము. ఈహామృగపదమున క్షి

యర్థమున్నది. ఈహా=చేష్ట. మృగమునకు వలె స్త్రీమాత్రార్థ మయిన చేష్ట ఇందు వర్ణిత మగును గావున నిది ఈహామృగము.

౫. డిమము. ఇందలి వస్తువు ప్రఖ్యాతము. నాయకుడు ప్రఖ్యాతు డుదాత్తుడు. రసము లారు. అంకములు నాలుగు. శృంగారము హాస్య మిందుండవు, శేషసర్వరసములు సంయుక్తములై యుండును. ఇది దీప్తరస కావ్యయోని. నానాభావోపసంపన్నము.

౪౩౦. ప్రఖ్యాత వస్తు విషయః ప్రఖ్యాతోదాత్త నాయకశ్చైవ
షడ్రస లక్షణ యుక్తః చతురంకో వై డిమః కార్యః

డిమము ప్రఖ్యాతవస్తువిషయ మగుట సర్వమితర మంతయు నాటకమునందు వలెనె యుండును. సంధు లసమగ్రములుగానుండు టయు రసము లసమగ్రములుగా నుండుటయు నిందలి విశేషము. శృంగారహాస్యవర్జమై షడ్రససమాయుక్త మగుటచే పర్యాయమున శాంతరసప్రయోగ ముండు ననుకొన రాదు. కావ్యయోని యనదగిన యిందలి కావ్యవస్తువు దీప్తరసముగా నుండును. నిర్ఘాతోల్కాపాత ములు చంద్రసూర్యగ్రహణములు నియుద్ధము లాధర్షణములు సంఫేటము లిందు బహుళముగా నుండును. ఇది మాయేంద్రజాల బహులము. నానాపుస్తము లుత్థానయోగము లిం దపేక్షితములు, దేవభుజగేంద్ర రాక్షస యక్ష పిశాచములతో నవకీర్ణమై షోడశయనాయక బహులమై డిమ ముండును. డిమము డింబము విద్రవ మనునవి పర్యాయములు. తద్యోగ ముండుటచే నిది డిమ మయినది. "డయంత ఇతి డయః ఉద్ధతనాయకాః తేషాం వృత్తిర్యత్ర స డిమః." ఎగురుట గంతులు చిందులు వేయుట డీఙ్ ధాత్వర్థము. తత్సంబంధము కల యుద్ధతనాయకులు దీన సూచితు లగుదురు. వారల వ్యవహార మిందుండును గావున డిమ మయినది. "కార్యో డిమః ప్రయత్నాన్నానాశ్రయభావ సంపన్నః" సప్రయత్నముగా డిమమును నానాశ్రయ భావసంపన్న మొనర్పవలెను. ఇట్లనుటచే సర్వభావ యుక్తత వైచిత్ర్యము సూచిత మగుచున్నది.

నాటకానంతరము డిమలక్షణము నిరూపించుట సముచితము. నాటకప్రకరణములందు ప్రవేశకాదు లుండును. ఇందు వాని సంభ

వము లేదు. ప్రవేశకాదిసంభవ నిరాకరణమునకై యీ ప్రకరణము నుండి దీని వేరుపఱచి యిట్లిచట నిరూపింప వలసి వచ్చినది. కాగా డిమము నందు దినచతుష్టయ వృత్తమె ప్రదర్శనీయము. అంకావతారము మాత్రమె యుండును. చూలికాంకముఖములు కూడ యుద్ధాదివర్ణనము నందీ డిమమున నుపయోగించును. ఇట్లు చూలికాంకముఖాంకావతారముల సముపయోగ ముండగా ప్రవేశక విష్కంభకములు ననిషిద్ధములె యగును. కాని ప్రవేశకము సంభవింప దనవలెను. సరసేతివృత్తవశ వస్తుప్రసర మున్నప్పుడు ప్రవేశక మపేక్షితము కాదు. సమవకారము నందు వలె నంక మంకము నకు పరస్పరము సంబంధము లేనప్పు డక్కఱ లేనప్పుడు ప్రవేశక మక్కఱ లేదు. బహ్వంకక సమవకారములో నీ నీతియె యున్నది. అందుచే నవసరభావము ననుసరించి ప్రకరణోత్కర్ష మభిధానింప వచ్చును. కాగా నాటకానంతరము దీని నభిధానింప వచ్చును. అయినను ప్రకరణమునకు డిమస్పర్థిత లేదు. నాటకప్రకరణముల యంతరాలమునని యీ డిమమును నిరూపించినచో నాటికాదిభేద మభిధానించుటకు ఖ్యాపితము చేయుట కవకాశ ముండదు. నాటికలో స్త్రీప్రధానత యున్నది. నాటికానంతరము త్రిశృంగార సమవకారాభిధానమె న్యాయ్య మగును. తత్ప్రసంగముననె దివ్యపురుషసంబంధ ముండుటచే నీహామృగము నిరూపిత మయినది. తదనంతరము దివ్యపురుషాధికార ముండుటచే నితరరూపకములను రూపించుట సముచితము. రూపకరూప నిరూపణమున మొదట విత తేతివృత్త ముండుటచే ననేకరససంబంధ ముండుటచే నీ డిమము నభిధానించుట యుక్తము. "అలం బహునా". ఇంతవర కిట్లు లక్షణానుగత మయిన డిమలక్షణము నిరూపిత మయినది.

౬. వ్యాయోగము. ఇది డిమమునకై శేషభూతము. దివ్యనాయకు లిం దుండరు. కేవల మిం దుదాత్తు లయిన రాజాదులు నాయకులుగా నుందురు. అయిన నమాత్య సేనాపతి ప్రభృతులకు దీప్తరసత్వ ముండును.

౪౩౧. వ్యాయోగస్తు విధిజ్ఞైః కార్యః ప్రఖ్యాత నాయక శరీరః
అల్ప స్త్రీజన యుక్త స్త్వేకాహకృత స్తథా చైవ

४3౨. న చ దివ్యనాయకకృతః కార్యో రాజర్షి నాయక నిబద్ధః
యుద్ధ నియుద్ధాధర్షణ సంఘర్ష కృతశ్చ కర్తవ్యః

రూపకరూప విధిజ్ఞు లగువారు వ్యాయోగమున ప్రఖ్యాతనాయకుని స్వరూపనిరూపణ మొనరింపవలెను. నాయకున కిందు ప్రఖ్యాతత్వమె గాని యుదాత్తత యపేక్షితము కాదు. స్త్రీజను లల్పముగా నుందురు. సమవకారము నందువలె పండ్రెండుగురు నాయకపురుషు లిందుందురు గాని తావదంక పరిమాణ శంక ఇం దతిదేశప్రాప్తము కాదు. ప్రత్యాసత్తి మాత్రమున నది ప్రసక్తమయినను వారించుటయె సముచితము. వ్యాయోగ మేకాహకృతము. ఏకాంకమును ఏకాహచరితవిషయ మయినందుననే ఏకాంకత న్యాయప్రాప్తము. ప్రఖ్యాత నాయక శబ్దమున నిందు సంగృహీత మేమున్నది ? ఈ యతిప్రసంగము శమింప జేయుటకే "నచ" కారిక యున్నది. ఈ వ్యాయోగము దివ్యదేవులతో నిబద్ధము కాదు. నృపఋషులతో సునిబద్ధము కాదు. అట్టి నాయకు లిందుండనేయుండరు. అయినను యుద్ధనియుద్ధములు సంఘర్షణాధర్షములు దీనిలో నుండును గావున నిది వ్యాయోగ మయినది. యుద్ధప్రాయ వ్యాయామమున పురుషులు నియుద్ధమొనరింతురు గావున వ్యాయోగము వ్యాయోగ మనుట సముచితము. నియుద్ధమనునది బాహుయుద్ధము. సంఘర్ష మనునది శౌర్య విద్యాకుల రూపాది కృత మయిన స్పర్ధ. వ్యాయోగము నేవంవిధముగా కూర్పవలెను. ఇట్టి కూర్పు వలన నిది దీప్తకావ్యరసయోని యగును. కావ్య మోజోగుణయుక్త మయినచో దీప్త మగును. వీరరౌద్రాదులు దీప్తరసములు. దీప్తతయు రసయోనితయు నిందు కారణముగా నుండును.

౭. ఉ త్సృ ష్టి కా ం క ము : రౌద్రానంతరము తత్కర్మ యయిన కరుణము నిరూపించుట యుచితము. రౌద్రకర్మ కరుణము అని యంటిమి కదా ! ఉత్సృష్టికాంకము కరుణప్రధాన మయినందున వ్యాయోగనంతరము నిరూపణార్హ మయినది.

४33. ప్రఖ్యాత వస్తు విషయ స్త్వప్రఖ్యాతః కదాచిదేవ స్యాత్
దివ్యపురుషైర్వియుక్తః శేషైర్యుక్తో భవే త్సృంగః

౪౩౮. కరుణరస ప్రాయకృతో నివృత్త యుద్ధోద్ధత ప్రహారశ్చ
స్త్రీ పరిదేవత బహులో నిర్వేదిత భాషిత శ్చైవ

౪౩౯. నానా వ్యాకుల చేష్టః సాత్వత్యారభటీ కైశికీ హీనః
కార్యః కార్యవిధిజ్ఞైః సతత హ్యుత్సృష్టికాంకస్తు

భారతాది యుద్ధమునందు స్త్రీపర్వవృత్తాంతము వలె నిందలి చేష్టితము కరుణబహులముగా నుండును. ప్రఖ్యాతమయిన కరుణాత్మక చరితమె యిందు విషయము. ఒకప్పు డీ యంకము అప్రఖ్యాతమును కావచ్చును. తత్తద్విషయ నిమిత్తముగా ప్రఖ్యాతము కావలయు ననుటయె గాని యఖ్యాతవస్తువునకును స్థాన మున్నది. ఖ్యాతాఖ్యాతముల రెంటిని స్వీకరించుట పరస్పరవిరుద్ధార్థత కలుగును కదా! దానిచే నకించిత్కరత్వమె భాసించునేమో! యని యాశంకింప నక్కర లేదు. దివ్యపురుషు లిందుండరు. తదితర పురుషు లిందు కూడి యుందురు. కరుణరసమె యిందు ప్రచుర మగును. ఇందలి పురుషు లంద రుద్ధతప్రహారు లయినను నివృత్తయుద్ధు లగుదురు. ఇక వారి ప్రహారము లుండవు. యుద్ధములు నుండవు. స్త్రీల పరిదేవన మిందు బహులము. వారు దైవోపాలంభ మొనరింతురు. ఆత్మ నిందించుకొందురు. నిర్విణ్ణ లగుదురు. నిరాశాభాషితములు చేయుదురు. ఇట్లు వారి యనుశోచన ముండును. వారి నిర్వేదితములను వినగనే నిర్వేదము జనించును. వారి యట్టి భావణముల నాలించి జనులు నిర్విణ్ణు లగుదురు. స్త్రీలిందు నానావ్యాకులచేష్ట లగుదురు. భూమిపై పడుదురు. పొర్లుదురు. ధూళిధూసరిత లగుదురు. సాత్వత్యారభటీ కైశికీ వృత్తు లిందుండవు. భారతియె ఇందలి వృత్తి. కావ్యధర్మ మర్మ విధిజ్ఞులు ఉత్సృష్టికాంకము నిట్లు నిబంధింపవలెను. "ఉత్క్రమణీయా సృష్టిః జీవితం ప్రాణాః యాసాం తాః ఉత్సృష్టికాః శోచన్త్యస్త్రియః తాభిరంకితః" ఇందు దుఃఖించు స్త్రీలు జీవిత ముత్క్రమింపజేయ తలంతురు. అట్టివారుంటచే నిది యుత్సృష్టికాంక మయినది. వృత్తులచే నిది యుత్సృష్ట మయినందున నీపేరు తగుననియు కొందరనిరి. దీనిలో కరుణరసము బహుళము గావున దేవదేవు లుండరు. దివ్యయోగమున రౌద్రబీభత్సభయానక సంబంధ మున్నను కరుణ ముండదు.

౪౩౬. యద్దివ్యనాయకకృతం కావ్యం సంగ్రామ బంధ వధ యుక్తం
తద్భారతే తు వర్షే కర్తవ్యం కావ్యబంధేషు

దేవతలకు కరుణము లే దంటిరి. వారలకు యుద్ధాదులు ననుచితములే యగునా! అనెడి యాశంకాప్రసంగమున సముపకారాదులలోని దేశ విశేషయోగము నిదర్శించుటకై ఈ యార్య సమర్థము. సంగ్రామ బంధ వధ యుక్త మయిన దివ్యనాయక కావ్యమును భారతవర్షము నను నిరూపింప వలయును. కావ్యబంధములం దట్లు కర్తవ్యపాలనమె యుక్తముగా నుండును. దివ్యనాయకులు భారతవర్షావతీర్ణులై యుద్ధాదు లొనరించినట్లు ప్రదర్శింప వలెనని భావము. దేవవిహితము లయిన యన్యవర్షము లుండగా భారతమె యేల యిష్టము కావల యును? అన్ని వర్షములును దేశములె. అవి భోగభూములు. హృద్య భూమి యున్నది. శుభగంధ మున్నది. కాంచనస్థలు లున్నవి. ఉపవనముల కేగి జలక్రీడ లొనరించి విహరించుట లున్నవి. కామిను లతో సంచరించుటలు, వారలతో రతిప్రమోదములు, దివ్యపాన ములు, ఇంకను విశేషము లున్నవి. ఇలావృత కురుప్రభృతి వర్షము లలో నివసించు వారలకు దుఃఖ మెన్నడు లేదు. శోక మెప్పుడు కలుగదు. పురాణవాదములలో నిరూపితము లయిన కైలాసాది పర్వతములు వారల యధివాసములు. ఆ యధివాసములందు దేవ వృత్తము నిరూపింప కూడదో! వారల యధివాసము లయిన కైలా సాదులు వారలకు భోగస్థానములు. వారలకు వాని యందు సంభో గమె సముచితము. ఈ భారతవర్షము నందు మాత్రము వారలకు కర్మారంభమె సంభవించును. భారతవర్షమున దివ్యులవతరింప వార లకు దుఃఖ ముదయించును గాని అది యెప్పుడు పూర్ణము కాదు. దుఃఖపూర్ణతలో దేవత్వమె విహీత మగును. వారి యవస్థితియె భగ్న మగును. వారల స్వరూపమె లోపించును. భారతవర్షమున నే వారలకు దుఃఖశోకములు వర్ణ్యమాన ప్రయుజ్యమానములు కావ చ్చును. కరుణరసబాహుల్య మున్నందున దివ్యుల కుత్సృష్టికాంక్ష ముతో సంబంధ ముండదు. వారందరు సుఖబాహుల్యము కలవారు. విశోకులయిన వారి సన్నిధానమున సశోకులకును శోకావసరము పరా కృత మగును. గాఢదుఃఖాభిభూతులు ఏవంప్రాయ ప్రయోగదర్శన

మున దుఃఖభారము తగ్గిపోగా సుఖముగా వినేయులు కాగలరు. "దుఃఖీ దుఃఖాధికాన్ పశ్యేత్" అని లోకనీతి. కావుననే నాట్యఫల ప్రసక్తిలో దుఃఖార్దితునకు స్థైర్య ముండుట నిరూపిత మయినది. ఇట్టి దిది యంతయు నుత్సృష్టికాంకప్రయోగము. అశేషయోగమాత్ర గత మయిన యంకలక్షణ మిట్లు వ్యాఖ్యాత మయినది.

౮. ప్ర హ స న ము : ఇంతవర కిట్లు రంజనప్రధాన కరుణయుక్త మయిన రూపక మభిహిత మయినది. రంజనాప్రధానము హాస్యప్రాయము నగు ప్రహసనము నిక నిరూపింప వలెను. ప్రహాస నము రెండు విధములు. శుద్ధప్రహాసనము, సంకీర్ణప్రహాసనము నని. ద్వివిధప్రహాసనమును హాస్యరసప్రధానముగా నుండును. ఈ రెండిటికి వేరువేరుగా విశేషలక్షణము నిరూపింప వలెను.

శు ద్ధ ప్ర హా స న ము

౪౩౭. భగవత్తాపస విప్రైః అన్యైరపి హాస్యవాద సంబద్ధం
కాపురుష సంప్రయుక్తం పరిహాసాభాషణ ప్రాయం

౪౩౮. అవికృత భాషాచారం విశేషభావోపపన్న చరిత పదం
నియతగతి వస్తువిషయం శుద్ధం జ్ఞేయం ప్రహసనం తు

భగవత్తాపసవిప్రులు యతి వానప్రస్థ గృహస్థులు. అన్యులు శాక్యాదు లయిన జైనబౌద్ధప్రభృతులు. ఇట్టివారితో ప్రహాసనము సాగును. హాస్యప్రధానము లయిన వచనములతో నిది కూడుకొనును. ఈ భగవత్తాపసవిప్రాదు లందరు కుత్సితపురుషులై యుందురు. వారి శీల మట్టిదియై ప్రహస్యమానముగ నుండును. కాపురుషసంప్రయోగ మిం దధికము. నవ్వుపుట్టించు వికలసంభాషణములె యిందు ప్రచుర ములు. అయినను వారి భాషాచారములు వికృతములు కావు. అసత్య మశ్లీలమును వారు పలుకుదురు. ఇందలి కథాఖండము లన్నియు విశేషభావములతో వ్యభిచారిభావములతో కూడి యుండును. ఇందు నియతగతిక మయిన వస్తువె విషయముగ నుండును. ఏకప్రకార వస్తువె ముఖ్య మగును. ప్రహాసనీయవస్తు వుండు నని తాత్పర్యము. ఇట్లుండు నిది శుద్ధప్రహాసనము.

పరిహాసప్రధానము లయిన యాభాషణము లిందు బహుళముగా నుండుటచే నిది ప్రహసన మయినది. దుష్ట మయిన యొకని చరితమె ప్రధానముగా ప్రహసిత మగునేని శుద్ధ మగును. వేశ్యాదుల యోగము, అనుల్బణము లయిన యాకల్పాదు లున్నచో సంకీర్ణ మగును. తదేకద్వారమున హాసనీయ వేశ్యాదిచరితముతో నిది సంకీర్ణ మగుటచే సంకీర్ణ మయినది.

కొందరిట్లందురు. కొందరి చరితము శిష్టులమధ్యమున సభ్యేతర మగుటచే ప్రహసనార్హ మగును. అట్టిదది యవిశుద్ధ మయినందున సంకీర్ణ మగును. తద్యోగముననె యిదియు రూపక మయినది. కొందరు స్వభావమహాసనీయులె. వారి సహజచేష్టావిశేషములు గర్హితములు కావు. భగవత్తాపస విప్రప్రముఖుల చేష్టాచరితవిశేషము లగర్హితములె. అయినను వారొకప్పుడు ప్రహసనీయు లగుదురు. అట్లగుటలో ప్రాకృతపురుషుల సంక్రాంతి దౌరాత్మ్యమె హేతువు. ప్రాకృత వ్యక్తిసంబంధమున వారి చరితము దూష్యమాణ మగును. వారు నవ్వులపాలగుదురు. వారు స్వభావశుద్ధులు. తద్యోగమున రూపకము శుద్ధము.

సంకీర్ణప్రహసనము

౪౩౯. వేశ్యా చేట నపుంసక విట ధూర్తా బంధకీ చ యత్ర స్యుః
అనిభృత వేష పరిచ్ఛద చేష్టిత కరణైస్తు సంకీర్ణం

సర్వజన భోగసంభోగ యోగ్య యయిన వేశ్య, కామినీకాముకులకు సంధానకుశలు డయిన చేటుడు, స్త్రీపుంస స్వభావదూరు డయిన నపుంసకుడు, విటుడు, ధూర్తుడు, బంకుటాలు మొదలగు పరిజనపరివారమున్నచో సంకీర్ణ మగును. అనిభృతము లయిన వేషపరిచ్ఛదములతో నట్టి చేష్టిత కరణములతో నది సంకీర్ణ మగును.

శుద్ధ సంకీర్ణ ప్రహసనము లిట్లున్నవి. ఇంకనుభయసాధారణ మయిన కవిశిక్షయు గలదు. అది యిది.

౪౪౦. లోకోపచార యుక్తా యా వార్తా యశ్చ దంభ సంయోగః
న ప్రహసనే ప్రయోజ్యో ధూర్తప్రవివాద సంపన్నః

కవి ప్రహసనమునం దీ రీతిగతులను సంధానింప వలెను. వార్త-ప్రసిద్ధి. అది లోకవ్యవహారసిద్ధ మగుటను గుర్తించి కూర్పవలెను. "శాక్యులకు స్త్రీసంపర్కమె ప్రహసనీయ మగును. కాని చౌర్యము ప్రహసనీయము కాదు" అనునట్టి యిట్టి ప్రసిద్ధాంశమును ప్రహసనీయ మొనర్ప వలెను. దంభము డండ మిం దాయోజనము చేయవలెను. ప్రహసనము ధూర్తప్రతివాద సంపన్నముగా నుండ వలెను. ఇట్లనుట యిది యిందలి యధికరణము. కృత్రిమ తాపసాదులు విటాదు లం దరు ధూర్తులు. తద్విషయమున ప్రక్లృప్తమగు వివాదము దీనిలో నుండును. ఈ వివాదము విరుద్ధముగా నవభాసించు రీతి. ఇది ఫల భూతముగా నిందుండవలెను. ఇట్టిదాని నిందు సంపాద్య మొనరింప వలెను. ఇట్లు ప్రహస్యమాన తథాభూత చరితావలోకమున లోక మొక విధమున వ్యుత్పాదితమై సంస్కృతము కాగలదు. మఱల నట్టి వంచకుల నుపసర్పింపదు. ఈ ప్రహసనము యథాయోగముగా వక్ష్యమాణ వీథ్యంగములతో కూడుకొనినదియై సుశ్లిష్ట మగును. వీథ్యంగసంప్రయోగములో సంఖ్యానియమము లేదు. క్రమనియమ మును లేదు. వానిని యథానుకూలముగ కూర్పవచ్చును.

ప్రహసనమున కంక నియమము నిరూపింప లేదు. శుద్ధ మేకాంక మగునని, సంకీర్ణము వేశ్యాదిచరిత సంఖ్యాబల మున్నం దున ననేకాంకములతో నుండునని ప్రహసనప్రియులు పలికిరి. ఈ ప్రహసన మేకాంకప్రకరణ మధ్యపాతి యయినది. కాన నిది యేకాం కము తోడనె యుండవలయును. ప్రథమసంఖ్య నతిక్రమించుట యేల? శుద్ధసంకీర్ణముల భేదాభావపరిత్యాగమున ప్రమాణమేమి యున్న దనియు గొందరనిరి.

౯. భా ణ ము. ఇక భాణలక్షణ మావశ్యక మవసర ప్రాప్తమును.

౪౪౧. ఆత్మానుభూత శంసీ పరసంశ్రయవర్ణనా విశేషస్తు
వివిధాశ్రయో హి భాణో విజ్ఞేయస్త్వేకహార్యశ్చ
౪౪౨. పరవచన మాత్మసంస్థం ప్రతివచనై రుత్తరోత్తరగ్రథితైః
ఆకాశపురుష కథితై రంగవికారై రభినయేత్తచ్చ

౪౪౩. ధూర్త విట సంప్రయోజ్యో నానావస్థాంతరాత్మకశ్చైవ
ఏకాంకో బహుచేష్టః సతతం కార్యో బుధైర్భాణః

హాస్యరసోచితు లయిన విటధూర్తాదుల యనుప్రవేశముచే సమానయోగక్షేమ మయిన భాణమును లక్షణయుక్తముగ నిరూపింప వలసి యున్నది. భాణ మేకపాత్ర హారణీయ మగును. అట్లై యది కావ్యార్థమును సామాజిక హృదయమున ప్రవేశపెట్టును. "ఏకముఖే నైవ భాణ్యంతే అప్రవిష్టా అపి పాత్రవిశేషా యత్ర స భాణః" నాట్యరంగమున ప్రవేశింపని పాత్రవిశేషములును ఏకముఖముననె వచనబలమున నంతర్భావ సంభావితు లగుదురు. కావున భాణమని యనుట సభావకముగ నున్నది. ఈ భాణమున రంగమందు ప్రవేశించిన పాత్రవిశేష మాత్మానుభూతము చెప్పును. పరగతమునేని వర్ణించును. అందుననె భాణ మాత్మానుభూతశంసి యని, పరగతవర్ణనా విశేష సంశ్రయమున నుండునని మూల మనినది. భాణము వివిధాశ్రయ మయినను ఏకహార్యము – ఏకపురుషహారణీయ మయినది. పరవచన మభినయించు విధానము రెండవ దానిలో నున్నది. కేవలము పరవచన మభినయించుటయె కాదు. తాను పలికిన ప్రతివచనముల గూడ కలుపుకొని యభినయించును. పరవచన మాత్మసంస్థముగ భావించి, యుత్తరోత్తరము సంగ్రథించిన ప్రతివచనములతో గలియ కలుపుకొని, యాకాశపురుష కథితములతో నంగవికారములతో నభియములతో నొకడు దీని ప్రయోగించును. శూన్యాకాశమునందు పురుషకథితములను భావింప వలెను. అట్లె చూడవలెను. శూన్యము ననె వర్ణింప వలెను. ఒకడు చూచుటను వేరొకడు వినుట భావించి వారి వచనముల నను వదించుచు సామాజికుల నుద్బోధింపవలెను. "భో! బాడబ!" "అరే! ఏమంటివి?" ఇత్యాదులలో కేవలము పరవచనము నభినయించుటయె కాక నానావిధ యోజనా సముప లక్షితము లయిన స్వోక్తప్రతివచనములతో నభినయింపవలెను. రంగమున నిట్లు ప్రవేశించి యభినయించు నాతడు ధూర్తుడేని విటుడేని యగును. నానాప్రకారావస్థావిశేషమున లోకమున కుపయోగించు వ్యవహారలక్షణాత్మకముగా వాచ్యము నాయోజనము చేయ వలయును. కావుననె దీని బహుచేష్ట మొనర్పవలెను. ఇందుండు

లోకవ్యవహారము సకల సామాన్య పృథగ్జనగతమై యుండును. తదుపయోగ్యముగ తదుపభోగ్యముగ నుండును. వేశ్యావిటాది వృత్తాంతాత్మకముగా నిది నిరూపితప్రయుక్తమై బాహుల్యమున పృథగ్జనులకు వ్యుత్పత్తియోని యగును. ఇట్టి యీ రూపకము రాజపుత్రాదులకు నుపకారి కాగలదు. వారి నట్టివారిని వినేయుల నొనర్చుటకై వంచనారహితముగ శంభలీవృత్తాంతమును సంప్రయోజ్యము కావచ్చును. ఈ భాణ మేకాంకము. ఆగమానుగత మయిన భాణ లక్షణ మీ రీతి నున్నది. నాట్యవిద్బుధులు నిఖిలలక్షణ మీ విధమున సంభావింప వలసి యున్నది.

ఇ ద మి హ మీ మాం స్యం

ఇచట నీ విషయము నిట్లు మీమాంసింప వలసి యున్నది. ఈ నిరూపించిన నుత్సృష్టికాంకాదిరూపక భేదములు ఏకరసములుగనే సంభావింప దగియున్నవి. పరిశీలింపగా నాటికాదులు గూడ నిట్లే ఏకరసము లనిపించును. ఈ యంశమును సంభావింపుడు. నాటకమున సర్వరసయోగ్యత యున్నది. ప్రకరణములో గూడ నట్లే సర్వయోగ్యత కలదు. నాటకప్రకరణములలో ధర్మవీర మర్థవీరము ప్రధానముగా నున్నది. పరమార్థముగా సర్వనాయకభేదము లందును వీరత్వమనుగతమై గోచరించుచునే యున్నది. సమవకారములో మాత్రము ప్రారంభములో శృంగార ముండుట యుక్తమె యయినను వీరమె యందును ప్రధాన మగును. రౌద్రరసమేని ముఖ్య మగును. డిమవ్యాయోగములలో గూడ నిట్లే యూహింప దగి యున్నది. ఈహామృగమునందును రౌద్రప్రాధాన్యమె కలదు. నాటికలో మాత్రము శృంగారమె ముఖ్యముగా నున్నది. ఈ వీరరౌద్రశృంగారములు పుమర్థత్రయమునకు ప్రాణభూతములుగా నున్నవి. ఈ ప్రయోగములలో శాంతబీభత్సరసములు చివరి పుమర్థమునకు సంబంధించి యుండును. మోక్షపురుషార్థమునందు సర్వజనుల కధికార ముండదు. అపశ్చిమ జన్ముడయిన యే యొకనికో మోక్షమున నధికార ముండును. నాటకమునందు శాంతబీభత్సములు తత్ఫలప్రధానములుగా ప్రాధాన్య మవలంబించును గాని యిట్టిది ప్రచురప్రయోగ

ముగా లేదు. పురుషార్థప్రవర ప్రాణితము లయినను శాంతబీభత్స-రసములు వీరాదిరసాంతరముల యధ్యావాపముననే యవస్థావ్యవస్థలు-కల వగుచున్నవి. పురుషార్థవిషయముగా నుండు రూపకము లన్నియు నిట్లు రసోద్దేశముననె యున్నవి. అయినను రసాంతరప్రయోగము-కూడ ముఖ్యరసాంగముగనె యున్నది. అందలి ఇతివృత్తము విత తమై యుండుటయె యిందు హేతువు. కాగా తత్ప్రధాన చేష్టాసం బంధ మావశ్యక మయినందున వృత్తివైచిత్ర్యము కూడ సముచితమె-యగుచున్నది. ఉత్సృష్టికాంక ప్రహసన భాణములు కరుణ హాస్య-విస్మయ ప్రధానములై రంజకరసముఖ్యము లగుచున్నవి. అందువల-ననె వాని యందు స్త్రీ బాల మూర్ఖాదు లధికారులుగా నున్నారు. వీనిలో నితివృత్తము వితతముగా నుండదు. తావన్మాత్రేతివృత్తము-నందును తగినవైచిత్ర్య మయిన భాసింపదు

ఈ యర్థము నిట్లు సంభావింప వచ్చును. ఉత్సృష్టికాంకము-నందు కైశికి ఆరభటి సాత్వతి యను వృత్తిత్రయ ముండదని స్వవచ నముతో భరతుడు నిషేధించెను. వృత్తిత్రయము లేనప్పుడు భారతీ వృత్తి మాత్రము దీనిలో నెట్లుండునని సందేహింప వలసి యుండును. కరుణమునందు చేష్ట ప్రధానము కాదు. కరుణములో విలాపములు పరిదేవితము లుండును. పరిదేవితాత్మక మయిన భారతీవృత్తి కరుణ మున కుపకరణము మాత్రమె యగును. కావున వృత్తిత్రయ ముండ దనుటయ కాదు. భారతియు నుండదనియె భావము. కాగా నిక నిందలి వృత్తియేమి? అందువలన నిందు "ఫలసంవిత్తి" యనెడు వృత్తి యున్నదని యంగీకరింప వలెను. కైశిక్యాదివృత్తి చతుష్ట యమె కాక "ఫలసంవిత్తి" యనె డయిదవ వృత్తియు కలదు. వాక్చేష్టల ఫలానుభవము ఫలసంవిత్త్యాఖ్య వృత్తిలక్షణము. అది యుత్సృష్టికాంకము నందున్నది. ఈ యంశ మవశ్యాభ్యుపేయము. కాకపోయినచో నొక యాపత్తి వాటిల్లును. మూర్ఛామరణాది భావ-ములలో వాక్చేష్ట లేవియు నుండనందున నిర్వృత్తికతమె కల్గును. మూర్ఛామరణాదు లవృత్తికములె కావలసి యుండును.

ఇంక నీయంశమున భట్టోద్భటుని భావ మొకటి భావింపవలసి-

యున్నది. ఇందు పుమర్థకామోద్దేశమున కైశికి నభిధానించిన-చో ధర్మార్థముల నుద్దేశించియు వృత్తిద్వయ ముండు ననవలెను. కాగా వృత్తిత్రయకథన మిందు యుక్త మగును. ఆ వృత్తిత్రయ మీా రూపమున నుండును.

౧. చేష్టాత్మక మయిన న్యాయవృత్తి
౨. వాగ్రూపమయిన యన్యాయవృత్తి
3. వాక్చేష్టాఫలభూత మయిన ఫలసంవిత్తి వృత్తి

ఇట్లు వృత్తిత్రయమె యుక్తము- అని. ఈ విషయమున నొక స్వప్రమాణిత వచనప్రసక్తి నాత డభిమానించెను. వాగ్వృత్తి చేష్టావృత్తి యను నీ రెండును పురుషార్థచతుష్టయ సంబంధమున నెనిమిది విధము లగును. ఇట్లష్టమూర్తి యయిన యీా రూపమున న్యాయాన్యాయ వృత్తిసంబంధమున ఫలసంవిత్తి వృత్తి పదునారువిధము లగుచున్నది. ఈ ఫలవృత్తియె రసభేదమున ననేకభేదములు కలదగును. ఆతని సూక్తి యిది.

"ఆ ద్యే వా క్చే ష్టా భ్యా ం
పురుషార్థ చతుష్టయేన చాష్టవిధే
షో డ శ ధా ఫ ల వృ త్తిః
తద్ద్వయతోఽనేకధా తు రసభేదాత్"

'న్యాయవృత్తి' యనినప్పు డీ భావమును గుర్తింపవలెను. యుద్ధములందు స్వపరశస్త్రముల పాతన రక్షణ కరణములకై సముచిత మయిన గాత్రవర్తన ముండును. ఆ వర్తన మునకు "న్యాయ" మన్న సంజ్ఞ కలదు. ఈ న్యాయము నాలుగు విధములు. భారతన్యాయము, సాత్వతన్యాయము, వార్షగణ్యన్యాయము, కైశికన్యాయము. అని. ఇవియె భారత్యాదివృత్తుల కాశ్రయము లయినవి. ఈ న్యాయరీతి ననుసరించిన యంగహారములును న్యాయములె యగును. మధుకైటభ సంహారసమయమున శ్రీవిష్ణువు న్యాయరీతుల ననుసరించి యుద్ధ నియుద్ధముల నిర్వహించెను. కావున విష్ణువిధానము లన్నియు న్యాయము లయినవి. నాట్యప్రయోగమున నానాభావ సమన్వితములై కావ్యసంజ్ఞ ననుసరించి వృత్తిసంజ్ఞ కల వయినవి.

పై వృత్తివిచారాంశమున కొందరిట్లనుచున్నారు. కైశికీ వృత్తిని సాత్వతీవృత్తిలో నంతర్భవింప జేయవచ్చును. అయినను రంజకత్వాతిశయమున వేరుగా పరిగణిత మయినది. స్వరయుక్త మయిన ముఖజాభినయ ముండుటచే గూడ నది పృథగుపాత్తము. ఇంతమాత్రమున నది యన్యాయవృత్తి కాదు. పురుషార్థచతుష్కము నకు సంబంధించిన యుపపత్తి యంతయు దానిలో గలదు. ఫలవృత్తి యనునది యెట్టిది? ఫలవృత్తిలో వృత్తిసామాన్యలక్షణ మయిన వ్యాపారరూపత్వము లేకపోయినచో నందు వృత్తిత్వ మెట్లుండును? అదివృత్తి యెట్లగును? అందును వృత్తిసామాన్యలక్షణ మయిన వ్యాపారరూపత్వ మున్నచో వాక్చేష్టాతిరిక్తముగా లోకసిద్ధ మయిన మానసవ్యాపార మేదియు నందు లేనందున సూక్ష్మమయిన వాక్చేష్టా గతవ్యాపారమె యున్నదని యంగీకరింప వలెను. కాగా మూర్ఛా మరణాదులలో గూడ ప్రాణాత్మక మయిన కాయిాయ వ్యాపారము సంభవించు నని యంగీకరింప వలెను. కాయిక వ్యాపారానుస్మరణము ననె లయ తాల గానములు ప్రవృత్తము లగుచున్నవి. మూర్ఛాదు లలో సంవేదనము కూడ నుండ దనియె యనవలెను కద! వాక్చే ష్టలె యుండవని యనుటేల? సంవేదనమె యుండనప్పుడు ఫలవృత్తి మాత్ర మెట్లు సుఘుట మగును? కావున నిచట సాత్వతి వృత్తియె యున్నదనుట యుక్తము. కావ్యము వృత్తిమయ మన్న వ్యవహా రము బాహుల్యాపేక్షచే సిద్ధమయినది. ఖండాంశ మవృత్తికముగా నున్నను సముదిత మయిన రూపకము వృత్తిమయ మయినందున రూపకసముదాయాపేక్షచే కావ్యము వృత్తిమయ మనవచ్చును. భట్టోద్భటుని మతము ననుసరించు వారు మూర్ఛామరణాదులలో ఆత్మసంవిత్తి (ఫలసంవిత్తి) రూప మయిన యయిదవ వృత్తి నంగీక రించు చున్నారు. భట్టోద్భటమతమునకు శాకలేయమత మని శకలీ గర్భమత మని పేరు. ఈ యాత్మసంవిత్తివృత్తి సకలకార్యనివృత్త్యను మేయము. ఇందు మూర్ఛాకర్మ యనుభావము. ఇది ఫలావచ్ఛిన్న మయిన యాత్మవ్యాపారరూపము. భట్టోద్భటుని యీ ఫలసంవిత్తిని భట్టలోల్లటాదు లంగీకరింపక పరాకరించిరి. భావములకు పరిస్పంద మొక్కటియె వ్యాపారము కాదు. వాచిక కాయిాయ వ్యాపారము

లును గలవు. ఇట్టి భావముతోడనె భావములకు బాహ్యాగ్రహణా స్వభావము నుపపాదించి శకలీగర్భ భావగర్భమును ఖండించిరి. కాన ఫలవృత్తియను నొకటి వేరుగా లేదు. వృత్తులు కైశిక్యాదులు నాలుగె. అని.

"వయం తు బ్రూమః" మే మిట్లందుము. ఈ యస్థానసంత్రాస మిది యంతయు నేమి? ఈ నాట్యమున సంస్థితి కలదానిని వృత్తులం దంతర్భవింప జేయుట తగునేని యిదియంతయు నుపపన్నము కావచ్చును. కాని యిది సంగతము కాదు. రంగము వృత్తి కాదు. మృదంగ పణవ వంశాదు లే వృత్తికాగలవు? వ్యాపారమె వృత్తి. వృత్తి పుమర్థసాధకము. వ్యాపారము లంతట వర్ణితము లగును. కాన వ్యాపారములె వృత్తులు. "వృత్తయః కావ్యమాతృకాః" కావ్యమున వ్యాపారశూన్య మేదియు వర్ణనీయము కాజాలదు. మదమూర్ఛాదుల వర్ణనములలో గూడ సాత్వతీస్వరూపకమయిన మనోవ్యాపారము సంభవించును. అది వర్ణితము నగును. కరుణాదులలో గూడ మనోదేహవ్యాపార మున్నది. అయినను వాగ్వ్యాపారమె బహులముగా సంభవించును గావున భారతీవృత్తి యుండునని యనిరి. వృత్త్యంతరములకు సంబంధించిన యంగము లపరిపూర్ణములుగా నుండునని నృత్త్యంతరముల నిచట భరతుడు నిషేధించెను. అంతట నన్ని వృత్తులు సంభవించును. అంగపూర్ణతాపూర్ణతలను బట్టి సంభవాసంభవ వ్యవహారము కలుగును. కాయవాఙ్మనసవ్యాపారము వినా, తద్వైచిత్ర్యము వినా, యే వ్యాపారమును సంభవింపనే సంభవింపదని మే మనేక పర్యాయములు ప్రతిపాదించితిమి. కాన కరుణప్రధానరూపకము నందు పరిదేవిత బాహుల్యముండుటను బట్టి భారతీవృత్తి యుండుననుట బాగు.

"శృంగారహాస్యకరుణైరిహ కైశికీస్యాత్" అని కోహలోక్తి యున్నది. అది మునిమతవిరోధ మున్నందున నుపేక్ష్యము. కరుణమున గూడ కైశికియె యుండు ననుట కోహలభావము కాదు. అనుల్బణ చిత్తవృత్తి యున్న స్థలమున కైశికీవృత్తిని చెప్పవలయు నని యాతని యాశయము. ఇట్లె ప్రహసనభాణము లందును వాగ్వ్యాపార

ప్రాధాన్య ముండుటచే భారతీవృత్తి నాభాసింప వచ్చును. ముఖాద్యా దులలో వ్యాపారమె లేకపోయినచో వృత్తియే యుండదు. నాట్య మంతయు వృత్తి బహ్మముగా సమర్థనీయము కానక్కర లేదు. "అల మతి ప్రసక్త్యా"

౧౦. వీ థి. సర్వాంతమున వీథి యను రూపకమును లక్షణ యుక్త మొనరించుట సముచితము. వీథి సర్వరసమయము. అవితత స్వభావము. సంక్షేపముగా శక్యవ్యుత్పత్తిదాయి. కావున వీథి ప్రధా నము. వీథ్యంగములు నాటికాది భాణాంత సర్వరూపకోపజీవ్యములు. ఇది వీథి;

౪౪౪. వీథీ స్యాదేకాంకా తథైకహార్యా ద్విహార్యా వా
అధమోత్తమ మధ్యాభిర్యుక్తా స్యా త్ప్రకృతిభి స్త్రిభిః

వీథిరూపకమున నొక యంక ముండును. ఏక హార్య మయిన వీథిలో నాకాశపురుషభాషితములు కూడుకొని యుండును. ద్విహార్య మయిన వీథిలో నుక్తిప్రత్యుక్తి విచిత్రత యుండును. అధమోత్తమ మధ్యమప్రకృతు లను మూడు ప్రకృతులతో నిది యుండును. ఇందు పదమూడంగము లున్నవి.

౧. ఉద్ఘాత్యకము	౨. అవలగితము
౩. అవస్పందితము	౪. నాలిక
౫. అసత్ప్రలాపము	౬. వాక్కేళి
౭. ప్రపంచము	౮. మృదవము
౯. అధిబలము	౧౦. ఛలము
౧౧. త్రిగతము	౧౨. వ్యాహారము
౧౩. గండము	

ఇట్టివి త్రయోదశాంగము లని యుదాహృత ము లయినవి. ఇట్ల నుట యిది యుదాహరణమాత్రమె యని భావము. ఈ యంగముల స్వరూపలక్షణము లిట్లున్నవి. ఇందిది చోద్యము. ఈ వీథ్యంగముల కుక్తివైచిత్ర్య ముండుటయె లక్షణ మయినచో కావ్యలక్షణము లన దగిన భూషణాదుల కన్న వీనికి భేదమేమి కలదు. ఉపమాద్యలంకార ముల కన్న భేదమేమి? అట్లుకాక యితివృత్తోపకరణరూపత్వమె

స్వరూప మయిన సంధ్యంగముల కన్న భేదమేమి యుండును?
అట్లును కాక వేరుగా రసోపకరణత యుండునేని వృత్త్యంగము లందే
యివి యంతర్భవించును గదా!" అని యిం దాశంక్యము కాగా,
కొంద రిట్లనిరి. వీథ్యంగముల కీ లక్షణవిశేషరూపత్వమె స్వరూపము.
కావ్యలక్షణాలంకార సంధ్యంగ వృత్త్యంగ లక్షణముల కన్న వీని
లక్షణములు వేరుగా నున్నవి. అది యిది యొకటని యనుట తగదు.
వివేచకులు వీథ్యంగములు తద్వ్యతిరిక్తము లనియె భావింతురు. అని.

కాని వీనికొక సామాన్యలక్షణ మున్నది. ప్రశ్నప్రతివచనముల
కన్యాభిప్రాయరూప సంబంధమున వైచిత్ర్య మాపాదించుట వీథ్యంగ
స్వరూపము. కావుననె వీథ్యంగములు దాహృతము లని యంటిమి.
ఉదాహృత స్వభావత వీని సామాన్య లక్షణము. ఉదాహృతము
లనుట ప్రతివచనరూపము లని భావము. కావ్య మేదేని ప్రతివచన
శూన్యముగ నుండదు. ప్రతివచనశూన్య మయిన కావ్య ముండదు.
కాన వీథ్యంగములు విచిత్రము లని యర్థము లభించును. కావుననె
వీథి పంక్తి యనదగును. వీథి యన్యోత్తరసహిష్ణువు కాదు. వీథి
విచిత్రోక్తిప్రత్యుక్తిగర్భము. లక్షణాలంకారాదుల కిట్టి యుక్తినియత
మయిన రూపము లేదు. ఇందున్నది. ఇది యిందలి విశేషము.

౧. ఉద్ఘాత్యకము. "ఈతడు తలచిన సమాధాన మీయ
గలడు. నా మనసులో నున్నది చెప్పునో? చెప్పడో?" అను సందే
హము నిమిత్తముగా ప్రష్ట యగునాతడె వైచిత్ర్య మొకటి సంభా
వించి, ప్రతివక్త కుచిత మయిన ప్రతివచన ముత్తరముగా బలుకు
నేని యుద్ఘాత్యక మగును. "ప్రశ్నాత్మకే ఉద్ఘాతే సాధు— ఉద్ఘా
త్యకం" ప్రశ్నాత్మక మయిన యుద్ఘాతమున నిది యుక్త మయిన
దగుటచే నిది యుద్ఘాత్యక మయినది.

౪౪౫. పదాని త్వగతార్థాని యే నరాః పున రాదరాత్
యోజయంతి పదై రన్యైః తదుద్ఘాత్యక ముచ్యతే

అగతార్థము లయిన పదములను, ఆదరముగా నడిగిన ప్రశ్న
రూపము లగువానిని సుధీనరు లుత్తరరూపము లయిన పర్యాయ
పదాంతరములతో యోజన మొనరించినచో నది యుద్ఘాత్యక

మగును. ఉద్ఘాత్య ముత్తరపదసమూహాత్మకముగా నుండునని తాత్పర్యము. పాండవానంద మను రూపకములో నిట్లున్నది.

కా భూషా బలినాం ? క్షమా, పరిభవః కోఽయం ? సకుల్యైః కృతః
కిం దుఃఖం ? పరసంశ్రయో, జగతి కః శ్లాఘ్యః ? య ఆశ్రీయతే
కో మృత్యుః ? వ్యసనం, శుచం జహాతి కే ? యైర్నిర్జితాః శత్రవః
కైర్విజ్ఞాతమిదం ? విరాటనగరే ఛన్నస్థితైః పాండవైః

బలము కలవారల కాభరణ మేమి ? క్షమ. పరిభవ మేది ? తన వంశము వారొనరించినది. దుఃఖమేది ? ఇతరుల నాశ్రయించుట. లోకమున శ్లాఘింపదగిన వాడెవడు ? ఆశ్రయదాత. మృత్యువేది ? వ్యసనము. శోకములేని వారెవరు ? శత్రువుల జయించినవారు. దీని నెవరు గుర్తించిరి ? విరాటనగరమున గూఢముగా నున్న పాండవులు. దీనిలో పై యంశము సంగతము కాగలదు.

౨. అ వ ల గి త ము. ప్రశ్నసమాధానముగా నున్న యుత్తర మన్యానుసంధానపూర్వకముగా నున్నను తదన్యకార్యము సిద్ధించునేని యన్యకార్యావలగనమున నది యవలగిత మగును. దీని లక్షణ మిట్లున్నది.

౪౪౬. యత్రాన్యస్మిన్ సమావేశ్య కార్య మన్య త్ప్రసాధ్యతే
తచ్చావలగితం నామ విజ్ఞేయం నాట్యయోక్తృభిః

ప్రకృతకార్యసమావేశమున నన్యకార్యప్రసాధన మున్నచో నవలగిత మగును. నాట్యయోక్త లిట్లు దీని నంగీకరించిరి. రత్నావలిలో నిది సంగతము. "నీ కండ్ల కానందముగ నున్నదా?" యని విదూషకుడు రాజు నడిగినాడు. "ఆనందముగ నుండ కేమి?" అని రాజని సాగరికను తానుచూచినప్పటి విశేషమును వసంతకుని ప్రత్యాయనమునకై నిర్దేశించినను అన్యకార్యసిద్ధియు నిందున్నది. రాజునకు సాగరికయం దాస్థాబంధజీవిత మున్నది. అదియె శృంగారాఖ్యమయిన ముఖ్యకార్యము. తత్సాధనమిం దవలగ్నమై యున్నది.

౩. అ వ స్పం ది త ము. దైవసముత్థితముగా నేదేని యొక యర్థ మబుద్ధిపూర్వకముగా నాక్షిప్తము కాగా, కౌశలానుసారమున

దాని ప్రచ్ఛాదనమునకై యన్యార్థము నిరూపిత మయినచో నది యవస్పందిత మగును. చక్షుస్పందనాదుల వలె నంతర్గతసూచనీయ మిందు సంభవించును గావున నిది యవస్పందిత మయినది.

౪౪౭. అక్షిప్తేఽర్థే తు కస్మింశ్చిత్ శుభాశుభ సముత్థితే
కౌశలా దుచ్యతేఽన్యోఽర్థః తదవస్పందితం భవేత్

శుభాశుభము దైవము. దైవికముగా నొక యర్థ మాక్షిప్త మయినప్పుడు దాని కప్పిపుచ్చెడి యన్యార్థ ముత్తరముగా నవభాసింప జేసినచో నవస్పందిత మగును. వేణీసంహారములో నిది యిట్లున్నది.

సత్పక్షా మధురగిరః ప్రసాధితాశా మదోద్ధతారంభాః
నిపతంతి ధార్తరాష్ట్రాః కాలవశా న్మేదినీ పృష్ఠే

ప్రస్తావనాప్రసక్తిలో ఋతువర్ణనముగా నిది యున్నది. దీని భావ మిట్లుండును. ధార్తరాష్ట్రము లనదగిన హంసవిశేషములు మంచి పక్షములు మధురస్వనములు కలవై దిశల నలంకరించి యుద్ధతసమారంభములు కలవై కాలప్రభావమున భూమిపై ప్రసరించుచున్నవి. ఇట్లిందు ప్రకృతమునకు సంబంధించిన యర్థ మవభాసించుచుండగా నబుద్ధిపూర్వకముగా నర్థాంతరమును ప్రతిభాసించు చున్నది. దైవవశమున నాయాత మయిన యర్థ మిట్లున్నది. ధృతరాష్ట్రుని యాత్మజు లయిన దుర్యోధనాదులు సత్పక్షమున నమధుర వాక్కులతో నున్నారు. ప్రకృష్టముగా దిశల నన్నిటి నాధిసహితములను జేసినారు. మదోద్ధతితో నున్నారు. కాలవశమున భూమిపై పడి పోవుచున్నారు. "ప్రతిహత మమంగలం" అని యిం దుత్తర మున్నది. మటల నచట సూత్రధారుడు "శరత్సమయవర్ణనముగా ధార్తరాష్ట్రహంసలు నభస్తలమునుండి ప్రసరించుటను వ్యపదేశించితిని. ఇం దమంగల మనుట యేమి? ఇట్లనుటచే నా హృదయము శంకిత మయినట్లయినది" అనుట యంతయు నవస్పందితత్వమునె సూచించు చున్నది.

౭. నా లి క. హాస్యయుక్త మయిన ప్రహేలికావచనము నాలిక యని నాట్యవిదు లనిరి. ప్రహేలిక యనునది పరవితారణ

మొనరించు సమాధానము. అందుననె యది హాస్యయుక్తము కావ లెను. నాలిక సవ్యాజముగా నుండును. "ప్రకర్షేణ హేలికా ప్రహే లికా" ప్రకర్షముగా నర్మాదిక్రీడారూప మయిన పరవంచన మొన రించు రీతి యున్నందున ప్రహేలిక యయినది.

౪౪౮. హాస్యేనోపగతార్థ ప్రహేలికా నాలికేతి విజ్ఞేయా

అను నాలికాలక్షణములో పై భావము స్పష్టము. రత్నా వలిలో సుసంగతా సాగరికా సంభాషణమున నిది సుసంగతము. సుసంగత:- "నీవెందులకు (ఎవరికొఱకు) వచ్చితివో యది (యాతడు), యిచటనే యుండెను కదా!" సాగరిక:- "సఖి! నేనెవరి కొఱకు వచ్చితినే!" అది యేమమ్మా! చిత్రఫలకమునకై వచ్చితివి" ఈ భంగిగా గర్భగత మయిన వస్తువు సమాచ్ఛాదిత మయినది. సుసం గతావచనములో ప్రతారణము గోచరించుచునె యున్నది.

౫. అ స త్ప్ర లా ప ము. విద్వాంసు డొకడు మూర్ఖజనుల సమూహములో నొక వాక్యము పలుకును. ఆ వాక్యము హితకరము ప్రియంకరము నగును. గ్రహించువారు మాత్రము దాని ప్రియవచన ముగనె భావింతురు కాని హితవచనముగ భావింపరు. అప్పుడావచన మసత్ప్రలాప మగును. "హితం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్" అనిన విధమున హితప్రియ వచనమె యుక్తము. కేవలహితము కేవల ప్రియ మంతగా రుచిరము కాదు. "హితం మనోహారి చ దుర్లభం వచః" అసాధుభూత వస్తు ప్రలాప ముండుటచే నిది యసత్ప్రలాప మయినది.

౪౪౯. మూర్ఖ జన సన్నికర్షే హితమపి యత్రప్రభాషతే విద్వాన్
న చ గృహ్యతేఽస్య వచనం విజ్ఞేయోఽసత్ప్రలాపోఽసౌ

మూర్ఖజనసన్నికర్షమున విద్వాంసుడు హిత మాభాషించినను ఆతని వచనము నట్లు గ్రహింప నప్పుడది యసత్ప్రలాపము. మూర్ఖు నుద్దేశించిన యుత్తరప్రాయ మయిన విద్వద్వచనము హితరూపముగ నున్నను శబ్దబలమున ప్రియరూపము నగును. కాని మూర్ఖులు దాని ప్రియాంశముననె గుర్తింతురు. హితాంశమున గ్రహింపరు. ఉభ యాంశమున గ్రహించుట యుచితము. తథాభూత భంగీభూత ద్వ్యర్థా

శ్రయణము వచనమును సిద్ధాకరిం౦చును. వారు కేవలము ప్రియాంశ మునె గుర్తింపగా తాత్కాలికకోపము రక్షితము కాగలదు. యథార్థాభిధాయిత యుండుటచే కాలాంతరసంభావ్యము నగును. ఉదాహరణ మిట్లుండును. వ్యసని రాజపుత్రు డొకడు "కిం సుఖం ?" యని ప్రశ్నింప తత్సమాధానముగా నీ యుత్తరవచన మున్నది. "సర్వవిధముల జూదరి మద్యపాయి యగువాని కర్థ సుఖ సమృద్ధి కరగతముగ నుండును." అను భావముకల;

> "సర్వథా యోఽక్షవిజయీ సురాసేవన తత్పరః
> తస్యార్థానాం సుఖానాం చ సమృద్ధిః కరగామినీ"
> పద్యములో నసత్ప్రలాప మున్నది.

౬. వా క్కే లి. రెండిటి కొక్కటియె ప్రతివచన మున్న వాక్కేలి యగును. రెండనుట అనేకముల కుపలక్షణము. అనేక ప్రశ్నల కొక్కటియె ప్రతివచన ముండుట వాక్కేలి యయినది. కాగా సర్వప్రశ్నోత్తరవర్గ మిందు సూచిత స్వీకృత మగును. లక్షణ వచన మిట్లున్నది.

౪౫౦. ఏక ద్వి ప్రతివచనా వాక్కేలీ స్యాత్ప్రయోగేఽస్మిన్

"ఏకం ద్వయోః ప్రతివచన మస్యాం" నాట్యప్రయోగము నందలి వాక్కేలిలో రెండంశముల కొక ప్రతివచనమె యుండును.

> "నదీనాం మేఘవిగమే కా శోభా ప్రతిభాసతే ?
> బాహ్యాభ్యంతరా విజేతవ్యాః కే నామ? కృతినారయః"

మేఘాలు పోగా నదుల శోభ యెట్టిది ? కృతి యగువాడు బాహ్యాభ్యంతరముల నెవరి జయింప వలయును ? ఈ రెండు ప్రశ్నలకును ప్రతివచనముగా "అ ర య ః" అని యిందున్నది. అరయ రయము లేక పోవుట యనిప్రథమప్రశ్నప్రతివచనము. అరయః- శత్రువులు. బాహ్యాంభ్యంతర శత్రువులు జయింప వలసిన వారని ద్వితీయ ప్రతివచనము. ఇది వాక్కేలి.

౭. ప్ర పం చ ము. అసత్ప్రాయ మయిన పరస్పర వస్తు రూప వచనము ప్రపంచము.

౪౫౦. అనద్భూతం వచనం సంస్తవ యుక్తం ద్వయోః పరస్పరం యత్తు
ఏకస్య చార్థహేతోః న హాస్యజననః ప్రపంచః స్యాత్

ఇద్దరిలో పరస్పర మసత్య ప్రాయ మయిన సంస్తవవచనము ప్రపంచ మగును. ఒకానొక ప్రయోజనమునకై యిది యిట్లు ప్రసక్త మగును. ప్రపంచము హాస్యముత్పాదించునదై యుండును. రత్నావలిలో నిట్లున్నది. రాజు: —"సుసంగతా! నే నిచట నున్నానని నీ వెట్లు తెలిసి కొంటివి?" సుసంగత: —"మీరే కాదు. చిత్రఫలకము కూడ తెలిసినది." ఇత్యాది భాషణములలో నాభరణదాన పర్యంతము ప్రపంచ మున్నది. సాగరికాసుసంగతలు రాజవిదూషకులు పరస్పరము సంబంధము కలవారని దేవికి అసత్యము చెప్పి నివేదించుట యున్నది. ఈ ప్రఘట్టమునను సంస్తవ మున్నది. హాస్యమును పరిహాసరూపముగ గలదు. రాజునకు సాగరికాసంగమాత్మక మయిన ప్రయోజనము సిద్ధింప జేయుటలో నిది యుపకరించును.

౮. మృ ద వ ము. గుణములకు దోషత్వము దోషములకు గుణత్వము నిరూపించుట మృదవము.

౪౫౧. యత్కారణా ద్గుణానాం దోషీకరణం భవే ద్వివాద కృతం
దోషగుణీకరణం వా తన్మృదవం నామ విజ్ఞేయం

కథాప్రసక్తిలో గలిగిన వివాదము హేతువుగా గుణములకు దోషీకరణము దోషములకు గుణీకరణ ముండుట మృదవ మగును. ఇట్లొకదాని వేరొకదానిగా జేయుట యొకవిధ మయిన స్వభావము. వేణిలో; "ద్రోణుని శిరమును శునకము కాక మేని ద్రుపదతనయుడేని పరామృశింపనీ!" యను ప్రసక్తిలో దోషమును గుణీకరించుట యున్నది. కర్ణుడు వివాద మాకర్ణించిన పిమ్మట ప్రతిజ్ఞాత పరిపాలన మొనరించుట గుణమును దోషీకరించుట యగును. ఇదియు వివాద కృతమె. మృదవ మనునది పరపక్షమర్దనమున స్వపక్షమును రక్షించును. "మర్దనం మృత్ అవతి మృదవం"

౯. అ ధి బ ల ము:— పరుని వచనము తన వచనమును పరస్పరము అర్థవిశేష లాభమునకై ఉత్తరోత్తర మధికాధికముగా ప్రవృత్త మగుట కధిబల మని పేరు. ఉక్తిప్రత్యుక్తిక్రమ మనుస

రించు నపుడు పరస్పరము ప్రజ్ఞానోపజీవనబలమున స్వపక్షమునందు సుఘటిత మగు నధిబలసంబంధమున నిది యధిబల మయినది.

౪౫౨. పరవచన మాత్మన శ్చోత్తరో త్తర సముద్భవం ద్వయోర్యత్తు
ఆన్యోన్యార్థ విశేషక మధిబల మితి తద్బుధై ర్జ్ఞే యం

పరాత్మవచనములు పరస్పరవిశేషము ప్రతిపాదించుటకై ఉత్తరోత్తరము లతిశయితము లగునేని యధిబలమని నాట్యబుధు లనిరి. నాగానందములో నిట్లున్నది. జీమూతవాహనుడు, విదూషకు డును సంభాషించునపు డుక్తిక్రమమున జీమూతవాహనుడు స్వపక్ష మునకు ద్రఢిమను సంపాదించెను. అందుననె "శరీరమాదిగా సర్వ మును పరార్థముసకె ప్రతిపాలించు చున్నాను" అని యాతడనెను.

౧౦. ఛ ల ము. ప్రయోజనాంతరము నుద్దేశించి పలికిన యొకని వచనము ఒకనికి హాస్యమును, వేరొకనికి రోషమును కలుగ జేసినచో 'ఛల' మగును.

౪౫౩. "అన్యార్థమేవ వాక్యం ఛల మభిసంధాన హాస్య రోషకరం"

వాక్య మన్యార్థముగ నున్నను పట్టుదలను హాస్యమును రోష మును కలుగ జేయునేని ఛల మగుచున్నది. "నేను నివారించినను నీవు వింటివి కావు. భ్రమర మున్న పద్మము నాఘ్రాణించితివి. ప్రియురాలి యధరము గంటు కలదయినచో నెవనికి రోషము కలుగ దమ్మా! ఇక నంతయు సహింపుము." ఇది యొక సఖివచనము. తన చెలియపై ఆమె భర్తకు విశ్వాస ముత్పాదింప చేయవలెననెడు ప్రయోజనము నుద్దేశించి యిట్లు పలికినది. దీని విని ఆమె పతి "తుమ్మెద వలన నీ గంటయినదిలె" అనుకొనును కాని యన్యథా తలచడు. తన చెలియచెలియలు నిది యొక ఛల మని గుర్తింతురు. విదగ్ధజను లది విని హాసన్ముఖు లగుదురు. సవతి కది చెవిములికియై రోష ముత్పాదించును. ఇట్లన్యాన్యుల కన్యాన్యార్థముల నిది కలుగ జేసినది.

౧౧. త్రి గ త ము. శబ్దసారూప్య బలమున ప్రశ్నప్రతివచన స్వభావములుగా బహుభావములు యుక్తినిరూపితము లయినచో నది త్రిగత మగును. హాస్య మున్నను లేకున్నను త్రిగతము సంగతము.

౪౫౩. శ్రుతిసారూప్యా ద్యస్మిన్ బహవోఽర్థా యుక్తిభి ర్నియుజ్యంతే
యద్హాస్య మహాస్యం వా తత్త్రిగతం నామ విజ్ఞేయం

శ్రుతిసారూప్యమె శబ్దసారూప్యము. ఇందలి శబ్దములు సమానముగా నున్నందున నానాభావభావనమున కవకాశ మున్నది. యుక్తియోగ మున బహ్వర్థము లచట భాసింప వచ్చును. కాకువు మొదలగు స్వర విశేషము లుపపత్తిరూపముగా సహకరించునవి కాగలవు. త్రిగత శబ్దములోని త్రి శబ్ద మనేకముల కుపలక్షణము. "అనేకం అర్థం గతం త్రిగతం" వాక్యమునందు అనేక ప్రశ్నసాధారణముగా ముఖ్య మయిన యుత్తర ముండును. ఇందు ప్రశ్నయె ప్రతివచనముగా నుండును. విక్రమోర్వశీయములో నూర్వశీ వియోగి పురూరవుడు కామావస్థాను భూతి వివశుడై చేతనముల నచేతనముల నూర్వశి నడుగును. అందిది కలదు.

సర్వ క్షితిభృతాం నాథ ! దృష్టా సర్వాంగ సుందరీ
రామా రమ్యా వనాంతేఽస్మిన్ త్వయా విరహితా మయా

"పర్వతప్రభూ! ఈ రమ్యవనాంతములో నన్ను విడచిన నా సర్వాంగసుందరి కనపడెనా!" ఇట్టిది విక్రముని ప్రశ్న. ఆతని గంభీర స్వరోదీరిత మది పర్వత దరీ ప్రసారితమై ప్రతిశ్రుత్క స్వభావమున నట్లె వెలువడినది. దానిని విక్రముడు వినినాడు. తనకు పర్వత ముత్తర మిచ్చినట్లు భావించినాడు. కాన నీ స్వరూపశబ్దమె సాకాంక్ష కాకు ప్రయోగమున గూడ తథాస్థిత మయ్యు నతథాస్థితముగా నున్నది. ప్రతిబింబము లోని వామదక్షిణ వైపరీత్యము వలె నిదియు సంభావనీయము. ఇందలి కాకువు నిరాకాంక్షముగా నున్నది. పర్వ తోత్తరముగా నుండు భావ మీ రీతి నుండును. సర్వరాజనాథా! ఈ రమ్యవనాంతములో నీ విరహిత సర్వాంగసుందరిని నేను చూచి తిని." ఇట్లు విక్రముడు భావించి క్షణమాత్రతుష్టుడయినాడు. అనం తర మది తనమాటయె యనుకొని యన్య మనుసరించినాడు. ఇది హాస్యప్రాయార్థమును స్ఫురింప జేయు చున్నది. ఇట్లే హాస్యేతరాంశ ముల గూడ నుదాహరించు కొన వచ్చును.

౧౨. వ్యా హా ర ము:- భవిష్యదర్థము ప్రత్యక్షకల్పము కాగా తదనుకూల మయిన వచనవిశేషము వ్యాహార మగును. ఇందు హాస్యలేశ మవభాసించును.

౪౫౪. "ప్రత్యక్షవృత్తిరుక్తో వ్యాహారో హాస్యలేశార్థః"

హాస్యలేశార్థక మయిన ప్రత్యక్షవృత్తి వ్యాహార మగునని సూత్రము. ఇందలి ప్రత్యక్ష శబ్దమున భావిప్రత్యక్షమునే భావింప వలయును. భావిప్రత్యక్షార్థము నందు దైవవశమున వృత్తి యుండు నేని వ్యాహార మగును. వివిధార్థాభినయ మిందుండును. రత్నావళిలో లతాదర్శనమున సాగరికాభావన మొనరించు వత్సరాజభావనము లక్ష్యము కాగలదు.

౧౩. గం డ ము: -తత్త్వజ్ఞు లగువారు గండము నిట్లు నిరూపించిరి. సంభ్రమాత్మక మయిన యాకారమున నొక యావేగము కలుగును. ఆ యావేగ మా గండములో నుండును. వివాదయుక్త మయిన విశేషము నుండును. అపవాదకృతము కూడుకొనును. అసమాప్తవచనములలో నాక్షేపము లుండును. దీని లక్షణ మిట్లున్నది.

౪౫౪. సంరంభ సంభ్రమ యుతం వివాదయుతం తథాపవాద కృతం
బహువచనాక్షేపకృతం గండం ప్రవదన్తి తత్త్వజ్ఞాః.

సంరంభ మనునది యాకృతివిశేషము. దానివలని యావేగములు గండములో నున్నవి. విరుద్ధ మొకడు యాచరించినచో దాని యపవదనమె ముఖ్యముగా తలచినవాని వచనము లుండును. బహువచన మనుట ఈషదసమాప్త వచనము. దాని వలని యాక్షేపము లిచట కలవు. ఈ యసమాప్తవచనము పూర్వవచన ప్రతివచనముగా భాసించును. కోహాలుడు నిట్లు సంభావించినాడు. సంబద్ధవచనముల కంతములో సంబంధమె యుండదు. సంబంధ మున్నట్లు గోచరించును. అట్టిది గండము. వేణిలో దుర్యోధనుడు భానుమతి దగ్గరగా నున్నాడు. "నీ జఘన మథిష్ఠించుటకు తగిన నా యూరు" వనునంతలో కంచుకి వచ్చి "భగ్నం భగ్నం" అనినాడు. ఊరురూపార్థము పూర్వవిక్రాంత మయినను భగ్న పదముతో సంబంధయోగ్య మయినది. ఇట్లే విధముగా వీథి పదమూడంగలతో నున్నది. వీథిలో సర్వ

రసప్రసక్తి యున్నది. పర్యాయమున రసములు ప్రధానములు కావచ్చును. నాయకు డుత్తముడు మధ్యము డధముడు కావచ్చును. కోహాలుడు నిట్లు తలచెను.

అధమప్రకృతి నాయకు డగుటను కొందఱంగీకరింపరు. అదియె ధ్రువమేని ప్రహసనములో భాణములో వారేమందురో! హాస్యరసము ప్రధానముగా నుండునేని నాయకు డధముడే యగును. నాయకు డన కథాశరీర ఫలముతో ప్రధానముగా సంబంధించు వ్యక్తి అని భావము. అధము డట్లు కథాభాజనుడు కాకున్నను అధమత్వ ముండనే యుండును. అధముడు పరివారరూపముగా సనుప్రవేశము పొందుట యనివారితమె యగుచున్నది.

ఇట్లీవిధముగా లక్షణలక్షితముగ దశరూప విధాన మంతయు నిరూపిత మయినది. లక్షణములు మాత్రమె దశసంఖ్యాకములు. ఉదాహరణముల గణన చేయుట యెట్లు? ఈ రూపకము లన్నియు నెట్లెట్లు పుమర్థోపయోగు లగుచున్నవో నిజ నిజ లక్షణావసరముననే నిరూపిత మయినది. అందుచే పౌనరుక్త్య మాశ్రయించుట లేదు. ఇక దశరూప శరీర గత మయిన సంధి సంధాన విధి విధానములను నిరూపింప వలసి యున్నది.

దశరూపశరీరము

దశరూపవిధానము పూర్వము లక్షణానుసారమున నిరూపిత మయినది. ఇక దాని శరీర విధాన సంధి విధి లక్షణము ప్రతిజ్ఞాత మయినది. తన్నిరూపణ మవసరప్రాప్తము. దశరూపక శరీర మితివృత్తాత్మకము. విధాన మనునది స్వరూప రూప ప్రకారాత్మకము. ముఖ ప్రతిముఖాదులు రూపకసంధులు. సంధ్యంగ స్వభావము లన్నియు విధులు. వాని నన్నిటిని లక్షణకథన పురస్సరముగ నిరూపింప వలసి యున్నది. వీనిలో మొదట శరీరమును సలక్షణముగ జెప్పవలయును. ఈ యుపక్రమము తన్నిరూపణపరము.

ఇతివృత్తము

౪౫౫. ఇతివృత్తం తు నాట్యస్య శరీరం పరికీర్తితం
పంచభిః సంధిభిః తస్య విభాగః సంప్రకల్పితః

ఇతివృత్తము నాట్యశరీరము. అయిదు సంధు లితివృత్తవిభాగ మాపాదించును. కావ్యమును కావ్యముగా జెప్పుట కుదురదు. కావ్య శరీరాత్మలను జెప్పిన గాని కావ్య మభిధేయము కా జాలదు. అందు వృత్తము మాత్రమె శరీరము. ఆ వృత్తము నటనీయము కాగా నభి నేయరూప మగును. అభినేయతాసిద్ధి వృత్త మందలి యేవంప్రకారత చెప్పను. అప్పుడు వృత్తము తత్సిద్ధిచే నుపస్కృత మగును. కాన నప్పు డా వృత్త మితివృత్త శబ్ద వాచ్య మగును. అట్టి వస్తు వది రూపకశరీరము. రసములు రూపకాత్మ. రసములు శరీరావిర్భావ కములు. శరీరప్రతిపాదకము లగు శబ్దములు వాగాత్మకములై యితి వృత్తార్థముతోడ సమాన యోగ క్షేమములు కల వగును. ఇట్లగు టలో మట్ప్రజ్ఞావిలాసులు కారణషట్క మభిధానింతురు.

౧. వాగారంభము లయిన శబ్దములు రూపకము నందలి యితివృత్తార్థ మును నిర్మాణించి నిరూపింప గలవు. వాక్క నాట్యతను వనిరి. వాగ్రూపమునసె వృత్తనిర్మాణ మున్నది.

౨. వాక్క వృత్తార్థతాదాత్మ్యము పొందును. వాగధీనముగా నితి వృత్తము నిష్పన్నము కాగా తదర్థతాదాత్మ్యమునసె వాగాత్మక శబ్దము లవభాసించును.

౩. అర్థరూపతాధ్యాసము మూడవది. వాగాత్మకములు వేరుగా గోచరింపవు. కేవల మితివృత్తార్థరూపమునసె గోచరించును. ధర్మములందు భేదము లేకపోవుటయె కాక ధర్మ్యంశము లందును భేదభాన ముండదు.

౪. అర్థైకజ్ఞాన నివేశము నాల్గవది. తదర్థమును గుర్తించు జ్ఞానమునసె వాక్సంపత్తి యనుప్రవిష్ట మగును. శబ్ద మితివృత్తమును నిష్పా దించి దాని జ్ఞానమునసె స్వాత్మను సంక్రమింప జేయును. దాని ప్రవృత్తి కేవలము తదర్థమె యగుట నది యందే చేరును.

౫. అర్థోపరంజకత్వ మయిదవది. నిష్పన్నార్థమున కుపరంజన మన్నది శోభ. అది గీతక్రమాదులచే గల్గును. వాగాత్మకశబ్దము గీతిధర్మ మిచ్చి వృత్తార్థమున కుపరంజన మాపాదించుట యున్నది.

వస్తువృత్తమున రూపరంజన మిచ్చియు వాక్కు పరంజకము కా
గలదు.

౬. వాక్కర్థనిమిత్త మయినది. అర్థము నిష్పాదించి స్వరూపవైభ
వము నిలబెట్టుకొనుచున్నది. స్వారాధనమును స్పష్టము చేయు
చున్నది. ఇది యంతయు వాగాత్మశబ్దవిలాసము.

ఇట్లెన్నివితముల గాని వాగాత్మకము లయిన శబ్దములు రూప
కేతివృత్తార్థమున నేక యోగక్షేమమున నుండి యుపాదేయతను
నిరూపించు చున్నవి. కావుననె "వాచి యత్నస్తు కర్తవ్యో నాట్య
స్యైషా తనూః స్మృతా." నాట్యమునకు వాక్కు తనువు. వాక్కునందు
సావధానముగ యత్న మాధానింప వలెనని పూర్వమె చెప్పితిమి.
పూర్వము నాట్యతనువు వాక్కని యనుట, యిచట వృత్తము నాట్య
శరీర మనుట యేమియు విరుద్ధము కాదు. ఈ యితివృత్తాత్మక మగు
నాట్యశరీరము ప్రకారవైచిత్ర్యమున శోభించును. పంచసంధులచే
నా వైచిత్ర్యము కలుగును. సంధు లన్నియు ప్రకార వైచిత్ర్య
కల్పనామయములు. కావ్యశరీరములో స్వసామర్థ్యనియతిచే భిన్న
భిన్నము లయిన విచిత్రతా ప్రకారములను నిర్మించి తత్కల్పనాసార
ముగా సంధులు సాక్షాత్కరించును. సంధు లయి దనుట పరంపరా
ప్రాప్త మయిన సంప్రదాయమును కథాపారమ్య పరత్వమును విశదము
చేయును. పంచసంధు లుండుట వైచిత్ర్యము. అయి దవశ్యముగా
నుండవలె నని యాదేశము కాదు. కొన్ని సంధులు తగ్గిన నేమియు
హాని లేదు. కొన్ని రూపకములు హీనసంధికము లున్నవి. వాని
స్వరూపగౌరవము సుస్థముగనె యున్నది. కొంద రంతట పంచసంధు
లుండవలెనని పట్టు పట్టుదురు: ఒకానొక సంధి సంపూర్ణముగా నన్ని
సంధ్యంగములు కలది కా నందున నది హీనసంధి యగుటయే కాని
మొత్త మన్ని సంధు లుండవలె నందురు. ఒకసంధి వైచిత్ర్యవశమున
సంపూర్ణముగా సంధ్యంగకృత శోభ కలది కా వచ్చును. మరి
యొకటి కతిపయసంధ్యంగములతోడనె యుండ వచ్చును. హీనసంధి
యయినను పూర్ణసంధి యయినను సంధిసంధాన మావశ్యక మని వారి
భావము. ఈ యంశము నంతటిని స్వస్థానమున విస్తరించెదము. ఇతి

వృత్త శబ్దమున "ఇతి—వృత్త" శబ్దద్వయ మున్నది. అందు "ఇతి" శబ్దార్థము ప్రసిద్ధము కాదు. కావుననె పంచసంధులతో శరీరవిభాగ ముండుట వ్యాఖ్యాత మయినది. అంతియె కాని పంచసంధు లనుట సంధినిరూపణపరము కాదు. ఇట్లిది శరీరము. ఇక నిది విధాన శబ్దోప దిష్ట మయిన ప్రకారవైచిత్ర్యము.

వ స్తు వి భా గ ము

౪౫౬. ఇతివృత్తం ద్విధా చైవ బుధస్తు పరికల్పయేత్
ఆధికారికమేకం స్యాత్ ప్రాసంగికమథాపరం

వివేచకపండితు డితివృత్తమును రెండు విధముల ప్రకల్పింప వలెను. ఆధికారిక మొకటి. ప్రాసంగిక మపరము. కావ్యబంధ గత మయిన యితివృత్త మున్న దున్నట్లే యుండగా వివేచకు డయిన బుధకవి ద్విధా పరికల్పనము చేసి కొనవలయును. "ద్విధా చైవ" యని శ్లోకమున 'చ' కారమున్నది. 'చ' కార మొక భావసూచ కము. పూర్వమె స్థితసిద్ధ మయిన యితివృత్తమును సామాన్యముగా రూపకము లందు రెండువిధముల భాగభావనము చేయునది. కల్ప నాత్మక మయిన వృత్తము కల ప్రకరణ మను రూపకము నం దితి వృత్తమును ఈ రెండు విధముల ప్రకల్పన మొనర్చుటయు సమ్మతము. భాగద్వయమున కేక మపర మను ప్రసంఖ్యానమును సాభిప్రాయము. నైసర్గికముగా నే యితివృత్తమును ఆధికారిక మని గాని యన్య మని గాని సంకేతము కలది కాదు. కవి ధీశక్తి కథాశరీరము నాధికారికము చేయగా నందలి భాగ మొకటి ప్రాసంగిక మగును. కథారాశి యొకటి. దానినె కవి ద్విధాకరించును. ఇతివృత్త మొకటి ద్విశాఖ మని భావము, ఈ ప్రకారద్వయము వైచిత్ర్య సముపేతము. తన్నిద ర్శన మిక సాగును.

ఆ ధి కా రి క ము

౪౫౭. యత్కార్యం హి ఫలప్రాప్త్యా సామర్థ్యాత్పరికల్ప్యతే
తదాధికారికం జ్ఞేయం అన్యత్ప్రాసంగికం విదుః

రూపకకావ్యమున ప్రధానముగా నొక ఫలమును సంపాదింప వలెను. ఆ సంపాద్యఫలమున నొక యారంభ మున్నది. అది జ్ఞానేచ్ఛా

ప్రయత్న క్రియారూపము. ఏ ప్రయత్నమున నయినను జ్ఞానేచ్ఛా క్రియ లుండును. జ్ఞానపూర్వక మయిన యిచ్ఛ, తత్పూర్వక మయిన యత్న మారంభమున సుసంగతము లయి యుండును. ఇట్టి యారంభ మునె రూపకకావ్యమున "ఆరంభము" "కార్యము" అందురు. సామర్థ్యయోగమున ముఖ్యఫలప్రాప్తిచే పరికల్పిత మగు ఆరంభ మాధికారిక మయిన యితివృత్తము. ఆధికారికము నిట్లు తెలియ వలయును. అంతట ననుగతమై యుండుట, హృదయానుయాయి యగుట దీని ప్రయోజనము. ఆధికారికేతర మగు వృత్తము ప్రాసంగికము. ప్రాసంగిక మందును సర్వత్రానుయాయిత హృదయానుయాయిత యంతర్లీనమై యుండును. అప్పునితో కార్యపర్యాలోచనము, సాధించి తీరవలయు ననెడి యుత్కంఠేచ్ఛ, ఫల మాహరింప వలెననెడు కాంక్ష యుండును. ఆధికారిక కథావృత్తములో నివి యుండగా వీని నిష్పత్తిలో శక్త్యంతరములను వ్యాపారింప వలసిన యావశ్యకత లేదు. ముఖ్యప్రయోజనానుకూల మగు సామర్థ్యమె వీని నిష్పత్తిసాధనము. ఇట్లె ప్రాసంగికేతివృత్తమున గూడ శక్త్యంతరవ్యాపార మేమియు నుండదు. ప్రాసంగికమున గూడ వేరుగా శక్త్యంతరమును వ్యాపారించినచో నదియు నాధికారికమె కావలసి వచ్చును. ఆదికవి వాల్మీకి కావ్యమున దీనిని సమన్వయించి భావింప గలము. శ్రీ లంక నుండి శ్రీ సీతను మరల దెచ్చుట ప్రధానఫలముగా వివక్షితము. కాగా నిం దవాంతరఘటితము లనేకము లున్నవి. ప్రతిజ్ఞా నిర్వహణము, జగత్కంటక రావణోద్ధరణము, శరణాగత విభీషణ రక్షణము మొదలగునవి యందు గలవు. ఇవి యన్నియు శక్త్యంతర వ్యాపారసాధ్యములు కావు. సీతా ప్రత్యానయమునకై వ్యాపృత మగు శక్తిప్రసారమె వీని నన్నిటి సాధింప గలదు. కార్య సాధనమునకు సామాదు లుండ వలెను గదా! తదుపయోగి సామాద్యుపాయచతుష్టయములో నొక్కొకచో ద్వికము త్రిక మపేక్షితము. సామదానము లున్న నొకభేదము. సామదానభేదము లున్న వేరొక భేదము. ఇట్టి భేద సంపాదనమున నపరిహార్యము లగు విశేషములచే నవి సముపసితము లగునె కాని పృథగ్యత్న మపేక్షితము కాదు. తాపసవత్సరాజమున నిది భావింపుడు. దానిలో వత్సరాజు

నకు రాజ్యము మరల లభించుట ప్రధానఫలము. వాసవదత్తాసంబంధము పద్మావతీప్రాప్తియు నందు వర్ణిత మయినది. వీనిలో క్రియాంతరోపయోగ మే మాత్రము లేదు. ఇట్లె తత్సమన్వయమును భావింప వలెను. పద్మావతిని పరిణయ మాడుట వాసవదత్తాప్రాప్తిలో నుపాయమె యయినది. పద్మావతీపరిణయము తదుపాయము కాక పోయినచో వత్సరాజునకు పద్మావతీ పరిణయమున ప్రవృత్తియే కలుగదు. పద్మావతీ స్వీకారమున వత్సరాజ ప్రవృత్తి లే కున్న ప్రధానఫల మెట్లు కలుగును? సర్వప్రాసంగిక మేకరూపమె యగును. "ప్రసక్తిర్హి ప్రసంగః తత ఆగతం ప్రాసంగికం. ప్రసజ్యతే వా ప్రధానఫల నిష్పత్తయే ఇతి ప్రసంగః తత ఆగతమితి" ప్రసక్తికి ప్రసంగ మని పేరు. ప్రసంగమున సంప్రాప్త మగునది ప్రాసంగిక మగునని యొక యుత్పత్తి కలదు. మరియొకటియు గలదు. ప్రధాన ఫల నిష్పత్తికై ప్రసక్త మగుటను ప్రసంగ మన వచ్చును. తత్ప్రసంగ సమాయాతము ప్రాసంగికము. కొందరొకటి యనిరి. ప్రాసంగికము లం దన్నిట శక్త్యంతరయోగ ముండదనుట సరి కాదు. కొన్ని ప్రాసంగికములలో శక్త్యంతరయోగ మున్నది. ఆధికారికమున కయిన వ్యాపారము కన్న వేరొక వ్యాపారము ప్రాసంగికనిష్పత్తి కావశ్యకము. కాగా శక్త్యంతరయోగము కల ప్రాసంగికములు కొన్ని యున్నవి. శక్త్యంతర యోగము లేని ప్రాసంగికములును కొన్ని యున్నవి. ఇట్లు యోగాయోగములచే ప్రాసంగిక మనేకవిధము లగునని యా కొందరి భావము. ఈ భావము నభినవుల యుపాధ్యాయులు శ్రీభట్టతోతు లంగీకరింపరు. భట్టతోత భావమునకు భరతవచనము మూలము. ఇది భరత నిరుక్తి.

ప్రాసంగికము

౧౫౮. కారణా త్ఫలయోగస్య వృత్తం స్యాదాధికారికం
తస్యోపకరణార్థం తు కీర్త్యతే హ్యానుషంగికం.

కావ్యమున ఫలసిద్ధి కలుగుటలో కారణ మయిన కథావృత్త మాధికారిక మగును. ఆనుషంగిక మను పేరు పడిన ప్రాసంగికము ఆధికారికేతివృత్తమున కుపకరణార్థమై యుండుట నందరు కీర్తింతురు.

కవి నిరూపించు కథావస్తువు వర్ణనోపాయ మారోహించి ఫలసంబంధ మాపాదించును. ఫలసంబంధము కూర్చుటలో దాని కట్టి సమర్థాచరణ మున్నది. కాన నట్టి దాని నాధికారిక మని వ్యపదేశించిరి. కావ్యము నం దిట్టి ఫలయోగ మాపాదించు నితివృత్తాంతర ముండదు. దీని యుపకరణార్థమై యానుషంగిక ముండును. అది యానుషంగిక మయినను ప్రధానోపకరణార్థ మగుటచే ప్రశంసాస్పదమై కీర్తిత మగును. ఫలప్రాప్తిరూప మగు ప్రయోజనమున నాధికారికము స్వప్రయోజన మగుట తల్లక్షణముగా జెప్పి నట్లయినది. ఫలప్రాప్తి ప్రాసంగికమున గూడ గలదు. ఆధికారికము ప్రాసంగికమె యగునా? అది యెట్లును కాదు. ప్రాసంగికమున కాధికారికమున కన్న భేద మెట్లు సిద్ధ మయినది? దానిచే దీని తెలియుట, దీనిచే దాని తెలియుట లంగీకరించిన అన్యోన్యాశ్రయ దోషము వాటిల్లును. కావున ఫలప్రాప్తి స్వరూపమునె విశేషించి నిరూపించుట యావశ్యక మగుచున్నది.

ఫలప్రాప్తి

౪౫౯. కవేః ప్రయత్నాత్ నేతౄణాం యుక్తానాం విధ్యపాశ్రయాత్
కల్ప్యతే హి ఫలప్రాప్తిః సముత్కర్షాత్ ఫలస్య చ

విధ్యపాశ్రయము కల కావ్యనాయకుల ఫలోత్కర్షము వలని కవిప్రయత్నము సముత్కర్ష ననుసరించు ఫలప్రాప్తి యని ప్రకల్పిత మగుచున్న దని దీని భావసారము. కవి ప్రయత్నమున యుక్తనాయకుల విధ్యపాశ్రయమున ఫలసముత్కర్షమున ఫలప్రాప్తి నిశ్చిత మగును. ప్రాధాన్యము నవలంబించి ఫలప్రాప్తి నిర్ణీత మగును. కావున ఆధికారికము ప్రధాన ఫలప్రాప్తి ప్రయోజన మని సారాంశము. ఫలప్రాప్తి ప్రాధాన్యమున నాధికారికమును నిర్ణయించుటలో దీని గుర్తింప వలెను. కవి కావ్యమున నొక ఫలమును సముత్కర్షసమేత మగునట్లు వివక్షించును, అదియె ప్రధానఫలము. ఇందు కవిపురుషుని యిచ్ఛ యనియంత్రితము కాదు. అది యొకవిధమున నియంత్రితము పొందును. ధీరోదాత్తాది భేదమున నుండు నాయకులలో నొకడు యుక్తత కల వా డగును. అట్టి వాడె యచట సముచితుడు. అతని విధి యంతయు కావ్యమున సంపాద్యవస్తువు. తదపాశ్రయ

ప్రయత్నమున కవి ఫలము ప్రధాన మగును. ఏ విధిలో నే నాయకుడు యుక్తసముచితు డగునో యాతనికి "నే నిది యొనర్ప వలె" ననెడి యభిసంధానము లే కున్నను, ఆతని కర్తవ్యమున ఫల నిరూపణ మావశ్యక మగుచున్నది. తాపసవత్సరాజ నాటకమున వత్సరాజునకు వర్ణిత మయిన రాజ్యప్రత్యాపత్తి యిట్టిది. రాజ్యప్రత్యాపత్తి వత్సరాజున కభిలషిత సంపత్తిగా లేదు. వత్సరాజామాత్యులె కర్తవ్య మం దభిసంధానము కలిగి యున్నారు. అయిన నాతడు ఫలభాజను డగు నాయకు డయినాడు. అమాత్యులు సంపాదించిన యభిసంధి ప్రత్యుపాయ పరంపరలు వత్సరాజునకు ఫల మార్జించి పెట్టినవి. కావున సముచిత నాయకుల సంపాద్య వస్తుప్రయత్నము కవిపురుషేచ్ఛను నియంత్రణ మొనర్చు నన వచ్చును. రామాయణములో రాముని విషయమున నొక విశేష మున్నది. అందు రామునకు స్వదారప్రత్యానయన, కంటకోద్ధరణ, భీతాభయవితరణాదులలో నంతట కర్తవ్యతౌచిత్య మున్నది. వత్సరాజున కట్లు లేదు. అయిన నాతనికి రాజ్యప్రత్యానయన ఫలము నిరూపిత మయినది. రామాదుల వైశిష్ట్యానుసారమున నొక వ్యవస్థితలక్షణ ముచితము. అదియె ఫలసముత్కర్ష, రామాది సముచిత నాయక సముత్కర్షమున ఫల సముత్కర్షమున ఫలప్రాప్తి కల్పిత మగును. ఇం దిది నిశ్చితార్థము. కావ్యఫలము స్వాంశమున సమధికోత్కర్ష మవలంబించును. అందే తదౌచిత్యమును కవి కల్పింప వలసి యున్నది. రామాయణమున రావణసంహార మవధిగా సీతాప్రత్యాయనమె సముత్కృష్ట మయినది. సీతాప్రత్యానయన సంపాదనమునకె యితరము లన్నియు ప్రవర్తించినవి. వత్సరాజు సచివాయత్తసిద్ధి యగుటచే యౌగంధరాయణాద్యమాత్యు లంతటి వా రయినారు. అందు వారి యభిసంహిత రాజ్యప్రాప్తి ఫలము సముత్కర్ష కల దయినది. అప్పుడు వత్సరాజిట్లుభావించును. "వీరాపాదించిన రాజ్యభారచింత యంతయు నేను తెచ్చిపెట్టు కొనినదే" యని. ఇట్లాచింత యధికాధికముగ హృదయమున విపరివర్తమానమై నాయకునకు సముచిత ఫలసంధాన మొనరించును. ఇట్టి సంధానము కవియత్నమున వివక్షితము కాగా నదియె ముఖ్యసంపాద్యమై ప్రధానఫల మగుచున్నది. ఇట్టి విధమున

పర్యాలోచనము చేయగా కవి వివక్ష యంతట పరమావశ్యకముగ భాసించును. కావుననె విధ్యపాశ్రయ ముండ వలె ననుట. "విధీయతే ఇతి విధిః వ్యుత్పత్తిః" విధి యనుట వ్యుత్పత్తి యని భావము. కావ్యమున నే పురుషార్థవ్యుత్పత్తి నిరూపింప వలసి యున్నదో యా పురుషార్థవ్యుత్పత్తికి తగిన యోగ్యనాయకుని గ్రహించి కవి ప్రవర్తించినచో కవి స్వేచ్ఛగా ప్రవర్తించినట్లు కాదు. కావున నిది సూచిత మయినది. విధ్యపాశ్రయాద్యుక్త లయిన నాయకుల ఫలోత్కర్షము ననుసరించి కవి ప్రయత్న ముండుట యావశ్యకము. అప్పుడు ఫలప్రాప్తి సముత్కర్ష నవలంబించినదై శోభించును. ఆధికారికము సప్రయోజన మగుటలో ఫలప్రాప్తి నిర్వాచనము నీ విధముగా విశిష్య గుర్తించుట యుక్తము.

౪౬౦. సంసాధ్యే ఫలయోగే తు వ్యాపారః సాధకస్య యః
తస్యానుపూర్వ్యా విజ్ఞేయాః పంచావస్థాః ప్రయోక్తృభిః

కవి ప్రయత్నమున ఫలయోగమును చక్కగా సాధింప వలసి యున్నది. ఫలయోగము సంసాధ్యమై యుండగా నొక వ్యాపారపరిస్పందము వాఙ్మనసగతమై యుండును. ఆ పరిస్పందమున గొన్ని యవస్థలు గలవు. అవి యయిదు. ఈ పంచావస్థలను నాట్యప్రయోక్తలు సావధానముగా నానుపూర్వీక్రమమున గుర్తింప వలెను. ప్రారంభము, ప్రయత్నము, ప్రాప్తిసంభవము, నియతఫలప్రాప్తి, ఫలయోగము నని వరుసగా నా యవస్థ లున్నవి. వీని నుద్దేశక్రమముననె కవులు నిబంధింప వలెను. అంత మాత్రమె కాక నాట్యప్రయోక్తలును సావధానముగా గుర్తింప వలెను. కవి యా యవస్థలు నిబంధనీయము లని భావించి నిబంధింప వలెను. ప్రారంభాదులందు క్రమ మవశ్యంభావి. వరుసగా వాని యన్నిటి నిబంధనము పరమావశ్యకము. ఏదేని విధమున దృశ్యధర్మ మాపాదించుట యుక్తము కాదు. అవస్థాంతరము లన్నియు సంగతములై సంభవించుట లే దని ప్రారంభమె ప్రపంచించుటయు సముచితము కాదు. ప్రారంభ సంభావనము చేయు నాట్యప్రయోక్త (కవి) యుత్తరోత్తరావస్థా ప్రసర మొనర్ప గలడు. సంభార సమారంభముతో నుండు ప్రారంభ మన్యావస్థల ప్రసర మిచ్చును. ప్రారంభము ప్రస్థ

-మము. ఫలయోగము పంచమము. వివక్షితక్రమమును విస్మరింప రాదు. వీని నిక క్రమమున ప్రదర్శించుట సముచితము. వీని లక్షణ మిట్లున్నది.

పంచావస్థలు

४६-१. ఔత్సుక్యమాత్రబంధస్తు యద్బీజస్య నిబధ్యతే
మహతః ఫలయోగస్య స ఫలారంభ ఇష్యతే
४६-२. అపశ్యతః ఫలప్రాప్తిం వ్యాపారో యః ఫలం ప్రతి
పరం చౌత్సుక్యగమనం స ప్రయత్నః ప్రకీర్తితః
४६-३. ఈషత్ప్రాప్తిర్యదా కాచిత్ ఫలస్య పరికల్ప్యతే
భావమాత్రేణ తం ప్రాహుర్విధిజ్ఞాః ప్రాప్తిసంభవం
४६-४. నియతాం తు ఫలప్రాప్తిం యదా భావేన పశ్యతి
నియతాం తాం ఫలప్రాప్తిం సుగుణాం పరిచక్షతే
४६-५. అభిప్రేతం సమగ్రం చ ప్రతిరూపం క్రియాఫలం
ఇతివృత్తే భవేద్యస్మిన్ ఫలయోగః ప్రకీర్తితః
४६-६. సర్వస్యైవ హి కార్యస్య ప్రారబ్ధస్య ఫలార్థిభిః
ఏతా స్త్వనుక్రమేణైవ పంచావస్థా భవంతి హి

ఈ శ్లోకములు క్రమముగా నారంభాదుల లక్షణము నిరూపించు -చున్నవి.

౧. ఆరంభము. ప్రధానఫలయోగమునకు సంబంధించిన రూపకబీజార్థమునకు ఔత్సుక్యమాత్ర బంధమును ఫలారంభ మందురు. ఫలారంభమె యారంభము. రూపకమున కవిప్రయోక్త వివక్షించు ఫలయోగము గొప్పదిగా మహత్తరముగా నుండ వలెను. అదియె ప్రధానముగ నుండ వలెను. అది రూపకమున సంయుజ్యమానమై తన్నాయకులకు సముచిత మగును. అట్లు యుజ్యమానఫలమునకు తగిన యుపాయసంపత్తి బీజము. ఆ యుపాయసంపద యొక్క యౌత్సుక్యమాత్రము నిబంధించుట చాలును. అదియె యారంభమును నిర్దేశించును. ఈ యౌత్సుక్య మనునది తద్విషయ స్మరణోత్కంఠ కనురూపముగ నుండును. "ఈ యుపాయమున నిది సిద్ధించు" నని రూపకపాత్ర సంభావించును. ఆ యౌత్సుక్యబంధ మనునది హృదయ

మందు నిరూఢి. అదియె ప్రారంభము. ఈ ప్రారంభావస్థ రూపక నిర్మాణ నియతి ననుసరించి నాయకున కుండ వచ్చును. అమాత్యున కుండ వచ్చును. నాయిక కుండ వచ్చును. ప్రతినాయకున కుండ వచ్చును. దైవసాధిత మయిన యుపాయ మున్న రూపకమున నిది దైవమునకె నిరూపితమై యుండ వచ్చును. ఇట్టి హృదయనిరూఢి రూప మయిన ప్రారంభము వారి వారి యం దా యా విధమున వ్యవస్థితమై యవభాసించు చున్నది. అభిమత ప్రాప్త్యాదికము దైవ సాధ్యాత్మకముగ నున్న రూపకము లందు పురుషకారము దైవసాహా య్యము కలదై గోచరించును. ప్రయత్న బహుమానమును గోచ రించును. తద్వ్యావృత్తి లాభమునకై దేవకృతి ఫలవృత్తిగా భాసిం-చును. రచయిత లక్ష్మే పీని ప్రదర్శించు చున్నారు. ఫలలాభమున కౌత్సుక్యమాత్ర మారంభ మని తాత్పర్యము.

౨. ప్ర య త్న ము. ఫలప్రాప్తి కన్పడ నప్పుడు ఫల ముద్దే శించిన యౌత్సుక్యసహిత వ్యాపారము ప్రయత్న మగును. ఫల యోగమున కనుకూలము లయిన యుపాయము లంతగా భాసింప నందున ఫలానుసంధాత తదుపాయ వ్యతిరేకమున ఫలప్రాప్తిని పరిశీ లింప జాలడు. ఫలదర్శన మసంభావిత మనియె యాతడు తలచును. ఇక నాతడు వివేచన మొనరింప యత్నించును. అప్పు డాతనిలో ఫలో ద్దేశమున నొక వ్యాపారము కలుగును. ఆ వ్యాపార ముపాయవిష యమున పరమౌత్సుక్యస్వభావముగ నుండును. "ఈ యుపాయము లే కున్న నీ ఫలము సంభవింపదు. కావున నీ యుపాయము నవశ్య మన్వేషింప వలెను." అని యుపాయవిషయ స్మరణేచ్ఛా సంతాన స్వభావముగా నొక ప్రయత్న మాతనిలో నుదయించును. అదియె ప్రయత్న మను ద్వితీయావస్థ.

3. ప్రా ప్తి సం భ వ ము. ఉపాయమాత్రమున ఫలమున కొక ఈషత్ప్రాప్తి యున్నచో నది ప్రాప్తిసంభవ మని విధిజ్ఞు లందురు. భావమాత్రమున నీషత్ప్రాప్తికల్గుట శ్లోకమున నున్నది. "భవత్య స్మాదితి భావః ఉపాయః" భావ మనునది యుపాయము. భావమాత్ర మని యనుటలో నిది భావము. ఉపాయమునకు సహకార్యాంతర

యోగము ప్రతిబంధక వారణమును మాత్రపదమున నిశ్చిత మగును. దీని భావ మిది. లభించిన యుపాయమాత్రమున నెప్పుడేని యొక విశిష్ట ఫలప్రాప్తి కొంతగా సంక్లుప్త మయినచో నది ప్రాప్తిసంభవ మగును. విశిష్ట ఫలప్రాప్తి సంభావనామాత్రమున స్థాపిత మగుటయె కాని నిశ్చిత మగుట కాదు. ఈ ప్రాప్తిసంభవము నందు సంభావనా యోగ్యత్వము అసంభావనావిశిష్టత్వము రెండు నుండును. ఇది ఫలానుసంధాత యొక్క తృతీయావస్థ. ఉపాయాపాయ శంకా సంకుల మయిన ప్రాప్త్యాశ ప్రాప్తిసంభవ మని భావము.

౪. నియతఫలప్రాప్తి. ఉపాయసంపత్తిచే ఫలప్రాప్తి నియతముగ గల్గుట భావించి నప్పుడు నియతఫలప్రాప్తి యనవచ్చును. ఫలప్రాప్తి ప్రకర్షముగ నిం దుండును. ఇందు సహకారివర్గ మంతయు ప్రతిబంధక విధ్వంసన మొనర్చి సామగ్రీరూపమున నుండును. అప్పు డా సామగ్రిని ఫలానుసంధాత ముఖ్యోపాయమున నియంత్రితముగ దర్శించును. ఫలావ్యభిచరితముగ సాక్షాత్కరింప జేసికొనును. కాగా నప్పటి యవస్థ నియతఫలప్రాప్తి యను పేర ప్రసిద్ధ మగును. ఇట్టి యీ నియతాప్తి సగుణ మని బహుజ్ఞు లనిరి. సగుణ మనుట యిది గౌణి యవస్థ యని భావము. ఈ నియతాప్తి కర్తృనిష్ఠముగా నుండదు. ఇది యుపచరితమయిన సంభావనాత్మకావస్థ. నియత ఫలప్రాప్తి శబ్దము నియతఫల కర్తృవిషయమె. కావుననె ఫలాను సంధాత దాని నట్లు దర్శించుటయె యిందు ముఖ్యముగ నిర్దిష్ట మయి నది. అభావనియత మయిన నియతాప్తి యని కొంద రిచటి యర్థ మన్యథా పలుకుదురు. వారి భావమున ఫలప్రాప్తి సందేహామయ ముగా నుండునని తాత్పర్యము. నియత మయిన ఫలప్రాప్తి సందిగ్ధ మని యనుట విరుద్ధముగా నున్నది. ఇది యెట్లు సంగత మగునని వారల వడుగ వలసి యున్నది.

౫. ఫలయోగము. అభిప్రేత మయిన సమగ్ర క్రియా ఫలము కథావృత్తమున ప్రతిరూపముగ సంభవించినచో ఫలయోగ మని ప్రకీర్తిత మయినది. కర్త్రవస్థాస్వరూప మయిన యితివృత్తమున నాయకాభిమతఫల ముండును. అది యనుచితము కాక సముచితముగ

నుండును. అది కేవలము నాయకునకె సముచిత మగుట కాదు. ప్రతిరూప ముచితమై యుండును. అది సంభవపూర్ణమై యుండు క్రియాఫలము. నాయకు డనుసంధానించు క్రియల కిది సమనంతర ఫలముగ నుండును. విధిఫల మగు స్వర్గాదికము వలె నిది కాలాంతర మపేక్షించు నదిగా నుండదు. సమనంతరఫలముగ నుండును. ఈ నాయకుని యవస్థయె ఫలయోగము. ఫల ముత్పన్నమగుట. నాయకావస్థ ఫలయోగ మని యనుటలో నీ భావ మున్నది. ప్రారంభము నుండి సచివాదుల యమాత్యాదుల యవస్థలు వర్ణితము లయినను అవి యన్నియు నాయకుని పొందు నవియె యగును. కావుననె నాటకము లందు స్వరవిధము లయిన నాయకావస్థలను సాకల్యముగా నిబంధించుట యావశ్యకము కాదు. సచివాదిగతముగా ఫలయోగ మున్నను అది నాయకగతమె యగు ననుట యభీష్టము. సచివాదిగతము లయిన యవస్థాంతరములు కూడ నాయకవిషయముననె పర్యవసానము పొందుటను నాటకకారులు నిరూపించియె యున్నారు. మే మిచట ప్రతిపాదించిన భావమె సముచ్ఛ్రితమై రూపకములందు గోచరించు చున్నది.

మానుషవ్యాపారము ముఖ్యముగా నున్నపు డీ యవస్థలన్నియు నాయకునకు గాని తత్సచివాదులకు గాని కలుగ వచ్చును. అసదుపాయాపేక్షతో నుండుటచే ప్రతినాయకు నందు నివి యుండ వచ్చును. కొన్ని కొన్ని స్థలము లందు ఫలము దైవాయత్తముగా వర్ణిత మగుట యున్నది. అట్టి పట్టులలో నీ యవస్థ లెవరి యందమగతములై యుండు ననునది పరిశీలింప వలసి యున్నది. పురుషకారమును మాత్రమునె యభిమానించి దైవ మవజ్ఞ చేయు స్వభావము కల చార్వాకాదుల మతముల నభిమానించు వారి విశేషవృత్తములు వర్ణనాస్పదములు కా రాదు. దైవ బహుమాన వ్యుత్పత్తిని సంపాదించుటకై పురుషకారము నఫలముగా వర్ణింప వచ్చును. పురుషకారము లేకున్నను, దైవమును సఫలముగా వర్ణించి ప్రదర్శించుట సముచితము. ఒకప్పుడు దైవరహిత మయిన పురుషకారము సఫలముగా వర్ణిత మగుటయు నున్నది. కావుననె దరిద్రచారుదత్తాది

రూపకములు కొన్ని తద్విషయములుగా నున్నవి. కావున రూపకేతి వృత్తము దైవాయత్తముగా నున్నప్పుడీ యవస్థా పంచక మెట్లు సంగత మగును? ఇట్టి యీ యాశంకను పరిహరించుటకీ యంశ మావశ్యక మగుచున్నది.

౪౯౩. సర్వస్యైవ హి కార్యస్య ప్రారబ్ధస్య ఫలార్థిభిః
ఏతాస్త్వనుక్రమేణైవ పంచావస్థా భవంతి హి

ఫలార్థులు రూపకము లం దారంభించిన యే కార్యమున కయిన ననుక్రమమున నీ పంచావస్థలు సంభవించును. దైవసంభూత కార్యమున కయిన నీ యవస్థ లుండును. దైవాయత్తముగా నుండు విషయమున నాయకుడు యతింపక పో వచ్చును. అయిన నచట ఫల ముండును గావున అవశ్య మవస్థాదు లుండ వలెను. ఆ ఫలమున నాయకు డర్థి యగును. ఆ ఫల మాత డందుకొనును, దాని ననుస రించిన ప్రవర్తన ముండి తీరును. నాయకుడు సేవాది నానోపాయా రంభములు లేకపోయినను ఆనంద సంపాదన హృదయుడే యగును. కాకున్న పరతఃప్రాప్త మయినను ఫలము నంగీకరింపక పో వచ్చును. అనంగీకరణమున గూడ నాయకునకు ఫలార్థిత్వ ముండును. అధిక ఫలాంతర సంతోష మేదియో యాతనిలో మెలగు చుండును. దాని ననుసరించియె ప్రసిద్ధ్యాది ఫలాంతరాభిసంధాన ముండ వచ్చును. కావుననె భరతముని "సర్వస్యైవ పంచావస్థాః" యని యుక్తోక్తి వెలయించినాడు.

ఈ నిరూపించిన ఫలారంభాదులలో స్వరూపభేద మున్నది. కాలభేద మున్నది. కొన్ని కాలాభిన్నములుగా కన్పించినను ఏకకా లత్వ ముండదు. కాగా ఫలయోగమును సాధింప వలసి యున్నప్పుడు సాధక(కారణ)వ్యాపార మవస్థారూప మని యనుట యెట్లు సంగత మగును? కాలస్వరూప భేదభిన్నము లేక కారణవ్యాపార మగు టెట్లు? ఇంక నొకటి. ఫలయోగము సాధ్యమై యుండగా కారణావస్థ లయి డంటిరి. ఆ పంచావస్థలు ఫలయోగరూపములె కావు? ఆ యవస్థా స్వభావ మన్యము కాదుకదా! ...ఇట్టి యాశంక లిచట గలుగగా నిది నిరూపింప వలసి యున్నది.

౪౬౭. అసాంన్వభావభిన్నానాం పరస్పరసమాగమాత్
విన్యాన ఏకభావేన ఫలహేతుః ప్రకీర్తితః

ఈ యవస్థ లయిదు స్వభావ కాల భిన్నము లయినను పరస్పర సమాగమమున విన్యాసము కలుగును. అప్పుడది యేకభావమున ఫలహేతు వగుచున్నది. మూలమున స్వభావభేదమె యున్నది. అయినను కాలభేద ముపలక్షిత మగును. స్వభావ భేద మున్నను దిక్కాలభేద మున్నను దండచక్రాదు లేక ఫలమును (ఘటాత్మకమును) సంపాదించుట యున్నది. అట్టి వీని కన్యోన్యసంగతిచే నాంతరీయక ముగా నొక విన్యాసము కలుగును. అదియె ఫలహేతువు. దానిచే నాద్యంతముల యవహార్ణ ముదయించును. మొదటి ఫలారంభము చివరి ఫలాగమము రెండు సమాహృతము లగును. నిశ్చితోత్త రోత్తరకార్యము లయిన కారణకారణములకును హేతుత్వ ముండి తీరును. మొదటి ఫలయోగ మొక్కటి యుండ ఫలయోగాంతర మే మనుదాని నిట్లు సమాహితము చేయ వచ్చును. ఫలయోగము లన్నియు సంబంధము పొంది ఫలహేతు వగును. ఈ యంశమె "ఏక భావేన ఫలహేతుః" అని శ్లోకమున నున్నది. ఏకభావ మనునది సంబంధము. "అయం భావః" ఫలోత్పత్త్యవస్థ యొకటి నాయక సంబద్ధమై యుండును. రెండవ ఫలోత్పత్త్యవస్థ "సంసాధ్యే ఫల యోగే" గ్రంథమున సంపాదింప వలసి యున్న ముఖ్యఫలయోగ ముగా సూచిత మయినది. పూర్వావస్థ మధ్యనున్న మూడవస్థ లతో సంయుక్తమై యోగ్యఫలోత్పత్తిదర్శనముగా నయిదవ యవస్థ యగును. అవస్థ లివి యెంతగా స్వభావాదిభిన్నము లయినను పర స్పరసమాగమమున నపూర్వవిన్యాసము కలవై యేకీభావము పొంది ఫలహేతువుగా ప్రకీర్తితము లగు చున్నది.

౪౬౮. ఇతివృత్తం సమాఖ్యాతం ప్రత్యగేవాధికారికం
తదారంభాది కర్తవ్యం ఫలాంతం చ యథా భవేత్

అవస్థాపంచకము ప్రదర్శిత మయునది. తదను యీయిగా నితి వృత్త మాధికారిక మగుట సమర్థింప-వలసి యున్నది. అందుల కిది తగును. మొదట ప్రత్యేకముగా నిరూపిత మయిన యాధికారికేతి

వృత్తము నారంభాదిఫలాంతము ప్రసరించునట్లుగా నిర్మాణింప వలెను. దాని నట్లు నిర్మించుట కర్తవ్యకార్యము. ఆరంభాది ఫలాంతముగా ప్రసరించు వస్తువు తత్తదవస్థానుయాయిగా నధికృత మగును గావున నాధికారిక మను వ్యపదేశము పొందును. కథావస్తు వితివృత్త శబ్ద వాచ్య మగు న ట్లింతదనుక సమాఖ్యాత మయినది. పంచసంధులచే విభాగ మొనరించుట యితిశబ్దార్థ మని నిరూపితము. అయినను తద్గతవక్తవ్యాంతరోపక్షేపమునకై యిది చెప్పవలసి వచ్చినది.

సంధిసంబంధము

౪౭౦. పూర్ణసంధి చ కర్తవ్యం హీనసంధ్యపి వా పునః
నియమాత్ పూర్ణసంధి స్యాత్ హీనసంధ్యథ కారణాత్

సామాన్యముగా రూపక మం దంతట పంచసంధు లుండ వలెను. కాన పూర్ణసంధిగా నిర్మింప వలెనని నియమము. హీనసంధిగా కూడ కావ్యము నిర్మాణింప వచ్చుననుట పక్షాంతరము. రూపకము లం దంతట సంధు లయిదున్న నుండ వచ్చును. కా కున్న నంతట తగ్గిన తగ్గ వచ్చునని కొందరు తలంతురేమో యని ముని నియమ మేర్పరచినాడు. పూర్ణసంధిగా నుండుట యనునది రూపకమున నియతవిధి. ఏదేని రూపకమున సంధు లన్నియు నుండక కొన్నియే యుండుట సంభవించినచో నది కారణనిమిత్తముగ గలిగిన రీతి యగును. కావుననె కొన్ని రూపకములు హీనసంధికములుగా నున్నవి. పంచసంధు లుండుట విశేషవిధి యని కొందరు భావించుట నభినవగుప్తోపాధ్యాయు లంగీకరింపరు. వారి భావ మిది. సర్వత్ర యితివృత్తము పంచసంధులతో నుండవలెను. వ్యాపార మెట్టిది గాని ప్రారంభాద్యవస్థాపంచకము లేక సిద్ధింపదు. కాన నవస్థాపంచకము తగ్గింప శక్యము కాదు. ఫలార్థు లారంభించిన కార్యసర్వస్వ మను క్రమమున నవస్థాపంచకముతో నుండుటనె భరతు డాదేశించినాడు. అవస్థాపంచక మనుసరించు సంధిపంచక మంతట నవశ్యంభావి. కావున రూపకము లన్నియు నియమమున నయిదు సంధులతో నుండ వలెను. హీనసంధిత్వ మనునది కారణసాపేక్షము. ఏదేని కారణమున కొన్ని సంధులు తగ్గునే కాని యది రూపకనియతధర్మము కాదు. రూపకము

లందలి కొన్ని వస్తువులలో నుండవలసిన యంగము లన్నియు పూర్ణ ముగ నుండవు. అందుచే హీనసంధిత్వము కలుగును. పూర్ణసంధిగ నుండుటయె భరతుని వ్యపదేశము. "హీనసంధ్యపి వా పునః" యని యనుట రూపకపూర్ణసంధిత్వమునె స్పష్టము చేయును.

అంగములు పూర్ణముగా నుండనపుడు హీనసంధిత్వము కలుగ నందు లెక్కింప దగు విభేదము లిట్లుండును. వీనిని మున్ముందు భర తుడు నిర్దేశించును. వాని సూత్రీకార మిచట సూచిత మగుచున్నది.

౪౭౧. ఏకలోపే చతుర్థస్య ద్విలోపే త్రిచతుర్థయోః
ద్వితీయత్రిచతుర్థానాం త్రిలోపే లోప ఇష్యతే.

పంచసంధు లుండుట నియమము. ఏవేని లోపించి నపు డీరీతి యుండును. పంచసంధులలో నొకటి లోపించిన చతుర్థసంధిలోప ముచితము, రెండు లోపించునేని మూడవసంధి నాల్గవసంధి లోపిం చును. మూడు సంధులు లోపించునప్పుడు ద్వితీయ తృతీయ చతుర్థ సంధులు లోపించును. ఇట్లే లోప ముండుట యభీష్టము. రూపకము లలో డిమము సమవకార మనునవి నాల్గు సంధులతో నుండును. అం దవమర్శ సంధి లోపించును. వ్యాయోగ మీహామృగము లను రూప కములు త్రిసంధికము లగుట వానిలో గర్భసంధియు విమర్శసంధియు లోపించును. ప్రహసనము, వీధి, అంకము, భాణ మనునవి రెండు సంధులతో నుండును. వానిలో మూడు లోపించును. ప్రతిముఖసంధి, గర్భసంధి, అవమర్శసంధి లోపించును. ఇట్టి భావము యుక్తము. "ద్వితీయ త్రి చతుర్థానాం" అనుచోట "త్రి" శబ్దమున "తృతీయ" మని గుర్తింప వలెను. ఏ రూపకేతివృత్తము నం దైనను సర్వత్ర ఉపక్రమోపసంహారము లవశ్యంభావులు. దృశ్యధర్మార్థ మవగాహ నము చేసికొనిన ప్రేక్షాపూర్వకారులు వితతము బహుఫల మయిన క ర్తవ్య మారంభింతురు. వారలకు పంచసంధు లావశ్యకము లగును. ఆర్తి సహిష్ణుత్వమున శంక్యమాన విరుద్ధప్రత్యయముల నపాకరింపగా వారలకు ఫలయోగము సుదృఢ మగును. డిమాదినాయకు లత్యంత ముద్ధతప్రాయు లయినందున నధికముగా వినిపాత మాశంకింపరు. వ్యాయోగాదులలోని నాయకులును తర తమ భావమున ఫలయోగ

ప్రవణు లగుదురు గావున విరుద్ధసన్నిపాతముల నంతగా నాదరింపరు. ప్రహసనాదినాయకు లధర్మప్రాయులు. వారి యితివృత్తము చరిత్ర శరీరము. ఉపక్రమోపసంహారము లందు వారి కథ విశ్రాంత మగును. అంత మాత్రము వారలకు చాలును. అవమర్శాదులు వారల కక్కర లేదు. ఆ కథ లపూర్ణములు. ఇంత వర కిట్లు ఇతివృత్తశబ్దము నందలి 'ఇతి' శబ్దార్థము పంచావస్థలతో వ్యాఖ్యాత మయినది. దాని యర్థము గూడ నిట్లు నిర్వాహిత మయినది. ప్రాసంగికము నం దితి శబ్దార్థమును నిరూపింప వలసి యున్నది.

౪౭౨. ప్రాసఙ్గికే పరార్థత్వాన్న హ్యేష నియమో భవేత్
యద్వృత్తం సంభవేత్తత్ర తద్యోజ్యమవిరోధతః


ప్రాసంగికేతివృత్తము పరార్థము. దాని యం దీ నియమము లేదు. ప్రాసంగికమున నెట్టివృత్తము సంభవించునో యట్టిదానినే విరోధము లేకుండునట్లు పరిశీలించి యోజన మొనర్ప వచ్చును. నియమాను సారమున ఆధికారికవృత్తము పూర్ణసంధి కావలె నన్న నియమ మిం దుండనక్కర లేదు. రామకావ్యములో సీతాప్రత్యానయనము ముఖ్యాధికారికము కాగా విభీషణప్రతిష్ఠాపనము ప్రాసంగిక మయినది. విభీషణ ప్రతిష్ఠాపన విషయమున రాముని కౌత్సుక్య బంధాదులను కూర్చినచో నదియె యత్నసంపాద్య మగును. ప్రాసంగిక మయిన యితివృత్తములో యోజ్య మయిన వస్తు వాధికారికమునకు విరుద్ధ ముగా నుండరాదు. ఆధికారికావిరుద్ధముగా ప్రాసంగికమున సంభ వించు వృత్తము ప్రారంభాన్వితముముగా నుండునది ప్రాసంగికమున యోజనార్హము.

పూర్వము నిరూపించిన ఫలయోగమున నుపాయము సంకేతిత మయినది. తత్సహకారివర్గమును నిరూపిత మయినది. తత్ప్రతిబం ధము ప్రతిపాదిత మయినది. తద్విధ్వంసన ముపక్షిప్త మయినది. కాని తత్స్వరూపము స్పష్టముగా విజ్ఞాతము కాలేదు. ఉపాయ సామగ్రీ స్వరూపమును ప్రదర్శింప వలెను. ఇతివృత్తవిషయమున నారంభాదికము లైన పంచావస్థ లున్నట్లుగా బీజాదు లర్థప్రకృతులు

నయి దున్నవి. బీజము, బిందువు, పతాక, ప్రకరి, కార్య మని యర్థ ప్రకృతు లయిదు. వీని నయి దింటిని యథావిధి బాగుగా గుర్తించి యోజనము చేయవలెను. ఆధికారికేతివృత్త ఖండరూపముగా నయి దవస్థ లున్నవి కదా! తత్ప్రకారముననె యర్థప్రకృతులు నున్నవి. అర్థప్రకృతుల నిరూపింపక పోయినచో నుపాయాదుల స్వరూపపరి జ్ఞానము కలుగదు. ప్రారంభాద్యవస్థలను పరమార్థముగ తెలియకున్న ఆధికారికత్వ మవిదిత మగును. "అర్థః ఫలం తస్య ప్రకృతయః ఉపాయాః ఫలహేతవః" అర్థము ఫలము. దాని ప్రకృతు లుపాయ ములు. అర్థప్రకృతు లనగా ఫలహేతువు లని భావము. "జ్ఞాత్వా యోజ్యా యథావిధి" యథావిధి తెలిసి యోజింప వలె నని భరత వచనము. వాని తెలివిడి యిట్లున్నది.

రూపకాంశములను జడములని చేతనములని ద్విధాకరింప వచ్చును. జడము రెండు విధములు. ముఖ్యకారణభూతము. గూఢ తరము నని. ఇందు మొదటి ముఖ్యకారణభూత మయిన జడము బీజ మని, రెండవది యయిన గూఢతరమగు జడము కార్య మని తెలియ వచ్చును. ఈ కార్యమె యర్థవిషయమున కరణీయము ప్రయోక్తవ్య మని యందురు. చేతనము కూడ రెండు విధములు. ముఖ్య మని యుపకరణభూత మని. ఉపకరణభూతమగు చేతనము మరల రెండు విధములు. స్వార్థసిద్ధిసహిత పరార్థసిద్ధి యుక్తము, స్వార్థసిద్ధి రహిత కేవలపరార్థసిద్ధి యుక్తము నని. వీనిలో ముఖ్యచేతనము బిందువు. ఉపకరణభూత మయిన స్వార్థసిద్ధి సహిత పరార్థసిద్ధి యుక్త మగు చేతనము పతాక. ఉపకరణభూతము కేవలపరార్థసిద్ధియుక్తము నగు చేతనము ప్రకరి. ఇట్టి యీ పంచోపాయములచే పూర్ణఫలము నిష్పా దిత మగును. ఇదియె తెలిసిచేయుట. ఈ యర్థప్రకృతుల యుద్దేశో క్తిలో క్రమ మున్నది. అట్లే యుపనిబంధములో గూడ క్రమనియమ మున్నదని గుర్తింప వలెను. ఇందలి విషయప్రక్రియ నీ రూపముగ భావింప వచ్చును.

అర్థప్రకృతులు — ఫలహేతువులు



౧. ముఖ్యకారణభూత జడము — బీజము

౨. గూఢతర జడము — కార్యము

3. ముఖ్యచేతనము — బిందువు

౪. స్వార్థసిద్ధి సహిత పరార్థసిద్ధి యుక్త ముపకరణీభూత చేతనము — పతాక

౫. కేవల పరార్థ సిద్ధియుక్తము ఉపకరణీభూత చేతనము — ప్రకరి

కొందర రర్థప్రకృతుల యర్థనిర్వచనములో భావభేదము సూచించిరి. “అర్థస్య సమస్త రూపక వాచ్యస్య ప్రకృతయః ప్రకరణాని అవయవార్థఖండా ఇత్యర్థప్రకృతయః” “సంపూర్ణ రూపకమున నిరూపిత మగు నర్థమునకు సంబంధించిన యవయవార్థ ఖండము లర్థప్రకృతు లగును” అని వారి భావము. ఈ వ్యాఖ్యానము ప్రకృతము నంతగా పోషింపదు. ఈ వ్యాఖ్యాన మనుసరింప సంధ్యాదులకు నర్థప్రకృతిత్వమే సిద్ధ మగును. ఇతివృత్తమె సర్వరూపక సముదాయ రూపము. ఇతి వృత్తమున ప్రకృతు లని చెప్పవలసి యుండగా ‘అర్థప్రకృతులని’ ‘అర్థ’ గ్రహణ మతిరిక్త మగును. ఆ పక్షమున నితివృత్త ప్రకృతు లనుటయె పర్యాప్త మగును గదా! ఇతివృత్తావయవార్థ ఖండము లని యని ప్రారంభాద్యవస్థలతో తుల్యతావర్ణనము వర్ణన మాత్రమె యగును. ఇట్టి యీ వ్యాఖ్యాన మేల? “అలం.”

అర్థప్రకృతులు

౪౭౩. స్వల్పమాత్రం సముత్సృష్టం బహుధా యద్విసర్పతి
ఫలావసానం యచ్చైవ బీజం తత్ పరికీర్తితం
౪౭౪. ప్రయోజనానాం విచ్ఛేదే యదవిచ్ఛేదకారణం
యావత్సమాప్తిర్బంధస్య స బిందుః పరికీర్తితః
౪౭౫. యద్వృత్తం తు పరార్థం స్యాత్ ప్రధానస్యోపకారకం
ప్రధానవచ్చ కల్ప్యేత సా పతాకేతి కీర్తితా
౪౭౬. ఫలం ప్రకల్ప్యతే యస్యాః పరార్థాయైవ కేవలం
అనుబంధవిహీనత్వాత్ ప్రకరీతి వినిర్దిశేత్
౪౭౭. యదాధికారికం వస్తు సమ్యక్ ప్రాజ్ఞైః ప్రయుజ్యతే
తదర్థో యః సమారంభః తత్కార్యం పరికీర్తితం

ఈ శ్లోకపంచకము సందర్భప్రకృతి పంచక ముద్దేశక్రమమునా లక్షిత మగును.

౧. బీజము. ప్రథమమున స్వల్పమాత్రముగ సముత్సృష్టమై యనంతరము బహుప్రకారముల ప్రసర్పించునదై ఫలావసానముగా నుండునది బీజ మని పరికీర్తిత మగుచున్నది. బీజాత్మకమయిన వస్తువు ప్రథమమున స్వల్పమాత్రముగ నుండుటచే నా సమయమున గంభీర ప్రయోజన సంవేదనముతో నుండదు. కేవల మకించిత్కరప్రాయముగా నుండును. అట్లై యది శంకిత మగును. అది సంవాదమున గూడినదై యవశ్యము ఫలాంత మగును. మధ్యలో బహుప్రకారముల విసర్పించునది యగుట సర్వథా సిద్ధికై ప్రసరించును. దేశకాలౌచిత్యాపేక్ష కల వాని గూడి, ఫలముగా ప్రవర్తించును. చక్రములోని యాకుల పొదుపు కొనిన బండికుండ వలె నుండి బహుతరోపాయపరంపరల గలిసి కార్య (ఫల) మును యపేక్షించునది యగును. అట్టిదది బీజ మని పరికీర్తితము. పరికీర్తిత మనుట "పరితః సమంతాత్ కీర్తితం ప్రసిద్ధం" అంతట ప్రసిద్ధమగునని భావము. ఈ బహుముఖప్రసిద్ధ మయిన బీజము బహుధా భాసించును.

౨. ఒకొక్కచో బీజ ముపాయమాత్రముగనె యవభాసించును. ఫలమును సాధించుసాధనముగ నుండును.

౨. ఒకచో ఫలమాత్రముగ నుండును.

౩. ఒకచో నుపాయ ఫలద్వయ రూపమున నుండును.

౪. ఫలము కూడ నొకచో నుపాదానస్వరూపముననె భాసించుచు గాన బీజ మగ్లె యుండును.

౫. వేరొక స్థలమున హేయవ్యసనముల నివర్తించు రూపమున ఫల ముండును.

౬. మరియొకచోట వ్యసన నివర్తన రూపమున నుపాదాన రూపమున నుభయరూపమున నుండును.

౭. ఇట్టి ఫలమును ఒక్కొకచోట నాయకోద్దేశమున భాసించునది యగును.

౮. మరియొకచోట ప్రతినాయకాశ్రయమున భాసించును. ఇట్లనేక భేదభిన్నమై గోచరించును.

అభిజ్ఞాన శాకుంతల నాటకమున దుష్యంతునకు చక్రవర్తిపుత్ర లాభము మునిజనాశీర్వచనద్వారమున సూచిత మయినది. అట్లు ఫల స్వభావ మందు నిరూపిత మయినది. రూపకము లం దుండు ఫలము కూడ భవిష్యదుపాయ సంబంధమున బీజ మని వ్యవహారము పొందును. యథాయథ మీ విషయ ముదాహరించి తెలియుట యుక్తము. ఆనంత్యమున విస్తరభయమున ప్రతిదిశము లేఖనము కుదురదు.

౨. బిందువు. ప్రయోజన ముపాయానుష్ఠానరీతులచే విచ్ఛేదము పొందినదిగా నున్నను విచ్ఛేదము లే కుండు నట్లు చేయునది బిందు వవిచ్ఛేద కారణము. ప్రబంధసమాప్తిపర్యంత మది యుండును. ప్రబంధఫలము కొన్ని యుపాయానుష్ఠానములచే ప్రయుజ్యమాన మయి ప్రసరించునది యగును. ఫలమున కయిన యుపాయానుష్ఠాన ములు నితివృత్తవశమున నవశ్యకర్తవ్యము లగును కావున ఫలమునకు విచ్ఛేదము కలుగును. అయినను ఫలానుసంధానాత్మక మయిన సంధి ద్రవ్యజ్ఞానము ప్రధాన నాయకగతముగా నుండును. అదియె బిందువు. జ్ఞానవిచారణము ఫలలాభోపాయము కదా! విచ్ఛిన్నప్రాయ ఫలము నకు ప్రత్యనుసంధానమున నవిచ్ఛేద మాపాదింప వలయును. అ

ట్లవిచ్ఛేద మొనర్పక పోయినచో నేమియు కార్యనిర్వాహము కాదు. అవిచ్ఛేదము సంపాదింప నంతవరకు కార్యము స్తంభించి పోవును. ఏమియు కార్య ముండదు. అది విలీనకల్ప మగును. బీజమె ఫలాంత ముండును గాని బిందువుండ దనుకొన నక్కరలేదు. బిందువునకును ఫలాంతస్థితి యున్నది. ప్రబంధ బధ్యమాన ఫల సమాప్తి వరకు బిందు వుండును. "సమ్యగాప్తిః సమాప్తిః" లెస్సగా సిద్ధించుట సమాప్తి. "ఏతదుక్తం భవతి." బంధము నందలి కార్యానుసంధానము సకలో పాయములకు ప్రతిజాగరణహేతువు. ఈ యనుసంధాన మత్యంత మావశ్యకము. ముఖ్యనాయకుడు ప్రత్యనుసంధానమున కార్యాను సంధాన మొనర్ప వలెను. అట్లొనర్పక పోయినచో జడాజడరూప మయిన సర్వవిధోపాయధర్మమును అనుపాయకల్పమె యగును. ప్రత్యంకము నందును ఫలానుసంధానము నిరూపించిన సర్వోపాయ వర్గము సహకారి కా గలదు. తాపసవత్సరాజ మను నాటకమున వత్సరాజు వాసవదత్తా ప్రేమానుసంధాన మొనర్చుట ప్రత్యంకము నను ప్రదర్శిత మయినది. ఆ ప్రేమానుసంధాన విధానమును సహృద యులు సంభావింప దలంతురు. వారల కీ నివేదన మిచ్చెదము.

"సచివులు నీ సంప్రాప్తి కలుగు నని నన్ను ప్రలోభ పెట్టిరి. సత్య మనుకొని నేను ప్రాణాలు ధరించినాను. ఈ శరీరకమును విడు వనే లేదు. నేను నిఃస్నేహుడనె కదా! నిన్ననుగమించుటకిది సమ యమె. నాకభిలాష యున్నది. ఇదిగో యిట్లు దుఃఖపడుచున్నాను. ఆ దారుణ సమయంలో నా యీ హృదయము వేయి ముక్కలు కా కూడదా?" ఇది వత్సరాజానుసంధానము. ఆ శోకము కల శ్లోక మిది యీ నాటక షష్ఠాంకములో నున్నది.

త్వత్సంప్రాప్తివిలోభితేన సచివైః ప్రాణా మయా ధారితాః
తన్మత్వాఽత్యజతః శరీరకమిదం నైవాస్తి నిఃస్నేహతా
ఆసన్నోఽవసరస్తవానుగమనే జాతా దతిః కిం త్వయం
ఖేదో యచ్ఛతధా గతం న హృదయం తస్మిన్ క్షణే దారుణే

రూపకము నందలి కార్యసిద్ధి మూడు విధములు. ప్రధానసిద్ధి అయుక్తసిద్ధి ఉభయసిద్ధి. అని. ప్రధానసిద్ధి యందే యీ బిందు

వున్నది. ఆయ త్తసిద్ధి రాజ్యప్రాప్తి స్వరూపమున నుండును. అం దమాత్యవర్గ మాచరించిన కార్యానుసంధానమె బిందువు. ఉభయ సిద్ధిలో నుభయకృతముగా నుండును. ప్రధానముగా తలచిన దానినె యనుసంధాన మొనరింతురు గదా! కావున ప్రధానానుసంధానచేతన వ్యాపారముగ నుండి కారణానుగ్రహమున గూడికొని స్వయముగా పరమకారణస్వభావమై తైలబిందువు వలె సర్వవ్యాపకముగా నుండు నది యగుట బిందు వయినది. బీజ మనునది ముఖసంధినె సంబం ధించి యుండును. అచటనె స్వ స్వరూపమును ప్రవర్తింజేసి యున్మే షము పొందును. బిందువు తదనంతరము ప్రవర్తించి స్వాత్మ నున్మి షింప జేసికొనును. బీజబిందువులు రెండును సమస్తేతివృత్తవ్యాపక ములు. అయినను వీని స్వరూపగత వివేకము విశేషము పై రీతి నుండును.

3. ప తా క. పతాకావృత్తము పరార్థమై ప్రధానమున కుప కారక మగును. ప్రధానము వలె క్రియాప్రక్రియాచతుర మగును. అది పతాక యని కీర్తితము. పతాకాసంబంధి వృత్తము సంవిదనుసం ధాన రూపమై పరుని ప్రయోజనసంపత్తికై యగునది యయినను స్వప్రయోజనము సంపాదించునది యగును. అందుననె పతాక ప్రధా నము వలె ప్రకల్పించు ననుట. సచేతనానుసంధానరూప మయిన పతాక సిద్ధిప్రధానమై ప్రధానసిద్ధి కుపకారిణి యగును. సుగ్రీవవిభీష ణాదుల వృత్తము లిట్టివి. శ్రీరామాదుల వలన గలుగు నుపక్రియ వారల కున్నది. వారు రామాదుల కుపకరింతురు. తమకు నుపకా రము సంపాదించి కొందురు. రామాదు లొనరించు ప్రబంధప్రభవ మానము లగు ప్రసిద్ధి ప్రాశస్త్యములను సుగ్రీవవిభీషణాదులు సంపా దింతురు. పతాక యాచిత్యానౌచిత్య పరిజ్ఞానమున నుపయోగించు నదై పతాక వలె నుపయోగించుటచే నిది పతాక యయినదని చిరం తను లభిమానించిరి.

४. ప్ర క రి. ప్రకరీఫలము కేవలము పరార్థమై ప్రభవిష్ణు వగును. దాని యందే వృత్తానుబంధము నుండదు. ప్రకరిని అను బంధ విహీనముగనె నిర్దేశింప వలెను. కేవలము పరార్థమె సర్వ

మనుష్ఠించునది ప్రకరి. వేణీసంహారమునందు భగవద్వ్యాసు దేవ వృత్తాంతము ప్రకరి. రామాయణమున శబరి ప్రకరి. "ప్రకర్షేణ స్వార్థానపేక్షయా కరోతీతి ప్రకరీ" స్వార్థ మపేక్షింపక ప్రకర్షముగా నితరక్రియ నాచరించునది ప్రకరి యని వ్యుత్పత్తిలభ్యార్థము. ప్రకరికి వేరుగా ఫల ముండదు. అయినను దాని కొక ఫలమని యనుట ఫల కృత్యోపాయానుష్ఠానపర మని గుర్తింప వచ్చును. ప్రకరి స్వాయ ముగ పరాపతిత మగును. పరార్థము యతించును. ఫలసిద్ధి కుపాయ మాచరించును. స్వాయ మంతట విలీనకల్ప మగును.

౫. కార్యము. కథానాయకవ్యక్తులు సమ్యక్ప్రయోగ మొనరించు ఆధికారిక వస్తు సిద్ధికై యర్హ మగు సమారంభము కార్య మని ప్రకీర్తితము. కావ్యేతివృత్తమునందు ప్రధాన నాయక పతాకా నాయక ప్రకరీ నాయకు లందరు ప్రాజ్ఞులు. వారు ఫలరూప వస్తువును సంపాదింతురు. అది సంపాద్య మని వా రనుసంధాన మొనరింతురు. అది ఫలము. అది సంపూర్ణత నిచ్చును. పూర్వ పరిగృహీతము ప్రధానము నయిన బీజమను నుపాయమున కది ఫలము. ఆరంభశబ్దవాచ్యము లగు ద్రవ్య క్రియా గుణ ప్రభృతి సర్వార్థము లా ఫలమునకు సహకారులు. కాన నది కార్యము. "చేతనైః కార్యతే ఫలం" చేతనులు ఫలము నిష్పాదింతురు. కాన నది ఫలము. చేతను లొనరించు సమ్యక్ప్రయోగము ఆ చేతనుల ప్రభుమంత్రోత్సాహ శక్తిత్రయ సంపత్తిని సూచించును. జనపద కోశ దుర్గాదిక వ్యాపార వైచిత్ర్యము సామాద్యుపాయవర్గము సర్వ మీ కార్యమున నంతర్భవించును. అందు ప్రథమపరిగృహీత మయిన ప్రధానోపాయము బీజ మని ప్రథమముననె నిరూపితము.

౪౭౭. ఏతేషాం యస్య యేనార్థో యతశ్చ గుణ ఇష్యతే
తత్ప్రధానం తు కర్తవ్యం గుణభూతాన్యతః పరం
౪౭౮. ఏకోఽనేకోపి వా సంధిః పతాకాయాం తు యో భవేత్
ప్రధానార్థానుయాయిత్వాదనుసంధిః ప్రకీర్త్యతే

ఈ శ్లోకార్థములను దెలియుటకు ముందుగా నీ ప్రశ్నభావములు గుర్తింప వలెను. అర్థప్రకృతుల యర్థముల భావింపగా నీ

మూడు ప్రశ్నలు గలుగ వచ్చును. వాని సమాధానముగా నీ శ్లోకము లున్నవి.

౧. ప్రారంభాదు లన్నియు నంతట సంభవించును. వాని వలె నీ యర్థప్రకృతు లన్నియు నంతట సంభవించునా? కొన్నియె కొన్ని స్థలములందు గుదురుకొనునా? అయిన నేవి వేనిలో నుండును ?

౨. ప్రారంభాద్యవస్థల నిరూపణమునం దొక యపరిహార్య మయిన క్రమ మున్నది. సంధుల కవస్థలకు నిష్పత్తి సౌభాగ్య మిచ్చు అనుక్రమ మున్నది. అర్థప్రకృతి సంధ్యవస్థలకు క్రమనియతి కలదా? అవి యథాసంఖ్యముగనె సంబద్ధములు కా వలెనా?

౩. క్రమనియమ మన్నది యున్నప్పుడు సంధ్యవస్థలతో సంబంధించు నప్పుడె యా క్రమ మిష్టమా? వాని స్వాత్మగతముగా గూడ నియత మయిన క్రమవ్రత మున్నదా? అవస్థలలో క్రియాక్రమ మున్నట్లు బీజాదులలో నొక కర్తృక్రమము కలదా? అది యెట్టిది?

ఈ శంకాత్రయ మపాకరించుటకై యీ శ్లోకము లావశ్యక ములు. ఈ నిరూపించిన యర్థప్రకృతులలో దీనిచే నెద్దానికి ప్రయోజ నము కలుగునో, యేది యే కారణమున గుణ మయినదో, యట్లది గుణ మగుట యభీష్టమొ పరిశీలన మొనర్ప వలెను. ఉపపాదనమున నభీష్టమును ప్రధాన మొనరింప వలెను. తదితరములను గుణీకరింప వలెను. ఒక్కొక వర్గము నొక్కొక విధమున సమాహరించుకొని పంచక వర్గత్రయము దీనిలో పరామృష్ట మయినది. ప్రారంభాదుల వలె నంతట సర్వార్థప్రకృతు లుండవు. ఔచిత్యానుసారమున గొన్నియే యుండును. ఏ నాయకున కే యర్థప్రకృతి విశేషమున ప్రయోజనసంపత్తి యధిక మగునో యా యర్థప్రకృతివిశేషమె యా స్థలమున ప్రధాన మగును. ఇతరార్థప్రకృతు లా స్థలమున నుండును గాని యప్రధానములై యసత్కల్పముగ నుండును. స్వపరార్థక్రమము నని యభిమానశీలు రగు ధీరవీరులు పతాకా ప్రకరీ నాయకుల వివ క్షింపరు. సమీక్షింపరు. ఉపేక్షింపక పోవుట యనునది వేరు. బీజ ముండును. బిందు వుండును. కార్యము నుండును. ఈ మూడు నవశ్య ముగా నుండునవి. అనపాయులు. బీజ బిందు కార్యములు లేక

రూపకమె యుండదు. ఇట్లు బీజాదిత్రయ మనపాయి యయినను వీనిం యంశమును గుణప్రధానభావ మున్నది. సంధు లవస్థ లర్థప్రకృతు లనువానిలో దేనికి దేనితో సంబంధ ముచితమో యదియె ప్రధాన మగును. అదియె నాటకాదికార్య మగును. ఇక ద్వితీయ శంకా కలంక మక్కర లేదు. "యతశ్చ గుణ ఇష్యతే" దేని వలన గుణ మిష్ట మగునో యని యర్థము. గుణ ముపకారము. దేనివలన నుప కారము వెన్వెంటనె స్పష్ట విశద మగునో యదియె యయి దర్థప్రకృ తులలో ముఖ్య మని తలచ వచ్చును. దాని ప్రధానముగ భావించి బాహుల్యమున నిబంధింప వలెను. ఇతరము నప్రధానముగ నిబంధింప వలె ననుట సిద్ధమె. ప్రధానాయత్తసిద్ధిలో నిబంధించు నప్పుడును ఏ యంశమున నేది యధికముగా నుపకరించునదిగా నవభాసించునో దాని నచట ప్రధానీకరింప వలెను. తాపసవత్సరాజములో దీని సం గతి దర్శింప గలము. అందు వాసవదత్తా లాభ విషయమున బిందువు ప్రధానము. కౌశాంబీ రాజ్య లాభమున పతాక ప్రకరి ప్రధానము లయినవి. అమాత్య వ్యవహారమందు పతాక. రాజునకు రాజ్యసిద్ధి కలుగగా నమాత్యునకును స్వార్థసిద్ధి యున్నదని యమాత్య వ్యవహార మునకు పతాకాత్వమును గొందరు భావించినారు. ఇట్లె సాంకృత్యా యనీ వ్యవహారమున నూహింప వచ్చును. మరి కొంద రిట్లనవలసి యుందురు. పై కథనములో వత్సరాజొక నాయకుడు ముఖ్యమంత్రి వేరొక నాయకు డని యనిన ట్లయినది. మొట్టమొదటనె నాయకు నకు తావద్రూప మున్నది. కాన పృథఙ్నాయకత్వము సముచితము కాదు. రామాయణాదులందు సుగ్రీవాదు లిట్లు కారు. వారు పృథ గ్రూపులె. వారు వేరుగా స్వార్థసిద్ధి కలవా రగుట యుక్తము. వారు కేవలము సాంప్రతిక కార్యమున రాము నాశ్రయించిరి. పతాకాది రూపత్వమును సుగ్రీవాది ప్రమాణమున నిశ్చయించుట సముచితము. ఇట్లిది వీరి మతము. వీరి మతమున తాపసవత్సరాజమునం దుభయ స్థలములందును బిందువె ప్రధానము. అయి దర్థప్రకృతులలో సంద ర్భౌచిత్యము ననుసరించి యయిదింటికి ప్రాధాన్యము రూపింప వచ్చును. కొన్నిట నాలుగె ప్రధానములు కా వచ్చును. మూడు రెం డొకటి ముఖ్య మగుటయు సమ్మతము. ఈ విధముగ విభజించి

పరిశీలించి నిరూపింప వలెను. పతాకాప్రవృత్తునకు ప్రధానధర్మము లన్నియు నతిదిష్టము లగును. కావుననె రూపకము పంచసంధిక మయినది. పతాక సర్వథా పరార్థముగనె ప్రవర్తించును. పతాకలో ప్రధానాతిరేకముగా సంధి యుండు టెట్లు? సూచిత మగు టేమి? అభ్యూహించుట యేమి? నిబంధించుట యేమి కలదు? పతాక యెట్టి పట్టులందుగాని పూర్ణవర్ణనముతో నుండరాదు. పూర్ణవర్ణన మున్నచో పతాకాంతర ముండును. ఆ పతాకయు పూర్ణవర్ణనకము కాగా వేరొక పతాక యావశ్యక మగును. అందును మరియొకటి. ఇట్లనవస్థ వాటిల్లును. పతాకలో సంధి యొకటియె యుండు గావుత. ఇంక ననేకము లుండు గావుత. అవి సంధులని వేరుగా పరిగణనార్హములు కావు. అవి యన్నియు ప్రధానార్థానుయాయులు. ఆ సంధులు అనుసంధులని ప్రకీర్తితము లగును. అనుసంధులుగా నుండు వానిని పృథగ్రూపమున గణింపరు.

లోల్లటాద్యు లోకరీతి తలచు చున్నారు. పతాకానాయకుడు పరార్థము సాధింప వలసి యున్నప్పుడు కావ్యేతివృత్తభాగము లను సంధు లగును. ఈ యనుసంధు లన్ని సంధు లం దుండును. వానిని ముఖానుసంధి ప్రతిముఖానుసంధి గర్భానుసంధి మొదలగు నామము లతో వ్యపదేశింప వచ్చును. ఇట్లు సర్వకథా భాగము నందును పంచావస్థ లుండు ననుట లోల్లటులకు సమ్మతము. ఇట్లనుసంధి ద్విత్వము చెప్పుటలో ప్రయోజన మేమి యున్నదో మాకు గోచర మగుట లేదు.

౪౮౦. అగర్భాదావిమర్శాద్వా పతాకా వినివర్తతే
కస్మాత్? యస్మాన్నిబంధోఽస్యాః పరార్థః పరికీర్త్యతే.

స్వఫలసిద్ధికై యతమాను డగు పతాకానాయకున కం దం దవశ్యము పృథగ్గణన ముండ వచ్చునా? అను శంకాప్రశమన మీ పద్యమున నున్నది. ఎట్టి ప్రధానసంధిలో పతాకావృత్తమున కను యాయిత్వ ముండునో నిరూపించుటయు నీ శ్లోక పరమ తాత్పర్యము. పతాకావృత్తము గర్భసంధి నుండి కాని విమర్శసంధి నుండి గాని విని వృత్తే మగును. నిర్వహణాంత మది ప్రసరింపదు. పతాక కేవలము

పరార్థమే నిబద్ధ మగునని కదా! పరికీర్తిత మయినది. పతాకేతివృత్తమే యర్థ మభివ్యాపించి వినివృత్త మగునో యంతవరకె పతాకానాయకునకు స్వఫలసిద్ధి నుపనిబంధింప వలెను. సిద్ధఫలు డాతడు ప్రధానఫలమున వ్యాపించువాడుగ నున్నను పతాకా శబ్దవాచ్యుడె యగును. ముఖ్యముగా నాతడు వ్యపదేశింప దగడు. "ప్రధానవచ్చ కల్ప్యేత" ప్రధాననాయకుని వలె నాతడు ప్రభావి యగుట పూర్వ మంటిరి కదా! నిర్వహణసంధి పర్యంత ముండి యటనుండి వినివృత్తు డగుటనె చెప్పుట సమంజసముగ నుండునేమొ? గర్భము నుండి విమర్శము నుండి గాని వినివృత్త మగునని యనుటలో హేతువేమి? యని "కస్మాత్?" ప్రశ్నార్థము. అటుపై సంతయు నుత్తరము. పతాకానాయకుని ఫలము నిర్వహణపర్యంతముననె యొసరించుటయె యున్నచో; ముఖ్యనాయకఫలము పతాకానాయకఫలము రెండును నిర్వహణముననె సూచింప వలసి యుండును గావున నవి రెండు తుల్యకాలము లగును. తుల్యకాలము లగువాని కుపకార్యోపకారకత్వ ముండదు. పతాకానాయకుని ద్వారా ప్రధానోపకారభావము కలుగదు. పతాకావృత్తమునకు ప్రధానవిమర్శసంధి యందె ప్రకృతోపయోగ ముండును. అప్పుడె వినిపాతప్రతీకారము కుదురు కొనును. ప్రాప్తఫలు డయిన పతాకానాయకుడు కృతజ్ఞుడై వినిపాతముల ప్రతీకార మొనరించును. అట్లచట పతాకానాయకుడు స్వార్థమున ప్రవర్తించిన విధమున పరార్థప్రవృత్తుడు నగును. భృత్యు డొకడు సంపన్నఫలుడై పరార్థమునకై ప్రయత్నించుట లోకదృష్టమె. జడస్థితియు నిట్లె యుండును. స్వార్థము సిద్ధము కాగా పరార్థమున సంబద్ధ మగును. ఇట్టి పతాక పతాకాస్థానకము. జడ మగునది స్వార్థమున పరార్థమున ప్రవర్తించినను ప్రత్యేకముగ కార్యానుసంధాన మేమియు నుండదు. కార్యానుసంధానము లేనప్పుడు జడ మనుట యుక్త మయినది. రామాయణమున సుగ్రీవాదులకు కొంత కార్యానుసంధాన మున్నది. సామాన్యముగా నుండు పతాకానాయకుల కన్న వారిలో కొంత విశేష మున్నదని భావింతుము. అజడమునకు స్వార్థమున ననుసంధాన ముండక పోదు. అట్టి పట్ల గూడ పరార్థమున కార్యానుసంధాన ముండదు. ఇది యిందలి విశేషము. "ప్రధాన

వచ్ఛ కల్ప్యేత" యని పతాకాలక్షణమున ననుటలో నీ భావము గుప్తమైయున్నది. ప్రధాననాయకుడు బహుతరేతివృత్తమునందు వ్యాపకత్వమున నుండును. పతాకానాయకుడు పరిమితేతివృత్తమున వ్యాపకత్వము వహించును. ఇది యిందలివిశేషము. ఇంతవఱకు పతాకాప్రవృత్తి లోని యౌచిత్యము సమీక్షిత మయినది.

పతాకాస్థానకము

పతాకాస్థానక మిప్పుడు ప్రక్రాంత మయినది. అది కతిపయ భేద భిన్నము. సామాన్యలక్షణము ప్రథమమున నిరూపించుట సముచితము. ఇప్పు డది యుపక్రాంత మగును.

౪౮౧. యత్రార్థే చింతితేఽన్యస్మిన్ తల్లింగోఽన్యః ప్రయుజ్యతే
ఆగంతుకేన భావేన పతాకాస్థానకం తు తత్.

ఒకయర్థమును సంచింతనము చేయగా నాగంతుకభావమున చింతితార్థలింగక మయిన యన్యార్థము ప్రయుక్త మయినప్పు డది పతాకాస్థానక మగును. ఇం దర్థ మనునది ప్రయోజనము ఉపాయమును. కర్మవ్యుత్పత్తి వలన ప్రయోజన మని, కరణవ్యుత్పత్తి వలన ఉపాయ మని లభించును. ఒక ప్రయోజనమును చింతన మొనరింపగా ప్రయోజనాంతర రూప మగు నన్యము సంబంధించి యున్నచో పతాకాస్థానక మగును. అట్లె యొక యుపాయము సమాలోచితము కాగా నుపాయాంతరరూప మగు నన్యము సంబంధించి యున్నచో పతాకాస్థానక మగును. "ప్రయుజ్యతే = ప్రకర్షేణ యుజ్యతే సంబధ్యతే" ప్రకర్షముగా సంబంధించి యుండుట యని "ప్రయుజ్యతే" పదార్థము. పతాకాధారముగా నుండును గావున నితివృత్తము కూడ ఉపచారమున పతాకాస్థానక మగును. శ్రీభట్టతోతు లుపాధ్యాయు లిట్లనిరి. పతాక యొక్క-స్థాన మితివృత్తము. అం దర్థము సంపాదిత మగుచున్నను పూర్వపదార్థమున సంక్రమించు చుండును. కాన పతాకాస్థానక మితివృత్తమె యగును. పతాకాస్థానకమున వర్ణింపబడు జడాజడరూపము సర్వము పతాకాసదృశమె యనుట నిరూపిత ప్రాయము. మొదట చింతితార్థమున కన్న నన్యమగు నర్థము ముఖ్యార్థమె లింగమె యగుచు ముఖ్యార్థమును "లింగయతి= విచిత్రయతి".

వైచిత్ర్య సమేత మొనర్చును. అని యనిరి. అన్యార్థమునకు గల పతాకాసాదృశ్యమె యుత్తరార్థమున నిరూపిత మయినది. భావ మనునది భావనము కారణ మగుట. ఆ కారణత్వము స్వరూపకృత మని సహచారికృత మని రెండు విధములు. సహచారికృతమె యాగంతుకము. ఆ సహకారిత్వసామాన్యమున సమర్థచరణస్వభావమున పతాకాసాదృశ్యము సిద్ధ మగునని తాత్పర్యము. ఒకదాని నభిసంధాన మొనరించు నప్పుడు అన్యసిద్ధి కలుగుట భూషణమె యగును గాని కొందరు దాని దూషణముగ గ్రహింతురు. వా రర్థ శబ్దము నుపాయము చెప్పుదానిగా గుర్తింతురు. "కారణత్వ ధర్మాభావ ప్రవృత్తి నిమిత్త ఉపాయః" పూర్వచింతితార్థమునకు లింగరూపముగా నున్న యన్యార్థము= వే రొక యుపాయము ప్రయుక్తము కావలె నని భావము. కారణత్వధర్మములేకపోవుటలో ప్రవృత్తి నిమిత్త మగునది యుపాయ మని యర్థము. ఈ యంశము నుదాహరించి తెలియ జెప్పుట సముచితమె. సామాన్యలక్షణము విశేషలక్షణ వ్యాఖ్యానములో శక్యయోజన మగును గావున నచటనే దీని ప్రతిపాదింతుము.

౪౮౨. సహసైవార్థసంపత్తిః గుణవత్యుపకారతః
పతాకాస్థానకమిదం ప్రథమం పరికీర్తితం

౪౮౩. వచః సాతిశయం శ్లిష్టం కావ్యబంధసమాశ్రయం
పతాకాస్థానకమిదం ద్వితీయం పరికీర్తితం

౪౮౪. అర్థోపక్షేపణం యత్ర లీనం సవినయం భవేత్
శ్లిష్టప్రత్యుత్తరోపేతం తృతీయం మిద మిష్యతే

౪౮౫. ద్వ్యర్థో వచనవిన్యాసః సుశ్లిష్టః కావ్యయోజితః
ఉపన్యాససుయుక్తశ్చ తచ్చతుర్థ ముదాహృతం

౧. వీనిలో క్రమముగా నాలుగు పతాకాస్థానముల లక్షణము లున్నవి. ఉపకారకము ననుసరించి సముత్కృష్ట మయిన ఫలసంపత్తి వెంటనే యచింతితముగ సంప్రాప్త మయినట్లు వర్ణించినచో మొదటి పతాకాస్థాన మగును. ఇది సాధ్యఫలసంబంధము కలది యగుట ప్రధాన పతాకాస్థానకము. శ్రీహర్షుని రత్నావలి నాటికలో దీని సమన్వయముగ దర్శింప వచ్చును. సాగరిక గళమున పాశము పట్టిం

చుకొని యురిపెట్టు కొనుటకై ప్రయత్నించినది. ఇంతలో వత్సరా జక్కడకు వచ్చి "వాసవదత్త" యని తలంచుచు పాశము విడిపించి నాడు. అప్పటి యామె మాటల వలన వాసవదత్త కాదని సాగరిక యని రాజు తెలిసి "ఆఁ ఏమి? నా ప్రియ సాగరికయేనా? వలదు. సాహసము వలదు" అనినాడు. ఈ ఘట్టమున పతాకాస్థానక మున్నది. వత్సరాజు తలచిన ప్రయోజన మొకటి. తద్వైచిత్ర్యకారి ప్రయోజనాంతర మిచట సంపన్న మయినది. ఇందు దైవయోగ మున్నది, దైవిక మయిన దేశకాలయోగమును గలదు. నాయకు డీ సంబంధములతో నున్నాడు. సచివాదుల యభిసంధిబలమున నిట్టి భేద కల్పనము రాజునకు సంబంధించినది. సాగరికయు తనకు మరణమె సముచిత మని యన్యాభిసంధానమున నె పలికినది కావున పతాకా నాయకసాదృశ్యము పొందినది. ఒక ఫలము భావింప వే రొక ఫలము గలుగుట కిది యుదాహరణము. ఒక యుపాయమును చింతింపగా నుపాయాంతరప్రాప్తి సహసా గలుగుట కీ చెప్పునది యుదాహర ణము. నాగానందనాటకమున నాయకు డయిన జీమూతవాహనునకు శంఖచూడుని వధ్యపటము లభింపక పోయినను సరిగా నదే సమయ మున కంచుకి యత్తగా రిచ్చిన వాసోయుగల మర్పించుట ప్రకృత లక్ష్యము. రక్తవస్త్రయుగల మర్థించు వాహనున కుపాయముగా నత్తవారిచ్చిన యుపాయన మగు రక్తవస్త్రయుగలము సహసా సంప్రాప్త మయినది. ఇట్టివె పతాకాస్థానకములు.

ఇందు కొందరి భావ మొక టున్నది. రూపకము చతుష్పతా కాపరమ మని భావించి భావి సంధిచతుష్టయాభిప్రాయమున నాలుగు పతాకాస్థానము లుండవలెనని వారు తలంతురు. పతాకాస్థానముల విషయమై సంఖ్యార్థము సంకేతితము లయిన ప్రథమద్వితీయాది శబ్ద ములను ముఖాది సంధివిషయ ప్రయోగాభిప్రాయమున వ్యాఖ్యా నించు చున్నారు. నాలుగు సంధులందు నాలుగు పతాకాస్థానము లుండుట వారి యభిలాష. వా రిట్లభిప్రాయ పడుటలో నేమియు యుక్తి గోచరింపదు. చమత్కార మేని యం దవభాసింపదు. వారి భావ మభావరూపము. ఇట్టి సాదృశ్యములు మనసులో పెట్టుకుని

గణన మారంభించిన మరి యొకటియు నున్నది. పంచేంద్రియము లని ప్రసిద్ధి యున్నది కదా! దాని బట్టి పతాకాపంచక గణనము కూడ వా రనవలసియె యుండు నని కొందరు ప్రాచీనులె వారిని పరి హసించిరి. కాగా వారి పక్ష ముపహాసపాత్రీకృతమై యుపేక్షింప వలసినదె యయినది. ఇట్టివాని సమీక్షయె వలదు. "ఆస్తాం".

౨. కావ్యబంధము నాశ్రయించిన సాతిశయ శ్లిష్టవచనము రెండవ పతాకాస్థానకము. ప్రకృత వర్ణనీయ కావ్యబంధము నాశ్రయించి యున్న వచనము అతిశయోక్త్యాదులతో గూడుకొనినదై తన్నిమిత్తవశమున సాతిశయ మగును. అది నానార్థము లయిన పదములతో కూడి యున్నప్పుడు ప్రకృతేతర మయిన యప్రకృతమున సముచితముగ సంగత మగును. అట్టి వచనము ప్రకృతోపయోగమున సహకరించునదై యభిసంధానాపేక్షచే రెండవ పతాకాస్థానక మగును. వేరొకచోట నట్టి వచనార్థమె ప్రకృతసహకారియై పతాకా స్థాన మగును. వేరొకచోట తద్వచన ముచ్చారణము చేయు నాతడు సహకారి కావచ్చును. మరియొక స్థలమున దైవాగత మగు యాదృచ్ఛికమె ప్రకృతోపయోగిత్వము పొంది కార్యాభిసంధానమున ద్వితీయ పతాకాస్థాన మగును. రామాభ్యుదయ మను నాటకమున మూడవ యంకములో నీ యంశ మిట్లున్నది. అందు సీత నుద్దేశించి సందేశించు సుగ్రీవు డిట్లనును.

బహునాత్ర కిముక్తేన పారేపి జలధేః స్థితాం
అచిరాదేవ దేవి! త్వామాహరిష్యతి రాఘవః

"దీని భావ మిది. సీతాదేవీ! అధికము చెప్ప నేల? జలధి కావల నున్నను నిన్ను రాఘవు డచిర కాలముననె తీసికొని రాగలడు. జలధి కావల నున్న ననుట యతిశయోక్తి. ఒక ప్రయోజనమున నతిశయోక్త్యాశయముతో సుగ్రీవుడు దీని పలికినాడు. "పారేపి జలధేః" ప్రకృతోపయోగాతిశయము. సీత లంకలో నున్నది కదా! ఇది కావ్యబంధము ననుసరించిన సాతిశయవచనరూప పతాకాస్థానము.

౩. అస్ఫుటమై లీనముగా నున్న యర్థోపక్షేపణము శ్లిష్ట ప్రత్యుత్తర సహితమై విశేషనిశ్చయప్రాప్తితో నున్నచో మూడవ

పతాకాస్థానకము. రూపకమున నస్ఫుటముగా నున్న యర్థజాతమును సముచితముగా సూచిత మొనర్పవలసి యున్నది. ఆ సూచనము శ్లిష్ట సంబంధయోగ్య మగు తాత్పర్యాంతర ప్రయుక్త మయిన ప్రత్యుత్తరమున విశదము కా వలయును. అది సవినయముగా నుండుట నాట్యభాష. "సవినయం విశేషేణ నయనేన విశేషనిశ్చయప్రాప్త్యా సహితం" విశిష్ట మయిన భావార్థమును గూర్చునదై విశేషనిశ్చయప్రాప్తితో నుండుట సవినయ మన దగును. లీనార్థజాత మీ విధముగా సంపన్న మయినచో తృతీయ పతాకాస్థానక మగును. ముద్రారాక్షస నాటకమున నిది సంగత మయినది. అందు చాణక్యుడు; "అపి నామ రాక్షసః దురాత్మా గృహ్యేత?" రాక్షసదురాత్ముడు చే జిక్కునా?" అని తలచు నంతలో, సిద్ధార్థకుడు "ఆర్య! గృహీతః" అయ్యా! చే జిక్కె నని యనును. అప్పుడు చాణక్యుడు "హంత! గృహీతో దురాత్మా రాక్షసః" "ఆహా! దురాత్ముడు రాక్షసుడు చే జిక్కినాడు" అని తనలో తలచును. మొదట చాణక్య డస్ఫుట మయిన రాక్షసగ్రహణార్థ ముపక్షిప్తము చేసినాడు. నగరములోని సందేశము గుర్తించు భావముతో సిద్ధార్థకుడు ప్రయోగించిన ప్రత్యుత్తరము సమయోచిత్యమున విశేషనిశ్చయ మాపాదించినది. అనంతరము చాణక్యుని వచనమును ప్రకృతసాధ్యమున కుపయోగాంగ మయినది. అందుచే నిది పతాకాస్థానీయము. పతాకాస్థానకము భిన్నవిషయముగా నున్నను రూపక్షతిని పొందదు.

౪. కావ్యయోజిత మయిన వచనవిన్యాసము కాని కథారూపముగ నుండునది గాని శ్లేషవశమున నర్థద్వయము కలదై వస్త్వంతర ముపక్షిప్తము చేసినచో నాల్గన పతాకాస్థానక మగును. కావ్యప్రయుక్త మయిన వచనవిన్యాసము సాలంకారత్వ సంపత్త్యాశయమున శోభనము ప్రసాదయుక్తమై శ్లేషవశమున ననేకార్థసంప్రయుక్త మగును. అప్పు డది వస్త్వంతరోపక్షేపములో సమర్థము కా గలదు. అప్పుడు చతుర్థపతాకాస్థానక మందురు. కావ్యరూపతాపత్తి పరమాశయమున ప్రయుక్త మయిన శ్లేషయే ప్రధానవస్త్వంతరము సూచింపగలదు. రెండర్థము లిచ్చు శ్లేష యున్నంత మాత్రమున కావ్యార్థ

సహకారము కలుగదు. ఈ చతుర్థస్థానకము రత్నావళిలో సంగతమై యున్నది. సాగరికాగత మయిన ప్రధానవస్త్వంతరము సూచించుట కచట ద్వ్యర్థవచనవిన్యాస మున్నది.

నాటకమున చతుష్పతాకా పరమముగా కార్య ముండుట సమ్మతము. అది వక్ష్యమాణ సంధిపంచక సంయుక్తమును కా వలెను. నాట్యవిషయమున నున్న కార్యసంపత్తి పతాకా చతుష్టయముతో నుండవలయు ననుట పతాకాస్థానకముల యుత్కర్షను సూచించును. కావ్యకార్య మట్లుండుట నాట్యసంపత్తి. కావ్యమున పతాకా నాయకు డొనరింప వలసిన కార్యలేశమున నొక పతాకాస్థానకమె సహకరించి యుపకరించునా? నాల్గు పతాకాస్థానకము లుండవలెనా? యను మీమాంసలో గొంద రిట్లనిరి. "నాలుగు సంధులలో నాలుగు పతాకాస్థానములు నలుగురు పతాకానాయకు లుందురు. నాలుగు పతాకాస్థానకములు నాలుగుసంధులలో నలుగురు పతాకానాయకు లను యథాక్రమముగా సూచింప గలవు. ముఖసంధిలో ప్రథమ పతాకాస్థానక ముండును. నాల్గవ యవమర్శసంధిలో చతుర్థ పతాకా స్థానక ముండును. అట్లె రెండు మూడులలో రెండవది మూడవది యుండును." అని ఇది యంతయు నసంగతముగ నున్నది. పతాకకు సూచకాంతరములను జెప్పినట్లు, ప్రకరీ కార్య బిందు బీజములకును సూచకాంతరములను జెప్పవలసి యుండును. నియమముగా నలుగురు పతాకా నాయకు లుండవలసి వచ్చును. విమర్శసంధి నుండి పతాకేతి వృత్తము వినివృత్తి మగుట కుదుర వచ్చును. కాని గర్భసంధి నుండి వినివృత్తము కా వలెనని పూర్వము చెప్పినది కుదురదు. చతుష్పతాకాపరమ మనుట యసంగతమె యగును. ముఖ్యనాయకుని విషయములో నితివృత్తసూచకముల లక్షణపురస్సరముగ నిరూపింపక, పతాకానాయకుని విషయమున కథన మసంగతమై యథరోత్తర మాశ్రయించి న ట్లగును. ముఖసంధిలో మొదటిది యుండవలెనని ప్రతిముఖసంధిలో రెండవ స్థానక ముండ వలెనని క్రమను చెప్పుటయు న్యాయపరీక్షలో సాక్ష్య మిచ్చుటకు దక్షముగ నున్నట్లు మేము భావింపము. ఈ యసంగప్రసంగ మిక చాలును.

ఇతివృత్తము వ్యాఖ్యాత మయినది. దాని భేదద్వయము నిరూపిత మయినది. తత్ప్రసంగము ననుసరించి యాధికారికత్వసిద్ధికై యనువృత్తిస్థానభూతము లయిన పంచావస్థలు ప్రదర్శితము లయినవి. అర్థప్రకృతిపంచకము ప్రపంచిత మయినది. తత్ప్రసంగముననె పతాకాస్థానముల స్థానమును నిదర్శిత మయినది. పంచసంధియుక్త మనుట యితిశబ్దార్థము. ఇక పంచసంధులను జెప్పవలయును. పంచసంధుల విషయమున నిది యుద్దేశవచనము.

సంధిపంచకము

౪౮౬. ముఖం ప్రతిముఖం చైవ గర్భో విమర్శ ఏవ చ
తథా నిర్వహణం చేతి నాటకే పంచ సంధయః

ముఖము ప్రతిముఖము గర్భము విమర్శము నిర్వహణము నని నాటకమున పంచసంధు లుండ వలెను. మూల శ్లోకములో "చ, ఏవ, ఏవ, చ, చ" అను నయిదును సముచ్చయపదములు. ఇవి యన్నిటికి సంబంధించును. అట్లు సంబంధ సమన్వయమున పంచ సంధులు సర్వత్ర యవశ్యంభావు లని ద్యోతిత మగును. ఆ సముచ్చయపదములు నియమవాచకము లగుట క్రమనియమ మున్నది. నాటకము నం దుండవలె ననుట యుపలక్షణము. అభినేయరూపకము లం దంతట నుండవలె నని తాత్పర్యము. రూపకార్థము మహావాక్యార్థరూపము. దానిలో నయి దంశము లున్న వని యవస్థాభేదమున కల్పన చేయవలసి యున్నది. ముఖసంధి యనుటలో నిది తాత్పర్యవిశేషము. ముఖము స్వతంత్రము. ఇతివృత్తమున సమస్త ప్రయోజన స్వభావము. కావుననె నాయకునకు స్వముఖమున గాని పరద్వారమున గాని ప్రారంభావస్థ యొకటి ప్రథమమున వ్యాఖ్యాత మయినది. తద్రూపసంబంధము కల సర్వార్థరాశి ముఖ సంధి యగును. ఉపక్షేప పరికరాది సధ్యంగములు ఆ యర్థరాశి లోని యవాంతర భాగములు. ఇట్లె యితరసంధు లందును గుర్తింప వలెను. కాగా నర్థావయవములు పరస్పరము సంధీయమానములై, యంగములతో గూడ సంధీయమానములై "సంధులు" అగునని సమాఖ్య నిరుక్త మయినది. ఇది సంధుల సామాన్యలక్షణము. ఇక వీని విశేషలక్షణములు.

౪౮౭. యత్ర బీజసముత్పత్తిర్నానార్థ రస సంభవా
కావ్యే శరీరానుగతా తన్ముఖం పరికీర్తితం

౪౮౮. బీజస్యోద్ఘాటనం యత్ర దృష్టనష్టమివ క్వచిత్
ముఖన్యస్తస్య సర్వత్ర తద్వై ప్రతిముఖం స్మృతం

౪౮౯. ఉద్భేదస్తస్య బీజస్య ప్రాప్తిరప్రాప్తిరేవ వా
పునశ్చాన్వేషణం యత్ర స గర్భ ఇతి సంజ్ఞితః

౪౯౦. గర్భనిర్భిన్నబీజార్థో విలోభనకృతోఽథవా
క్రోధవ్యసనజో వాపి స విమర్శ ఇతి స్మృతః

౪౯౧. సమాసయనమర్థానాం ముఖాద్యానాం సబీజినాం
నానాభావోత్తరాణాం యద్భవేన్నిర్వహణం హి తత్

౧. ము ఖ స ం ధి :- మొదటగా నారంభభావి యగుటచే ముఖమువలె నుండుటచే ముఖసంధి యయినది. యావత్క్రియా సహిత మయిన యర్థరాశిలో ముఖోపాయ మయిన బీజమునకు సమ్యగుత్పత్తి దీని యం దుండును. ఇది నా నా ర్థ ర స సంభవము. కావ్యము నం దిది శరీరానుగతమై యుండును. ప్రారంభస్వరూప మగు శరీరముతో ననుగత మగును. ప్రసంగసమాయాత మయిన, నానావిధముగా నుండు నట్టి యర్థవశమున గలుగు రససంభూతి యిం దుండును. "ఏతదుక్తం భవతి." ప్రారంభోపయోగి యగు నాటకీయార్థరాశి ప్రసక్తానుప్రసక్తిగా నెంతవరకు విచిత్రాస్వాదమున ప్రసరించునో యంతవరకు ముఖసంధి యగును. రూపకైకదేశము తద్విశేషమునె చెప్పును. రత్నావలినాటికలో ప్రథమాంకమున ముఖసంధి యున్నది. వత్సరాజు సాగరికను దర్శించుట నమాత్యుడు ప్రారంభ విషయము చేసికొనినాడు. ఆ యంకమున నమాత్యుని వీరము, ఉదయనుని శృంగారాద్భుతములు, పిమ్మట శృంగార మనునది యంతయు నిది యర్థరాశి. ఇది యంతయు రాజదర్శనమున నుపయోగించును గావున ముఖసంధి యయినది. ఇట్లె ప్రతిసంధి పరిశీలింప వలెను. నానార్థరససంభవ మయిన బీజసముత్పత్తి కావ్యమున శరీరానుగతము కాగా ముఖసంధి యగుటను పై విధమున భావించి తెలియ వచ్చును.

౨. ప్ర తి ము ఖ స ం ధి. ముఖసంధిలో నిరూపిత మయిన బీజ మొకచో దృష్టనష్టముగా నుండగా దాని యుద్ఘాటన మొనర్చుట

ప్రతిముఖసంధి యగునని స్థూలభావము. బీజము దృష్టనష్ట మగుట యనేకు లనేకవిధముల వ్యాఖ్యానించిరి. అందుకొన్ని భావము లి ట్లున్నవి.

౧. బీజమునకు సంబంధించిన ఫలానుగుణ మయిన దశావిశేషము కార్యరూపముగా దృష్టమయినను కారణరూపమున నదృష్టమో యగును గావున దృష్టనష్టరూప మన వచ్చును.

౨. బీజార్థ దశా విశేష ముపాదేయాంశమున దృష్టరూపముగ నుండి హేయాంశమున నష్టరూప మగుట దృష్టనష్ట స్వభావము.

3. ఫలమయి బీజదశ నాయకేతివృత్తమున దృష్ట మగును. ప్రతి నాయకేతివృత్తమున నదృష్ట మగును. ఇదియే దృష్టనష్ట విధానము.

ఈ వాదము లే మాత్రము సమంజసముగ లేవు. బీజసంబంధి ఫలానుగుణ దశావిశేషము ఏకవిషయముగ లేక పోయినచో ననుసంధాన సంపత్తియే కుదురదు. కార్యకారణరూపమున హేయోపాదేయ రూపమున నాయకప్రతినాయకరూపమున నున్నప్పు డేకవిషయత్వము లేదు. హేయాదివిషయముగా నున్న నాశముకూడ ప్రారంభవశమున దృష్టముగనె యుండును. పై యర్థభావముల విడనాడి యీ విధముగ దృష్టనష్టరీతిని గుర్తింపవలసి యున్నది. ఇక నిచట నిది యర్థము. బీజము యొక్క యుద్ఘాటన మనునది ఫలానుగుణ మయిన దశావిశేషము. అది దృష్ట మయినను విరోధిసన్నిధి వలన నష్టము వలె నుండును. బీజము పాంసుపిహితము కాగా దాని యంకురము మొలక స్పష్టముగ గోచరము కాదు. అట్లే ప్రకృతమునను. వేణీసంహార నాటకమున ద్వితీయాంకము నం దిది సంగతమై గోచరించును. ముఖ సంధిలో నిరూపిత మయిన పాండవాభ్యుదయము భీష్మవధ వలన నుద్ఘాటిత మయినది. దృష్ట మయినది. కాని యభిమన్యువధ వలన నష్టప్రాయ మయినది. విరోధిసాన్నిధ్యమున నిట్లు నష్ట మగుటనె సమన్వయించి గుర్తింప వలెను. దృష్టత ప్రతిముఖసంధిలో నుపయోగించు నని, నష్టత యవమర్శసంధిలో నుపయోగించు నని దృష్టనష్ట రీతులలో నుత్తరోత్తర వికాసతారతమ్య ముండుటను కొంద రూహిం

చిరి. వారి యూహా భావసారముతో నున్నట్లు తోచదు. పూర్వావస్థ దృష్ట మయినను తరువాత గోచరించు వికాసము ననుసరించి పరిశీలింప నష్టముగనె యుండును. అట్టి దవమర్శమునని నష్ట మనుట యేల? భూమిలో బీజ ముంచిన విధమున ముఖసంధిలో న్యస్త మయిన బీజము ప్రకృతము దృష్టనష్ట మగుట పరిగ్రాహ్యము. రత్నావలిలో నిట్లున్నది. అమాత్యుడు సాగరికాచేష్టితమును వసంతోత్సవ కామదేవ పూజాదికముచే తిరోహిత మొనర్చుట వలన సాగరికాచేష్టితము నష్ట మయిన విధముగ నున్నది. ఉత్సవాదికము తదాచ్ఛాదక మయినను భూమి బీజమును వలె సాగరికాచేష్టితమును ప్రత్యుద్బోధింప జేయుచున్నది. దృష్టనష్టతుల్యముగా ముఖసంధి న్యస్త మయిన యంశమును ప్రతిముఖసంధిలో నుద్ఘాటింప వలయును. కథాభాగ సమూహమునందెచట నీ యుద్ఘాటన ముండునో యచట ప్రతిముఖసంధి యగును. "ప్రతిరాభిముఖ్యేన వృత్తిః" అభిముఖముగా వృత్తి యుండుట ప్రతిముఖసంధి యగును. పరాఙ్ముఖత్వము దృష్టనష్ట కల్పనా నిదర్శనము. రత్నావలిలో;— "నా శరీరము పరవాసదూషిత మయినను ఈ నా జీతని దర్శనమున నభినందింప దగినది" యని సాగరిక యనుట వలన సుసంగత యేర్పరచిన రాజ తత్సమాగమ పర్యంతము ద్వితీయాంకగత మయిన కావ్యము ప్రతిముఖసంధి యగుచున్నది. "స్తోకప్రాయముగా బీజ ముద్ఘాటిత మగుట" యని శంకుకాదు లుదాహరించుట యేకదేశలక్షణ మగును. అది చతురశ్రము కాదు. ముఖసంధిలో దృష్టనష్టముగ న్యస్త మయిన బీజార్థమును కథాభాగసమూహమునం దుద్ఘాటనము చేయుట ప్రతిముఖసంధి యని తాత్పర్యము పర్యవసితము.

3. గర్భసంధి. బీజమున కుద్ఘాటనము, ప్రాప్తి యప్రాప్తి యన్వేషణ ముండుట గర్భసంధి. ఉత్పత్తి యుద్ఘాటనము అనెడు దశాద్వయావిష్ట మయిన బీజమున కుద్భేదము=ఫలజననాభిముఖ్యత్వ ముండుట గర్భ మందురు. ప్రాప్తి యప్రాప్తి యన్వేషణము లుద్భేద వివరణము. ప్రాప్తి నాయకవిషయముగా నుండును. అప్రాప్తి ప్రతినాయక చరితము నందు గోచరించును. అనంతర మన్వేషణ మనునది

యుభయసాధారణము. కొందరీ విధముగ నూహించిరి. నాయక ప్రతినాయకానుసంధానము వీర రౌద్ర విషయమె కావున బహువ్యా పిత సంపాదించుట కిట్లందురు. "ప్రాప్తి యప్రాప్తి యన్వేషణ మని మఱల మఱల గలుగు నేవంవిధావస్థలతో గూడి యుండుట గర్భ సంధి యగును" అని. ప్రాప్తిసంభవావస్థ యుండును గాన ఫలమునకు గర్భీభావ ముండును. రత్నావలి ద్వితీయాంకములో ని ట్లున్నది. సుసంగత వచనము. "నీ వదక్షిణవు. ప్రభువు స్వయముగా హస్త మున గ్రహించినను కోపము విడచవు కదా!" ఇత్యాది ప్రఘట్టమున ప్రాప్తి యున్నది. తృతీయాంకమున వాసవదత్త ప్రవేశింపగా అప్రా ప్తియు నున్నది. "సాగరికావిషయము తెలిసికొనుటకు వెళ్ళిన వసం తకు డాలస్య మొనరించినాడే!" యనుటలో నన్వేషణ మున్నది. పిమ్మట విదూషకుడు వచ్చి "నా నుండి ప్రియవచనము వినగా రాజునకు గలుగు సంతోషము కౌశాంబీ రాజ్య లాభమున గూడ గలుగదు" అనుటలో ప్రాప్తి యున్నది. అనంతరము వాసవదత్తా ప్రత్యభిజ్ఞానము రాగా అప్రాప్తియు నున్నది. మరల సాగరిక సంకేత స్థానమున కేతెంచుటలో నన్వేషణ మున్నది. మరల లతాపాశకరణ ములో ప్రాప్తి. ఇట్లు గర్భసంధి సంగత మగును. గర్భసంధిలో నప్రాప్త్యంశ మవశ్యంభావి. కాకున్న సంభావనాత్మక మయిన ప్రాప్తి కుదురదు. నిశ్చయాత్మకప్రాప్తియె యుండును. అవమర్శ సంధిలో ప్రాప్తియె ప్రధానము. అప్రాప్త్యంశము తక్కువగా నుండును.

౪. విమర్శసంధి. గర్భసంధిలో విశద మయిన బీజార్థము విలోభనకృతముగ నేని క్రోధవ్యసనజముగ నేని భాసించినచో విమర్శ సంధి యగునని సామాన్యార్థము. కొందరు దీనిని విమర్శసంధి యందురు. మరికొందర వమర్శ మందురు. విమర్శసంధి సందేహాత్మ కముగ నుండును. మొదట సంభావనాప్రత్యయ మని యనంతరము సంశయ మని యనుట యుచితము కాదు. తర్కము సంశయనిర్ణ యముల కంతరాలమున నుండునని తార్కికు లందురు. విమర్శసం నియతఫలప్రాప్త్యవస్థతో నుండును. కాగా నియతత్వ ముండు. స్థ

మున సందేహ ముండు ననుట సంగతోక్తి కాదు ఇందు కొంద రిట్లందురు. తర్కానంతరము కూడ హేత్వంతరవశమున బాధ ఫలములు పోగా సంశయము కలుగ వచ్చును. అది యేల కలుగదు? ఈ నాటకప్రక్రియలో గూడ నిమిత్తబలమున ఫలము సంభావితమయినను బలవద్వ్యాఘాతము కలిగినప్పుడు కారణములును బలీయములయినప్పుడు జనకవిఘాతకములు తుల్యబలములై యగును. అప్పుడు సందేహ ముదయించును. తుల్యబలములు విరోధము కలవయినప్పుడు వికల్పము శాస్త్రసమ్మతము. తుల్యబలములు విరోధము కల వయినప్పుడు కార్యవైధుర్యము కలుగ జేయును. వ్యాఘాతనన మొనర్చును. అట్టివి సంధీయమానములు కాగా స్ఫారఫలదర్శనములో పురుషకారము నేనని తల యెత్తును. కావున సంశయము తప్పనిసరి. తర్కానంతరము సంశయము పిమ్మట నిర్ణయ మన్న ప్రక్రియాక్రమమె సముచితతరము. "తథా హి." పురుషకారశీలురె శ్లాఘాపాత్రులు. వారు ప్రాణసందేహ మున్నను నానాస్వభావాత్మకులై యాపదల తరింతురు. సంభావనా సముపేతు లగుదురు. అది యాశ్చర్యకారి యగును. కొంత ప్రయత్నోపనిపాతము కలుగ వచ్చును. విధురప్రయత్నతయు నుండవచ్చును. అయినను పురుషకార సముద్యతుడు తన యత్నము మానడు. తుదకు నాశము సైతము విజిగీషాగర్భముగనె భావించి తన యత్నము సాగించును. అట్టివాని యాశయానురోధముననె ఫలప్రాప్తి నియత మని నియతాప్తిని నిశ్చయించుచున్నారు. "శ్రేయాంసి బహువిఘ్నాని" యని పురుషకారశీలి భావించును. "నేను విఘ్నముల తొలగించు కొందు" నని సాభిమానముగ ప్రయత్నించును. తన యుద్యోగసూత్రమును సహస్రగుణము చేయును. చూడుడు! రత్నావళిలో సాగరికా బంధనమున గూడ మహామాత్యు డొనరించిన యైంద్రజాలిక వృత్త మంతయు సునిపుణముగా సునిబద్ధ మయినది.

కొంద రవమర్శమును విఘ్న మని యనుకొనిరి. గర్భనిర్భిన్నబీజార్థ మనుచోట వ్యాఖ్యానమున "బీజము= బీజఫలము, అర్థము= నివృత్తి" అనిరి. కాగా గర్భసంధిలో స్ఫుటమై ముఖము చూపిన

బీజఫలమునకు నివృత్తియు నచట సంపాదితము కావలెను. అప్పుడు ఫలప్రసూతి నిర్విఘ్న మగును. సప్రాణ మగును. ఆ బీజఫలనివృత్తి యనేకవిధముల గలుగును. ఒకచో క్రోధమున నివృత్త మగును. ఒకచో లోభనిమిత్తమున గలుగును. మరియొకచోట వ్యసనమునను, స్థలాంతరమున శాపాది నిమిత్తమునను ఫలనివృత్తి కలుగును. "విలోభనకృతో౽థవా, క్రోధవ్యసనజో వాపి" "అపి" శబ్దమున విఘ్న నిమిత్తాంతరముల గుర్తింప వలెను. అన్నియు ప్రతిపద శక్యనిర్దేశ ములు కావు కదా! వాని సర్వసంగ్రహ 'మపి' గ్రాహ్యము. రత్నా వలిలో నవమర్శ మిట్లు సంగత మయినది. ఇది చతుర్థాంకము లోని విషయము. వాసవదత్త సాగరికను కారాగారములో నుంచినది. అప్పుడు రాజిట్లు చింతించును. "సాగరికను కంఠమున కౌగిలించుకొని యప్పు డట్లయితిని. ఇప్పు డామె విలుప్త. నా తనువు సాగరికా వస్థను భావించి యెట్లో సమాశ్వాసము పొందుచున్నది." ఇందు సాగరికాశ్లేష విఘ్నమున వాసవదత్తాక్రోధము నిమిత్తము. తాపస వత్సరాజములో లోభము నిమిత్త మయినది. ఇట్లె యితరము లం దితరములు సుగ్రహములు అని.

ఈ విఘ్నవాదమును కొందరు సహింపరు. రూపకము లం దట్లు సమన్వయమును క్షమింపరు. తాపసవత్సరాజములో లోభనిమిత్త ముగా సమన్వయము సహృదయసమ్మతము కాదు. వాసవదత్తా ప్రాప్తిలోభము ప్రకృతఫలమున విఘ్నకారి కాదు. ఈ సమన్వయ మును సంభావింపుడు. వత్సరాజు పద్మావతిని పరిణయ మాడినాడు. కాని యింకను వాసవదత్త లభింప లేదని ముమూర్షువై మరణాధ్యవ సాయమున నున్నాడు. అప్పుడు మంత్రుల రాజ్యప్రాప్తి విలోభ మె నిమిత్త మనుట సముచితము.

వ్యసన మమర్ష నిమిత్తముగా నుండుట శాకుంతలనాటకమున నున్నది. ఇట్లే యనేకము లున్నవి. విద్యాప్రభావము నిమిత్త మగును. దైవము సమయనియమమును నిమిత్తముగ నుండును. విక్రమోర్వ శీయములో పుత్రుని వదన మవలోకించి నప్పటి నుండి యూర్వశి స్వర్గగమన నిశ్చయమున నుండుటలో సమయపాలనమె నిమిత్తము.

ఈ విమర్శవిషయమున మరికొందరి మరియొక విమర్శ యున్నది. వీరు విమర్శపద మావృత్తి చేసిరి. ఇక నిష్టార్థసిద్ధి కిట్లనిరి. గర్భనిర్భిన్న మయిన బీజార్థఫలము విమర్శరూప కథావయవమున నుండగా నచట విమర్శాదులె కారణము లగును. విమర్శాత్మక కథావయవములో విమర్శకారణముగా గర్భనిర్భిన్న మయిన బీజార్థ ఫల ముండునని భావము. ఈ వ్యాఖ్యానమున దోష మున్నది. విదూర కారణసంపాతాత్మకత యనునది యీ విమర్శసంధి ముఖ్య రూపము. ఆ రూప మీ వ్యాఖ్యానమున నస్పష్టమె యగును.

మరొక రిట్లందురు. లాభయోగ్యత్వము, నాశావస్థ, అన్వేష ణావస్థ యనునవి యథారుచి యుండును. అట్లు గర్భసంధిలో నిరూ పితము లగును. ఈ విమర్శసంధిలో గూడ యథారుచి నిబంధింప వలెను. లాభాత్మక మయిన ప్రాప్త్యవస్థ ప్రతిముఖముననె సుబద్ధ మయినచో నాశాన్వేషణములు రెండును గర్భసంధి యం దుండును. ఒకప్పు డవమర్శమున నాశావస్థ యున్నచో గర్భమున నన్వేషణమె యుండును. గర్భములో నాశాన్వేషణములె యున్నచో నవమర్శ ములో విచారము నిబంధింప వలెను. "నా కిది ప్రాప్తప్రాయమె యయిన నపహృత మయిన దేమి? నే నిం దేమేని విగుణోపాయ మనుష్ఠించితినా? నా కిది ప్రాప్తియోగ్యమె కదా!" ఇట్టి విచారణ మవమర్శములో నుండుట సముచితము. *** "అవమర్శ మనుట యన్వేషణభూమి. అది యవమృష్టి" అని యుద్భటుడు వ్యాఖ్యా నించుట లక్ష్యవిరుద్ధముగా నున్నది. యుక్తివిరుద్ధము నగును. ప్రారం భాద్యవస్థలను పూర్వము నిరూపించితిమి. ఆ పంచకమున నొక క్రమ నియమ మున్నది. తత్సమర్థన ప్రస్తావ మందలి యుక్తి. ఉద్భట వ్యాఖ్య యీ యుక్తి ననుసరింపదు. ఇట్టి విరుద్ధ మెట్లు స్వీకార్యము? దీని నటుంచెదము. "ఆస్తాం."

శ్రీశంకుకు డిం కొకటి యనెను. "ఇది యంతయు విఫల క్రియ. నన్నెవడో విలోభపెట్టి యిందు ప్రవర్తింప జేసినాడు." ఇట్లు కర్త విమృశించు నేని యది విలోభనకృత విమర్శము. క్రోధమున వ్యసనమున గర్భనిర్భిన్న ఫలము వ్యాపద్యమాన మగునపుడు ఫలవ్యా

పత్తి విషయకముగా కర్త విచార మొనరించినచో నది క్రోధవ్యసనజ విమర్శ యని భావింప వచ్చును. అంతట విమర్శనస్వభావమె విమర్శము. ఇట్లింతగా కార్యవినిపాత మున్నను అనంతరము నిర్వహణ సంధిలో నిబధ్యమానాద్భుతరసమునకు పరిపోషకముగనె యుండును'' అని. ఇట్లను శంకకులు వే రొకటియు ననవలెను. ''విచారము కేవలము విమర్శయందే కాదు. అది సంధు లన్నిట ననుయాయి. ఈ స్థలమున గూడ నది పూర్వసంప్రాప్తమె. అయిన నిచట పృథగ్విమర్శ యుండును గావున విమర్శసంధిని విమర్శనస్వభావ మంటిమి'' అని. ఎందరెందరో విచారము విమర్శించిరి. ''విచారము వ్యాపత్తి విషయ'' మని యొకరని మా సరణిలోనికె వచ్చిరి. ఇట్టివాని వ్యాఖ్యానించి చెప్పు టేల? విలోభనకృతోదాహరణము వ్యాపత్తి విమర్శ కాదని సర్వ నుపమంజసముగా యథారుచి ప్రకల్పించు కొను వారి కల్పనాప్రసవము లేల? ''అలం''.

గర్భసంధిలో సముద్భేదము పొందిన బీజాంశఫలమును పరామర్శ మొనరించుట విమర్శసంధి యగును. ఇది విలోభనమున క్రోధమున వ్యసనమున నింక నితరమున ననుసంధానము కల దగును. ఇట్లు విమర్శ భావసారము గుర్తించి నిర్వహణ మందు కొనవచ్చును.

౫. నిర్వహణసంధి. బీజవికారావస్థా చతుష్టయముతో గూడుకొనిన ముఖ ప్రతిముఖ గర్భ విమర్శ లనెడు నాలుగు సంధుల నానాభావసముత్కర్ష కల యర్థముల సమాహార ముండుట నిర్వహణ సంధి యగునని ముఖతాత్పర్యము. ముఖాది చతుస్సంధులకు సంబంధించిన ప్రారంభాద్యర్థములు ప్రసిద్ధములు. అవి క్రమముగా బీజవికారము లనదగిన యవస్థాచతుష్టయ యోగము పొంది యుత్పత్తి యుద్ఘాటన ముచ్ఛేదము గర్భనిర్భేదస్వరూపము కల వగును. అట్టివవి సుఖదుఃఖాత్మకము లయిన హాస శోకక్రోధాది రూపముగా నానావిధము లయిన భావముల సంబంధము పొందుచున్నవి. పొంది భావోత్తరము లగు చున్నవి. అట్టి భావము లన్నియు చమత్కారాస్పదము లగుట వలన ముఖాద్యర్థములు సముత్కర్షము పొందును. అట్టివాని సమానయనము నిర్వహణసంధి. సమానయన మనుట

యర్థరాశిలో సమానీతము లగుట, ఫలనిష్పత్తిలో సమాయోజితము లగుట, ఫలయోగావస్థావ్యాప్తము లగుట యని భావము. కొందరు అవస్థాపంచక నిర్వహణములోని సంధు లన్నియు పృథక్సత్త ననుసరించి యోజితము లగునని యనుట కిష్టపడుదురు. కొందఱకు సంధిలో సంధ్యంతరానుప్రవేశ మభీష్టము. అయినను ప్రాగవస్థ యేకోత్తరావస్థాస్వరూపమున పరిణమించి యుండుటలో హేతువాలోచింపరు. ఆ యవస్థలన్నియు కార్యాత్మకము లగు నందురు. ఇట్టి వీరులకు సాంఖ్యదర్శనము తచ్ఛాయాశ్రయణము సమ్మత మయినందున నొక యవస్థ ఫలసంబధ సంగమనమునకు తగిన యుపకరణసామగ్రి పొందినదై తదేకభావమున నుండు అవస్థాంతరముల కన్నింటికిని ఫలసంగమనము సముచిత మనియె భావించు చున్నారు.

మరి కొంద రీ విషయమున నిట్లు వ్యాఖ్యానించు చున్నారు. ముఖసంధిలోని యర్థోపాయము లన్నియు ప్రధానములు. వాని నవలంబించియె యితరము లుండును. ముఖాద్యములు= ముఖసంధిలో ప్రధానభూతములు. అవి యవలంబ్యమానములు కావున మహౌజసములు. అవియె ఫలసంపత్తిలో సాధకములుగా నుండును. అట్టి వానికి ఫలసంగతిచే సమానయన ముండుట నిర్వహణసంధి యగును. "ముఖాద్యానాం మహౌజసాం" అని వారి పాఠనిశ్చయము. సుఖప్రాప్తి ఫలస్వరూపమున నుండు నప్పుడు ప్రారంభాదు లన్నియు రతిహాసాది బాహుల్యముతో నుండుటయు, దుఃఖహాని ఫలముగా నుండు నపుడు ప్రారంభాదులు క్రోధశోకాది దుఃఖాత్మక భావ బాహుల్య ముండుటయు రూపకరచనా ప్రక్రియ యందురు. ఆ యా భావముల బాహుల్యము సముచిత స్వోచిత వ్యభిచారిభావ సహితముగనె యుండును. రత్నావళిలో దీని యుదాహరణము సంగతము చేయవచ్చును. ఇంద్రజాలిక ప్రవేశము మొదలు సమాప్తిపర్యంత మిట్టి భావమున నిర్వహణసంధి యగును. ఈ సంధ్యాదుల యవస్థారీతి నాయకముఖమున తదమాత్యముఖమున తత్పరివారముఖమున నాయికాదిముఖమున గూడ నుండ వచ్చును. ఏకముఖముననె నియోజన ముండ నవసరము లేదు. ఈ విషయ మిదివరలో విస్తృతమె యయినను ప్రసంగవశమున పునరుపపాదిత మయినది.

ప్రయోక్తలు నాటకము లందీ సంధులను సావధానముగా కూర్పవలెను. కేవలనాటకమునకే యివి యుండు ననుట కాదు. ప్రకరణమున కీ సంధు లుండును. మిగులు వానికి నివి యుండును. కాని కొంత విశేష మున్నది.

౪౯౨. డిమః సమవకారశ్చ చతుస్సంధీ ప్రకీర్తితౌ
న తయోరవమర్శస్తు కర్తవ్యః కవిభిః సదా
౪౯౩. వ్యాయోగేహామృగౌ చాపి సదా కార్యౌ త్రిసంధికౌ
గర్భావమర్శౌ న స్యాతాం తయోర్వృత్తిశ్చ కైశికీ
౪౯౪. ద్విసంధి తు ప్రహసనం వీథ్యంకో భాణ ఏవ చ
ముఖనిర్వహణే తత్ర కర్తవ్యే కవిభిః సదా

డిమము సమవకార మనువానిలో నాలుగు సంధులే యుండును. వానిలో నవమర్శసంధిని కవులు కూర్పరాదు. అచట విమర్శసంధి కూర్చుట శక్యము కాదు. వ్యాయోగము ఈహామృగము మూడు సంధులతో నుండును. గర్భావమర్శము లుండవు. వానిలో కైశికీ వృత్తి యుండును. ప్రహసనము, వీథి, అంకము, భాణము రెండు సంధులతో నుండును. వానిలో ముఖసంధి నిర్వహణసంధులను కవులు కూర్పవలెను. వీథీ భాణ ప్రహసనములు కైశికీవృత్తి రహితముగా నుండవలెను. దశరూపకములం దీ విధముగా సంధులను ప్రయోక్తలు గ్రథింప వలెను. ఇతివృత్త శరీరారంభము సంధిపంచకాత్మకముగా నుండగా నీ నిరూపించిన వినియోగ ప్రకారమున సంధు లుండుటచే దశరూపకభేదము కలిగిన దని భావింప వలదు. లక్ష్యభేదముననె దశరూపభేదము ప్రసిద్ధ మయినది. ఇదియె యుక్తము. ఆవశ్యకమును. డిమ సమవకారములు నాల్గు సంధులతో నుండునవి, వాని యందు భేదము కుదురక పోవలెను. నాటక ప్రకరణాదులందును సంధికృత మయిన భేదము కుదురదు. ఈ చెప్పిన సంధుల కన్నిటికిని "అంగకల్ప" మిక తెలియవలసి యున్నది. అంగముల కల్పము కల్పనాప్రకార ముండుట యితివృత్తమున కుపకరించును.

౪౯౫. సంధీనాం యాని వృత్తాని ప్రదేశేష్వనుపూర్వశః
స్వసంపద్గుణయుక్తాని తాన్యంగాన్యుపధారయేత్.

అంగముల సామాన్యలక్షణము ప్రయోజనముఖముగ దర్శింప వలెను. అర్థభాగరాశి సంధి యని నిరూపితము. సంధులకు సంబంధింప దగిన సంవిధాన యోగ్యము లగు వృత్తఖండములు కొన్ని యుండును. వాని నాదిమధ్యాంత భాగ ప్రదేశములం దనుక్రమమున స్వ సంపద్గుణ యుక్తము లగునట్లు నిరూపింప వలెను. వీని క్రమ మను నది ముఖ్యప్రయోజన సంపాదనమున కగు బలముతో గూడి యుండును. ప్రయోజనమునకు దగిన బలసంపత్తితో నుండుటయె సముచితము. లక్షణ నిరూపణ మున్నదికదా! యని తత్ప్రసంగ పరికల్పిత మయిన క్రమమున కూర్చుట తగదు. ఇట్టి యీ యంగములు ప్రదేశప్రవర్తనమున రమణీయము లగును. ఇవి స్వసంపద్గుణ యుక్తము లగుట వివక్షితము. అంగములగు నివి తమ యంగి యగు సంధిసంపత్తిలో నంగభావము మీరి యుండరాదు. సముచిత సంబంధ సంపాదకములై యుండ వలెను. అప్పుడే యవి యంగము లగునని గ్రహింప వలెను. స్వసంపద్గుణ యుక్తతను కొంద రిట్లు వ్యాఖ్యానించిరి. "స్వసంపదలు బీజోత్పత్త్యుద్ఘాటనాదికములు. గుణములు శబ్దార్థవైచిత్ర్యములు" రూపకములం దనుసంహితము లగు సంధ్యంగములు బీజోత్పత్తి బీజసముద్ఘాటనాదికముల కనుకూలములై శబ్దార్థవైచిత్ర్య సహితములై యుండవలయు నని వారి భావము. అంగములకు సంబంధించిన సంపత్తి గుణములతో కూడి యుండుటయు స్వసంపద్గుణయుక్తత యని భావింప వచ్చును.

ప్ర యో జ న ష ట్క ము

౪౯౬. ఇష్టస్యార్థస్య రచనా వృత్తాంతస్యానుపక్షయః
రాగప్రాప్తిః ప్రయోగస్య గుహ్యానాం చైవ గూహనం

౪౯౭. ఆశ్చర్యవదభిఖ్యానం ప్రకాశ్యానాం ప్రకాశనం
అంగానాం షడ్విధం హ్యేతత్ దృష్టం శాస్త్రేప్రయోజనం

సంధ్యంగసంఘటనమున శాస్త్రదృష్ట మగు ప్రయోజన మారు విధముల నున్నది.

౧. ఇష్టార్థ రచనము. ఇష్టార్థ మభీష్ట మయిన ప్రయోజనము. అది రసాస్వాదకారి. తాదృశప్రయోజనమును విస్తరింప

జేయుట ప్రథమప్రయోజనము. ఏ యంగ మెట్లుపకరించునదియు తల్లక్షణమున నభివ్యక్తము కా గలదు.

౨. వృత్తాంతానుపక్షయము. ఆరంభించిన వృత్తాంతము విస్తృత మగునట్లు పరిశీలనము. వస్తు వుపక్షీణము కాక క్రమముగా స్ఫుట మగుట ప్రయోజనానుకూల మగుట యంగాంగిభావప్రవణ మగుట మొదలగునవి యీ ప్రయోజనరూపములు. వస్తుస్ఫుటత్వ మావశ్యకము. కాక శలాకాకల్పముగా నుపక్షీణమై యుండరాదు. ఈ వృత్తాంతానుపక్షయాత్మక ప్రయోజనము సర్వసాధారణము.

౩. ప్రయోగరాగప్రాప్తి. ప్రయోగ మభినయాత్మకము. అది యితివృత్తానుబంధి. దానిని స్వయముగా గాని పరంపరగా గాని వ్యుత్పత్త్యవస్థాయోగమున రంజనయోగ్య మగునట్లు పరిశీలింప వలెను. ప్రయోగమున కిట్టి యోగ్యతాలాభమె రాగప్రాప్తి.

౪. గుహ్యగూహనము. దీనినె గోప్యగోపన మందురు. ఇతివృత్తము నం దన్ని ఖండములు ప్రకాశ్యములు కావు. సంఛాద నీయములు కొన్ని యుండును. సంఛాదనీయార్థ సంఛాదన మావశ్యకము. పౌనరుక్త్యాద్యభ్యాసములందు గుహ్యగోపన మున్న విధముగా నిందును గొన్ని యంగములు గుహ్యాంగగూహన మొనర్ప గలవు. దానిచే నవి యభ్యాహ్యాసారములై సహృదయుల కరుంతుదములు కావు.

౫. ఆశ్చర్యవదభిఖ్యానము. అభిఖ్యాన మితివృత్తము. పునః పునః శ్రుతమగుట చేతనే యితివృత్త మాశ్చర్యకారి యగుట కాదు. సంధ్యంగ సంయోజనమున నపూర్వత వహించి యితివృత్త మాశ్చర్యకారి యగును. ఇట్లు ఆశ్చర్యాభిఖ్యాన మొక ప్రయోజనము.

౬. ప్రకాశ్యార్థప్రకాశనము. రంగప్రయోగ యోగ్యమై ప్రకాశ్యాత్మక మగు వస్తువు వ్యుత్పత్తి నాధానించునదై సాతిశయ ముగ నుపయోగింప వచ్చును, అందునకె యది ప్రకాశ్యము. ప్రకాశ్య ప్రకాశనము విస్తరణము, సంధ్యంగసాధ్య మగును.

ఈ ప్రయోజనషట్కములో మొదటి ప్రయోజనము చమత్కారకృతము. స్మృతిదృష్ట మయినను ప్రత్యక్షవిశేషసిద్ధ మగును. అది సంధ్యోపాసనాదికము వలె నదృష్టసిద్ధము కాదు. పూర్వరంగాంగముల వలె నుభయరూపమును కాదు. ఇది యంతయు శాస్త్రదృష్ట ప్రయోజనము. ఇచట శాస్త్ర మనునది నాట్యాత్మక మయిన వేదము. నాట్యవేదమున నిట్లు ప్రయోజన మున్నదని భావము. ఈ ప్రయోజనముల కన్నిటికి నంగలక్షణము లం దుదాహరణ సమన్వయము లవభాసింప గలవు.

సంధ్యంగములు — అంగప్రయోగావశ్యకత

౯౮ అంగహీనో నరో యద్వన్నైవారంభక్షమో భవేత్
అంగహీనం తథా కావ్యం న ప్రయోగక్షమం భవేత్

౯౯ ఉదాత్తమపి యత్కావ్యం స్యాదంగైః పరివర్జితం
హీనత్వాద్ధి ప్రయోగస్య న సతాం రంజయేన్మనః

౧౦౦ కావ్యం యదపి హీనార్థం సమ్యగంగైః సమన్వితం
దీప్తత్వాత్తు ప్రయోగస్య శోభామేతి న సంశయః

అంగహీన నరుడు కార్యారంభసమర్థుడు కా జాలడు. అంగహీనకావ్యము ప్రయోగక్షమము కాదు. సంధ్యంగసంఘటనము లేక పోయినచో ప్రయోజనము సంపన్నము కాదు. సంపన్న దృష్ట ప్రయోజన మేని ప్రచ్యుతము కావచ్చును. కావ్య ముదాత్తమయినను సంధ్యంగరహిత మయినచో ప్రయోగహీన మగుట వలన సచేతసుల చేతముల రంజింప జేయజాలదు. కావ్యలక్షణములు కలిగి గుణాలంకృతి యుక్తమయినచో కావ్య ముదాత్త మగును. అట్టిదయిన నంగశూన్య మగుట ప్రయోగహీనమై యయుక్త మగును. అట్టిది సన్మనోరంజన మొనరింప దనుటలో నిది భావము. పరోపకార ప్రవృత్తు లయిన సత్కవులు నటులు సాధుప్రాయులు సామాజికులు నున్నారు. వారల కిది మనోరంజకము కాదు. వా రసంధిక మభినందింపరు. ఏదేని కావ్య మొకప్పుడు హీనార్థము కా వచ్చును. అయిన నదియు సంధ్యంగముల సమ్యక్సమన్వయము కలదయినచో ప్రయోగము దీప్త మగును గావున శోభాసంపాదక మగును. ప్రహస

స్ప్రాయముగా నుండు వానిలోని కథాఖ్యాయికాదులు స్వల్పప్రయోజనముతో నుండును గావున హీనార్థ మందురు. అట్టిచో గూడ సంగ్రయుక్తి ప్రయోజకమై రంజనాతిశయ మాధానించును. వ్యుత్పత్త్యతిశయమును గూర్చును. కావున నంతట సంధిప్రదేశము లందు యథాయోగము యథారసము కవి సంధ్యంగములను కూర్ప వలెను. సంధ్యంగము లన్నియు సంధులందలి విశేషములు. ఈ యంగము లర్థయోగమున సంహితములై ప్రయోజనావహము లగును. ఇక సంధ్యంగముల సంఖ్యానింతుము.

౧. ముఖసంధి యంగములు. ౧౨

ఉపక్షేపము	పరికరము	పరిన్యాసము
విలోభనము	యుక్తి	ప్రాప్తి
సమాధానము	విధానము	పరిభావన
ఉద్భేదము	కరణము	భేదము

౨. ప్రతిముఖసంధి యంగములు ౧౩

విలాసము	పరిసర్పము	విధూతము
తాపనము	నర్మ	నర్మద్యుతి
ప్రగయణము	నిరోధము	పర్యుపాసనము
పుష్పము	వజ్రము	ఉపన్యాసము
వర్ణసంహారము		

3. గర్భసంధి యంగములు. ౧3

అభూతాహరణము	మార్గము	రూపము
ఉదాహరణము	క్రమము	సంగ్రహము
అనుమానము	ప్రార్థన-ఆక్షిప్తి	తోటకము
అధిబలము	ఉద్వేగము	విద్రవము

४. విమర్శసంధి యంగములు ౧౨

	అపవాదము	సంఫేటము
శక్తి	వ్యవసాయము	ప్రసంగము

ద్యుతి	ఖేదము	నిషేధనము
విరోధనము	ఆదానము	ఛాదనము
ప్రరోచన		

౫. నిర్వహణసంధి యంగములు. ౧౪

సంధి	నిరోధము	గ్రథనము
నిర్ణయము	పరిభాషణము	ద్యుతి
ప్రసాదము	ఆనందము	సమయము
ఉపగూహనము	భాషణము	పూర్వవాక్యము
కావ్యసంహారము	ప్రశస్తి	

ముఖసంధిలో పండ్రెండు. ప్రతిముఖ గర్భము లందు పదమూడు. అవమర్శము నందు పండ్రెండు, నిర్వహణమున పదునాలుగు మొత్త మంగము లరువది నాలుగు నియతములై యున్నవి. ఈ సంధ్యంగ సంభావనములో కొందరి మనన మీ విధముగ నున్నది. ఇందలి యవస్థ లన్నిటి యందును ఉపక్రమము ఉపసంహారము మధ్య మని స్థానభేద త్రయ మున్నది. ఉపక్రమాదిత్రికమునందు సూక్ష్మముగా నవస్థాపంచక ముండ వలెను. కాగా పదునైదు దశలు క్రమముగా సంభవింప గలవు. చివరి దశ దశలకు మొదటి పంచ దశ లంగ ములుగా వర్ణితములు కా వలెను. అప్పు డా పది దశ లం దంగి బుద్ధి యుదయించును. నిర్వహణసంధిలో పదునాలు గంగములు ఫల యోగ బలమున నన్నియు నుపపాదితము లగును. ఇతరము లయిన ముఖాదిసంధులలో గొన్ని యంగములు లీసీకృతము లగును. పం డ్రెండు భేదములతో నున్న యంగము లచట నుపపన్నములు కాక పోవచ్చును. అని

ఇట్లు భావభావనము సముచితము కాదు. ఇట్లె యయిన నీ క్రమమె యంతట నుండవలయును. ప్రయోజన శంకా పట్క మిట్లు లేదు. ప్రయోజనపట్క మంతయు నసంగతము కావలసి వచ్చును. ఇట్లు నిబంధన సంభావనమున వృత్తాంతానుపక్షయ మనునది యొక్క టియె ప్రయోజన మగును. బీజకరణమున గూడ నియమ నిదాన మనుపపన్నము కాక పోగా రెండు సంధులలో ద్వాదశాంగ నియమ

నము రెండు సంధులలో త్రయోదశాంగ నియమనము కుదురనిదై యాకస్మికపాతిత మయిన విభాగమె యగును. "ఆస్తా మిదం".

బీజార్థసంపాదనమున నీ సంధ్యంగములు సమ్యక్సిద్ధికరములు. కావ్యార్థములను సముచితముగ విభాగించుకొని కవులు వీనిని నిరూపించవలెను. వీని కిక యథాక్రమము లక్షణకథన మావశ్యకము. లక్షణకథనము నందె క్రమవివక్ష కలదు కాని వాని నిబంధనమున క్రమ వివక్ష లేదు. ఉద్భటప్రభృతులు సంధులలో నంగముల ఘటనమున క్రమనియమ మభిమానించి పలికిరి. వారి వచనము యుక్త్యాగమ విరుద్ధము. "తథాహి;" ముఖసంధిలో నయిదవ యంగము "యుక్తి" యున్నది. "సంప్రధారణ మర్థానాం యుక్తిరిత్యభిధీయతే" యని తల్లక్షణము. అర్థ సంప్రధారణాత్మక మగునది సంధులలో నంతట నిబంధనయోగ్యము. నివేశ్యము కూర్చి నప్పు డిది సప్రయోజనమె యగును. యుక్తి ఘటించి నప్పుడు ప్రతీతి వ్యుత్పత్తి క్షతి యేమియు గలుగదు. ఒక్కొక సంధికి గొన్ని నియతములె. అయిన నితరములలో నవి యుండరానివి కావు. ఆ యా సంధులలో నవి యవశ్యంభావు లని ఖ్యాపనము చేయుటయె వాని భావము. ముఖ సంధిలో యుక్తి యవశ్య ముండును. సంధ్యంతరాలము లిట్టివి కావు. వాని స్వరూపము విశదము కా గలదు. కొన్ని కొన్ని సంధ్యంగ ములు స్వరూపబలముననె ప్రతినియతములు కా గలవు. ఉపక్షేప మనునది మొదటి ముఖసంధి యందె యుండ వలయును. వస్తు వుపక్షిప్త మయినప్పుడె యేమేని శక్యక్రియ మగును. అనుపక్షిప్త మయి నచో నేమియు జేయ వలను పడదు. చతుష్షష్ట్యంగ సంయుత మని యనుట సంధిసంభవము చెప్పుటయె కాని నియమము కాదు. యథా సంధి నిబంధనమె యుక్తము. ఆ యా సంధుల యౌచిత్యానుసార మున నే యే యంగములు సంగతము లగునో వాని నిబంధనము యుక్త మగును. ఇది యంతయు మే మభిధానించిన నీతిపథోపదేశి.

శరీర సంధిబంధములం దంగనియమ మున్నది. ఇందేల లే దని కొందరు శంకింతురు కాబోలు! శరీరమున నంగనియమ మనునది యొక వ్యవస్థ. అది సర్వాత్మనా సంభవధర్మము కాదు. కొందరకు

కొన్ని యుండ వచ్చును. కొన్ని యుండక పోవచ్చును. వ్యవస్థాత్మక మయిన నియమ మిందును గలదు. శాఖాదులు వృక్షావయవములు. శాఖలు స్కంధమున నుండును. మధ్యలో నుండును. పైపై నుండును. వృక్షాదులలో వలె శరీరము నందు వలె నుపక్షేపాదులచే నవయవవికల్పముగా సంధి సమారబ్ధము కాదు. ఉపక్షిప్తార్థము విస్తృతము కాగా గోచరము కావలసిన యుపాయాదుల సంప్రధారణ ముండును. అదియె యుపక్షేప పరికర పరిన్యాస విలోభన హేతు వగును. కేవలము తావన్మాత్ర మల్లె సంభవించు ననుట యుక్తము కాదు. దీని యనంతర మిది యను నియమము ముని కభిమతముగ గన్పట్టదు. సంధ్యంతరములు సామాదులు, లాస్యాంగములు గేయ పదాదులు నిరూపించు నాట్యవేద ముని సంధ్యంగములకు క్రమమును వివక్షించుట లేదు. క్రమమునే తలచినచో సంధ్యంతరములకు లాస్యాంగములకు నివేశస్థలమె యుండదు. సంధిపంచకమయ మగు రూపకము క్రమనియతము కాగా సంధియు తదంగసంహారమున భావితమె యగును. ఇక నీ సామాది గేయపదాదుల కవకాశమేది? సంధ్యంగములను క్రమముగా ప్రయోగింప వలెనని భరతభారతి యేదియు లేదు. అట్టి యంతటి మాటయే కలదో! అది న్యాయోపేత మగును. అన్యథాయోజితమె యగును. ఉద్దేశక్రమమె నిబంధనక్రమ మని యనము. లక్షణము లలంకారములు గుణములు వీథ్యంగములు సంధ్యంతరములు లాస్యాంగములు వృత్తులు తదంగము లిందు దృష్టాంతము కానోపవు. ఈ యంశ మంతయు ప్రత్యేకముగా లక్షణమున స్ఫుటము కాగలదు.

ముఖసంధ్యంగములు

౫౦౧ కావ్యార్థస్య సముత్పత్తిరుపక్షేప ఇతి స్మృతః
యదుత్పన్నార్థబాహుల్యం జ్ఞేయః పరికరస్తు సః

౫౦౨ తన్నిష్పత్తిః పరిన్యాసో విజ్ఞేయః కవిభిస్సదా
గుణనిర్వర్ణనం చైవ విలోభనమితి స్మృతం

౫౦౩ సంప్రధారణమర్థానాం యుక్తిరిత్యభిధీయతే
సుఖార్థస్యాభిగమనం ప్రాప్తిరిత్యభిసంజ్ఞితా

౫౦౪ బీజార్థస్యోపగమనం సమాధానమితి స్మృతం
సుఖదుఃఖకృతో యోఽర్థస్తద్విధానమితి స్మృతం
౫౦౫ కుతూహలోత్తరావేగో విజ్ఞేయా పరిభావనా
బీజార్థస్య ప్రరోహో యః స ఉద్భేద ఇతి స్మృతః
౫౦౬ ప్రకృతార్థసమారంభః కరణం నామ తద్భవేత్
సంఘాతభేదనార్థో యః స భేద ఇతి కీర్తితః

ప్రస్తావన యనునది రూపకాంగము కాదు. అది నటవృత్త వ్యాప్తము. ఇతివృత్తమున కందు ప్రవేశము లేదు. ప్రస్తావనానంతరము మొదటగా సంధ్యంగసంబంధ ముండును. ప్రతిముఖసంధికి సంబంధించిన యంగముల లక్షణ మీ శ్లోకవర్గమున నున్నది.

౧. ఉపక్షేపము. కావ్యార్థసముత్పత్తి యుపక్షేపము. ఇతివృత్త శరీరాత్మక మయిన యభిధేయము ప్రధానరసమును కావ్యార్థ మగును. ఇట్టి కావ్యార్థమును ప్రయోజనపరమముగా సంక్షిప్తముగా సూచన మొనరించుట ఉపక్షిప్తము చేయుట ఉపక్షేప మగును. వేణీసంహారము నందు భీమసేనుని వచన మిందు సంగతము. "మా కన్ని విధముల విఘాత మాపాదించిన కౌరవులు సపరివారముగా స్వస్థు లగుట యుండునో!"

౨. పరికరము. పూర్వ ముపక్షిప్తమును కొంతగా విస్తరించుట పరికరము. అదియె యుత్పన్నార్థ బాహుల్యము. పూర్వ సముత్పన్నార్థమునకు కొంతగా బాహుల్యము నిరూపించుట పరికర మని తెలియ వచ్చును. వేణిలోనే భీముడు; "నాకు బాల్యమునుండి కురువులతో విరోధ మున్నది. అది విరూఢ మయినది. నేను సంధి పడను. సంధి విఘటింతును. ఏదీ! మీరు ఘటింపుడు? కుదుర నిత్తునేమో?" ఈ యర్థములో విస్తృతిసంభావనము సుకరము.

3. పరిన్యాసము. తన్నిష్పత్తి పరిన్యాస మని కవులు సదా గుర్తింప వలెను. పరికరమున కన్నను దీనిలో నిశ్చయాపత్తి యంతట హృదయమున నా యర్థమును విన్యసించును. పరితః=అంతటు న్యాస ముండుటచే పరిన్యాస మని సార్థకము. వేణిలో భీమవచన మిట్లున్నది. "గద త్రిప్పి సుయోధనుని తొడలు చూర్ణము చేసి

ఆ రక్తము పూసికొనిన చేతితో నీ కేశములు ముడి వేయుదును.''
భీమనిశ్చితము దీనిలో విశదము.

౪. వి లో భ న ము. గుణనిర్వర్ణనము విలోభనము. వస్తు వొకటి గుణయుక్త మని శ్లాఘాపాత్ర మగును. శ్లాఘయె విలోభన హేతువగుట విలోభన మయినది. విక్రమోర్వశిలో నిది సంగతము. ఊర్వశిని భావించి విక్రము డిట్లు భావించును. "ఈమె సృష్టిలో చంద్రుడు మదనుడు వసంతుడు ప్రజాపతి యయి యుండును. వేద జడుడు పురాణముని యీ మనోహర రూప మెట్లు నిర్మింప గలడు?'' ఇందు గుణవద్రూపశ్లాఘ యుక్తముగా విలోభన మయినది. ఈ యుపక్షేపాదులు నాలుగంగములు సామాన్యముగ ముఖసంధిలో నుండును. ఈ చెప్పిన పౌర్వాపర్యమునని యుండ నక్కఱ లేదు. వీని యం దానంతర్య నియమము లేదు. సామాది సంధ్యంతరములు మధ్యలో ననుప్రవేశము పొంద వచ్చును. కావ్యవృత్త ముపక్షీణము కాకుండ నట్టి నాలుగు సుఘటితములు కా వలెను. వీని కన్నిటి కిదియె ప్రయోజనము. ఇష్టార్థరచనయు పరికరప్రయోజనము కా దగును.

౫. యు క్తి. అర్థసంప్రధారణము యుక్తి. కార్యార్థముల పర్యాలోచనానంతర మొక నిశ్చయభావనము యుక్తి కా దగును. వేణిలో నిట్లున్నది. "ధర్మజసందేశమును మీరు సరిగా గుర్తింప లే'' దని సహదేవు డవగా నప్పుడు భీముడు "క్రోధమున శత్రుకులము నాశ మొనరించుట మీకు సిగ్గుగా నున్నదా? సభలో భార్యాకేశాకర్ష ణము సిగ్గుగ లేదా?'' ఇం దర్థనిశ్చయాత్మకయుక్తి యున్నది. ప్రకాశ్యప్రకాశనము కూడ నీ యుక్తిప్రయోజనముగా భావింప వలెను.

౬. ప్రాప్తి. సుఖార్థాభిగమనము ప్రాప్తి. సుఖహేతు వస్తు సంప్రాప్తి వర్ణిత మయినప్పుడు ప్రాప్తి నిశ్చయింప వలెను. వేణిలో; శ్రీకృష్ణుడు పాండవాభిమానమున నున్నాడని సుయోధనుడు బంధిం చుట కుద్యమించినా డను వార్త రాగా ధర్మజుడు భీముని చూడ

దలచుట ప్రాప్తి యయినది. ఈ యర్థము సంధి విఘటనమున భీముని చేతఃసుఖద మయినది.

౭. సమాధానము. బీజార్థోపగమనము. ప్రధాననాయకానుగతముగా బీజార్థము సమాహిత మయినప్పుడు సమాధానము కాదగును. వేణిలో, యాధిష్ఠిరక్రోధజ్యోతి విజృంభించుచున్న దనుటలో ప్రధాననాయకు డయిన ధర్మజు నందు బీజార్థ మనుసంహిత మయినందున సమాధానసమన్వయ మూహించునది.

౮. విధానము. సుఖదుఃఖకృత మయిన యర్థసంవిధానము విధానము. సుఖదుఃఖములు వ్యామిశ్రములై యభిహితము లయినచో విధాన మగును. వేణిలో, భీముడు ద్రౌపదిమాటలలో విధాన మున్నది. "పాంచాలి! కురుకుల క్షయమున కిదిగో బయలుదేరుదునా?" నాథ! అసురసంహారమున కభిముఖు డయిన హరి మంగలము మీకు కలుగును గావుత.! అనపేక్షితశరీరులై సంచరింపకుడు. రిపుబలముల నప్రమత్తముగ సంచరింప వలెను కదా!" ఇందు ద్రౌపదీప్రహర్షము భయము వ్యామిశ్రముగా విహితమై విచిత్రతచే రసబంధుర మయినది. ఈ విధానమున ఇష్టార్థరచనము నిగూహ్యాగూహనము ప్రయోజనము. నాయికాచిత్తములో నిస్త్రింశభావము గోపనీయము. తన్నిగూహన మిందు సిద్ధము. యుక్తివలె నిదియు నితరములందు సంభవించును. ఇట్టి యన్యములం దభ్యూహింప వలెను.

౯. పరిభావన. కుతూహలోత్తరావేగము పరిభావన. కుతూహలము కౌతుకము. కౌతుకముతో గూడిన జిజ్ఞాసాతిశయమున వ్యామిశ్రిత మయిన యావేగము వర్ణిత మయినప్పుడు పరిభావన మగును. వేణిలో; ద్రౌపది సంగ్రామతూర్యనాదము వినినదై "ఏమిది ప్రలయాంతఘనగర్జితముగా సమరదుందుభి మ్రోగుచున్నదే." అనుటలో కుతూహలమిశ్ర మయిన యావేగ మున్నది. ఇట్లుండుటయె కుతూహలోత్తరావేగము.

౧౦. ఉద్భేదము. బీజార్థప్రరోహ ముద్భేదము. వేణిలో "నాథా! మీరు నన్ను సమాశ్వాసింప జేయవలయునుసుమా!" "పరి

భవ లజ్జా వ్యాకుల వదనుని అనిశ్శేషిత కౌరవ్యుని వృకోదరుని నీవు చూడవు” పరిభవము పో గొట్టి సుయోధనాదుల నశింపజేసి నేను నీ దగ్గరకు వచ్చి సమాశ్వాస మొనరింతు నన్న భావము కల పై పంక్తులలో బీజార్థ ప్రరోహ మూహ్యము. ఇది శత్రుక్షయారంభ మయిన బీజాంకురము. భూమిసంశ్లేషము బీజమున కనుకూల మయినట్లు బీజప్రరోహమున కిదియును స్థానానుగుణము. అందున నిది యుద్భేదాంగ మయినది.

౧౧. కరణము. ప్రకృతార్థసమారంభము కరణము. వేణిలో; “మన మిపుడు విక్రమానురూపముగా నాచరించుటకు బయల్వెడలుద” మని సహదేవు డనుటలో నిది యున్నది.

౧౨. భేదము. రంగమున ప్రవేశించిన పాత్రసంఘాతము నిజప్రయోజన ముపక్షేపించి నిష్క్రమణమునకై విడిపడుట భేద మను నంగము. వస్తూపాయాత్మక మయిన భేదము సంధ్యంతరము లందున్నది. ఇది యంకములం దంతర్గత మగును. పాత్రసంఘాత భేదనమునకై భేదము కీర్తిత మయిన దని లక్షణవాక్యార్థము వేణిలో మొదటి యంకాంతమున భీమవాక్యము “సంగ్రామసాగరములో సంచరించుటకు పాండుపుత్రులు పండితులె” యనుభావము కల పద్యము భేదోదాహరణము కా గలదు. ఇవి ముఖాంగములు ఇటుపై ప్రతిముఖాంగములు నిరూపితము లగును. ప్రతిముఖాంగములుగా నిర్దిష్టము లయిన యంగముల నుద్దేశక్రమమున లక్షణము నిరూపించెదము.

ప్రతిముఖసంధ్యంగములు.

౫౦౭. సమీహా రతిభోగార్థా విలాస ఇతి సంజ్ఞితః
దృష్టనష్టానుసరణం పరిసర్ప ఇతి స్మృతః
౫౦౮. కృతస్యానునయస్యాదౌ విధూతం హ్యపరిగ్రహః
అపాయదర్శనం యత్తు తాపనం నామ తద్భవేత్
౫౦౯. క్రీడార్థం విహితం యత్తు హాస్యం నర్మేతి తత్స్మృతం
దోషప్రచ్ఛాదనార్థం తు హాస్యం నర్మద్యుతిః స్మృతా
౫౧౦. ఉత్తరోత్తరవాక్యం తు భవేత్ప్రగయణం పునః
యా తు వ్యసనసంప్రాప్తిః స నిరోధః ప్రకీర్తితః

౫౧౧. కృద్ధస్యానునయో .. యస్తు భవేత్తత్పర్యుపాసనం
విశేషవచనం యత్తు తత్పుష్పమితి సంజ్ఞితం
౫౧౨. ప్రత్యక్షరూక్షం యద్వాక్యం వజ్రం తదభిధీయతే
ఉపపత్తికృతో యోర్థ ఉపన్యాసశ్చ స స్మృతః
౫౧౩. చాతుర్వర్ణ్యోపగమనం వర్ణసంహార ఇష్యతే

౧౩. వి లా స ము. రతిభోగార్థ మగు సమీహా విలాసము. రతిస్వరూప మయిన భావమునకు హేతువుగా నొక భోగ ముండును. విషయము వనిత పురుషుడు మొదలగు భోగపదార్థార్థమునకు గా నయిన సమీహా విలాస మయినది. కామఫలకము లయిన రూపకములలో ప్రతిముఖము నందె యాస్థాఫలముగా రతిరూపముగా నీ విలాస ముండును. శాకుంతలము నం దిది సుసంగతము. రాజు దుష్యంతు డిట్లు చింతించును. "ప్రియ సులభ కాదు. మన మామెను గోచరింప జేసికొనినచె తుష్టి వహించును. మదను డసఫలు డయినను పరస్పరకాంక్ష రతి కూర్చును." వేణీసంహారమునందు ద్వితీయాంకములో భానుమతితో దుర్యోధనుని విలాసము దర్శిత మయినది. అది యట్టి సమయమున నాయకున కనుచిత మని చిరంతనులు సహృదయాలోక కారులె యనిరి. రసబంధాపేక్షమున సంధిసంధ్యంగము లుండవలెను గాని కేవలశాస్త్రార్థస్థితి సంపాదనేచ్ఛతో నుండరాదు. రతి భోగార్థవిలాస మని యనుట పుమర్థోపయోగి రసగత స్థాయిభావముల కన్నిటికి నుపలక్షణము. కాన వీరప్రధానకము లయిన రూపకము లందు ప్రతిముఖమునందె యాస్థాబంధముగా నుత్సాహము వర్ణింపవలెను. "సమ్యగ్వీక్షయా సమీహా చేష్టావిలాసః" సముచితవిషయము నందలి యీహాత్మక మయిన చేష్ట విలాస మగునని భావము. యుక్త చైతన్య మగు రసమె ముఖసంధిలో నుపక్షిప్తము. అదియె ప్రతిముఖము నందు సముచితారంభ సంభావితము కా వలెను.

౧౪. ప రి స ర్ప ము. దృష్టనష్టానుసరణము. కన్పడీ కన్పడక అస్పష్టముగా నున్న యంశము ననుసరించుట. శాకుంతలములో దుష్యంతుడు పాండు సికతమున పదపంక్తి నన్వేషించుచు తిరుగు రీతిలో విలాస మున్నది.

౧౫. విధూతము. మొదటగా నాచరించిన యనునయము నంగీకరింప కుండుట విధూతము. బ్రతిమలాడుకొను రూపమున నున్న సామవచనమును ప్రథమమున నంగీకరింపక పోయినను అనంతర మంగీకరించుటలో కొంతగా నుపరోధ ముండునని గుర్తింప వలెను. శాకుంతలములో "ఆ రాజంతఃపుర విరహ పర్యుత్సుకుడు. ఆ రాజర్షి నవరోధ పెట్ట నేల?" ఇత్యాది శకుంతలావచనమున నిది సంగతము.

౧౬. తాపనము. అపాయదర్శన మనునది తాపన మగును. రత్నావలిలో నిది స్పష్టము. "దుర్లభ నం దనురాగము. లజ్జ యధికము. స్వాతంత్ర్యమా! లేదు. ప్రేమ విషమము కదా! ప్రియసఖి! యిక మరణమె శరణము" ఈ సాగరికావచనము లం దిది సమన్వితము కా గలదు.

౧౭. నర్మ. క్రీడార్థ మాచరించిన హాస్యము నర్మ యగును. రత్నావలిలో విదూషకుడు; "ఓహో! పాండిత్యగర్వము వహింపకుము. ఈమె నుండి నేనా విషయము తెలిసికొని వ్యాఖ్యానింతును." ఇత్యాదికమునందు క్రీడాపరిహాసాత్మక నర్మ యున్నది.

౧౮. నర్మద్యుతి. దోషప్రచ్ఛాదనమున కగు హాస్యము నర్మద్యుతి యగును. ఒక దోషమును కప్పిపుచ్చుటకు ఒక వచన ముపయుక్తము కాగా నది హాస్య ముత్పాదించును. అప్పుడు నర్మద్యోతిత మగును. కాన నిది నర్మద్యుతి. రత్నావలిలో విదూషకుడు తన మౌర్ఖ్యదోషమును కప్పిపుచ్చుకొనుటకు పలికినది రాజునకు హాస్య ముత్పాదించినది. దానిచే నర్మ ద్యోతిత మయినది. అచట రాజ విదూషకుల భాష యిట్లున్నది. "చతుర్వేది బ్రాహ్మణుని వలె ఋక్కులు పఠించినదే" "నా కేమియు తెలియ లేదు" "దుర్లభ జనానురాగము......" "మహాబ్రాహ్మణ! ఇట్టిఋక్కుల తెలియువాడు వేరొక రెవరున్నారు?" ఇందు విదూషకుడు పలికినది రాజునకు హాస్యజనన మయినది.

౧౯. ప్రగయణము. ఉత్తరోత్తరవాక్యము ప్రగయణ మగును. ప్రగయణపదము రూఢిశబ్దము. ప్రాగయణ మనియు కొందరు పఠించిరి. "ప్రాగితి పూర్వవచనం, తతోఽయనం ప్రాప్తిః

యస్యోత్తరవచనస్య" పూర్వవచనానంతర ముత్తరవచనము ప్రాప్త మగుట, కాగా నుత్తరోత్తరవాక్య మని సారము.

౨౦. నిరోధము. వ్యసనసంప్రాప్తి నిరోధ మగును. ఇచట వ్యసనము ఖేదమాత్రము. అభీష్టోపరోధమున నిరోధము కాగలదు. రత్నావలిలో రాజు "బిగ్గరగా నవ్వి నీవు బెదర గొట్టితివి" అని పలికి నప్పు డభీష్టోపరోధము కలిగినది.

౨౧. పర్యుపాసనము. క్రుద్ధానునయము పర్యుపాసనము. రత్నావలిలో రాజు కోపించినా డని విదూషకుడు "రాజా! కోపింప కుము. ఇది కదలీగృహములో నున్నది" అని యనునయించినాడు. అప్పు డనునీతు డయిన రాజు "మదనతప్త లయిన వనితలు సఖు లెదుట పలికిన పలుకులను శుకసారికలు మరల పలుకగా ధన్యులకు శ్రవణసుఖము కలుగు" నని యనుటలో నీ యంగసమన్వయము విశద మగును.

౨౨. పుష్పము. విశేషవచనము పుష్పము. రత్నావలిలో రాజు చిత్రఫలకమును చూచి భావించుటలో విశేషవచన మున్నది. పుష్పము ప్రేమవికాసి యగునట్లు ప్రకృతమున గూడ రాజవచన ముత్తరోత్తరానురాగ విశేష సూచకమై యనురాగ వికాసము సూచించును.

౨౩. వజ్రము. ప్రత్యక్షరూక్షవాక్యము వజ్రము. రత్నావలిలో రాజు "నే నిచట నున్నట్లు నీ వెట్లు తెలిసికొంటివి?" సుసంగత :- "చిత్రఫలకము కూడ తెలిసినది. నేనిప్పుడిది యంతయు దేవికి విన్నవించెదను." అనుటలో ప్రత్యక్షమున పారుష్య మున్నది.

౨౪. ఉపన్యాసము. ఉపపత్తి కృత మయిన యర్థ ముపన్యాస మయినది. రత్నావలిలో విదూషకుడు "ఈ గర్భదాసీ యతి ముఖర" యనినపుడు మౌఖర్య ముపపత్తిగా సూచిత మయినది.

౨౫. వర్ణసంహారము. చాతుర్వర్ణ్యోపగమనము వర్ణ సంహార మగును. చాతుర్వర్ణ్యశబ్దమున పాత్ర లుపలక్షితము లగును. పాత్రలు వేరుగా నున్నను ఢౌకనము పొందుట వర్ణసంహారము. మా

యుపాధ్యాయు లిట్లనిరి. వీరప్రధానరూపకము నందు నాయకప్రతినాయకులు తత్సచివులు ప్రధానముగా వర్ణింపబడుదురు కావున వారు నలుగురు వర్ణము లనదగుదురు. కామప్రధాన మగు రూపకము నందును నాయకుడు నాయిక తత్సచివులు నలువురు వర్ణములు. ఈ చతుర్వర్ణముల వారి యుపగమనమె వర్ణసంహారము. రత్నావళిలో నాయికానాయక తత్సచివుల యేకీభావము ప్రయోగమున నున్నది. ఇష్టరచన ప్రకాశ్యప్రకాశనము దీని ప్రయోజనములు. బ్రాహ్మణాది వర్ణచతుష్టయ మేలన మని వ్యాఖ్యానించుట యఫల మనాదరణీయము. ఇంతవర కివి ప్రతిముఖసంధి యుద్దేశక్రమమున లక్షణ యుక్తము లయిన సంధ్యంగములు. ఇక గర్భసంధి యుద్దేశక్రమమున లక్షణముల జెప్పవలయును.

గర్భసంధి యంగములు

౫౧౪. కపటాపాశ్రయం వాక్యమభూతాహరణం విదుః
తత్త్వార్థవచనం చైవ మార్గ ఇత్యభిధీయతే

౫౧౫. చిత్రార్థసమవాయే తు వితర్కో రూపమిష్యతే
యత్సాతిశయవద్వాక్యం తదుదాహరణం స్మృతం

౫౧౬. భావతత్త్వోపలబ్ధిస్తు క్రమ ఇత్యభిధీయతే
సామదానాదిసంపన్నః సంగ్రహః పరికీర్తితః

౫౧౭. రూపానురూపగమన మనుమానమితి స్మృతం
రతిహర్షోత్సవానాం తు ప్రార్థనా ప్రార్థనా భవేత్

౫౧౮. గర్భస్యోద్భేదనం యత్స్యాత్ క్షిప్తిరిత్యభిధీయతే
సంరంభవచనం చైవ తోటకం త్వితి సంజ్ఞితం

౫౧౯. కపటేనాతిసంధానం బ్రువతేఽధిబలం బుధాః
భయం నృపారిదస్యూనాముద్వేగః పరికీర్తితః
శంకాభయత్రాసకృతో విద్రవః సముదాహృతః

౨౬. అభూతాహరణము. కపటాపాశ్రయము కల వాక్యము. విదూషకాదులు కపటవచనము పలుకుట. రత్నావళిలో వాసవదత్త చిత్రఫలకమును చూడగా విదూషకుడు పలుకుట. "ఆత్మ చిత్రము వేయుట దుష్కరమని నే ననగా ప్రియవయస్యుడు విజ్ఞానముచూపినాడు" ఇందు విదూషక కాపట్యము స్పష్టము.

౨౭. మార్గము. తత్త్వార్థవచనము. "మహారాణి! ఒక ప్పుడు ఘుణాక్షరముగకూడ కావచ్చును" అని కాంచనమాల యనగా వాసవదత్త సమయానుసారముగా పరమార్థోచితవచన మిట్లు పలికినది. "ఓసి! ఋజుకా! ఈతడు వసంతకుడు గదే!" ఇత్యాది వచనము మార్గము వలె ప్రసిద్ధ మగుట పరమార్థమున మార్గ మని వ్యపదేశించిరి. వసంతుడు కపటములు పలుకునని వాసవదత్త యనిన ట్లయినది.

౨౮. రూపము. చిత్రార్థసమవాయము నందలి వితర్కము రూప మగును. విచిత్రార్థముల సంభావనమున సర్వవిషయముగా వితర్క ముండుట. విరుద్ధతర్కము వితర్కము. ఇది యుచిత మిది యనుచిత మను ప్రతియుక్తి పర్యంతము ప్రసరించు తర్క మని భావము. యుక్తి నియతప్రతిపత్తిపర్యంతమె యుండును. యుక్తి వితర్కముల కిదియె విశేషము. రూప మనుట యనియతాకృతి నిరూపిత మగును. విశేషప్రతిపత్తియు నిం దున్నది. రత్నావలిలో రాజిట్లనును — "ప్రసీద! యందునా? యిది నీకు కోపములే కున్న తగదు కదా! ఇక నే నిట్లు చేయనందునా? అయిన సర్వ మంగీకరించి నట్ల గును. నా దోషము లే దందునా? నీ విది 'మృషా' యందువు. ఈ యంశములో నేమి పలుకవలెనో నేను తెలియ జాలను గదా! ప్రియా!" ఇందు రాజు విచిత్రార్థములను సంభావనము చేసి యన్నిటిని వితర్కించుట యున్నది.

౨౯. ఉదాహరణము. సాతిశయవాక్యము, లోకప్రసిద్ధ వస్తువుల కన్న సాతిశయముగా జెప్పుటచే సముత్కర్ష కలుగును. "ఉత్కర్ష మాహరతీ త్యుదాహరణం" రత్నావలి యందు తృతీయాంకములో; "మనస్సు ప్రకృతిచంచలము. ఎరికిని లక్షింప రానిది. కాము డెట్లు సర్వబాణములతో విద్ధము చేసినాడో కదా!"

౩౦. క్రమము. భావతత్త్వోపలబ్ధి క్రమము. భావము భావ్యమాన వస్తువు. తద్భావనాతిశయ మున్నప్పు డూహా ననుస రించిన భావనాబలమున పరమార్థోపలబ్ధి యగును. అది క్రమము, భావనాతిశయసహాయమున బుద్ధి క్రమించునే గాని ప్రతిహతము

కాదు. రత్నావలిలో రాజు నాయికను భావించి యామె భావవిశేష సంభావనములో నప్రతిహతముగా తన బుద్ధిసంక్రమమున తద్భావ భావనము చేయుటలో క్రమ మున్నది.

౩౧. సంగ్రహము. సామదానాది సంపన్నము. రాజు విదూషకాదుల ద్వారమున సంకేతాదివార్తలను విని కటకాదు లిచ్చుట సంగ్రహ మగును.

౩౨. అనుమానము. రూపానురూప గమనము. ప్రత్యక్షాదులచే నుపలభ్యమానము రూప్యమాన మగును. అట్టి దానిచే తదవినాభావిగా నుండు వ్యాపకరూపజ్ఞానము సంపాదించుట నిశ్చయాత్మక మయిన యూహ. వ్యాప్యవ్యాపకసంబంధ మిం దుండుట గుర్తింప వచ్చును. రత్నావలిలో రాజు విదూషకునకు మార్గ మూహించుచు సహేతుకముగా ననుమానించుటలో ననుమాన మున్నది.

౩౩. ప్రార్థన. రతిహర్షోత్సవముల సంప్రార్థనము ప్రార్థన మగును. సాధ్యఫలసముచిత భావమున ప్రధానముగ సముచిత మయిన భావము నధికముగా నభ్యర్థించుట ప్రార్థన యగును. రత్నావలిలో రాజు సంకేత స్థలము నందుండి నిరీక్షించుచు "ఈ స్మరసంతాప మధికముగా నున్నది. మొదటి కన్న నిప్పుడు ప్రత్యాసన్న సమయమున నధికముగా నున్నది." అని రతిహర్షోత్సవభావనము చేయుటలో నీ యంగ మున్నది.

౩౪. ఆక్షిప్తి. గర్భోద్భేదన మాక్షిప్తి. హృదయాంతః స్థితముగా నున్నట్టిది పునః ప్రతిష్ఠాపిత మయినను విశదమగుట కుద్భేదన మావశ్యకము. అప్పు డేదేని నిమిత్తమున నుద్భేదన మాపాదించుట యాక్షిప్తి యగును. ఆక్షిప్తి యనుట అనపహ్నవనీయ మయిన స్ఫుటతాపత్తి. ఇం దభిప్రాయమున నాక్షేప మనునది బహిఃకర్షణము. రత్నావలిలో రాజు విదూషకుడును వాసవదత్తను సాగరికగా తలచి పలికిన పలుకు లాక్షిప్తి సంగతి కలవని భావింప వచ్చును.

౩౫. తోటకము. సంరంభవచనము. ఆవేగగర్భ మయిన వచనము. ఆవేగము హర్షమున గలుగ వచ్చును. క్రోధమున జనింప

వచ్చును. వేరు విధమున నుదయింప వచ్చును. "భినత్తి యతో హృదయం తతస్తోటకం." హృదయభేదన మొనరించునది తోటక మని భావము. ఆవేగమున పలికి నప్పు డంతర్హృదయ మావిష్కృత మగును. రత్నావలిలో విదూషకుడు, "నిత్యరుష్ట వాసవదత్త మాటలతో కర్ణములను కటూకరించి నది. నీ విప్పుడు మంచిమాటలతో సుఖ పెట్టుము" అని సంరంభమున హర్షకృతావేగమున బలుకుటలో తన యాంతరహృదయ భావము వెలువరించి నట్లయినది.

౩౬. అ ధి బ ల ము. కపటమున నతిసంధాన మధిబలము. పరస్పరము మాట పై మాటగా మాటలాడు నప్పుడు వారిలో నొక డధికముగా కర్మసహాయ బుద్ధ్యాదుల నవలంబించును. ఆతడె రెండవ వాని నతిసంధాన (వంచన) మొనర్ప గలడు. అప్పు డది కర్మాధిబల మగును. రత్నావలిలో సాగరికావేషము ధరించిన వాసవదత్త విదూషకబుద్ధిదౌర్బల్యమున రాజు నతిసంధానించినది.

౩౭. ఉ ద్వే గ ము. నృపారి దస్యూత్థ భయ ముద్వేగము. అరి శబ్ద మిచట వ్యతిరేకమతు లయిన వారల కందర కుపలక్షణము. రత్నావలిలో సంభ్రమము పడిన రాజు వాసవదత్తను గుర్తించి యుద్వేగమున "ఏమి? దేవి వాసవదత్తయా? వయస్యా! ఇదియేమి?" అని యనగా విదూషకుడు "ఇంక నేమి యున్నది. జీవితసంశయము" అనుటలో నిద్దరి యుద్వేగము విశద మయినది.

౩౮. వి ద్ర వ ము. భయత్రాసము లోదవించు వస్తువు నాశంకించుట విద్రవ మగును. "విద్రవతి విలీయతే హృదయ మేన" దేనిచే హృదయము విద్రవించి విలీన మగునో యది విద్రవము. రత్నావలిలో రాజు "ఈ సంఘటనము సహింపక ప్రియ జీవితము విడుచునేమో! ఉదాత్తప్రేమ స్ఖాలిత్యము సహింప రానిది" అని యనుటలో నాశంక యున్నది. కొందరు "శంకాభయత్రాసములచే గలుగునది విద్రవ మనిరి. అప్పుడు మూలవచనములోని విశేష్యమేమో యన్వేష్య మగును. వీని సముదాయమె విశేష్య మని శ్రీశంకుకు డనెను. కృత్యారావణ మను నాటకమున నీ యంగ సంగతి యున్నదట. అందు షష్ఠాంకములో మండోదరి "ఆర్యపుత్రా!

రక్షింపుము! రక్షింపుము!" ప్రతీహారి విని "ఏమి? మహారాణి యాక్రందించెనా?" అని తలచి రావణునితో "ప్రభూ! అంతఃపుర మున కలకలము పెద్దగా వినవచ్చెడి" అనగానె రావణుడు "అది యేమో గుర్తింపుము!" అని యనుట రావణుని యాశంకను సూచించి ప్రతీహారి త్రాసభయములను స్పష్టము చేయుచున్నది. (కృత్యారావణనాటక మీ నాడు గోచర మగుట లేదు.) ఇట్లివి గర్భసంధిలో నుండ దగిన యంగములు. ఇక అవమర్శసంధిలోని యంగముల లక్షణము.

అ వ మ ర్శ స ం ధి య ం గ ము లు

౫౨౦. దోషప్రఖ్యాపనం యత్తు సోఽపవాద ఇతి స్మృతః
రోషగ్రథితవాక్యం తు సంఫేటః పరికీర్తితః

౫౨౧. గురువ్యతిక్రమో యస్తు స ద్రవః పరికీర్తితః
విరోధిప్రశమో యస్య సా శక్తిః పరికీర్తితా

౬౨౨. వ్యవసాయశ్చ విజ్ఞేయః ప్రతిజ్ఞాహేతుసంభవః
ప్రసంగశ్చైవ విజ్ఞేయో గురుణా పరికీర్తనం

౬౨౩. వాక్యమాధర్షసంయుక్తం ద్యుతిః తజ్జ్ఞైరుదాహృతా
మనశ్చేష్టావినిష్పన్నః శ్రమః ఖేద ఉదాహృతః

౬౨౪. ఈప్సితార్థప్రతీఘాతః ప్రతిషేధః ప్రకీర్తితః
కార్యాత్యయోపగమనం విరోధనమితి స్మృతం

౬౨౫. బీజకార్యోపగమన మాదానమితి సంజ్ఞితం
అవమానకృతం వాక్యం కార్యార్థం ఛాదనం భవేత్
ప్రరోచనా చ విజ్ఞేయా సంహారార్థప్రదర్శినీ

౪౯. అ ప వా ద ము. దోషప్రఖ్యాపన మపవాదము. గుణములను దోషములనుగా నిరూపించుట. రత్నావళిలో సాగరికా వచనానంతరము రాజు "ఓసి! మిథ్యావాదిని! వాసవదత్త పైట యదరగా నే నదరితిని. ఆమె మానము పట్టగా ప్రియభాష పలికితిని. మొగము ముటముటలాడగా పాదాల్పై పడితిని. ఇట్లు దేవీవిషయ ములో నాభిజాత్యముతోడి సేవ మాత్రమె. నీ యందే ప్రేమాధిక శపప్రీతి యున్నది సుమా!" యని పలుకుటలో దేవీగుణములను

సాతిశయ కోపనస్వభావమున నపవదన మొనర్చుట యున్నందున నిది యపవాదము.

౮౦. సంఫేటము. కొందరు దీనిని సంస్ఫోట మందురు. 'స్ఫోట అనాదరే' ధాతువును వారు మనస్కరింతురు. రోషగ్రథిత వాక్యము సంఫేటము. రత్నావళిలో, వాసవదత్త సరోషముగ సహసా వచ్చి "ఆర్యపుత్ర! యుక్తం? సదృశం?..." అనుటలో రోషగ్రథన మున్నది.

౮౧. ద్రవము. గురువ్యతిక్రమము ద్రవము. "ద్రవణం చలనం మార్గాదితి ద్రవః" మార్గము నుండి చలించుట. రత్నావలిలో భర్తృసన్నిధానమున గూడ విదూషకుని సాగరికను బంధించుట ద్రవము. తాపసవత్సరాజములో వాసవదత్త యౌగంధరాయణవచన మతిక్రమించి మరణనిశ్చయము పూనుట.

౮౨. శక్తి. విరోధప్రశమము శక్తి. విరోధియగు కుపితుని ప్రసాదనము శక్తి యగును. కుపితప్రసాదనము బుద్ధివిభవాది శక్తి కార్య మగుటచే నది శక్తి యయినది. రత్నావలిలో "సవ్యాజశపథములు సప్రియవచనములు చిత్తానువర్తనము పాదపతనము సఖీవాక్యములు మొదలగువాని ప్రయోగించి దేవిని స్వభావమునకు తెచ్చుకొంటిని. ఆమె దుఃఖపడి బాష్పజలముతోడనె ముఖము ప్రక్షాళించుకొని కోపము విడనాడినది" అనుటలో రాజొనరించిన శక్తికార్యములచే నామె కోపము విడచి ప్రసన్న యయి నందున శక్తి యయినది.

౮౩. వ్యవసాయము. ప్రతిజ్ఞాహేతుసంభవము వ్యవసాయము. ప్రతిజ్ఞాత మంగీకృతము. అంగీకృతార్థహేతువుల ప్రాప్తి సంభవము వ్యవసాయ మయినది. రత్నావలిలో నైంద్రజాలికప్రవేశాదికముగా యౌగంధరాయణు డొనరింప దలచిన యంగీకృత కార్యప్రాప్తి వ్యవసాయలక్ష్యము.

౮౪. ప్రసంగము. గురువుల పరికీర్తనము. రత్నావలిలో బంధుకులమునుండి వచ్చినాడని యైంద్రజాలికుని వాసవదత్త సమాదరమున సంభావించుటలో గురుపరికీర్తన ముండుట ప్రసంగ మయినది.

४२. ద్యు తి. ఆధర్షసంయుక్త మయిన వాక్యము ద్యుతి—ఆధర్షము న్యక్కారము తిరస్కారము తత్సంయుక్తము ద్యుతి. రత్నావలిలో విదూషకు డైంద్రజాలకుని తూలనాడుటలో ద్యుతి యున్నది.

३६. ఖే ద ము. మదచేష్టాజన్య మయిన శ్రమము ఖేదము. మానసఖేదము కాయికఖేద మని యిది ద్వివిధము. ఉభయ మిందు నిరూపింప దగినదే. రత్నావలిలో సింహళేశ్వరుని విషయమై కుశలప్రశ్న యడిగినప్పుడు వసుభూతి నిశ్వసించి "నేనేమి చెప్పుదు" ననుట మొదలుగా రత్నావలి సముద్రములో పడుట విని వాసవదత్త దుఃఖపడు వఱకు నిరూపిత మంతయు మానసఖేదము. విక్రమోర్వశీయములో నూర్వశీవియోగమున గిరినదీతీర మందు పురూరవుడు తిరిగి తిరిగి శ్రమించుట శారీరఖేదము. శ్రమోద్వేగ వితర్క లజ్జా ప్రభృతులు పూర్వము వ్యభిచారివర్గమున నిరూపితము లయినవి. అయిన నివి సముచితసమయములో నవశ్యప్రయోజ్యములు. దీనిచే ప్రాగుక్తప్రయోజనార్థసిద్ధి కలుగును. పృథక్ప్రయోజన మున్నందు నవె సంధ్యంగము లని వీనిని పరిగణింపవలసి వచ్చినది.

४८. ప్ర తి షే ధ ము. ఈప్సితార్థ ప్రతీఘాతము. అభీష్టార్థ సిద్ధి విహత మగుట. రత్నావలీవృత్తాంతము వినగా నీప్సిత మయిన ప్రయోజనము పోయినది. దీనిని బాభ్రవ్యుడు ప్రస్తావించునప్పుడె యంతఃపుర దాహముచే ప్రతిఘాతము కలుగుట వలన ప్రతిషేధ మయినది.

४७. వి రో ధ న ము. విరోధన మనియు దీని పేరు. కార్యాత్యయోపగమనము దీని లక్షణము. రత్నావలిలో నంతఃపురము దగ్ధ మగుచున్నదని రాజు వేసట పడునప్పుడు సాగరికాప్రేమ విస్రంభము వినష్టప్రాయ మయినది. అదియె ప్రకృతకార్యమున అత్యయోపగమనము= వినాశప్రాప్తి.

४८. ఆ దా న ము. బీజకార్యోపగమనము. బీజఫలము సమీపము నందుండుట. రత్నావలిలో సాగరిక రాజును మనసులో సంభావించునప్పుడు రాజు "నిన్ను వహ్ని దహింప లేక పోయినాడు.

నీ స్పర్శ సంతాపమును హరించునది యయినది" యనునంతవర కాదాన మున్నది. బీజఫలము సాగరికావత్సరాజ ప్రేమఫలము. అది యిందు సంప్రాప్తప్రాయము.

౫౦. ఛా ద న ము. అపమానకృత మయిన వాక్యము ఛాదనము. వాక్యపదమున వాక్యార్థ ములక్షితము. అపమానకరణము బహుమానమున వర్తించును. కాగా దుష్టార్థము కూడ అపమానమున బహుమతీకృతము కాగలదు. అపమానకలంకాపవారణమున నిది ఛాదన మగును. సముద్దిష్టకార్యార్థమై యపమాన కృతవాక్యార్థము ఛాదన మని పర్యవసితము. రత్నావలిలో సాగరిక "భగవానుడు హుతాశనుడు ప్రజ్వలించినాడు. నా సకలదుఃఖముల పోగొట్ట గలడు" అని పలుకుటలో నపమాన కలంకమును పోగొట్టుకొను నభిలాష వ్యక్తము.

౫౧. ప్ర రో చ న. సంహారార్థప్రదర్శిని ప్రరోచన యగును. సంప్రహియమాణార్థదర్శనము. నిర్వాహ్యమాణార్థమును ప్రదర్శించునది. "ప్రకర్షేణ రోచతే ఇతి ప్రరోచనా" సాతిశయముగా సిష్ట మగునది ప్రరోచన యగును. రత్నావలిలో రాజు "ఈ మండుచున్న యగ్ని యేమి? అంతఃపుర మస్లె యుండుటేమి? ఈతడు బాభ్రవ్యుడీతడు వసుభూతి యీతడు వయస్యుడు. ఇది యంతయు స్వప్నమా? మతిభ్రమమా? యింద్రజాలమా?" ఇది యంతయు నిర్వాహ్యమాణార్థ దర్శనము. ఈ యంగమును కొందరు యుక్తి యందురు. ఈ చెప్పిన లక్షణకథనమున నుద్దేశక్రమ త్యాగ మున్నది. అట్లంగలక్షణముల జెప్పుట క్రమనియమము లేదని సూచించుటయె యగును. ఈ పాఠవిపర్యాసమును కొందరుచూచి యుద్దేశమున నన్యథాపాఠన మొనర్చుట గ్రంథకారాశయాపరిజ్ఞానసూచకము. ఈ చెప్పిన విమర్శాంగములలో గొంద రొకదాని పఠింపక ద్వాదశాంగ మవమర్శ మనిరి. కొంద రిది త్రయోదశాంగ మందురు. అయిన నిది నిర్వహణమున ప్రసక్త మగుటవే నితివృత్తాంతర్గతముగా గణనము యుక్తము కాదని త్రయోదశాంగమె యని చతుష్షష్టిసంఖ్యను సమర్థించు చున్నారు.

ఇంతవర కివి యన్నియు నవమర్శాంగములు. ఇక నిర్వహణసంధిలో నుద్దేశక్రమమున నంగలక్షణము మిగిలి యున్నది.

నిర్వహణ సంధి యంగములు

౫౨౬. ముఖబీజోపగమనం నంధి· రిత్యభిధీయతే
కార్యస్యాన్వేషణం యుక్త్యా నిరోధ ఇతి కీర్తితః
౫౨౭, ఉపక్షేపస్తు కార్యాణాం గ్రథనం పరికీర్తితం
అనుభూతార్థకథనం నిర్ణయః నముదాహృతః
౫౨౮. పరివాదకృతం యత్స్యాత్తదాహుః పరిభాషణం
లబ్ధస్యార్థస్య శమనం ద్యుతిమాచక్షతే పునః
౫౨౯. నమాగమస్తథార్థానా మానందః పరికీర్తితః
దుఃఖస్యాపగమో యస్తు నమయః న నిగద్యతే
౫౩౦. శుశ్రూషాద్యుపసంపన్నః ప్రసాదః ప్రీతి రుచ్యతే
అద్భుతస్య తు నంప్రాప్తిః ఉపగూహన మిష్యతే
౫౩౧. సామదానాదిసంపన్నం భాషణం నముదాహృతం
పూర్వవాక్యం తు విజ్ఞేయం యథోక్తార్థప్రదర్శనం
౫౩౨. వరప్రదాన సంప్రాప్తిః కావ్యసంహార ఇష్యతే
నృపదేశప్రశాంతిశ్చ ప్రశస్తి రభిధీయతే

౫౨. సంధి. ముఖబీజోపగమనము సంధి. ముఖసంధిలో నిరూపించిన కార్యానుకూల మయిన బీజార్థము ఫలోన్ముఖమై సంప్రాప్త మగుట సంధి యని భావము. ముఖమున నిరూపిత మయినట్టి దిది సన్నిహితమై సంధానము పొందుటచే నిది సంధి యయినది. రత్నావళిలో వసుభూతి "బాభ్రవ్య! ఈమె రాజపుత్రిగా నున్నదే!" యనుట ముఖబీజఫలము నికటీభూత మగుట సూచించును.

౫౩. నిరోధము. యుక్తిచే కార్యాన్వేషణము నిరోధ మగును. నాటకీయప్రయోజనమును తగిన యుక్తియోగమున ననుకూలరీతిలో నన్వేషించుట నిరోధ మయినది.

౫౪. గ్రథనము. కార్యముల యుపక్షేపమును గ్రథన మందురు. ప్రథమమున నవిజ్ఞాతములుగా సూచితము లయిన కార్యవిశేషముల నన్నిటి నేకార్థమునం దనుగతము లగునట్లొనరించి పొందు

త్రుటి గ్రథన మని పరికీర్తిత మయినది. యౌగంధరాయణుడు "దేవా! మీకు నివేదింపకనె యొనర్చితిని. క్షమింపుడు!" అనుటలో రత్నావలీ లాభరూప కార్యము నుపక్షేపించుటచే నిది గ్రథన మయినది. గ్రథనము కొన్ని సన్నివేశముల సంగ్రథనము.

౫౫. నిర్ణయము. అనుభూతార్థకథనము నిర్ణయము. ప్రమాణ సిద్ధవస్తువును తెలియజెప్పుట యని భావము. రత్నావలీ చతుర్థాంకములో వసుభూతి "నీవు రత్నావలి వయిన నిట్టి యవస్థను పొందితివి కదా!" యనుటలో నిది సంగత మగుచున్నది. అప్పుడు సాగరిక వసుభూతిని గుర్తుపట్టి "నీ వమాత్యవసుభూతివా?". అనుటయు "అంతయు విభవోపేత మగుగావుత" మని విదూషకు డనునంతవర కిది సమన్విత మగును. వారంద రనుభూతార్థముల నివేదించుట స్పష్టము.

౫౬. పరిభాషణము. పరివాదకృతము పరిభాషణము. స్వాచరిత కార్యనిందా పురస్సరముగా మాటలాడుట. రత్నావలిలో నిట్లున్నది. సాగరిక "నే నపరాధ మొనర్చితిని. దేవికి నా ముఖము చూపజాలను" అని తాను రాజును ప్రేమించుట సాపరాధకార్యముగ భావించినది. అప్పుడు వాసవదత్త "ఆర్యపుత్ర! నే నీ నృశంసత్వమున లజ్జపడుచున్నాను. ఆమె బంధనము విడిపింపుడు" అనుటలో తా నొనరించిన బంధన కార్యము నిందాస్పద మని భావించినది. వీరిద్ద రిట్లు పరస్పరాపరాధోద్ఘట్టన వచనములు పలికిరి. ఆ సమయమున నె యౌగంధరాయణుడును ప్రవేశించి స్వాపరాధ ముద్ఘట్టిత మొనర్చినాడు. ఇది యంతయు పరివాదకృత పరిభాషణమై పరిభాషణ మయినది.

౫౭. ద్యుతి. లబ్ధార్థశమనము ద్యుతి యనిరి. క్రోధాద్యర్థములు ప్రశమనీయములు. వానిని పైకి రానీరాదు; కొంతగా నుద్బద్ధప్రాయము లయిన క్రోధాదుల ప్రశమన నిరూపణము ద్యుతి యగును. రత్నావలిలో "దేవా! మీ రిది యవధరింపుడు. సిద్ధులు సింహళేశ్వరదుహిత నిట్లాదేశించిరి..." అని చెప్పునప్పుడు వాసవదత్త కలిగిన కోప మణచికొని "ఆర్య! అమాత్యా! రత్నావలిని రాజున

కర్పింపవలెనని స్పష్టముగనె యనరాదా ?'' యని పలుకుటలో ద్యుతి కూడి యున్నది.

౫౮. ఆ న ం ద ము. అర్థసమాగమ మానందము. అర్థిత కార్యసిద్ధి. ప్రకారశతముల ప్రార్థిత మయిన యర్థము లభించుట. అపునర్వియోగముగా సమ్యాగాగమన ముండుట. అది యానంద హేతు వగుట వలన నానంద మగును. ''దేవి యనుగ్రహప్రసాదము నెవరు బహుమనన మొనరింపరు?'' అని సాభిలాషముగా ననినప్పుడు రత్నావళీప్రాప్త్యాద్యర్థముల సమ్యాగాగమన మున్నందున నానందము సిద్ధము.

౫౯. స మ య ము. దుఃఖాపగమము. ప్రధాన కార్యప్రతి ఘాతముల వలన సంప్రాప్త మయిన దుఃఖము తొలగి పోవుట సమ యము. ఇక దుఃఖము తన్నిమిత్తముగా రాదన్న సంకేతము కూడ దీని యందుండును. రత్నావళిలో వాసవదత్త రాజుతో ''ఆర్య పుత్ర! ఈమె జ్ఞాతికులము దూర మున్నారు. ఈమె బంధుజనము స్మరింపకుండున ట్లనుష్ఠించుము'' అని యనినప్పుడు దుఃఖములు తొలగి పోవుట విశద మయినది.

౬౦. ప్ర సా ద ము. శుశ్రూషాదులచే గలిగిన ప్రీతి ప్రసాద మగును. వాసవదత్త సాగరికను స్వాలంకారములతో నలంకరించి స్వానురూప్యము కల్పించుటలో ప్రసాదాంగము సులగ్న మయినది. కొందరు ద్యుతి పిమ్మట నీ యంగము పఠించిరి.

౬౧. ఉ ప గూ హ న ము. అద్భుతసంప్రాప్తి యుపగూహ నము. కార్యప్రతికూలము లయిన యుపఘాతములు దైవికముగనో పౌరుషముననో నశించి పోగా కార్యసిద్ధ్యనుకూలము లగునవి విస్మ యాపాదకములుగా నవతరించు నప్పు డద్భుతసన్నివేశము సంప్రాప్త మగును. రత్నావళిలో విదూషకుడు ''ఓహోహో! మన మంద రము సంపూర్ణ మనోరథుల మయితిమి; ఎట్లెట్లు?'' అని యనుచు విస్మయవివశుడై నృత్య మొనరించుట యీ యుపగూహనమున కత్యము.

౬౨. భాషణము. సామదానాది సంపన్నము భాషణమని యనిరి. "సామదానాది సంపన్నః సంగ్రహః పరికీర్తితః" యను ౩౧ వ సంధ్యంగము సంగ్రహ మనునది సామదానాదిసంపన్నమె. అయిన నిచట నిది భాషణమను నామాంతరమున నున్నను ఈ స్థానమున దీని నవశ్యము ప్రయోగింప వలెనని నిరూపించుటకై శబ్దాన్తరమున పునరుపాత్త మయినది. "దేవి! నీవు దేవి వనుట సముచితము. దేవీ శబ్దమును నీవు ధరించుట యుక్తము." అను వసుభూతి భాషణమున సామసౌమ్యము సంగతముగా నున్నది. నాగానందనాటకములో జీమూతవాహనునకు గౌరీదేవి విద్యాధరచక్రవర్తిత్వ మనుగ్రహించుట సామదానము. "సామదానాది" యనుచో నున్న యాది పదమున భేదదండాద్యుపాయాంతరములును సంగ్రాహ్యము లనిరి. కాని నిర్వహణములోని సానందఘట్టములో భేదదండముల విధి యుచితము కాదని స్పష్టపదముననె గోచరించును. గర్భసంధిలోని సామాద్యుపాయముల యనువదనమాత్ర మిచట వివక్షితము. "ఇది యిట్లు సంప్రాప్త మయినది. ఇట్టి దీ భాషణాంగ" మనుట చాలును.

౬౩. పూర్వవాక్యము. యథోక్తార్థప్రకాశనము పూర్వ వాక్యము. ఆద్యుపాయము లన్నియు సఫలములు కాగా క్రమసార్థక్యము భావించుచు ఫలప్రకాశన మొనర్చుట యని భావము. రత్నావలిలో బాభ్రవ్యుడు సఫలపరిశ్రముడ నయితి నని భావించుటలో నిది కలదు.

౬౪. కావ్యసంహారము. వరప్రదాన సంప్రాప్తి కావ్య సంహారమయినది. "దేవా! ఇంక నేమి ప్రియ మాహరింప వలెనో సూచింపుడు" అని రత్నావలిలో యౌగంధరాయణు డనుట కావ్య సంహారము.

ప్రశస్తి. నృపదేశప్రశాంతి ప్రశస్తి యయినది. రూపకాంతమున భరతవాక్యము నందీ యంగసమన్వయము విశదము.

సంధ్యంగసమీక్ష

ఈ నిరూపితము లన్నియు చతుష్షష్ట్యంగములు. వీనిని నాటకమున సంధిసంబంధానుకూలముగ నిరూపింప వలెను. రసభావముల

గు ర్తించు కొనుచు కావ్యకుశలు రయిన కవులు వీనిని నిబంధింప వలెను. సంభావానుసారమున నంగములు ద్వి త్రి యోగమున సంమిశ్రణ మొనరించియు వీనిని నిబంధింప వచ్చును. ఈ యర్థ మిట్లుపపాదిత మగుచున్నది.

> ३33 యథాసంధి తు కర్తవ్యాన్యేతాన్యంగాని నాటకే
> కవిభిః కావ్యకుశలైః రసభావముపేక్ష్య తు
> ३3४ సంమిశ్రాణి కదాచిత్తు ద్వి త్రి యోగేన వా పునః
> జ్ఞాత్వా కార్యమవస్థాంచ కార్యాణ్యంగాని సంధిషు.

ఏ సంధి యే యంగమున సముచితమో దేని విన్యాసము యుత్తము కాగలుగునో పరిశీలించి కవి సంధానింప వలెను. ఈ యోగ్యతను కవియే తెలియగలడు. ఒక్కొక్క పద్యము చెప్పినాతడు పదిపద్దెము లల్లు ముక్తకకవి దీని గుర్తింప లేరు. ప్రబంధ యోజన సమర్థు డగు కవియె సంధ్యంగ సంయోజన యోగ్యత తెలియగలడు. కవికి గల ప్రబంధనిర్మాణకౌశల మెట్టిదో తెలియుట యావశ్యకము, అది కేవలము రసభావాపేక్షము. రసభావాపేక్షమె కౌశలము. రసమె ప్రీతి నాధానించి వ్యుత్పత్తి నిచ్చును. నాట్యాత్మక శాస్త్ర మిట్లు ప్రీతివ్యుత్పత్తిప్రదము. అరోచకులు కొందరుందురు. వారు దధి శర్కరా పయః ప్రభృతులనె రుచిరముగ స్వీకరింతురు. రోగము పట్టినను కటుకౌషధము పుచ్చుకొనరు. రోగము పోవలెను. కాని చేదుమందు త్రాగరు. అప్పుడు రుచిత దధి పయః ప్రభృతి రసాంతర మధ్యయోజిత మయిన మందు వారందు కొందరు. ఆమందు పయోధారలతో నంతఃప్రవిష్టమై వ్యాధి పోగొట్టును. పుష్టి నిచ్చును. అట్లె; పుమర్థోపాయము హృదయానుప్రవేశము పొందజాలనపుడు సుందర తదుచిత రససంక్రమణమున నంతఃప్రవేశము బొంది వినేయజనునకు సంపాద్యవస్తువున కల్పపాదప కల్పన మునకై ప్రకల్పించును. రససంక్రాంతి విభావాదిరూపమునసె కలుగును గాని యున్యథా కలుగ నేరదని స్పష్టముగనె నిరూపించితిమి.

రసపరతంత్రత

ఈ నిరూపితాంగముల నిబంధనమున ప్రసక్తిరాదు యున్నది. వివక్షితరసభావాదుల పూర్ణీభావమున నుపయోగించు వని సంధ్యంగ

ములుగా సంఖ్యాత లిఖితము లయినవి. కవి యేకరసావహిత మనస్కుడయినచో నా యంగములు యత్నాంతర నిరపేక్షముగా నహమహమికమున సముచితభావమున బంధశయ్య ననువర్తించునవి యగును. ఇతివృత్తావిచ్ఛేదమును రసమునకె పోషకము. కాకున్న వృత్తవిచ్ఛేదములో స్థాయ్యాదులు త్రుటితము లగును. అప్పుడిక రసవార్త యేముండును?. కాన విభావాదిపరికరముగా నున్న యీ యంగచక్ర మంతయు రసాంగమె యగుచున్నది. వేణిలో "లాక్షాగృహానల" యను పద్యములోని యుపక్షేపము వీరరౌద్రములకు విభావాంశపూరకము. "ప్రవృద్ధం యద్వైరం" అను శ్లోకములోని పరికరము వీరవ్యభిచారి యయిన క్రోధము రౌద్రస్థాయియై ప్రత్యుజ్జీవిత మగుచున్నది. "చంచద్భుజ" పద్యములోని పరిన్యాస మను భావాంశమును పోషించుచున్నది. ద్రౌపది దేవతానుగ్రహ మభిలషించుటలోని విలోభనము ననుభావాంశ పోష మిచ్చుచున్నది. కాన హర్ష మతి స్మృతి ప్రభృతి వ్యభిచారిపోషకములుగ గూడ నంగము లుండును. ఇది యంతయు సంధానధుర్య మయిన రసప్రక్రియ. ఇట్లె సర్వ మూహించునది.

అవస్థాపరతంత్రత

సంధ్యంగములు సంధిపరతంత్రములు కావలెనుగాని రసపరతంత్రము లగుటేమి? ఇది యెటునుండివచ్చినది? అని శంకింపవలదు. సంధు లవస్థాపరతంత్రములు. ప్రారంభమను పేరు గల దశావిశేషమున కుపయోగించు కథాఖండలకమె ముఖసంధి యని యంటిమి. ఇట్లె యితరము లందును గ్రాహ్యము. అవస్థలని యనుట కూడ అన్య కృతివిశేష మనుసరించిన మాట. కార్యసర్వస్వము రసభావాపేక్షమున వ్యవస్థిత మగుచున్నది. కార్యము రసప్రవాహ జనన పర్యంత వ్యాపనమున కృతార్థతాసంపత్తి కలదగును. కావుననే కార్యాపేక్షావస్థానము సంధులకు సూచిత మయినది. సంధు లవస్థాపరతంత్రములు. అవస్థానము రసభావాపేక్షము. ఇట్లు సర్వము రసాపేక్ష మయినది.

అంగసంమిశ్రణము

ఈ యంగముల నిరూపణ మొకప్పుడు సంమిశ్రముగ గూడ

సుండవచ్చును. సంధ్యంతరోక్తము సంధ్యంతరముననూ సంభవించును. యుక్తి ముఖములో నున్నది. గర్భమున నుపనిబద్ధ మయినది. ఇది వేణీసంహారములో వితర్క వ్యభిచారి పోషకభావమున నున్నది. సందర్భానుకూలతను బట్టి యొక్కొక యంగము రెండు మూడు పర్యాయములు ప్రయుక్తము కావచ్చును. రత్నావళిలో ప్రతిముఖ సంధిలో విలాసము అసకృదుపనిబద్ధమై ప్రధానశృంగారమును సముద్దీపింప జేసినది. వేణిలో సంఫేడ విద్రవములు పునఃప్రదర్శితములై వీర రౌద్రముల కుద్దీపనమును సంపాదించు చున్నవి. రెండు మూడు పర్యాయముల కన్న నధికముగా నిరూపించినచో నా పౌనఃపున్యమున వైరస్యము కలుగును. కావునను భరతుడు ద్విత్రి యోగమును సూచించెను. రెండు సంధ్యంగములచే సంపాదితము కావలయునది యొక యంగప్రయోగమునను యుపపన్న మగునపు డన్యమేల? అట్లే మూడంగములు సంపాదించు దానిని ఒకే యంగము సంపాదించు నప్పు డన్యము లేల? ఇట్లువస్థానుసారమున సంధులలో నంగసంధాన మొనరింప వలెను. ఇంతవరకిది సంధ్యంగ కథ.

సంధ్యంతరములు

ఈ నిరూపిత సంధుల విశేషములు కొన్ని యున్నవి. అవి సంధ్యంతరము లిరువది యొకటి కలవు. కొందరిట్లు సంభావించిరి. అంతరము = ఛిద్రము. సంధి యనుట తదంగమాత్రము వివక్షితము. సంధ్యంగచ్ఛిద్రమున నుండునవి సంధ్యంతరములు. సంధ్యంగ ముండు చోటున నుండునవి. సంధ్యంగస్థానమున నుండునవి. కావునను సంధ్యంతరములు సంధ్యంగసంబంధమున నుండు నని భావము. ఈ సంధ్యంతరములు సంధ్యంగ శేషరూపములు కావు. అర్థప్రయోజన యోగమున నుండునవి. సంధ్యంగముల విశేషకములు. "తదర్థ విశేష సంబద్ధం హి తదంగం భవతి" తదర్థ విశేషమునకు సంబంధించి యుండునది తదంగ మగునని సూక్తి కదా.

అన్యుల మనన మీ విధమున నున్నది. ఉపక్షేపాదు లన్నియు సామాన్యరూపము లయిన యంగములు. ఈ సంధ్యంతరములు తద్విశేషము లయిన యవాంతర భేదములు. ఉపక్షేప మనునది సామాది

విశేషముల కన్న భిన్నము. వేణీసంహారములో నుపక్షేపము క్రోధాత్మకముగ నున్నది. రామాభ్యుదయమునందు భయాత్మక మయిన యుపక్షేపము కలదు. ప్రతిమానిరుద్ధ మం దుపక్షేపము స్వప్నరూపము. ఉదాత్తరాఘవము నందు హేత్వవధారణాత్మకము. ఇట్లే యితర సంధ్యంగము లందును సమీక్షింప వలెను అని.

ఈ సంధి సంధ్యంగ సంధ్యంతరము లన్నియు విభావానుభావ వ్యభిచారి స్వరూపములు. తదతిరిక్తముగా జగమున ప్రయోగములో నేదియు నుండదు. కవులకు మార్గప్రదర్శనమునకై యిరువది యొకటి సంధ్యంతరములు ప్రయోగమున సముజ్జ్వలత నాపాదించి యుపయోగించు నవి యగునని యుపలక్షణముగా నిదర్శితము లయినవి.

౧ సామము	౨ భేదము	౩ దండము
౪ ప్రదానము	౫ వధము	౬ ప్రత్యుత్పన్నమతిత
౭ గోత్రస్ఖలితము	౮ సాహసము	౯ భయము
౧౦ హ్రీ	౧౧ మాయ	౧౨ క్రోధము
౧౩ ఓజస్సు	౧౪ సంవరణము	౧౫ భ్రాంతి
౧౬ హేత్వపధారణము	౧౭ దూత	౧౮ లేఖ
౧౯ స్వప్నము	౨౦ చిత్రము	౨౧ మదము

ఈ యిరువది యొకటి సంధ్యంతరములు. ఇందు సామాదులు వీరమున నుజ్జ్వలతా హేతువులు. రౌద్రమున వధము. ప్రత్యుత్పన్న మతిత్వము మతిలక్షణము వ్యభిచారి భావరూపము. సర్వస్థలము లందును గోత్రస్ఖలన మీర్ష్యావిప్రలంభమున నుపయోగించును. సాహసము శృంగారవీరాదులం దుపకారి. హాస్యాదులందు చాపల ముపకారి. ఓజము= తేజస్సు. సంవరణము= అవహిత్థము. చిత్ర మను నది విస్మయము కావచ్చును. శిల్పవిశేషము కావచ్చును. ఇవి యన్నియు సర్వనాటకము లందును సులభములు; స్వయముగా సుజ్ఞానములు. నామసంకేతముననె తెలియ శక్యములు కాగలవు. వాని యుదాహరణ పరివర్తనమున విస్తర మేల? ఇట్లీ విధముగా నితివృత్తనిరూపణమున నాంతరీయకముగా సంభవించు సంధులు సంధ్యంగములు సంధ్యంతరములు నిదర్శితము లయినవి. ఇవి యన్నియు

నాత్మ యయిన రసమున నుపయోగించు నవి యయినను ముఖ్యముగా నితివృత్తాత్మక మయిన శరీరాంశమున కూడి యుండును. అట్లే యవి నిరూపితము లయినవి.

లాస్యాంగములు

లాస్యవిధి లోని యంగములు నాటకమున నుపయోగించు నవి కొన్ని కలవు. వాని నుపక్రమించి చెప్పవలయును. నాట్యవేద సమారంభములో కైశికీయోజన మొకటి యాసూత్రిత మయినది. కైశికీ రచనకు వలయు ద్రవ్యసంపదయు సూచిత మయినది. నాట్య మా కైశికీ ప్రసాదమునని శాస్త్రోతిహాసాదులకన్న విలక్షణమై సర్వజనాహరణీయతాస్పదమై యుద్ధుర కంధర మయినది. అట్టి కైశికీస్వరూప మావిర్భవింపజేయు లాస్యాంగములు ఆత్మభూతము లయిన రసభావభాగాభినివేశమున శోభాస్పదము లగుచున్నవి. అభినేయకావ్యవిషయమున కవిప్రయోక్తలు సర్వథా యోజనము చేయవలయును.

॥౩॥ అన్యాన్యపి లాస్యవిధా వంగాని తు నాటకోపయోగిని
అస్మాద్వినిస్సృతాని తు భాణ ఇవైకప్రయోజ్యాని.

లాస్యప్రయోగము

లాస్యవిధి లోని యంగము లివి నాటకోపయోగులని యనుట అభినేయమాత్ర మంతయు సంగృహీతము. నాటకమునందే కాక తదితరము లన్నిటి యందు నివి సంగతములు కావచ్చును. ఇట్లు పై నిరూపించు లాస్యాంగములు నాటకోపయోగులు నగునని తాత్పర్యము. నాటకములో నుపయోగించు నీ లాస్యాంగములు కేవలమందే కాక నాటకమునుండి వినిస్సృతములై భాణమునందు వలె నేక ప్రయోజ్యములు లగును. భాణమున నేకపాత్రప్రయోగ మే యుండును. కాగా లాస్యాంగములు నాటకమున తదితరములందు రూపకేతరవిభాగములందును ప్రయోగయోగ్యము లని భావము. అనేకస్థలములందు ప్రయోజ్యములగు లాస్యాంగములందు భేదము లేదు. అంగము లందు భేదము లేదని యంగి యయిన లాస్యమున కూడ భేదము లేదని భావింప రాదు. అనుకారాభినేయరూప మగున నాటకమున లాస్యప్రయోగము వేరు. నాటకవినిస్సృతమై బహిరూపా

తమై యేకపాత్రహార్య మగు లాస్యప్రయోగము వేరు. నాటక ప్రయోగము నందును భాణప్రయోగము నందును నాట్యరూపత యున్నది. ఏకహార్యలాస్యమున నాట్యరూపత లేదు. బహిర్యాభ్యత లాస్య ప్రయోగమున నాట్యరూపమున కన్న వైలక్షణ్య మున్నది. ఈ యంశ మిదివరలో విశదముగ నిరూపిత మయినది.

౧ గేయపదము	౨ స్థితపాఠ్యము
౩ ఆసీనము	౪ పుష్పగండిక
౫ ప్రచ్ఛేదకము	౬ త్రిమూఢము
౭ సైంధవము	౮ ద్విమూఢకము
౯ ఉత్తమోత్తమకము	౧౦ ఉక్తప్రత్యుక్తము

లాస్యమునం దీ పది యంగములు కలవు. ఈ యంగనిర్దేశము దశవిధమును లాస్యనిరూపణావసరమున వితతముగా నిర్దిష్టము కాక లదు. లాస్యాంగముల సంపూర్ణరూప మచట సుసంగతము, ప్రకృతము నాట్యోపయోగితను నిరూపించుటకై సామాన్యాకారమున స్వరూప సంకేతము ప్రదర్శిత మగును. ఏదేని వైచిత్ర్యము లోకగోచరము కాకపోయినను వక్ష్యమాణ లాస్యాంగముల నుండి గుర్తించి రంజనావైచిత్ర్యమునకై కవిప్రయోక్తలు నాట్యమున నిబంధింప వలయు నని యుద్బోధ మిచట పరిగ్రాహ్యము. అంతట లోకదృష్టమె గ్రాహ్యమను భావగ్రహ ముండరాదు. భావసారముగా సుందరతాస్పదములై యుండు శాస్త్రపరిష్కృత కలాప్రచురపథము లందలి వైచిత్ర్యాంశములను గ్రహింప వలెను. ఇదియె యిచటి తాత్పర్యము.

కొందరి ట్లిచట వ్యాఖ్యానింతురు. "రసభావచతురక్రియ మయిన లాస్యాంగయోజన మిచట నిరూపిత మగును. తథాహి :— గేయపదమునందు నిదర్శనము దర్శించిరి. "అంతట మలయవతి వీణావాదన మొనరించుచు చేటితో ప్రవేశించును. అప్పుడు మలయవతి గౌరీదేవినుద్దేశించి "ఉత్ఫుల్ల కమల కేసర" యని గాన మొనరించును. కాన నిది యంతయు లాస్యాంగ యోజనమే యని. ఇది సదాశయము కాదు. ఇతరవ్యాపారముల వలె దేవతాపరితోష రూప

మును నిరూపణార్థ్హము. ఒకానొక గేయము జప్యసమాత్ర తుల్యము. గేయమిశ్ర మయిన జప్యము కోటిఫల సాధన మని పురాణవాక్యబల మున్నది. తదనుసారమున మలయవతి కా వీణావాదన పురస్సర మయిన గేయ మవశ్యకర్తవ్యముగ నభిసంహిత మయినది. ఇది దేవీ పరితోషఫలకమె కాని లాస్యార్థము కాదు. ఇందు లాస్యాంగత్వ మును లేదు. ఒక్కొకచో లాస్యాంగచ్ఛాయ యుండవచ్చును. "చేటిక లిద్దరు గాన మొనరించుచు ప్రవేశించుచున్నారు." అను రత్నావలీ ప్రసంగములో పరిభ్రమణాదికము వలె లౌకికవృత్తము ననుసరించి వసంతోత్సవ ప్రమోదాభ్యుదయావసరకృతముగా వారి ప్రవేశమును సంగతము చేసికొనవలెను. ప్రయోజనోద్దేశమున నట్టి వాని నాచరించు నప్పుడును నాట్యాంగ మయినను వేరుగా నుపదే శింప వలసిన యావశ్యకత రాదు. అశ్వమేధయాగ మనుకరింప వలసి వచ్చినప్పుడు యజ్ఞాంగజ్ఞాన మావశ్యక మగును గావున యజ్ఞాంగ ముల నవశ్య ముపదేశింప వలయును. నాట్యము నందుపయోగింపని వస్తు వే మాత్ర ముండదు. "న హి తాదృగ్వస్తు మాత్రమప్యస్తి యన్నాట్యే నోపయుజ్యతే" కావున లాస్యము నందలి యంగముల ననుసరించి యుపజీవ్యము కావలసిన విషయమున లౌకికాంశమె రంజ నోపయోగి యగునని ముని లాస్యాంగముగా వివక్షించెను. కాకున్న నిచట గేయపదాదుల స్వరూపలక్షణముల జెప్పవలసిన యావశ్యకత కాని, వీనిలక్షణ మభిధానింతు నని చెప్పకపోవుటయు కాని సర్వము విశృంఖల మగును.

లా స్యాం గ వి వే క ము

నాట్యమున కుపయోగించు నంతటి యంశముల విశదీకరణ ముతో లాస్యాంగముల స్వరూపవివేకము ప్రదర్శింప వలసి యున్నది.

౧. గే య ప ద ము

౫౩౬. ఆసనేషూపవిష్టైః యత్తంత్రీ భాండోపబృంహితం
గాయనై ర్గీయతే శుష్కం తద్గేయపద ముచ్యతే

ఆసనములం దుపవిష్టు లయిన గాయనులు వివిధవాద్యసహిత ముగా శుష్కముగా గాన మొనరించినచో గేయపద మగును.

ఈ గేయపదము కావ్యమునందు గాని ప్రయోగమునందు గాని సంగత మగును. శుష్కమని యనుట ననుకరణీయమగుటచే శూన్యముగా నుండునది యని భావము. ఈ గేయపద నిర్వహణమునకు గాయనులె రంగమున రావలెను. రూపకపాత్ర లట్లు చేయరాదు. ఆసనోపవిష్టులు కావలయు ననుటయు స్వస్థులై గానింప వలెనని తాత్పర్యము. నేపథ్యమున గాన మొనరించుట తగదు. కవిప్రయోగాయాత మయిన యావేశవిశేషమును జృంభింపజేయుగాన మావశ్యకము. ఆసీనపాఠ్య మను లాస్యాంగమున తంత్రీ భాండ సముపబృంహణ ముండదు. ఇందుండును. గేయమున కిది స్థాన మగుట నిది గేయపదము. కాగా ధ్రువాగాన పంచక మిందుండును గాని యంతరాంతరాలాప స్వర రహితముగ నుండును. కావుననె ప్రయోగయోగ్య మగును. ఇట్టి కావ్యప్రయోగము గేయపదమగును. ప్రయోగమునందు సంగతమయిన గేయపదము సామాజిక రంజక మగును గావున తన్మాత్రాంశ మిచట లాస్యాంగము నుండి సంగృహీతమై యుపజీవిత మయినది. ఈ గేయపదమునందు గాన సమయమున త్ర్యశ్ర చతురశ్రాది తాళసంపత్తి యుండవలయు ననుట సముచితము కాదు. ప్రియగుణాన్విత మయిన గేయమును సాంగోపాంగవిధానమున గాయని గానమొనరించుట గేయపద మగునని యొక నిర్వచనము గలదు.

౨. స్థితపాఠ్యము

४३४. ప్రాకృతం యద్వియుక్తా తు పఠేదాత్తరసం స్థితా
మదనానలతప్తాంగీ స్థితపాఠ్యం తదుచ్యతే

మదనానలతప్తాంగి యయిన వియుక్త వనిత నిలబడి యుండి యాత్తరసమయిన ప్రాకృతభాషాపాఠ్యము పఠించునేని యది స్థితపాఠ్యమగును. లాస్యమున గూడ దేవతా నరపతి రంజన ప్రాయ మయిన పాఠ్య ముండును. వారి వారి చిత్తగ్రహణ మచట మధ్యలో గూడ వైచిత్ర్యమునకై పాఠ్యమున సంపాదింప దగును. నిలబడియుండియు నుపవిష్టురాలి వలె పాఠ్యపఠన మొనరించుట యలౌకికరంజనాంగముగ నగును. తన్మూలమున గలుగు. చిత్రత్వము నీ యంగ ముపజీవింప

జేయును. వియోగతప్తయయ్యు ప్రాకృతభాషాలక్షణయుక్తము రసోపయోగి స్థాయిరసగ్రహణ పూర్వకముగ పఠించుట పర్యాలోచింపగా లౌకికలాస్యాంగమున స్థితపాఠ్య మఁుపజీవ్యమాన మగుట సూచితము. వియుక్త సమాప్తరసము పఠించుట యనునది రసావేశోపలక్షణము. క్రోధావిష్టుడు సంస్కృతమున గూడ పఠించి స్థితపాఠ్యము పఠింపనగును. ఇందును తాలగతిని సంభావించుట పూర్వాంగమునందు వలె యుక్తము కాదు.

3. ఆ సీ న ము

౫౩౮. ఆసీనమాస్యతే యత్ర సర్వాతోద్య వివర్జితం
అప్రసారితగాత్రం చ చింతా శోక సమన్వితం

సర్వాతోద్యరహితముగా నప్రసారిత గాత్రముగా చింతాశోక సమన్వితముగా నూరక కూర్చొని యుండుట కాసీన మని పేరు. ఆసీనమె యాసీనపాఠ్యము. ఆసీనపాఠ్యము ననుసరించిన యుపజీవ్యాంశ మీ లక్షణములలో నున్నది. అత్యంతశోకావేశ మున్నప్పు డభినయము లుండవు. అభినయాదిశూన్యముగా నున్నప్పు డా యంశ ముఃపరంజకగుణముగా నుండును. చతుర్విధాతోద్యరహిత మయినను అతిసుకుమార మయిన కాకలీప్రాయమగు ప్రమదాగీతమాత్రావశేషముగా నుండి చిత్తగ్రాహి యగును. ఇది యాసీనాంగము. ఇందాసనాంశ మాసీనపాఠ్యమున నుపజీవిత మగును. ఇది కరుణాదులం దంతట నుపయోగించును. రంజన మాపాదించును. ఇది చింతాశోకాదిసమన్విత మని యనుటచే నధఃశయనము ధ్యానము అధోముఖాద్యనుభావములతో నుండును. ధ్యానశిలాపాది చింతాశోకానుభావములలో వాద్యవిధానముల యుపయోగము లేదు. వాని నసలు ప్రయోగింపరాదు. ఆసీన మశబ్దముగనె యుండును. అప్రసారితగాత్ర మనుట సర్వాభినయశూన్య మని భావము "సుప్రసారితగాత్ర" మని కొందరు పాఠము పఠించిరి. సౌష్ఠవముగా నంగప్రదర్శనమున వేరు యత్న ముండదు గావున ప్రస్తగాత్రత ననుసరించియు నభినయశూన్యతనె నిశ్చయింప వలయును.

౮. పు ష్ప గం డి క

౩౯. వృత్తాని వివిధాని స్యుర్గేయం గానే చ సంశ్రితం
చేష్టాభిశ్చాశ్రయః పుంసాం యత్ర సా పుష్పగండికా

పుష్పగండిక మను లాస్యాంగమున లభించు నుపజీవ్యాంగ మీ లక్షణమున నున్నది. వివిధవృత్తము లుండుట, గేయము గానమున సంశ్రిత మగుట పురుషచేష్టల కాశ్రయముగా నుండుట, పుష్పగండికాస్వరూపము. తతము సుషిర మవనద్ధ మను వాద్యములలో మొదట తతవాద్య మనంతరము సుషిరము మిశ్రితము కావలెను. అనంతర మవనద్ధమిశ్రణాకృత మయిన విచిత్రభావ మాపాదింపవలెను, పాత్రల సుకుమార ప్రయోగ మభినేయమున రంజకమై యలౌకిక విచిత్రత సంధానించును. గాన నృత్త గీతగత వైచిత్ర్యయోగమున మాలాసాదృశ్యమును బట్టి పుష్పగండిక యనుట సంగత మగును. స్త్రీలు పురుషుల చేష్టాశ్రయమున పర్యాయప్రయోగ మాశ్రయింప వలెను. నారి నరవేషము ధరించి సఖివినోదమునకై లలితమగు సంస్కృతము పఠించుట పుష్పగండికా స్వరూపముగా కొందరు భావించుచున్నారు. వివిధ మయిన నృత్తము ఆతోద్యసంయుత మయిన గీతములతో స్త్రీలు పుంచేష్టలతో నుండుటయు పుష్పగండికాస్వరూపమున కూర్ప దగును.

౯. ప్ర చ్ఛే ద క ము

౪౦. ప్రచ్ఛేదకః న విజ్ఞేయో యత్ర చంద్రాతపాహతాః
స్త్రియః ప్రియేషు సజ్జంతే హ్యపి విప్రియకారిషు

చంద్రాతపాహత లయిన వనితలు విప్రియ మొనరించిన ప్రియుల విషయమున సంసక్త లయినట్లు నిరూపించిన ప్రచ్ఛేదక మగును. ప్రచ్ఛేదకాంగకృత మయిన యీ విశేష మీ విచిత్రత ప్రకృతోపయోగి. లాస్యవిధానమునం దిది విస్పష్ట మగును. ప్రియవిరహా విధూన యయిన యువతి జ్యోత్స్నాసంచార మొనర్చుచు ఛాయాదృశ్యమున కాంతుని స్మరించి సంభావించి హర్షాతిరేకమున ప్రియసంసక్త యయినచో నొక ప్ర చ్ఛే ద క మగును. అట్లే పానగోష్ఠీసమయము నందలి రూపభావనమున మదిరా ప్రతిబిం

బితస్వభావునిగా ప్రియుని భావించి సక్త యగుట మరొక ప్రచ్ఛేద కము. అట్లే జలమున ప్రసాధనమున దర్పణమున బింబిత ప్రియభావ భావముతో సంసక్త యగుట మరొక ప్రచ్ఛేదకము. జలక్రీడాసమయ మున జలమునందు ప్రసాధనసమయమున దర్పణమునందు పానగోష్ఠీ సమయమున పానమునందును ఈ మత్ప్రతిఫలిత తత్తదాకృతి దర్శ నమున గూడ కాంత ప్రహర్ష మనుభవింప గలదు. ఈ విచిత్రతను భావించి కవులు కావ్యములందు స్త్రీలకు ప్రతిబింబన సంజాత హర్షము ప్రణయకోప ప్రసాదనసమర్థ మగునట్లు వర్ణించిరి. "ప్రణయ ప్రకుపిత గౌరీ చరణాగ్ర లగ్న ప్రతిబింబు డయిన రుద్రుడు నఖదర్పణము లందు సంక్రాంతస్వరూపుడై యేకాదశ తనుధారి యయినాడు." ఈ చెప్పిన ప్రచ్ఛేదకములందు జ్యోత్స్న యధికముగా నుపకరించును. ప్రసాధన లీలావిశేషములు స్వాధీనభర్తృకకు సముచిత మయిన సంభోగవిశేషముల సంప్రాప్తి సూచించును. ఇది యిచటి విశేషము. లోకవృత్త మనుసరించి చూచిన సర్వదా సంపూర్ణ చంద్రోదయ ముండదు. ప్రయోగమునందు సర్వకాలములందును సంపూర్ణ చంద్రో దయము లభించును. అది సంభావనాగర్భ మగుటచే రసోపయోగి యగును. అట్టి కాలవిశేషమునే ప్రచ్ఛేదక సదృశములందు స్వీకరింప వలెను. రత్నావలిలో చంద్రోదయ మనేకపర్యాయములు వర్ణిత మయినది. ఇట్లు రసోపయోగి యగు నలౌకిక కాలవిశేష గ్రహణము ప్రచ్ఛేదకము ననుసరించి యుపజీవిత మగుచున్నది. మా యుపా ధ్యాయపాదు లీ విధముగ సెలవిచ్చిరి.

> యద్యత్రాస్తి తత్రాస్య కవిర్వర్ణన మర్హతి
> యన్నాసంభవి తత్రాస్య తద్వర్ణ్యం సౌమనస్యదం
> దేశోఽద్రిదంతురో ద్వ్యార్వా తటిత్కుండలమండితా
> ఈదృక్ స్యాదథవా న స్యాత్కిం కదాచన కుత్రచిత్

అది యున్నచోట దాని వర్ణించుట కవిసంకల్పము కాదు. అది సంభ వించనప్పుడు దాని వర్ణించుటయె సౌమనస్య మందించును. అద్రి దంతురమయిన దేశముగాని తటిత్కుండలమండిత మయిన గగనశ్రీ

గాని యొకప్పు డిట్లు కాని యన్యవిధమున గాని యుండవచ్చును. ఉండకపోవచ్చును. అదిసర్వము కవిసంభావనావిషయ మగును.

౬. త్రిమూఢకము

౫౪౧. అనిష్ఠురశ్లక్ష్ణపదం సమవృత్తై రలంకృతం
నాట్యం పురుషభావాఢ్యం త్రిమూఢక మితి స్మృతం

దీని లక్షణము నుండి గ్రహింప దగిన యుపయోగిభాగ మీ విధముగ నుండును. పురుషభావాఢ్య మయిన నాట్యము అనిష్ఠుర శ్లక్ష్ణ పదమై సమవృత్తాలంకృతమై యున్నచో త్రిమూఢక మగును. త్రిమూఢక లాస్యాంగములో నాయకుడు వ్యలీక మొనరించు వాడు కాగా నొకతె విషణ్ణయై ద్వేషించును. అభినవనాయిక యొకతె ప్రథమ ప్రణయ మగుట లజ్జాబంధమున నుండి వ్యథిత యగును. ఇట్లుమూావుర మోహా మిందుండును. ఇందు నాయకుని మాట లవశ్య మనిష్ఠరములుగనె యుండును. అందు రసోపయోగి గుణాలంకారాంశమును స్వీకరింప వలెను. రసోపయోగ్యంశము లేక మాధుర్యాజః ప్రభృతి గుణగణ మేదియు నుండదు. తదంశావేశ మున్నచో పలికిన దంతయు కావ్య మగును. కేవల మాంశికచ్ఛాయ వలన పూర్ణత యుండమి యుపయోగ మంతగా గలుగదు. కాగా నలౌకిక మయిన యీ వైచిత్ర్యము సర్వము రసోపయోగమున గుణ మాపాదించును. సమవృత్తము లుండవలయు ననుటచే నృత్త కృత విచిత్రత సూచితము. విశేషకృత మయిన వైచిత్ర్యమున నాట్యము నందు సౌందర్యము కలుగును. గుణము లుండగా నుండు శోభ యవి లేనప్పుడుండదు. నాట్య సౌందర్యాధానములో గుణప్రభావము దీనిచే ప్రదర్శితము కాగలదు.

౭. సైంధవకము

౫౪౨. పాత్రం విభ్రష్టసంకేతం సువ్యక్తకరణాన్వితం
ప్రాకృతై ర్వచనై ర్యుక్తం విదుః సైంధవకం బుధాః

ఈ యంగములో నుపజీవ్యాంగ మింతగా నున్నది. సంకేతము విభ్రష్టము కాగా నొకపాత్ర ప్రాకృతవచనములతో సువ్యక్త కరణాన్వితముగ వ్యవహరించుట సైంధవక మగును. సింధుదేశ భాషాప్రశ

యము సైంధవకము. ఇతర ప్రాకృతభాషోపకరణములతో గాక సైంధవభాషాశ్రయణము రంజనాధిక్యమున రసోపయోగి యగును. రంజనోపయోగముగా నలౌకికార్థ మీ లాస్యాంగమున స్వీకృత మగును. శృంగారరసమున ప్రాకృతభాష సాతిశయముగ నుపయోగించు నని రాజశేఖరుడు కర్పూరమంజరీ సట్టకమును ప్రాకృతమయముగా నిర్మించినాడు. కాన తత్తద్రసోపయోగ తారతమ్యమున నొక్కొక దానిలో నొక్కొక వైచిత్ర్యము ప్రధాన మగుట యున్నది. పాఠ్యరహిత మయిన నాట్యము రూపవాద్యాది సంయుక్త మగుట సైంధవమనియు నాట్యకోవిదు లనిరి. రూపకపాత్రలు ప్రాకృత వచనములతో నుందురు కావున ప్రభ్రష్టసంకేతు లగుదురు. రసోచిత సంకేత మంతయు భ్రష్టాత్మక మగును. అయినను వీణావాద్యాది కరణముల క్రియలతో గూడి రసవ్యక్తి నిదాన మగును. ఇట్టిదిది సైంధవకము. దశరూపకమున భాషాకృత మయిన వైచిత్ర్యమున భరతు డిందె సూచించినాడు.

౮. ద్విమూఢకము

౫౪౩. ముఖప్రతిముఖోపేతం చతురశ్ర పదక్రమం
శ్లిష్టభావరసోపేతం వైచిత్ర్యార్థం ద్విమూఢకే

దీనిలో ముఖ ప్రతిముఖ సహితము చతురశ్ర పదక్రమము శ్లిష్ట భావరసోపేత మయిన వైచిత్ర్యార్థ ముండును. లాస్యాశ్రయ మయిన కావ్యమున నిద్దర కనగా నాయకునకు నాయికకు వ్యామోహము వర్ణిత మయినచో ద్విమూఢక మగును. ఇద్దరి నాయికల మోహమున్న నిదియె యగును. ఒకే తాలము నాలుగు పాదముల కూడుకొని యావృత్త మగుట యున్నది. అంగాంగపరిక్రమములోని తాలానుసరణము చతుర్ముఖములందు గతి పరిసమాపనముతో నుండుట యావశ్యకము. ఇందుం డిద్దరు పరస్పర మెదురుగా నుండి గతిపరిక్రమము కలవా రగుదురు. లోకము నందలి గతులలో నిట్లు తాలానుసరణము కల గతిక్రమ ముండదు. అయినను నటసామాజిక వర్గములవారి సాన్నిధ్యమున లాస్యాంగ మిట్లుండుట యానందస్వభావ మగును. కాన రసాంకేతికాంగముగ నుండియు రసోపయోగిగా నిందు సుగృహీత మయినది.

ముఖ ప్రతిముఖసంపత్తి యిందొక రమణీయత నాపాదించును. సామాజికులకు ముఖ మభిముఖముగా మొదట నుండుట, యనంతరము ప్రతిముఖ విధానమున నితరదిశలందు లాస్యాంగము నయించి ప్రవర్తించుట, గీతకాంగముగా ముఖ ప్రతిముఖ రీతి ననుసరించుట ద్విమూఢకములోని వైచిత్రి. చతురశ్రానుకూలముగా దిశాచతుష్టయము క్రమించుచు పదక్రమణ మనుసరింప రంజనము కలుగును. ఇట్టి క్రమణమున వైచిత్ర్యము ప్రయోజనము. ఈ విచిత్రతచే సర్వాసామ్యలక్షణ మగు శ్లిష్టభావమున నుదయించు చిత్తవృత్తి సంఘట్టము రసముల యుపగతి స్ఫుటత్వ మించ్చును.

గీతకాంగకము లయిన ముఖ ప్రతిముఖ విధానములతో సంగసౌష్ఠవమున రసభావములతో నాయికాద్యయ రచనాశోభ యుండుట శ్రీశంకుకాదులు తలచిరి. కాని యది పరీక్ష కాగదు. ముఖ ప్రతిముఖములు తన్నామసంధు లనుట సమీచీనసమీక్ష కాదు. ఈ యర్థ ముపయోగి కాదు. అస్మదుపాధ్యాయమతమె యనవద్య మని యావేదించితిమి.

౮. ఉత్తమోత్తమకము

౨౪౪. ఉత్తమోత్తమకం విద్యాదనేక రస సంశ్రయం
విచిత్రైః శ్లోకబంధైశ్చ హేలా హావ విచిత్రితం

దీని నాట్యోపజీవన మిట్లుండును. ఉత్తమోత్తమక మనేక రససంశ్రయము. విచిత్రశ్లోకబంధములతో గూడి యుండును. హేలాహావ విచిత్రితమై యుండును. హేలాహావాది చేష్టాలంకారముఖముగా లోకమున గలుగు చిత్తవృత్తిపరితోషము దీనిలో నుపజీవితమగును.*

---

*"న హి భగవదవతారస్య రామస్య కులకులత్ర ముపేక్ష్యం పరాభవఖలీకారశ్చ న సోఢవ్యః. క్షత్రియేణ చ లోక కంటకాభ్యుద్ధరణం కర్తవ్యం" ఇతి శాస్త్రార్థపరిపాలనం ముక్త్వా రావణహృత సీతానమానయనాద్యుచితం నిమిత్తం, పరమార్థతో న తు యథాప్రతిరూపం వర్ణ్యతే తథాస్య తృతీయ త్రేతావతీర్ణస్య (రామస్య)

కావ్యమునకు కావ్యభాగమున కుపరంజనమిచ్చు విధాన మున, వినేయులకు హృదయసంవాద మాపాదించు రీతి, సీ వైచిత్ర్యాం శము నాట్యమున లాస్యాంగముగా సముపగత మయిన ప్రసాదము. లాస్యాంగములె యుత్తమములు. అందునిది యుత్తమము. సర్వ మిందు రసపర్యాయము. రసపర్యవసాయి. ఉత్తమోత్తమము సంజ్ఞయై యుత్తమోత్తమక మయినది. ఇది యనేక రససంశ్రయ మనుట యసాధారణ మయిన రసమున కాశ్రయ మనినట్లయినది. స్థాయిసమా కలనమున బహుత్వము నూతనత్వమును ఘటనావైచిత్ర్య మాపాదిం పగలదు. విచిత్రశ్లోకబంధము లుండవలె ననుట వలన నీ యర్థము లభించును. శ్లోకమున కూర్చుట శ్లోకబంధము. శ్లోకఘటనా విధాన

సంభావ్యతే రామాయణేఽపి మునినా తథావర్ణిత
మితిచేత్ ! కిమతః ? వేదేపి హి తథావర్ణ్యతాం
న వయమతో బిభీమః. న హి భాగః కావ్యం యశ్చ
యశ్చ రసాభినిష్యంది వర్ణ్య ఇత్యుక్త మసకృత్"

అభినవగుప్తుని యీ వచనసారము నిట్లు భావించుచుది. "భగవదవతారుడయినను రామునకు కులకలత్ర ముపేక్షింప దగినది కాదు. పరాభవము సహింప దగినది కాదు. క్షత్రియుడు లోకకంటకముల పెకలింప వలయును. ఇట్టి దిది శాస్త్రార్థపరిపాలనము. దీని విడిచి రావణుడు హరించిన సీతను మరల తీసికొని వచ్చుట యుచితనిమిత్తము కావచ్చును గాని పరమార్థముగా రామునంతటి వానికి ప్రతిరూపము కాదు. అప్రతి రూపముగనే కొందరు వర్ణించిరి. అయ్యది మూడవ త్రేతిలో నవతరించిన రామునకు సంభావిత మనుకొనవలెను. వాల్మీకిముని రామాయణమునను యట్లు వర్ణించి నా డనుట యేటి సమాధి? అట్టిరీతి వేదమునను వర్ణితమయినను మే మంతమాత్రమున భయపడు వారము కాము. రసాభినిష్యంది భాగము వర్ణించినను కావ్య మని మేమెన్ని పర్యా యములో చెప్పితిమి !" —అభినవ భావములోని వైశిత్య మిట్లున్నది. రసనిష్యంది కాజాలని సన్నివేశము నభినవు డంగీకరింపడు. అది యూతని సాహిత్రవతము. అది వాని నాట్యతపము. అవతారమహనీయుని రాముని కావ్యమున వర్ణించునప్పుడు దివ్యతా సముచితము లయిన ప్రభావభావములతో వర్ణింప వలెను. కేవల మానవ వౌచిత్య మనుసరించి నిరూపించుట యుక్తము కాదు. దివ్య మానౌచిత్యము వేరుగా నెట్లుండునో ముని భరతుడె నిరూపించెను. వాని యనుసరణము శ్రేయము. రామా దుల విషయమై నిరూపణమున రచయిత యెంతగనో సావధానుడు కావలెను. సిద్ధ రసప్రఖ్యము లయిన రామాయణాదుల విషయమున స్వేచ్ఛాయోజనము"ను సహృద యాలోక రచయిత నిషేధించినాడు కదా?

ములు వివిధములు విచిత్రములు పరమార్థతాభూతములు. ఒకప్పు డొకచో సంభవమాత్రమున వర్ణితములు నై యుండవలెను. ఇంకను హేలాహావనులచే విశేషముగా దీప్తత కలిగి భూషితి మయినప్పుడు సాత్వికాద్యనుభావవర్గ మంతయు నాదీపమున నుండుట విశద మగును. శృంగారాకార సంయుత మయిన యక్షి భ్రూ వికారాదులు గ్రీవారేచకములు లలితాభినయాత్మకములుగా నుండుట హావహేలావిశేషములందు గుర్తింప వచ్చును.

౧౦. ఉక్త ప్రత్యుక్తము

౫౪౫. కోప ప్రసాద జనితం సాధిక్షేప పదాశ్రయం
ఉక్తప్రత్యుక్తమేవం స్యాచ్చిత్రగీతార్థ యోజితం

కోపప్రసాదజన్యము సాధిక్షేపపదాశ్రయము చిత్రగీతార్థయోజిత మగునది యుక్తప్రత్యుక్త మగును. నాట్యోపయోగి యంశ మిందిట్లుపజీవిత మగును. లక్షణశ్లోకములోని ప్రథమార్థమున భావి లక్షణ మేకదేశముగా సూచితము. ద్వితీయార్థమున పూర్వసమాకృష్ట మయిన వైచిత్ర్యభాగము నాట్యోపయోగిగా నిర్దిష్టము. ఇక నీ యర్థము సంభావ్యము. కోపప్రసాదజన్యము సాధిక్షేపపదాశ్రయముగా నుండు క్తవచనము ప్రత్యుక్త మగును. చిత్రగీత మనదగిన ధ్రువా గానకావ్యము లోని యర్థము నాట్యాంశమున సంయోజనము పొందగా నుక్తప్రత్యుక్తములోని వైచిత్ర్యము లాస్యాంగమున స్వీకృత మగును. భిన్నములుగా నుండు వాచ్యఖండలకములు రసావేశ మహిమాతిశయముననె సమన్వయము పొందును. ఈ ఖండముల నీ విధము గనె సంధానింప గలము.

"బాలే! నాథ! విముంచ మానిని రుషం రోషాన్మయా కిం కృతం?
ఖేదోఽస్మాసు, న మేఽపరాధ్యతి భవాన్ సర్వేఽపరాధా మయి
తత్కిం రోదిషి గద్గదేన వచసా; కస్యాగ్రతో రుద్యతే,
నన్వేతన్మమ, కా తవాస్మి? దయితా, నాస్మీత్యతో రుద్యతే.

నాయకాపరాధమున వ్యాకుల యయిన యొక ముగ్ధాధీర యిందలి నాయిక. ప్రియునితో సంభాషించుట యిందున్నది. వరుసగా దీని యర్థ మిట్లు భావనీయము. "బాలా!" "ఏమి నాథా!,"

“మానిని! రోషము విడచవే!” “రోషము వచ్చి నే నేమి చేసితిని?” “నాకు ఖేదముగా నున్నదే” “నాకు మీ రేమియు నపకరింప లేదు. అన్ని యపరాధములు నాలోనె యున్నవి” “అయితే గద్గముగా నేడ్చెద వేల?” “నేనెవరి యెదుట నేడ్చితిని?” “ఇదిగో! నా యెదుటనే కదా!” “నీకు నే నెవరు?” “నీవుదయితవు గదే!” “కాదనే యేడ్చుచున్నాను”—

వీని కేకార్థ సమన్వయము రసావేశముననె గలుగును. కోప ప్రసాదాక్షేపముల గూడిన యుక్తప్రత్యుక్తము లిందు రమ్యముగ గలవు. ఇట్లి ద్విపదికా గీతార్థము లున్న స్థలము లందును కావ్యార్థము రసావేశమున నభినీయమాన సుందరమై యభినయార్థ సమావేశము పొందును. ఇట్టిది లోకపరిదృష్టము కాదు. అయిన నుపరంజనమునకై సాతిశయముగా నుపయోగించును. ఈ విచిత్రోపరంజనమంతయు రసావేశ వైవశ్య ప్రసాదము కల యుక్తప్రత్యుక్త లాస్యాంగముగ నుపజీవిత మగుచున్నది.

ధ్రువాగానములం దొక యభినయము స్థానకార్యముగ నాట్యనిరూపణమున నున్నది. అయినను కవి తాదృక్కార్య మొనరింప వలెనని ప్రయోక్త తాదృగ్గీతము యోజింప వలెనని శిక్షణ బోధనమునకై యిది నిరూపితమయినది. “ఈ యంగ మెటనుండి యుపజీవితమొ?” యనెడు శంకాశమనమునకై దీని రూపకాంగముగా చెప్పవలసి వచ్చినది. సామాన్యాభినయములో నొక యభినయముగా నిది యున్నది. ఈ లాస్యాంగమున కోపప్రసాదజనితత్వము చెప్పుటచే “చిత్తవృత్త్యావేశస్థాన మీ యంగమునకు నివేశవిషయము” అని సూచిత మయినది. ఉక్తప్రత్యుక్త మహిమచే నాకాశభాషితాత్మక మయిన యలౌకికస్వరూపమును గూడ స్వీకరింపవచ్చును. ఆకాశభాషిత సహచరము లయిన స్వగతజనాంతి కాపవారితకములు నుపలక్షితములు కాగలవు. లోకమున నిట్టి వెక్కడ సంభవింపవని నాట్యమున గూడ ప్రయోగగానము ప్రతిషేధింపరాదు. ఒకప్పుడు శ్రోతకు కాకతాలీయవశమున స్వచిత్తవృత్తితో నర్థసంవాద ముదయింపవచ్చును. బాణభట్టారకుని హర్షచరితములో భగవతి సర

ష్యాతి "యుపరవక్త్రి" గీత మాకర్ణించి నప్పటి సంవాదసౌందర్యము సంభావనీయము. ఏతాదృశములు లోకమున నత్యంత మసంభావిత ములు కావు. లోకమున లేవని నాట్యమునందును ప్రత్యక్షకల్పము కానందున ప్రతీతియె యుండ దన్నచో నాట్యరూపతయె భ్రంశము పొందును. లోకసంభవాసంభవము లిం దకించిత్కరములు.

చిత్రపదము — భావికము

౫౪౮. యత్ర ప్రియాకృతిం దృష్ట్వా వినోదయతి మానసం
మదనానలతప్తాంగీ తచ్చిత్రపద ముచ్యతే
౫౪౯. దృష్ట్వా స్వప్నే ప్రియా। యత్ర మదనానలతాపితా
కరోతి వివిధాన్ భావాంస్తద్వై భావిక ముచ్యతే

కొందరు చిత్రపదమని భావికమని రెండంగములు పఠించిరి. వాని లక్షణమిట్లు పలికిరి. వాని భావమిది. చిత్రపదము. మద నానలపరితప్త యొకర్తుక ప్రియాకృతి చూచి మానసము వినోదపెట్టు కొనుట చిత్రపదము. భావికము. మదనానల పరితాపిత యొకతె స్వప్నమున ప్రియుని చూచి వివిధభావముల నుండుట భావికము. ఈ యధికప్రసంగము తగదు. లాస్యము దశాంగమని దశవిధమని ప్రసిద్ధి. తద్విరోధము సముచితము కాదు. ఈ ద్వయమున కుపయోగ మేనియు లేదు. అలౌకికమయిన కైశికీవృత్తి కుపయోగించువైచిత్ర్యము రసాంశమున సర్వవిధముల నుపకారి యగునది లాస్యాంగద్వారమున గలుగునని యది సర్వము నిరూపితదశాంగములచే సంగృహీత మని స్పష్టము. వైచిత్ర్యస్వాకార్య మీ దశకమున సంపాదిత మయినది. వైచిత్ర్య మనునది ప్రధాన మగు చిత్తవృత్త్యనువర్తనాంశమున విభావాద్యంశమున నుపరంజకభావమున నుండవచ్చును. అందు చిత్త వృత్త్యంశమున నుత్తమోత్తమక మున్నది. విభావాద్యంశగతముగా ప్రచ్ఛేదకము వలని వైచిత్ర్య మున్నది. కాకాద్యంశమునందు సైంధవకము వలన గలుగు వైచిత్ర్య మున్నది. లక్షణ గుణాద్యంశ ములలో వైచిత్ర్యమునకు స్థితపాఠ్యము చాలును. అనువృత్తాంశమున త్రిమూఢకము విచిత్రతత కూర్చును. ఆహార్యము నందు నుపరంజక గీతాతోద్యయోజనము నందును పుష్పగండిక పర్యాప్తము. సాత్త్విక

సంప్రాప్తిలో నాసీనపాఠ్యకృత వైచిత్ర్య మావిర్భవించును. ఉపరంజక భావమున ధ్రువాగానభాగమున సర్వాతోద్యయోగమున గేయపద మున వైచిత్ర్యము కలుగు చున్నది. ఉక్తప్రత్యుక్తలాస్యాంగమున గలుగు వైచిత్ర్యము గీతార్థానుగతముగా పాత్రము కరుణార్థము వాచిక మభినయించుటలో కూడుకొని యున్నది. స్వరతాలానుసరణ మున నుండు ద్విమూఢకము వలన నాంగిక వైచిత్ర్యమును గలుగు చున్నది. వ్యభిచార్యంశములోని వైచిత్ర్య ముత్తమోత్తమకము వలన గలుగు చున్నది. కాగా వీని కతిరిక్తముగా నేయంశమును లేదు. కావున లాస్యాంగములు పదియని నిశ్చయించుటయె యుక్తము. వాగ్భాగ ముపరంజక మయిన నల్పము. స్వరసమయిన తద్వైచిత్ర్య మును ముని యధికముగనె నిరూపించినాడు. అలౌకిక మయిన వైచి త్ర్యాంశము రసమున సమతిశయితముగా నుపయోగించు ననుట మునికి సమ్మతము. నాట్యము రసాత్మక మనుటయె భరతునకు సమ్మ తము. "అలౌకిక వైచిత్ర్యసారో హి రసః" మా భట్టలోతు లిట్లే యనిరి.

"లక్షణాలంకృతిగుణా దోషాః శబ్దప్రవృత్తయః
వృత్తిసధ్యంగ సంరంభః సంభారో యః కవేః కిల
అన్యోన్యస్యానుకూల్యేన సంభూయైవ సముత్థితైః
ఝటిత్యేవ రసా యత్ర వ్యజ్యంతే హ్లాదిభిర్గుణైః
వృత్తైః సరలబంధైర్యత్ స్నిగ్ధైః చూర్ణపదైరపి
అశ్లిష్టహృద్యఘటనం భాషయా సుప్రసిద్ధయా
యచ్ఛేదృశ్యకావ్యమాత్రం స్వదసభావానుభావకం
సామాన్యాభినయే ప్రోక్తం వాచ్యాభినయసంజ్ఞయా
ఏవంప్రకారం యత్కించిద్వస్తుజాతం కథార్పితం
అన్యూనాధిక సామగ్రీ పరిణామాన్మహద్రసం
రసపోషాయ తజ్జాతం లోకాత్ నాట్యజగత్ స్వయం
ప్రతిభాయాః ప్రగల్భాయాః సర్వస్వం కవివేధసః"

లక్షణము లలంకారములు గుణములు దోషములు శబ్దప్రవృ త్తులు వృత్తులు సంధ్యంగములు వీని సంరంభమంతయు కవి సంభా

సుకవి యభినేయకావ్యము నీ విధముగా నిర్మింప వలెను. ఇందు నాటక మనునది సర్వాభినేయ కావ్యమాత్రోపలక్షణము. అయిదు సంధులు సంభవించునేని కూర్పవలెను. కొన్నిటిలో నయిదు కుదురవు. అందుచే పంచసంధి యనుట సంభవార్థకము. నాలుగు వృత్తులు కైశిక్యాదులు. అరువదినాలుగు సంధ్యంగములు సుసంగతములుగా నుండవలెను. కావ్యలక్షణములు ముప్పదియా రుండవలెను. గుణాలంకార భూషితము కావలెను. మహారసము= పురుషార్థోపయోగులగు రసము లుండుట; "మహాన్తో రసాః యత్ర." మహాభోగము= రంజనాప్రధాన మయిన రస ముండుట యని భావము. "ఆభోగ" మని కొందరిభావము. మహారసము మహాభోగ మనుటలో నీ భావము సూచితము కా గలదు. రస మొక్కటి. అది మహారసము. శృంగారాదు లవాంతర కాల్పనిక స్వరూపములు. ఈ యంశము నిరూపితచరము. కావ్యము పార్యంతిక మహాప్రతీతిలో మహారస సముచితము లయిన విభావాదివిశిష్టతలు కలది కావలెను. అప్పుడట్టి కావ్యము సహృదయసామాజికులకు మహాభోగ మగును. అభినేయ ముదాత్తవచనాన్విత మగుచో శ్లేషప్రసాదాది గుణాభోగముల స్వీకరించును. మహాపురుష సంచారము సాధ్వాచారజనప్రియ మగుట యుదాత్తతానిదానము. సుశ్లిష్టసంధిసంయోగముగా నుండుటచే సంధ్యంతరములును సమానీతము లగును. సుప్రయోగ మనుట లాస్యాంగసూచకము. సుఖాశ్రయ మనుట ఛందోవృత్తవైచిత్ర్యము సూచితము. కావ్యమున వివక్షితార్థము మృదు శబ్దములచే నభిహితము కావలెను. కాగా మాధుర్య ప్రసాదార్థవ్యక్తిగుణముల ప్రకర్షము సూచిత మయినది. కవి నాటకము నిట్లు నిర్మింపవలెను. ఇట్లు నాటకము నిర్మించునాతడె కవి.

౧౧౦ అవస్థా యా తు లోకస్య సుఖదుఃఖసముద్భవా
నానాపురుషసంచారా నాటకేఽసౌ విధీయతే

లోకమునకు సంబంధించిన సుఖదుఃఖ సముద్భూత మయిన యవస్థ నానాపురుషసంచారము కలదై నాటకమున నిబద్ధ మగును. నానాపురుషులందా యవస్థ యేకభావానుప్రవేశము కలదై సంచా

రము పొందును. రసాత్మక మయిన యనుప్రవేశమున సంచారము కలదగును గాన నా యవస్థ రసరూపత్వము పొందున దగును. నాటకమున విధీయమాన మగుట సంపాద్యమాన మగుట సర్వము రసరూపతానయన ముద్బోధించును. నాటకము నందుపనిబద్ధము లగునవి యన్నియు రసావస్థానములగుట మొదట నిరూపితమె. జ్ఞానము శిల్పము విద్యకల కర్మయోగము సర్వము నాట్యము నందున్నది. ఇందు లేనిది లేదు. నానావస్థాంతరాత్మక మయిన లోకస్వభావ మంగాద్యభినయయుక్తమై నాట్యమగు ననుటయు నిరూపిత మయినది. దేవతలు ఋషులు రాజులు మేధావులు వీరందరి పూర్వవృత్తానుచరితమె నాటక మగును. పూర్వవృత్తానుచరితము నాటకశబ్దార్థ మెట్లగునను కొందురు కాబోలు. ఇదిగో!

౧౧౨. యస్మాత్స్వభావం సంత్యజ్య సాంగోపాంగ గతిక్రమైః
ప్రయుజ్యతే జ్ఞాయతే చ తస్మాద్వై నాటకం స్మృతం.
౧౧౩. సర్వభావైః సర్వరసైః సర్వకర్మప్రవృత్తిభిః
నానావస్థాంతరోపేతం నాటకం సంవిధీయతే.

ప్రయోక్తలు ప్రయోగసమయమున లోకసిద్ధమయిన స్వభావమును విడనాడి సాంగోపాంగము లయిన గతిక్రమములతో ప్రయోగము నిర్వహింతురు గాన నిది నాటక మయినది. "నట నతౌ" అని ధాతువు. తదర్థము నమనము. స్వభావత్యాగమున ప్రహ్వీభావముతో నుండుట నాటకపదార్థమున గోచర మగును. సర్వభావములతో సర్వ రసములతో సర్వకర్మప్రవృత్తులతో నానావస్థాంతర సముపేతముగా నాటకసంవిధాన మున్నది. ఇట్టి దీని నిర్మాణమునకె కవి యతించిన కవి యగును. లోకస్వభావము చూచి నరుల బలాబలములు గుర్తించి వారి యంగ రంగ భోగ రాగములు తెలిసి యుక్తు లుక్తులు పట్టి నాటకమును నిర్మింప వలెను,

౧౧౪ భవిష్యతి యుగే ప్రాయో భవిష్యంత్యబుధా నరాః
యే చాపి హి భవిష్యంతి తే యత్నశ్రుతబుద్ధయః

౫౫౫ కర్మశిల్పాని శాస్త్రాణి విచక్షణబలాని చ
సర్వాణ్యేతాని నశ్యంతి యథా లోకః ప్రణశ్యతి.
౫౫౬ తదేవం లోకభాషాణాం ప్రసమీక్ష్య బలాబలం
మృదుశబ్దం సుఖార్థం చ కవిః కుర్యాత్తు నాటకం

రానున్న కాలమున మానవు లందరు సామాన్యముగా నబుధు లగుదురు. వారును యత్నశ్రుతబుద్ధులు. యత్నమున విందురు బుద్ధులు సంపాదింతురు. కర్మలు శిల్పములు శాస్త్రములు పరిశీలనములు బలములు సర్వవిశేషములు నష్టప్రాయము లగును. అప్పుడు లోకమె నష్ట మగును. కాన నా సమయమున లోకభాషల బలాబలరీతుల గుర్తించి కవి మృదుశబ్దముగా సుఖార్థముగా నాటకమును నిర్మింపవలెను. త్రేతలోని యీ మాట ద్వాపర కలియుగ విశేషములను సూచించు చున్నది. ఆ యుగములందు కర్మశిల్పాదులె నశించు ననుట కాదు, ఈ వచనము సమస్తనాట్యాంగోపలక్షణము. అప్పుడు కవి నిర్మింపవలయు ననుట కవిపర మయిన యుపదేశము. కాని నటులు ప్రయోగింతురు. సహృదయులు తెలియుదురు గావున వారలకును స్వభావపరిత్యాగపురస్సర మయిన నమనము సంభావనాకృత మయిన యౌచిత్యానుసారమున చెప్పదగినదె యున్నది.

౫౫౭. చేక్రీడితాద్యైశ్శబ్దైస్తు కావ్యబంధా భవంతి యే
వేశ్యా ఇవ న తే భాంతి కమండలుధరైః ద్విజైః

చేక్రీడితము మొదలయిన వైయాకరణ గ్రామ్య శబ్దములతో కావ్యబంధము లుండునేని కమండలువులు ధరించిన ద్విజులతో వేశ్య లున్నట్లు రమణీయముగా నుండవు. రసభావోచితము లయిన శబ్దముల సంపత్తి యుండవలయు ననుట యిందలి యుపదేశము. ఇప్పటికి నిరూపించిన భారతీయు దశరూపవిధానము. కవిప్రయోక్త లనుసరింప దగిన విశేషములు సవిశేషముగా నిరూపితము లయినవి. ఈయుక్త సంవిధానసమీక్ష కథావిస్తృతికి రసభావఘటన మున కుపయోగించు ననుట పునరుక్త మయిన నావశ్యక మగుచున్నది.

వృత్తివివేకము

వృత్తిభేదమున కావ్యభేదము కలుగును. వృత్తులేమో తెలియ లేదు. వాని యవధారణ మావశ్యకము. కాయవాఙ్మానసముల చేష్టలె వైచిత్ర్యసహితములై వృత్తు లగును. కాని యా చేష్టలు సమస్తజీవలోకమున వ్యాపించినవై యిదంప్రథమముగా ప్రవర్తించి నవి కాక చిరకాలముగా ప్రవర్తించునవై ప్రవాహరూపమున ప్రస రించుచున్నవి. అయిన నవి విశిష్టహృదయావేశమున గూడుకొనిన వయినచో వృత్తు లగును. నాట్యోపకారు లగును. ఆవేశము తారతమ్యస్వరూపమున నుండుటచే లౌకిక మలౌకిక మని రెండువిధములు. అందు లౌకికావేశము సుఖదుఃఖముల తారతమ్యకృతముగా నుండునే. కాని రసాగమమున సమాస్వాద్యము కాదు. రసమీమాంసలో నీ యంశము విపులముగనె విశదీకృత మయినది. అలౌకికావేశ మావేశమె కాదు. కవికి వలె సామాజికునకు వలె ననావేశ మయిన నావేశమయముగనుండును. ఒకానొక సముచితావసరమున హృదయసంవాదసరసమై భాసించు నదియె సాధారణ్యస్థితిలో చమత్కారగోచర వ్యాపారవిశేషముగా రసోపకరణము కాగలదు. అట్టి విధానము కృతయుగారంభమున భగవానుడు వాసుదేవునకు సంబంధించి రమ్య మయినది. సకలసిద్ధికై వాసుదేవు డొనరింప వలసిన కర్తవ్య మేదియు లేదు. లోకానుగ్రహమె భగవానుని కార్యలీల. లోకసాధారణభావమున నాత డావేశమయుడుగా భాసించుటయె కాని యాత డనావేశుడు. మొదట భగవానుడె యట్టివాడు. ఈ వృత్తి విషయమున పూర్వసృష్టిగత మయిన వ్యాపారమును గుర్తింప వలెను. ప్రలయ మహారజనీ ప్రస్తావముతో దీని నిరూపింప వలసి యున్నది. అప్పుడే కదా ప్రపంచ మంతయు ప్రభ్రష్ట మయినది. అచ్యుతభగవాను డీ జగమేకార్ణవ మొనరించి నాగపర్యంకమున శయనించి యుండగా వీర్యబలమున మత్తు లయిన మధుకైటభు లను నిద్ద రసురులు వచ్చి యుద్ధ మొనరింప వలెనని యనిరి. బాహువు లప్పళించుచు భూత భావన ప్రభువును జాను ముష్టి ఘాతముల బొడిచి యుద్ధ మొనరించిరి. సముద్రము కంపించు నట్లు నానాధిక్షేపములతో పరుష

వచనములతో తూలనాడిరి. వారట్లు పలుకుచుండగా విని వ్యథపడి బ్రహ్మ యిట్లనెను. "కిమిదం భారతీవృత్తిః వాగ్భిరేవ ప్రవర్తతే" ఏమిది? కేవలము మాటలతో భారతీవృత్తి సాగినదే! ఉత్తరోత్తర మతిశయించి నదే! మితి మీరినదే! వాసుదేవా! ఇక వీరి వధింపుము!" ఈ బ్రహ్మవచనము విని మధుసూదను డిట్లనెను.

౫౫౮. కార్యహేతోర్మయా బ్రహ్మన్! భారతీయం వినిర్మితా
వదతాం వాక్యభూయిష్ఠా భారతీయం భవిష్యతి

"బ్రహ్మ! ఒక కార్యమునకై నే నీ భారతిని నిర్మించితిని. ఇక నిది కవుల వాక్యరచనాతిశయము కలదై "భారతి" కాగలదు. వీరి నిక వధించెదను." ఈ సందర్భములో నీ యంశమును గుర్తింప వలెను. కృతయుగములో నీ వృత్తివ్యవహారము వెలువడినది. త్రేతాయుగములో నిది యున్న్యుని పొందలేదు. ఆదికవి వాల్మీకి యట్టివాడని ప్రవాద మున్నది. ప్రలయానంతరము కృతయుగము రానున్నప్పు డా సంధ్యవసరమున నడ్డుతగిలిన వారి దర్పము పోగొట్టి విఘ్నముల దూరీకరించి సమారభించు సృష్టిసంపత్తిలో "కొంతకాలమునకు వాల్మీకిముని ప్రాదుర్భవింప గలడు అను సాధారణ్యాశయమునకె విష్ణుదేవుడు వృత్తిస్రష్ట యయినాడు. ఆతడె వృత్తినిర్మాత యని యిందు నిర్దిష్ట మయినది. మధుకైటభులు వృత్తినిర్మాతలు కారు. వారు శాకితావేశపరులు. ఉద్రిక్తతమ మయిన తమోగుణము కలవారు. వారి స్వాంత మట్లు తమస్సంతానిత మయినది. వా రవిద్యామయులయినారు. ఆనందసార మనునది విద్యావకాశవశమున హృదయకమలము వికసింపగా పరిమలరూపమున నుండును. అది రసోపయోగి. అందు వ్యాపారావేశము లేదు. అట్టి దది దైత్యులందు సంభవింపదు. భగవానునందె సంభవించును. నటునివలె ననావేశదర్శను డగుట వలన భగవానుడె వృత్తిప్రవర్తయిత, మధుకైటభులు కారని గుర్తించిన బ్రహ్మ "కిమిదం భారతీవృత్తిః వాగ్భిరేవ ప్రవర్తతే" యని నాడు. బ్రహ్మ యిట్లనినా డనుటచే నాత డప్పుడు ప్రేక్షకత్వము వహించినా డని భావము. ఈ వృత్తులకు సామాజికహృదయములందె విశ్రాంతిప్రాధాన్య మున్నది. రసచర్వణ సామాజికనిష్ఠము కదా! వృత్తులకు నాట్యోపయోగము కార్యద్వారమునకె కలుగును.

వాచికప్రాధాన్య మున్నప్పుడు భారతీవృత్తి. భారతీశబ్దమున వాక్కు నిర్దిష్ట మగును.

యుద్ధమార్గవిశారదు లయిన మధుకైటభ దైత్యులిద్దరు శుద్ధా వికృతాంగములతో యుద్ధ మొనరించిరి. అంగహారణములతో గూడు కొనిన యంగవిక్షేపములను వారు ప్రయోగించిరె కాని వా రుత్ప్రే క్షించిన వైచిత్ర్యమేమియు నందు లేదు. వారట్లు యుద్ధ మొనరించు నప్పుడు.

౫౫౯. భూమిసంయోగ సంస్థానైః పదన్యాసై ర్హరే స్తదా
అతిభారోఽభవద్భూమేః భారతీ తత్ర నిర్మితా

శ్రీవిష్ణు పాదవిన్యాసములచే భూమి కతిభారము కలిగినది. విష్ణుపదములు భూమిసంయోగమున ఉద్ఘట్టితసంకుచితాదిరూపమున సంస్థానము కలవైనవి. అట్టి పాదవిన్యాసములచే నతిభారము కలిగినది. అ తి భా ర మని యక్షరసామ్యమున గూడ భారతీనిర్వచనము సూచితము. ఇందు నటవ్యాపార మున్నను ఆంతరవికల్పాత్మకము లయిన వాక్కుల సంజల్ప బాహుల్య మున్నప్పుడె భారతీవృత్తి యగునని సూచితము. వాసుదేవుని నానాపదవిన్యాస సమ సమయమున వాగ్వ్యాపార మయిన భారతీవృత్తి నిర్మిత మయినది.

౫౬౦ వల్గితైః శార్ఙ్గధనుష స్తీవ్రై ర్దీప్తతరై రధ
సత్త్వాధికై రసంభ్రాంతైః సాత్త్వతీ తత్ర నిర్మితా

శ్రీవాసుదేవుని తీవ్ర దీప్తతర వల్గితములచే సాత్వతీవృత్తి నిర్మిత మయినది. అప్పటి యా వల్గితముల సంభ్రాంతములు సత్త్వాధికములు. మనోవ్యాపారాధిక్య మున్ననె సాత్వతీవృత్తి కలుగును. సత్వస్వరూప మున్న వారలకె యిది కలుగును. ఈ యుద్ధసమయము లోని సత్వము పరచ్ఛిద్రాన్వేషణమునకు తగిన యుపాయములతో గూడిన యొకానొక లాఘవప్రక్రియ. ఇం దప్రతితాన మయిన వైచిత్ర్య ముండును. తదుత్ప్రేక్షిత మయిన ప్రకాశ ముండును. ఇట్టి సత్త్వాధికవల్గనములె సాత్వతిని నిర్మించినవి.

౫౬౧ విచిత్రై రంగహారైస్తు దేవో లీలాసమన్వితైః
బబంధ యచ్ఛిఖాపాశం కైశికీ తత్ర నిర్మితా

వాసుదేవుడు డప్పుడు లీలాసమన్వితము లయిన విచిత్రాంగహారముల ప్రదర్శించెను. ఆ యంగహారము లందె శిఖాపాశము బంధించెను. అప్పుడు కైశికి నిర్మిత మయినది. వాసుదేవుడు స్వయముత్ప్రేక్షించిన వైచిత్ర్య మొకటి యిం దున్నది. అదిలేక యుద్ధవిశారదు లగు దైత్యుల నిర్జించు టెట్లు? వారిద్ద రేకాగమానుసంధానమున సంబుద్ధి సంబోధన సంబంధము కలవారై యుద్ధమొనరించుచున్నారు. జయమెవ్వరికో? పరాజయ మెవ్వరికో? అందునని విష్ణువు పట్టబంధము బంధించినారు. శృంగారస్థానము లయిన లక్ష్మీసంభోగాదుల నాత డప్పుడుస్మరించెను. లీలతో విలాసముతో కేశపాశము బంధించుచు నుదాసీనముగ నుండెను. అప్పటి లీలారచనమె కైశికీ నిర్మితి హేతు వయినది.

౫౬-౨ సంరంభావేగ బహులై ర్నానాచారీ సముత్థితైః
నియుద్ధకరణై శ్చిత్రైః ఉత్పన్నారభటీ తతః

విష్ణువు దైత్యులతో నియుద్ధ మారంభించినాడు. నియుద్ధమునకు సముచితము లయిన చిత్రవిచిత్రము లగు కరణములు ప్రయోగించినాడు. అవి యన్నియు నానావిధచారీమండలముల కలయికతో సముత్థితము లయినవి. వానిలో సంరంభ మావేగము బహులముగా నున్నది. సామాన్యముగ నిశ్శంకముగ ప్రవర్తించువారు చారీమండలగతులలో దిగబడిపోవుదురు. వారిని సుఖముగా జయింప వచ్చును. అట్టి చారీగతిలో కాని కరణప్రయోగములో గాని వాసుదేవునకు పరిశ్రమాపనయమును సంపన్న మగును. దైత్యు లావిష్టులు. విష్ణువస్తావిష్టదేవుడు. ఇప్పటి చిత్ర నియుద్ధ కరణములతో నారభటి యుత్పన్న మయినది.

౫౬-౩ యాం యాం దేవస్సమాచష్టే క్రియాం వృత్తిషు సంస్థితాం
తాం తదర్థానుగై ర్దృష్టైః ద్రుహిణః ప్రత్యపూజయత్.

శ్రీవాసుదేవదేవు డే యే క్రియను వృత్తిసంగత మగునట్లు స్వసమారంభమున సూచించెనో యా యా వృత్తిసంస్థిత మయిన క్రియను బ్రహ్మ తదర్థానుగతము లయిన విధానములచే పరిపూజనము చేసెను. నాలుగివి యిట్లు వృత్తులయినవి. క్రియాసర్వస్వ మంతయు

వృత్తిచతుష్టయ వ్యాప్తమగును. వాఙ్మనఃకాయచేష్టల కతిరిక్తముగా నే కర్మయు నుండదు. క్రియాశూన్య మయిన యంశ మెచట లేదు. మూర్ఛామోహ మరణాదులలో గూడ సూక్ష్మ ప్రాణ పరిస్పందాను లచే సంచిత పరిస్పందమును సంభావింప గలము. మృతు డగువాడు త్యాగపాషాణకల్పుడు. మృతవృత్తి కథనమున స్వపర మేమియు నుండదు. తదన్యుల శోకాదివిభావనము చక్కగ ప్రతిపాదించినచో కావ్యాంగము కాగలదు. అట్టి దది కరుణరసాక్రాంతమై కావ్యమున వ్యావర్ణనీయ మగును. కావ్యసందర్భము సర్వము రసభావపర్యవసిత మగును. రసభావములు చేతనములందే యుండును. చేతనులలో వ్యాపారత్రయ శూన్యముగా నే కావ్యాంశ ముండదు. వృత్తిచతుష్ట యము వ్యాపారత్రయానుగతముగా నున్నది. వాచికము భారతి. సాత్త్వి కము సాత్వతి. కాయికము కైశికి యారభటి. లలిత లీలా విలాస కాయక్రియ కైశికి యయినది. సముద్ధత గతిక కాయక్రియ యారభటి యయినది. ఇట్లు వృత్తులు నాలుగె యగుచుండగా గొందరు భరతాభిప్రాయమును హృదయసంవాదమున గుర్తింపజాలక పంచ వృత్తులని రెండే వృత్తులని యనిరి. ఆ పండితసహృదయమన్యులు పరికల్పించిన ప్రవాదముల పరిశీలింప నక్కఱలేదు. ఇది యిదివరలో నిదర్శితప్రాయ మయిన నిపుడు ప్రదర్శిత మయినది.

మధు కైటభ దైత్యు లిద్దరు నిహతు లయిరి. అప్పుడు బ్రహ్మ శత్రుసూదను డయిన వాసుదేవ నారాయణుని చేరి యిట్లనెను. బ్రహ్మ భక్త్యావేశవృత్తి కలవాడు. కవియు నట్లె కావలెను. రసా విష్టత్వమె కవి ముఖ్యరూపము. అతని విస్తారణాత్మక మయిన వర్ణనా సంపదయు రసనిష్ఠమె కావలెను. బ్రహ్మ వాక్కిది.

౫౬౩. అహో! విచిత్రైర్విషమైః స్ఫుటైః సలలితైరపి
అంగహారైః కృతం దేవ! త్వయా దానవనాశనం

౫౬౪. తస్మాదయం హి లోకస్య నియుద్ధసమయక్రమః
సర్వశాస్త్రవిమోక్షేషు "న్యాయ" సంజ్ఞో భవిష్యతి

దేవా! లలితాంగహారములతో దానవనాశన మొనర్చితివే! ప్రదర్శితాంగహారములందు విచిత్రత యున్నది. విషమత్వ

మున్నది. స్ఫుటత్వ మున్నది. అవి సలలితములు. ఇక నిట్లుపై మీ యీ మల్లయుద్ధరీతి సర్వవిధశస్త్ర్ర వినియోగములం దనుగత మగును. అందిది "న్యాయము" అనెడు సంజ్ఞ కలది కాగలదు. మీరు ప్రదర్శించిన యీ యంగహారములు ప్రసిద్ధ శస్త్రాగమములందు గోచరింపవు. ఇందలి ప్రకారములు శస్త్రశాస్త్ర కోవిదుల కగమ్యములు. ఇవి యద్భుతములు. సర్వలక్షణ ప్రసిద్ధము లయినను చిత్రములు స్వార్థోత్ప్రేక్షిత వైచిత్ర్యము కలవి. ఇవి యన్నియు లోచన గోచరములై యతిరమ్యములుగా నున్నవగుట సలలితము లయినవి. దేవా! ఈ నియుద్ధ సమయ క్రమములు నీవె యావిష్కరించితివి. భవదుపజ్ఞాతము లయిన వైచిత్ర్యములతో నివి యుపబృంహితములై యున్నవి. వైచిత్ర్యమున్నను శస్త్రాగమపరిత్యాగము లేదు. "నియుద్ధ క్రమః= క్రమః పరిక్రమణం క్రమో వా శత్రు విక్రమణ యోగేపి గతాగతస్య నిభృతం శస్త్రాదిశూన్యం యుద్ధం నియుద్ధం మల్లయుద్ధం." శత్రువు విక్రమించునప్పుడు గతాగతములకు సంబంధించిన శస్త్రాది శూన్యమగు నిభృత మయిన యుద్ధమును నియుద్ధ మందురు. ఇదియె మల్లయుద్ధము. ఇందలి పరిక్రమణము క్రమము నియుద్ధక్రమము. ఈ విశిష్టత ప్రకృతము కేవలము మల్లయుద్ధగతముగా నున్నను నానా వైచిత్ర్య సంబంధమున సర్వవిధ శస్త్రాస్త్రయుద్ధములలో నుపయోగింప గలదు.

౫౬౫. న్యాయాశ్రితై రంగహారై ర్న్యాయాచ్చైవ సముత్థితైః
యస్మాద్యుద్ధా నివర్తంతే తస్మాన్న్యాయాః ప్రకీర్తితాః

సాంకేతిక మయిన న్యాయ పదమున కిందు స్వరూపకథన మున్నది. ఆంగికాభినయ నిరూపణములో న్యాయ శబ్ద నిర్వచనము నిరూపితమె. అయినను ప్రకృతస్మృతి కిట్లు నిరూపింతుము. ఆ యా క్రియలకు సముచితము లయిన యంగముల సమకాలమునని ప్రచరింప జేయుట నృత్తమాతృక యందురు. రెండుగాని మూడుగాని నాలుగు గాని నృత్తమాతృకలు పరస్పరము సంసక్తములై యుండునట్లుగా నేకక్రియగా నాచరించినచో కరణ మందురు. కరణముల యత్రుటిత ప్రయోగ మంగహారము. ఇట్లై యుద్ధాదులలో నృత్తమాతృకా స్థానములందు స్థానకాది క్రియావిశేషములను సంకేతించిరి. వానికి

న్యాయ సంజ్ఞ ప్రసిద్ధమైనది. అంగసముచిత క్రియ న్యాయశబ్దమున గుర్తింప వలెను. పరభంగముతో నాత్మరక్షణముతో నియుద్ధమున నెదుర్కొను మల్లుర క్రియావిశేషము "న్యాయము" అనదగును. కాగా న్యాయమున నుదయించిన న్యాయాశ్రితము లయిన యంగహారములచే యుద్ధములు ప్రవర్తించును గాన న్యాయమను వ్యవహారము ప్రవర్తిత మయిన దని శ్లోకభావము. చారీగతులలో నిది జనించినది. నానాచారుల కిది యాశ్రయ మయినది. కాన నిది న్యాయ మయినది. వేదకుక్షి నిక్షిప్త మయిన యిది చారీసమాకుల మయిన యస్త్రజాతమున గూడ ప్రయుక్త మయినది. నాట్యప్రయోగము లందును నానా భావసమన్వితములు కావ్యబంధసమాశ్రయము లయిన వృత్తులుగా నిరూపితము లయినవి. ఇట్లు వృత్తుల స్వరూప పరిచయము సూచిత మయినది. ఈ వృత్తుల కిక నాట్యము ననుసరించిన యవతరణ విధానమును వ్యాఖ్యానింప వలయును.

౩౯౯. చరితై ర్యస్య దేవస్య జప్యం యద్యాదృశం కృతం
ఋషిభి స్తాదృశీ వృత్తిః కృతా పాఠ్యాది సంయుతా
౩౯౪. నాట్యవేద సముత్పన్నా వాగంగాభినయాత్మికా
మయా కావ్యక్రియాహేతోః ప్రక్షిప్తా ద్రుహిణాజ్ఞయా
౩౯౫. ఋగ్వేదాద్భారతీ క్షిప్తా యజుర్వేదాచ్చ సాత్వతీ
కైశికీ సామవేదాచ్చ శేషా చాథర్వణాదపి

భగవద్విశ్వచరితములు నాట్యగర్భాభిధేయములుగా నున్నవి. బ్రహ్మ వీని నన్నిటిని భావించి పూర్వము తదుపలక్షితముగా స్తోత్ర కావ్యరూప మగు జప్యము నిర్మించినాడు. అది భావాదిచేష్టాప్రధానమై వెలసినది. బ్రహ్మపుత్రులు ఋషులు బ్రహ్మజప్యము ననుసరించి పాఠ్యాదులతో కూడి యుండునట్లుగా నా వృత్తి ననుసరించిరి. పాఠ్యప్రధానము భారతి. అభినయప్రధానము సాత్వతి, అనుభావాదుల వలన నావేశమయముగా రసప్రధానముగా నుండునది యారభటి, కైశికి గీతవాద్యాద్యుపరంజక ప్రధానము. నాట్యవేదోత్పత్తి నిరూపణావసరములో వేదచతుష్టయమునుండి సంక్రమించిన విశేషముల నిరూపించితిమి. ఇట్లు బ్రహ్మసంప్రదాయమున వెలసిన నాట్యవేదోత్పన్నము వాగంగాభినయాత్మక మయిన యీ వృత్తిని బ్రహ్మ

యాజ్ఞానుసారమున కావ్యక్రియార్థమై కూర్చితిని. (కర్త భరతుడు.) కావ్యరూపతాపాదనము కావ్యక్రియ. అభినేయకావ్యముల కనభినేయ కావ్యములకు వైలక్షణ్యము సంపాదించుటకై యివి ప్రక్షిప్తము లయినవి. (ప్రకర్షేణ క్షిప్తాః) భగవద్వ్యాసుదేవుడు నంశావతారరూపుడు. దురాచరితములు దైత్యు లొనర్తురని సంభావించి వారి వ్యయమున కవతరించిన యవ్యయోదయమూర్తి. ఈ వృత్తు లెట్లు వచ్చినవి? ఈ యాశంకాసమాధిగా నిది సంభావ్యము. ఋగ్వేదమునుండి భారతి, యజుర్వేదమునుండి సాత్వతి, సామవేదమునుండి కైశికి, యాథర్వణమునుండి శేషము సర్వము సంగృహీత మయినది. పరమేశ్వరుడు ఛందోమయుడు కదా! ఛందోమయ వాసుదేవస్వరూపము నుండి వృత్తిప్రకాశము సంగృహీత మయినది.

భారతీ వృత్తి

౨౬౯. యా వాక్ప్రధానా పురుషప్రయోజ్యా స్త్రీవర్జితా సంస్కృత పాఠ్యయుక్తా
స్వనామధేయైః భరతైః ప్రయుక్తా సా భారతీ నామ భవేత్తు వృత్తిః

ఈ సంకేతితము లయిన వృత్తులు లక్ష్యమునందు పరస్పర సంకీర్ణరూపములై బహురూపములుగా నున్నవి. ఇట్లున్నప్పు డొకటి ప్రధానమై యుండవలెను. అప్పుడితరము లప్రధానముగ నవభాసింప గలవు. ఈ వివేకము ప్రదర్శించుటకే యుత్తరగ్రంథ మావశ్యకము. వాఙ్మనఃకాయచేష్టాంశములలో నే చేష్టాంశము కాని పరస్పర మసంకీర్ణముగ నుండదు. కాయచేష్టలు సూక్ష్మమానసచేష్టలతో సూక్ష్మ వాచికచేష్టలతో వ్యాప్తములై యుండును. శబ్దానుగమరహితముగా నెట్టి ప్రత్యయమును లోకమున నుండదు. "న సోఽస్తి ప్రత్యయో లోకే యః శబ్దానుగమాదృతే" మానస వాచిక చేష్టలు కూడ నవశ్యము సూక్ష్మముగా కాయపరిస్పందముతో మందప్రాణ వ్యాపారరూపముతో నుండునే కాని తదతిరిక్తముగా నుండవు. ఈ యంశమునె కొంద రనిరి. "దేహి యర్థక్రియ లన్నిటిలో వాక్కున్నటి నిషా విషయముగ చేయును. వాక్కుత్క్రమించినచో దేహి విసంజ్ఞు డగును. కాష్ఠ కుడ్యముల వలె నగును." అర్థక్రియాసు వాక్సర్వాన్సమీహాతే దేహినః "తదుత్క్రాంతౌ విసంజ్ఞోయం దృశ్యతే కాష్ఠకుడ్యవత్."

నాట్యము నందలి పరిస్పందమే దేని రసోపయోగి లాలిత్యభాగ శూన్యముగ నుండదు. కాన వృత్తు లన్నియు నన్యోన్యసంయుతములు. కేవలము ఒకచో నొకటి కొంత యధిక మగుటచే ప్రధానముగా నట్టి వ్యపదేశము ప్రవర్తిత మయినది.

భారతీప్రాధాన్య మీ విధముగ నుండును. భారతి వాక్ప్రధానము. పురుషులచే ప్రయోగింపదగినది. స్త్రీవర్జితము. కైశికి లోని ప్రాధాన్యము స్త్రీకృతము. భారతి సంస్కృతపాఠ్యయుక్తము. కైశికిలో ప్రాకృతపాఠ్య లాలిత్య మున్నది. ఈ భారతిని భరతసంతానమగుట భరతహితు లయిన నటులు భరతుని ద్వారమున వంశకర నామధేయము కలవారు ప్రయోగించిరి కావున భారతీవృత్తి యయినది. ఈ భారతీభేదములు నాలుగు గలవు. అవి దీని కంగములు; కాని ప్రకారములు కావు. వీనిలో భారతీవృత్త్యంశ మున్నది. వీథి ప్రహసన మనునవి రూపకభేదము లగును గాని రూపకమున కంగములు కావు. నాట్యమున కంగ మగు ననుట నాట్యము సముదాయరూప మని చెప్పిన ట్లగును.

౧ ప్రరోచన	౩ వీథి
౨ ఆముఖము	౪ ప్రహసనము

క్రమముగా నీ నాలుగంశముల స్వరూపలక్షణ మిట్లుండును.

౩౭౦. జయాభ్యుదయినీ చైవ మంగల్యా విజయావహా
సర్వపాపప్రశమనీ పూర్వరంగే ప్రరోచనా
౩౭౧. నటీ విదూషకో నాపి పారిపార్శ్వక ఏవ వా
సూత్రధారేణ సహితాః సంలాపం యత్ర కుర్వతే
౩౭౨. చిత్రైర్వాక్యైః స్వకార్యోత్థై ర్వీథ్యంగై రన్యథాపి వా
ఆముఖం తత్తు విజ్ఞేయం బుధైః ప్రస్తావనాపి వా

ఈ నాల్గింటిలో వీథీప్రహసనముల స్వరూప మిచట చెప్పనక్కరలేదు. ప్రరోచన యాముఖ మిచట లక్షిత మగును. పూర్వరంగాంగముగా నిదివరలో నిరూపిత మయిన ప్రరోచన ప్రకృతభారత్యంగము గనె సంభావనీయము. ప్రరోచన జయ మిచ్చునది. మంగలసంపాదకము. విజయావహము. సర్వపాపముల బోగొట్టును. కావ్యోపక్షేపము

సూచించునదై హేతుయుక్తుల నాశ్రయించి సిద్ధప్రాయముగ విష యము సూచించునది ప్రరోచన.

నటిగాని విదూషకుడుగాని పారిపార్శ్వకుడుగాని సూత్రధారు నితో గూడి సంలాప మొనరింతురు. అప్పుడు వారు ప్రయోగించు చిత్రవాక్యములచే స్వకార్యము సూచిత మగును. స్పష్టము లగు నుక్తిప్రత్యుక్తులచే నయిన సూచిత మగును. ఇట్టి దిది యాముఖము. దీనినే ప్రస్తావన యందురు. ఆముఖమును ప్రవర్తింప జేయుటలో నటీ విదూషక పారిపార్శ్వక సూత్రధారుల సంఘాత ముండును. కార్యావసరమును బట్టి నలుగురు ముగ్గు రిద్ద రుందురు. కాని యన్నిట సూత్రధారుని యావశ్యకత యున్నది. సూత్రధారాదుల స్వకార్య మిట నటవ్యాపారము. నటవ్యాపార నిరూపకము లయినను వారి చిత్రవాక్యములు శ్లిష్టములై వక్రోక్తిసహితములై ప్రత్యుక్తిప్రాయ ములుగా నుండును. భావిరూపక కార్యానుకూలముగా విషయము ననుసరించునవి యగును. ఇట్టి యీ వృత్త్యంశమున కిచట నాముఖ మనిపేరు. ముఖసంధి ప్రారంభమునకు పూర్వామె యిది యుండునని భావము. ఇందు ప్రారంభ మీషన్ముఖముగా నుండును గావున నాముఖ మనియు భావింప దగును. దీనినే ప్రస్తావన యందురు. దీనిచే కథాంశము ప్రస్తావిత మగును గావున నట్లు ననవచ్చును. ఒకప్పుడు పూర్వరంగవిధి కార్యాభిముఖముగా సమానీత మగును. కార్యా రంభ మేని పూర్వరంగాభిముఖముగా నునీత మగును. పూర్వరంగ మున స్థాపకుడును సూత్రధారతుల్య గుణాకారుడై ప్రయోగించునప్పు డిది కవికృతాముఖ మగును.

పూర్వరంగప్రసంగములో నొక ప్రస్తావన యున్నది. అదియు భారతీభేదమె. ఈ ద్వైవిధ్యాభిధాన ప్రయాస మేల? అని కొంద రాశంకింతురు. వేణీప్రస్తావనలో సూత్రధారుడు "క్రుద్ధభీము డిటు వచ్చుచున్నాడు. ఈతని యెదుట యుండుట యుక్తము కాదు" అనుట యాతని సత్త్వావేశమువలనని సంగతము. అసత్త్వావేశము ప్రకా శింపజేయుటకై సామాజికులకు సాక్షాత్కారకల్ప మయిన యర్థ్యవ సాయసంపత్తి నిచ్చుటకై సమర్థ మగునని భావింప వలెను. ఒకడో

కడు శిశుసంత్రాస మునకై యొకానొక యాకృతి ననుసరించి భయపడని వాడయినను త్రాస సంరంభ గర్భముగా "వీడుగో! రాక్షసుడు వచ్చె" ననును సత్త్వశుద్ధితో నన్నిటి నాచరించుట భావనిర్ణయములో నిరూపితములు.

ఆముఖమున కయిదంగము లున్నవి. ఇవి భేదములు

౧ ఉద్ఘాత్యకము, ౨ కథోద్ఘాతము
౩ ప్రయోగాతిశయము ౪ ప్రవృత్తకము
౫ అవలగితము.

ఉద్ఘాత్యకావలగితముల స్వరూపమిదివరలో నిరూపితము. మిగులువాని స్వరూపము వ్యాఖ్యానింప వలెను.

౫౬౩. సూత్రధారస్య వాక్యం వా యత్ర వాక్యార్థమేవ వా
గృహీత్వా ప్రవిశేత్పాత్రం కథోద్ఘాతః స కీర్తితః
౫౬౪. ప్రయోగే తు ప్రయోగం తు సూత్రధారః ప్రయోజయేత్
తతశ్చ ప్రవిశేత్పాత్రం ప్రయోగాతిశయో హి సః.

ప్రస్తావనాంగము లయిదు. వీని నొకేసారి ప్రయోగింప ప్రస్తావన ప్రయుక్త మగునని తలచరాదు. ఇది ముని యభిమతము కాదు. వీనిలో నొకదాని సుశ్లిష్టముగా యోజనము చేసి యర్థయుక్తులతో పాత్రగ్రంథములతో ససంబంధముగా నాముఖమును నిర్వహించుటయె భరతసమ్మతము. పూర్వము నిరూపించిన ప్రస్తావనములో నెన్నియో వీథ్యంగము లున్నవి. ఆముఖ సామాన్య లక్షణములో గూడ వీథ్యంగముల ప్రసక్తి యున్నది. ఉద్ఘాత్యకావలగితములకు పూర్వమె లక్షణము నిర్ణీత మయినది. రాదగు కావ్యార్థప్రస్తావనములో వీనికి కొంత ప్రవేశముఖ్యత యున్నట్లు భావింప వచ్చును.

సూత్రధారుని వాక్యమును గాని వాక్యార్థమును గాని స్వీకరించి పాత్రము ప్రవేశించునేని కథోద్ఘాత మందురు. రత్నావలిలో సూత్రధారుడు పలికిన "ద్వీపా దన్యస్మాత్" అను వాక్యమును గ్రహించి యౌగంధరాయణుడు ప్రవేశించుట కథోద్ఘాత మయినది. వాక్యార్థమును స్వీకరించి ప్రవేశించుటను పరిశీలించు కొనునది. "కథా కావ్యార్థరూపా, ఉర్థ్వమేవ హన్యతే గమ్యతే తత్రేతి కథోద్ఘాతః"

కావ్యార్థరూపమయిన కథ మొదటనే గమనమున గోచరించుటచే నిది కథోద్ఘాతము.

ప్రస్తావనాత్మక ప్రయోగమందు నాట్యాత్మక మయిన భావిత ప్రయోగమును సూత్రధారుడు ప్రయోగింపగా పాత్రప్రవేశ మున్నచో ప్రయోగాతిశయ మగును.. సూత్రధారుడే ప్రయోగమున ప్రయోగ మును కూర్చుట, ఒకే పెట్టెకు సంబంధించిన రెండు మూతల నొక పర్యాయమె తెఱచుటగా భావింప వచ్చును. ఇట్లు ప్రయోగద్వయ శ్లేషణ మున్నందున ప్రయోగాతిశయ మగును. విక్రమోర్వశీయ ములో, "ఆకసమున కురరీశబ్దము వలె నున్నదే!" తెలిసినదిలే! కైలాసమునుండి వచ్చు నూర్వశి నర్ధమార్గమున దానవులు బందీక రింప అప్సరఃకన్యలు కరుణాక్రందనము చేయుచున్నారు" అనుటలో ప్రయోగాతిశయమ్ము సంగతము.

౫౭౫. కాలప్రవృత్తి మాశ్రిత్య వర్ణనా యా ప్రయుజ్యతే
తదాశ్రయాచ్చ పాత్రస్య ప్రవేశ స్తత్ప్రవృత్తకం

ఒకానొక కాలప్రవృత్తి ననుసరించి సూత్రధారు డేదేని వస్తువు వర్ణించి నప్పుడు తదాశ్రయమున పాత్రప్రవేశ ముండునేని యది ప్రవృత్తక మగును. కాలప్రవృత్తిననుసరించిన స్వార్థ మం దుండుటచే నది ప్రవృత్తకము. వేణిలో సూత్రధారుడు శరద్వర్ణన ప్రస్తావమున ధార్తరాష్ట్ర హంస వర్ణన మొనరింప నదే వస్తువు ననుసరించి యంకపాత్ర ప్రవేశించుట ప్రవృత్తక మయినది.

౫౭౬. ఏషామన్యతమం శ్లిష్టం యోజయిత్వార్థయుక్తిభిః
పాత్రగ్రంథై రసంబంధం ప్రకుర్యాదాముఖం తతః

ఈ పంచాంగములలో వస్తుభావానుకూలముగా సుశ్లిష్టముగా నుండు దానిని అర్థయోగ మనుసరించి యోజనము చేయవలెను. ఇందలి గద్వయము సంభవించినను కూర్పవచ్చును. అందు నిషేధము లేదు. ఈ యాముఖము పాత్రగ్రంథములచే నసంబంధముగ నుండ వలెను. బహుపాత్ర లుండనక్కఱ లేదు. ఆముఖ మల్పపాత్రముగా నున్నను గ్రంథబహులముగా నుండుట తథారూపముగా నుండును.

ఈ ద్యాముఖ మిట్లు వివిధాశ్రయము. ఇక లక్షణయుక్త మయిన సాత్వతీవిధానము నిరూపించెదము.

సాత్వతీ వృత్తి

౩౭౭. యా సాత్వతేనేహ గుణేన యుక్తా
న్యాయేన వృత్తేన సమన్వితా చ
హర్షోత్కటా సంహృత శోకభావా
సా సాత్వతీ నామ భవేత్తు వృత్తిః

౩౭౮. వాగంగాభినయవతీ సత్వోత్థాన వచన ప్రకరణేషు
సత్వాధికారయుక్తా విజ్ఞేయా సాత్వతీ వృత్తిః
వీరాద్భుత రౌద్రరసా నిరస్త శృంగార కరుణ నిర్వేదా
ఉద్ధత పురుషప్రాయా పరస్పరాధర్షణ కృతా చ

సాత్వతీ వృత్తిలో సాత్వత గుణ మున్నది. సాత్వతగుణము మానసవ్యాపారము. సత్వము ప్రకాశస్వభావము. అదియున్న మనస్సు సతత్వము. దాన గలుగునది సాత్వతము. ఇందు న్యాయ వృత్తము కూడి యున్నది. ఇదిహర్షోత్కటము. శోకభావము దీనిలో సంహృత మగును. సాత్వతిలో వాగంగాభినయము లున్నవి. సత్వా ధార మయిన వచనము కల కావ్యఖండములందు వాగంగాభినయము లుండు ననుట సత్వాధికారమె సూచితము. సాత్వికాభినయ మధిక మని భావము. సత్వాధిక్యక్రియతో సాత్వతీవృత్తి యుండునని భావము. సాత్వతిలో వీరాద్భుత రౌద్ర రసములె ముఖ్యములు. ఇందు శృంగార కరుణ నిర్వేదములు నిరస్తములు. సాత్వతి యుద్ధత పురుష బహుళమై పరస్పర మాధర్షణముతో గూడి యుండును.

శృంగారమునందు మనస్సు విషయనిమగ్న మగును. కరుణము నందు కాందిశీక మగును. నిర్వేదమున మూఢ మగును. కొంతగా మానసవ్యాపారము శృంగారాదులలో నున్నను క్రోధవిస్మయోత్సా హము లందు వలె సాతిశయముగా పరిస్ఫురింపదు. ఉద్ధతపురుషుల యాధర్షణ మనునది మాటలచే తిరస్కరించుట. నాట్యతత్వజ్ఞు లీ సాత్వతీ వృత్తిలో నాలుగు భేదములు పరిగణించిరి.

౧ ఉత్థాపకము ౨. పరివర్తకము
౩. సంలాపకము ౪. సంఘాత్యము

ఇక వీని స్వరూపలక్షణములు నిరూపితము లగును.

౨౪౯. అహముత్థాస్యామి తం తావద్దర్శయాత్మనః శక్తిం
ఇతి సంఘర్షసముత్థః తజ్జైరుత్థాపకో జ్ఞేయః

౨౫౦. ఉత్థానసమారబ్ధా నర్థా నుత్సృజ్య యోఽర్థయోగ వశాత్
అన్యాసర్థాన్ భజతే న చాపి పరివర్తకో జ్ఞేయః

౨౫౧. సాధర్షజో నిరాధర్షజోఽపి వా రాగవచన సంయుక్తః
సాధిక్షేపాలాపో జ్ఞేయః సంలాపకః సోఽపి

౨౫౨. మంత్రార్థ వాక్య శక్త్యా దైవవశా దాత్మదోషయోగాద్వా
సంఘాత భేదజనన స్తజ్జైః సంఘాత్యకో జ్ఞేయః

౧. ఉ త్థా ప క ము. ఒకానొక మానస పరిస్పంద ముత్థాపింప జేయును. కానది యుత్థాపకము. తత్సూచక మయిన వ్యాపారక్రమము కూడ నుపచారమున నుత్థాపక మే యగును. "ఇదిగో! నే నుద్యమింతును. నీ శక్తి యేమో చూపుము" అనునట్లు సంఘర్ష జన్యమగు విధాన ముత్థాపక మని తద్విదు లనిరి. వేణిలో భీముడు "ఓ హో! హో! మీరందరు వినుడు! ఒక పశువు పాంచాల రాజపుత్రీ కేశముల పట్టినాడు. కురురాజుల యెదుట నామె పరిధానము కూడ నపహరించినాడు. వాని రొమ్ము రక్తము త్రావెద నంటిని, వా డీనాడు నా పాలిట పడినాడు. కౌరవులారా! మీ కేవ రేని సామర్థ్య మున్న రక్షింపుడు" పలుకుటలో ఉత్థాపక మున్నది. న్యాయ మున్నది. ఇది సాత్వతి యంగము.

౨. ప రి వ ర్త క ము. శత్రూత్థానములో సమారంభము పొందిన కార్యవిశేషములను విడనాడి ప్రయోజన వశమున నితరార్థములను సేవించుట పరివర్తక మగును. వేణిలో భీముడు "సహదేవా! పొమ్ము! అన్నగారి ననుసరింపుము. నే నస్త్రాగారము ప్రవేశించి యాయుధసహాయుడ నయ్యెదను." "ఇది యాయుధాగారము కాదు. ఆర్యా! ఇది పాంచాలీచతుశ్శాలము" "ఏమీ! ఆయుధాగారము

కాదా? ద్రౌపదీ చతుశ్శాలమా? కానిమ్ము! నే నామెతో నాలో చింప వలెను." అనుటలో నస్త్రాగార ప్రవేశము పరిత్యజించిన భీముని పాంచాలీదర్శనాత్మక మయిన కార్యాంతర సంపాదక మగు మానస వ్యాపారము కార్యము మార్చినది. పరివర్తక మను పద ముపచారా రూఢము. ఈ పరివర్తకము నిర్దిష్టవస్తువిషయముగా, స్పష్టనిరూప ణము కల త్రిహాస్యసంయుతముగా, సంఘర్షవిశేషకృతముగా మూడు విధముల నుండుటను కొందర రభిమానింతురు.

౩. సంలాపకము. ఆధర్షజన్య మయినను కాకున్నను రాగవచన సంయుక్త మగు సాధిక్షేపాలాపము సంలాపక మగునని యనిరి. ఆధర్షణసహితవాక్యము సాధర్షము. తద్విరహితము నిరా ధర్షము. ఖలీకారకవచనమున గాని యితరమున గాని యున్న వచ నము అధిక్షేపముగా నభిభావకముగా మానసకర్మను సంబంధించి యున్నచో సంలాపక శబ్దవాచ్య మగును. "వేణిలో; —పృథాసూను డశ్వత్థామను చంపెనని స్పష్టముగా పలికి తుదకు "గజమును" అని సత్యవచనుడు (ధర్మరాజు) పలికెను" —అను స్థలమునందు "సత్య వచను" డనుట యీ సంలాపకస్వరూపమును నిరూపించును. ధర్మా ధర్మసముత్థము రాగదోషసంయుక్త మయిన సాధిక్షేపవచనము సంలాపక మను వారి భావమున నిది సంగత మగును.

౪. సంఘాత్యకము. కార్యపర్యాలోచనరూప మయిన మంత్రణమునకు సముచిత మయిన వాక్యశక్తిచే దైవవశమున గాని యాత్మదోషమున గాని సంఘాతభేద మాపాదించుట యున్నచో సంఘాత్యక మగు నని పెద్ద లనిరి. యుద్ధమునందు సంఘాతమునకు భేదమును గలుగ జేయునది సంఘాత్యక మగును. "సమ్యక్ ఘాత్యః శత్రువర్గః" శత్రువర్గము సమ్యక్ హత మగుటను బట్టి సంఘాత్యక మనవచ్చును. సామాన్యుపాయబలము ననుసరించి యితరుడు సంఘాత భేద మొనరించినను సంఘాత్యక మగును. వేణిలో ధర్మరాజు భీముని సామముచే భేదించినాడు. శిఖండిని పురస్కరించుకొని యుద్ధ మొన రింప వలసి వచ్చినది. సుతుడు హతు డయిన శస్త్రము త్యజించెద నని ద్రోణు డనుట దైవవశమున సంపన్నము. కర్ణునితో కలహించి

యశ్వత్థామ శస్త్రత్యాగ మొనరించుట స్వాకటకములో గలిగిన యాత్మదోషము. ఆత్మదోష మున్న స్థలములందు సత్వాధిక్య మప రాధి. పరుల దెబ్బ వేయవలయు ననెడి యాశయమున నితరులు ప్రయోగించిన నానాకపటసంశ్రయము లగు కూటములు కూడి యుండుట కూటసంఘాత మగును. ఇట్లు చతుర్విధ మయిన యిది సాత్వతీవృత్తి. ఇక వీనికన్న విలక్షణస్వాభావక మయిన కైశికి నిరూ పింప వలెను.

కైశికీ వృత్తి

౫౮౩. యా శ్లక్ష్ణనైపథ్య విశేష చిత్రా స్త్రీసంయుతా యా బహునృత్తగీతా
కామోపభోగప్రభవోపచారా తాం కైశికీం వృత్తి ముదాహరంతి

శ్లక్ష్ణము సుకుమారము, నైపథ్యవిశేషము వస్త్రమాల్యాది కము. కైశికీవృత్తి యందు సుకుమారము లయిన వస్త్రమాల్యాది నైపథ్యము లుండవలయును. సుకుమారము లగు నట్టివి హృదయ సంక్రాంతము లగును. అట్టి వస్త్రాదులచే చిత్రముగా నుండును. బహువిపుల మయిన గీతము నృత్త ముండుట దీని ధర్మము. కైశికి స్త్రీసంయుతము కావున లలితనృత్తగీతము లావశ్యకములు. కైశికి కామోపభోగ ప్రభవోపచారము. కామోపభోగము రతి. తత్ప్రభ వము శృంగారము. శృంగారబహులము లయిన వ్యవహారములు కైశి కిలో నధికముగా నుండును. ఈ యర్థమునె కొంద రిట్లును భావించిరి. బహు వాద్య నృత్త గీతము శృంగారాభినయ చిత్రనైపథ్యము మాల్యాలంకారసంయుతము ప్రశస్తవేషము కాంతము చిత్రము లగు పదవాక్యబంధములచే, హసిత రుదిత రోషాదులచే నలంకృతము స్త్రీపురుష కామయుక్తము కైశికీవృత్తి యని గుర్తింప వలెను. ఈ కైశికిలో నాలు గంగములు గలవు.

౧ నర్మ ౨ నర్మస్ఫుంజము
3 నర్మస్ఫోటము ౪ నర్మగర్భము

ఈ నాలుగు నర్మోపపదముల తోడనె యుండును. వీని యందన్నిటా నర్మయె శృంగారస్థాపకము. వీని స్వరూపము లిట్లున్నవి.

౩౬౪. అస్థాపిత శృంగారం విశుద్ధకరణం నివృత్తవీరరసం
హాస్యప్రవచనబహులం నర్మ త్రివిధం విజానీయాత్

౩౬౫. ఈర్ష్యాక్రోధప్రాయం సోపాలంభకరణానువిద్ధం చ
ఆత్మోపక్షేపకృతం సవిప్రలంభం స్మృతం నర్మ

౩౬౬. నవసంగమ సంభోగో రతిసముదయ వేషవాక్య సంయుక్తః
జ్ఞేయో నర్మస్ఫుంజో హ్యవసానభయాత్మకశ్చైవ

౩౬౭. వివిధానాం భావానాం లవైర్లవై ర్భూషితో బహువిశేషైః
అసమగ్రాక్షిప్తరసో నర్మస్ఫోటస్తు విజ్ఞేయః

౩౬౮. విజ్ఞాన రూపశోభా ధనాదిభిర్నాయకో గుణైర్యత్ర
ప్రచ్ఛన్నం వ్యవహరతే కార్యవశాన్నర్మగర్భోఽసౌ

౧. నర్మ. నర్మ మూడు విధములు. హాస్యప్రవచన బహుల మని యనుటచే హాస్యప్రధానత యుండునని యది సామాన్యలక్షణ మని స్పష్టము. అస్థాపితశృంగార మనునది యిందలి మొదటి విధము. శృంగారవిధానము దీనిలో కూడి యుండును. కేవలము విశుద్ధకరణ ముగా నుండుట రెండవది. హాస్యశృంగారానుబంధి కరణము లిందు సంగతము లగును. వీరరసము లేకుండుట మూడవది. ఈ త్రివిధము కూడ హాస్యప్రవచన బహులముగనె యుండును. ఇందలి హాస మీర్ష్యను సూచించుట కుపాత్తమగును. ఇతరవ్యక్తి నుపాలంభించుట కుపాదీయమాన మగును. పరహృదయ మాక్షేపించుటకేని సముపాత్త మగును. ఇట్లిది త్రివిధముగా నుండును. ఆత్మోపక్షేపకృతం= తన చిత్తమునకు గాని పరకీయ చిత్తమునకు గాని యుపక్షేపము. ఇది యాత్మసమీపకరణము. కాగా దీని నిట్లు సంభావింప వలెను. ఈర్ష్యాక్రోధప్రాయము, ఉపాలంభములతో గూడిన కరణముల కల యిక కలది, విప్రలంభసహితముగ నుండునది నర్మ యగునని. రత్నా వళిలో వాసవదత్త చిత్రఫలకము నుద్దేశించి పరిహాసముగా "రాజ సమీపమున వేరొక భార్యను చిత్రించిరి. ఇది కూడ వసంతకుని తెలివి తేట యేనా" అనుటలో నామె యీర్ష్యాదులు వ్యక్తము లగును. వేరొక స్థలమున రత్నావళిలో "శీతాంశుర్ముఖ" మాదిగా నాయికా వర్ణనము వినిన వాసవదత్త యటురాగా వెంటనే రాజు "ప్రియా! వాసవదత్తా!" యనినాడు. "ఆర్యపుత్ర! అట్లందు రేమి" యని వాసవ

ద_త్త సోపాలంభముగ సహాసముగ నను. ఇందుపాలంభ మున్నది. మూడవదియు రత్నావలిలో సుసంగత "నీవెట్టి కామదేవుని చిత్రించితివో నేనట్టి రతిని చిత్రించితిని. ఓ యమ్మ! అసలు బయటపెట్టవమ్మా!" ఇందు సాగరికాహృదయభావమును బహిరంగపరచుటకు సుసంగత నర్మ ప్రయోగించినది.

౨. న ర్మ స్ఫు ం జ ము. నర్మస్ఫింజ మనియు దీని వ్యవహారము. దీనిలో సంభోగము వర్జిత మగును కాని యది నవసంగమ మాత్రముగనె యుండును. సంగమ ము_త్త కలయిక. సంగమమాత్ర మెట్లు సంభోగ మగునని యనుకొందు రేమో! యది రతిసముదయ వేషవాక్య సంయు_క్తముగా నుండును. రతిసముదయము అన్యోన్యాస్థాబంధరూప మయిన యనురాగము. దాని స్ఫుటత్వము సముదయము. తదనుకూల మయిన వేషమున వాక్యమున నిది సంబద్ధమై యుండును. ఇట్టిదిది యవసాన భయాత్మకము. అవసానము నందతిభయము పూర్వనాయికా కృతముగా సంప్రా_ప్త మగును. రత్నావలిలో నుదయనుడు సాగరికల వ్యవహారము దీని కనుకూలముగ నున్నది. "నర్మణః స్ఫుంజో విఘ్నః" నర్మకు విఘ్న ముదయించుట.

3. న ర్మ స్ఫో ట ము. భయ హాస హర్ష త్రాస రోషాది వివిధ భావములకు సంబంధించిన లవాంశ రూపములుగా నున్న బహు విశేషములతో కూడియుండుట, అసమగ్రాభి_వ్యక్తరసముగా నుండుట నర్మస్ఫోట మగును. భయాదులు ల వ ల వ ము గ నె యుండును గావున వానికి స్థాయిత్వము రాదు. అందుచే భయానక హాస్య రౌద్రాది రసతాప_త్తి సంభవింపదు. శృంగార ముపక్రాంతముగ రూఢమై యుండును, రత్నావలిలో సుసంగత — "ఎవరికొఱకై నీ విక్కడకు వచ్చినావో యాత డిచ్చటనే యున్నాడు" డని యనుటలో హాసలవ మున్నది కాని హాస్యరసము లేదు. "సఖి! నేనెవరికొఱకిచటికి వచ్చినానే!" యని యప్పుడు సాగరిక యనుటలో రౌద్రలవ మున్నది. అదియు రౌద్రరసము కాదు. ఇట్లే యంతట భావనీయము. నర్మస్ఫోటమున శృంగార ముపలక్షిత మగును. అట్టి శృంగారమునకు

స్ఫోట=వైచిత్ర్యము చమత్కారోల్లాపసకృత మయిన స్ఫుటత్వ ముండుట నర్మస్ఫోట యయినది.

౪. న ర్మ గ ర్భ ము. విజ్ఞానము రూపము శోభ ధనము మొదలగు గుణములతో గూడిన నాయకుడు కార్యవశమున ప్రచ్ఛన్న ముగా వ్యవహరించునేని యది నర్మగర్భ మగును. ఈ విజ్ఞానాదు లన్నియు శృంగారోపయోగులుగా నుండుననియె యిచట పరిగ్రాహ్య ములు. నవకన్యానవసమాగమ సిద్ధికై నాయకుడు ప్రచ్ఛన్నముగా నుండుట వలన నిది నర్మగర్భము. విజ్ఞానాదులు నర్మమున కుపయో గించునవియై గర్భీకృతము లయినట్లు ప్రచ్ఛన్నముగా నిందుండును. నాయకుడు ప్రచ్ఛన్నరూపుడై సంకేతస్థానము గురించి వెళ్లుట నుదా హరణముగా గుర్తింప వచ్చును. నాట్యప్రయోగములం దీ నర్మగర్భ మును మరొకవిధముగా గూడ నిర్వచించుదురు. పూర్వ మున్న నాయకు డభిభూతుడై విషణ్ణు డగునేని, అథవా; విపన్ను డగునేని యా స్థానమున నన్యనాయకు డవతరించినచో నదియు నర్మగర్భ మగును. విపన్న విషణ్ణనాయకుల స్థానమున నన్యప్రవేశము నర్మగర్భ ముగా పరిగణించుటలో నంతగా నౌచిత్య మవభాసింపదు. ఇట్టి దీ కైశికి చతుర్విధ.

ఆ ర భ టీ వృ త్తి

ఆరభటి యుద్ధతరసముతో నుండును. దీప్తరసము లయిన రౌద్రాదు లుద్ధత రసములు.

> ౫౮౯. ఆరభటప్రాయగుణా తథైవ బహుకపటవంచనోపేతా
> దంభానృతవచనవతీ త్వారభటీ నామ విజ్ఞేయా

క్రోధావేగాదు లారభటుల గుణములు తద్బాహుల్యముతో నారభటి యుండును. బహువిధములగు కపటములతో గూడిన వంచన మిందు ముఖ్యము. సమవకారరూపలక్షణములో కపటత్రయ మున్నది. దంభవచనము లనృతవచనము లిందుండును. కపటయోగ మున్నందు నను దంభప్రాధాన్య మసత్యవచనసంభవము సంగత మగును. "అవ పాతములు ప్లుతములు లంఘితములు ఛేద్యము లుండును. మాయా కృత మయిన యింద్రజాల ముండును. వివిధము చిత్రయుద్ధము

లిందుండును. ఇట్టి దిది యారభటి'' యనియు కొందరి భావము. "షాడ్గుణ్యసమారంభము కల్గినదై మాతాతిసంధానములు విద్రవములు గూడినదై లాభాలాభార్థములతో నుండునది యారభటి యనియు నన్యు లనిరి. భావములందు భేదమంతగా లేదు. ఈ యారభటి యందును నాలుగంగములు కలవు.

౧ సంక్షిప్తము ౨ అవపాతము
3 వస్తూత్థాపనము ౪ సంఫేటము

యథాక్రమము వీని లక్షణవచనము లిట్లున్నవి.

౫౯౦. అన్వర్థశిల్పయుక్తో బహుపుస్తోత్థాన చిత్ర నేపథ్యః
సంక్షిప్తవస్తువిషయో జ్ఞేయః సంక్షిప్తకో నామ
౫౯౧. భయహర్షసముత్థానం విద్రవ వినిపాత సంభ్రమాచరణం
క్షిప్రప్రవేశనిర్గమ మవపాత మిమం విజానీయాత్
౫౯౨. సర్వరస సమాస కృతం సవిద్రవాశ్రయం వాపి
నాట్యం విభావ్యతే యత్తత్ వస్తూత్థాపనం జ్ఞేయం
౫౯3. సంరంభ సంప్రయుక్తో బహుయుద్ధ నియుద్ధ కపటనిర్భేదః
శస్త్రప్రహారబహులః సంఫేటో నామ విజ్ఞేయః

౧. సంక్షిప్తకము. సంజ్ఞచే సముపక్షిప్తము లయిన వస్తువులను విషయముగా జేసికొన్నచో సంక్షిప్తక మగును. ఆ వస్తువు లేవి? అవి యివి. సంక్షిప్తక మన్వర్థ శిల్ప యుక్తము. అను+అర్థ=అన్వర్థప్రయోజనానుగతము లయిన కుశలశిల్ప విరచితము లగు నర్థములు కలిగి యుండునది. నానావిధములగు పుస్తోత్థానములు చిత్రనేపథ్యములు కలది. పుస్తోత్థాన మనుట పుస్తముల ప్రకటత్వము. నాట్యమున నిర్మించు శైలయానవిమానములు చర్మవర్మధ్వజములు మొదలగునవి పుస్తశబ్దవాచ్యములు. వీని విశేషములు మున్ముందు ప్రస్తుతము లగును. పై విధమున సంక్షిప్తము లయిన విషయములు కలది సంక్షిప్తక మగును. రామాభ్యుదయ నాటకములో మాయా శిరో నిక్షేపము చిత్రనేపథ్యము.

౨. అవపాతము. భయహర్ష సముత్థానము కలది. రంగ పాత్రల ప్రవేశనిర్గమములు భయాతిశయమున హర్షాతిశయమునను

వేగముగ జరుగును. నాక్యాదికృత మయిన విద్రవము వలన విని పాతము వలనను సంభ్రమాచరణ ముండును. ఆవేగప్రధానము లయిన చేష్ట లుండును. ఇట్టి దిది యవపాతము. "అవపంతి అస్మిన్ పాత్రాణి" పాత్ర లిందు సంభ్రమము పడుదురు. కృత్యారావణము షష్ఠాంకములో ఖడ్గహస్తుడై గాయపడిన పురుషుడు ప్రవేశించినప్పటి నుండి నిష్క్రమించువఱకు యవపాత మున్నది. ఒకచో భయమున ప్రవేశనిర్గమములు క్షిప్రముగ నుండును. వేరొకచో హర్షముననుండును.

౩. వ స్తూ త్థా ప న ము. బహువస్తువులు నానాప్రయోజనములు. ఆ నానాప్రయోజనముల యుత్థాపనము ప్రసంగాగత మయిన నిబంధనము. ఇట్టి విశేష మున్న కార్యమును వస్తూత్థాపన మందురు. సర్వరస సంక్షేపము కల విద్రవావిద్రవముల కాశ్రయ మయిన నాట్యము విభావిత మగునేని వస్తూత్థాపన మందురు. సర్వరసపదముచే స్థాయిభావములను వ్యభిచారిభావముల నుపలక్షింప వలెను. ఒకచో నగ్న్యాద్యుపద్రవములతో కూడియుండును. ఒకచో నట్లుండదు. కృత్యారావణములో, అంగదుడు తరుముకొని రాగా మందోదరికి భయము, అంగదున కుత్సాహము వర్ణిత మయినది. రావణుని జూచి యంగదుడు "పీడె సురుల జయించెనట" యనుటలో పరిహాస మున్నది. రావణున కప్పుడతి క్రోధము వర్ణిత మయినది. "మా తండ్రి వాలి వీని పిల్లని పట్టినట్లు చంకలో పట్టి బిగబట్టె" యని యంగదు డనుటలో జుగుప్సా హాస విస్మయము లున్నవి. రావణుడు విధ్వంసన మాచరించుటలో శోక మున్నది. ఇది యంతయు విద్రవాశ్రయ మయిన వస్తూత్థాపనము. తద్విపరీతము కూడ కృత్యారావణ ద్వితీయాంకమునను కలదు. నేపథ్యమున కలకలము గలుగగా రావణుడు సీతతో "ఏమి? లోకపాలుర నాక్రందింతువా?" యనుటలో భావివస్తు సముత్థాపన మున్నది. కృత్యారావణమునందే ఋషు లిట్లందురు. "దురాత్ముడా! నీవు తీసికొనిపోవునది సీతనుగాదు. నీ వినాశమునకై కృత్యను నీతో తీసికొనిపోవుచున్నావు" ఇట్టి వానిలో విద్రవాశ్రయము కాని నాట్యవిభావన మున్నది. ఇచట నిట్టి వస్తూత్థాపనమును యూహించునది.

౪. సంఫేటము. సంరంభవచనములతో గూడి యుండునది. నానావిధ యుద్ధ నియుద్ధములు కపటములు వీని నిర్భేదముతో నుండునది. శస్త్రప్రహారబహుళ మగునది సంఫేట మగును. కృత్యారావణములో జటాయు యుద్ధాదికము సర్వము సంఫేటమున కుదాహరణ మగును. ఈ నాలుగు వృత్తు లీ విధముగా నాట్యసంశ్రయములై యున్నవి. వీనికి సముచితమయిన రసప్రయోగ మున్నది.

౫౯౪. హాస్యశ్శృంగారబహులా కైశికీ పరిచక్షితా
సాత్వతీ చాపి విజ్ఞేయా వీరాద్భుతశమాశ్రయా

౫౯౫. రౌద్రే భయానకే చైవ విజ్ఞేయారభటీ బుధైః
బీభత్సే కరుణే చైవ భారతీ సంప్రకీర్తితా.

కైశికీవృత్తిలో హాస్యము శృంగారము బహుళముగా నుండును. సాత్వతి వీరాద్భుత శమాశ్రయము. శమాశ్రయ మనుట శాంతరసమును పరిగ్రహింప వలెనని శాంతవాదు లందురు. రౌద్రమునందు భయానకము నందును ఆరభటీవృత్తి సముచితము. బీభత్సమునందును కరుణమునందును భారతీవృత్తి యుక్తము.

ఇంతవర కిది వృత్తుల కథ. కథాకథనరూపముగా వృత్తిచరిత నిరూపణావిర్భావములో సుదాత్తత సంశ్లిష్ట మయినది. ఆవేశమయ మయిన చిత్తవృత్తిలో వృత్తు లుదయింపవు. ఆవేశమయముగా నున్నను అనావేశమయముగా నుండుటయె సముచిత మయిన నాట్య వృత్తి విన్యాసము. వృత్త్యంత మయిన యీ వాగంగసత్వప్రభవాభినయము యథాగతముగ నిరూపిత మయినది.

ఆహార్యము

ఆహార్య మిప్పుడు ప్రసంగప్రాప్తము. "అన్నిటి యనంతరమె దీని నిరూపించుట సముచిత మయినది. వాగాద్యభినయముల కన్న నిది బహిరంగము." అని కొంద రందురు, కాని యది మనోహరి కాదు. ఆహార్యమునకు ప్రాధాన్య మున్నది. ఇది సర్వాభినయముల కనుగ్రాహకము. ఇది సర్వోపజీవ్యము. ఈ యంశమును విశదము చేయుటకె ప్రఖ్యాపన మొనర్చుటకె పర్యావసాంతర కథనమని గుర్తింప

వలెను. "ప్రయోగః సర్వోయ మాహార్యాభినయే స్థితః" నాట్య ప్రయోగ మంతయు నాహార్యనిష్ఠమై యున్నదని భరతభావము. వాగంగసత్త్వాత్మక మయిన ప్రయోగ మంతయు నాహార్యాభినయాధీనము.

౫౯౬. నానావస్థాః ప్రకృతయః పూర్వం నైపథ్యసాధితాః
అంగాదిభి రభివ్యక్తి ముపగచ్ఛంత్యయత్నతః

పై నిరూపితాంశమున నిదిగో యుపపత్తి. నానావిధము లయిన రతిశోకాద్యవస్థ లన్నియు, నానాశ్రయభూతము లయిన ధీరోదాత్తాదు లుత్తమాధమప్రముఖము లయిన ప్రకృతు లన్నియు మొదట యత్నమున నైపథ్యముచే ప్రకాశితము లయినప్పుడె యనంతరము లుపపన్నము లగును. నైపథ్యసాధనానంతర మయత్నముగా నంగాద్యభినయములచే నవి యభివ్యక్తి పొందగలవు. అవస్థాప్రకృతు లన్నియు విభక్తములై భాసించును. అనుభావవిషయముగా విభాగము పొందును. నామోపపత్తిని పొందును. దేశకాలాదివిభాగమును గూడ సమర్పించునవి యగును. చక్కగా నవి పరిస్ఫుటత్వము పొందగలవు. ఆహార్య మనునది సమస్తాభినయ ప్రయోగ చిత్రమునకు భిత్తి వంటిది. సమస్తాభినయము లుపశాంతము లయినను నైపథ్య విశేషదర్శనమున విశేష ముగడుట నిశ్చితము కాగలదు. రంగాభినయ మొనరించు పాత్రకు పూర్వావస్థకన్న నవస్థాంతరము కలిగినప్పు డాహార్యేతరాభినయము లందు పరివర్తన మున్నది, ఆహార్యమునం దట్లు పరివర్తనము లేదు. కాన "అట్టి వాని కిట్టి యవస్థ కలిగిన" దని స్థాయిసూత్రానుస్మృతి ప్రవణత్వమున నాహార్యము రసవిషయమున నంతరంగ మనియె స్పష్టగోచర మగును. వేణిలో నశ్వత్థామ యుద్ధవీరరస సంపన్నుఁడు పేతుడు. అట్టి వానికిని ద్రోణ మరణమున నిట్టిశోకము కలిగినదని గుర్తింతుము. వీరోచితవేషము శోకోచిత వేషమని యాహార్యమున పరివర్తన మభీష్ట మయినచో నశ్వత్థామ యుద్ధసముచిత సముజ్జ్వల ధర్మపరిగ్రహాముతో నున్నవాడు శోకసమయము రాగానె వాని నన్నిటిని విడిచి శోకయోగ్యాహార్యముతో నుండవలె ననియు కాంక్షింప వలసి యుండును. "అలం"

నైపథ్యవిధి

౫౯౭. ఆహార్యాభినయో నామ జ్ఞేయో నేపథ్యజో విధిః
తత్ర కార్యః ప్రయత్నస్తు నాట్యస్య శుభమిచ్ఛతా

ఆహార్యాభినయ మనునది నేపథ్యజన్య మయిన విధి. నాట్య శుభ మభిలషించు వారందు ప్రయత్న మధికముగ స్వీకరింప వలెను. నైపథ్యవిధి నైపథ్యాలంకారము. నాట్యశుభము నాట్యసిద్ధి. నైపథ్య సిద్ధి కాము లాహార్యమున యత్న మొనరింప వలయును. నైపథ్యము నాట్యమున కొక యలంకారము. నాట్యమందలి నైపథ్యము నాలుగు విధములు. వాని పేరు లివిగో!

౧ పుస్తము ౨ అలంకారము
౩ అంగరచన ౪ సంజీవము

పుస్తనైపథ్యము

ఇందు పుస్తమను మొదటిది నానారూప ప్రమాణానుసారముగ మూడు విధములుగా నున్నది.

౧ సంధిమము ౨ వ్యాజిమము ౩ వేష్టిమము

సంధానము= సంధ కూర్పు. సంధానమున నిర్వృత్త మగునది సంధిమము. దలాదులరూపము కలిగి యుండునట్లు చేయుట సంధిమము. వ్యాజము= సూత్రాకర్షణాదిరూప మయిన క్షేపము. ఇట్టి వ్యాజమున నిర్వృత్త మగునది వ్యాజిమము. వేష్టిమము వ్రేలాడున ట్లొనర్చినది. పైన లక్కపూసి మైనము పట్టించి కూర్చుట వేష్టము. వేష్టముచే నగునది వేష్టిమము.

౫౯౮. కిలింజ చర్మ వస్త్రాద్యైః యద్రూపం క్రియతే బుధైః
సంధిమో నామ విజ్ఞేయః పుస్తో నాటకసంశ్రయః
౫౯౯. వ్యాజిమో నామ విజ్ఞేయో యంత్రేణ క్రియతే తు యః
వేష్ట్యతే చైవ యద్రూపం వేష్టిమః స తు సంజ్ఞితః
౬౦౦. శైలయానవిమానాని చర్మవస్త్రధ్వజా నగాః
యే క్రియంతే హి నాట్యే తు స పుస్త ఇతి సంజ్ఞితః

కిలింజచర్మ వస్త్రాదులచే నిర్మితరూపమును సంధిమ మందురు. భూర్జ వేణు దలాదికమునకు కిలింజ మని పేరు. నాటకసంశ్రయము పుస్తము. సూత్రాదిప్రయోగమున యంత్రాదికముచే నొనర్చినది వ్యాజిమము. వేష్టనముచే రూప మాపాదించిన నది వేష్టిమ మగును. శైలయానవిమానములు చర్మవర్మధ్వజములు నగములు నాట్యమున నిర్మించుట పుస్త మనెడు సంజ్ఞ కల దగును. సంధిమ వ్యాజిమ వేష్టిమములు పుస్తభేదము లని యంటిమి. సంధి వ్యాజ వేష్టములచే సిద్ధ మగుట వీని భావము. సంధ్యాదిపదముల కట్టి యర్థమున "ఇమప్" ప్రత్యయమును శబ్దవిదులు స్మరింతురు. ఈ త్రివిధపుస్తము నాట్యోప యోగి.

అలంకారము

౬౦౧. అలంకారస్తు విజ్ఞేయో మాల్యాభరణవాససాం
నానావిధః సమాయోగోఽప్యంగోపాంగవిధిః స్మృతః ॥

నాట్యనైపథ్యములో రెండవది యలంకారము. మాల్యములు ఆభరణములు వస్త్రములకు సంబంధించిన నానావిధసమాయోగ మలంకార మగును. సమాయోగ మనునది యోజనము. ఈ నానా సమాయోగ మంగోపాంగవిధి కలదిగా నుండును. శిరోహస్తాద్యంగము లందును లలాటాంగుల్యాద్యుపాంగము లందు నీ సమాయోగము నిర్మిత మగును. ఈ యలంకారసమాయోగమున మాల్యవిధాన మయిదు విధములు.

౧ వేష్టిమము ౨ వితతము
౩ సంఘాత్యము ౪ గ్రంథిమము
౫ ప్రాలంబితము

తృణముల వేష్టనముచే నిర్మిత మగునది వేష్టిమము. బహు మాలల వేష్టనము వలన గూడ వేష్టిమము సిద్ధము కావచ్చును. వితత మనునది బాగుగా చుట్టిన మాల లన్యోన్యము మేలనము పొంది మాలాసమూహాత్మకముగా నున్నప్పుడు తెలియదగినది. వస్త్రధారణ విధానమున కూర్పు పొందినదియు వితతము కావచ్చును, సంఘాత్యము గుండ్రముగా నుండునది, దారములు బయటికి కన్పడ కుండునట్లు

ఛిద్రాంతః ప్రక్షిప్త సూత్రముగా నుండు వృత్త మాల్యము కూడ సంఘాత్యమె యగును. బహుపుష్పగుచ్ఛములతో కూర్పు పొందిన దియు సంఘాత్య మగును. గ్రంథిమము గ్రంథులతో సుందరముగా నుంభిత మయిన మాల్యము. ప్రాలంబితము వాలుగా ప్రేలాడి యుండునట్లు నిర్మిత మయిన మాల్యము. ఇట్లు మాల్య మయిదు విధ ములు.

ఆ భ ర ణ ము

ఆభరణాత్మక మయిన యలంకారము నాట్యమున నాలుగు విధములుగా నున్నది.

౧. ఆవేధ్యము	౨. బంధనీయము
౩. ప్రక్షేప్యము	౪. ఆరోప్యము

౬౦౨. ఆవేధ్యం కుండలాదీహ యత్ స్యాత్ శ్రవణభూషణం
శ్రోణీసూత్రాంగదే ముక్తా బంధనీయాని సర్వదా
౬౦౩. ప్రక్షేప్యం నూపురం విద్యాద్వస్త్రాభరణమేవ చ
ఆరోప్యం హేమసూత్రాది హారాశ్చ వివిధాశ్రయాః

శ్రవణభూషణముగా నుండు కుండలాదికముల కావేధ్య మని పేరు. ముక్కు చెవులు కుట్టి తగిలింప దగిన యాభరణము లావేధ్య ములు. రశనామణులు కల మొలనూలు భుజకీర్తు లనదగు నంగద ములు ముత్తెములతో కూర్చిన దండకడియములు బంధనీయాభరణ ములు. నూపురములు వస్త్రాభరణము ప్రక్షేప్యము లనదగి యున్నవి. లతాసంఖ్యాదిభేదమున బహుభేదములు కలవై వివిధాశ్రయము లయిన హేమసూత్రములు హారము లారోప్యాభరణము లగును.

౬౦౪. భూషణానాం వికల్పం హి పురుష స్త్రీ సమాశ్రయం
నానావిధం ప్రవక్ష్యామి దేశజాతిసముద్భవం.

భూషణము లనేక వికల్పములతో నున్నవి. పురుషాశ్రయ ములు స్త్రీసమాశ్రయములు వేరు వేరుగా నున్నవి. ఇందు నా యా దేశసముత్పన్నములు ఆ యా జాతిసముద్భవము లయిన నానావిధను లున్నవి. వీనిని సామాన్యముగ నయిన తెలియుట యావశ్యకము.

౧ చూడామణి – శిరోభూషణము, శిరోమధ్యమున
౨ మకుటము – లలాటోర్ధ్వమున ధార్యము.
౩ కుండలము – కర్ణాభరణము. చెవిచివర
౪ మోచకము – కర్ణశష్కులీ మధ్య రంధ్రమున ధార్యము
౫ కీల – ఉత్తరకర్ణిక యని పేరు. ఊర్ధ్వరంధ్రమున
౬ ముక్తావలి – కంఠభూషణము.
౭ హర్షకము – సర్పాదిరూపము సముద్గకము కర్ణాభరణము
౮ సూత్రకము – గుచ్ఛ గ్రీవాసూత్ర మని ప్రసిద్ధి. కంఠభూషణము
౯ వేతిక – అంగుళ్యాభరణము. సూక్ష్మ కటక రూపము
౧౦ అంగులిముద్ర – పక్షిపద్మాద్యాకారము– ఉంగరము.
౧౧ హస్తలి – బాహునాలీ విభూషణము.
౧౨ వలయము – కంకణము.
౧౩ రుచకము – మణిబంధ భూషణము. ఊర్ధ్వభాగమున
౧౪ చూలిక – అగ్రబాహువునందు. నికుంచక మని పేరు
౧౫ కేయూరము – మోచేతికి పై భూషణము
౧౬ అంగదము – కేయూరములకును పై భాగమున
౧౭ త్రిసరము – వక్షోభూషణము. మూడు ముత్యాలపేటలు
౧౮ హారము – సువర్ణాదిరచితము– వక్షమున
౧౯ మాల – పుష్పాదిరూపము
౨౦ తలకము – కటివిభూషణము. నాభికి దిగువ
౨౧ సూత్రకము – తలకమునకు క్రిందభాగమున ధార్యము

సామాన్యముగా నాభరణముల నామసంకేతము లీ విధముగ నున్నవి. వీనిని జాతి వయోవస్థా భేదమున ధరింప వలె ననుట ప్రసిద్ధము.

౯౦౫. అయం పురుషనిర్యోగః కార్య స్త్వాభరణాశ్రయః
దేవానాం పార్థివానాం చ పునర్వక్ష్యామి యోషితాం

ఆభరణాశ్రయ మయిన యీ విధానము నిర్యోగము. పురుషుల యౌచిత్యానుసరణమున భావింప దగినట్లుగా నిర్దిష్టము. సర్వపురుషు నీ

విధముననే యాభరణభూషితులు కావలయు నని భావింపరాదు. దేవతలకు పార్థివులకు స్త్రీలకు నియత మయిన విధాన మున్నది. ఆ విధానము దిఙ్మాత్రముగా నిర్దేశింతుము.

౧ శిఖాపాశము – కేశపాశవేష్టనము

శిఖావ్యాలము – సర్పాకృతి గ్రంథి నిబద్ధము, మధ్యలో కర్ణిక

పిండీపత్రము – శిఖావ్యాలమె దలసంధానముగా చిత్రరచనలు వర్తులపత్రములు కలిగియుండుట.

చూడామణి – శిరోమధ్యమున నుండునది.

౫ మకరిక – ఆ మణి పిమ్మట నుండునది. మకరపత్రము.

ముక్తాజాలము – లలాటాంత ముండునది తోరణము జాలికాది రూపమున నుండుట ప్రసిద్ధము.

శీర్షజోలకం – విచిత్రమగు శిరోభూషణము సర్వశిరమున సువర్ణ ముక్తామణిచిత్రితము. డోలాప్రాయశీర్షక భూషణము

కండకము – ... ...

శిఖపత్రము – నెమలిపింఛాకారము విచిత్రవర్ణమణిరచిత మయిన కర్ణావతంసకము.

౧౦ వేణీపుచ్ఛము – జటాబంధరచన జడచివరిరచన

దోరకము – వేణీరచనలో వ్రేలాడురీతి

లలాటతిలకము – నానాశిల్పప్రయోజిత మయిన ముఖతిలకము. బొమముడిపై గుత్తివలె కుసుమాకృతిగా నుండునది.

కర్ణిక – కర్ణాభరణము. చెవి తమ్మె కుండునది

కర్ణవలయము – చెవికాడపోగు.

౧౫ పత్రకర్ణిక – తమ్మెకతికియుండు రచనావిశేషము

కుండలము – వ్రేలాడునది. నాగకుండలరీతి.

కర్ణముద్ర – చెవి గూబ వఱకుండునదిట.

కర్ణోత్కీలకము - చెవిపుడక. చెవికాడ. పోగు
దంతపత్రము - నానారత్నవిచిత్రితముగా నుండు దుద్దులు.

౨౦ కర్ణపూరము - కర్ణము లందలి భూషణములు
తిలకము - కపోలములపై చుక్కలు
పత్రలేఖ - గండఫలకములపై మకరికా పత్రరచనలు
త్రివణి - వక్షోవిభూషణము
నేత్రరంజనము - కజ్జలాదికము

౨౫ అధరరంజనము - అధరమునకు రాగ మిచ్చునది. పల్లవ కాంతి పగడపురంగు తాంబూలరాగము
దంతరాగము - నాల్గుదంతములకు రంగు వేయుట
ముక్తావలి - వక్షోభూషణము. కంఠభూషణము
వ్యాలపంక్తి - సర్పాకృతికల కంఠభూషణము
మంజరి - గుత్తులు గుంపులు కలది

౩౦ రత్నమాలిక - రత్నములు వ్రేలాడునది
రత్నావలి - విరివిగారత్నములుకలది
సూత్రకము - ,,
ద్విసరము - రెండు పేటల హారములు
త్రిసరము - మూడు పేటలుగా నుండునది

౩౫ చతుస్సరకము - నాలుగు పేటలుగా నుండునది
శృంఖలిక - కంఠవిభూషణము. గొలుసుగా నుండునది
అంగదము - బాహుమూల విభూషణము
వలయము - మణిబంధవిభూషణము నగును
మణిజాలము - వక్షోభూషణము, నానాశిల్పకృతము లయిన హారములు. స్తనవిభూషణమును

౪౦ ఖర్జూరకము - బాహునాళీ విభూషణము
సౌచ్ఛిత్తికము - ,,
కలాపి - బాహునాళీ విభూషణములు

కటకము – ముంజేతి యాభరణవిశేషము
శంఖము – ,, ,,

౪౫ హస్తపత్రము ,, ,,
పూరకము – ,, ,,
ముద్ర – అంగులీ విభూషణము
అంగులీయకము – ,,
తలకము – ముక్తాజాలములతో నుండునది. మధ్యాలంకారము
౫౦ మేఖల శ్రోణీవిభూషణము. ఎనిమిది వరుసలు
కాంచిక – ,, ఒక పేటతో నుండునది
రశన – ,, పదునారు పేటలు కలది
కలాపము – ,, } ఇరువది యయిదు పేటలు ముప్పది రెండు, అరువదినాలుగు, నూటయెనుమిది యిందలి భేదములు
నూపురము – పాదాలంకారము, మోకాలి క్రిందనుండునది

౫౫ కింకిణీకము – చిరుగజ్జెలు కల భూష
ఘంటిక – గంటలు కలది, పెద్దగజ్జెలు కలది
రత్నజాలకము – ప్రపదభాగముల కాచ్ఛాదకము
కటకము – సఘోషముగా నున్న గుల్ఫోపరి భూషణము
పాదపత్రం – జంఘ లందుండునది.

౬౦ అంగులీయకం – కాలి వ్రేళ్ళ కుండునది. మట్టియ
అంగుష్ఠతిలకము – విచిత్రరచనాకృతము. పాదభూషణము
అలక్తకరాగము – పాదాలంకారము. లక్తుకతో నిర్మించునది

అలక్తకరాగము నానాభక్తి (రచన) నివేశితమై యుండును. అశోకపల్లవచ్ఛాయగా నుండును. స్వాభావికశోభతో నుండును. పైన నిరూపించిన వానిలో దంతాధరరాగ వైచిత్ర్య మున్నప్పుడు వనితయొక్క సవిభ్రాంతనిరీక్షితముతో కూడుకొనిన స్మిత ద్యుతి హృద్యమై విలాసరూపముగ నుండును. దంతరాగమున శుక్లత కూర్పుట కలదు. ముగ్ధ లయిన సుందరకన్యల దంతములు ముత్యాల

శోభ కలవై శోభనముగా నుండును. ఎఱ్ఱని దంతములును పద్మ పల్లవరంజనము కలవై శోభించును. అధరము పల్లవప్రభతో నున్న శోభించును. అప్పటి దంతాధరనేత్రరంజనము కల వనితల సవిభ్రాంతనిరీక్షితము రమ్యవిలాసము కదా! స్త్రీ శ్రోణీవిభూషణము లనేకవిధముల నున్నవి. ఇవి వయోరూపావస్థావిశేషముల బట్టి భిన్నములుగా నున్నవి. అన్నియు సమానార్థకములు కావు. వీని స్వరూపభేద మిట్లున్నది.

శ్రో ణీ భూ ష

౬౦౬. ఏకయష్టి ర్భవేత్కాంచీ మేఖలా త్వష్టయష్టికా
ద్విరష్టయష్టి రశనా కలాపః పంచవింశకః

౬౦౭. ద్వాత్రింశచ్చ చతుష్షష్టిః శతమష్టోత్తరం తథా
ముక్తాహారా భవంత్యేతే దేవ పార్థివ యోషితాం

దేవస్త్రీలకు రాజస్త్రీలకు నీ శ్రోణీభూష లుండును. వీనిలో కాంచి యనునది ఏకయష్టి. ఒకే వరుసతో నుండునది. కేసరదామ కాంచి ధరించిన పార్వతిని కాళిదాసు వర్ణించినాడు. మేఖల యనునది యష్టయష్టి. ఎనిమిది వరుస లుండులు. రశన షోడశ యష్టికము. రతి మన్మథునకు రశనాబంధములు కూర్చినది. కలాపము పంచవింశకము. ఇరువది యయిదు గుణము లుండును, దేవి పార్వతి ముక్తాకలాపీకృత సిందువార యయినది. ఈ కలాపములు ముప్పదిరెండు చతుఃషష్టి యష్టోత్తరశత మన్న సూత్రసంఖ్యానములతో నున్నవి. సామాన్యముగా వీనిని మొలనూలు లనుట కాని వస్త్రోపరిభాగము లందే యివి ధార్యములు. వీనిలో మణులు కింకిణులు చిరుగజ్జెలు కూర్తురు. కాళిదాసు పుష్పములు గ్రథించినాడు.

భూ షా వి యా మ ము

౬౦౮. ఏతద్విభూషణం నార్యా ఆకేశా దానఖాదపి
యథాభావరసావస్థం విజ్ఞేయం ద్విజసత్తమాః

౬౦౯. ఆగమశ్చ ప్రమాణం చ రూపనిర్వర్ణనం తథా
స్వశర్మమతాత్కార్యం సుబుద్ధ్యాపి ప్రయోక్తృభిః

౬౧౦. స హి శక్యం సువర్ణేన ముక్తాభి ర్మణిభి స్తథా
స్వాధీనమితి రుచ్యైవ కర్తుమంగస్య భూషణం
విభాగతోఽభిప్రయుక్తమంగశోభాకరం భవేత్

కేశాది నఖాంత మిూ చెప్పిన దంతయు నారీవిభూషణము. శిఖాపాశము శిఖావ్యాలము మొదలుగా నలక్తకరాగ పర్యంత మబలాలంకారములు. యథాభావము యథారసము యథావస్థము యథాస్వభావము విభూషణధారణ ముచితముగా నుండును. విశ్వకర్మ మతము ననుసరించి ప్రయోక్తలు స్వకీయబుద్ధి సుబుద్ధి విశేషము ననుసరించియు నాగమప్రమాణ రూపములను నిర్ణయించుకొన వలయును. ఏ యాభరణమున కే యుపాదానము రూపము సముచితమని విశ్వకర్మ నిర్ణయించునో తద్విధానమనుసరించుట యుక్తము. ప్రమాణ మంగుల్యాదులం దుండును. రూపము స్వభావాను సారమున నిర్ణయింప దగినది. అన్నిటిలో విశ్వకర్మనిర్ణయమె యక్కర లేదు. లోకప్రసిద్ధరీతి ననుసరించుయు సుబుద్ధిచే నూహింప వచ్చును. బంగార మున్నదని ముక్తామణి యున్నదని మణు లున్నవని తనకొక నిశ్చయ మున్నదని తన యభిరుచి ననుసరించి భూషణము రచనము చేయుట స్వాధీన మగునది కాదు. ఆ యా విభాగానుసారమున ప్రయుక్తమయిన భూషణమె శోభాకర మగును. స్థానాంతరము నందున్న రత్నసంయుత భూషణమె శోభించును. రత్నభూషకు స్థానాంతరముననె శోభ. అంతట నది శోభింపదు. అట్లే ప్రకృతవిభాగము.

భూ షా వి వే క ము

౬౧౧. న తు నాట్యప్రయోగే తు కర్తవ్యం భూషణం గురు
ఖేదం జనయతే తద్ధి నవ్యాయత విచేష్టనాత్

౬౧౨. గురుభావావసన్నస్య స్వేదో మూర్ఛా చ జాయతే
గుర్వాభరణసంపన్నో హి చేష్టాం న కురుతే పునః

౬౧౩. తస్మాత్తనుత్వచకృతం సావర్ణం భూషణం భవేత్
రత్నవజ్జాతు బద్ధం వా న ఖేదజననం భవేత్

నాట్యప్రయోగములో బరు వయిన భూషణ ముంచరాదు. అటు నిటు కదలికలచే నది ఖేద ముత్పాదించును. బరువు వలన

నటునకు బాధ కలుగును. అప్పుడు చెమట పట్టును. మూర్ఛ వచ్చును. ఆభరణములు భారముగ నున్నప్పుడు నటుడు చేష్ట లొనరింపలేడు. కావున పలచ పలచని రేకులతో సువర్ణభూషణ మొనరించుట మంచిది. లక్కలో పొదిపిన రత్న మాభరణముగా ఖేదము కలుగ జేయదు. ప్రేక్షకులకు సువర్ణభావము రత్నభావము కలుగ జేయుటయె ముఖ్యము. అప్పుడు దృశ్యతాకృతముగా సహృదయ ప్రేక్షకు లందు భావన సమావిర్భావము పొంది నాట్యధర్మ మాపాదింప గలదు.

౬౧౪. స్వేచ్ఛయా భూషణవిధి ర్దివ్యానా ముపదిశ్యతే
యత్నభావవినిష్పన్నం మానుషాణాం విభూషణం
౬౧౫. దివ్యానాం భూషణవిధి ర్య ఏష పరికీర్తితః
మానుషాణాం చ కర్తవ్యో నానాదేశసమాశ్రయః

దివ్యులగు వారికి భూషణవిధి స్వేచ్ఛానుసారముగా నుండును. వా రిచ్ఛానుసారి భూషణములను మానసముగనె సృజింప గలరు. "దివ్యానాం మానసీ సృష్టిః" అని యిదివరలో నిరూపితము. దివ్యులె నాట్యప్రయోగ మొనరించు నప్పు డీ విధాన మిచ్ఛానుసారి. మానవుల కట్లు గాదు. మానవుల విభూషణము యత్నభావ వినిష్పన్నము. సయత్నముగ సనియమముగ వారి భూషణముల నిర్మింప వలెను. కాకున్న లోకాసంభావ్యత భాసించును. సమాస్వాద ముదయింపదు. ఆ యా స్థాన సంకేత నియమములతో నిరూపించిన యీ భూషణము లీ విధముననె నియతస్థాన నియమముతో నుండవలెను. మానవుల కీ భూషణవిధియె పరికీర్తిత మయినను నానాదేశసమాశ్రయముగా నది యుండవలెను. ఒక్కొక్క దేశమున నొక్కొక్క భూషణ మొక్కొక్క నియమముతో నుండును కదా! ఆ నియతిని గుర్తింప వలెనని భావము.

దివ్యా విభక్తి

౬౧౬. భూషణైశ్చాపి వేషైశ్చ నానావస్థా సమాశ్రయైః
దివ్యాంగనానాం కర్తవ్యా విభక్తిః స్వ స్వ భూమిజా.

నాట్యప్రయోగ సమయమున దివ్యాంగన లొక్కొక్క భూమిక ధరింతురు. ఆ యా పాత్రభూమికానుసారముగా తమ తమ నివాస

భూమి సమాజముగా విభాగమును నిర్ణయింప వలెను. రంగప్రయోగ ములో వారి వారి భావ రస సమాశ్రయము లయిన వేషభూషణము లచే విభాగము గుర్తింప వలెను. విద్యాధరాంగనలకు యక్షవనితలకు అప్సరఃకన్యలకు నాగస్త్రీలకు ఋషి దైవత కన్యలకు సంబంధించిన వేషములు వేరు వేరుగా నుండును. అవి యన్నియు నానారూపమున నుండును. అట్లే సిద్ధవనితలు గంధర్వకాంతలు రాక్షసస్త్రీలు అసుర భామలు దివ్యాంగనలు నరనారీమణులు మొదలగు వారి శిఖండక రచనము నందును భేద వివేక మావశ్యకము. విద్యాధర వనితలకు శిఖాబంధమును శిఖండముగా గూర్పవలెను. ముక్తాప్రధానము లయిన భూషణములు వారలకు ముఖ్యములు. యక్షిణీస్త్రీలకు అప్సరఃకన్య లకు రత్నవిభూషణము లావశ్యకములు. వార లందరకు వేషము సమానమె కాని యక్షిణులకు శిఖ ముఖ్యముగా ప్రత్యేకముగా నుండును.

నాగ స్త్రీ భూ ష ణ ము

౬౧౪. దివ్యానామివ కర్తవ్యం నాగస్త్రీణాం విభూషణం
ముక్తామణి లతా ప్రాయాః ఫణాస్తాంతుసాం కేవలాః

విభూషణరచన దివ్యస్త్రీలకు నాగస్త్రీలకు సమానము. నాగ స్త్రీ లకు పడగలు మాత్రము ముక్తామణి లతాప్రాయముగా నుండవలెను. "స్వర్గాదప్యతిరమ్యాణి పాతాలాని" యని సూక్తి. నాగవనితలు దివ్యవనితల వలె భోగాసక్తలు. దివ్యవనితలకు వలెనె భోగాసక్తి సూచకము లయిన విభూషణములు భోగలోక భోగకాంతలకును సముచితములుగా నుండును.

ము ని క న్యా వే ష ము

౬౧౫. కార్యం తు మునికన్యానా మేకవేణీ ధరం శిరః
న చాపి భూషణవిధిః తాసాం వేషో వనోచితః

మునికన్యకలకు శిర మేకవేణీరూపముగ నుండవలెను. వారలకు నాగరభూషణవిధు లుచితములు కావు. వారి వేషము వనోచితము గనె యుండవలెను. తీగెల వలయములు, పుష్పముల మాలలు పల్లవావతంసము మొదలగునవి మునికన్యాసముచిత వేషములు. సిద్ధవని

తలకు ముక్తామరకత ప్రాయ మయిన మండనము మనోహరము. వారలకు పీతవస్త్రధారణము రమ్యముగ నుండును. గంధర్వకాంతల యాభరణములు పద్మరాగమణులతో నుండవలెను. వీణాహస్తము కౌసుంభవసనము గంధర్వమనోహరము. రాక్షససుందరీమణులకు విభూషణము లింద్రనీలరచితములు. వారల కొక చిన్న తెల్ల పను కోర యేర్పఱచుట రమ్యాయుగ నుండును. నల్లని పరిధానము వారల కందము. దేవవనితలు వైడూర్య ముక్తాభరణముల ధరింతురు. చిలుకపచ్చ రంగుచీరలను సింగారింతురు. ఒకప్పుడు పుష్యరాగ మణులు ఒకప్పుడు పడగపు భూషలు ధరింతురు.

౬౧౯. దివ్య వానర నారీణాం కార్యో నీలపరిచ్ఛదః
ఏవం శృంగారిణః కార్యా వేషా దివ్యాంగనాశ్రయాః

దివ్యస్త్రీలకు వానరవనితలకును నీలపు రంగు వస్త్రపరిధాన మేర్పఱచ వలెను. దివ్యాంగనల సంశ్రయమున శోభించు శృంగారి వేషములను సావధానముగా నిరీక్షించి కూర్పవలెను. దేవవనితలకు గూడ నవస్థాంతర సంబంధమున శుద్ధవేషములు నిబంధించుటయు సముచితముగనె యుండును. దివ్యవనిత స్వాధీనపతికగా నున్నప్పటి వేషమున కన్న వాసకసజ్జికగా నున్నప్పటి వేషము భిన్నముగా నుం డును. ఇట్లె యితరావస్థ లందును గ్రాహ్యము.

మా ను షీ వే ష ము

౬౨౦. మానుషీణాం తు కర్తవ్యా నానాదేశ సముద్భవాః
వేషా స్త్వాభరణోపేతా స్తాంశ్చ సమ్య జ్నిబోధత.

మానవస్త్రీల కా యా దేశము లందలి సంప్రదాయముల నను సరించిన యాభరణములతో గూడిన వేషములను రచింప వలెను. ఆ యా దేశ సముత్పన్న మయిన యా యాచారము వేష మాభరణము భావాస్వాదమున కుచిత పథము. అట్టిది సముద్వేగ మీయదు. వారి వారి వేషాభరణసంయోగముల నీ విధముగా గుర్తింప వచ్చును.

ఆవంతి – సాలక కుంతలముగా నుండు తలకట్టు
గౌడి – అలకలు, శిఖాపాశము– వేణిక యొకటి
ఆభీరి – రెండు జడలు. అవగుంఠనము నీలాంబరము

పూర్వస్త్రీ - ఎత్తుగా కూర్చిన శిఖండక రచన
ఉత్తరస్త్రీ - సమున్నద్ధ శిఖండము. మేలి ముసుగు
దక్షిణ - ఆవర్తలలాటము. కుంభిపతకములు కలది.

వీరిలో గణిక లయిన వారివేషము మండన విచ్ఛిత్తి ననుసరించి యుండును. గణికల కొకే వేష మను నియమము లేదు. స్నిగ్ధరసికుల స్నేహానుసారమున వారి యలంకార ముండును.

దేశావస్థావిధి

౬౨౧. దేశ జాతి విధానేన శేషాణామపి కారయేత్
వేషం తథా చాభరణం నానావస్థాంతరాశ్రయం

౬౨౨. అదేశయుక్తో వేషో హి న శోభాం జనయిష్యతి
మేఖలోరసి బద్ధా తు హాస్యం సముపపాదయేత్

౬౨౩. తథా ప్రోషితకాంతాసు వ్యసనాభిహతాసు చ
వేషో వై మలినః కార్య ఏకవేణీధరం శిరః

౬౨౪. విప్రలంభే తు నార్యాస్తు శుద్ధో వేషో భవేదిహ
నాత్యాభరణసంయుక్తో న చాపి మృజయాన్వితః

౬౨౫. ఏవం స్త్రీణాం భవేద్వేషో దేశావస్థానముద్భవః

కొన్ని కొన్ని దేశాచారములె యిచ్చట నిరూపితము లయినను మిగిలిన యా యా దేశవిధానమున, జాతివిధానమున నందర కును వేషభూషాది విశేషముల నభ్యూహించి గుర్తింప వలెను. కేశరచనాదికము వేషము. అది హృదయము వ్యాపించి హృద్య మగును. శిఖావ్యాలాదు లాభరణములు. "ఆసమంతాత్ భ్రియతే పోష్యతే కాంతిః" కాంతి యంతట పోషిత మగును గావున నాభరణ మనుట సంగతము. వేషాభరణాదులలో క్షురకర్మ పరిచ్ఛదము కూడ నున్నవి. అలకాదియోజనము క్షురకర్మ. అలకలు సముచిత యోజనమున సముచితస్థానమున కుంచితములు కాగా కుంతల శోభ కల వగును. ఏవమాదిక మయిన యోజనమునకు క్షురకర్మ యని పేరు. పరిచ్ఛద మనునది విచిత్రవస్త్రయోగము. ఇవి యన్నియు నానావిధము లయిన రతిశోకాద్యవస్థాశ్రయములై హృదయగ్రాహ్య లగును. నాట్యమునకు సంబంధించిన నైపథ్యరచనము నందలి యాగ

షము నీరీతి చక్కఁగా గుర్తించి ప్రయోగించుట సముచిత విధాన మని భరతోపదేశము. ఆ యా దేశయోగ సంబంధ సముచితము కాని వేషము శోభాసంపాదకము కాదు. ఉరమున మేఖల ధరించిన నెవరు పరిహసింపరు? ఆభరణమె యయిన నస్థానబద్ధ మయినచో హాస ముత్పాదించును. కావున ప్రోషితకాంతల విషయమున వ్యసనాభిభూత లయిన వనితల విషయమున మలినవేషమునె కూర్పవలయును. వారి శిరము సంస్కారశోభలతో నుండరాదు. ఏకవేణీధరముగా శిర ముండుటయె యౌచిత్య మాపాదించును. స్త్రీకి విప్రలంభసమయమున శుద్ధవేషమె యుండ వలయును. అప్పు డాభరణము లంతగా నుండ రాదు. మాంగల్యాభరణములు మాత్ర మప్పట విహితములు. మనోహరాభరణము లారోపింప రాదు. ఆ వేషము మృజాన్వితమును గారాదు. స్త్రీలకు దేశావస్థా సముచిత మయిన వేషమె రమ్యతను కూర్చును. ఆంధ్రాది దేశములను రతి శోకాద్యవస్థలను గుర్తించి తదౌచిత్యానుసారమున వేషము స్త్రీల కాపాదింప వలెను.

పు రు ష వే ష ము

౬౨౬. పురుషాణాం పునశ్చైవ వేషాన్వక్ష్యామి తత్వతః
తత్రాంగరచనా పూర్వం కర్తవ్యా నాట్యయోక్తృభిః
తతః పరంప్రయోక్తవ్యా వేషా దేశసముద్భవాః

పురుషులకును తత్వానుసారమున నుండదగు వేషములను నిరూపింపవలసి యున్నది. నాట్యప్రయోక్తలు ముందుగా పురుషులందు అంగరచన యేర్పాటు చేయవలయును. అంగనలకు రూపమును పరివర్తింప జేయవలసి యున్నప్పుడు వేరొక రూపసంపాదనాత్మక విధానమున వర్ణవర్తన మావశ్యకమె కాని పురుషులకు వలె యంగరచన యావశ్యకము కాదు. పురుషులకు ప్రథమమున నంగరచన యొనరించి యనంతరము దేశసముద్భవము లయిన వేషములను కూర్పవలెను. అంగవర్తన మాపాదించుటకు వలయు విధాననిర్దేశ మావశ్యకము.

అంగవర్తనము — వర్ణవిధి

౬౨౭. సితో నీలశ్చ పీతశ్చ చతుర్థో రక్త ఏవ చ
ఏతే స్వభావజా వర్ణా యైః కార్యం త్వంగవర్తనం
సంయోగజాః పునశ్చాన్యే ఉపవర్ణా భవంతి హి

సిత నీల పీత రక్తము లను నాలుగు స్వాభావసిద్ధము లయిన వర్ణములు. ఇతరములు సంయోగజము లయిన వర్ణములు. వర్ణద్వయ సబంధముచే నవి కలుగును. మరికొన్ని యుపవర్ణములు. బహువర్ణముల మిశ్రణమున గలుగునవి. స్వాభావజము లయిన వర్ణములచే నంగవర్తన మొనరింప వలెను. సంయోగజము లయిన వర్ణము లీ విధముగ నుండును. వాని పేర్లిట్లున్నవి.

౧ కారండవము — సిత నీల సమాయోగమున గలుగును
౨ పాండువర్ణము — సిత పీత సమాయోగము
౩ పద్మవర్ణము — సిత రక్త సమాయోగము
౪ హరితవర్ణము — పీత నీల ,,
౫ కషాయవర్ణము — నీల రక్త ,,
౬ గౌరవర్ణము — రక్త పీత ,,

త్రిచతుర్వర్ణ సంయుక్తము లయిన భేదము లనేకము లున్నవి.

౬౨౮. బలస్థో యో భవేద్వర్ణ స్తస్య భాగో భవేత్తతః
దుర్బలస్య చ భాగౌ ద్వౌ నీలం ముక్త్వాప్రదాపయేత్
౬౨౯. నీలస్యైకో భవేద్భాగ శ్చత్వారోఽన్యే తు వర్ణకే
బలవా న్సర్వవర్ణానాం నీల ఏవ ప్రకీర్తితః
౬౩౦. ఏవం వర్ణవిధిం జ్ఞాత్వా నానాసంయోగ సంశ్రయం
తతః కుర్యాద్యథాయోగ మంగానాం వర్తనం బుధః

కొన్ని వర్ణములకు బల మున్నది. కొన్ని దుర్బలములు. బలస్థమయిన వర్ణమనుట ఇతరముల నది యభిభవింప గలదని భావము. బలస్థ మయిన వర్ణ మొకభాగము దుర్బలవర్ణమునకు సంబంధించిన రెండు భాగములను మేలనము చేయవలయును. ఈ కలయికలో నీల వర్ణమును విడువ వలయును. నీలవర్ణభాగ మొకటి యుండగా నా

వర్ణకమున నితర వర్ణ భాగములు నాలుగు కలుప వలయును. నీలవర్ణ విషయమున నిట్టి భాగవిధియె సముచితము. వర్ణము లన్నిటిలో నీల వర్ణ మన్నిటి కన్న బలీయము. ఇది యంతయు నానాసంయోగ సంశ్రయ మయిన వర్ణవిధి. ఈ వర్ణవిధిని బాగుగా దెలిసిన యనంతర మె తద్విదు డయిన వాడంగముల వర్తనము నాచరింప వలెను. వర్తన మనునది యీ వర్ణవిధానము లోని పరిభాషాపదము.

వ ర్ణ వ ర్త న ము

౬౩౧. వర్తనంచ్ఛాదనం రూపం స్వవేషపరివర్జితం
నాట్యధర్మప్రవృత్తం తు జ్ఞేయం తత్ప్రకృతిస్థితం

౬౩౨. స్వవర్ణ మాత్మనశ్ఛాద్యం వర్ణకై ర్వేషసంశ్రయైః
అకృతి స్తస్య కర్తవ్యా యస్య ప్రకృతి రాస్థితా

వర్తనము ఛాదనము రూపము మూడును సమార్థకము లయిన పర్యాయపదములు. నాట్యధర్మమున ప్రవర్తించిన యీ వర్తనము స్వవేషమును విడిచి ప్రకృతిస్థిత మగును. దేవమానుషాదిస్వభావమె యిచట ప్రకృతి. ఆ దేవాదుల ప్రకృతి స్వభావవిభాగమున నుండునని భావము. వేషసంశ్రయము లయిన వర్ణకములచే నాత్మీయ మయిన వర్ణమును ఛాదన మొనర్ప వలెను. పాత్రధారణమున నెవరి ప్రకృతి సమాస్థిత మయినదో వారి యాకృతినె వర్ణకములచే సంపాదింప వలెను.

ప ర భా వ సి ద్ధి

౬౩౩. యథా జంతుః స్వభావం స్వం పరిత్యజ్యాన్యదైహికం
తత్స్వభావం హి భజతే దేహాంతర ముపాశ్రితః

౬౩౪. వేషేణ వర్ణకైశ్చైవ ఛాదితః పురుష స్తథా
పరభావం ప్రకురుతే యస్య వేషం సమాశ్రితః

ఇంతటి వర్తన మూపాదింపగా గలుగు ప్రయోజన మిందున్నది. జీవాత్మ స్వస్వభావమును విడనాడి యన్యదేహమునకు సంబంధించిన స్వభావమును దేహాంతరము ననుసరించి పొందుచున్నాడు. మొదట జీవాత్మ శుద్ధ నిర్మలానంత చిదానంద ప్రకాశుడు. ఆ ప్రకాశాత్మ జీవుని స్వభావము స్వాతంత్ర్యరూపము. అది యనపాయి. అయినను

జీవుడు స్వ స్వాతంత్ర్య స్వభావాత్మక స్వరూపమును విడనాడి స్వ వ్యతిరిక్తమగు దైహికస్వభావమును పొందుచున్నాడు. అందు శరీరకరణోచితమయిన వ్యవహారమును పొందుచున్నాడు. పరిశీలింపగా నా దేహాంతరము గూడ జీవుని దేహవిశేష మనియె భాసించును. అట్టి దేహాంతరమును "ఉపాశ్రితః" "ఉప సమీపే ఆ సమంతాత్ శ్రితః అతి నైకట్యేన తదాత్మవృత్త్యా ప్రతిపన్నః" ఉపాశ్రితపదమున "ఉప+ఆ+శ్రితః" యని మూడంశము లున్నవి. అత్యంత సమీపమున స్వాత్మవృత్తిరూపమున నన్య దేహము నాశ్రయించు నని భావము. "ఏ త దుక్తం భవతి". పరమాత్మకు స్వచైతన్యప్రకాశము స్వరూపము. దాని విడువకయే దేహకంచుక సముచిత మయిన చిత్తవృత్తి రూపిత మయినట్లుగా స్వరూపమును దర్శింప జేయును. అట్లే; నటుడును స్వాత్మావష్టంభమును విడువకయే స్థానసముచితముగా లయ తాలాద్యనుసరణాద్యాయోగమున, దేహస్థానీయముగా నున్న వర్తనాది వేష పరివర్తనమున తదుచిత స్వభావాలింగితముగ స్వాత్మను సామాజికులకు సాక్షాత్కరింప జేయును. ప్రేక్షక పక్షమున నటాభిమాన ముండదు. వారి యందు రామాభిమానమె యుండునట్లు దర్శింప జేయును. ఈ యాశయముననె యచట నచట ప్రతీతిని వ్యాఖ్యానించి నిరూపించితిమి.

జీవాజీవ ధర్మము

౬౩౫. దేవ దానవ గంధర్వ యక్ష రాక్షస పన్నగాః
ప్రాణిసంజ్ఞాః స్మృతా హ్యేతే జీవబంధాశ్చ యేఽపరే

౬౩౬. శైల ప్రాసాద యంత్రాణి చర్మ వర్మ ధ్వజా స్తథా
నానాప్రహరణాద్యాశ్చ తేఽప్రాణిన ఇతి స్మృతాః

౬౩౭. అథవా కరణోపేతా భవంత్యేతే శరీరిణః
వేష భాషాశ్రయోపేతా నాట్యధర్మ మవేక్ష్య తు.

ఆహార్యము నందు భేదద్వయ మున్నది. ఒకటి సజీవము, మరి యొకటి యజీవము. ఇందు మొదట సజీవాహార్య భేద మున్నది. దేవ దానవ గంధర్వ యక్ష రాక్షస పన్నగులు జీవబంధము కలయుతరులును ప్రాణిసంజ్ఞతో జెప్పబడి యున్నారు. స్త్రీ నదీ సముద్రా

వాహనములు నానాశస్త్రములును అప్రాణులన్న సంజ్ఞతో వ్యవహరింప దగినవి. శైల ప్రాసాద యంత్రములు చర్మ వర్మ ధ్వజములు నానాప్రహరణాదులు నప్రాణులని వ్యవహారము. శైలప్రాసాదాదులు నిర్జీవములుగా ప్రస్తుతములై పరిగణితము లయినను నాట్యధర్మము ననుసరించిన యవస్థావిశేషములలో సజీవముగా గూడ పరిగణనార్హము లగును. ఇవియే సముచిత కారణ సముపేతములై శరీరము కలవగును. నాట్యధర్మానుసారమున దేశీభాషాశ్రయోపేతము లగును. నాట్యధర్మము నం దజీవ వ్యవహార మల్లి నిలబడదు. అందు సజీవరూపాపాదనము సిద్ధ మగును. అజీవము లజీవములుగా నాట్యమున నాస్వాద్యములు కావు. అజీవములందు జీవధర్మారోపము కలుగును. చిత్తధర్మ మాపాదిత మగును. అప్పుడె యవి చిత్తమున కాస్వాద్యము లగును. జడము చేతనీకృత మగుట నాట్యతంత్రము.

అంగరచన – వర్ణసంపత్తి

వర్ణముల విధిని తెలిసికొని వయసును ప్రకృతిని గుర్తించి దేశమును జాతిని వయస్సు ననుసరించి యుండు అంగరచన మొనరింపవలెను. ఎవ రే రంగుతో నుందురో తెలిసిన పిమ్మటనె యంగరచన మాచరింప వలెను. ఈ దిగువ కొందరి వర్ణసంపత్తి ప్రదర్శిత మగును.

దేవతలు – గౌరవర్ణము	వరుణుడు – శ్వేతవర్ణము
యక్షులు – ,,	ఇంద్రుడు – ,,
అప్సరసలు – ,,	సముద్రుడు – ,,
రుద్రుడు – తపనీయకాంతి – బంగారు వర్ణము	హిమవంతుడు – ,,
	గంగ – శ్వేతవర్ణము
సూర్యుడు – ,, ,,	అంగారకుడు – రక్తవర్ణము
బ్రహ్మ – ,, ,,	బుధుడు – పీతవర్ణము
కుమారుడు – ,, ,,	అగ్ని – ,,
చంద్రుడు – శ్వేతవర్ణము	నారాయణుడు – శ్యామవర్ణము
బృహస్పతి – ,,	నరుడు – ,,
శుక్రుడు – ,,	వాసుకి – శ్యామవర్ణము

దైత్యులు – అసితవర్ణము	పిశాచులు – అసితవర్ణము
దానవులు – ,,	జలము – ,,
రాక్షసులు – ,,	ఆకాశము – ,,
గుహ్యకులు – ,,	పర్వతము – ,,

ఈ గణములో జల మాకాశ మని చెప్పుట తదధిష్ఠాన దేవత వివక్షిత మగును. ఆరు ద్వీపము లందున్న పురుషులు నాట్యసంబంధమున కరగించిన కనకకాంతి కలవారుగా నున్నట్లు నిబంధింప వలెను. జంబూద్వీపము లోని భారతవర్షమున నరులు నానావర్ణములతో నుందురు. ఉత్తరకురు భూ భాగము లందలి వారు కనకప్రభతో నుందురు. భద్రాశ్వపురుషులు శ్వేతవర్ణులు, కేతుమాలమున నరులు నీలదేహులు. ఇతరవర్షము లందలి వారు గౌరవర్ణులు, భూత గంధర్వ యక్ష పన్నగులు విద్యాధరులు నానావర్ణములతో నుందురు. పితరులు నరులతో సమానులు, భూతవ్యవహార్యులు వామనులుగా నుందురు. వికృతాననములతో నుందురు. వరాహ మేష మహిష మృగముల వక్త్రములతో నుందురు.

భారతవర్ణవిధి

భారతవర్షము నం దుండువారి వర్ణవిశేషముల నిట్లు గుర్తింప వలెను. రాజులు పద్మవర్ణులు గౌరవర్ణులు శ్యామవర్ణులు. సుఖితులయిన మానవులు గౌరవర్ణముతో నుండునట్లు నిరూపింప వలెను. నిందితకర్మ నాచరించు కుకర్ములు గ్రహగ్రస్తులు వ్యాధిబాధితులు తప మొనరించు వారు శరీరక్లేశ బహుల మయిన కర్మల నాచరించు వారు కుజాతులు బదరప్రభతో నుందురు. ఋషులును బదరకాంతితో నున్నట్లు కూర్పవలెను. తపసు నందున్న ఋషులు బదరకాంతి కలవా రయినను అసితకాంతితో నున్నట్లు భావింప వలెను.

౭౩౭. కారణవ్యపదేశేన తథా చాత్మేచ్ఛయా పునః
వర్ణస్తత్ర ప్రకర్తవ్యో దేశ జాతి వశానుగః
౭౩౮. దేశం కర్మ చ జాతిం చ పృథివ్యుద్దేశసంశ్రయం
విజ్ఞాయ వర్తనా కార్యా పురుషాణాం ప్రయోగతః

సకారణముగా రంగులో మార్పు కలిగింప వచ్చును. దేహ మున కారు నలు పున్నప్పుడు వర్ణవర్తనము క్లేశబహులక్రియ. అప్పు డా కారణ వ్యపదేశమున వర్ణము మారవచ్చును. ఒకప్పుడు కవి బుద్ధ్యనుసారమున రంగు మార్పు వచ్చును. ఎంతటి వర్ణపరివర్తనము కాని దేశజాతి వశానుగతముగనె యుండవలెను. ఈ పృథివిలో నానా సముద్దేశము లున్నవి. తత్తన్నియమమున దేశమును కర్మను జాతిని తెలిసి కొని ప్రయోగవిధ్యనుసారమున పురుషులకు వర్ణవర్తన మాచ రించుట యుక్తము.

౬౪౦. కిరాత బర్బరాంధ్రాశ్చ ద్రవిడాః కాశి కోసలాః
పులిందా దాక్షిణాత్యాశ్చ ప్రాయేణ త్వసితాః స్మృతాః

కిరాతులు బర్బరు లాంధ్రులు ద్రవిడులు కాశి కోసల వాసులు పులిందులు దాక్షిణాత్యులును సామాన్యముగా నసితవర్ణము కల వారుగా నుందురు. కవి కారణేచ్ఛావశమున వీరిలో గొందరిని సిత గౌరవర్ణములు కలవారినిగా నిరూపింప వచ్చును. శక యవన పహ్లవ బాహ్లికాదు లుత్తరదిగాశ్రయులు సామాన్యముగ గౌరవర్ణము తోడనె యుందురు. వీరి యం దసితవర్ణులు నుండవచ్చును. పాంచా లురు శౌరసేనులు మాహిషవాసు లుత్కలులు మాగధు లంగ వంగ కలింగ నివాసులు శ్యామవర్ణమున నుండునట్లు నిబంధింప వలెను.

౬౪౧. బ్రాహ్మణాః క్షత్రియాశ్చైవ గౌరాః కార్యాస్తథైవ హి
వైశ్యాః శూద్రాస్తథాచైవ శ్యామాః కార్యాస్తు వర్ణతః

బ్రాహ్మణులు క్షత్రియులు గౌరవర్ణులుగను వైశ్యులు శూద్రులు శ్యామవర్ణులుగను నిబంధింప వలెను. ఇట్లు వేరు వేరుగా వర్ణసంకేతము నిదర్శిత మయినది. ఈ వర్ణసంకేతము కొంత కొంత మారవచ్చును. ఆ యా మార్పులను పూర్వము తెల్పిన విధమున సహేతుకముగ నొనరించుట సముచితము. ఈ వర్ణవిధాన మంతయు ముఖములకే కాదు. ముఖముల కుపాంగముల కంగములకు సంబం ధించి యుండును.

శ్మశ్రుకర్మ

ఈ ముఖాంగోపాంగవర్తన విధానమును యథాన్యాయముగ నాచరించి దేశ కాల వయోఽనురూపముగా శ్మశ్రుకర్మ నాచరింప వలెను. ఈ శ్మశ్రుకర్మ నాలుగు విధములు. ఆ విధము లిట్లున్నవి.

౧ శుద్ధము ౨ విచిత్రము

3 శ్యామము ౪ రోమశము

మెత్తగా నున్నగా క్షురకర్మ విధానమున రోమము లే మాత్రము లే కుండు నట్లు చేయుట శుద్ధము. సర్వవిధాన నసితముగా నుండుట శ్యామము. ప్రథమమున క్షురకర్మ యోజిత మయినను ప్రకృతము ననుసరించి శ్యామవర్ణము యోజనము చేయుట యుక్తము. విచిత్ర మనునది క్షురకర్మ కర్త్రికా కర్మల వలన విచిత్రసన్నివేశ మేర్పఱచుట. ఉత్పాదనకర్మచే గూడ విచిత్రసన్నివేశము కూర్పవచ్చును. రోమశమనునది యథోత్పన్నము లయిన రోమములతో నుండుట. ఈ చతుర్విధముల నున్న శ్మశ్రుకర్మయు నానావస్థాంతరాత్మకముగా నుండును. ఎవరెవరి కెట్లెట్లు శ్మశ్రురచన యొనరింపవలెనో తెలియవలయును గదా!

౬౪౨. శుద్ధం తు లింగినాం కార్యం తథామాత్యపురోధసాం
మధ్యస్థా యే చ పురుషా యే చ దీక్షాం సమాశ్రితాః

౬౪3. దివ్యా యే పురుషాః కేచిత్సిద్ధవిద్యాధరాదయః
పార్థివాశ్చ కుమారాశ్చ యే చ రాజోపజీవినః

౬౪౪. శృంగారిణశ్చ యే మర్త్యా యౌవనోన్మాదినశ్చ యే
తేషాం విచిత్రం కర్తవ్యం శ్మశ్రు నాట్యప్రయోక్తృభిః

౬౪౫. అనిస్తీర్ణప్రతిజ్ఞానాం దుఃఖితానాం తపస్వినాం
వ్యసనాభిహతానాం చ శ్యామం శ్మశ్రు ప్రయోజయేత్

౬౪౬. ఋషీణాం తాపసానాం చ యే చ దీర్ఘవ్రతా నరాః
తథా చ చీరబద్ధానాం రోమశం శ్మశ్రు కీర్తితం

వీనిలో నాలుగు విధము లయిన శ్మశ్రుకర్మ నిర్దిష్ట మయినది. ఈ దిగువ సూచితు లయిన వారలకు శుద్ధశ్మశ్రుకర్మ రచనము సముచితము. లింగి యని చెప్పదగిన బ్రహ్మచారి వానప్రస్థుడు మొదలగు

వారు అమాత్యులు పురోహితులు ఉత్తము లధములు కాని మధ్యస్థ పురుషులును దీక్ష ననుసరించి యున్నవారును బాగుగా క్షురకర్మ చేయించుకొని శుద్ధరూపముగా నుండవలెను. ఈ దిగువ నిర్దిష్టులు విచిత్ర శ్మశ్రువులతో నుందురు. కొందరు దివ్యపురుషులు సిద్ధవిద్యాధ రాదులు భూపాలకు లగు పార్థివులు కుమారులు రాజుల ననుసరించి జీవించు వారు శృంగారజీవనమున నుండు మానవులు యావనోన్మాద ముతో నుండువారు విచిత్రశ్మశ్రురచనలతో నుండునట్లుగా నాట్య ప్రయోక్తలు నిబంధింప వలెను. ఈ దిగువవారికి శ్యామశ్మశ్రుకర్మ యుండును. ప్రతిజ్ఞ నిర్వహించు కొనజాలక పోయినవారు దుఃఖితులు తాపసులు వ్యసనాభిభూతులు మాసిన గడ్డములు మీసములు గలిగి శ్యామశ్మశ్రువులతో నున్నట్లు నిరూపింపవలెను. ఈ నిరూపితులకు రోమశ శ్మశ్రు వుండును. ఋషులు తాపసులు దీర్ఘవ్రతు లయిన వారు చీరబద్ధులు నారచీరలతో నుండువారు రోమశ శ్మశ్రువులు. ఇట్లు శ్మశ్రుకర్మ నానాప్రకారమున నున్నది. ప్రయోక్తలు దీని సావధానముగా గుర్తింప వలెను.

వేషరచన

నానా ప్రయోగ జన్యము లయిన వేషముల నిక నిరూపింప వలెను. వేషము త్రివిధము. శుద్ధము— విచిత్రము— మలినము. ప్రయోక్తల కార్యానుసారమున నీ వేషముల నియమము లీ విధమున నున్నవి.

౬౪౭. దేవాభిగమనే చైవ మంగలే నియమస్థితే
తిథినక్షత్రయోగే చ వివాహకరణే తథా

౬౪౮. ధర్మప్రవృత్తం యత్కర్మ స్త్రియో వా పురుషస్య వా
వేషస్తేషాం భవేచ్ఛుద్ధో యే చ ప్రాయత్నికా నరాః

౬౪౯. దేవ దానవ యక్షాణాం గంధర్వోరగరక్షసాం
నృపాణాం కర్కశానాం చ చిత్రో వేష ఉదాహృతః

౬౫౦. వృద్ధానాం బ్రాహ్మణానాం చ శ్రేష్ఠ్యమాత్య పురోధసాం
వణిజానాం కాంచుకీయానాం తథా చైవ తపస్వినాం

౬౫౧. విప్ర క్షత్రియ వైశ్యానాం స్థానీయా యే చ మానవాః
శుద్ధో వస్త్రవిధిస్తేషాం కర్తవ్యో నాటకాశ్రయః

౬౫౨. ఉన్మత్తానాం ప్రమత్తానా మధ్వగానాం తథైవ చ
వ్యసనోపహతానాం చ మలినో వేష ఉచ్యతే

వీనిలో మొదటి రెండు శ్లోకములు శుద్ధవేషవిధానమును నిరూపించును. మూడవ శ్లోకము చిత్రవేష నిరూపకము. నాలు గయిదు శ్లోకములు మరల శుద్ధవస్త్ర నిరూపకములు. చివరి శ్లోకము మలిన వేషవిధిని తెల్పును. వీని భావార్థ మీ రీతి నున్నది. దేవాభిగమన ములో మాంగలికకార్య విశేషములో నియమవ్రతావలంబనములో తిథి వార నక్షత్ర విశేషయోగములో వివాహ సమయములో నింక సదృశము లయిన విధానములలో స్త్రీకి కాని పురుషునకు గాని ధర్మ ప్రవృత్త మయిన కర్మ నాచరింప వలసి యున్నప్పుడు శుద్ధవేషము యుక్తముగా నుండును. అట్టి ప్రాయత్నిక నరులకును శుద్ధవేషము విహితము. ఆ యా కార్యము లందలి ప్రయత్నములందు వినీతులై యుండు వినీత మానవులు ప్రాయత్నిక నరు లగుదురు. దేవ దానవ యక్షులకు గంధర్వోరగ రాక్షసులకు రాజులకు కర్కశచిత్తులకు కాముకులకు చిత్రవేషము సముచితము. వారి వారి భావ రాగావస్థానుసారమున వేషమున చిత్రత కలుగును. వృద్ధులకు బ్రాహ్మణులకు శ్రేష్ఠిజనులకు అమాత్యవరులకు పురోహితులకు వాణిజ్యతంత్రులకు కాంచుకీయవ్యక్తులకు తపస్వులకు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు తమ తమ స్థానగౌరవము కల వారలకును నాటకాశ్రయముగా శుద్ధవస్త్ర విధిని కూర్పవలెను. ఉన్మత్తులకు మదమత్తులకు మార్గవిహారు లయిన బాటసారులకు వ్యసనబాధితులకు మలినవేషము యుక్తముగా నుండును.

నాట్యతత్వజ్ఞుడగు నాతడు శుద్ధవేషము నందు పరిశుభ్రవస్త్రముల నూర్ధ్వాంబరములను కూర్పవలెను. చిత్రవేషము నందు రక్తవిచిత్రము లగు వస్త్రములను కూర్ప వలెను. మలినవేషము నందు మలినవస్త్రములను కూర్పవలెను. శుద్ధాది వేషములలో నాకృతి ననుసరించిన పరిణామాదిక ముండును. అట్టిదే రూపసంపదయు నుండును.

ఈ విశేషములు] నన్నిటిని నాట్యావిధుడు గుర్తించి యోజనము చేయుట యాహార్యమున శోభాసంపాదక మగును.

మునులు జైనసాధువులు బౌద్ధసన్యాసులు యతులు పాశుపత వ్రతులు మొదలగు వారి విషయమున లోకస్వభావానుసారముగ వ్రతానుగ మయిన వేషమును రచింప వలెను. తాపసులకు వితత ముగా నుండని స్థూలవృక్ష త్వచములను యోజింప వలెను. పరివ్రాజ కులకు మునులకు బౌద్ధులకు కాషాయవసన ముండుట యుక్తము. పాశుపతవ్రతులలో నానాచిత్రవసనములు నుండును. కుజాతి జాతు లకు యథార్హముగా వస్త్ర ముండును. రాజాంతఃపుర కక్ష్యలలో నియుక్తు లయిన నరులక్కు, నంతఃపుర ప్రవేశమున వినియుక్తు లయిన వారలకు కాషాయవర్ణము కల కంచుక పటము లుండవలెను. "అవస్థాంతరతశ్చైవం నృణాం వేషో భవేదథ" మానవుల కవస్థా భేదము ననుసరించి వేష ముండుట సర్వ సంప్రతిపన్నము. అందునను శూర వీరులకు సాంగ్రామిక మయిన వేషము పరికీర్తిత మయినది. సంగ్రామ సహజ వేష మిట్లుండును.

౬౫. విచిత్రశస్త్రకవచో బద్ధతూణో ధనుర్ధరః
చిత్రో వేషస్తు కర్తవ్యో నృపాణాం నిత్యమేవ చ

నృపాలకులకు నిత్యము వేషము విచిత్రశస్త్రములు కవచము కలిగి యుండును. బద్ధతూణము ధనుర్ధర మయిన వేషము చిత్రవేష ముగా నిర్మింప వలెను. ఇది సాంగ్రామిక వేషము. * * నక్షత్రో త్పాతముల శాంతి కగు మంగలవిధానము లందును నైమిత్తిక శ్రాద్ధము లందును దేవార్చనాదు లందును నాగరక సన్నివేశము లందును కేవల శుద్ధవేషమె యుండును.

ఏవమేష భవేద్వేషో దేశ జాతి వయోనుగః
ఉత్తమాధమమధ్యానాం స్త్రీణాం నృణా మథాపి చ

ఉత్తమాధమ మధ్యమ స్వభావమున నుండు స్త్రీలకు గాని పురుషులకు గాని నాటకాశ్రయ ప్రయోగము నందిట్లు వస్త్రవిధి నాచరింప వలెను. శుద్ధవేష మని సామాన్యాకారమున నిర్దేశించుట యంతయు నా యా దేశ జాతి ప్రకృత్యవస్థా రూప స్వభావాది

విశేషముల పరిశీలన పూర్వకముగా నాట్యవిదుడు సముచిత సంభావ సముతో నొనరింప దగిన కార్యకౌశలమును నిర్దేశించును. "వేషాః దేశజాతివయోనుగః" యను సూక్తి భావార్థ మిట్లు యున్నది. ఇంతటి యీ వస్త్రవిధి శుభకర్మలలో గాని తదన్యములలో గాని యిట్లు నానావిధము లయిన చిత్తభావావస్థల ననుసరించియే యుండు ననుట సర్వదా సంస్మరణీయము. తదతిక్రమములో నే సముజ్జ్వల వేషము కాని సముజ్జ్వలమె కాదు, సముచితమె కాదు. తదనుసర ణములో సర్వము సంగతము సుందరము నగును.

ప్రతిశిరము మకుటము

౬౩౪. తథా ప్రతిశిరశ్చాపి కర్తవ్యం నాటకాశ్రయం
దివ్యానాం మానుషాణాం చ దేశ జాతి వయః శ్రితం

ప్రతిశిరో రచన మిక నిరూపణీయము. "ప్రకృతిరూపం శిరః ప్రతిశిరః" ప్రకృత్యనురూపముగా నొనర్చు శిరమును ప్రతిశిర మని యందురు. దివ్యపురుషులకు మానుషులకు జాతి దేశ వయస్సహజము లయిన విశేషానుసారమున శిరోరచన చేయవలయును. నాటకాశ్రయ మయిన యీ రచన వారి వారి విశిష్టతను వెంటనె భాసింప జేయును. ప్రతిశిరము ప్రతిశీర్ష మను నామముతో నున్నది. ప్రతిశీర్ష విధానములు నానారూపములుగా నున్నవి. దివ్యపార్థివసంశ్రయ మయిన యీ ప్రతిశీర్షము మకుటవిధాన మయినది. దివ్య పార్థివ ప్రయోగములో మకుటము లేల నిర్మితములు కావలెను?

౬౩౫. కేశానాం ఛేదనం దృష్టం వేదవాదే యథాశ్రుతి
భద్రీకృతస్య వా యజ్ఞే శిరసశ్ఛాదనేచ్ఛయా
౬౩౬. కేశానామప్యదీర్ఘత్వాత్ స్మృతం ముకుటధారణం

వేదవాదము నందు కేశచ్ఛేదన మున్నది. శ్రుత్యనుసారముగ దీక్ష ననుసరింప వలసిన వారు క్షురకర్మ చేయించు కొనవలెను. యజ్ఞమునందు భద్రముగా శిర మాచ్ఛాదనము చేసికొని ప్రవర్తింప వలెను. "లోహితోష్ణీషా ఋత్విజః ప్రచరంతి" ఎఱ్ఱని తలచుట్టుతో (పాగా) ఋత్విక్కులు సంచరింతురు. ఆయుధ్యకర్మగా వపనము చేయించుకొనిన పిమ్మట కేశములు దీర్ఘముగా నుండవు. అందువ మకుటము

ధారణ మావశ్యకముగా విహిత మయినది. ఈ ముకుట ధారణము దివ్యపార్థివ ప్రయోగమునం దీ విధముగా సంప్రదాయాగత మయినది. ఇట్లు సిద్ధ మయ్యిన మకుటవిధానము త్రివిధము. దివ్యపార్థివ సంశ్రయముగా మకుటము మూడు విధములు కాగా వాని పేర్లు.

౧. పార్శ్వగత మయిన మకుటము.

౨. మస్తకశోభ కల మకుటము.

౩. కిరీట రూపమున నున్న మకుటము.

దేవ గంధర్వ యక్ష రక్షః పన్నగులకు పార్శ్వమౌలితో నుండు మకుటముల నేర్పఱుచ వలయును. అవియు ననేకవిధములుగా నున్నవి. ఉత్తమ స్థానవులకు దివ్యులకు కిరీటయుత మకుటములు కూర్పవలెను. మధ్యములకు సామాన్య మయిన వేష్టనము చాలును. కనిష్ఠులకు తల నంటికొని యుండు మౌలిరచనమె యుక్తము. వారు సామాన్యముగా శీర్షమౌలితో నుండుటయు కలదు. వారికి పాగా లక్కర లేదు. నరాధిపుల మస్తకమున మకుటము లేర్పరుప వలయును. సిద్ధ విద్యాధర చారణులకు నాట్యప్రయోక్తలు కేశములనె ముడులుగా కూర్చి మకుటముల రచింప వలెను. అప్పుడు వారు గ్రంధిమ కేశమకుట లగుదురు. రక్షో దానవ దైత్యులకు పింగకేశములు పింగలనేత్రములు హరితవర్ణము లయిన శ్మశ్రువులు మకుటాస్యము లేర్పరుప వలెను. వారిలో నుత్తము లగు వారలకు పార్శ్వమౌలి మకుటములు కూర్పదగును.

సేనాపతికి యువరాజునకు మహామాత్రుల కర్ధమకుట యోజనము యుక్తము. అమాత్య కంచుకి శ్రేష్ఠి పురోధసులకు ఝల్లారు పట్టవేష్టనము కల ప్రతిశీర్షములు కూర్పవలెను. పిశాచోన్మత్త భూతగణములకు సాధకులకు తాపసులకు ప్రతిజ్ఞ నిస్తరింపని వారలకు శిరము లంబకేశముగా నుండవలెను. బౌద్ధులకు శ్రోత్రియులకు జైన సాధువులకు పరివ్రాజకులకు దీక్షాయుక్తులకు యజ్ఞదీక్షాన్వితులకు, శిరో ముండనము కర్తవ్యము. బ్రహ్మచారులకు వ్రతానుగత మయిన శిర ముండును. ముండన మేని యుండును. కుంచిత కేశము లేని యుండును. లంబకేశముగా నయ్యిన శిఖ మేర్పరుప వచ్చును. అంతయు వారలకు

ప్రతానుగతము. వ్రతములకు సంకేతితమయిన శిరఃకర్మను వారనుసరింతురు. ధూర్తులు రాత్ర్యుపజీవనులు శృంగారచిత్తులు నగు పురుషులు కుంచితమూర్ధజులై యుందురు. బాలురకు త్రిఖండభూషితమయిన శిరము సుందరము. త్రిఖండములు చూలికలు జులపాలు కావచ్చును. మునిశిరము జటామకుట బద్ధము. చేటులకు త్రిశిఖమేని ముండమేని యుండును. విదూషకుని శిరము బట్టతల. అతడు ఖలతి. కాకున్న కాకపద మేని యాతని శిరమునకు శోభ. కాకపద మనుట కాకపక్షముల వలె నాతనికి కేశవిచ్ఛేదన మొనర్ప వలెను.

౬౩౭. శేషాణా మర్థయోగేన దేశ జాతి సమాశ్రయం
శిరః ప్రయోక్తృభిః కార్యం నానావస్థాంతరాశ్రయం

మిగిలిన వారల కందరకు కార్యావసరము ననుసరించి నానావస్థాంతరాశ్రయ మయిన దేశ జాతి సమాశ్రయ మగు శిరఃకర్మను ప్రయోక్తలు గుర్తించి యేర్పఱుప వలెను.

బు ద్ధి యో గ ము

౬౩౮. భూషణై ర్వర్ణకైః వస్త్రైః మాల్యైశ్చైవ యథావిధి
ఏవం నానాప్రకారైస్తు బుద్ధ్యా వేషాన్ ప్రకల్పయేత్

అవస్థారూపానుగుణము లయిన నానాప్రకారము లగు భూషణములచే వర్ణకములచే వస్త్రములచే మాల్యములచే యథావిధానముగా వేషముల రచింప వలెను. అంతట బుద్ధియోగము ముఖ్యము. నాట్యాయిత మయిన బుద్ధిస్పందము ననుసరించి సర్వరచన మొనర్పదగును. ఒకొక్కప్పు డొక్కొక విధముగా స్వస్పంద సుందర మయిన బుద్ధ్యున్మేషము కలుగును. అందును సంస్కారసంయుత మయిన బలము విధానము. దాని ననుసరించిన బుద్ధ్యున్మేషము నుపయోగించుకొన వలయును.

ప్ర కృ తి సం భ వ ము

౬౩౯. పూర్వం తు ప్రకృతిం స్థాప్య ప్రయోగ గుణ సంభవాం
స్త్రీణాం వా పురుషాణాం వాప్యవస్థాం ప్రాప్య తాదృశీం

౬౪౦. సర్వే భావాశ్చ దివ్యానాం కార్యా మానుషసంశ్రయాః
తేషాం చానిమిషత్వాది నైవ కార్యం ప్రయోక్తృభిః

౬౬౧. ఇహ భావరసాశ్చైవ దృష్టిభిః సంప్రతిష్ఠితాః
దృష్ట్యైవ స్థాపితో హ్యర్థః పశ్చాదంగైర్విభావ్యతే
ఏవం జ్ఞేయో౽౦గరచనా నానాప్రకృతిసంభవా

ప్రయోగ గుణ సంభూతి కల ప్రకృతిని ముందుగా నిశ్చయించు కొన వలెను. స్త్రీలకు గాని పురుషులకు గాని మొదటగా నట్టి యవస్థ ననుసరించియె ప్రకృతి యుండును. దివ్యులకు సంబంధించిన సర్వభావములు మానుష సంశ్రయములుగా చేయవచ్చును. నాట్యప్రయోక్తలు దివ్యులకు సంధింబంచిన దేవాసాధారణము లయిన యనిమిషత్వాదులను మాత్రము మానుషాశ్రయముగా నిబంధింప వలదు. ఈ నాట్యప్రక్రియలో భావములు రసము లన్నియు దృష్టివిధానములచే ప్రతిష్ఠితము లగును. అర్థగుణ మంతయు దృష్టిస్థాపిత మయిన యనంతరమె యది యంగరచనా విధానములచే విభావితము కాగలదు. నానాప్రకృతి సంభవ మయిన యంగరచన సర్వ మీ విధముగా నుండుటను సావధానముగా గుర్తించవది.

సజీవ ప్రయోగము

ఇదివరలో సజీవ మజీవ మని విభాగము నిర్దేశించితిమి. అందు సజీవవిధానము లక్షణముతో నిరూపింప వలసి యున్నది. రంగమున ప్రాణుల ప్రవేశము సజీవమను సంజ్ఞతో నున్నది. "యః ప్రాణినాం ప్రవేశో వై సజీవ ఇతి సంజ్ఞితః" సజీవప్రవేశము మూడు విధములు. చతుష్పదము ద్విపదము అపదము నని, చేతనసంచలనమున రంగశోభ నిచ్చి సహృదయుల రంజింప జేయుట కీ విధాన ముపకరించును.

౬౬౨. ఉరగానపదా న్విద్యా ద్ద్విపదాన్ ఖగమానుషాన్
గ్రామ్యా అరణ్యాః పశవో విజ్ఞేయాః స్యుశ్చతుష్పదాః
౬౬౩. యే తే తు యుద్ధసంఫేటై రుపరోధై స్తథైవ చ
నానాప్రహరణోపేతాః ప్రయోజ్యా నాటకే బుధైః

సర్పము లపదములు. వానికి పాదములు లేవు. పక్షులు మానవులు ద్విపదులు. గ్రామారణ్యము లం దుండు పశువులు చతుష్పదములు. నాటకప్రయోగమునందు యుద్ధసంఫేటములతో నగరోపరోధ విధానములతో సజీవప్రయోగ మొనరింప వచ్చును. యుద్ధోపరోధము

లందు సజీవవ్యక్తులకు నానాప్రహరణముల సంబంధ ముండవలెను. ఆ యాయుధము లన్నియు యుద్ధముల కుపయోగించు వాని యాకారములతో నుండవలయును. నాగాస్త్ర మిచ్చినచో సర్పాకృతి కలదాని కూర్పవలెను. అట్లె నృసింహాస్త్రమునందు నృసింహాకృతి యుండుట సమ్మతము.

నాట్యోపకరణములు

పురుషుల ప్రమాణానుసారముగ నా యా యాయుధము లుండుట యపేక్షితము. నాట్యోపయోగు లగు నాయుధముల వర్తనము లీ విధముగా గుర్తింప వలెను. ఈ వర్తన విధాన మంతయు పురుషప్రమాణానుసారముగ, యుక్త్యనుసారముగను యుండును.

౧ భిండి – పండ్రెండు జేనల (తాలముల) ప్రమాణము
కుంతము – దశతాలములు
శతఘ్ని – ఎనిమిది తాలముల ప్రమాణము
శూలము – ,, ,,
౫ తోమరము – ,, ,,
శక్తి – ,, ,,
ధనువు – రెండు హస్తముల యాయామము
శరము – నాలుగు జానలు
గద – ,, ,,
౧౦ వజ్రము – నాలుగుజానలు
అసి – ఇరువది నాలు గంగులములు
చక్రము – ద్వాదశాంగులకము
ప్రాసము – ఆరంగులములు
పట్టసము – ,,
౧౫ దండము – ఇరువది యంగులములు
కంపణము – ,, ,,
సబలము – షోడశాంగులవిస్తీర్ణము
ఖేటకము – ముప్పది యంగులములు ప్రమాణము

౧౯ జర్జరము - ౨౦ దండకాష్ఠము - ౨౧ ప్రతిశీర్షకము
౨౨ ఛత్రము - ౨౩ చామరము - ౨౪ ధ్వజము
౨౫ భృంగారము

ఈ యుపకరణములు సామాన్యాకారముగ నిర్దిష్టము లయినవి. వీనిలో చక్రము ఖడ్గాది యుద్ధములలో నపవారణముగా నుండును. జర్జర దండకాష్ఠములకు వేరుగా స్వరూప నిర్వచన మున్నది. ప్రతి శీర్షము పుస్తకృత మయిన శీర్షము. అట్టలు మొదలగు వానితో నిర్మించిన శిరము, ఛత్ర చామర ధ్వజములు ప్రసిద్ధములు. భృంగార మనునది కూజావంటిది. ఒకవాద్యముగా నుపయోగించునది, కొన్ని యాయుధములకు ప్రమాణము నిర్దేశించుటలో "తాల" శబ్ద మున్నది. అది మాన (కొలత) వాచక మయిన పదము. చాచిన యంగుష్ఠము నడిమి వ్రేళులకు నడిమి నున్న భాగము తాలసంజ్ఞ కలది యని నృత్త్య విదు లందురు. "అంతరాలం యదత్ర స్యాత్ ప్రసృతాంగుష్ఠ మధ్యయోః, తదత్ర తాలసంజ్ఞం స్యాదితి నృత్త్యవిదో విదుః"

౬౬౪. యత్కించిన్మానుషే లోకే ద్రవ్యం పుంసాం ప్రయోజకం
యచ్చోపకరణం సర్వం నాట్యే తత్సంప్రకీర్తితం.
౬౬౫. యద్యస్య విషయప్రాప్తం తేనోహ్యం తస్య లక్షణం

మానవలోకములో మానవులకు ప్రయోజకము లయిన వస్తువు లేవేవి కలవో యవి యన్నియు నీ నాట్యమున నుపకరణములుగా నుండునని యభ్యూహింప వలెను. కేవల మూహాసారము తగదు. ఊహ్యము ననుసరించియు పరిపూర్ణలక్షణము గుర్తింప వలెను. ఉప జీవ్య పూర్ణలక్షణము గుర్తించిన సర్వ మవగత మగును. ఖడ్గలక్ష ణము పూర్ణముగా గుర్తింప నది యుపజీవ్య మని తెలియగా దాని లోహాది నిర్మితత్వ మవశ్యము గోచర మగును. కావున నాట్యమున నుపయోగించు నూహాపోహముల ననుసరించి నాట్యోపకరణముల నిశ్చయించు నది.

జర్జర లక్షణము

జర్జర దండకాష్ఠముల స్వరూపలక్షణముల గుర్తింతము. మాహేంద్ర ధ్వజ విషయమున విశ్వకర్మ నిర్దేశించిన లక్షణముల

నాధారము చేసికొని దారుకర్మ ప్రక్రియను బట్టి జర్జరమును నిష్పాదింప వలెను. జర్జర మొక వృక్ష ప్రకృతికము కావలెను. స్వయంప్రరోహ మయినను సముచితము. వృక్షయోని ప్రరోహముల కన్నను వేణువు శ్రేష్ఠము. మహేంద్రధ్వజమునకు విశ్వకర్మ యనేక భేదములను జెప్పి నాడు. ఈ లక్షణము భావింపుడు.

౬౬౬. శ్వేతభూమ్యాం తు యో జాతః పుష్యనక్షత్రజస్తథా
సంగ్రాహ్యో వై భవేద్వేణుర్జర్జరార్థే ప్రయత్నతః

౬౬౭. ప్రమాణమంగులానాం తు శతమష్టోత్తరం భవేత్
పంచపర్వా చతుర్గ్రంధిః తాలమాత్రస్తథైవ చ

౬౬౮. స్థూలగ్రంధిర్న కర్తవ్యో న శాఖీ న చ కీటవాన్
న కృమిక్షతపర్వా చ న హీనశ్చాన్యవేణుభిః

శ్వేతభూమిలో పుట్టిన వేణువును జర్జరమునకై సప్రయత్నముగా పుష్యనక్షత్రజాతముగా సంగ్రహింప వలెను. నూటయెనిమిది యంగులములు దాని ప్రమాణము. అయిదు పర్వములు నాలుగు గ్రంధులు నుండవలెను. గ్రంధి గ్రంధి యంతరాళము తాలమాత్రము. జానెడు. లావు కణుపు లుండరాదు. కొమ్మలు రెమ్మ లుండరాదు. కీటము లుండరాదు. పర్వములను క్రిములు తొలిచి కొట్టివేయ రాదు. అన్య వేణు సంఘర్షముననైన హీనముగ నుండునది కారాదు. ఇతర వేణువుల యొత్తిడి యున్నచో నవయవముల పూర్ణత రాదు. అట్టిది జర్జర మగుట యిష్టము కాదు. జర్జర సంపాదనమునకై యత్నించు నాతడు వెదురు దరి చేరి మధు సర్పిస్సర్షపములచే సేచన మొనర్ప వలెను. మాల్యధూపము లీయ వలెను. ఇట్లు వేణు వుపాసించిన పిమ్మట జర్జరార్థమై గ్రహించువది. మాహేంద్ర ధ్వజమున విహితము లయిన విధి క్రమములు ప్రకృత జర్జరమునకు జేర్పవలెను. పుష్య వేణు సమాశ్రయ మయిన విధి యున్నది. క్రమ మున్నది. పుష్య వేణు వనుట వేణువు లోని విశేషము.

పుష్యవేణువు

౬౬౯. త్రివేద్యో దీర్ఘపర్వా తు తనువక్త్రస్తథైవ చ
సమాగ్రతళిదుళశ్చైవ పుష్యవేణుః ప్రకీర్తితః

ఇట్టిదిది పుష్యవేణువు. ఇందు పర్వములు దీర్ఘములు. పత్రములు తక్కువ. పర్వాగ్రమునందు వర్తులముగా నుండును. పర్వాగ్ర తండులత దీని లక్షణము. (వెదురు బియ్యము. బియ్యము కల వెదురు లోకప్రసిద్ధి) పుష్యవేణువు గట్టిగా బరువుగా సారయుతముగా నుండు నందురు. ఈ చెప్పిన దంతయు జర్జరమునకు సంబంధించిన ప్రమాణా నుసారి విధి.

దండకాష్ఠము

ఇక దండకాష్ఠ మున్నది. అది విదూషకుడు ధరించును. ఆత డప్పుడు దండకాష్ఠ మెత్తుటలు రూపకము లందు ప్రసిద్ధము. కపిత్థ–బిల్వ–వంశముల నుండి దండకాష్ఠము నిర్మింతురు. దండకాష్ఠము త్రిభాగవక్రముగా నుండవలెను. సర్వమిది లక్షణాన్వితరీతి. నాట్యోప కరణము లన్నియు లక్షణసంయుతములై కావలెను. సురూపములు విరూపము లరూపములు సలక్షణములై యగును. అలక్షణము నాట్య కోశమున లేదు. ఇది లక్షణము.

౬౭౦. కీటై ర్నోపహతం యచ్చ వ్యాధినా న చ పీడితం
మందశాఖం భవేద్యచ్చ దండకాష్ఠం తు తద్భవేత్

కీటోపహతము కారాదు. వ్యాధిపీడితము కాకూడదు. పురుగులు తొలచరాదు. శాఖలు స్వల్పముగా నుండవలెను. అట్టిదే దండకాష్ఠము కాదగును. ఇట్టి లక్షణసముపేతము లయిన జర్జర దండకాష్ఠములె యుక్తములు. ఈ లక్షణహీనము జర్జరము కాని దండకాష్ఠము కాని తగదు. అట్టి వాని స్వీకరించిన నాట్యమున నుప చయము లేదు. అపచయమె కలుగును. ఆ యపచయ మేని యల్పముగా నుండదు. ఇది నిశ్చయము.

ప్రతిశీర్షము

శీర్షవిభాగ మొకటున్నది. దీని ప్రతిశీర్ష మన వచ్చును. నాట్యమున మాయాశిరములు ప్రదర్శింపవలసి యున్నప్పుడు ద్విశిరః త్రిశిరః ప్రదర్శనము లందు నిది యుపకారి. ఒకప్పుడు నిజశిర మాచ్ఛాదించుట శిరోంతరము ప్రదర్శించుట యుండును. అప్పుడు శీర్షవిభాగ మపేక్షితము. కేవల మిట్టి ప్రతిశిరములె కాదు. ప్రతి

పాదములు ప్రతిహస్తములు నిట్టివి కలవు. వాని యందు నిదె కల్పము. శీర్ష విభాగమునకై ప్రయత్నపడి ఘటి (కిటి) నిర్మాణింప వలెను. ముప్పది రెండంగులములు దాని ప్రమాణనిర్దేశము. బిల్వ కల్కముతో ఘటి నిర్మాణింపవలెను భద్రముగా దాని సిద్ధపఱచ వలెను. పాకమునకు దెచ్చిన మారేడుగుజ్జును మారేడురసమును కూర్చి ఊకతో బూడిదతో ప్రతిశీర్షకము నిర్మాణింప వలెను. చెట్టు బెర డిం దుపయోగించును. మారేడు బద్దలతో కూర్చి గుడ్డలు కూరి కూర్చి ఛిద్రములు లేకుండునట్లు ఊకపొడి భస్మములతో పూడ్చ వలెను. ఇది యంతయు ఘటీసంయోజనము. ఇది లావుగా నుండ రాదు. వంగి పోరాదు. చిన్నది కారాదు. పొడవు కారాదు. స్థూల మయిన బరువగును. ఆనత మయిన పేలవ మగును. ఇట్టి దీని, నెండలో నెండబెట్టి బాగుగా తడియారిన పిమ్మట నవయవచ్ఛేదో త్పాదనమునకై యథావిధి విహితకర్మ ననుసరించి ఛేద్య మొనరిం తురు. మంచి తీక్ష్ణశస్త్రముతో నర్ధమర్ధముగా విభజింప వలెను. స్వ స్వ ప్రమాణ నిర్దేశానుసారమున లలాటకోణము లేర్పఱచ వలెను. లలాట మర్ధాంగుల మేర్పఱచునది, ఛేద్యము షడంగులము కూర్చు నది. ఛేద్య మర్ధార్ధాంగులముగా నుండవలెను. కటములందు రెండంగులము లుండును. కటాంతమున కర్ణనాలమునకు ఛేద్యము మూడంగులములు. కర్ణ వివరము మూడంగులములు. అవటు వన ధగిన కర్ణశష్కులి పంద్రెండంగులములతో సమముగా నుండవలెను. ఇది యంతయు ఘటీచ్ఛేద్యము నందలి విహిత విధానము.

౬౭౧. తస్యోపరిగతాః కార్యా ముకుటా బహుశిల్పజాః
నానారత్నప్రతిచ్ఛన్నా బహురూపోపశోభితాః

ఈ విహితప్రతిశీర్షమున కుపరిగతముగా బహుశిల్పజము లయిన ముకుటములు నిర్మింప వలెను. నానారత్నములతో కూర్పుపొంది యుండునట్లు బహురూప శోభితము లగునట్లు ముకుటములు నిర్మింప వలెను. ఇట్టి వన్నియు వివిధాశ్రయములు.

ఉపకరణసృష్టి

౬౭౨. తథోపకరణానీహ నాట్యయోగకృతాని వై
బహుప్రకారయుక్తాని కుర్వీత ప్రకృతిం ప్రతి

౬౭౩. యత్కించిదస్మిన్ లోకే తు చరాచరసమన్వితే
విహితం కర్మ శిల్పం వా తత్తూపకరణం స్మృతం
౬౭౪. యద్యన్య విషయం ప్రాప్తం తత్తదేవాభిగచ్ఛతి
నాస్త్యంతః పురుషాణాం హి నాట్యోపకరణాశ్రయే
౬౭౫. యద్యేనోత్పాదితం కర్మ శిల్పయోగక్రియాపి వా
తస్య తేన కృతా సృష్టిః ప్రమాణం లక్షణం తథా
౬౭౬. యా కాష్ఠయంత్రభూయిష్ఠా కృతా సృష్టిర్మహాత్మనా
న సాస్మాకం నాట్యయోగే, కస్మాత్? ఖేదావహా హి సా

ఆ యా ప్రకృతివిశేషము ననుసరించి నాట్యోపకరణములను నిర్మింప వలెను. అవి యన్నియు నాట్యయోగ కృతములై యుండుట బహుప్రకారములతో నుండుట యావశ్యకము. చరాచర సమన్విత మయిన యీ లోకమున విహిత మగు నే కర్మ కాని శిల్పము కాని నాట్యోపకరణమె యగును. కర్మశిల్పము లందు విహితత్వ మనునది యావశ్యకము. అదియె లక్షణయుక్తత. నాట్యోపకరణముల స్వభావాశ్రయ మయిన విషయమునం దంతమనునది యుండదు. పురుషబుద్ధులు బహుభావములై యనంతముగా నుపకరణవిషయముల నిర్మింపగలవు. పురుషబుద్ధిలో నేది విషయమగునో యది సర్వము విషయ మగును. నాట్యధీకు లట్లె వాని గుర్తింతురు. ఎవ రే కర్మ నుత్పాదింతురో యది వారి సృష్టి. దాని ప్రమాణము లక్షణము వారె నిర్దేశింప గలరు. ఇట్టిదె శిల్పయోగక్రియయు. ఏవ రే శిల్ప ముత్పాదింతురో యది వారి సృష్టి. తత్ప్రమాణము తల్లక్షణము తదధీనము. మహాత్ముడు విశ్వకర్మ కాష్ఠయంత్ర భూయిష్ఠముగా సృష్టి యొనర్చినాడు. తన సృష్టి కౌశల పరాకాష్ఠ చూపినాడు. ఆతని నిరతిశయకృషి మహత్తరము. అతని దర్శనము నాట్యభూమి. కాని యీ నాట్యయోగమున మా కది యక్కర లేదు. మహాత్మసృష్టి యేల స్వీకార్యము కాదందురు. కాబోలు! అది మనకు ఖేదావహము. అంతట వానిని మన మెట్లు చేయుదుము?

భావాశ్రయత

౬౭౭. యద్ద్రవ్యం జీవలోకే తు జీవలక్షణ లక్షితం
తస్యానుకృతిసంస్థానం నాట్యోపకరణం భవేత్

౬౭౮. ప్రాసాదగృహయానాని నానాప్రహరణాని చ
న శక్యం తాని వై కర్తుం యథోక్తానీహ లక్షణైః

౬౭౯. లోకధర్మీ భవేత్త్వన్యా నాట్యధర్మీ తథాపరా
స్వభావో లోకధర్మీ తు విభావో నాట్యమేవ హి

ఈ జీవలోకమునందు జీవలక్షణలక్షిత మయిన ద్రవ్యము ననుకరించి తగిన యవయవసంస్థాన ముండునటుల కూర్చినచో నాట్యోపకరణ మగును. ప్రాసాదములు కాని గృహములు కాని యానములు కాని నానావిధములగు ప్రహరణములు కాని లక్షణసహితములై యున్నప్పుడు వాని నిర్మించుట శక్యక్రియ కాదు. లోకధర్మి యొకటి యున్నది. నాట్యధర్మి మరి యొకటి యున్నది. స్వభావ మంతయు లోకధర్మి. నాట్యధర్మి యంతయు విభావాత్మకము. భావనామాత్ర సారము. లోకగత మంతయు భావగత మయినచో సమాస్వాద్య మగు స్వాత్మసంవేదనములో విభావమై భాసించును గావున నాట్యధర్మి యగును. నాట్యధర్మి స్వభావముతో నుండదగు నాట్యోపకరణము లత్యంతము లోకస్వభావానుసారులుగా నుండవలె నన్న గ్రహము తగదు. విభావితము సర్వము నాట్యమున నుపకరణము కాగలదు.

ఉపకరణ నిర్మాణము

నాట్యోపకరణములను కేవల మినుముతో జేయ దగదు. ఇతరలోహముల గూడి సారమయముగను నుండరాదు. అట్లుండు నాట్యోపకరణము గురు వగునని ఖేదకర మగునని నాట్యాభిజ్ఞు లనిరి. కాష్ఠములతో జతుకాష్ఠములతో చర్మములతో వస్త్రములతో లక్కపుడకలతో వెదురుబద్దలతో లఘుకర్మలుగా నాట్యోపకరణముల నిర్మింప దగును. ఇట్లు నిర్మించినచో లాఘవమున క్రియ లన్నియు సంపన్నము లగును. చర్మవర్మధ్వజములు శైలప్రాసాదములు దేవతాగృహములు హయవారణయానములు విమానములు గృహములు మొదలగు సర్వవిధము లయిన నాట్యోపకరణములును మొదట వేణుదలములతో నిర్మింప దగును. భావసమాశ్రయము లయిన కృతు లన్నియు నిట్లుంచ వచ్చును, అట్లు వేణుదల నిర్మితములను వస్త్రము

లచే నాచ్ఛాదించి వర్ణసంయోజనము చేసి సారూప్యము రాబట్టునది. వస్త్రములు తగినన్ని యనుకూలముగా లభింపక పోయినచో వస్త్రము లచే నొనరింపదగు క్రియను తాలపత్రములచే నొనర్పవచ్చును. శ్లక్ష్ణ ములుగా నుండు కిలింజములచే నిర్మింపవచ్చును. ఇట్లు తృణ వేణు దలాదులచే జతుభాండక్రియలచే నానారూపము లయిన ప్రహరణము లను నిర్మింప దగును. నాటకమునం దిట్లు చేయుట యుక్తము.

౬౮౦. ప్రతిపాదం ప్రతిశిరః ప్రతిహస్తం ప్రతిత్వచం
తృణైః కిలింజైర్భాండైర్వా సారూప్యాణి తు కారయేత్

౬౮౧. యద్యన్య సదృశం రూపం సారూప్య గుణ సంభవం
మృణ్మయం తత్తు కృత్స్నం తు నానారూపం తు కారయేత్

చర్మకాష్ఠములతో తృణవేణుదలములతో జతుభాండములతో ప్రతిశీర్షములను నానారూపములుగా నిర్మించుట నిర్దిష్ట మయినది. ప్రతిశీర్షములను నిర్మించిన విధముననే ప్రతిపాదములను ప్రతిహస్తము లను ప్రతిచర్మములను తృణకిలింజభాండములతో రూపసరూపము లనుగా జేయదగును. భాండము లనుట యలాబు దలాదులని భావము. భాండ మసార మయిన లఘుదారువు. బెండు. "భేండ"ముకా వచ్చును. ఎయ్యదెద్దానికి సారూప్యమున గుణసంభూతి కలదై సదృశ రూపముతో నుండునో యా విశేషము గుర్తించి యా రూపమును నానారూపముగా మృణ్మయముగా సమగ్రముగా నిర్మింప వచ్చును. సొరకాయ డిప్పలు, వస్త్రములు, మైనము, లత్తుక, యభ్రదలము మొదలగు వానితో నవిసి చెట్టు మారేడు చెట్టు శణముల నుండి సంపాదించిన యంశములతో వివిధనాగములను నిర్మింప వలెను. ఇట్లి భాండ వస్త్ర మధూచ్ఛిష్టములతో నానాకుసుమజాతులను వివిధ ఫలములను నిర్మింప వచ్చును. ఈ ద్రవ్యములతో బాటుగా నీలీరాగ మభ్రపత్రములతో కూర్చి మణులగూడ నిర్మించునది. రత్నములుగ నిర్మించిన కృత్రిమమణుల కుపాశ్రయముగ నెండిన బెండు కూర్ప వలెను. పూర్వము నిరూపించిన వివిధము లయిన మకుటములు దివ్య ములు కాని మానవములు కాని యిట్లె చేయునది. ఆ మకుటము లభ్రపత్రసముజ్జ్వలములై మణివ్యాలశోభితములై యుండును ఇవి

యుక్తే యుండు ననుటలో నియమ మేమి? నాట్యప్రయోగము నిర్వ హించు నాచార్యుని బుద్ధియె యిందు ప్రమాణము. ఆతడు భరతుని వలె చిరంతనబుద్ధి. ప్రత్యుత్పన్నమతియు కావలెను కదా!

ఆ చా ర్య బు ద్ధి

శ్లో౹౨. న శాస్త్రప్రభవం కర్మ తేషాం హి సముదాహృతం
ఆచార్యబుద్ధ్యా కర్తవ్య మూహాపోహప్రయోజితం

ఈ చెప్పిన వాని విషయమున వాని నిర్మాణమున నియత ముగా నొక శాస్త్రజన్య మయిన కర్మప్రయోగ మనునది లేదు. అట్టి దానిని మే మిందు జెప్పుట లేదు. సర్వమాచార్యుడు స్వబుద్ధితో నూహించి పరిశీలించి చేయును. అంతయు నాతని యూహాపోహ ప్రయోజిత మగును. అట్లు సాధిత మగును. సామాన్యముగా నిది యంతయు మానవక్రియా ప్రయోగము. మానవులకు దీని నిట్లు నిర్దే శించితిమి. మానవు లందరు నాట్యవిధానములం దీ రీతుల ననుసరిం తురు గావుత! మానవు లల్పబలులు. అల్పశక్తులు. అపశక్తులు; వాగంగచేష్టితములు వారిలో యథాసంగతములుగా నుండక పోవ చ్చును. రాను రాను పోను పోను మానవు లల్పబలు లగుదురు. కావునను వారికి తగునట్లు చెప్పితిని. సర్వకాంచన విభవములతో మానవులుండ జాలరు. వారి ముకుటములు కాని భూషణములు కాని సర్వవిధరత్నములతో నుండజాలవు. ఒకప్పు డెవరేని పట్టుదల గలిగి నాట్యాహార్యములందు శ్రద్ధపట్ట వచ్చును. వారు రత్నసువర్ణముల నాయోజనము చేయవచ్చును. కాని నాట్యరహస్య మొకటి యున్నది.

శ్లో౹౩. యుద్ధే నియుద్ధే నృత్తే వా వృష్టివ్యాపారకర్మణి
గురుభావావసన్నస్య స్వేదో మూర్ఛా చ జాయతే

శ్లో౹౪. స్వేదమూర్ఛాక్లమార్తస్య ప్రయోగస్తు వినశ్యతి
ప్రాణాత్యయః కదాచిత్తు భవేద్వ్యాయతచేష్టయా

శ్లో౹౫. తస్మాత్తామ్రమయైః పత్రై రత్రభక్తై రంజితై రపి
ఖండైరపి మధూచ్ఛిష్టైః కార్యాణ్యాభరణాని తు

యుద్ధము, నియుద్ధము మొదలగు వాని యందు సువర్ణరత్న ములు కల ముకుటములు భూషణములు యుక్తములు కావు. నృత్తము

నందును తగవు. వస్త్రాసమయ వ్యాపారమున గూడ యుక్తములు కావు. అట్టియప్పు డట్టివాని ధారణము ఖేదావహ మగును. భార ముగా తోచును. ఆ గురుభావముచే నటులు శ్రమపడుదురు. స్వేదము పుట్టును. మూర్ఛ కలుగును. స్వేదమూర్ఛాక్లమార్తు లయినచో ప్రయోగము సరిగా నుండదు. అది చెడి పోవును. ఒక ప్పుడు చేష్టాతిశయమున ప్రాణాత్యయ మేని కలుగ వచ్చును. తామ్ర పత్రములు అభ్రకములు ఖేండములు లత్తుకలు మైనములు కూర్చి రంజన మొనర్చి యాభరణముల నిర్మింప వలయును. దీనివలన నటు లకు శ్రమ యుండదు. బాధ కలుగదు. ప్రయోగము చెడదు.

౭౮౬. ఏవం లోకోపచారేణ స్వబుద్ధివిభవేన చ
నాట్యోపకరణానీహ బుధః సమ్యక్ప్రయోజయేత్
౭౮౭. న భేద్యం నైవ చ చ్ఛేద్యం న ప్రహర్తవ్యమేవ చ
రంగే ప్రహరణైః కార్యం సంజ్ఞామాత్రం తు కారయేత్
౭౮౮. అథవా యోగశిక్షాభిః విద్యామాయాకృతేన వా
శస్త్రమోక్షః ప్రకర్తవ్యో రంగమధ్యే ప్రయోక్తృభిః

లోకమర్యాద ననుసరించి స్వబుద్ధివిభవమును బట్టి బుధు డీ విధముగా నాట్యోపకరణముల నిట్లు ప్రయోగించునది. భేద్యము కాని ఛేద్యము కాని రంగమున నుండరాదు. రంగమున ప్రహార మొనరింపరాదు. ప్రహ ములు తన్నుటలు కొట్టుటలు మొదలగునవి సంజ్ఞామాత్రముగనె యుండవలెను. ఇది యంతయు సామాన్యప్రయోగ నటులకు సంబం న విధానము. సుప్రభావు లయిన ప్రయోక్త లనుసరింపదగినది యొకటి కలదు. యోగశిక్షారీతులతో విద్యా మాయా రీతులతో మధ్యమున ప్రయోక్తలు శస్త్రమోక్ష మొనరింప వచ్చును. మాత్ర మిప్పుడు నిరూపించితిమి. ఇంకను నానాప్రకారములు ు. అనేకాయుధాభరణములు కలవు. వాని నన్నిటి నిట నిరూ లేదు. వానిని లోకము ననుసరించి గ్రహించునది.

ఇప్పటి కిది యంతయు నాహార్యాభినయము. దీని నిప్పటి కింతగా గహముగా చెప్పితిమి. హస్తలాఘవాదివిద్యలు చక్షుర్బంధాది

(కనుకట్టువిద్య) విధానములు నాహార్యాభినయమున యథాసంభవముగా ప్రాతిభము కల ప్రయోక్త లనుసరింతురు. అభినయవిధానమున వక్తవ్యశేష మున్నది. అది సామాన్యాభినయాత్మకము. ఇక దాని విస్తరింప వలసి యున్నది. Acc No. 7776

సామాన్యాభినయ చిత్రాభినయ స్వరూపము లంతరాకృతిలో నభినయమునకు రూప మందించు ఆంగికాభినయధర్మముల నపేక్షించును. నృత్తహస్తములు, గతిప్రచారములు, కరణాంగహారములు, పిండీరేచకములు పూర్వనిరూపితము లన్నియు నాంగికార్థవివేకసాపేక్షములు. అట్లే రసభారతిలో, భావచక్రములో, నాటకమీమాంసలో, దశరూపశరీరములో, లాస్యాంగములలో, నభినేయకావ్యమున, వృత్తివివేకమున నంతట ఆంగికాభినయ ధర్మ మర్మ పరిజ్ఞానము పరమావశ్యకము. అభినయచతుష్టయము పరస్పరసంబంధశోభాస్పదము. అందునని విషయవివేకము లన్నియు ప్రకీర్ణసంకీర్ణములై యుండును. ఖండలకార్థముల పరిజ్ఞాన మఖండార్థమహార్థముల సమన్వయగతికి సహకరింప గలదు.

యస్య సంకల్పమాత్రేణ విశ్వమహార్యమద్భుతం
తం మానసమహామూర్తిం వందే గిరిసుతామపి

వేదసంభూతి

౮. జగ్రాహ పాఠ్యం ఋగ్వేదాత్సామభ్యో గీతమేవ చ
యజుర్వేదాదభినయాన్ రసానాథర్వణాదపి

౯. వేదోపవేదైస్సంబద్ధో నాట్యవేదో మహాత్మనా
ఏవం భగవతా సృష్టో బ్రహ్మణా సర్వవేదినా

సర్వవేది యగు బ్రహ్మ వేదము లుపవేదములు సంబంధించిన నాట్యవేద మిట్లు నిర్మించెను. పాఠ్యము, గీతము, అభినయము, రసము నాట్యాంగములు నాలుగు. ఋగ్వేదము నుండి పాఠ్యము, సామవేదము నుండి గీతము, యజుర్వేదము నుండి యభినయము, అథర్వవేదము నుండి రసము గ్రహించెను. బ్రహ్మ మహాత్ముడు. సర్వవిదుడు. అట్లు సృష్టికర్తుడు.

పాఠ్యము వ్యక్తవాక్కు. తలచిన యర్థము చెప్పుటకు సమర్థమగునది. స్వరాలంకారాది యోజనమున నది యుపస్కృతము కాగలదు. నాట్యమున పాఠ్యము ప్రధాన మని మొదట చెప్పుట. పాఠ్యము నాట్యశరీరము. ఇది వాచికము. వాచికమున యత్న మావశ్యకము. ఆంగికాహార్యసాత్త్వికములు వాక్యార్థమును సూచించును. సాత్త్విక మభినయాంతర్గతమె యయినను ప్రధాన మగుట ప్రథమోపాత్తము. ఋక్సంహితను వలె పాఠ్యము స్వరత్రయ సహితము. స్వరప్రసంగమున పాఠ్యానంతరము గీత ముపాత్త మయినది. గీత ముపరంజకము. "గీతం ప్రాణాః ప్రయోగస్య." రసచర్వణము గీతాయత్తము కదా! పిమ్మట అభినయగ్రహణ ముచితము. అథర్వణవేదమున నానామంత్రములలో నటునకు వలె ఋత్విజునకు ఆహార్యాదులు (ఎర్రపాగా) వేషభూషాది నేపథ్య మావశ్యకము. ఆ యా మంత్రములలో నిర్దిష్టప్రయత్నమున రసస్తంభ మూంచుట సత్త్వము సంభవించును. తాదృశ్య రసము నిష్పన్నముగా నభినయము చెప్పుట. రస విభావాది సామగ్రి యున్నను రసాస్వాద ముండుట రసనిష్పత్తి సముచిత మయినది. ఇప్పుడు నిట్లు నాట్యము వరప్రతిమయము. తద్విజ్ఞానమున ప్రవృత్తి యున్నది. కాన నాట్యమె వేద మనినట్లయినది. నాట్య